దెబ, పాంచకరీ, d. 1949

ఘటనాచక్రము

రాజమహేంద్రవరము, 1926

Record no. 530

Deba, Pāñcakarī, d. 1949

Ghaṭanācakramu

Rājamahēndravaramu, 1926

Record no. 530

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

దెబ, పాంచకరీ, d. 1949.

ఘటనాచక్రము / పాంచకడీదేవ విరచితము ; గారపాటి ఆంజనేయచౌదరి హిందీ భాషాలనుండి యాంధ్రీకరించినది.- 1st ed.- రాజమహేంద్రవరము : సరస్వతీ గ్రంథమండలి, 1926.

356 p. :ill. ; 21 cm.

Record no. 530

Deba, Pāñcakarī, d. 1949.

Ghaṭanācakramu / Pāñcakaḍīdēva viracitamu ; Gārapāṭi Āṃjanēyacaudari Hindī bhāṣālanuṇḍi Yāndhrīkariñcinadi.- 1st ed.- Rājamahēndravaramu : Sarasvatī Granthamaṇḍali, 1926.

356 p. :ill. ; 21 cm.

Record no. 530

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

ఘటనాచక్రము

శ్రీ పాంచకడీ దేవవిరచితము

శ్రీ గారపాటి ఆంజనేయచౌదరి

హిందీవంగభాషలనుండి యాంధ్రీకరించినది

సరస్వతీ గ్రంథమండలి

రాజమహేంద్రవరము

1st Edition:—1926

Saraswathi Power Press:—Rajahmundry
and Published by A. Lakshmanaswamy Naidu

నా మనవి

వంగభాషయం దపరాధపరిశోధ కాఖ్యాయికా రచనమునం దద్వితీయుడని పేరు గాంచిన శ్రీబాబూ పాంచకోడీదేవుని "భీషణ ప్రతిశోధ" కీ ఘటనాచక్ర మనువాదము.

అనువాదగ్రంథముల కంటె స్వతంత్రరచనమునకే ప్రోత్సాహమీయవలెనను వాదమంత సమంజసము కాజాలదు. ప్రోత్సాహముభయత్ర సమానముగనుండు టావశ్యకము. ఏకజాతీయత—ఏకభావ కావలయునను నీసమయమున అనువాద గ్రంథ మన్యభాషీయమని యేల నిరసింపవలెను తదితర దేశీ యాచార విచారములు—మోద ప్రమోదములు—ఆకార ప్రకారములు ఆంధ్రు లెఱుగ ాడదా ?

పఠింపబోవు పాఠకమహాశయులకు గ్రంథమునందలి గుణాగణమును ార్చి నే నిట దెలుప నవసరమున్నదని తలంపను.

వంగభాషయందలి మాతృకను జదివి నేను పొందిన యానందము ననువాద గ్రంథమును జదివిన యాంధ్రపాఠకులు బొందనిచో లోపము పూర్ణముగ నాయదియ.

నామిత్రులు సరస్వతీ గ్రంథమండలి కధ్యక్షులునగు శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి ప్రోత్సాహ సుమితము గాకుండెనేని యింతలో నీనవల వెలువడునను నమ్మకము నాకు లేదు. వారు దీనిని తమ గ్రంథమండలి నలంకరింపబూనుటెంతయు సంతసప్రదము. వారికి నాకృతజ్ఞతాపూరితవందనములు. ఇంక మఱి యెందఱో తోడ్పడియుండిరి. వారందఱకు నావందనములు.

ఆంధ్రభాషా సేవయం దనురక్తిగల నా యారంభ కార్య[illegible] పాఠక బృంద మొనర్చు యాదరణముపై నాభావి యాంధ్ర[illegible]వ యాధారపడి యుండును.

చాటపఱ్ఱు }
1—4—1926 }

ఇట్లు విధేయుడు
గారపాటి ఆంజనేయచౌదరి

అంకితము

నామిత్రులు

నిర్మల వర్తనులు

ఆంధ్రభాషాభిమానులు

నగు

"ఆంధ్రనాటక కళాపోషక"

శ్రీయుత

మోతే నారాయణరావు

జమీందారు

గారికి

ఈ నా ప్రథమ ప్రయత్న ఫలితము

వందన పూర్వకముగ

సమర్పితము.

ఇట్లు


గారపాటి ఆంజనేయచౌదరి

హెచ్చరిక!

నిజాము రాష్ట్రమందుండు ఆంధ్రసోదరుల సౌకర్యార్థమై
దక్షిణ హైదరాబాదు, న 544/566 నెంబరు గృహమందు శ్రీయు
నామపల్లి గౌరీశంకరవర్మ **అండుకో**, ఆంధ్రబుక్కుడిపోవారిని మాత్ర
ప్రతినిధులుగా **యేర్పఱచినాము.** **కావున** నిజాము రాష్ట్రవాసులు కా
లసిన పుస్తక**ములను వారికి** వ్రాసి తెప్పించుకొనవచ్చును.

అద్దేపల్లి లక్ష్మణస్వామి,

ప్రకాశకుడు,



“అనంతర మిరువురు క్లీవుపాట్రానెత్తుకొని యోడ పైభాగమునకు వెళ్ళిరి”—174 పుట.

ప్రథమఖండము

౧

కప్తాను రిచర్డ్సను

[కృష్ణజీ రఘుపంతు కథనము]

1835 వ సంవత్సరము జనవరి 29 వ తేదినాడు, ఇంగ్లండునందలి యొక లార్డు భరతఖండమునందలి రాజప్రతినిధికిఁ దంతీద్వారమున నీక్రింది సమాచారమును బంపెను.

“ఇచటి ప్రధానధనవంతుఁడును, ప్రతిష్ఠగలిగిన వ్యాపారియు, నగు జార్జి పేంబ్రోకు శీఘ్రముగ సస్త్రీకుఁడై కలకత్తానగరమున కేతెంచఁ గలఁడు. లేడీక్లీవుపాట్రిక్‌తో నాయనకు వివాహమయినయనంతరము నుండియు లండను నగరమునందలి యొకానొక పేరుఁబొందిన దుర్మార్గుఁడు హత్య యొనర్పను ద్దేశమున నాయన వెన్నంటియున్నాఁడు. మా యభిప్రాయానుసార మాయన కొలఁది దినములుండుటకై భారత దేశమునకు వచ్చుచున్నాఁడు. మధ్యరాష్ట్రమునందలి సుప్రసిద్ధాపరాధ పరిశోధకోద్యోగియగు కృష్ణజీ రఘుపంతు, సర్వదా, ఆయనతో నుండు నట్లనుజ్ఞ నొసంగవలెను. ఆయన కేవిధమయిన యపాయము సంభవముగాకుండఁ జేయుటలో మీ రత్యధికశ్రద్ధను వహింతురుగాక! ఆయన గౌరవమున కెట్టిలోపము గలుగకుండఁ దాము యథాసాధ్యము సేవఁ జేయుదురుగాక!”

ఆదినమున జాన్సీయందుండఁగా నాకీసమాచార మంపఁబడినది. నేనాసమయమున సువిఖ్యాతుఁడగు కర్నల్ బొమాంటుతోఁ గూడ దుర్దాంత మోసనసంప్రదాయము నణఁచుటకై మధ్యరాష్ట్రమునకుఁ బంపఁబడి

యుంటిని. ఏదినమున నీసమాచారము జాన్సీచేరినదో నేనాదినమున జాన్సీయందుండి యుండలేదు. అచటి కిరువదిమైళ్ళదూరమునఁ జేతనసింహుడనునొక నాయకుని యాజమాన్యముననున్న దొంగలగుంపును స్వాధీనముఁజేసికొనుటకై కోరాట్ అడవులలో డేరావైచికొని కా[illegible]యుంటిని. ఆచేతనసింహుని చతురతముందు నేటివఱకుఁ గర్నల్ బౌమన్‌యొక్క బుద్ధికౌశలమంతయు వ్యర్థమైపోయినది. ఈదుర్దాంతుఁడైన చోరదళాధిపతిని నిర్బంధించువారలకు దొరతనము వారిరువదివేల రూప్యముల పురస్కారమొనర్చెదమని ప్రకటనముఁ గావించియుండిరి. ఆప్రకటనమువలన నానందసముద్రమున మునిఁగితేలుచు నేననేక సుఖస్వప్నములను గాంచుచుంటిని. ఈసమయముననే లార్డ్ ఎలెన్‌యొక్క పత్రము ఇంగ్లండునుండి వచ్చిన ఆజ్ఞాపత్రముతో నాకుఁ జేరినది. హస్తగతమైన ధనమానముల నెవఁడు పోఁగొట్టుకొనఁదలఁచును? రాజాజ్ఞను నిరసించుట నావంటి వేతనభోగియగు భృత్యునకు దుస్సాధ్యముగదా! చేయునదేమియులేకతుదకుఁ జేతనసింహుని నిర్బంధించుభారము కర్నల్ బౌమన్ హస్తగతమొనర్చి యాదినముననే నేను కలకత్తానగరమునకు బయలుదేరితిని.

ఆకాలమున జాన్సీనుండి కలకత్తాపోవుటకు రైలుమార్గము నిర్మింపఁబడియుండలేదు. మార్గము సుగమమైనది కాకపోవుటయగాక భయంకరమైనదికూడనైయుండెను. అతిప్రయాసమున కలకత్తానగర మేడుదినములకుఁ జేరితిని. నాతోఁగూడఁ బదిమంది పత్తేదారులును, మఱియొకనూరుమంది మహారాష్ట్రసైనికులును గలరు. కలకత్తాచేరుటతోడనే లార్డుఎలెనును జూడనేగితిని. ఆయననాకు విశేషసమ్మానమొనర్చి యిట్లనియె. "లార్డు విఁచెస్టరుయొక్క ఆజ్ఞానుసారము నేన లార్డుపేంబ్రోకుయొక్క రక్షణభారమంతయు మీ హస్తముల కర్పించుచుంటిని."

"తమయాజ్ఞ నధికసమ్మానముతో నాదరించెదను. కాని యీకార్యమునందు, ఏవిధమయిన త్రుటిగలుగకుండ నుండవలెనన్నచో నేనీ క్రిందివిషయములు ముందుగా నెఱుఁగవలసియున్నాను. ఎవరీలార్డు పేంబ్రోకు? ఆయననుహత్యనొనర్పనుద్దేశించువారి యభిప్రాయమేమి?"

"దీనిమధ్య నేరహస్యమణఁగి యున్నదో యది నాకింత వఱకుఁ దెలియలేదు. ఆవిషయముల నన్నిటిని దెలిసికొనుటకొఱకు నేనింగ్లండునకు జాబువ్రాసియుంటిని. ప్రత్యుత్తరమచిరకాలమున రాఁగలదు. అపుడు నేను పూర్తివివరములను మీకు వినుపించెదను. ఇప్పుడింత వఱకుమాత్రము తెలుపఁగలను. ఈలార్డు పేంబ్రోకు ఇంగ్లండు నందొక గొప్పవర్తకుఁడు. ఈయన భార్యయైన లేడీక్లిఫుహాట్రాలార్డుసదర్లెండు యొక్కకన్య. ప్రథమమున లేడీక్లిఫుహాట్రాతో లార్డు ఆల్బర్టువిలియముకు వివాహవిషయమున నాలోచనము జరిగినది. విలియము లేడీక్లిఫుహాట్రాయొక్క సౌందర్యముఁ జూచి మోహితుఁడై లార్డుసదర్లెండునకు ఈవివాహోపలక్ష్యముగ నొక కోటిరూప్యముల నొసంగుటకు గూడ సిద్ధపడియెను. క్లిఫుహాట్రాతనతో వివాహమున కభిలషింపకున్న నతఁడాత్మహత్య నొనర్చుకొనుటకుఁ గూడఁ బ్రతిజ్ఞనొనరించియుండెను. క్లిఫుహాట్రాతండ్రి సమ్మతించెను. కాని కన్యసమ్మతిని బడయఁజాలకపోయెను. అంతట వివాహము నిలచినది."

"లార్డువిలియమే ప్రతీకారమొనర్పవలెనను నూహతో నీపన్నారంభించియుండెనని నాకుఁ దోఁచుచున్నది,,

"ఈశ్వరుఁడెఱుఁగును. నాకును నామిత్రులకును గూడఁ గొలఁదిగ నీయనుమానము లేకపోలేదు. ఎట్లయినం గానిండు, ఎంతవఱకీ రహస్యము భేదింపఁబడదో యంతవఱకు వాస్తవమిదమిత్థమని నిర్ణయించుటెట్లు? ఈసమయమున మనకర్తవ్యము నిర్వహించుట యుచితము. మీరేమనెదరు?"

"అవశ్యము—కాని వాస్తవ మెఱుఁగఁజాలకపోవుటచే నేనీ కార్యమునఁగర్తవ్యమునిర్ణయించు కొనఁ జాలకున్నాను. రోగము యొక్క మూలకారణ మారయకుండ వైద్యమునకుఁ బూనుకొను వైద్యు డెంతసుచతురుఁడైనను మేలొనఁ గూర్పఁ జాలఁడు. ఈఘటనము యొక్క మూలమున నేరహస్యమణఁగి యున్నదో దాని నెఱుఁగనంత వఱకులార్డు పేంబ్రోకుయొక్క జీవనమెన్నఁడు నిరాపదగానుండఁబోదు. నాపైఁదా మీభారముంచి యుంటిరో యది విషమదాయిత్వ పూర్ణమైనప్పటికి నేను దానిని సాదరముతో గ్రహణ మొనర్చుచున్నాను. మానవుని క్షుద్రశక్తి వలన నేకొంచెమైనఁగాఁగలిగినచో దానిని నేను తప్పక నెరవేర్చెదను. పరిణామ మీశ్వరహస్తగతము."

తదనంతరము లార్డు ఎలెను వద్ద సెలవుఁ గైకొని సదళముగఁ గలకత్తా కిల్లాయందాశ్రమగ్రహణ మొనర్చితిని. అచట నాకుఁ జక్కఁగ నలంకరింపఁబడి స్వతంత్రముగ నుండుట కొకచిన్నగది యీయఁబడినది. నాతోడివారలకుఁ గూడఁ బ్రత్యేక స్థానము లొసఁగఁ బడినవి. మాసమ్మానములయందేమి, భోజనమజ్జనాదులయందేమి, యెట్టిలోపముఁ గలుగకుండ దొరతనమువారిచే నేర్పఱుపఁబడెను.

కలకత్తానగరమున కేతెంచిన నాల్గవదినమున లార్డు ఎలెను యొక్క ప్రధానసేవకుఁడొక జాబును గైకొని నాయొద్దకు వచ్చెను. అందిట్లున్నది:—"నేడు పేంబ్రోకుయొక్క యోడ కలకత్తా నగరము[illegible] గలదు. తామొకసారి త్వరితముగ నను గలిసి కొనుఁడు" [illegible]ర్డు ఎలెను యొద్ద కేగితిని. ఆయనయిట్లనెను:—"నేడునాలుగు ముప్పదినిముసములకు 'ఆర్కేడియా,' యోడకలకత్తా కేతెం[illegible] రాసమయమున నటనుపస్థితులయి యుండుఁడు. నేనును[illegible] అచటఁ గావలసిన యేర్పాటుల నన్నిటిని జేయవలయునని పో[illegible] షనరుకు సూచన మొనర్పఁబడినది."

"లార్డు పేంబ్రోకు నివసించుట కెచట నిర్ణయించిరి?"

"సురక్షితమైన స్థానము లభించునంతవఱకాయన నాయొద్దనే యుండఁగలఁడు."

"కిల్లాయందే యాయనయుండుటకు వ్యవస్థనొనరించినచోఁ జక్కఁగ నుండునని నేనుఁదలంచుచున్నాను."

"కాదు. నేనావిషయము నాలోచించితిని. ఆయనకచటఁ జాలకష్టముగలుగును. ఎపుడుకావలెనన్న నేనపుడాయనకడకుఁ బోవుటకువలనుపడదు. మఱియొకమాట—ఆయనసంరక్షణభారము ప్రత్యేకించి నాపయిననేగాక మనయిరువురపైఁగూడ నుండవలసియున్నది."

"నాపయిఁగూడనాయన రక్షణభారము తాముంచఁదలంచినయెడలఁ గలకత్తానగరపు బోలీసువారు నాయధికారము నంగీకరింపవలసియున్నది. అట్లుకానిచో నేనుసంతృప్తికరముగఁ గార్యము నిర్వహింపజాలను."

"ఈవిషయమును మొట్టమొదటనే పోలీసు కమీషనరుకుఁదెలిపి యుంటిని."

అచటనుండి బయలుదేరి నేను పోలీసుకమీషనరును గలియనేగితిని. కమీషనరుకడుచతురుఁడు, వృద్ధుఁడు; ఆయన నాకధికాదరసత్కారములొనర్చియిట్లనెను:—"లార్డు ఎలెనుయొక్క యాజ్ఞనుబొందుటతోడనే [illegible]ను బాలింపవలసినదిగా నావిభాగపు కర్మచారుల కందఱికి [illegible]యుంటిని. అచటనుండి పోర్టుకమీషనరు యొద్దకు వెడలితిని. [illegible]నాకుఁ బరిచయుఁడు. నేనువచ్చినవార్తఁ దెలిసికొనిఆయన [illegible] వచ్చి కరస్పర్శ మొనర్చి లోనికిఁ దీసికొనిపోయెను. అనంత[illegible]ంచితిని:—లండనునగరమునుండి యేదైననొకయోడ కల[illegible] వచ్చియున్నదా?" ప్రత్యుత్తరముగ నాయనయిట్లనెను:— [illegible] దినములకుఁ బూర్వమొక వర్తకపుటోడ వచ్చిరేవు

నందు లంగరు వేసియున్నది." ఈవిషయమును గూర్చి నేనే ప్రశ్నింపవలసివచ్చినదనఁగా—పేంబ్రోకును హత్యయొనర్పనుద్దేశించిన దుష్టసమూహము వారికోరిక సిద్ధింపఁజేసికొనుటకై యాయనయచట బయలుదేరకపూర్వమే వారిచటికి రాఁబ్రయత్నించుట స్వాభావికము, అనంతరమచటినుండి బయలుదేరునోడలపైఁ బోలీసువారిదృష్టియుండునని వారెఱుంగకపోరు. అందుచేత నావర్తకపుటోడయొక్క నంబరును, కప్తానుపేరును వ్రాసికొని యచటనుండి కిల్లావైపునకు బయలుదేరితిని.

పదిగంటలసమయమున నొకధనవంతుఁడగు మార్వాడీవేషమును ధరించి గంగాతీరమునకుఁ బోయితిని. ఆవర్తకపుటోడను గుర్తించుటలో నాకెక్కుడుకాలము పట్టలేదు. ఓడపైనెక్కి నామారువాడీ పేరుగల కార్డును కప్తానుకడకంపితిని. ఇంతలో నొకనావికుడువచ్చి నన్నోడలోనికిఁ దీసికొనిపోయెను. కప్తానుదొరనన్నిట్లడిగెను:

"మీరేమికోరుచున్నారు?"

"నేనొకవర్తకుఁడను. ఇంగ్లండుదేశమునందలి వాల్నర్ కంపెనీతో నాకు వ్యాపారముగలదు. కంపెనీవారియోడ యిం[illegible]ు. సరుకంతయుఁగట్టి యోడయందు వేయుటకు సిద్ధముచేసి[illegible]ను లైనది. ఆలస్యమువలన వ్యాపారముసాగుటలేదు. తా[illegible]వి యీసరకు నచటికి గొంపోవుదురేని నాకుగొప్పయుపకా[illegible] వారయ్యెదరు."

"మాయీయోడ విల్సన్ అండ్ కంపెనీకి సంబంధి[illegible] యాజ్ఞను గైకొనకుండ నితరుల సరకులను గొనిపోవుటకు స్వీయవ్యాపారమునకే వారీయోడ నుపయోగించెదరు."

"మీరేవిధముగనైన మాసరకుఁ దీసికొనిపోఁగలిగితిరేని ద్విగుణముగ నిచ్చెదను."

"ఈవిషయము మాపయి యధికారితో సంప్రతింపవలసియున్నది."

"చూతుఁడు. దయచేసి యేవిధముగనైన నేర్పాటుఁజేయగలిగితిరేని మిమ్ములనుగూడ మరచిపోను."

ఈయంతిమవాక్యమును వినునప్పటికి దొరగారితత్వముశీఘ్రముగ జల్లబడినది. తిరిగి నానామధామములను గూర్చిప్రశ్నించెను. సరిగనా సమయముననే యిరువురాంగ్లేయులు, ఓడలోనికిఁ బ్రవేశించిరి. వారు నన్నాశ్చర్యముతోఁ జూడసాగిరి. పిమ్మటఁ ఫ్రెంచిభాషతో మొదటి దొరతో మాట్లాడదొడఁగిరి. పాండుచ్చేరియందుద్యోగిగనున్నపుడు ఫ్రెంచిభాషను నేర్చుకొనియుంటిని. ఆకారణమున వారిసంభాషణము నుజక్కఁగ్రహింపగలిగితిని. వారిలో నొకఁడుకప్తానునిట్లు ప్రశ్నించెను.

1. "ఈకోఁతియిచటికెట్లువచ్చినది?"

కప్తాను:—"ఇతఁడొకవర్తకుఁడు. ఇంగ్లండుసరకుఁబంపుటకై వచ్చియున్నాడు. వీడుపోలీసువాఁడుగాని, పత్తేదారుఁడుగానికాడు. సందేహింపకుఁడు."

2. "ఎవరినివిశ్వసింపఁగూడదు. ఇచటికెవ్వరిని రాకుండఁజేయుటయే యుత్తమము. ఈవిషయము మీకిదివరకే తెలిపియుంటిని. మరచినట్లున్నారు."

కప్తాను:—లేదు. మరువలేదు. ఇతనిసరకు వేసికొనినయెడల నద్దెద్విగుణముగ నిచ్చునట. అద్దెతోసరకుగూడ లభించువ్యవహారము. నష్టదాయకము కాదుగదా!

1. "ఈవిధముగ విప్పిమాటలాడుట యుచితముగాదు. ఇతఁడు ఫ్రెంచిభాష నెఱిఁగియున్నచో—"

కప్తాను:—"నేనుజవాబుదారుఁడనై చెప్పఁగలను—ఇతఁడు కాదుగదా, యితనిబాబు, తాతగూడఁ ఫ్రెంచిభాష నెఱిఁగియుండలరు."

2. "ఎట్లయినఁగానిండు, వారీదినముననే యిచటికి వచ్చెదరు."

1. "మాటలాడకుము. ఇతని సమ్ముఖమున నావిషయమెత్తకుము."

ఇట్లనుకొనుచువారు వెలుపలికి వెడలిరి.

వారిసంభాషణము విన్నమీదట నాకుమిక్కిలిసందేహముగలిగినది. వీరెవ్వరు? వర్తకులసేవకులా? లేకబందిపోటుదొంగలా? యేమైనంగానిండు. సందేహముగలిగినతర్వాత నదిత్వరితముగవదలిపోఁజాలదు.

తిరిగి కప్తానుదొరతో నొక్కటిరెండుమాటలు మాటాడి బయలుదేరితిని. కప్తానుతో సరకునేడు పంపుచుంటినని చెప్పితిని. ఆతడద్దెకు నాలుగురెట్లనిమ్మని కోరెను. అందులకు నేనును సమ్మతించితిని.

అచటనుండి పోలీసుకమీషనరునొద్ద కేగితిని. ఆయోడనంబరు, కప్తానుపేరు నాయనకు దెలిపితిని. వెంటనేయాయోడకు నిర్బంధపత్ర మంపఁబడెను.

౨

శత్రువులు వెంటనున్నారు.

నాలుగుగంటలవేళ లార్డ్డు ఎలెన్‌తోఁగూడ లార్డ్డుపేంబ్రోకునకభ్యర్థన మొసగుటకొఱకేను గంగాతీరమున కేగితిని.

అయిదుగంటలకు ఆర్కేడియాయోడ కలకత్తా రేవునందు లంగరు దింపినది. ఓడపైభాగమున నున్నతమును సన్నదనమును గలశాంతమూర్తినిల్చి చేతిరుమాలును విసరుచుండెను. లార్డ్డుఎలెనునాతోనిట్లనెను. "ఆయనయేలార్డ్డుపేంబ్రోకు"

రెండునిముషములలో లార్డ్డుపేంబ్రోకు, ఆయనసోదరి మేరీ, లేడీ క్లిఫుపాట్రాయోడనుండి దిగి తీరమునకువచ్చిరి. లార్డ్డుఎలెనువా

కభ్యర్థన మొసంగెను. అనంతరము పోలీసు కమీషనరు మొదలగువారి నిపరిచయము గావించెను. నేనుకొలదిదూరముననుండి యదియంతయు బరికించుచుంటిని. ఇంతలో లార్డ్డుఎలెను నన్ను బిలిచెను. అంతట నేను నచటకేగి నిలిచితిని. లేడీలార్డ్డులిద్దరకు ననుబరిచయముగావించెను.

లార్డ్డుపేంబ్రోకుతోగూడ నాత్మరక్షణముకొఱకై యైదువందల మంది సైన్యముండెను. వారందఱుసైనిక వేషధారులైయుండిరి. అమెరికాదేశమునఁ బ్రసిద్ధికెక్కిన యపరాధపరిశోధకుఁడొకఁడు వారిరక్షణభారమువహించి వెంటనంటియున్నాఁడు. వారందఱు నొకరితరువాత నొకరువరుసగ నోడదిగి తీరముంజేరిరి.

లార్డ్డుపేంబ్రోకు, తనపత్నియగు క్లిఫుపాట్రాతోఁ బరిచయముఁ గావించుచు నిట్లనెను:— "ఈదేశమున మీరే మాకు బరమమిత్రులరు. మానవునకుఁ బ్రాణము చాలప్రియమైనది. మాప్రాణరక్షణభారము మీహస్తగతమై యున్నది".

"నేనొకసాధారణ రాజకర్మచారిని. మీవంటి జగత్ప్రసిద్ధిఁజెందిన మహాత్మునకు మిత్రుఁడ నగు యోగ్యత నాయొద్దలేదు. కాని నాపై నేభారముంచియున్నారో దానిని ప్రాణమొసఁగియైనను నిర్వర్తింపఁగలిగినచో నేనధికభాగ్యవంతుఁడనని తలంచెదను."

"భారతీయులు కర్తవ్యనిర్వహణమున ముందువెనుక లాలోచింపరను విషయము నేనెఱుంగనిదికాదు. ఈదేశమున మీరొక రత్నము వంటివారు. ఇంగ్లండునందు మీప్రశంస వినియున్నాను"

"మీదయ, ఉదారత, సజ్జనతాదులనుగూర్చిన ప్రశంసల ననేకము వినియుంటిని. మీవంటి మహాత్ములకు సేవఁజేయఁగలిగినచో నాజీవనము ధన్యము కాఁగలదు."

లేడి ... గొంతసేపు మాటలాడి లార్డ్డుఎలెను వారంద

ఱితోఁ ... కెను. వెంట నిరువదియైదుగురు సైనికులు,

రాజప్రతినిధియొక్క యాత్మరక్షకులునగు సిక్కులు నుండిరి. లాంఛెలెను నన్ను గూడ వెంట రాఁగోరెను. కాని కొన్ని కారణముల వలన నేనచ్చటఁ గొంతసేపుండుట మంచిదని తలంచితిని. తీరమున నోడనుండి సరకు దింపుటకుఁ గొందఱాంగ్లేయులు నిలిచియుండిరి.

నేనచటి నుండి వారలఁ దిలకించుచుంటిని. నావేషమాసమయమున శుద్ధశ్వేతమూర్తివలె నున్నది. అపుడు నన్నుఁ జూచువారెవరు నితఁడు భారతీయుఁడని తలంపఁజాలరు.

పది పదునైదు నిముసములు గడచిన యనంతర మొక దొర ఘట్టముమీఁదికి వచ్చి నిలిచెను. నెత్తిపై నతఁడు ధరించిన టోపియుఁ గనులకు ధరించిన యద్దములును, అతనిని సరిగ గుర్తింప వీలులేకుండఁ జేయుచున్నవి. కొంచెము ముందునకేగితిని. మధ్యాహ్నము నేనావర్తకపు టోడయందలి కప్తానుతోఁ గూడ మాటలాడుచుండు నపు డచటికి వచ్చిన యిరువు రాంగ్లేయులలో నితఁడొకఁడు. అపుడే వారిపై నాకు సందియ ముదయించినది. తిరిగి యతని నీసమయమున నిచటఁ గాంచుటతోడనే మఱింత వృద్ధియైనది. అంతట నేనటు నిటు దిరుగసాగితిని. అతఁ డీలవేయుచుఁ జేంబ్రోకు సామగ్రిని యోడ నుండి దింపువారిలోఁ గలిసిపోయెను. కొంచెము సేపు నిలిచి తిరిగి యటు నిటుఁ దిరుగుచుంటిని. అతఁడు తన పరిచయుఁడైన యెవని కొఱకో వెదకుచున్నట్లు తోఁచినది.

నా యనుమానము సత్యమగుటకు విశేష కాలము పట్టలేదు. ఒక మనిషి యోడనుండి యొక పెట్టెను గైకొని క్రిందికి దిగెను. అతఁ డీతనిం జూచి నవ్వఁ దొడంగెను. ఆసమయమున వారిర్వురు నేమియో సంజ్ఞల నొనర్చుకొనిరి. కాని వానిని గుర్తింప నాకవకాశము కలుగలేదు. తిరిగి మొదటి దొర నాయొద్దకు వచ్చి నన్నిట్లు [illegible] చెను:—“మహాశయ! తామీదేశమునకు [illegible] తిరి కాబోలు!

నేను నవ్వి యూరకుంటిని. దొర తిరిగి యిట్లనెను:—“మీకాంగ్లేయభాష తెలియదు కాఁబోలును!”

ఇపుడీకఁ బ్రత్యుత్తర మొసంగకున్న నాపై నాతనికి సంశయము జనింపకమానదు. తిరిగినవ్వుచు నిట్లంటిని:—“అరే! నీవా గుర్తించితిని. నీవు నాప్రాణప్రియయగు మేరీయంత్యకాలమున వచ్చియుంటివి గాదా!

ఈమాట విని దొర నవ్వు నాపుకొనలేక యిట్లనెను:—“నిజము. నీవు చక్కఁగా గుర్తించితివి. నేనే.”

ఈసమయమున రెండవ దొర యతని సమీపమునకు వచ్చి నిలిచెను. నాతో మొదటి యతఁడు మాటలాడుచుండుటను గాంచి ఫ్రెంచిభాషతో నిట్లడిగెను:—“జాక్! ఇతఁ డెవఁడు?”

“ఇతఁ డొక యున్మాది. భయపడవలసిన పనిలేదు. నిస్సంశయముగ మనము మాటలాడుకొనవచ్చును.”

రెండవవ్యక్తి—“కాదు కాదు. ఇది భయపడవలసిన ప్రదేశము. ఎవఁ డెఱుఁగఁగలఁడు, ఇతఁ డున్మత్తుఁడో లేక పత్తేదారుఁడో?”

“నడువుము కొంచె మావలి కేగుదము.”

కొలఁది దూరమేగి యచటఁ గూర్చుండిరి. సుమారొక యరగంట కాలము వారచట సంభాషించి యుండిరి. వారిమాట లేమియు నాకు వినవచ్చుటలేదు. దరికేగుటకు సాహసము గలుగలేదు. కారణము వారు సందేహింప వచ్చునను తలంపే.

అచటినుండి బయలుదేరి గంగాతీరమున వర్తకపు టోడయున్న ప్రదేశమునకు వచ్చితిని. దారిలో నొక వృద్ధ మహమ్మదీయుఁడు ఖురాను జదువుకొనుచు నాయిరువు రాంగ్లేయులను మధ్య మధ్య జూచుచుఁ గూర్చుండియుండెను. నను జూచి యాఫకీరు నవ్వెను.

తిరిగి నేను మార్గమునకు వచ్చితిని. ప్రక్క నొక బండి నిలిచియున్నది. అద్దెను గుదుర్చుకొని యాబండిపై హైకోర్టు మైదానము

వైపునకు వాయుసేవనార్థమరిగితిని. బండియందు నావేషమును మార్చి వైచితిని. బంగాళీబాబువలె గడ్డము మీసముల నంటించుకొంటిని. బండివానిఁ గొంచెమాపుమని చెప్పి బండి దిగి ఘట్టమున నటు నిటు దిరుగసాగితిని. లార్డు పేంబ్రోకు శత్రువులను గనిపెట్టుచు నాయిరువురు దొరలపైనను, ఆముసల్మాను పకీరుపైనను దృష్టియుంచవలయు ననియే నాయుద్దేశ్యము. అపరాధ పరిశోధకుఁ డత్యంత సంశయాత్మకుఁడు. ఆఫకీరు నవ్వు నాకు సంశయమును గలిగించినది.

తిరిగివచ్చి మగలఁ జూచునప్పటికి, ఆయిరువు రాంగ్లేయులు నింకను మాటలాడుచునేయుండిరి. ఇపుడు వారు కూర్చుండి యుండలేదు. నిలిచి మాటలాడుచుండిరి. ముసల్మాను పకీరు వృక్షచ్ఛాయను నిలిచి నోటితో నేదియో యుచ్చరించుచు, జేతితో మాలను ద్రిప్పుచుండెను.

కొంతసేపటి కాయిరువు రాంగ్లేయులుఁ దీరమునకు వచ్చిరి. అందొకఁ డోడలోనికిఁ బోయెను. మఱియొకఁడు మార్గమున నిలిచి బండి కొఱకు వెదకుచుండెను. నేనును నా కిరాయిబండియందలి కోటుపంట్లములను బయటికిలాగి కోచిబాక్సుపైని గూర్చుంటిని. బండి వానితో నిట్లు చెప్పితిని:—"అతఁడు బండి కొఱకు నిరీక్షించుచున్నాఁడు. కావలెనని కోరినచో నెంత యద్దె నొసఁగిన నంతకే తృప్తిఁ జెంది యతనికి బండి నిమ్ము. నావిషయము నతఁడేమయినఁ బ్రశ్నించినచో నాబంధువుఁడని మాత్రము చెప్పుము." బండివానికి బహుమానమాశపెట్టియుండుటచే నతఁడు మారు మాటాడక యంగీకరించెను.

దొరగా రిద్దఱు ముగ్గుఱు బండ్లవాండ్రతోఁ గిరాయికొఱకు జగడ మాడెను. నేనాసమయమున నతనియొద్ద కేగి యిట్లంటిని:— "అయ్యా! కిరాయి యెంతయైనను సరియే. రండు."

దొర నాబండియొద్దకు వచ్చెను. నేను బండివానియొక్క ప్రాత దుస్తులను దొడిగికొంటిని.

దొర యిట్లడిగెను:—"కిల్లాకు దగ్గఱనుండు ఘట్టమునకుఁ బోవలసియున్నది. కిరాయినాలుగణాలు. సమ్మతమా?"

నేనిట్లంటిని. "సమ్మతమే. రండు."

దొర లోపలఁ గూర్చుండెను. మేమిరువురము పయినఁ గూర్చుండి బండితోలుచుంటిమి. ఆసమయమున వృద్ధుఁడగు నాపకీరు స్మరణకు రాదొడంగెను. వెను ద్రిప్పి చూచునప్పటి కాతఁడును నావెంట వచ్చుచునే యుండెను.

సూర్యాస్తమయమై యొక గంట కావచ్చినది. ఆసమయమున మేము పోర్టు ఘట్టమునకు వచ్చియుంటిమి. ఆఘట్టమున నేటి యుదయము వర్తకపు టోడ లంగరు వేసియుండుటఁ జూచితిని. ఆయోడను నిర్బంధించి కాపుదల కొఱకు నియమింపఁబడిన పదిమంది పోలీసు జవానులు తమ తమ తావులనుండి నియుక్తధర్మమును నెరవేర్చుచునే యుండిరి. బండియాగుటతోడనే దొర బండి దిగి కిరాయి నాలుగణాలను నాకొసంగెను. అచట నిలిచియున్న రక్షకభటు లిరువురు వచ్చి దొరగారికి సలాముపెట్టిరి. దొరవారల కేదియో యొసఁగెను. దానిని నేఁ గాంచియుండలేదు. బహుశః బహుమానమైయుండవచ్చును. అంత వారతనికి యోడలోనికిఁ బోవుటకు మార్గమిచ్చిరి. ప్రక్కను వర్తకపు టోడయున్నది. ఓడ నుండి యొక బలమైన త్రాడు నీటిలోనికిఁ బడియుండెను. దాని యాధారమున దొర యోడలోనికిఁ బ్రవేశించెను.

3

ఈ ఫకీ రెవ్వఁడు?

ఇదియంతయుఁ గాంచి నేను బండిని సరిగా పోలీసు కమీషనరు ఆఫీసునకు నడిపించితిని. పోలీసు కమీషనరును వెంటఁబెట్టుకొని మఱియొక నూఱుమంది సిక్కు జవానులతోఁ దిరిగి యాఘట్టమునం దుపస్థితుఁడనైతిని. ఆజ్ఞ యొసంగిన తోడనే సిక్కు జవానులు ఘట్టము చుట్టును నిల్చిరి. మేమదివఱకచ్చట పహరాలిచ్చుటకొఱకై నిలిపియున్న పోలీసు జవానుల నరెస్టు గావించితిమి.

ఘట్టమున జరుగు నీగందరగోళమును గాంచి కప్తాను ఓడ పయి కప్పున నిలిచి "ఏమి సమాచారము?" అని ప్రశ్నించెను. పోలీసు కమీషనరు తీరమున నిలిచి యిట్లు ప్రత్యుత్తరమిచ్చెను:—

"దొరతనమువారి యాజ్ఞ ననుసరించి మీయోడ నరెస్టుచేసితిమి. ఎంతవఱకు మీకడనుండి సంతోషజనకమయిన పరిచయము మాకు లభింపదో యంతవఱకు మీలో నెవరు నోడనుండి క్రిందికిరాఁజాలరు."

కప్తాని ది విని యేమియుమారాడక యోడలోనికిఁ బోయెను. ఆ సమయమున నెవరో నాబుజముపైఁ జేయివైచిరి. వెంటనే నేను ద్రిప్పి చూచునప్పటికి ముసల్మాను ఫకీరు నిలిచియుండెను. ప్రథమమున నే నతనిని గాంచినపుడు, ఇతఁడొక ఛద్మవేషమున నున్న ఫకీరని తలంచితిని. అతఁడు నను జూచి నవ్వెను. అనంతర మాంగ్లేయభాషయందు నన్నిట్లడిగెను:—"నన్ను మీరు గుర్తించితిరా?"

"నేను మిమ్మెక్కడనో చూచియున్నట్లు జ్ఞాపకమున్నది. కాని ప్రస్తుతము గుర్తింపఁజాలను."

"గుర్తింపక పోవుటయే సంభవము కాఁగలదు—పరిచయమతి స్వల్పము. కాని నేను మిమ్ముల గుర్తించితిని—మీనామము, డిటెక్టివు కమీషనరు: కృష్ణజీ రఘుపంతు."

శుద్ధమైన యాంగ్లేయభాషతో సంభాషించుచు మారువేషమున నున్న ఫకీరు నోటి వెంటనా నామమును విని నేను చకితుఁడనైతిని. అతని విశేష పరిచయ మభిలషించి యిట్లంటిని:—"మీ రేదొరను వెంటనంటి యిటకువచ్చి యుండిరో, యతని వెనుకనే నేనును వచ్చియున్నాఁడను. అతఁడొక హత్యాప్రయత్నమునకు సంబంధించియున్నాఁడని నేను సందేహించుచున్నాను. ఈసమయమున మీరతని వెనుకఁ దిరుగుట కుద్దేశమేమియో తెలిపినచో మిక్కిలి సంతసించెదను. మీకిందువలన నే విధమయిన యాపత్తియు లేకుండెనేని నిస్సందేహముగ నీ సమయమున వినుపింపఁ గోరుచున్నాను."

ఫకీరు వేషధారియగు నావృద్ధ మహమ్మదీయుఁడు నన్ను గొంచె మావలకుఁ దీసికొనిపోయి యిట్లనియెను:—"నేనొక మారువేషమున నున్న మనుష్యుఁడనని మీరు చక్కఁగ గుర్తించితిరి. ఏయుద్దేశ్యమున నీదొర వెనువెంటఁ దిరుగుచుంటినో, యీసమయమున నారహస్యమును బ్రకాశమొనర్పఁజాలను. మీ యుద్దేశ్యముకంటె నా యుద్దేశ్యమున్నతమైనది. వ్యర్థపుమాటలఁ గాలము గడపుటకిది సమయము కాదు—మీరీ సమయమున యోడ నరెస్టు చేయుటమంచిది కాదని తలంచుచున్నాను. కారణమేమన లార్డు పేంబ్రోకును హత్యయొనర్చ కొఱకింగ్లాండునం దేకుట్రబయలు దేరినదో యాకుట్రకు వీరు సంబంధించియే యున్నయెడల వీరికవశ్యము మఱికొందరు సహకారులిచట నుండియుందురు. వారందఱీసమయమున నీయోడపై లేకున్నచోఁ బలాయనులగుటకుఁగాని, సావధానులగుటకుఁగాని, సదవకాశము వారికిపుడు కలిగినది. వారవశ్యముత్తమ కార్యసిద్ధికై యన్యమార్గముల నరయు

చుందురు. కావున మీరొనర్చిన యీకార్యమును నేను బ్రశంసింపఁజాలను. వీరి కార్యక్రమమును బరిశీలించుట యుచితము? నుండెడిది"

"నేనా యద్భుతసామర్థ్యవంతుఁడగు పకీరుముఖమునుండి యీవాక్యములనువిని మిక్కిలి విస్మితుఁడనైతిని. మనస్సు నందిట్లూహలు పొడమినవి—లార్డుపేంబ్రోకుయొక్క రక్షణకార్యమునందితఁ డింతవ్యస్తుఁడై యుండుటకుం గతమేమి? మఱియు వర్తకపుటోడనసమయమున నరెస్టు గావించుటచే శత్రుపక్షము సావధానమగుటకు సుసమయము లభించినదని యితఁడింత దుఃఖితుఁడేలకావలెను? ఈ ఛద్మవేషియగు పకీరునకును, ఈ ఘటనమునకును గలసంబంధమేమి? ఈ విషయముల నన్నిటిని దెలిసికొనుట కొఱకు వ్యాకుల మధికము గాదొడఁగినది. నే నాపకీరుతో నిట్లంటిని:—"నిస్సందేహముగ నింతత్వరితగతినోడ నరెస్టు గావించుటమంచిది కానిమాటయే. శత్రువులందఱు నీయోడ పై నుండక కొందఱు బయటనుండుటయే సంభవమగునేని వారవశ్యము సావధానులగుటయు నిస్సంశయమే. కాని యీసమయమున మఱి యితరోపాయమేమియును లేదు. జరిగినదానికై వగచుటగూడ నాక భ్యాసములేదు. ఏమయినను గానిండు. మీప్రకృత పరిచయమొసఁగి నన్ను దృప్తినొందింపఁ బ్రార్థించెదను."

"ఈసమయమున నాపరిచయమును గైకొని చేయునదేమున్నది? ఈసారి సందర్శనమున సర్వము మీరు తెలిసికొనఁగలరు. ఇపుడు మీకెయ్యది ప్రస్తుతమని తోఁచునో దాని ననుసరింపుఁడు. నేనుపోయెదను."

ఇట్లని పకీరు వెడలిపోయెను. ఆయన సంభాషణమువలన నాయన యేజాతివాఁడో తెలిసికొనుట కవకాశములేక పోయినను సామాన్యుఁడుగాఁడని మాత్రము తలంచితిని. ఇంతలో పోలీసుకమీషనరు

నాయొద్దకువచ్చి యిట్లనెను:—"మీరుమహమ్మదీయ పకీరుతో నింత వఱకుమాట్లాడుచున్న విషయమేమి?"

"ఇతఁడొక ఛద్మవేషధారియగు పకీరు—ఇందలి రహస్యము నే నింతవఱకు గ్రహింపఁజాలనైతిని. అతఁడు మనవిషయముల నన్నిటి నెఱుంగును. అతనివిధ మేమియునాకుఁ జెడ్డదిగఁ దోఁచుటలేదు. నా కతఁడేమియుఁ దన్నుగూర్చి తెలుపుటకు సమ్మతింపలేదు."

"అతనిమీఁద మీకేవిధమయినసందేహము గలిగియున్నను తత్క్షణ మతని నేల నిలుపకుంటిరి?"

"సందేహించుట కతనియొద్ద నాకేవిధమయిన యాధారములు లభింపలేదు."

ఈ సమయమున నౌకనుండి గంగానదిలోని కేదియో యొక పదార్థముపడినట్లు శబ్దము వినవచ్చినది. మే ములికిపడి తీర జూడసాగితిమి. అయంధకారమునం దేమియు మాకుఁగన్పట జవానులయొద్దనున్న లాంతరుఁ దెప్పించి యందలి దీపశిఖ నుజ్వలమొనర్చి చాలదూరమువఱకు నీటిని బరిశీలించి చూచునప్పటికిని నిర్ధరించుటకు వీలులేని యేదియో యొకపదార్థము జలమునఁ దేలిపోవుచున్నదని తలంచితిమి. మనస్సునందు విషమసందేహముత్పన్నమైనది. ఓడనుండి యొకానొక మనుష్యుఁడు నీటియందుదుమికి యుండవచ్చునని తలంచితిమి. ఓడలోనున్నవారిని పిలిచితిమి. కప్తానును, అతనితోఁ గూడఁ గొందఱు నావికులు నౌకోపరిభాగమునకేతెంచి యిట్లనిరి:- "ఏమిసమాచారము?"

పోలీసు కమీషన రిట్లనెను:—"మీయోడనసమయమునఁ బరిశీలింపవలసియున్నది. మీరందులకు సిద్ధపడియుండుఁడు."

"కప్తానున్నతస్వరమున గర్జించుచు నిట్లుత్తరమిచ్చెను:—"మీరు పెద్దమనుష్యులతో నీవిధమగు కఠినమును, నిష్ప్రయోజనమును నైన

వ్యవహారము నేల చేయవలసివచ్చుచున్నదో తోఁచుటలేదు. ఇది విల్సను అండుకంపెనీవారి వర్తకపుటోడ. ఇంగ్లండునుండి సరకును వేసికొని మేమిచటికిఁ దెచ్చియుంటిమి. పోర్టుకమీషనరాఫీసునకీసమాచారము మొదటనే పంపియుంటిమి. లండను నుండి బయలుదేరు సమయమున నచటిపోర్టు కమీషనరుకుఁగూడ సమాచారము నిచ్చియుంటిమి. అవసరముగలిగినచో నిది సత్యమని మీకుఁ దెలుపఁగలము. మీరీ విధముగ సందేహింపఁదగిన దోషమెద్దియును మేము కలకత్తాకువచ్చి చేసియుండలేదు. కావున నిట్టి యనుచితవ్యవహారమొనర్చి మాకువ్యర్థముగఁ గష్టము గలిగింపవలదని తలఁచుచున్నాను."

పోలీసుకమీషనరు ఈసమాచారమువిని కొంచెము మెత్తబడెను. అదిగాంచి యాయనకు బదులుగా వారికి నేనిట్లు ప్రత్యుత్తరమిచ్చితిని:-

లో నేవిధముగను చెడ్డగఁ బ్రవర్తింపవలయునను నభిలాషమాకు
ండను రేవు నందొకానొక వర్తకునియొక్క లక్షరూప్యముల
ల సరకిపహరింపఁబడినది. ఆకారణమున నింగ్లండునుండి కలకత్తారేవునకు వచ్చిన యోడల నన్నిటిని బరిశీలింపవలసినదిగా నచటనుండి మాకాజ్ఞాపత్ర మంపఁబడినది. రాజాజ్ఞను మన్నింపకపోవుట యుచితమో, యనుచితమో మీరిపుడాలోచించుకొనుఁడు.

కప్తాను—"ఏమయినను సరియే. తప్పని సరిగఁ బరిశీలింప వలయునని యే మీ యభిలాషమైనయెడల రేపటియుదయ మట్లొనర్పవచ్చును. ఈసమయమున మాకువిశ్రాంతి నొసఁగుఁడు. ఓడను నిర్బంధముననుం చుఁడు."

నేను కప్తాను చతురతను గ్రహించితిని. అతఁడీసంభాషణమును మాకార్యము విలంబమగుటకే చేయుచున్నాఁడు. విలంబమనుచితము. నేను కమీషనరుతో నిట్లంటిని:—"మీరు నాయనురోధమునఁ ద్వరితముగ మనుష్యులను లోనికిఁబంపి పరిశీలన మారంభింపుఁడు. ఇపుడిఁకనెంతమాత్రము విలంబమగుట మంచిదికాదు."

నామాటలు వినుటతోడనే కమీషనరు నలుబది మంది సైనికులతో నోడదరిఁజేరి కప్తానుతో నోడనెక్కుటకు మెట్లను సిద్ధపఱుపుమనికోరెను. కప్తానాందోళనమున నిట్లనెను:—"మీ రేరాజాజ్ఞనాధారపఱుచుకొని యీయోడను గొల్లగొట్టఁ దలంచుచున్నారో యాయాజ్ఞాపత్రమును ప్రథమమున నాకుఁ జూపుఁడు. అన్యథాశరీరమునఁ బ్రాణమున్నంతవఱకు మీలో నెవ్వరినిగూడ నీయోడపై నడుగిడనీయఁజాలను. అవసరసమయముల నెట్లు ప్రాణములఁద్యజింపవలయునో మాకుఁ దెలియును."

సరిగ నీసమయముననే గుభేలుమను శబ్దమొకటి నాకర్ణములం బడినది. ఇదియు మొదటి శబ్దమువలెనే యేదోయొక భారపదార్థము జలమునఁబడినట్లున్నది.

వెంటనే సైనికులకు నోడ నెక్కుట కాజ్ఞ నిచ్చితిని. వారిలోఁ గొందఱు సైనికులు, ఓడ త్రాళ్ళ యాధారమునఁ బయికెక్కిరి. వారు పైకెక్కినతోడనే కప్తాను, అతనితో నుండు వాఁడును త్వరితముగా నోడలోనికిఁ బోయిరి.

సైనికులోడ నెక్కి మెట్లను దింపిరి. మేము [illegible]ను వానిపై నుండి యోడనెక్కితిమి. నేనును గమీషనరు [illegible] భాగమునం జొరబడితిమి. సమ్ముఖముననొక టేబిలుగలదు. [illegible]లు వైపుల నావికులు కూర్చుండియుండిరి. కప్తాను క[illegible]ర్చుండి వ్రాసికొనుచుండెను. అతని జూచినతోడనే [illegible] నాసందేహమునకుఁ బాత్రులయిన యాయిర్వు[illegible]ం దొకఁడు గూడ నీసమయమున నిటలేదు.

కప్తాను మా వైపునకుఁ జూ[illegible]ప్పటియట్లు వ్రాసికొనుచుండెను. మే మాగదియందు[illegible]సైనికులఁ గాపుంచి మఱియొక గదిలోని కేగితిమి. అచ[illegible] సందేహితు లిరువురు లేరు.

ఈసారి సంశయము లన్నియు నెగిరిపోయినవి. అవశ్యము వీరందఱు లార్డు ప్రేంబ్రోకు శత్రు పక్షీయులని బోధపడినది. పోలీసు కమీషనరుతో మాటలాడి క్రింద నున్న సైనికులను గూడ మీఁదికి రప్పించి యోడ పయి భాగమున పహారా యిచ్చుట కేర్పాటుఁజేసితిమి. అనుమతి లేకుండ నోడలోని వారి నెవ్వరిని వెలుపలికిఁ బోనీయకుండ నాజ్ఞాపించితిని.

కమీషనరును నేనును దిరుగ నోడ లోపలిభాగమునఁ బ్రవేశించితిమి. ఆశ్చర్యకరమయినవిషయము—ఇంకనుకప్తాను వ్రాసికొనుచునే యుండెను. మేమచటి కుర్చీలపైఁ గూర్చుండి కప్తాను నిట్లడిగితిమి:—

“మీపేరేమి?”

“కప్తాను రిచెర్డుసన్?”

“ఈయోడ యెవరిది?”

“విల్సన్ అండు కంపెనీవారిది.”

“ఓడలో నేమి కొనివచ్చితిరి?”

“బట్టలబేళ్ళు”

“ఇంగ్లండు నందలి లార్డు పేంబ్రోకు పేరు మీరు వింటిరా?”

లార్డు పేంబ్రోకు పేరు వినినతోడనే రిచెర్డుసన్ భ్రుకుటిభంగమొనర్చి మమ్ములఁ జూడ[illegible]. లార్డు పేంబ్రోకు పేరతఁడవశ్య మెఱిఁగి యుండునని య[illegible] నాకుఁ దోఁచినది. కాని రిచర్డుసన్ ఇట్లనెను:—“లేద[illegible]తని పేరెన్నఁడు వినియుండలేదు.”

“మంచిది. సత్యమ[illegible]. ఈయోడనుండి మఱి యిరువురాంగ్లేయు లెటకైనను [illegible]డిరా? అందొకని నామము “జాన్.” మఱియొకని నామ[illegible]ఁగను. అయినను జూచి గుర్తించెదను. వారిపుడిట గాన[illegible]కుఁ గతమేమి?”

“ఈయోడయందు మేము గాక మఱి యెవ్వరును లేరు. మేము మిమ్ముల నెన్నఁడుఁ జూచి యుండలేదు. మాలో నింకను గొందఱుండవలయునని మీరెట్లు గ్రహించితిరి?”

సరిగ నిదే సమయమున నోడకు రెండవవైపున గంగానదియందుఁ దుపాకి మ్రోఁత వినవచ్చినది. నేనును కమీషనరు దొరయు నోడ పయి భాగము నారోహించితిమి. ఈసమయమున మాసమ్ముఖము నుండి యొకడింగీ మిక్కిలి వేగముగఁ బోవుచుండెను.

ఓడపై నెన్నియో చిన్ని చిన్ని బోటులు రక్షణార్థమున్నవి. అందొక దానిని నేను గంగయందు విడిచితిని. పిమ్మట మఱి యిరువురు సైనికులం దీసికొని యాబోటునఁ బ్రవేశించితిమి. పోలీసుకమీషనరు ఓడయందే యుండెను. ఓడలోని వారెవ్వరును బయటికిఁ బోకుండ నాయన చూచుచుండెను.

నేను వేగమున నాడింగీని వెంబడించితిని. కనుపి[illegible]లిర్వురు నీటియందు దుమికి, ఆడింగీపై నెక్కిపోవు[illegible] శయము. మాబోటు శరవేగమునఁ గొలఁది సేపటికి పోవుచున్న యాడింగీ కధిక సమీపమునకుఁ బ్రవేశించెను. మాబోటు సమీపించిన కొలఁది డింగీయొక్క గతి మారఁజొచ్చినది. ఇపుడు తీవ్రవేగమున దక్షిణపువైపునకుఁ బోవసాగినది. మేమును మాబోటు నావైపునకే త్రిప్పితిమి. తిరుగ డింగీని సమీపించితిమి. నేనీసారి గభీరస్వరమున డింగీయందుండువారి నుద్దేశించి యిట్లంటి[illegible]:—“డింగీని నిలుపుఁడు. లేకున్న మిత్రులుకండు, శత్రులుకండు; తప్పక నాగుండ్లబారి నుండి తప్పించుకొనఁ జాలరు.”

ఇట్లని వారివైపునకు పిస్తోలుఁ ద్రిప్పితిని. నామాటలు వినినతోడనే డింగీగతి మందగించినది. వెంటనే డింగీ నిలిచినది.

మాబోటుఁగూడ డింగీ ప్రక్కకుఁ బోనిచ్చితిమి. నేనిట్లంటిని:—

“ఎవరులోపల? శీఘ్రముగ సమ్ముఖమునకు రండు.”

నామాట సమాప్తము కాక పూర్వమే డింగీనుండి యొక మనుష్యుఁడు నవ్వుచు లేచి నిలిచి యిట్లనెను:—“ఎవరు? డిటెక్టివు కమీషనరు మిస్టరు రఘుపంతా?”

నే నతని గాంచినతోడనే గుర్తించితిని—ఆవృద్ధ మహమ్మదీయ పకీరు!!!

నే నిట్లంటిని:—“మీ రెవరిని వెంబడించితిరి?”

“మీరెవరిని వెంబడించితిరో నేనును వారినే వెంబడించితిని. ఇపుడు మీపొరపాటును గ్రహించియుందురు. మొట్టమొదటనే యోడను నిర్బంధించు ప్రయత్నము జరుగకున్నచో బహుశః వీరి తంత్రమునెల్ల గ్రహింపఁజాలియుందుము.”

“శత్రువుల కవకాశ మిచ్చుట మంచిదా?”

“[illegible]—అవకాశమిచ్చుట మంచిదికాని మాట. అట్లొనర్చుట [illegible]పుడు సదవకాశముకలిగినది. ఏలయన:—లార్డు పేం[illegible]త్య [illegible]ప్రపంచు కుట్రతో సంబంధించియున్నారనుటకు వీరి విపక్షమున నెట్టి ప్రమాణములేదు. చట్టము ననుసరించి వినిన సంగతులు ప్రమాణ స్వరూపములుగ భావింపవలనుపడదు. వీరల నిచట నిర్బంధించుట కంటె నింకేమియుఁ గన్పట్టుటలేదు. అనంతరము వీరు లండను నగరమునకేగఁ దలంచినపుడు, అనుమతినిచ్చి తీరవలయును. ఈసారి వారు తలపెట్టిన కార్యమునందకృతకార్యులైనప్పటికి విశేషనష్టమేమియు నుండఁజాలదు. తిరుగ మఱియొక క్రొత్త కుట్ర నల్లెదరు. తిలమాత్ర మాకుట్రనుగూర్చి బహిర్గతము గాకుండ నుంచుటలో వీరి కీయనుభవము జక్కఁగ నపుడు తోడ్పడక పోదు.”

“మీకు లార్డు పేంబ్రోకు సంబంధమయినసర్వవిషయములు దెయున్నవి. ఆయనకు సంభవించు మంచిచెడ్డలపైఁగూడ దృష్టినే

యున్నాను. ఈసమయమునఁ గృపయుంచి మీపరిచయముఁ గలిగించినచోఁ గృతజ్ఞుఁడ నయ్యెదను.”

“నేనును మీవలెనే పేంబ్రోకుయొక్క శుభచింతకుఁడనని యిదివఱకే మీకుఁ దెలిపియున్నాను.”

“ఈవిధమైన శుభచింతకులు కొలఁదిగనుందురు. మీపేరును దెలిపినచో మీకేమి యాపత్తి?”

“ఉన్నది. కావుననే యేవిధముగను నా పరిచయ మొసఁగుట కసమర్థుఁడ నగుచున్నాను.”

“మీరు పోలీసు విభాగమునకు సంబంధించినవారని తలంపవచ్చునా!”

“చెప్పియుంటిని—ఈసమయమున నెట్టి పరిచయము నీయఁజాలను. వ్యర్థకథనమున కిది సమయముకాదు. ఓడ పయినుండి గంగలోని కురికిన యిరువురిని గుర్తించితిరా?”

“ఇరువురు మనుష్యులు గంగయందు దుమికిరి, ఆశబ్దమును వింటిని. ఓడపైని నేనదివఱకు గుర్తించిన వారిరువురులెరు. వా రిరువురు దుమికి పారిపోవుచున్నారని నే నపుడు తలంచితిని. తరువాత తుపాకి మ్రోఁత వినవచ్చినది. ఆశబ్దము బహుశః మీరొనర్చినది కావచ్చును.”

“నేను ప్రథమముననే యొక డింగీపై వచ్చి యోడలోని వారెవ్వరు దుమికి పోకుండుట కొఱకచట వేచియుంటిని. మీరు, ఓడ దగ్గఱకు వచ్చినతోడనే యొకఁడును, పిదప మఱియొకఁడును, గంగలోనికి దుమికిరి. నేను వారిని వెంబడించితిని. నాయుద్దేశ్యము గ్రహించి వేగముగ వా రీదుకొనుచుఁ బోఁదొడంగిరి. నేను వారిని భయపెట్టుటకై పిస్తోలుతో శబ్దము చేసి పెద్దస్వరమున నిట్లంటిని:—“మీరొక యడుగు ముందుకు వెళ్ళితిరేని నాపిస్తోలుతో మిమ్ములఁ గాల్చిచంపెదను.” ఇది విని వార గాధజలంబున నంతర్హితులైరి.”

“ఈసమయమున వారి ననుసంధించుటకై ప్రయత్నించుట వ్యర్థము. తిరిగి వెడలి పోవుదము రండు.”

“మీరోడమీఁదికిఁ బొండు. ఓడయందున్న వాగలనందఱి నీసమయమున నిర్బంధించుట యుచితము. నేను మీతోఁగూడ నచటికి రాఁజాలను. అట్లొనర్చిన వారందఱు నన్ను గుర్తింపవచ్చును.”

ఇట్లని యాఛద్మవేషధారియగు పకీరు డింగీని మఱియొక వైపునకుఁ ద్రిప్పుకొనిపోయెను. నేనాపకీరు కథనమును గూర్చి యాలోచించుచు నోడలోనికి వచ్చితిని.

౪

వారంటు.

లార్డుఎలెన్ కథనము

లార్డుపేంబ్రోకు కలకత్తానగరమున కేతెంచిన రెండువారముల యనంతరము ఇంగ్లండునందలి లార్డుచాన్సలరు యొద్దనుండి యొకతంతి నాకు చేరినది. నిమ్నలిఖితవృత్తాంతమందుఁ గలదు.

“యార్కునగరమునందలి సుప్రసిద్ధవ్యాపారియగు జార్జిహేమిల్టను పుత్రుఁడగు రిచెర్డు లార్డుపేంబ్రోకునకు విరుద్ధముగ నొకహత్యాభియోగమును మోపియున్నాఁడు. అందలివివరము లివి:—సుమారారుమాసములకుఁ బూర్వమాయన తండ్రితోఁగూడ లార్డు పేంబ్రోకు స్కాట్లండు, భ్రమణమొనర్చుటకై బయలుదేరియుండెను. కొలఁదిదినములకు లార్డుపేంబ్రోకు తిరిగివచ్చెను. హేమిల్టను సమాచారమేమియుఁ దెలియలేదు. ప్రస్తుతము ‘టో’ నదీతీరమున మానవకంకాళ

కటి దొరకినది. కొందఱు దానిని హేమిల్టను కంకాళమని స్థిరపఱుపఁ బ్రయత్నించుచున్నారు. ఆయన పుత్రుఁడగు రిచర్డది తనతండ్రి కళేబరమే యని యనుచున్నాఁడు. లండను న్యాయస్థానము నందీయభియోగమొనర్పఁబడినది. బహుశః చాలత్వరితముగనే లార్డుపేంబ్రోకు పేర వారంటు బయలుదేరవచ్చును. మహారాజుగారును మంత్రివర్గమును, ఈవార్తను విని మిక్కిలి యుద్విగ్నులు, విచలితులునైయున్నారు. లార్డుపేంబ్రోకును విపత్తులఁ ద్రోయవలెనను తలంపునఁ గూర్పఁబడిన మఱియొక తంత్రమిదియని మావిశ్వాసము. లార్డుపేంబ్రోకే హేమిల్టనును హత్యయొనర్చినాడని విపక్షపుసాక్షులవలన నిదర్శనములు స్పష్టరూపమునఁ బ్రమాణితములగునట. అట్లయినచో లార్డుపేంబ్రోకు కఠోరచట్టముఖమునుండి బయలుపడుట మిక్కిలి కష్టముకాఁగలదు. తామీవిషయము లార్డుపేంబ్రోకుతోఁ జెప్పి ప్రత్యుత్తర మిందులకాయనయేమి యొసంగునో నాకు వెంటనే తెలుపుదురుగాక!

నే నీవృత్తాంతము నందుకొని లార్డుపేంబ్రోకును గలియనేగితిని. లేడీక్లిపుపాట్రా, లార్డుపేంబ్రోకు, ఆయనసోదరి మేరి, ముమ్వురుఁగలిసి యొకగదియందుఁ గూర్చుండి వివిధములగు విషయముల ముచ్చటించుచుండిరి. నేనాసమయమున నాగదిం బ్రవేశించితిని.

లార్డుపేంబ్రోకు నాయుదాసీనముఖముగాంచి కారణమునడిగెను. మేరీ వేగముగవచ్చి యత్యంతాగ్రహముతో నుదాసీనతకుఁ గారణమడుగఁ జొచ్చెను. మేరీయొక్క చంచలసరళసుందర ముఖారవిందము నాకుఁ జాలప్రియమును గలిగించినది. కొలఁదిదినములకే యామె నాహృదమున స్థానమేర్పఱచుకొనెను.

నేనిట్లంటిని, “లేదు—విశేషమేమియుఁ గన్పట్టదు. లార్డుపేంబ్రోకుతో నత్యవసరవిషయ మొకటి మాటాడవచ్చితిని.”

వెంటనే లార్డుపేంబ్రోకువచ్చి నాకరస్పర్శముఁ గావించెను. నేఁటిని:—"మీతోఁ గొన్నిగుప్తవిషయములు మాటలాడవలసి యున్నది—కొలఁదిసమయ మేకాంతమునఁ గూర్చుందుమా?"

పేంబ్రోకు నామాటలు వినినతోడనే వరండాలోనికి వచ్చి స్థితుఁడయ్యెను. మేరీకూడ నాయనవెంట వచ్చుచుండెను. నేనామె రాక కభ్యంతరము సూచించితిని. ఆమెభయపడి చింతానిమగ్నచిత్తమున నచటనొక కుర్చీపైఁ గూర్చుండెను.

తరువాత పేంబ్రోకుతో నిట్లంటిని:—"నేడొక యశుభసమాచారమును వినిపింపవచ్చితిని. మీరందు నిర్దోషులగుదురని నేనాశించుచున్నాను."

నామాటలు విని యాయనచకితుఁడై విచలిత చిత్తమున నిట్లనసాగెను:—"నన్ను హత్యయొనర్చ్చుటకు, మఱియొక నవీనమార్గమున శత్రువులు తంత్రమేమైన పన్నిరిగాఁబోలు! బహుశః అటువంటిదేమై యుండవచ్చు నీవార్త."

"కాదు. అట్టిదికాదు. ఇది యంతకంటె భయానకము. ఇదికూడ శత్రుదళముయొక్క నూతన తంత్రముతప్ప మఱియొకటికాదని మావిశ్వాసము. యార్కునగరవాసియగు నొకానొకవ్యక్తియు, మీరును గలిసి స్కాట్లండు భ్రమణ మొనర్చుటకై వెడలియుండిరి. అనంతరము మీరు తిరిగివచ్చితిరి. అతనిజాడ యేమియుఁ దెలియుటలేదు. ఇది యాఱుమాసములనాటి విషయము. ప్రస్తుతము 'టో' నదీతీరమున మానవకంకాళ మొకటి దొరికినది. మీరే యతనిని హత్య గావించి యుందురని కొంద అనుచున్నారు. హేమిల్టను కుమారుఁడగు రిచర్డు, ఆకంకాళము తనతండ్రిదేయని యనుచున్నాఁడు. ఇంతేకాదు. ఆయన లండను నగరపు న్యాయస్థానమందు మీపైనొక హత్యాభియోగమునుగూడ మోపియున్నాఁడు. లార్డుచాన్సలరు నేడునాకు తంతిద్వారమున—"

ఈసమయమున లేడీక్లివుపాట్రావచ్చి పేంబ్రోకుహస్తమును గైకొని కాతరభావమున నిట్లనఁదొడఁగెను:—"ఎట్టిగుప్తవిషయమును గూర్చి మీరీసమయమున నాలోచించుచుంటిరో దానిని నాకు శీఘ్రముగఁ దెలుపుఁడు. సందేహభయములు నాహృదయమునఁ బ్రవేశించి కలతనొందించుచున్నవి."

పేంబ్రోకు దరహాసమొనర్చి యిట్లనెను:—"క్లివుపాట్రా! నీవింతగా భయపడనేలా కో! నీవుభయపడవలసిన విషయమిం దేమియులేదు. తానెప్పటికైనను తాపపడఁగలిగెడు దోషమెద్దియు నింతవఱకు ప్రేంబ్రోకుగావించియుండలేదు. ఈశ్వరసవిధమున నేనుసిర్దోషిని. అనుతాపివలెఁగాని, భీతిగ్రస్థునివలెఁగాని, కాపురుషునివలెఁగాని నేనాయనయెదుట నెన్నఁడు నుపస్థితుఁడఁగాఁజాలను. వీరునివలె నిల్చెద. మానవసమాజము నన్ను హత్యాకళంకితుని గావింపవలయునని పడుచున్న ప్రయాసమునుగాంచి దుఃఖితుఁడనుగాని, భీతుఁడనుగాని, యగుటకుఁ గారణము గన్పించుటలేదు. ఇదితప్పక శత్రుదళముయొక్క నూతన తంత్రము. లార్డుఎలెన్! మీరింకను జెప్పవలసినదికలదా!"

నేను మాటలాడుటకుఁ బూర్వమే క్లివుపాట్రా యాందోళనముతో నిట్లనెను:—"ప్రియమయిన పేంబ్రోకు! విషయమేమియో నాకుఁగొంచెమయినఁ దెలియలేదు. వివరముగ నాకుఁ దెలుపుము."

పేంబ్రోకు—"మఱేమియులేదు. శత్రుగణమింకొక క్రొత్తయెత్తు వేసియున్నారు. యార్కునగరనివాసియగు హేమిల్టనును నేనాఱుమాసములకుఁ బూర్వము హత్యయొనర్చితినని లండనునగరపు న్యాయస్థానమున నభియోగము పెట్టఁబడినదఁట."

ఈమాట వినినతోడనే క్లివుపాట్రాయతని భుజముపై తలయుంచి రోదించుచు నిట్లనియెను:—"ఆహా! నాప్రియమైన పేంబ్రోకు! సత్యముగ నీవునిర్దోషివి. ఈశ్వరుఁడు నిన్నవశ్యము రక్షింపఁగలఁడు."

నేనిట్లంటిని:—"లేడిక్లివుపాట్ర! కొలఁది ధైర్యమును వహింపుము. అధీరవు కావలదు. విపత్సమయమున ధైర్యావలంబన ముచితము. మనస్సును గుదుటబఱచుకొనుము. నేనింకను జెప్పవలసినది కలదు."

"మీరింకను జెప్పవలసినది కలదా? చెప్పుడు! శీఘ్రముగఁ జెప్పుడు!!"

"తలంచుచున్నాను.—ఒకవేళ మీరు త్వరితముగ లండనునగరమున కేగవలసినచ్చునేమో!"

"ఎందుకొఱకు"

"రాజాజ్ఞ."

"విలియము మహారాజునకు మీపైఁ జాలయనుగ్రహము. ఆయన యిట్టి నిష్ఠురాజ్ఞ నొసంగియుండునా"

"మహారాజు, ఆయన మంత్రివర్గము, మీపై విశేషాదరము గలిగి యుండిరనుట నిస్సంశయము; కానిచట్టమతికఠోరము. చట్టసమ్ముఖమున ధనవంతుఁడైనను, దరిద్రుఁడైనను శిరము వంచవలసినదియే. సత్యముగ వారియనపై నేరము నారోపించినయెడల దానినుండి విముక్తి పొందుటకొఱకైనను, అవశ్యము పేంబ్రోకచటి న్యాయస్థానమున నుపస్థితుఁడు కావలసియున్నది."

"అట్టియాజ్ఞ మీకేమయిన వచ్చినదా?"

"ఇంతవఱకు రాలేదు. త్వరితముగ రావచ్చును."

"ఎట్లు?"

"వారంటు రూపమున"

ఈమాటలు వినుటతోడనే క్లివుపాట్రా లార్డుపేంబ్రోకుపైఁబడి స్మృతి విహీనురాలయ్యెను.

౫

హత్యాభియోగము

(ఇంగ్లండునందలి టైమ్సుపత్రమునుండి యుద్ధృతము.)

సుమారాఱుమాసముల నాడాకస్మికముగ యార్కునగరవాసియగు హేమిల్టను అదృశ్యుఁడయ్యెను. లార్డుపేంబ్రోకుతో నతనికి గాఢమైత్రి కలదు. లార్డుపేంబ్రోకు, హేమిల్టను కలిసి యొకనాడు స్కాట్లండు భ్రమణమునకై బయలుదేరిరి. నాటినుండి హేమిల్టను జాడ పొడకట్టుటలేదు. ప్రస్తుతము 'టో' నదీతీరమున నొక మానవకంకాళము దొరకినది. హేమిల్టను పుత్రుఁడగు రిచర్డును మఱికొందఱునుగలిసి యాయస్థిపంజరము హేమిల్టనునదనిస్థిరపరచి సర్ హార్బట్టు, స్పెన్సర్, న్యాయస్థానమున హత్యాభియోగమును ప్రవేశపెట్టియున్నారు.

విశ్వసనీయుఁడగు మావిలేఖరియొకఁడు జార్జి రిచర్డుతోఁ గలియఁగ లార్డుపేంబ్రోకు తనతండ్రిని హత్యగావించెననియు నది నిస్సందేహమనియుఁ జెప్పియున్నాఁడు. ఇందుకుఁ బ్రమాణముగఁ గనులార గాంచిన సాక్షులాయనయొద్ద నున్నారఁట. వారాసాక్ష్యమును న్యాయస్థానమునఁ బ్రమాణిత మొనర్చుటకు బద్ధకంకణులై కూడ నున్నారఁట.

లార్డుపేంబ్రోకువంటి ధార్మికుఁడును, బుద్ధిమంతుఁడును దూరదర్శియు న్యాయపరాయణుఁడునగు మనుష్యుఁడు తన పాపరహితమగు పవిత్రహృదయ మీవిధమునఁ గలుషితము గావించునా యను ప్రశ్న సహజముగ నీసమయమున బయలుదేరవచ్చును. ఇందేదియో యొక వికటరహస్య మిమిడియుండకపోలేదు. లేడీక్లివుపాట్రాతో వివాహమయిననాటనుండియు నాయనకుఁ గొందఱు శత్రువులై యున్నారని

మే మెఱుఁగుదుము. వారాయనను హత్య యొనర్చుటకుఁగూడ సిద్ధముగ నున్నారని వినియున్నాము. ఈయభియోగమున తన నిర్దోషిత్వమును స్థిరపఱచుకొనుట కాయన శీఘ్రముగ నిటకు రావలసివచ్చును.

....

దయార్ద్రహృదయుఁడగు మన మహారాజుగారు మిక్కిలి దుఃఖమును వెలిబుచ్చుచు లార్డుపేంబ్రోకున కొక జాబు నిండియాకు వ్రాసియుండెను. ఇదియంతయు నాయన విరోధులచేఁ గల్పింపఁబడిన తంత్రమనియు పేంబ్రోకు నిర్దోషియనియు మహారాజుయొక్క పూర్ణవిశ్వాసము. మావిశ్వాసముగూడ నదియే. లార్డుపేంబ్రోకు వంటి సర్వప్రియుఁడును, సజ్జనుఁడునునగు వ్యక్తి పైనీవిధముగ భీషణహత్యాపరాధము మోఁపఁబడుటను గాంచి లండనునగరవాసు లెట్లుందురో మేము చెప్పఁజాలము. ఈశ్వరుఁడీవిపత్తునుండి యీ మహాపురుషు నుద్ధరించుఁగాక!

సర్ హెర్బర్టుస్పెన్సరు సముఖమున జార్జి రిచర్డుయొక్క
నివేదన పత్త్రానుకరణము.

(౧) యార్కు నివాసియగు జార్జిహేమిల్టను పుత్రుఁడను. నాపేరు రిచర్డు. నాతండ్రి వ్యవసాయవాణిజ్యముల విశేష ధనమార్జించి జనసమాజమున విలక్షణప్రభుతాపాత్రుఁడయ్యెను. లార్డుపేంబ్రోకుతోఁగూడ నాయనకు గాఢమైత్రి గలదు. గత సెప్టెంబరు పండ్రెండవ తేదినాడు లార్డుపేంబ్రోకు మాయింటికి మాతండ్రిని జూచుటకు వచ్చియుండెను. ఏకాంతమున జరిగిన వారి సంభాషణయందే యేవిషయము లాలోచింపఁబడినవో వానినిగూర్చి నేనేమియుఁ జెప్పఁజాలను. వారిరువురుఁ గలిసి స్కాట్లండు వెళ్ళెదరని యనంతరము తెలిసినది. రెండు దినముల తరువాత లార్డుపేంబ్రోకు తిరుగ మాయింటికివచ్చి

నాతండ్రిని దీసికొనిపోయెను. పోవునప్పుడు నాతండ్రి మాత్ర మొక నెలవఱకు నింటికిరానని చెప్పియుండెను.

మాసము లొకటిరెండు గతించినను నాతండ్రినిగూర్చి నాకేమియుఁ దెలియలేదు. నేనాయననుగూర్చి లార్డు పేంబ్రోకునకు జాబువ్రాసితిని. ఒకనెల పదునైదు దినములనాడు లార్డుపేంబ్రోకు నాతండ్రిని స్కాట్లండునందు విడిచి తిరిగి వచ్చెనని మాత్రము నాకుఁ బ్రత్యుత్తరమూలమున విదితమైనది. తదనంతర మాయనకుఁగూడ నాతండ్రియొద్దనుండి యేవార్తయు లేదఁట. ఆపత్రముఁగూడఁ దమ యవలోకనార్థమిందుతోఁ జతపరుపఁబడినది.

అప్పటినుండియు నీవిషయమున విశేషానుసంధాన మొనర్ప నారంభించితిని. ఈయనుసంధానమునకు ఫలస్వరూపముగ లార్డుపేంబ్రోకు నాతండ్రిని హత్యయొనర్చినాడని దృఢవిశ్వాసము కలిగినది. ఇందునుగురించి నాయొద్ద ననేక ప్రమాణములు గలవు. కారణము లొక కొన్నిఁటి నీక్రింద సూచించుచున్నాను.

‘టో’ నదీతీరమున నొక మానవకంకాళము లభించినది. ఆ నదీతీరమున కనతిదూరమున నిరువురు కాపులు నివసించుచున్నారు. వారిట్లు చెప్పుచున్నారు:—“సుమారు రాఱుమాసములకు ముందొకనాటి సంధ్యాసమయమున లండనునగరమునందలి ధనికులగు నిరువురు లార్డులు, ఒక సౌందర్యవతిని వెంటనిడుకొని యీనదీతీరమున విహరించుచుండుటను గాంచితిమి. కొంతతడవునకా యిరువురుపురుషులలో వాదప్రతివాదములారంభమై తుదకు కొట్లాటగాఁ బరిణమించినది. ఆస్త్రీ మధ్యవర్తినియై వివాదమణఁచుటకు మిగులఁ బ్రయత్నించియుండెను: కాని

లాభమెంతమాత్రము లేకపోయినది. అంతట మేము మాగృహములకు వెడలిపోతిమి. రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతమున నది యందొక భారపదార్థము పడినట్లు శబ్దమును వింటిమి. మరుచటిదినము వారెవ్వరు మాకుఁ గాన్పింపలేదు." వారే యేగుర్తులు ఆ పురుషులను గూర్చి చెప్పుచున్నారో వానిని బట్టి వారిరువురు మాతండ్రియు, నాయన మిత్రుఁడగు లార్డు పేంబ్రోకునని తలంపవచ్చును.

(ఖ) ఆదినమురాత్రి సుమారు తొమ్మిదిగంటలవేళ లండను నివాసులగు స్మిత్తు, తామసను, అనువారు 'టో' నదియందు చేపలు వేటాడుటకై స్టేషను వైపునకుఁ బోవుచుండిరి. వారా సమయమున లార్డుపేంబ్రోకొక శవమును నదియందు త్రోయుచుండుటను గాంచి యున్నారు. వారావిషయమును వెల్లడి సేయుదుమని భయపెట్టునప్పటికి వారిని బాధించుట కొఱకు లార్డు పేంబ్రోకు కొందఱు దుష్టుల నియుక్తమొనరించెనఁట. ప్రాణభయమువలన వారీనగరము విడిచి మఱియొక చోటికిఁ బోయి యున్నారు. లార్డు పేంబ్రోకు ఇండియాకు వెడలిన యనంతరము వారు వచ్చి యీవిషయమును మేజస్ట్రీటు ముందు సాక్ష్యమిచ్చియున్నారు.

(గ) పదిపదునైదుదినములకుఁ బూర్వమొక బెస్తవాఁడు 'టో'నదీ తీరమున (ఎచట కాపులు లార్డు పేంబ్రోకును మాతండ్రిని స్త్రీని జూచియున్నారో యచట) చేపలకొఱకు వలవేయ మానవకంకాళమొకటి దొరకినది. నేనా కంకాళమును స్వయముగఁ గాంచితిని. నాతండ్రి శిరముసకత్తిచే నరుకఁబడిన మచ్చయొకటి కలదు. దాని స్పష్టచిహ్న మీకంకాళమునం దిప్పటికిని వర్తమానము. ఏడాక్టరా సమయమున నాతండ్రికి

వైద్యముచేసి యుండెనో యాతఁడీవిషయమునఁ దెలుపుసాక్ష్యముఁగూడ నిందు జతపఱచితిని.

(ఘ) కాపు లే స్త్రీ విషయమై చెప్పియుండిరో, ఆమె వృత్తాంతము యథాసాధ్యము నేను సమకూర్చి యున్నాను. అందువలన జరిగిన వ్యవహారమున కంతయు నాస్త్రీయే మూలమయినట్లు కన్పట్టుచున్నది. ఆమె పేరు 'మేరియాలూయిసా.' తండ్రిపేరు 'జోసెఫ్ రాబర్టు.' నివాసస్థానము లండను నగరము. మేరియాలూయిసాను లార్డు పేంబ్రోకు మిక్కిలి ప్రేమించుచుండును. ఆమెకూడ, ఆయనను వివాహ మాడవలయునను నధికోత్సాహమును గలిగియుండెను. కారణమేమియో తెలియదు. ఆమె తండ్రియైన 'జోసెఫ్ రాబర్టు' ఈవివాహమున కంగీకరింపలేదు. లార్డు పేంబ్రోకు రహస్యముగనైన నామెను వివాహమాడ సిద్ధముగ నుండెను.

(ఙ) ఈ తంత్రమునకు నాతండ్రినిగూడ సంబంధింపఁజేయుటకసత్యవాక్యముల ననేకము చెప్పి లార్డుపేంబ్రోకు స్కాట్లండు తీసికొనిపోయెను. అచట నాయన తండ్రివలనఁ దనఘృణితమైనట్టి గుప్తవివాహమునందు సహాయమభ్యర్థించెను. నాతండ్రి యందులకసమ్మతిని వెలిబుచ్చి యీరహస్యమును బ్రకాశమొనరించెదనని భయపెట్టెను. తనరహస్యము బయల్పడు నను భయమున లార్డుపేంబ్రోకు నాతండ్రిని హత్యనొనర్చియుండెను.

(4) తదనంతర మాయన యాస్త్రీని రహస్యముగ వివాహమాడెను. వివాహము నియమవిరుద్ధమగుటచే నాయన మఱియొకచోట నామెనుంచెను. ఆరమణి యింతవఱకు జీవితయైయున్నది. సాక్ష్యము కొఱకామె నిచ్చటికి తాము రప్పింపవలసియుండును.

(౫) ఈ లార్డు పేంబ్రోకు పునః క్లివుపాట్రాయను పేరుగల మఱి యొక రమణిం బాణిగ్రహణ మొనర్చియున్నాఁడు. ఆమెసహి తముగనిపుడాయన భారతదేశభ్రమణ మొనర్పనేగియున్నాఁడు.

"ఈఘటన మనోన్యసాక్ష్యద్వారమున నాతండ్రియగు జార్జి హేమి ల్టనును లార్డుపేంబ్రోకు హత్యయొనర్చినట్లు స్పష్టప్రమాణితమగుచు న్నది. కాఁబట్టి హంతకుఁడైన లార్డుపేంబ్రోకు కొఱకరెస్టు వారంటు పంపఁగోరుచున్నాను. ఆయనను నిర్బంధించి శీఘ్రముగ నీహత్యాభి యోగమును విచారణముఁ గావింపవలయునని విన్నవించుకొనుచు న్నాను."

ఇంగ్లండునందలి హెచాన్సలరు లార్డుఎలెను పేర వ్రాసినపత్రము.

లండను. ౧౬—౩—1835

"విలియము మహారాజు వాదులవాదమును విశ్వసింపక లండను న్యాయస్థానమునందలి ప్రధానన్యాయమూర్తికి వాదులపక్షపు సాక్ష్య మును దీసికొని యందలి సత్యమును నిర్ధారిత మొనర్చుట కాజ్ఞనొ సంగెను.

విచారణమునం దొకవిధముగ కేసు సత్యమని ప్రమాణితమయినది. లార్డుపేంబ్రోకు నరెస్టుచేయుటకు పుట్టువారంటుపై మహారాజుయొక్క సంతకమావశ్యకము. అందుచే నావారంటుకాకిత మాయన సన్నిధికం పఁబడినది. మహారాజీకేసును విశ్వసింపఁజాలక సంతకము చేయుటకు నిరాకరించెను. పార్లమెంటు నందిందుపై తర్కవితర్కము లారంభ మైనవి. అరెస్టువారంటు పంపకపోయినచోఁ బ్రజలమనస్సుల యందనేక సంశయము లుత్పన్నములై లార్డుపేంబ్రోకు దోషమును స్థిరపఱచె దరు. కావున వారంటు పంపుటయే యుత్తమమని లార్డుపేంబ్రోకు మిత్రగణముకూడ వాదించుచున్నారు. చక్కఁగ విచారణముజరిగి యాయన నిర్దోషిత్వము వెల్లడియైన యెడలఁ బ్రజల కాయన యధిక

యుఁడు, శ్రద్ధాభాజనుఁడుఁ గాఁగలఁడు. ఇందుసందియముం డదు. మహారాజు విలియ మీవిషయ మామోదించి సంతకమొన ర్చియున్నాఁడు. దానిని దీనితోఁ బంపుచున్నాను.

తాము లార్డు పేంబ్రోకున కీయాజ్ఞాపత్రమును జూపి యాయనను లండనునగరమున కంపుటకు వలయునేర్పాటులను జక్కఁగ నొనర్చె దరుగాక!"

లార్డుఎలెను కథనము

నేనీ వృత్తాంత మందు కొనినవెంటనే దుఃఖమాపుకొనఁ జాలక లార్డుపేంబ్రోకు గృహమున కేగితిని. ఆయన యొక గదిలో కుర్చీపైఁ గూర్చుండి వార్తాపత్రికం జదువుచుండెను. ననుగాంచి లేచి నిలిచెను. నేనేమియు మాటాడక వారంటు పత్రమాయన హస్తమున నుంచి తిని. అందిట్లున్నది.

వెస్టుమినిస్టర్ కేసిల్

17—3—1835

లార్డు పేంబ్రోకను నీవు లార్డు హేమిల్టనను యార్కు నివాసినొక నిని హత్యయొనర్చినట్లు, ఒకపక్షపు సాక్ష్యమువలన స్థిరపడినది. కావు న నీనిర్దోషిత్వమును బ్రకటించుకొనుట కొకటవ మెయి తేదిని పయి న్యాయస్థానమున నీవు హాజరుకావలసియున్నావు.

ఈవారంటు బయలుదేరిన యనంతరమునుండి హత్యాపరాధులగు ఖయిదీల గణనమున నిన్ను జేర్చుచున్నాము.

"విలియం"

ఇది కాంచినతోడనే ఖిన్నవదనుఁడై కుర్చీపైఁ గూలబడెను.

లూయి సాయెవర్

(ఫ్లిపుపాట్రా డైరీనుండి యుద్ధృతము.)

20—9.—1834

నేటికిఁ గొలఁదిదినములనుండి లార్డు పేంబ్రోకు వ్యాకులచిత్తుఁడై నట్లు కన్పట్టుచున్నాఁడు. కారణ మెంతమాత్రమును వెలిబుచ్చుటలేదు. అట్టి యుదాసీనస్థితి యందాయనను నేనెన్నఁడుఁ గాంచియుండలేదు. మా వివాహకమిఁక రెండుమాసములలోఁగానున్నది. అట్టిసమయము నం దాయన యప్రసన్న చిత్తుఁడైయుండుటఁగాంచి దుఃఖము మితిమీఱు చున్నది.

నేడాయన (పేంబ్రోకు) వచ్చి కొన్నిదినము లెచటికో పోవలయునని చెప్పి నాసమ్మతిని బడసియుండెను. పోవున దెచటికో? యెందు కొఱకో చెప్పియుండలేదు. ఇంతియగాక యీవిషయమునఁ బ్రశ్నించుటకుఁగూడ నిష్టపడియుండలేదు. నాకు మిక్కిలి దుఃఖము గలిగినది. నేనేల యాయన యవిశ్వాసమునకుఁ బాత్రమైతిని?

సంధ్యాసమయమున విలియము నను గలియనేతెంచును. నేనతని కనేకవిధములఁ జెప్పితిని. మాయిర్వురకిట్లు సంభాషణము జరిగినది.

నేను "విలియం! చాలరోజులనుండినిను నాసోదరునిగ భావించుచుంటిని. అట్లే నీయందుఁ గడుంగడు శ్రద్ధాభక్తులనుగూడఁ గలిగియుంటిని. నాప్రేమయందు స్వార్థమణు మాత్రమైనను లేదు. నీవును నట్లేనిస్వార్థ పవిత్రభావమున నెల్లప్పుడు నావిషయమున నుందువని యూహించుచున్నాను."

విలియం—"స్వయముగ దోషివై యితరుల నిర్దోషులఁ గమ్మని యుపదేశించుట శోభించునా! నీవు నన్ను నిస్వార్థునిగనుండఁ గోరుచున్నావు. కాని నీహృదయమెట్టి గభీరస్వార్థ పూరితమో దానిని గొంచమైన నీవు తలంచుటలేదు. జగత్తునందుపదేశక స్థానమ భిలషించుట యత్యంత సహజమైనను కార్యతః ఆపదవియందు యోగ్యతను బడయుట చాలకఠినము."

"వాస్తవమే. నాహృదయమెట్టి స్వార్థమున నేవిధముగ నిండియున్నదో తెలుపుము."

"ఏకారణమున ననునీవు వివాహమాడఁదలంచుటలేదు? నాకట్టి రూపములేదు. నాద్వారమున—నీకే రూపతృష్ణకలదో యదితీరదు. అందువలన ననువివాహమాడిన నీకెన్నఁడు సౌఖ్యము గలుగదని తలంచితివి. పేంబ్రోకుతో వివాహమును గావించుకొనిన సుఖమును బొందెదవు. పేంబ్రోకు నెందుకొఱకు నీవు వివాహమాడఁ దలంచుచున్నావు? నీవాయన రూపము నాకర్షించితివి. నీలాలసత్వమాయనవలనఁ దీరును. లాలసత్వము తృప్తియగుటచే నేసుఖము గలుగుచున్నదో యాసుఖమున నీవు సౌఖ్యవంతురాలవయ్యెదవు—నీయీ యాచరణము కేవలము స్వార్థసాధనమున కొజ్వలంతదృష్టాంతముగాదా!"

"నాపయి నీకుఁగలప్రేమ యాతయుఁగూడ నీవిధమయిన స్వార్థమున మునిఁగియుండలేదా!"

"నేను నాదుర్బలత నంగీకరించుచున్నాఁడను. మఱియు నందువలననే యుపదేశకుని యాసనము గ్రహణ మొనర్చుట లజ్జాజనకమని భావించుచున్నాను. మన సెపుడు నాంతరికసౌందర్యము నాకర్షింపదని చాలకాలమునుండి వినుచున్నాను. కాని యెన్నఁడును విశ్వసింపలేను. నేడు నాజీవనమున దానిని ప్రత్యక్షముగఁ గాంచితిని. ఆవిషయముల నన్నిటి నిఁకఁ దలంచుట నిష్ప్రయోజనము; వ్యర్థము. ఏమయినగానిమ్ము. మీవివాహ మెపుడు?"

"నవంబరు 20 తేదీని"

"ఎచట జరుగఁగలదు?"

"స్కాట్లండునందుఁ దనజమీందారీలో జరుగవలెనని పెంబ్రోకు అభిప్రాయము; కానిమహారాజుమహారాజ్ఞులయభిప్రాయముమాత్రము లండను నగరమున జరుగవలయుననియే. వారుస్వయముగనుపస్థితులై వివాహముఁ గావింపఁ గుతూహలపడుచుండుటచే మేమును దానినంగీకరించితిమి."

"నాయభిప్రాయముగూడనదియే. లండనునగరమునందేయైనచో నేనందుబాల్గొనుటకవకాశముండఁగలదు."

"అందుబాల్గొనుటలో నీకేమియుఁ గష్టము గలుగదుగదా!"

"లేదు. కష్టమేలకల్గును! ఆశయున్నఁ గష్టముండును. మనస్సును దృఢపరచుకొనఁజాలనంతవఱకుఁ గష్టమునుబొందితిని. నినుబొందఁగోరి నాజీవన సౌఖ్యమంతయు నీయధీన మొనరించితిని. తిరిగిచూచునప్పటికంతయుదుఃఖము.ఆభావమిపుడు పోయినది.నినుగ్రహించుటలోపొరపాటుగావించితిని.నేడునీసముఖమున మారుహృదయము, మారుమనసు, మారుప్రాణమున నుపస్థితుడనైయున్నాను. ఉపదేశములకు విశేషావసరమిపుడేమియులేదు. ఎట్లయిననునసరే నీవివాహసమయమున నాపవిత్రప్రేమకు చిహ్నస్వరూపముగ నేమయిన యుపహార మొసంగుటకిష్టపడియెదవా?"

"అవశ్యము. మిక్కిలియత్నముననను, అదరముననుగ్రహించెదను."

"నేనిపుడు దానిని వెంటఁగొనివచ్చితిని. నీయామోదమునకుఁ బాత్రమగునో కాఁజాలదో తెలుపుము?"

ఇట్లని విలియము స్వర్ణనిర్మితమై శిల్పచాతుర్యమునుబ్రకటించునొక చిన్నమందసము నాహస్తమునసుంచెను. ఆమంజూషపై సుందరము

లగునక్షరములనిట్లు లిఖింపబడియున్నది:—"ఆంతరికప్రేమకు స్మృతిచిహ్నముగ భగినీస్వరూపయగు క్లివుపాత్రాకర్పింపఁబడినది."

పెట్టెయాంతర్భాగమున మిక్కిలి విలువగలిగిన వజ్రహార మొకటియు సుందరరత్నాంగుళీయక మొకటియుఁగలవు. నేనువిలియమీవిధమయి నయుదారనిస్వార్థభావమును బ్రకటించుటంగాంచి నేను విస్మితురాలనైతిని. ఏవిలియము నాకొఱకింత లాలాయితుఁడు నున్మత్తుఁడునై యుండెనో—ఎవడునాకొఱకుఁ బ్రాణమునుగూడ విసర్జింపఁబ్రతినఁబూనియుండెనో యతనిహృదయమునందిట్టి యాశ్చర్యకరపరివర్తనము గలుగునని నేకలనైన నెంచియుండలేదు. విలియము సుందరుఁడు. ధనవంతుఁడు. బుద్ధిమంతుఁడు, విద్వాంసుఁడు, పరహితుఁడునగునొక సుహృదయపురుషుఁడనుట కనేకోదాహరణములు లభించినవి. ప్రజలుగూడ నతఁడొక పరమసాధువని భావించి మిక్కిలి శ్రద్ధాభక్తులనర్పించుచుందురు. అతఁడు హృదయపూర్వకముగ నను బ్రేమించుచున్నాడని నేనెఱింగియు, నేనతనిని బ్రేమింపఁజాలకపోయితిని. ఎందులకుఁ బ్రేమించుటలేదు? ఇందులకుఁ బ్రత్యుత్తరము నీయ నేనసమర్థను. మనమీ ప్రపంచమున జటిల రహస్యభేదనము గావింపజాలము. ఏకారణమున పెంబ్రోకును బ్రేమించితిని? ఎందులకు విలియమును దిరస్కరించితిని? అను ప్రశ్నములకు సమాధాన మొసంగుట నాశక్తికతీతము.

నే నశ్రుపూర్ణనయనముల నాపెట్టెను దిరిగి విలియముహస్తమున నర్పించి యిట్లంటిని:—"విలియం! నీవు ధన్యుఁడవు. నీకీప్రపంచమున సత్యసుఖము ననుభవింప నధికారివి. నీ స్నేహసమ్ముఖమున నేనెల్లపుడు ఋణపడియుందును. నేను నీయుపహారమును బ్రత్యాశించుటలేదు. నీస్నేహప్రేమముల కెప్పుడును వంచితనుగాకుండ నుండవలయునని యీశ్వరుని బ్రార్థించెదను. ఆస్నేహచిహ్న స్వరూపమగు నీయుపహారము నాకెంత మూల్యవంతము, ఆదరణీయము, నగునో, యిపుడు వచించుట వ్యర్థము.

విలియ మిట్లనెను:—"నాయాకోరిక నీయాదరణమునకుఁ బాత్ర మగుటచేఁ బ్రసన్నుఁడనైతిని. నీయెడ నాస్నేహము, రీతియెల్లప్పుడు నొకేవిధమున నుండఁగలవు—ఎల్లప్పుడుఁ బొందఁగలవు. నీవు నాస్నేహమునకుఁ బాత్రురాల వగుటచే పేంబ్రోకుగూడ నాస్నేహమునకుఁ బాత్రుడయ్యెను. నేనాయనకుగూడఁ గొలఁదిగ నుపహారప్రధాన మొనర్చుట యుచితము. కాని ఆయననాకపరిచితుఁడు. ఇందుచేత నాలోచింపవలసివచ్చినది. నీవు నాకాయన పరిచయము లభింపఁ జేసెదవా?"

"నే నవశ్య మాయనతో నీకుఁ బరిచయముఁగావింతును. ఆయనకు నీతో సాక్షాత్సంబంధమేమియు లేకున్నను పరోక్షవిషయములఁ గొన్నిఁటిని వినియున్నాఁడు. ఇందువలన నాయన నీవిషయమునఁ నధిక భ్రమకు లోఁబడియుండెను. మీయిరువుర కిదివఱకే పరిచయమొనర్ప నాయాంతరికేచ్ఛయైనను సాహసింపఁజాలకపోతిని. కాఁగల యంత త్వరితముగఁ గావించెదను. అట్లొనర్చిన పేంబ్రోకు నిను చక్కఁగఁ దెలిసికొనఁగలఁడు."

"మంచిది. నేను పోవుచున్నాను. వివాహమునకుఁ బూర్వము నాకు వార్తనంపుము. పేంబ్రోకు అనుమతిపైఁ బరిచయముఁ గావించుట మంచిది. సమ్మతమగునేని, ఆక్షేపణములేదు. కానిచో నాయనను విరక్తిఁజెందించిన దానవయ్యెదవు."

ఇట్లని విలియమ్ వెడలిపోయెను. నేనాయన పరివర్తనముఁ గాంచి యీశ్వరునకు ధన్యవాదము లర్పించితిని. అతని వాక్యములు నాహృదయమున జాగ్రుతములై యున్నవి.

ప్లేమావుధి 6—10—1834

నేడు మేమిచట నుంటిమి. స్కాట్లండునుండి పేంబ్రో కిచటికి వచ్చెను. ఏదో యొక విశేషకార్యమున నాయన స్కాట్లండు వెళ్ళెనని

మాత్రము తెలిసికొంటిని. కార్యమేమియో తెలుపలేదు. ఆవిషయమై ప్రశ్నించుటకుఁగూడ నిష్టపడలేదు. నాహృదయమున ననేకవిధము లగు సందేహము లుత్పన్నము లగుచున్నవి. ఎందువలననో తెలియదు.

నేటి సంధ్యాసమయమున పేంబ్రోకు కొంచెముదాసీనముననున్నట్లు కాంచితిని. ఆయన ప్రసన్నతకై నేను 'పియానో' పై నొక సుందర గీత మారంభించితిని. ఆయన యావైపునకు ధ్యానమీయలేదు. కారణమేమాత్రము గ్రహింపఁజాలకపోతిని.

ప్లేమువుధి 9—10—1834.

మామూలుగ నేటియుదయ మాయనవాయుసేవనమున కరుగలేదు. నన్నొంటరిగ విహరించి రాఁగోరెను. నేను వెడలితిని. మనసునం దేమియు నుత్సాహములేదు. త్వరితముగ నిల్లు జేరితిని. ఆఫీసునందుఁ గూర్చుండి పేంబ్రోకు తనయాంతరంగిక కార్యదర్శితో నేటి తపాలు వచ్చుటలోనైన యాలస్యమునకుఁ గారణమారయుచుండెను. ఏదో యొక యత్యావసరమయిన యుత్తరము నేటి టపాయందుఁ ద్వరితముగఁ గాంచవలయునను తలంపున ఆయన వాహ్యాళికేతెంచియుండ లేదని యపుడు తలంచితిని. ఇంతియకాదు. ప్రతిదినము టపాప్రథమమున నాచేతికందుచుండెడిది. నేడట్లు కాఁగూడదను తలంపున నన్నొంటరిగ విహరించి రాఁగోరెనను నొక విషమసందేహ ముత్పన్నమై నాహృదయము నాందోళన మొనర్చెను.

నేనిల్లుఁజేరునప్పటికి పేంబ్రోకు నప్పుచుఁ ద్వరితముగఁ దిరిగివచ్చుటకుఁగల కారణమేమని యడిగెను. నేను యోజించి "ఎండ యధికముగ నున్నది. ఛత్రమును గొనిపోవుట మరచితిని. తిరుగఁ దీసికొని పోయెద" నంటిని. ఈమాటలువిని పేంబ్రోకుమేడపై కరిగి ఛత్రమును గొనివచ్చి నాకొసంగెను. కొంతదూరము నన్ననుసరించి వీధిలోనికి వచ్చెను. నేనిట్లని యాయనను వెనుకకుఁబోఁగోరితిని. "నేడునేనొంట

రిగఁ దిరిగెదను. ఆడువాండ్రు నిర్భయసాహసికతలనొందుట మంచిది కాదా !" పేంబ్రోకు కొలఁదిగ నవ్వి వెనుకకుఁ దిరిగిపోయెను.

నేను తిన్నగా పోస్టాఫీసుసముఖమునకు వెళ్ళి నిలిచితిని. పోస్టాఫీసు మాగృహమున కనతిదూరమున నున్నది. కొంతసేపటికి తపాలు గైకొని తపాలవాండ్రు బయలుదేరిరి. వారివెంటనే మాకుత్తరముల నిచ్చు భటుఁడుగూడ బయలుదేరెను. నేనచటనిలిచియుండుట నతఁడుగాంచి యాశ్చర్యపడెను. అతఁడు వంగి వందనమొనర్చి నాహస్తమున నాటి తపాలునుంచెను. నేనతిత్వరితముగ నాయుత్తరముల నన్నిటిని విప్పకుండ విలాసములఁ బరిశీలించితిని. స్కాట్లండునుండి రాఁబడిన యుత్తరమం దొకటికలదు. దానిపై నాదృష్టి ప్రసరించినది. పయివిలాసమొక స్త్రీచే వ్రాయఁబడినట్లున్నది. సందేహములావిర్భవించి నాహృదయమును కలఁతజెందింపసాగినవి. తిరుగ నాయుత్తరములనన్నిటిని నింట నిమ్మని యాతని కొసంగితిని.

త్వరితముగా నింటికి వచ్చితిని. క్రిందిభాగమున నుండి పేంబ్రోకు నాకై నిరీక్షించుచుండెను. ననుగాంచి నవ్వుచు నిట్లనెను:—"క్లైవు పాట్రూ! నిస్సందేహముగ నేడు నీవొక గొప్పకార్యముఁ జేసితివి. నీజీవనమునం దొంటరిపాటునఁ జరించుట కిదియె ప్రప్రథమము. మహారాజ్ఞి యిందుకొఱకు నీకుఁ దప్పక బహుమాన మొసంగఁగలదు. ఆమె స్త్రీలయొక్క నిర్భయతను మిక్కిలి ప్రశంసించును" నేసిందుల కేమియుఁ బ్రత్యుత్తర మొసంగక దరహాస మొనర్చితిని. నేటి తపాలు జూచిన యనంతరమునుండి యదివఱకు లేని ప్రసన్నత యాయన నావరించినది. నాయనుమానముకుఁ బాత్రమయిన స్కాట్లండు ఉత్తరము దీనికిఁ గారణమా?

కొంతసేపెవ్వియో కొన్ని విషయములు ముచ్చటించి పేంబ్రోకు స్నానాగారమునకు వెడలిపోయెను. నేను పయిగదిలోనికేగితిని.

అచట టేబిలుక్రింద నొకజాబు తుంపులుతుంపులుగాఁ జించి పారవేయఁబడియుండెను. నాధ్యానమావైపున కాకర్షించినది. నేనా ముక్కలనన్నిటిని బ్రోగుచేసి జాబుయొక్క యాకృతినిదేఁ బ్రయత్నించితిని. ఎంత ప్రయత్నించినను లాభము లేకపోయినది. ఆముక్కలయందలి కొన్ని మాటలివి:—"మరువవద్దు" "మీదయ" "జీవనసహచరి" "చంచలహృదయుఁ డవిశ్వాసి" కడుదుఃఖమున నుంటిని." ఇట్లు సంబంధరహితములైయున్నవి. తుదకొకముక్కదొరకినది. అందిట్లున్నది:—"తమ లూయిసా" వ్రాఁతనుబట్టిచూడఁగా నీలేఖ నాయనుమానమున కాస్పదమైన స్కాట్లండులేఖయే యని స్పష్టమైనది.

ఇదియంతయుఁ గాంచినమీఁదట నాసందేహ మొకవిధముగ విశ్వాసమైనది. లూయిసాయను నొకరమణి స్కాట్లండునుండి జాబువ్రాసెనని తలంచితిని. ఇంతియకాదు. ఆరమణి పేంబ్రోకునకు విశేషపరిచితయు, బహుశః అధికస్నేహపాత్రియునైయుండును. అపుడాయన స్కాట్లండు పోయియుండుటయు నారమణినిగలియుటకొరకే. ఈవిషయమును గోపన మొనరింపఁదలంచి నాకడుపు సంతృప్తికరప్రత్యుత్తరము నొసంగియుండలేదు. నన్నీవిధమున మోసము జేయనవసరమాయనకేలకల్గె? ఇంతవఱకు నాపై నాయనకుఁగాని, ఆయనపై నాకుఁగాని యెట్టియధికారము స్థిరపడియుండలేదు. నియమానుసారవివాహ మింకను జరుగలేదు. ఆయన కిష్టముగాకున్న సహజముగ విచ్ఛేదము కావచ్చును.

నేడీవిషయము బయల్పఱచుట యుచితము. హృదయమత్యంత ఖిన్నమైపోయినది. అవిశ్వాసమువలెఁ గష్టపెట్టు దుఃఖము స్త్రీకిమఱి యొకటుండదు. మానవప్రతారణము! నీకు ధన్యవాదము.

10—10—1834.

నిన్నటిదినమున పేంబ్రోకుతో సర్వము మాటలాడితిని. నేను పోష్టాఫీసునకు వెళ్లుట, ఉత్తరముయొక్క ముక్కలను జతపఱచి చదువుట, యుచితముగాదని యాయన తలంచెను. ఆఘటనము నేనెఱుఁగకుండ నుండవలెనను తలంపున నాయన యట్లుచేసియుండలేదు. ఈ ఘటనము నెప్పుడు నెవరితోడను వచింపనని యొకరికాయన ప్రతినఁ జేసియుండెను. ఎవరికో యావిషయముగూడ బయలుపరుపలేదు. ఆమెనుగూర్చి సందేహించుట కెట్టికారణములేదు. ఆవిషయమున నన్ను నిర్భీతితో నుండగోరెను. ఆయనహృదయ మతిశుభ్రము, నిర్మలమునై యున్నది. ప్రతారణము, ప్రవంచనము, శఠత్వము, మొదలగునవి యాయన హృదయమున స్థానమును బొందలేదు. సత్యముగ నేనాయన యాచరణప్రవర్తనములఁగాంచి మనుష్యుఁడుకాడు; మనుష్యరూపముననున్న దైవావతారమని భావించితిని. ఇట్టి సత్యవాదియు, ధార్మికుఁడును, జ్ఞానియునగు మనుష్యుఁడు ప్రపంచమున నెక్కుడుగ దృగ్గోచరముకాడు.

౭

పేంబ్రోకు జీవనరక్షణము

(క్లైవు హాట్రా డైరీనుండి యుద్ధృతము.)

లండను 22—11—1834.

నిన్న మావివాహ మయినది. విలియము మావివాహసమయమున నుపస్థితుఁడయ్యెను. మావివాహజీవనము సౌఖ్యముగ గడువవలెనని ఆయన యీప్రార్థనామందిరము నందందఱితోఁగలిసి ప్రార్థిం

చెను. పేంబ్రోకు సమ్మతినిబడసి విలియము నాయనకుఁ బరిచయముగావింపఁదలఁచితిని. కాని విలియము మఱియొక సమయమునఁ జేయవచ్చునని యనుటచే నూరకుంటిని.

నేడతఁడు నాకును పేంబ్రోకునకును ఉపహారముల నంపెను. నాకొక వజ్రహారము, రత్నాంగుళీయమును, పేంబ్రోకు కొకబంగారు గడియారపు గొలుసునందుండెను. వానిమూల్యమంతయు నొక లక్షరూప్యము లుండవచ్చును.

లండను. 25-12-1834

నిన్నటిదిన సంధ్యాసమయమున మేమువాహ్యాళికిఁ జనుచుంటిమి. 'బీడన్‌పార్కు' సమీపమున నొకతుపాకి శబ్దమును వింటిమి. తోడనే యొకగుండు పేంబ్రోకుటోపీ నానుకొని మాబండి పైభాగము భేదించుకొని పోయెను. వెంటనే పోలీసువారికి వర్తమానమంపితిమి. వారిప్రయత్నము నిష్ఫలమయ్యెను. నేడులండను నగరపురహస్యాపరాధపరిశోధక విభాగమునందలి యొకయున్నతోద్యోగి మముఁ గలియనేతెంచెను. ఇదియంతయు విలియమ్ అల్బర్టువలన జరిగియుండునని యాయనయభిప్రాయము. నేనెఱిఁగినంతవఱకు విలియము హృదయమింత నీచమయినదని తలంపను. పేంబ్రోకు కొలఁదిగ విశ్వసించెను. విలియముపక్షమున నేనొకటి రెండువాక్యములఁ బలికితిని. ఆయన వానికిచెవియొగ్గలేదు.

లండను. 27—12—1834

నిన్నమార్గమునందొక పేదపాదిరి మముఁ గలిసెను. అతఁడేమయిన నిమ్మనియాచించెను. ఆసమయమున నాతని కొసంగుటకు మాకడనేమియు లేకపోవుటచే మావెంటనింటికిఁ దోడ్కొనివచ్చితిమి. అతనిని గ్రిందిగదియందుంచి మేముపయికి పోయితిమి. కొంతసేపటికిఁ గ్రిందికి వచ్చిచూడ నతఁడటగాన్పింపఁడు. మాకుసందియము గలిగినది. దుష్టు

డవఁడో నాడుమాపై గుండువదలినప్పటి నుండియు మేమెచటికేగినను పత్తేదారుని వెంటనిడుకొనుచునే యున్నారము. నిన్ననతడుమాకెంట లేకపోలేదు. మేమాపాదిరికొఱకు వెతకుచుంటిమి. ఆసమయమున పత్తేదారుఁడగు 'డేవిస్' వచ్చియిట్లడిగెను:—"మీవెంటవచ్చిన యతఁ డెట్లుపోయెను?"

పెంబ్రోకిట్లనెను:—"వానినిగూర్చియే మేమును వెదకుచుంటిమి. వానినిటవిడిచి మేముపయికి వెళ్ళితిమి. తిరిగివచ్చునప్పటికిచట నతఁడు గన్పట్టుటలేదు."

డేవిస్—"అతనిని జూచుటతోడనే నాకుసందేహము కలిగినది. అతఁడొక ఛద్మవేషియగు పాదిరియని తలంచితిని. అతఁడు మిముగలిసినచోట నంతకుఁ బూర్వముచాలసేపటునిటుఁ దిరుగుచుండుటనుగాంచితిని. అపుడెవరిని భిక్షమడుగుటలేదు. కేవలము మిమ్ములనేల యడుగవలసివచ్చె?"

పెంబ్రోకు—"సత్యము. నాకునతనిపైఁ గొలఁదిసందేహము గలిగినది. కాని క్లిపుపాట్రిమాత్ర మతనియందు విశేషదయను జూపుటచే మారుమాటాడక వెంటరా నంగీకరించితిని."

డేవిస్—"అయినంగానిండు. ఇపుడతఁడెచటకేగెనో గ్రహించుట మాత్రమత్యవసరము"

ఇట్లని డేవిస్ వెడలిపోయెను. మేముపయికి వెళ్ళితిమి. రాత్రి 10 గంటల సమయమున మరలడేవిసువచ్చి యిట్లనెను. "అతని జాడయేమియుఁ దెలియలేదు"

రాత్రిరెండుగంటల సమయముననానిద్ర యాకస్మికముగ విడిపోయెను. కాంచునప్పటికి గృహమంధకార బంధురము. పెంబ్రోకునకు రాత్రి యంతయు దీపమునుంచుకొనియే శయనించునభ్యాసము. అంధకారమున నాయనకు నిద్రరాదు. గృహమంధకారమయమై యుండుటచే

దీపమువెలిఁగింపఁ దలంచితిని. కునికిపాట్లు ననువిడువకపోవుటచే నాలసించితిని. ఇంతటనింటి యందెవరో సంచరించుచున్న ట్లలుకుడు విన వచ్చినది. భయపడితిని. తలయెత్తి తిలకింప మాతలవైపున నున్న గవాక్షము తెరువఁబడియున్నది. దీపమును ముట్టింప నిప్పుపుల్లను గీచితిని. సమ్ముఖమున మెఱయుచున్న ఖడ్గము నొకదానిని గైకొని వికటాకారుఁడగు మనుష్యుఁ డొకఁడు నిలిచియుండెను. మొదట నిది భ్రమయని తలంచితిని. తత్క్షణమతఁడు నాకు ఖడ్గమును జూపుచు నిట్లనెను:—"జాగ్రత! ఏమాత్రమయిన నోరు మెదల్చితివేని, ఈఖడ్గము నీగుండెలఁ జీల్చఁగలదు."

కరమున నొరదీసిన కరవాలముం గైకొని యా వికటాకారుఁ డుచ్చరించిన వాక్యము క్షణకాలము నాకు స్మృతిలోపముఁ గలిగించినది. ఆమనుష్యుఁడుతీక్ష్ణదృష్టులఁ గత్తిని నావంకఁ జూపుచుమందమంద గమనంబున పెంబ్రోకు వైపునకుఁ బోయెను. నిద్రితుఁడైయున్న పెంబ్రోకును హత్యగావింప నాతని యుద్దేశ్యమయినట్లు గ్రహించితిని. హృదయము కంపింపఁ దొడఁగినది. మనస్సును దృఢపఱచుకొని వస్త్రము నొకదానిని నాకరవాలముపై విసరితిని. అది యాకత్తిని గప్పివేసినది. కత్తిని దీయుటకై యతఁడు త్వరితముగ సిద్ధపడెను. ఈ లోపల నే నతివేగమున బోయి పెంబ్రోకు పైఁబడితిని. ఆశ్చర్య పెంబ్రోకు లేచి కారణమడుగఁ జొచ్చెను. అంతవఱకాయన యావికటమూర్తిపైఁ బడలేదని చెప్పనవసరములేదు. నే నతని నిట్లంటిని:—"సమ్ముఖమున శత్రువు. త్వరితముగ గుండ్లఁ బ్రయోగింపుఁడు" నావాక్యము పూర్తికాకపూర్వ మాపాషండుఁడు నుండి కత్తినిదీసి పెంబ్రోకును జంపుట కుద్యమించెను. నేను బిగ్గ నఱచుచుఁ దలగడదిండు నొకదానిని వారిరువురి మధ్యకు విసరితిని. కత్తి పిడివఱకు కాదిండున దిగిపోయెను.

దుష్టుఁడు గవాక్షమార్గమునఁ బాఱిపోయెను. తన పోటు వ్యర్థమయినదనిగాని, తన పాపవాసనపూర్ణమగుట కాతంకమేర్పడినదనిగాని యాతఁడపుడు తలంచియుండఁడు. ఈశ్వరమాయ దురవగాహము. ఏసమయమున నెవరివలన నేమి కావింపఁదలంచునో యది గ్రహించుట మనశక్తికతీతము. నేనీకార్య మెట్లొనర్చితినో నాకే యాశ్చర్యముగు చున్నది. అపుడు నే నెట్టి సాహసికతను, ప్రత్యుత్పన్నమతిని బరిచయమొనర్చియుంటినో యది తలంచిన నాకీ సమయమున స్వప్నతుల్యమై యున్నది.

అనంతర మీసర్వసమాచారము పేంబ్రోకు తెలిసికొనియెను. త్వరితముగ నాయన పిస్తోలు చేతఁగైకొని గవాక్షముకడ కేగెను. సరిగ నదియే సమయమునఁ గ్రిందిభాగమున గందరగోళము వినిపించినది. వెంటనే పిస్తోలు శబ్దము లైదు వినవచ్చినవి. నేనును పేంబ్రోకును లాంతరు చేతపట్టుకొని క్రిందికివచ్చితిమి. పత్తేదారుఁడైన డేవిస్ యొకని రొమ్ముపైని గూర్చుండియుండి గొంతునదుముచుండెను. ఇంతలో మా సేవకులందఱు నచటికిఁ జేరిరి. అందఱుఁ గలిసి వానిని త్రాళ్ళ బంధించిరి. అతని జేబునందు జాబొకటియు, పండ్రెండునాళముల పిస్తోలొకటియు, మఱియొక జేబునఁ దాళపుచేతుల గుదియొకటియు

ను.

త్తేదారుఁడగు డేవిస్ అతనిని బట్టుకొనిన విధమిట్లు తెల్పెను:—

యంకాలమునుండియు మీగృహప్రదక్షిణము నేయుచుంటిని. ఏపాదిరి మిము వెంబడించిన దగ్గఱనుండియు నామనస్సున నొక పెద్ద శంక యుదయించినది. అతఁడు మీతో వచ్చి యాకస్మికముగ దృశ్యుఁడగుటచే నీయింటియందే రహస్యభాగముననో డాగియుండ వచ్చునని తలంచితిని. దాగుట కవకాశము లిటమెండుగఁగలవు. గృహమునకు నలుదెసల నుద్యానముండుటచే నందలి పొదరిండ్ల నెంతైన

దాగియుండునను నూహకలిగినది. నల్లనివస్త్రములను ధరించి యాయాంధకారమయమగు నుద్యానాంతరమునఁ దిరుగసాగితిని. రాత్రి యొంటిగంటసమయమునఁ దూర్పువైపునఁ గొలఁది శబ్దము వినిపించినది. ద్వారము నెవరో తట్టుచున్నట్లు గ్రహించితిని. ఆశబ్దము కావలివాండ్రుఁగూడఁ జక్కఁగ వినియుండిరి. నేను వారియొద్ద కేగునప్పటి కాశబ్ద మెవరొనర్చిరని ప్రశ్నించిరి. నేను వారిని ప్రబోధించి గృహపార్శ్వ చతుష్కమున వెదుకసాగితిని. ఎవ్వరును గన్పట్టలేదు.

ఈ విధమున నొక యరగంటకాలము గడచినది. మరల నెట్టి శబ్దమును వినరాలేదు. రాత్రి రెండుగంటలసమయమున గృహోపరిభాగమునుండి యొకగద్గదస్వరము వినవచ్చినది. అది మీగదినుండియే వచ్చినదని యెంచితిని. లేడీక్లిపు పొత్రాకంఠ ధ్వనివలెనున్నది. నేను తోటలోని కేగి చూడఁ బయిగవాక్షముయొక్క తెక్కలు విడివడియున్నవి. మీరేల వానిని దెరచియుండఁ గూడదనుకొంటిని. మరల నొకకొంత సేపేధ్వనియులేదు. నామనస్సున భయంకరసందేహ ముత్పన్నమైనది. మిమ్ములను బిలువవలయునని తలంపఁగా మరల నొక ధ్వనివినవచ్చినది. చూచునప్పటికి కిటికీనుండి యొకమనుష్యుఁడు దిగుచున్నట్లు పొడకట్టినది. అంతయు నపుడర్థమయినది. మీరిరువు రతనిచే హతులైయుందురని యనుకొంటిని. ఈచింత నాహృదయాంతరాళము వఱకంటి కంపింపఁజేసినది. ఏదికావలయునో యదియైయుండును. కానిమ్ము. హత్యాకారుని బట్టకతప్పదని స్థిరపఱచుకొంటిని.

నేను మెల్లమెల్లన నొకకుడ్యపార్శ్వస్థ వృక్షచ్ఛాయను దాగితిని. జేబునందున్న పిస్తోలును గైకొంటిని. అతనివైపున గురిచేసి నిలిచియుంటిని. రెండవయంతస్తునుండి యతఁడొక గోడమీఁదికి దిగుచుండెను.

మెల్లన నతఁడు క్రిందికిదిగెను. తోడనే పిస్తోలునుండి యొకగుండును పాదముల గురిజూచి విడిచితిని. వెంటనే యతఁడొకవైపునకుఁ

జాఱిపోవుచుండుటచే నా గుండతనికి తాఁకలేదని భావించితిని. వెంటఁ బరుగిడివచ్చుట నతఁడు గాంచి పిస్తోలును బైటికిఁదీసి నావంకఁజూపుచు, "ఒకయడుగు ముందునకుంచితివేని నీప్రాణమిపుడు డగిరిపోఁగల" దనెను. ఇట్టిమాటలు నేనెన్నిప్పుడు వినుచుండెడివే! కావున భయపడ లేదు. వెంటనే మఱియొకగుండువదలితిని. అతఁడు క్రిందఁబడియెను. భయపెట్టుటకొఱకయిదాఱుసారులు పిస్తోలుశబ్దములఁ గావించితిని.

పార్శ్వమున కేగిచూడ నతఁడు తిరుగ లేవఁబ్రయత్నించుచుండెను. అంతట నాతనిరొమ్ము నధిరోహించితిని. చేతితో గొంతుదబాయించి పట్టితిని. అంతట మీరందఱును వచ్చితిరి."

డేవిస్, ఒనర్చిన కార్యమునకు మేము మిక్కిలి సంతసించితిమి. బహుమానమేగాక యతని వేతనముగూడ నభివృద్ధిపఱచితిమి.

వెంటనే యతనిని గారాగృహమునకుఁ గొంపోయిరి. ఎవరివలనఁ దానీపనిచేయ నియమింపబడినదియు, వారెచ్చటనుండునదియు నెన్నివిధములఁ బ్రయత్నించినను దెలుపఁడాయె. ప్రత్యుత్తరముకొఱకు నాతని ననేకప్రకారముల హింసించిరి. అదియు బ్రయోజనకారి కాకపోయెను. వానిసాహసము మాకాశ్చర్యమును గలిగించినది. వేషభాషణముల నతఁడు ఫ్రాంసుదేశీయునివలెనుండి యుండెను.

౮

ఈ కార్యమల్బర్టు విలియము కృతమా?

మేము పైకివచ్చి యతని జేబునందు దొరకిన పత్రమును జదివితిమి. పత్రలేఖకుని నామమును గాంచి మేమందఱమాశ్చర్యము జెందితిమి. పత్రము, అల్బర్టు విలియమువ్రాసి యుండెను. అందిట్లున్నది:—

ప్రియమహాశయ! లండను 7—12—1923

నేను నాకందిన మీపత్రము కడుంగడు సంతసము నొడఁగూర్చినది. మీకార్యక్రమము దెలిసికొనఁజాలకపోవుటచే నొక్కొక్కప్పుడు చింతగలుగుచున్నది. ఈసారి ప్రత్యుత్తరము నిచ్చుటలో మీరొనర్చిన యాలస్యము నిఁక ముందెన్నఁడు జేయకుందురుగాక! ఇదియే నా యనురోధము.

సరి. లార్డుపెంబ్రోకుతోఁ గూడ లేడీక్లివు ఫ్రాటాకు వివాహమయినది. వివాహసమయమున నేను స్వయముగ నుపస్థితుఁడ నయితిని. మనుష్యుఁడు తనకుఁ బ్రియమైన పదార్థమెవ్వరికి నొసంగఁజాలఁడు. కాని నేనట్లొనర్చితిని. క్లివుఫ్రాటా సౌందర్యమునకు ముగ్ధుఁడై యేవిలియమ్ తన ప్రాణమునుగూడ నర్పించుటకు సిద్ధపడియుండెనో యావిలియమే, ఆమె వివాహసమయమున నుపస్థితుఁడై యామె నితరుల వశమొనర్చియున్నాఁడు. కేవల మింతియ కాదు. ఆమెకును, ఆమె ప్రణయభాజనుఁడైన వరునకును బహుమూల్యోపహారములను గూడ నాసమయమున నర్పించియుండెను. విధాత మానవహృదయమున నెంతకోమలతను, కఠినతను నింపియున్నాఁడు! తొలుత దుఃఖకారణమున నాతని మనస్సు ప్రేమచే నిండి నిబిడీకృతమై యనంతరము వజ్రాఘాతమునకైనను జనించనంతటి కఠినమై పోవుచున్నది. నాదశయు నట్లేయైనది. కానిమ్ము. ఈవిషయముల కిట నవసరమేమియులేదు. మానవుఁడు తన శత్రుసంహారణమున కెప్పుడు నుత్సుకుఁడై యుండు ననియే మీరు తొలుతఁ దెచ్చిన ప్రస్తావనకుఁ బ్రత్యుత్తరము. కాని రహస్యముగ నతని కనిష్టసంభవమొనర్చుట పిరికితనము. నాస్వభావ మట్టిదికాదు. అతఁడెట్లు నాకు శత్రువో నేనతనికిఁగూడ నట్టే. అతని ప్రాణము దీయుట కంగీకరించినను, అవకాశమిచ్చుట యుచితము. అట్లొనర్చుటవలన మాయిరువురిలో నొక శత్రువు హతమగుట నిశ్చ

యము. అందెంతయో గొప్పతనమున్నది. ఇదియ నాయూహ. మీకెట్లుచితమో యట్లొనర్పుఁడు.

ప్రస్తుతము, కార్యము చక్కఁగ సాగుచున్నదని చాలమంది చెప్పుచున్నారు. దుర్బలహృదయుల కిందు ప్రవేశము లేకుండఁ జేసితిరి. ఇది యెంతయుఁ బ్రశంసనీయము. లోకమునకు నాపైఁ గొంతసందియముండవచ్చును. ఉండుటలో తప్పేమి? స్వార్థమితరులకిందేమున్నది? మానవుఁడేమిచేయఁగలఁడో దానిని నేను జేసెదను. వ్యతిరేకమెప్పుడునుగాదు.

తరువాతసంగతి; మన యీకార్యమునందుఁ బ్రజ్ఞావంతులగు పత్తేదారుల యావశ్యక మమితముగ నున్నది. శత్రువిదళరహస్యముఁ వారివలె నితరులు గ్రహింపఁజాలరు. కావున నతిత్వరితముగ, నతిచతురుఁడగు పత్తేదారు నొకనిని మన పక్షమున నియమింతురుగాక!

నేను శీఘ్రముగ నైరోపాఖండమునఁ దిరుగఁదలంచుచున్నాను. బహుశః యొకటినెలలో ప్యారిసునం దుందును. అటుపిమ్మట నిటలీకేగనిచ్చించుచున్నాను.

ఈసమయమున కార్యభారమంతయు మీపైనున్నది. మీరు సుచతురులు, కార్యదక్షులు నగుటవలన నీభారమంతయు మీపై నుంచఁబడినది. మీవేతనాభివృద్ధి విషయమున నాయాంతరంగిక కార్యదర్శితో మాటలాడెదను.

విపక్షుల కపజయసంప్రాప్తమును గూర్చి మీరెక్కుడుగ స్మరణమున నుంచుకొనుఁడు.

విలియమ్"

పత్రమును జదివి డేవిస్ ఇట్లనెను:—"మహాశయ! విలియమువలన నిదియంతయు నారంభమయినదనుట కేమియు సందేహములేదు. మిమ్ముల హత్యమొనర్చుట కతఁ డిట్లారంభించియున్నాఁడు. లేడీక్లినుపాట్రాపైనాతండు ప్రేమమున్నట్లునటించుచులోలోపలనీకుట్రనంతయుఁ బన్నియుండెను."

పేంబ్రోకు—"ఈవిషయ మిట్లుజరుగునని మొదటనే యూహించితిని. కానిక్లినుపాట్రా విశ్వసింపలేదు. క్లినుపాట్రా యెల్లప్పుడు నతనినిసమర్థింపనెంచుట కేమికారణమో తెలియదు."

పేంబ్రోకు డేవిసుల కఠినవాక్యములు నాకు దుఃఖమును గలిగించినవి. దుఃఖము నణఁచుకొని యిట్లంటిని:—"మీయూహ పొరపాటు. విలియమ్ స్నేహమున బంధురాలనై నిట్లనుచుంటినని మాత్రము తలంపకుఁడు. అతని స్వభావచరిత్రములను బట్టి యిట్టి ఘృణితకార్యమెన్నఁడుఁ జేసియుండఁడని నావిశ్వాసము."

పేంబ్రోకు—"ఈ పత్రపఠనమునను నీసందియము దూరము కాలేదా!"

నేను—"పత్రమునుబట్టి నేనేమియుఁ జక్కఁగ నిర్ణయింపఁజాలకున్నాను. పత్రమెందుకొఱకు వ్రాయఁబడినదో కూడ దానినిబట్టి యూహింపఁజాలకున్నాను."

పేంబ్రోకు—"నన్ను హత్యమొనర్చుటకై గృహోపరిభాగమునఁ బ్రవేశించిన మనుష్యునియొద్ద నీపత్రము దొరకినది. ఈపత్రలేఖకుఁడు తొలుత నిను వివాహమాడ నున్మత్తుఁడైన విలియమ్. ఇప్పుడైన నీకీ విషయమున విలియమునకు సంబంధమున్నట్లు తోఁచనియెడల నీవిశ్వాసము ననుసరించి నీవు కార్యమొనర్పుము. నావిశ్వాసము ననుసరింపనిమ్ము. నే నీపాపియగు విలియమును న్యాయస్థానమున శిక్షింపఁ జేసెదను.

పేంబ్రోకు వాక్యము లాలించి నే నేమియుఁ బ్రత్యుత్తరమీయలేదు. మనసున సంశయ మొదవకపోలేదు. మానవచరిత్ర గ్రహణ మత్యంతకఠినము. విలియమ్ ప్రవృత్తి యట్లు సంభవము కాఁగూడదా?

౬

భీషణవృత్తాంతము—లేడీక్లివుపాత్రామూర్ఛ

(లార్డు ఎలెను కథనము)

లార్డు చాన్సలరునొద్దనుండి యాజ్ఞాపత్రము (వారంటు) జాబు చేరిన మూఁడుదినముల యనంతరము మరల నీక్రింది సమాచారము రాఁబడినది.

"ఇచ్చటి పోలీసు కమీషనరు నొద్ద నిరువురు మనుష్యులు సాక్ష్యమిచ్చుచు నిట్లు చెప్పియున్నారు. మేము కనులార హేమిల్టనుని లార్డు పేంబ్రోకు హత్యయొనర్చుటను గాంచితిమి. వారు పేంబ్రోకు నెఱిఁగియున్నారు.

హేమిల్టను పుత్రుఁడగు రిచర్డు మేరియా లూయిసాయను నేస్త్రీకి హత్యతో సంబంధమున్నదని యనుచున్నాఁడో యామెనుగూర్చి విచారించుచున్నాము. ఆమె స్కాట్లాండునందలి 'హార్బర్' నగరమున నుండెడిదఁట. ప్రస్తుతమామె జాడయేమియుఁ బొడకట్టకున్నది. పరిశీలింపఁగ నామెగృహమున పేంబ్రోకువ్రాసిన జాబులు చాల గనుపించినవి. ఈవార్తవిని రాజుగారును మేమును మిగులఁ జింతించితిమి. ఒకవేళ నీఘటనము సత్యమేమో!

తాము శీఘ్రముగ మహారాజాజ్ఞానుసారము పేంబ్రోకును నిర్బంధితునివలెఁ బంపుట కేర్పాటుఁ జేయుదురుగాక! మహారాజుగారిటీవల పేంబ్రోకు నందనిష్టులగుచున్నారు. వారును శీఘ్రముగఁ దమ యాజ్ఞానుసారము గావింపవలయునని యనుచున్నారు."

ఈవార్తవిని త్వరితముగా లార్డుపేంబ్రోకునొద్ద కేగితిని. లార్డుపేంబ్రోకువంటి మహనీయుని హంతకునివలె నిర్బంధించు నవసరమునాకు గలుగుట యత్యంత దుఃఖకర విషయము. వరండాయందాయనను

దర్శింపజాలకుంటిని. లేడీక్లివుపాత్రా టేబిలు ప్రక్కనుగూర్చుండియేమియో యోజించుచుండెను. నేనీవిషయము నామెతో జెప్పితిని. పత్రముచదివినతోడనే యామె ముఖలక్షణములు మాఱినవి. ఆమెతనలోఁ దానిట్లనుకొనసాగెను "మేరీయాలూయిసా! అయ్యో!! అయినచో నీఘటనము సత్యమే?" అనంతరము క్లివుపాత్రా చూచుచుండఁగనే స్మృతివిహీనయయ్యెను.

క్లివుపాత్రాస్మృతివిహీన యగుటఁగాంచి నేనుభయపడితిని. తొలుదొల్త నీవార్త నీమెకందఁజేయుట మంచిదికాదని యప్పుడు తలంచితిని. తక్షణమొకవార్తాపత్రికం గైకొని విసరసాగితిని. సమీపమున సేవకులెవ్వరులేరు. గంటకొట్టితిని. వెంటనే యిరువురు సేవకులు సమక్షముం జేరిరి. వారినిత్వరితముగ పేంబ్రోకును, ఆయనసోదరిని మేరీనిపిలువఁ బంపితిని. మేరీవేగముగ వచ్చెను. లేడీక్లివుపాత్రా మూర్ఛితావస్థం దిలకించి యుదాసయయ్యెను. కఠినమైనరాజాజ్ఞనువిన్నచో నీమెకూడనిశ్చేష్టయగునేమోయని తలంచితిని. క్లివుపాత్రాయవస్థను గొంతసేపట్లేనిల్చికాంచి మేరీ యిట్లనెను:—"ఎలెన్! క్లివుపాత్రా యిట్లున్నదేమి?"

"కొంచముమూర్ఛవచ్చినది. అంతకంటె మఱియేమియు లేదు."

మేరీమఱిమాటాడ లేదు. వేగముగఁ బోయి పాత్రతో జలమును దెచ్చి యామెముఖమునఁ జల్లసాగెను. నేనును యథాసాధ్యము విసరుచుంటిని. ఈవిధముగ నొకయరగంట కాలముగడచినది. కానియామెకేమియుస్మృతిలక్షణములు గన్పట్టుటలేదు. కనులుమూసుకొని కుర్చీపై శిరమువ్రేలాడ ఘోరమూర్ఛితయై యున్నది. ఆస్థితి వెంటనేతొలఁగక పోవుటచే నాకత్యంత సంతాపము గలుగసాగినది. పేంబ్రోకును బిలువుమని మేరీనిబంపితిని. ఆదుఃఖసమయమున కఠోరమయిన రాజాజ్ఞను ఆయనకుఁ దెలుపఁజాలక దానిని జేబునందుంచుకొంటిని.

కొలఁదికాలమునకు మేరీయు, పేంబ్రోకును గలసి యత్యధికాందోళనమున గదిఁబ్రవేశించిరి. సంక్షేపముగ జరిగినదానిని వారికిఁ దెలిపితిని. కుర్చీనుండి లేచి యామెప్రక్కనున్న మంచముపైకొఱగినగ. అప్పుడునుస్మృతి కలుగలేదామెకు. వెంటనే వారిపారివారిక వైద్యుఁడగు సర్జనుకర్జనుకు వర్తమానమంపితిని. పేంబ్రోకుక్లిపుపాట్రాశిరమును దన యొడినిడుకొని కూర్చుండెను. మేరీ యామెముఖమున నీటిని జిలుకరించుచుండెను. నేను విసరుచుంటిని.

అంతటకర్జనువచ్చెను. నాడినిపరీక్షించి జ్వరమున్నదనియు నిక్కరిన మైనమూర్ఛయనియుఁ దెలిపెను. వైద్యునివాక్యములు విని పేంబ్రోకు మఱియు శోకాకులుఁడయ్యెను. ఆయననుగాంచ నాకును దుఃఖమాగ లేదు. ఆహా! ఈవార్త మొదట నేనేల యామెకు విన్నవింపవలసి వచ్చినది?

ఆరాత్రి యంతయు మేముక్లిపుపాట్రాసేవయందు వ్యస్తులమైయుంటిమి. రాజాజ్ఞననుసరింపసాహసముగలుగలేదు. ఈగభీరమయిన శోక దృశ్యము పాషాణహృదయమునుగూడ ద్రవింపఁజేయఁజాలియుండెను. అట్టిస్థితియందు రాజాజ్ఞనుపేక్షయొనర్పకనావంటివాఁడేమి చేయగలఁడు. మానవులకు విపత్తులపైవిపత్తులు సంభవముగుట భగవానుని యకాపట్య నియమముకాఁబోలు! ఈశ్వరసృష్టియందలి గుప్తరహస్య గ్రహణము మానవాసహజము. ఇంగ్లండునందలి ధర్మాత్ములు, జ్ఞానులు, పూజనీయులు నగుపురుషులయందుత్తముఁడని పేరుప్రఖ్యాతులఁగాంచినలార్డు పేంబ్రోకునేను సాధారణ హంతకునివలె నపరాధిమైయున్నాను. పాటీపోఁజూచునపరాధివలెనే నాయనను నిర్బంధించి చేతులకు సంకెలలఁ దగిలింపవచ్చియుంటిని. భగవదిచ్ఛ నెవరెఱుంగుదురు?

రెండవదినమున డాక్టరుకర్జనిట్లనియె:— "నేను జ్వరమధికముగనున్నది. హృదయదౌర్బల్య మధికమగుచున్నది. స్మృతి యింకను

గలుగలేదు. ఆకస్మికముగఁ జిత్తమున నుత్తేజన మభివృద్ధిపొంది స్థితిగతు లిట్లయినవి." నానావిధములగు నౌషధములనిచ్చుచుండిరి. నగరియు నెందఱో ప్రజ్ఞావంతులగు డాక్టరులుగూడఁ బరీక్షించుచున్నారు. వారందఱు నాశాపూరితవాక్యములఁ దెలుపుచున్నారు. ఆవాక్యములు మేరీ పేంబ్రోకులకు కొంత ధైర్యము నిచ్చినవి. నేను గృహమునకేగ బయలుదేరితిని. మేరీ నాతో క్రిందికేతెంచి యిట్లనెను:— "ఎలెన్! ఈదూరదేశమున నీకంటె మాకు మిత్రులెవరునులేరు. మ మ్మావరించియున్న విపత్తులనుండి యుద్ధరింపగలవాడవు నీవొకరుఁడవే."

దుఃఖభాజనములైన మేరీవాక్యములు వినఁగనే నాకును దుఃఖమాగలేదు. గ్రుడ్లనీరు గ్రుడ్లఁగ్రుక్కుకొని మందస్వరమున నిట్లంటిని. "ఈ దుఃఖసమయమున నేకాదు; నేనాజన్మమును మిమ్ముల విడిచియుండఁ జాలను."

"శత్రువులు మమ్మావరించి యున్నవిధమును జూడ నాయాశ కేవలము మాకు దురాశయే."

"సర్వోపరి—సర్వముఁ దిలకించు నీశ్వరుఁడున్నాఁడు. అందువలన నెల్లప్పుడు నీదశయే యుండఁజాలదు."

"పేంబ్రోకు ప్రస్తుతస్థితినిబట్టి శత్రుకృతమగు నీకుట్రలకుఁ బ్రతీకారమొనర్పఁగలడను నాసలేదు. నీవు నన్నేవిధముగఁ బ్రేమించుచుంటివో యావిధమున నావినయ మొకఁ బాలించెదవా!"

"ఈశ్వరసాక్షికి మీకొఱకుఁ బ్రాణమునైన నర్పింపసంసిద్ధుఁడను"

"మహారాజ్ఞి నను మిక్కిలి ప్రేమించుచుండును. దయయుంచినీవామెపేర మేరీ ప్రార్థనానుసారము పేంబ్రోకును నిర్బంధార్థమగు నాజ్ఞాపత్రము కొన్నిదినములు నిలుపుమని యొకతంతినిచ్చెదవా!"

"అవశ్యము వెంటనే వ్రాయుచున్నాను. నేనును అట్టిప్రార్థన మొకటిస్వైచాన్సలరు సన్నిధికంపఁదలంచినామే గృహమునకేగుచుంటిని.

ఇందవశ్యము సఫలతకలుగునని సంపూర్ణాశయముకలదు. నాపయి యధికారులు నాకోరికను మన్నింపకుందురేని నేను రేపటిదినమే నా పదవిని ద్యజించెదను."

"వలదు. వలదు. మాకొఱకు నీవట్టి వ్యర్థప్రయాసమును బొందవలదు,మంచిది. డాక్టరులుక్లివుపాట్రానుగూర్చియేమిచెప్పుచున్నారు!"

"వ్యాధి సులభమైనదికాదు. ఐనను మరణభయములేదు. ఆరోగ్యవంతురాలగుట కధికకాలము పట్టును"

మేరీదీర్ఘనిశ్వాసమును విడిచి త్వరితముగ రావలయునని నన్ననురోధించుచుఁ బయికి వెడలిపోయెను.

గృహమునకేతెంచి యింగ్లండు రెండుతంతి సమాచారముల నంపితిని. ఒకటి హైచాన్సలరుపేర; రెండవది మహారాజ్ఞి యాంతరంగిక కార్యదర్శియగు హెన్రీమార్లీపేర.

మొదటిదీ విధము:—

"రాజప్రతినిధిప్రసాదము కలకత్తా.

21—3—1885

నిన్నమీయాజ్ఞను సారముగావింపఁ జాలకపోతిని. వార్తవినినతోడనే పేంబ్రోకు పత్ని విస్మృతిని జెందినది. ఈసమయమున నామెచిత్తమెట్టి చంచలతకాస్పదమైనను మానసిక వికారమధికమై జీవితాశయసంభవమగునని డాక్టరులనుచున్నారు. జీవనమరణముల మధ్యనున్న క్లివుపాట్రాస్థితిని జూచుచు మీయాజ్ఞను బాలింపసాహసికుఁడగానైతి. ఈసమయమున పేంబ్రోకును నిర్బంధించునాజ్ఞాపత్రము కొన్నిదినములాపుట యుత్తమమని నాయభిప్రాయము.నాయీయభిప్రాయము మీకామోదనీయము కాదేని ఈకఠోరకర్తవ్యపాలనమున నేనసమర్థుఁడను [illegible]క తప్పదు. కృపయుంచి మహారాజుగారికీ విషయము విన్నవింపుఁడు.

ఎలెన్"

రెండవదీవిధము:—

"రాజప్రతినిధిప్రాసాదము, కలకత్తా.

21—3—1885

లార్డు పేంబ్రోకు సోదరిమేరియా బెట్రిస్ మీద్వారమున మహారాజ్ఞి సన్నిధికీ ప్రార్థనమంపఁ గోరుచున్నది. లండను నగరన్యాయస్థానమున లార్డుపేంబ్రోకుపై రాఁబడిన హత్యాపరాధము ననుసరించి యాయనను నిర్బంధించుటకొఱకు యాజ్ఞాపత్రము బయలుదేరినది. మహారాజు, ఆయనను, హంతకునివలె నిర్బంధించి శీఘ్రముగ లండను బంపుఁడని యాజ్ఞాపించియుండెను. ఈవార్తవినినతోడనే యాతనిసతి దుఃఖమున రోగపీడితురాలైయున్నది. ఈస్థితియందు మహారాజాజ్ఞననుసరించిన నామెవ్యాధి మిక్కిలి భయానకముగఁ బరిణమింపఁ గలదు. మేరీ మహారాజ్ఞికిఁ బ్రేమపాత్ర. ఆకారణమున నామె మహారాజ్ఞి మహారాజుతోఁ జెప్పి కొలఁది దినములావారంటును నిలుపఁ బ్రార్థించుచున్నది. తాము కృపయుంచి మహారాజ్ఞితో నీవిషయము మాటలాడి ప్రత్యుత్తరమతిత్వరితముగఁ దంతీద్వారమునఁ బంపఁ గోరుచున్నాను.

ఎలెన్,,

తంతినిచ్చిన మూఁడు గంటలయనంతరమునాకు హెన్రీమార్లీయొద్దనుండి యీవిధమునఁ దంతి ద్వారమునఁ బ్రత్యుత్తరమువచ్చినది.

"క్రిస్టల్ భవనము, లండను,

21—3—1885

క్లివుపాట్రాజబ్బును గూర్చి మహారాజ్ఞి చింతాక్రాంతురాలైనది. ఆమె మేరీ ప్రార్థనానుసారము మహారాజున కావిషయము విన్నవించెను. మహారాజు, అభియోగ విచారణ సమయమును బొడిగింప వలయునని హైచాన్సలరున కాజ్ఞాపించియుండెను. తేదీ నిర్ణయమైనయనంతరము మీకుఁ దెల్పెదను.

ఈసమయమున పేంబ్రోకును నిర్బంధింపనవసరములేదు. ఆయన శత్రుగణము దినదినాభివృద్ధినందుచున్నది. సర్వసాధారణులయందును రాజాస్థానమునను, ఆయనగౌరవ మతిశయిల్లుటనుగాంచి కొందఱు నిర్ఘాంతులగుచున్నారు. అవసరమానన్నమైనపు డాయనపై మహారాజసముఖమున నిందలమోపుచున్నారు. ఈ సుయోగమున దుష్టుఁడగు రిచర్డు తన యభియోగమును పృథక్పఱచుకొనుచున్నాఁడు. క్రమక్రమముగ మహారాజుచిత్తము మారుచున్నట్లు మేము సంశయించుచున్నాము. ఎట్లయినను పేంబ్రోకిటకు శీఘ్రముగ వచ్చుట శ్రేయస్కరము. మహారాజ్ఞియభిప్రాయముఁగూడ నదియే. లేడీక్లివుపొట్రా శరీర మారోగ్యమగువఱకు నది యసంభవము. ప్రతిదిన మామె యారోగ్యమునుగూర్చి తెలుపుచుందురుగాక!

హెన్రీ మార్లీ"

దీనినిగైకొని పేంబ్రోకుగృహమున కేగితిని. ఆసమయమున క్లివుపొట్రాస్థితి మఱింతవికృతముగనున్నది. ఎవరిని గుర్తింపఁజాలదు. ఉదయమునకంటె నిప్పుడుజ్వరమధికము. శయ్యపైనుండి యామె ప్రలాపించుచుండెను. ననుగాంచి యిట్లనెను:—ఎవరు! విలియమ్! నిన్న నీవు నాకుపకారమొనర్చెదనంటివి. నేడు నాకొకపనిగావింపుము—స్కాట్లండువెళ్ళి మేరియా లూయిసాను వధింపుము."

అటుపిమ్మట పేంబ్రోకును బిలిచి ప్రలాపింపఁదొడఁగెను:—వ్యర్థములైన యాప్రలాపములఁగూడ నామెదుఃఖము ప్రకటనమగుచుండెను. వినుటకుఁగూడ దుఃఖకరముగనున్నది.

క్లివుపొట్రాయిట్లనుచున్నది:— "పేంబ్రోకు! నీవువంచకుఁడవు. నన్ను ప్రతారణమొనర్చితివి. విలియము నీవలె వంచకుఁడుగాఁడు." కొలఁదిసేపాగి, "మేరియాలూయిసా! మేరియాలూయిసా!! నీవు నాసమ్ముఖమున నిల్చియుంటివా? ఈవిపత్తున కంతమున్నదా!" ఇత్యాది

ప్రలాపములఁ గావించెను. తిరిగి యిట్లనెను—"ఏమంటివి? నీవు హంతకుఁడవా?"

క్లివుపొట్రాస్థితిఁగాంచి పేంబ్రోకు దుఃఖము నాపుకొనఁజాలకపోయెను. ఘనవైద్యులయిదాఱుగు రామెసేవకై నియోగింపఁబడిరి. మేరీ యామెశయ్యాపార్శ్వమునఁగూర్చుండి విసరుచుండెను. ఆమె ముఖమెత్తినై కనులనశ్రువు లొలుకుచుండెను. నే నామె నేకాంతమునకుఁగొంపోయి తంతిని వినిపించితిని. ఆమె మనసారవినినట్లు నేను తలంచలేదు.

మేరీ యత్యంతానురోధమున నాటి రాత్రియట గడపితిని. రోగిణిసపర్యకై మువ్వురు దాసీలు నియమింపఁబడియుండిరి. ప్రధానవైద్యుఁడగు చార్లెసు వారల నంపియుండెను. రోగిణికి వారు సేవ యొనర్చుచుండిరి.

నేను డాక్టరు చార్లెసును రాత్రియంతయు నటనుండఁగోరి జాబు వ్రాసితిని. రాత్రి పదిగంటలకు చార్లెసువచ్చి రోగిణిని బరీక్షించి యిట్లనెను:—రోగము కఠినమైనది. కాని భయకారణము లెవ్వియుఁ గన్పట్టవు." ఆరాత్రియంతయు మేము నిద్రింపక రోగిణి శయ్యాపార్శ్వమునఁ గూర్చుండియుంటిమి.

౧౦

ఈదాది ఎవ్వరు?

కృష్ణజీ తఘుపం తామెనుఁజూచి చకితుఁడగుటేల?

రోగిణిస్థితి రెండవదినమునఁ గూడ నట్లేయుండెను. ఆమెసేవయందే మాత్రములోపములేదు. నేనునదాయటనుండి యుంటిని. క్లివుపొట్రాకా నిర్బంధపత్రమును గూర్చినేను దెలుపకున్నచో నింతకీడుమూడకుండెడిది. ఈచింతనను విడచుటలేదు.

పదునొకండు గంటలగునప్పటికి నా సేవకుఁ డొకతంతివార్తం గొనివచ్చెను. అది యింగ్లండుహైకొమ్మిషనరుగారి యొద్దనుండి రాఁబడినది. అందలి వృత్తాంతమిది.

పార్లమెంటుభవనము, లండను
22-8-1885

మీ యనురోధమున నొకవారముదినములు, అభియోగవిచారణ సమయమును బొడిగించితిమి. అప్పటికి వారి నిటకుఁ బంపు నేర్పాటులు గావింపుఁడు. పేంబ్రోకునకిట శత్రువర్గ మధిక మగుచున్నది. ఆయన యనుపస్థితమున ననేకనిందలు మోఁపబడు చున్నవి. క్రమక్రమముగనవి మహారాజు కర్ణములఁ జొచ్చుచున్నవి. కేబినెట్టునందలి యిరువురుమంత్రులాయనకుఁ బూర్తిగ వ్యతిరేకులై యున్నారు. రిచెర్డు వారిని తఱచుఁ గలియుచున్నాఁడు. అతని దళము దినదినాభివృద్ధిఁ జెందుచున్నది. చూచుచుండఁగా నంకురము వృక్షమైనది. మహారాజుగారేడు దినములకంటె నధికముగ సమయమును బొడిగించుట కిష్టపడ లేదు. ఈదుర్దశావసరమున పేంబ్రోకునెడ మహారాజుదాసీనుఁడగుట దురదృష్టము. పేంబ్రోకుపక్షీయుఁడని మహారాజుపైఁ గూడఁ గొందరపవాదములఁ బరపుచున్నారు. ఆయన కఠోరత కిదియే కారణము. లార్డుపేంబ్రోకు త్వరితముగ నిటకువచ్చుట క్షేమకరము. క్లివుపాట్రా యారోగ్యము ప్రతిదినముఁ దెలుపుచుండుడు."

విపత్తులొంటరిగ రావు. దుర్ఘటనాచక్రమునఁ బడి మానవులు దుఃఖములపై దుఃఖము లనుభవించెదరు. హత్యాభియోగము, క్లివుపాట్రా యనారోగ్యత, శత్రుభయంకరోత్పాతము, మహారాజానుగ్రహరాహిత్యము, మొదలగు నెన్నియో యాపత్తులు పేంబ్రోకు నలముకొని యున్నవి. సకాలమున పేంబ్రోకు లండను నగరముఁ జేరియుండెనేని, ఈవిపత్తులనుండి యుద్ధరింపఁబడుటకు విశేషావకాశముండెడిః; కాని

క్లివుపాట్రా కాకస్మికముగ భయంకరవ్యాధి ఘటించి యాయనప్రయాణమున కాతంక మొదవఁ జేసెను. ఈఘటనము భవిష్యద్ఘటనములకెట్టి సహకారి యగునో చెప్పఁజాలను. స్థితిగతులు క్రమక్రమముగ నతి జటిలములగుచున్నవి.

ఆదినము మధ్యాహ్నము కృష్ణజీరఘుపంత్ నను గలియ పేంబ్రోకు గృహమున కేతెంచెను. నేనాయనను గాంచి యిట్లంటిని. విశేషములేమి?

"క్రమముగ నన్నియు వచించెదను. ప్రథమమున లేడీక్లివుపాట్రా యారోగ్యమును దెలుపుఁడు."

"మొదటికంటెఁ గొంచము మేలు. కాని డాక్టరుల కావిశ్వాసము లేదు."

"లార్డుపేంబ్రోకు మానసికావస్థ యెట్లున్నది? విపత్తులాయన హృదయముఁ గలచి వేయుచుండవచ్చును."

"విశేషముగఁ గాదు."

"అభియోగవిచారణ సమయము పొడిగింపఁ బడినట్లు వింటిని. తిరుగ నెపుడు నిర్ణయించిరి?"

"ఒకటవ తేదీ తొలగించి తొమ్మిదవ తేదికి వేయఁబడినది. అయిదాఱు దినములలో పేంబ్రోకిటనుండి పోవలిసియుండును."

"పేంబ్రోకు హంతకుడని విశ్వసింపవలసినదే? ఈవిషయమున మీ యభిప్రాయమేమి?"

"పేంబ్రోకువంటి ధార్మికుఁ డిట్టి ఘృణితకార్యము నొనర్చునని యీజీవితము నందెన్నఁడు విశ్వసింపఁజాలను."

"ఘటనమవిశ్వాస యోగ్యమయినను శత్రువుల చమత్కారవ్యూహమునుండి బయల్పడుటకు ధనమానముల నాయన గోల్పోకతప్పదు."

"నాకంతటితోఁ బోవునను విశ్వాసము లేదు."

"ఏమి శిక్షయా?"

„చేయుశతుని కృత్యములఁగాంచి యది యసంభవ మనుకొన వీలులేదు."

„పేంబ్రోకు పూర్ణముగ నిర్దోషియని నాకుబలమైన విశ్వాసము కలదు. ఇదియంతయు శత్రుపన్నాగము—ఆయన కలకత్తా ప్రవేశించుటకుఁ బూర్వమే శత్రువు లిటఁ జేరియుండిరి.—ప్రథమ ప్రమాణ మిందులకు కప్తాను రిచర్డ్సన్ యోడ. ఇంతియగాక యింకనుగొన్ని వివరములిట లభించినవి. ఇవినాస్వీయానుభవములు. ఇటనిఁక పేంబ్రోకుకు క్షేమముండదు. ఒకమనుష్యుని జంపుటకింతయోజనమెన్నడునేనెచటఁగాంచి యుండలేదు. శత్రుసంహారమున కిట్టిప్రయత్నమెవరైన నొనర్చియున్న నదిభగవంతునకే తెలియును."

„పేంబ్రోకును హతమొనర్చుట కొఱకతని శత్రువులిటకుఁగూడ వచ్చియుండిరని మీరుపూర్ణముగా విశ్వసించుచున్నారా?"

„కేవలము విశ్వసించి యూరకుండలేదు. వారివెనుక పత్తేదారుల ననుసరింపఁజేసితిని."

„ఆల్బర్టువిలియం మహాధనవంతుఁడని వింటిని. తన శత్రువినాశమున కెంత వ్యయమునైనను భరియింపఁ గలఁడనుటలో సందియ ముండదు."

„అవును. ఇంకను మఱియెందఱో యీకుట్రయందుఁబాల్గొని యున్నారు."

„మంత్రులలోఁగూడఁ గొందఱీకుట్రకు సంబంధించియున్నారట."

„అదిమిగుల [illegible] విషయము—వారిందుఁజేరుటకుఁగారణ మేమో తెలియదు. ఈసమయమున నింగ్లండునందు పేంబ్రోకుకంటె ప్రతిష్ఠగలవారెవ్వరునులేరని చెప్పవచ్చును. మంత్రివర్గమునుండిహౌస్ ఆఫ్‌కామన్సువరకు, అతని ప్రతిభావము వ్యాపించియున్నది. ఆయనయభిప్రాయముఁ గొనకుండ రాజదంపతులేకార్యము నొనర్పరు. ఈయన ప్రభావము కొందఱికి చతుశ్శూలమైనది."

„విలియముయొక్క రిచర్డ్సుయొక్క ప్రతిద్వంద్వులయొక్క దళములు గలసి యీయుపద్రవము నారంభించి యుండవచ్చునని నాకుఁబూర్తి నమ్మకము గలుగుచున్నది."

„సత్యముగావచ్చును—కాకున్న నింతటి ప్రతిభావంతుని కెదురుగ నెవరు నిలువసాహసింతురు?"

మాయిరువురకిట్లు సంభాషణము జరుగుచుండ నొకదాది యాగదిఁ బ్రవేశించెను. ఆమెను గాంచినతోడనే కృష్ణజీయులికిపడెను. కారణము నూహింపలేకపోతిని. ఆదాది యిట్లనెను—„పేంబ్రోకు మీకుశల మరయఁగోరుచుండెను."

„లేడీ క్లివుపాట్రి స్థితి యెట్లున్నది?"

„కొంచెము బాగుగనున్నది."

"మంచిది. నేనిపుడు వచ్చి చూచెదను."

దాది వెడలిపోయినపిదప రఘుపంతునిట్లు ప్రశ్నించితిని. "దాదిని జూచి నీ వులికిపడుటకుఁ గారణమేమి?"

"మిక్కిలి యాశ్చర్యము! నిన్న సంధ్యాసమయమ కప్తాన్ రిచర్డ్సన్ యోడయందలి యొక మనుష్యునితో చుండుటను జూచితిని."

„కాదు. నీవు పొరపడుచున్నావు. ఈదాదిని చికిత్సాల యమునందలి ప్రధానచికిత్సకుఁడగు చార్లెస్ రోగిణికి సేవకై నియుక్తమొనరించియున్నాఁడు."

„ఇందేగుప్తరహస్యముండదనియా?"

„అసంభవము—విశేషించి నానికటమున మఱియు నసంభవము."

„ఏమయినఁ గానిండు. నేను వెడలిపోవుచున్నాను. రేపు తిరుగ మిమ్ముల నిచటనో, లేక మీగృహముననో కలియఁగలను."

"లేడీక్లిఫుపాత్రా ఆరోగ్యము రేపు కొంచెముగఁ జక్కఁబడుననుకొనుచున్నాను. నాకు తలనొప్పి గలదు. కావున రేపు గృహముననే యుండఁగలను. లేకున్న నిటఁదప్పక కలియుదును."

తరువాత కృష్ణజీ వెడలిపోయెను. నేను పేంబ్రోకుగది కేగితిని.

౧౧

పోస్టెట్ సేవకుఁడు.

(కృష్ణజీరఘుపంతు కథనము.)

ఆదాదిని గాంచినతోడనే నాకు సంశయముగలిగినది. లార్డుఎలెను ఏమిచెప్పినను నేను మొదట నామెను, ఆయోడయందలి మనుష్యునితో మాటలాడుటఁ గాంచితిని. ఈరహస్యమవశ్య ముద్ఘాటింపనల ...సని నిశ్చయించుకొంటిని.

...మున కిల్లాకుఁ దిరిగివచ్చితిని. వేషమును మార్చితిని. ...లివానివలె నావేషమున్నది. మార్గమున బ్రవేశించి ...నికి కొంత పైకమిచ్చి యొక ...నుదీసికొంటిని. దానిని ...ని పేంబ్రోకు ప్రాసాదపార్శ్వమునకుఁబోయి నిల్చితిని. లోననుండి వెలుపలికివచ్చినతోడనే "అయ్యా! కూలివాఁడు ...లయునా?" అనియడుగుచుంటిని.

కొందఱువిని ప్రత్యుత్తరమిచ్చుచుఁ గొందఱు వినివిననట్లు నటించుచుఁ బోవుచుండిరి. అంతట నొకదాది వెలుపలికివచ్చెను. "అమ్మా! కూలివాఁడుకావలయునా?" యని యడిగితిని.

"ఔను, స్మిత్ కంపెనీనుండి మంచుగడ్డ తేవలసి యున్నది."

"మంచిది రండు."

ఈదాదిపూర్వోక్తమయినది కాదు. అయినను నీమెవలనఁగూడ గొన్నిజాడలరయ నవకాశముండునని యామెను వెంబడించితిని.

స్మిత్తుకంపెనీనుండి పదిసేరుల మంచుగడ్డను దీసికొని మేముతిరిగ వచ్చితిమి. ఆదాది వేషభాషణముల నాకేమియు సంశయముకలుగ లేదు. మంచుగడ్డతోగూడ నన్నామె పేంబ్రోకు ప్రాసాదాంతర్భాగమునకుఁ గొనిపోయెను.

ఒకగదిలో యందిరువురు దాదులుకూర్చుండియుండిరి. మంచుగడ్డ నాగదియందుంచితిని. అందొకతె పూర్వోక్తధాత్రి. కూలిందీసికొని నేను మారుమాటాడక వెలుపలికి వచ్చితిని.

క్రిందికి దిగుచుండఁగా వెనుకనుండి "కూలీ! ఓకూలి!" అనిపిలుపులువినవచ్చినవి.

పిలుపులవిని నిలిచితిని. వెనుక నాదాది నిలిచియుండెను. ఇట్లనెను:—

"నాకొక పనిచేయఁగలవా? నీ కీనాము నొసఁగెదను."

"చెప్పవమ్మా! చేయలేనిదేమియున్నది!"

"నావెంట నావలికి రమ్ము."

మేమిరువురముఁ గ్రిందికి దిగితిమి—అపుడేమియు నామెమాటాడ లేదు. మార్గమునఁబ్రవేశించిన యనంతరమామె నెమ్మదిగనిట్లనెను—

"ఈకవరును తీసికొని మంచుగడ్డను దెచ్చిన షాపునకుఁబోయియీ మందును దెచ్చెదవా?" "మంచిది." అని కవరుఁ దీసికొంటిని. కవరుపై స్మిత్తుండుకో అనివ్రాసియున్నది. బయలు దేరితిని. కొంచెముదూరముబోవనామె తిరిగిపిలిచెను. వెనుకకు వెళ్ళితిని. నెమ్మదిగనిట్లనెను—జాగ్రత! ఈకవరెవరికిఁ జూపకుము. పనియైన తరువాత మంచియీనాము దొరుకగలదు.

"తెలిసికొంటినమ్మా! ఎవరికిని జూపను."

"మందుదెచ్చి రహస్యముగ నిట నిలిచియుండుము. నేనువచ్చెదను. అంతవఱకు నెవరికినీయకుము."

"మంచిది."

మార్గమున నీటితోఁ గవరును విప్పితిని. అందున్న జాబునం దిట్లుండెను—

"లడెనమ్—ఒక అవున్సు
స్ట్రికినియా—ఒక అవున్సు
ఆర్సెనిక్—ఒక అవున్సు

డాక్టరు చార్లెస్."

ఈయోగము చూచినతోడనే నాసందేహము వృద్ధియైనది. ఈవిషపదార్థములన్నియు నేకమయినచో నొకభయంకర విషముకాఁగలదు. దీనిపై డాక్టర్ చార్లెస్ సంతకమున్నది. ఆసంతకము కృత్రిమమనుటకేమియు సందేహములేదు.

ఈకవరు చించి నాదారినేనేగినచో ఘటిల్లు విపత్తునకాతంకమేర్పడనచ్చునని తలంచితిని. కాని యీదుష్టురాలు తన మనోభావమన్యులవలన నెరవేర్చుకొనఁ బ్రయత్నించును. కావుననామె ప్రయత్నములఁ బరిశీలించుటయే యుత్తమమని తలంచితిని.

యథాప్రకారము కవరు నతికించి స్మిత్ కంపెనీకిఁ బోతిని. ఆకంపెనీ కంపౌండరు లీయోగమును జూచి యాంగ్లేయభాషయం దిట్లు మాటలాడుకొనిరి:—

"అంతయు విషము—ఎందులకో తెలియుటలేదు. ఎవ్వరైన నాత్మహత్య గావించుకొనఁదలంపున నున్నారేమో?"

"అందులకేమైన నిందొక పదార్థమే చాలును. తదితరములఁ బనియేమి?"

"ఇది నిజమే. ఈజాబుపై నొక గొప్ప డాక్టరుసంతకమున్నది."

"ఈమూఁడు మందులలో నొక్కొక్కటి క్రమపరిమాణము సేవనమొనర్చిన మస్తిష్కము, స్నాయువులు, గుండె, మొదలగు వానిపైఁ

జక్కఁగఁ బనిచేయఁగలదు. ఈమూఁటి నేకమొనర్చి రెండుగంటలకొకసారి రెండు రెండుబొట్లు త్రాగుచున్న యెడల స్మృతిదప్పుటతప్పఁ గలిగెడిలాభ మేమియు లేదు."

"మంచిది. ఈమనుష్యు నడుగుఁడు. ఎవరికొఱకో తెలుపఁగలడు"

ఇంతట ననుబిలిచిరి. వారి సమ్ముఖమున కేగితిని.

"ఈమందు లెవరికిఁ దీసికొని పోయెదవు?"

ప్రశ్న వినినతోడనే దాదిచెప్పిన విషయము స్మరణమైనది. కర్తవ్యమిపుడు సంశయాత్మకము—సత్యప్రకటనమా? లేక ప్రతిజ్ఞాపాలనమా? అంతము నసత్యము జయించినది.

నేనిట్లంటిని—"అయ్యా! ఈమందులు పెంబ్రోకు ప్రాసాదమునకుఁ దీసికొనిపోవలసియున్నది."

"లార్డుపెంబ్రోకు ప్రాసాదమునకా?"

"అవును."

అనంతరము వారిరువురు నిట్లు మాటలాడిరి:—

"చాల యాశ్చర్యకరము!— నేడచట నిట్టివిషమున కేమియవసరము కలిగినది?"

"అతఁడు హత్యాకారుఁడని వినియుంటిమిగదా!"

"వినియుంటిమి."

"అయినచో సందియమెందులకు తానొనర్చిన కార్యమునకుఁ బశ్చాత్తాపమునుజెంది యాత్మహత్య నొనర్చుకొన సంకల్పించియున్నాఁడేమో?"

"ఈజాబుమీఁదఁగల డాక్టరు సంతకమునుబట్టి మనమీమందులఁ దప్పక యీయవలసియున్నది కాని యీవిషయమింతతోఁ బోనీయక వ్రాసి తెలిసికొనవలయును. ఈకూలివాని వివరములనుగూడఁ గనుఁగొనవలయును."

ఇట్లనుకొనుచు కంపవుండరు ననుజూచి "అరే! గాడద! నీవు బాజారుకూలివాఁడవా? పేంబ్రోకు పరిచారకుఁడవా?"

"అయ్యా! నేనొక బీదకూలివాఁడ."

"నీపేరేమి?"

"మవులాబక్షు"

"ఉండుతావు?"

"బడాబాజార్—హారికిషన్ గల్లీ!"

"సంతకము చేయఁగలవా?"

"చేయుదును."

"దీనిపై సంతకముచేయుము."

వారి కాశ్చర్యమును గలిగింప నాసంతక మాంగ్లేయభాషయందుఁ జేసితిని. సంతకముఁ గాంచి యొక కంపవుండరు "జాన్! ఈకూలి వాఁడు సంతక మాంగ్లేయభాషను జేయుచున్నాఁడు. లార్డు పేంబ్రోకు పేరు తెలియును. ఆంగ్లేయభాష తెలియును. కేవల మితఁడు, కూలివాఁడో మఱి యెవఁడో తెలియుటకు వీలులేకున్నది."

ఇది వినినే నాంగ్లేయమున నిట్లంటిని. "కేవలము కూలివాఁడను గాదు. దొరతనమువారి శాసనసభయం దొక సభ్యుఁడను గూడ."

ఇట్లని తొందరగ వెలుపలికి వచ్చి మార్గమున నున్న జనమునఁ గలిసితిని. వారు వెలుపలికి వచ్చి నను నాలుగైదుసారులు పిలిచిరి. కాని యాజనమున నను గుర్తింప శక్యము కాలేదు.

పేంబ్రోకు ప్రాసాద నికటమున కేతెంచి యామాది రాకకు నిరీక్షించితిని. విస్తారకాలము నిరీక్షింప నవసరము లేక పోయెను. పది పదునైదునిముసముల కామె నను గలిసికొనెను. తోడనే నన్నిట్లు ప్రశ్నించెను. "మందుఁ దెచ్చితివా?"

"తెచ్చితి నమ్మా!"

"ఇట్లిమ్ము." అనుచు నాయొద్దనుండి మందును గైకొని యొక రూపాయి నాకు బహుమాన మొసంగెను. సంతోష సూచకముగ నామెకు వంగి వందన మాచరించి వెడలితిని. ఆమె లోపలఁ బ్రవేశించినది.

నేను త్వరితముగ కిల్లాకుఁ జేరితిని. వేషమును మార్చుకొని వృద్ధ మహమ్మదీయ సేవకునివలె నైతిని. తిరుగ పేంబ్రోకు ప్రాసాద ప్రాంతముం జేరితిని. ఆసమయమున లార్డు ఎలెన్ తన గృహమున కేగఁ బ్రాసాదోపరిభాగమునుండి క్రిందికి దిగుచుండెను. ఆయనం జూచి వంగి సలాముజేసి యిట్లంటిని:—"అయ్యా! నాకొక నౌకరీ కావలయును."

"నీవేమి పని చేయుదువు?"

"నేను వంట మొదలగు గృహకృత్యములఁ జేయుదును."

"ఈపను లన్నిఁటి నీవొక్కఁడవే చేయఁగలవా!"

"చిత్తము."

"మంచిది. రేపిచటికి రమ్ము."

"చిత్త మయ్యా!"

నేను తిరుగ లార్డు ఎలెనున కొక సలాముపెట్టితిని. ఎలెను బండిపై నేగెను.

మఱియొక మార్గమేమియుఁ దోఁపక తిన్నగా సేవకలుండుస్థానమునకుఁ బోతిని. నను గాంచ వారియందు కోలాహల మారంభమయినది. నీవెవఁడవు! ఎచట నుందువు? అను ప్రశ్నలు వేయఁదొడంగిరి. నేను యథాసాధ్యము ప్రత్యుత్తరములిచ్చి సంతృప్తిపఱచితిని. వారిలో నరదారుఁడునను జూచి "ఇచట నొక సేవకుఁడు కావలయును. నీవుండెదవా? అనెను.

"నేనొక యాపత్తునఁబడియున్నాను. అందువలన నేపని చేయుటకుఁగూడ సంసిద్ధుఁడను."

"మంచిది. నేను నీవిచట నుండుము. రేపు పనినిప్పించెదను."

"అట్లే యుండెదను."

ఇట్లని నే నటునిటుఁ దిరుగుచుంటిని. ఆకస్మికముగ నాదృష్టిప్రాసాదోపరిభాగమునఁ బ్రసరించినది. ఒక గవాక్షముచెంత నిలిచి యాదాది చేతులూపుచు సంజ్ఞల జేయుచుండెను. వేగముగ వెలుపలికి వచ్చితిని. ఒక యాంగ్లేయుఁడు మార్గమున నిలిచి చేతులతో నామె కేమియో సంజ్ఞలఁ జేయుచుండెను. వారిరువు రావిధమున మాటలాడుకొనుచుండిరని తలంచితిని. అస్థిరుఁడనై పోయితిని. శత్రువులు ప్రాసాదాంతరమునఁ బ్రవేశించిరి. విషముగూడ సంగ్రహించిరి. ఇఁక నెప్పుడేకాండఘటిల్లునో యెవరు చెప్పఁగలరు!

ఆసమయమున నేనొక యుపాయమారసితిని. తిరిగి సరదారుని యొద్ద కేగితిని. దూరముగ నాతనిం దీసికొనిపోయి యిట్లంటిని:--"సోదరుఁడా! ఇచటఁ బనిచేయుచున్న యాంగ్లేయ దాదులతో గలిసి మాటలాడవలసియున్నది. దానిని సంఘటింపఁజేసిన నీకు రెండు రూప్యముల నొసంగెద."

"ఏమిసమాచారము! ఒకవైపున నౌకరీకావలయును! మఱియొక వైపున దాదులతోఁ బనియున్నది! నీసంగతి నాకేమియు బోధపడుట లేదు."

"మఱేమియు లేదయ్యా! వారిలో నొక యామెను మార్గమునఁ గలిసితిని. ఆమె నాతో నొక నౌకరు కావలయును; ఇట వచ్చి నిరీక్షించుచుండుమని చెప్పినది. ఇంతవఱకామె రాలేదు. అందుచే నామెను దొందరగఁ గలియదలంచుచున్నాను."

ఇట్లని యాతనిచేత రూప్యద్వయమిడితిని. అతఁ డిట్లనెను—"గ్రహించితిని. పద. ఆమెకడకుఁ గొంపోయెదను."

"నను వెంబడినిడుకొని పయికిఁ బ్రవేశించెను. ఇతని సమ్ముఖమున నాతనితో మాటలాడుటమంచిదికాదని తలంచి యిట్లంటిని—"ఆమె నిపుడు పిలుచుట యుత్తమముకాదు. మీరు వెళ్ళుఁడు. నేనిచట నిల్చి యామె వచ్చినపుడు మాటలాడెదను."

"సరియేకాని, నీవు పోవునపుడు నీకార్యమయినది లేనిది నాకుఁ దెలిపిపొమ్ము."

"అట్లే."

అతని యుద్దేశ్యము బహుశః నాయొద్ద మరల నీనాముఁబొంద వలయునని యుండవచ్చును; అనుకొని యావరండాయందుఁ గొంత తడవాగి ప్రక్క గదిం బ్రవేశించితిని. ఆగదియందు మఱియొక దాది కూర్చుండి యుండెను.

నేను వెలుపలికివచ్చితిని. లోపలఁ బ్రవేశించిన విషమువలన నేసమయమున నేకాండఘటిల్లునో యని మాటిమాటికి భయపడుచుంటిని.

అంతఁ బూర్వపుదాది వెలుపలికి వచ్చెను. నేనామె సన్నిధి కేగి సలాము నిడితిని. ఆమె విస్మితయై నన్నిట్లడిగెను. "నీవెవఁడవు?

"మీతో రహస్యము మాటాడవలసియున్నది. కావున నెమ్మదిగ మాటాడుఁడు. నేను మీయొద్దకు దోడ్పాటుకొఱకుఁ బంపఁబడితిని."

"ఎట్టితోడ్పాటు?"

"క్రిందికివచ్చినఁ దెలిపెదను."

"నిన్నెవ రిచటికంపిరి?"

"ఇపుడు మార్గమున నిల్చి సంజ్ఞలవలన మీతో మాటలాడిన యాంగ్లేయుఁడు."

"అబద్ధము. మార్గమున నిల్చి నాతో నెవ్వరు నేవిధముగ మాటాడ లేదు."

"క్రిందికిరండు; సర్వముఁ దెలిపెదను."

ఆమె నాతోఁ గ్రిందికివచ్చెను. తోటయం దొకచెట్టుమాటున మే మిరువురము నిల్చితిమి. ఆమె యిట్లనెను:—"సత్యము చెప్పుము.

లేకున్న నిన్ను పోలీసువశ మొనర్ప నేమియు సంశయింపను."

"మీరు నన్ను విశ్వసింపకపోవుటేల? నేను మీదళమునందలి మనుష్యుఁడను. ప్రథమమున కప్తాను రిచెర్డుసన్ నన్ను నియమించెను; మన ప్రయత్నమంతయు పేంబ్రోకును చంపుటకొఱకే గదా! ఇంతవఱకేమియు నెరవేరలేదు. కార్యము సఫలమొనర్చిన రిచెర్డుసన్ నాకు మంచి బహుమాన మాశపెట్టియున్నాఁడు. మనదళమువా రిచట నున్నారని నేడే వింటిని. మిము నెఱుఁగని కారణమున నాయన నన్నోడనుండి యిచటికిఁ గొనివచ్చి మిమ్ముఁజూపి మార్గమునుండియే వెడలి వెడలిపోయెను. నను విశ్వసింపకుండుట కేమియుఁ గారణము లేదు. మీతోఁ గలిసి పనిసేయ నిచటికి వచ్చియుంటిని. తరువాత మీ చిత్తము."

"నీవు నాకుఁ దోడ్పాటునకై వచ్చితివి. అయితే నే నితరుల కేమి చెప్పవలయును నినుగూర్చి?"

"ఇతఁడు నా సేవకుఁడు. రోగిణి సేవకొఱ కితనినిగూడ నిచటికిఁ దెచ్చియున్నాను. అని చెప్పుము."

"సరియే. అట్లొనర్చెదను—కాని యిచట మన పని పూర్తి గాకున్న నింగ్లాండుగూడ వెడలఁ దలంచుచున్నాను. నీవును నన్ననుసరించెదవా?"

"అవశ్యము—అందేమియు సందేహము లేదు."

"మంచిది. ఇఁక నిచటనుండుము."

ఇట్లని యామె నను పైకిఁ దీసికొనిపోయెను. అచట మఱియొక యిరువు రాంగ్లేయదాదులతోఁ బరిచయము గలుగఁజేసెను.

తరువాత తెలిసినది. ఈదాదిపేరు పోసెట్. ఈమె ఫ్రెంచిజాతీయ. దాదిగ నీమె కార్యమారంభించినది. డాక్టరు చార్లెసున కీమెయందు విశేషసద్భావము.

౧౨

ప్రేమవిజయము.

(లార్డు ఎలెను కథనము.)

కొంతకాలమునకు నేడు నాకింగ్లండునుండి "వరల్డు" అను పత్రిక చేరినది. అందు లార్డు పేంబ్రోకు విషయ మిట్లుండెను:—

"ఇంగ్లండు దేశీయు లందఱివలనను సమ్మానితుఁడగు లార్డు పేంబ్రోకునకు విరుద్ధముగ నేదినమున నభియోగము గావింపఁబడినదని వినియుంటిమో, ఆదినమునుండియు నావిషయమునుగూర్చి మేము విచారించుచునే యున్నాము. కొన్ని స్థలములకు మావిశ్వస్తవిలేఖరులనుగూడఁ బంపి విచారించితిమి. ఈఘటనమునఁ గొన్ని విషయములు సత్యములైనను నరహత్యనుగూర్చి మాత్రము మేమెన్నఁడు విశ్వసింపము.

"మేరియాలూయిసాకు సంబంధించిన విషయము వాస్తవము. లూయిసాతో మావిలేఖరులెవ్వరు నింతవఱకు మాటలాడియుండలేదు. అయినప్పటికి నితరమార్గమున విచారింప నాసందేహము విశ్వాసరూపమునఁ బరిణితమయినది. లార్డుపేంబ్రోకుపై మేమీవిషయమున నేరము నారోపింపఁజాలము. కారణ మేమనగా ప్రభువులనుగూర్చి మేము నేకసంగతులను వినుచుందుము. గుప్తముగ నొకతెను వివాహమాడి యామె భరణ పోషణముల భారము వహించుచుండుట వారికి సర్వసాధారణ విషయము. మఱియు పేంబ్రోకు సామర్థ్యవంతుఁడు.

"ఇది సత్యము. మేరియాలూయిసా పేంబ్రోకుల మధ్యనత్యంతఘనిష్ఠత లేకపోలేదు. ఆమె తండ్రియగు జోసెఫ్‌రాబర్ట్సు పేంబ్రోకునందనిష్టుఁడగుట కేమికారణమో తెలియదు. అతఁడట్టి సమ్మేలనమునకంగీకరింపలేదు. బహుశః యిందువలననే మేరియాను పేంబ్రోకు గుప్తముగ

వివాహమొనర్చుకొనవలసి వచ్చినది.

"జార్జిహేమిల్టనుతో పేంబ్రోకున కధికస్నేహభావముండెను. ఇరువురు నొప్పువారు. హేమిల్టను పేంబ్రోకుతో స్కాట్లండు వెళ్ళియుండుటసత్యము. ఆదినమునుండి హేమిల్టనదృశ్యుఁడగుటయు వాస్తవము. మేమిపు డిట్లు ప్రశ్నింపుచున్నాము—"జార్జిహేమిల్టనిపుడు జీవితుఁడా లేకమృతుఁడా? అతనిపుత్రుఁడేకారణములనుజూపి పేంబ్రోకుపై హత్యాపరాధమును బలపఱచుచున్నాఁడో యవి సత్యములైననువిశ్వాసయోగ్యములు కాఁజాలవు. ఇంతవఱకు నిందితునివాదము వెల్లడియగునవసరము రాలేదు. తనపై మోపఁబడిన యీయపవాదములకు పేంబ్రోకెట్టి ప్రత్యుత్తరమీయఁగలడో వినుట కింగ్లాండుదేశీయులందఱు నుత్సుకులైయున్నారు.

"మఱియొకమాట—మాయభిప్రాయమున పేంబ్రోకెంత త్వరితముగ నింగ్లండుచేరిన నంతయు త్తమము. ఆయన యనుపస్థితిమున సావకాశముగఁ దమకార్యమును సాధించుకొను సుయోగమునుశత్రువర్గము పొందుచున్నది.

"అయితే, మేరియాలూయిసా విషయము సత్యమా? వాస్తవముగ నామెను రహస్య వివాహమాడియుండెనా? అట్లొనర్చియేయున్నఁ దిరుగ క్లిపుపొట్రాతోనాయన వివాహమేల కావించుకొనెను. పేంబ్రోకువంటి బుద్ధిమంతుఁడు, ఆలోచనాశీలుఁడు, సరళస్వభావులైన యబలలగు స్త్రీల సౌహార్ద్రిక ప్రేమమును [illegible] యిట్టిద్రోహమొనర్చుట యుచితమా? లేడీక్లిపుపొట్రా తన [illegible] బూర్వ మీవిషయమెఱిఁగియుండదు. ఆమె యెఱు[illegible] కనేకప్రయత్నములనుగూడ నాయన కావించియుండును [illegible]హముకాదా?"

ఆదినము నావార్త వినిన తోడనే క్లిపుపొట్రా [illegible] తను

జెందుట కేమికారణమో నేను చక్కఁగ బోధపడినది. ఆహా! గభీరవిశ్వాసప్రతారణ మీజగత్తునకు స్వాభావిక ధర్మముకాఁబోలు!

నేటికి కొలఁది దినములనుండి పేంబ్రోకు ప్రాసాదమున నొకక్రొత్తసేవకుని గాంచుచుంటిని. అతఁడు నను జూచినపుడెల్లప్పుడు చిఱునగవు వెలువరించుచుండును. కారణమేమియో తెలియదు. ఎచ్చటనో యితనిని జూచినట్లును, ఇతని స్వరమువినినట్లును, తలంపుగలుగుచున్నదిగాని యెచటఁజూచితినదియు స్మరణ మగుటలేదు.

పోసెట్ చెప్పెడు మాటలను బట్టి యాతఁడామె పురాతన భృత్యుఁడని తెలియుచున్నది. ఒకదినమున నన్నొకయపరిచితవ్యక్తి నౌకరీ నిప్పింపఁగోరెను. ఆముఖమునకు నీముఖమునకుఁ గొలఁది పోలికకలదు. కానియతఁడు మాత్ర మీతఁడుగాఁడు. అతని గడ్డమింత పొడవైనది కాదు. విషయము సందేహజనకమగుటచే నాతని గతివిధులపై దృష్టి నుంచు చుంటిని.

పోసెట్ విషయము విచారించితిని. డాక్టరు చార్లెస్, ఆమెను చక్కఁగా నెఱుఁగుదునని చెప్పుచున్నాఁడు. కావున నామెపై సందేహింప నవసరము కన్పట్టుటలేదు. కృష్ణజీ రఘుపం తేలనో యామెపై సందేహమును గలిగియుండెను. అవశ్య మతఁడు భ్రమపడియుండును.

లేడీక్లిపుపొట్రా స్థితి మంచి చెడ్డల మధ్యనున్నది. ఆమెకు నేడు స్మృతికలిగినది. మేరియాలూయిసాను గూర్చి పేంబ్రోకును ప్రశ్నించెను. దోషిపలె నాయన నిరుత్తరుఁడయ్యెను.

మేరియాలూయిసా విషయము సత్యమనుట కేమియుసంశయము లేదు. ఎల్లుట వీరిండియాను వదలవలసియున్నది. ఆసంగతి పేంబ్రోకుతో నేను వచించితిని. అతఁడు పోవుట కుద్యుక్తుఁడైయుండెను. క్లిపుపొట్రా నాస్థితియందే తీసికొని పోవలయును. ముప్పురు దాదులు వెంటనుండెదరు. పారివారిక వైద్యుఁడగు కర్జను, గవర్నమెంటు డాక్టరు

చార్లెసు, గూడ నుందురు.

మూఁడవ జామున నేనింటికి వెడలు సమయమున మేరీని గలిసితిని. చాల దినముల కామె ముఖమునఁ బ్రసన్నతను గాంచితిని. బాల్యమున నామె నిరాడంబరయై ప్రఫుల్లతామయియై వనబాలికచందమున నవ్వుచు నాహస్తములఁ బట్టుకొనుచుండెడిది. అట్లే నేడును నా సముఖమునకు వచ్చి, నాహస్తములఁ బట్టుకొని నిలిచెను. సరళతాపూర్ణమయిన నగు మొగమున కెల్లప్పుడు విజయము ప్రాప్తించును. ఏమి చెప్పను; మేరీ మందస్మితవదనము నాసంపూర్ణహృదయ రాజ్యము పయి నధికారము వహించెను. ఈబాలికయేదో యొక మోహినీశక్తి ద్వారమున నాకర్తవ్య పూర్వజీవనము(నము)యొక్క దృఢబంధనమును మంద మందముగ సడలించుచున్నదని బాగుగ గ్రహించితిని. ఈప్రపంచమున మానవుని యజ్ఞానమువలన నెన్నియోఘటనములు సంభవములగుచున్నవి. వానిని దెలిసియుఁ దెలియనట్లాచరించుచున్నాము.

నే డాకస్మికముగ మేరీ నగు మొగముఁ గాంచినతోడనే యెన్నియో పురాతనస్మృతులు జాగ్రుతము లయినవి. జీవనస్రోతమున బాటుపోటు లారంభమయినవి. నావంటివాఁ డీవిధమున మాయాజాలము నందిరికి కొనుట మంచిది కాదని తలంచితిని

మేరీ యిట్లనెను:—"ఎలెన్! నేడు ప్రాతఃకాలము ననే యింటి కేగుచుంటి వేమి?"

"క్లివుపాట్రాకు కొంచె మాంద్యము గలిగినది. ఇంటి[illegible] జాల తొందరపను లున్నవి."

"నీయభిమానము మాపై నధికమా? లేక దొరతనమువారి కార్యములయం దధికమా?"

"జడజగత్తుకంటె హృదయరాజ్యగురుత్వ మధికము."

"అట్లయిన నామాట నొకదానిని విందువా?"

"మానవశక్తి కతీతము గాకున్న విందును."

"మానవునకు సాధ్యముగాని యమానుషకార్యమును నీవలనఁ జేయింపఁగలనా?"

"అట్లయిన తెలుపుము."

"తెలిపెదను—ప్రథమమున నామాట నంగీకరించెదనని ప్రతిన నొనర్పుము"

"మంచిది. అట్లేకాని నన్నీవిధమునఁ బ్రేమశృంఖలముల బంధించి ప్రతిన నొనర్పఁజేయుట మంచిదియా? ప్రతిజ్ఞ జేసెదను—ఒకవేళ నిర్వహణమున నే నశక్తుఁడ నైనచో—"

"అయినచో నీ రాజనీతియొక్క మాటకౌశలము బాగుగ గ్రహింతును. అన్నియు నాకుఁ దెలియవు. నీవొకపని చేయవలసియున్నది."

ఇట్లని మేరీ నాచేయిఁ బట్టి లాగుచుఁ దోటలోనికిఁ దీసికొనిపోయెను. ఆమె ననుసరింపక యాసమయమున నేమి చేయఁగలను? ఆమె యిట్లనెను:—"ఎలెన్! బాల్యావస్థనుండియు నేజెప్పినదియెల్లఁ జేయుచుండుటను మరచితివి కాబోలు!"

"లేదు. మరువలేదు. ఇపుడు నదేవిధమున నీస్నేహమున కధీనుఁడనై నీయాజ్ఞకు బద్ధుఁడ నగుచున్నాను."

"మంచిది. అట్లయిన నామాట విందునని శపథ మొనర్పుము."

అన్యోపాయమేమియుఁ గానక శపథ మొనర్చితిని.

"ఎలెన్ అను నేను, ఈశ్వరసమ్ముఖమున మేరీ చెప్పినట్లు చేసెదనని శపథ మొనర్చుచున్నాను. అవశ్యమా కార్యము మానవశక్త్యతీతము గాకుండ నుండవలయును."

శపథమును విని మేరీ నవ్వి యనంతరమిట్లనెను—మేధానైపుణ్యమున భారతదేశము నంతను బరిపాలించుచున్న నిన్నొక యజ్ఞానయగు

బాలికవశమొనర్చుకొనినది. ఈసమయమున నామెచెప్పినది చేయకున్న నిన్ను ధర్మచ్యుతినిగఁ జేయఁగలదు."

"ప్రతిననొనర్చియుంటిని.—అందువలన మనుష్యుఁడేమిచేయఁగలఁడో దాని నీకొఱకీ సమయమునఁ జేయ సంసిద్ధుఁడను."

"నీవుమా వెంట లండను రావలసియున్నది."

"తొలుత నీవెందులకిది-వచించియుండలేదు? ఎల్లుట మీరిటనుండి వెడలు దినము. నాకిప్పు డుద్యోగమున విరామము సంభవమగుటెట్లు? ఈగురుతరకార్యభార మెవరిపైనుంతును?"

"ఈయాతంకములను నేనువినను. క్లివుపాత్రావ్యాధివలన నిన్ని దినములీ విషయము వచించుట కవకాశము గలుగదయ్యె. ఎలెన్! ఇట్టి దుర్దినముల నీవుమా కేక మాత్రబంధువుఁడవు. లండనునగరవాసులెందఱో మాకుశత్రువులైయున్నారు. వారీసమయమున మా కేసహాయము నొనర్పరని తలంచుచున్నాను. నీవు రానిచో పేంబ్రోకు నెవరు సంరక్షింతురు? పేంబ్రోకునకట్టి దండనము సంప్రాప్తమయినను నేనాత్మహత్యఁ జేసికొనుట నిశ్చయమని తలంపుము."

"అన్నియు గ్రహించితిని. కానిగురుతర కార్యభారమునుండి యొకదినమున విముక్తుఁడ నగుట యెట్లోనాకుఁ దోచుటలేదు. కార్యముస్వల్పమయినదికాదు—పూర్తిగ దేశభారమంతయునాపై నున్నది. ఈభారమెవరిపై వైచిపోవలయును?"

"నేడేతంతిద్వారమున స్టేటు సెక్రటరీ యొద్దనుండి సెలవేల తెప్పించుకొనరాదు?"

"అనర్థకము—అట్లొనర్చితివి—ఉపయుక్తుండగు నొకానొక మనుష్యునిపై కార్యభారముంచి రావలయునని వారవశ్యము వ్రాయుదురు—అట్టియుపయుక్తవ్యక్తి నిపుడాకస్మికముగ నెట్లుపొందఁగలుగుదును?"

"నీవుప్రతిజ్ఞనొనర్చియున్నావు. కావున నెట్లయిననుజేయకతప్పదు"

"పద. పైకిఁబద. లార్డుపేంబ్రోకుతోఁ గూడ నీవిషయ మాలోచింతము."

సరిగ నిదేసమయమున నాదృష్టిమార్గముపైకిఁ బ్రసరించినది. ఎవరోయొకయపరిచితాంగ్లేయునితో పోసెట్ నూతన సేవకుఁడు మాటలాడుచుండుటను గాంచితిని.

పోసెట్ సేవకుఁ డపరిచితుఁడగు నొకనితో నీవిధముగ మార్గమున మాటలాడుచుండుటను గాంచి నా మొదటిసందేహము మఱింత వృద్ధియైనది. గృహాంతరమునఁగూడ శత్రువులా! మేమీ నచటనుంచి నేను తిన్నఁగా పోసెట్టునొద్ద కేగితిని. ఆసమయమున యామెసేవకుఁడు గూడ లోపలఁ బ్రవేశించెను. ననుగాంచి యతఁడు నవ్వెను. అతని వేషభాషలఁ గాంచినపు డిల్ల నాశరీరము వేఁడియెక్కుచున్నది. నేను హిందీతో నిట్లంటిని—“నీవు మార్గమున నిలిచి మాట్లాడుచున్న యా యాంగ్లేయుఁ డెవరు?',

“ఎచట—ఎవరు?"

“అసత్యము—కనులారఁ గాంచితిని."

“మహాశయ! కనులలో నేదైన దోష ముండవలెను—కాంచుటలో మీరు నిశ్చయముగఁ బొరపాటు పొందియుండవలెను."

“నేను పొరపాటుగాఁ దలంపలేదు. నీవు నన్ను మోసముచేయ యత్నించుచున్నావు."

"నీవంటి ధురంధరులను మోసగింప శక్తిమంతుఁడనా?"

“మంచిది. నీ పేరేమి?"

“రసికభృత్యుఁడు."

“దుష్టా! నాతోఁ బరిహాసమా!"

“అరే దైవమా! మీతో నాకుఁ బరిహాసమా?"

„అసలుపేరుఁ జెప్పుము. లేకున్న నొకపోటున యమున కతిథి వయ్యెదవు."

„ఇదివఱ కనేకసారులయి వచ్చితిని."

„నీవు వంచకుఁడవా! లేక యున్మత్తుఁడవా!"

„చిత్తము రెండునుగూడ."

„నీచతురతను గ్రహింపఁజాలక నీవు పిచ్చివాఁడవని తలంప నీయభిప్రాయము కాబోలు! అట్లెన్నటికిని గాదు. నీవు నిజమైన నామమును దెలుపనిచో పోలీసువశ మొనర్చెదను."

నాయీమాటలు విని యతఁడు నవ్వఁదొడఁగెను. క్రోధమున నాశరీర ముడుకఁజొచ్చినది—ఈఖడ్గముతో నొక్క వ్రేటున నతని రెండు తుండెములొనర్ప నిచ్ఛగలిగినది. ఇంత నతఁడు తిరుగ వినయ విధేయతలఁ జూపుచు నిట్లనెను:—„మహాశయ! నా నిజమైన నామము దెలిపెదను వినుఁడు."

„సత్యము వచింపకున్న నీకు రక్షణము లేదు."

„నాపేరు రఘుజీభోంస్లేమహారాజ్ అఫ్ సింధియా. నేను బొంబాయి శాసనసభయం దొక సభ్యుఁడను. వాసస్థానము, పోర్టుపిలియం—చెప్పండి. మీకు నిజము చెప్పితినో లేదో?"

నామనసునం దితఁ డున్మత్తుఁ డేమోయని సందియము కలుగఁ జొచ్చినది. తిరుగ నిట్లంటిని. నీవింతకుఁబూర్వ మొక యాంగ్లేయునితో మాటాడి యుండలేదా?"

„ఔను—ఔను. ఇపుడు జ్ఞాపకమునకు వచ్చినది. అతఁడు నాబంధువు. మార్గమునఁ బోవుచుండెను—ఇంటికి కొంచెము మిఠాయిఁ బంపితిని."

ఇతఁడు నిశ్చయముగఁ బిచ్చివాఁడని తలంచితిని. బహుశః ఆపోవు నాంగ్లేయునితో మాటాడుటగూడ పిచ్చితనమే. కానిమ్ము. పోసెట్

తో నీతనివిషయము మాటలాడెదను. అనంతర మతనితో నేమియు మాటాడక విడిచితిని. అతఁడునవ్వుచు గృహాంతరమునఁ బ్రవేశించెను.

నేను మేరీతోఁగలసి పైకిఁ బోవుచుంటిని. మెట్లమధ్య పోసెట్ మము గలిసినది. ఆమెతో నిట్లంటిని. నీసేవకుఁ డెట్టివాఁడు?"

„ఎందులకు? నాకతఁ డత్యంత విశ్వాసపాత్రుఁడు."

„అతఁ డిపుడొక యాంగ్లేయునితో మార్గమున మాటలాడుచుండుటను గాంచితిని. అతఁ డెవరని యడుగ సత్యమునుగప్పి యెవ్వియో యున్మత్త ప్రలాపము లారంభించెను."

"అతఁడు పిచ్చివాఁడు—అందువలన నేను చాల యాయాసమును బొందుచున్నాను. మార్గమునం దేయాంగ్లేయుఁడు కాన్పించిన నొకటి రెండుమాటలు మాటాడకుండరాఁడు. అతఁడు దానిని గొప్పగఁ గూడ నెంచుచుండెనని నాతలంపు."

పోసెట్ వాక్యములు నాసందియమును దొలగించినవి. తిరుగ నామెతో నేమియు మాటలాడక సేంబ్రోకునొద్దకు వెళ్ళితిమి. సేంబ్రోకు తన ప్రయాణపరికరముల నాయత్తపఱచుకొనుచుండెను. నను గాంచి యిట్లనెను:—తామింతలోఁ దిరుగవచ్చితి రేల?"

"నన్ను మీతోఁగూడ లండను రావలయునని మేరీ పట్టుపట్టుచున్నది. ఈవిషయమున నేమి చేయవలయునో మీతో నాలోచింప వచ్చితిని."

"మీరాక నాకుఁ జాల ప్రయోజనకారియగును—మీకవకాశ మెట్లు గలుగునని సంశయము."

"కార్యభార మొక యుపయుక్తవ్యక్తిపై నుంచిన నవకాశము చిక్కును."

"మీకొలువునం దుపయుక్తవ్యక్తు లెవ్వరును లేరా?"

"ఉన్నారు; కాని యీగురుతరభార స్వీకారమున కంగీకరింతురో లేదో!"

"ఒకపనిచేయుఁడు. నేడే స్టేటుసెక్రిటరీకి మీ యభిప్రాయముఁ దెలుపుఁడు. ప్రత్యుత్తర మేమి రాఁగలదో చూతము."

"తుదకట్లేచేసెదను—మీప్రస్తావమం దుదాహరించెదను."

"ఉదాహరింపుఁడు. నాకేమియు నాక్షేపణములేదు. నా విశేషానురోధమున నట్లు కావింపవలసివచ్చెనని కూడవ్రాయుఁడు."

"మీసమ్ముఖమున నిప్పుడే వ్రాసెదను."

ఇట్లని మేరీని కాగితము కలము మొదలగునవి తేఁగోరితిని. ఆమె యీమాటలువిని మిక్కిలి సంతసించెను. అచిన్నిహృదయమునందా సమయమున లేచు నానందలహరికల నెవరు వర్ణింపఁగలరు?

కాగితము రాఁగనే స్టేటు సెక్రటరీపేర నీ విధమున తంతినిచ్చితిని· "ఎల్లుండి పేంబ్రోకు భారతదేశమును విడుచును. లేడీక్లిఫుపొట్రి యింకను సనారోగ్య. నానాప్రకారములగు చింతలచే పేంబ్రోకు ఖిన్నుఁడై యున్నాఁడు. ఆయన యనురోధమున మిత్రకర్తవ్యపాలనార్థము నేను గూడ నాయనతో లండను రావలయునని తలంచుచున్నాను. నానా విధకార్యముల వ్యగ్రుఁడనైయున్న కారణమున నింతకుపూర్వ మీ విషయము తెలుపలేఁ పోతిని."

ఈవార్త నంపి నేనింటికి వచ్చితిని. నాఁడేమియుఁ బ్రత్యుత్తరము రాలేదు. మరుచటిదినమువచ్చినది. "సర్ ఫ్రాన్సిస్ వెబ్స్టర్ బరన్ పై కార్యభారముంచి రావలయును. ఏర్పాటుల నన్నిటిని జక్కఁగా నొనర్పుఁడు. డాక్టరు చార్లెస్ పత్తేదారుఁడైన రఘుపంతుగార్ల నిరువుర సహకారులుగ వెంటఁదీసికొనిరండు.

౧౩

శత్రుదశమున దీక్ష

(కృష్ణజీరఘుపంతుకథనము)

రేపు లార్డుపేంబ్రోకు సపరివారముగ లండను నగరమున కేగును. ఆముప్పూరు దాదులయందిరువురు దాదులుమాత్రము క్లిఫుపొట్రి వెంటనుండ నిశ్చయమొనర్చిరి. అందొకతె పోసెటి. నిన్న మూఁడవ జాముస నాయాంగ్లేయుఁడు తిరుగవచ్చి మరలహస్తములతో సంజ్ఞలనొనర్చుచుండెను. నేను వానినిగాంచి పోసెట్టుతో నిట్లంటిని:—"గవాక్ష పార్శ్వముననిలిచి యీవిధముగ సంజ్ఞలఁజేయుట మంచిదికాదు. ఎవరయినమనరహస్యము గ్రహింపవచ్చును."

"నిజమేకాని యావశ్యకములయిన విషయముల నితరులు గ్రహింపకుండ మేమిట్లొనర్చుచుందుము.

"ఇందువలననే కప్తాన్ రిచర్డుసన్ నావంటి విశ్వాసిని నీకడ కంపియున్నాఁడు. ఎట్టిరహస్యములైనను నాకడ దాపవలదు."

"మంచిది. అట్లే నేనొకజాబు నిచ్చెద నతనికడకుఁ దీసికొనిపొమ్ము."

ఇట్లని పోసెట్టు త్వరితముగ నొకజాబువ్రాసి కవరున బంధించి నాచేతికిచ్చెను. నేను దానిని దీసికొని క్రిందికివచ్చితిని. ఆకస్మికముగ నిట్టి ఘటనములు సంభవములగునని తొలుతనే వ్రాఁత సామగ్రిని సిద్ధపఱచుకొనియుంటిని. నాగదిలోనికివెళ్ళి జాబును పెట్టెయందు భద్రపఱచితిని. ఇంకొక కాకితము నాంగ్లేయభాష యందిట్లువ్రాసితిని—"కొందఱిదృష్టి నాపైఁబడియున్నది. పట్టుబడుదు ననుభయము కలుగుచున్నది. నేనొక విశ్వాసపాత్రుఁడగు సేవకుని నియమించితిని. చెప్పవలసినది యితనితో నిర్భయముగఁ జెప్పుడు. కారణాంతరములచే నక్షరములను మార్చివ్రాయుచున్నాను."

జాబు కవరున బంధించి యాదొరయొద్ద కేగితిని. అతనినిచూడఁగనే గుర్తించితిని. ఓడనుండి పలాయనులయిన యిరువురాంగ్లేయులలో నితఁడొకఁడు. సులభముగ గుర్తింప వీలుగాకుండ నితఁడు వేషమును మార్చుకొనియుండెను. అయినను నాసమ్ముఖమున మాత్రమారహస్య మధికకాలము దాగకపోయెను.

ననుగాంచినతోడనే యతఁడిట్లు ప్రశ్నించెను:—"నీవెవ్వరవు?"

"నేను క్లేరాపోసెట్ సేవకుఁడను. ఆమెకు నాయందధిక విశ్వాసము. ఇందుచేతనే యీపత్రము మీకడకంపినది."

"నీవెప్పటినుండి యామెకడనుంటివి?"

"ఆమె యిండియాకు వచ్చినప్పటినుండియు."

"నీవామె విశ్వాసివైనట్లు ప్రమాణమేమి?"

"ఈజాబు—నేను పోసెట్టున కనేకవిధములఁ దోడ్పడుచున్నాను. విషసంగ్రహణము,—పేంబ్రోకు సంహారణమునకు సదవకాశనిరీక్షణము—రహస్యవార్తాసమర్పణము—ఇంక నెన్నియోపట్ల నామెకు దక్షిణహస్తమైయున్నాను."

"సరియే. జాబునిమ్ము."

నేనాతని హస్తమున జాబునుంచితిని. అత డొక చెట్టుచాటునకేగి కవరువిచ్చి చదువదొడఁగెను. పూర్తియైనతోడనే నన్నేకాంతమునకుఁ బిలిచియిట్లనెను:—"నేటి సాయంకాలము పోసెట్టును నాతోఁగలియుమని చెప్పుము."

"నేడామె మీతోఁగలియఁజాలదు. లార్డుఎలె నామెగతి విధులపై సందేహపడుచుండుటచే నాతో నీవిషయము చెప్పినది."

"సందేహించుట కేమికారణము?"

"పోసెట్టును కప్తానురిచర్డుసన్ ఓడయందుఁగాంచినట్లు కృష్ణజీరఘుపంతను బుద్ధిహీనుఁడగు పత్తేనారుఁడొకఁడాయనతోఁ జెప్పియుండెను."

"అట్లయిన నీపైఁగూడ వారలకు సందేహమే."

"కలుగకుండ నేనుముందే జాగ్రతపడితిని."

"అదెట్లు?"

"నేను పిచ్చివానివలె సంచరించుచున్నాను.—లార్డు ఎలెక్ నన్ను పిచ్చివానిగ భావించుచున్నాఁడు."

"మంచిది. నీవొక యసాధ్యమనుష్యునివలెఁ గన్పడుచున్నావు. పనిపూర్తియైనచో నీకు మంచి బహుమానము లభించును."

"నీదయ."

"వ్యర్థవిషయము లెందుకు? పోసెట్టు నిప్పుడు నాతోఁ గలియఁజేసెదవా?"

"చేయలేకేమి! కాని యట్లొనర్చిన మూలమున కాఘాతముగలుగునేమోయని భయపడుచున్నాను."

"మంచిది. నీవుమాత్రము రాత్రి కిటకురమ్ము. నేను మనవారలతో నాలోచించి వచ్చి దానినీకుఁ దెల్పెదను."

"మీయాజ్ఞానుసారముచేసెదను."

"తప్పక రావలెను. నేను పోవుచున్నాను."

"పోసెట్టు నాసమయమున నన్నిచటకుఁ బంపవలయునని యొక చీటివ్రాసియిండు."

"మంచిమాట.—వ్రాసియిచ్చెదను."

జాక్ తన జేబునుండి నోటుపుస్తకముఁ దీసి దానిపైఁ గొన్ని బంతులు వ్రాసి యొక కాగితముఁ జించి నాకిచ్చెను. నేను దానిని దీసికొని యింటివైపునకు వచ్చితిని. అందిట్లున్నది—

"నేటిరాత్రి 12 గంటల సమయమున కీమనుష్యునిటకుఁ బంపుము. మఱువవలదు. అవసరకార్యము."

ఇంటికి వెళ్ళినతోడనే పోసెట్టున కాచీటి నొసంగితిని. చదివి

యామె యిట్లనెను—"రాత్రి 12 గంటల కచటికి నీవు పోవలసి యున్నది. జ్ఞాపకముంచుకొనుము."

"మరువను. మీరేదైన జాబు నిచ్చెదరా?"

"వెళ్ళునప్పుడు నాతోఁ జెప్పుము. అపు డాలోచించెదను."

నేను క్రిందకి వచ్చి నాగదిలోనికేగి తలుపు మూసివైచితిని. పోస్టుజాబును జించి చదువదొడంగితిని.

"మీరు నాయొద్దకుఁ బంపిన మనుష్యుఁడు విశ్వాసపాత్రుఁడేనా? విషముసంగ్రహింపఁబడినది. కాని ప్రయోగము మాత్రము సహజముగాదు. క్లిపుఫొర్టా గదియందు మాత్రమెల్లప్పుడు మనుష్యులు విడుచుటలేదు. రేపే వారు లండను నగరమున కరిగెదరు. నేనును బోవుచున్నాను—నీకొఱకే నీకించి త్స్నేహమునకు నేను జీవనముఁ గూడ సర్పింప సంసిద్ధురాలనై యున్నాను. లండను వెళ్ళకముందు నీతో నొకసారి కలియఁ దలంచితిని. కాని మీమనుష్యుడు నిరోధించుచున్నాఁడు. లార్డు ఎలెక్ నన్ను గనిపెట్టుచున్నాఁడని యతఁడు తెలుపుచున్నాఁడు. కారణమేమో తెలియుటలేదు. ఇచటికి వచ్చువఱకు నే నే సందేహజనకమైన కార్యముఁ గావించియుండలేదు. అయినను సావధానముతోఁ జరించుచున్నాను."

రాత్రి 10 గంటల యనంతరము నేను పోస్టునొద్దకు వెళ్ళితిని. ఆమె తిరుగ నాకొక జాబు నిచ్చి యిట్లనెను—"మిక్కిలి సావధానముతో నీవు పోవలెను. రాత్రి తిరిగి యిచటికి రావలదు. రేపు దయము రావలెను."

నే నేమియు మారుమాటాడక క్రిందికివచ్చితిని. అది 11 గంటల సమయము. పోవుటకు సిద్ధపడితిని. రాత్రులయందు శత్రువులతో గలియనేగుట సులభమైన కార్యముగాదు. ఆపత్సమయమునఁ బ్రాణరక్షణమునకు వలయు నస్త్రశస్త్రములఁ గైకొంటిని.

ఇంటనుండి వెలుపలికి వచ్చినతోడనే నేవకుఁ డొకఁ డిట్లడిగెను:—'ఈయర్ధరాత్రమునం దలంకరించుకొని పోవుచుంటి వెచ్చటికి?

"మధురకు."

అతఁడు నవ్వి యూరకుండెను. నేను సరిగ మార్గమునకు వచ్చి నిలిచితిని. మార్గమున జనుల రాకపోకలు విశేషముగలేవు. పోలీసు జవానులయీలలు మాత్రము మధ్యమధ్య వినవచ్చుచున్నవి.

మనస్సున నిట్లు వితర్కించుకొంటిని. రాత్రిసమయమున నను గలియదలంచుటలో నతనియుద్దేశ్య మేమి? సందేహించుటకు నే నేమియు నవకాశ మిచ్చియుండలేదు. అయినను నే నేపనిమువాఁడనో తెలిసికొనుటకై యుండవచ్చును. ఇట్టిస్థానమున విశేషధైర్యసాహసము లావశ్యకములు.

ఏస్థలమున నిలిచి నేటి పగలుమూడవజామున జాన్‌తో మాటలాడి యుంటినో యాస్థలమునకు వచ్చితిని. అచట నెవరునులేరు. సుమారొక గంటసేపటివఱ కెవ్వరును గనుపడలేదు. మఱియొకగంట గడచినది. సమీపమునందలి క్రైస్తవాలయమున రెండుగంటలు వినిపించినవి. అప్పుడు జానుమఱియొక యాంగ్లేయునితో నటకు వచ్చెను. జా నిట్లనెను—"మమ్ము నొకఁడు వెంబడించిన కారణమున నిచటకు వచ్చుటలో నింత యాలస్య మయినది. నీవిటఁ జాలసేపు నిలువవలసి వచ్చెనుగాఁబోలు!"

"అయినప్పటికి నేమియు నిబ్బందిలేదు—మీకార్యమునకై నేను నాజీవనము నుత్సర్గ మొనర్చి యున్నాను. కావున నిది స్వల్పవిషయము."

"మంచిది—మంచిది—ఈస్థలము మనకు నిరాపద గలదిగాదు మన మీమార్గమునకు వామపార్శ్వముననున్న మైదానమున కేగుదము."

"నడువుఁడు—మీ రగ్నిలో దుముకుమన్నను నేను సిద్ధము."

"మంచిమాట—నీవు మిక్కిలి చతురునివలెఁ గాన్పించుచుంటివి"

మే మొక మైదానమునఁ బ్రవేశించితిమి. జానుతో నున్న యాంగ్లేయుని నేను గుర్తించలేదు. స్వయముగ కప్తాన్ రిచర్డ్సే వచ్చెనా యేమి?

మయిదానమునందు మే మొక రాతియరుగుపైఁ గూర్చుంటిమి. ప్రథమమున నే నిట్లంటిని—"మీరు గొప్పవారు. మీ కెట్టిచిక్కులు రాఁజాలవు. నే నేకార్యమునకై నియుక్తుఁడనై యున్నాఁడనో యాకార్యము నాప్రాణ మర్పించియైనను నిర్వహించి తీరెదను. అట్టి స్థితియందు మీ నాసంబంధమునఁ గొంత పరిష్కార మావశ్యకము. ఇది మంచిది యగునా కాదా?"

"పరిష్కరణ ముత్తమమేని పరిష్కరించుకొనుము."

"నాయభిప్రాయములివి. లార్డుపేంబ్రోకును హత్యగావించుటకుఁ బదివేల రూప్యములకుఁ దక్కువగాఁ గొనను. ఇందులకు మీరు సమ్మతింతురేని కార్యోద్ధార మొనర్చుటకు మనస్ఫూర్తిగఁ బాటుపడెదను. అట్లు కాదేని యిపుడు మీయొద్దను, అనంతరము పోసెట్టునొద్దను సెలవుఁ గైకొందును."

"నీ వీమాటలు పోసెట్టుతోఁ జెప్పియుంటివా?"

"చెప్పియుంటిని—ఆమె మీతోఁ జెప్పఁగోరెను."

"మాకు సమ్మతమే."

"మీరు శపథ మొనర్చినఁ బూర్తిగ విశ్వసింతును."

"లార్డుపేంబ్రోకును హత్య గావించునెడలఁ బదివేల రూప్యముల నొసఁగెదమని వా రిరువురు శపథ మొనర్చిరి. నే నీ యాడంబర మంతయుఁ జరుపుట వారి విశ్వాసపాత్రుఁడ నగుటకొఱ కేయని చెప్ప నక్కఱలేదు. అటుపిమ్మట నే నిట్లంటిని. నాతో నిపుడు మాటలాడెడి దేమియో తెలుపుఁడు. ఆజ్ఞానుసారము గావించెదను."

"నీవు పోసెట్టుతోఁ గూడ లండను రావలయును."

"అది నేను తొలుతనే స్థిరపఱచుకొంటిని. ఇం కేమయిన నున్నచో దెలుపుఁడు."

"నీవు మాదళమున నెపుడు చేరితివో యపు డనేక విషయములు మాటాడనవసరముండును."

"నిశ్శంకచిత్తమునఁ దెలుపుఁడు."

"ప్రథమమున మాదళనిర్ణయము ననుసరించి నీవు శపథము జేయవలసియున్నావు."

"అందులకు నాకేమియు నాక్షేపణము లేదు. చెప్పుడు."

"నీ వొకసారి మాగృహమునకు రావలయును."

"ఇచట శపథ మొనర్ప వీలుపడదా? నేను వెంటనే పోసెట్టునొద్దకు వెళ్లవలసియున్నది."

"ఇచట వీలులేదు. మాధర్మవేదిక సమీపమున నిలిచి శపథ మొనర్పవలయు."

"మంచిది. మీగృహమునకు నడువుఁడు."

"ఇచటికి మాగృహ మనతిదూరము. అయినను నీ వొక నియమము ననుసరించి యచటికి రావలసియున్నది."

"ఎట్టినియమము?"

"మేము నీ కనులకు గుడ్డఁ జుట్టి నీచేతులు పట్టుకొని తీసికొని పోయెదము."

"నాకేమియు నాక్షేపణము లేదు."

తరువాత నొక గుడ్డపేలికను నాకనులకుఁ జుట్టిరి. రెండవ యాంగ్లేయుఁడు నాచేతులఁ బట్టుకొని తీసికొని పోయెను. మనసునందు సందియము లుదయింపసాగెను. రేపే లండను వెళ్లవలసినదినము. ఏదయిన

దుర్ఘటనము సంభవమయ్యెనేని ప్రయాణ వ్యాఘాతమగును. కాని ముందుబడి వెనుకకు మరలుట మంచిదిగాదు. వీరివిషయమంతయు నెఱుఁగవలసియున్నది. ఇందువలననేవిపత్తు సంభవమైనను భయపడఁగూడదు.

వారివెంట నొకయరగంటకాలము నడిచితిని. ఒకస్థలమున నిలిచితిమి. అది యాగృహాసమ్ముఖమని తలంచితిని. మే మపుడెటనుంటిమో నాకేమియుఁ దెలియదు. జాన్ యీలవైచెను. కొంతసేపటికిఁ దలుపు తెరచిన ధ్వనివినవచ్చినది. ఇట్టి దుస్సాహసమున కొడఁబడుట చాల చెడ్డయని నాకపుడు తలంపు కలిగినది.

ఇపుడు నాకనులఁగట్టినగుడ్డ విప్పబడినది. ఒక గదియందేడుగు రాంగ్లేయులు కూర్చుండియుండిరి. గదిచిన్నదైనను జక్కఁగా నలంకరింపఁబడియున్నది. గొప్పవారి కచేరిచావడివలెఁ గాన్పించినది. కూర్చుండియున్న యాంగ్లేయులను గాంచి వారు పెద్దమనుష్యులో పోకిరులో తలపఁజాలనైతిని. నారాకకు వారందఱు విస్మితులైరి. ఒకఁడాంగ్లేయభాషలో నిట్లనెను—"రిచర్డుసర్! ఈనల్లవాఁడెవఁడు?"

"పోసెట్టు విశ్వాసమునకుఁ బాత్రుఁడైన సేవకుఁడు?"

ఇంకొకఁ డిట్లనెను—"పోసెట్టు విశ్వాసమునకుఁ బాత్రుఁడైన సేవకుఁడా? లార్డుఎలెన్ గుప్తచరుఁడా?"

"అదియే యిపుడు గ్రహింపవలసియున్నది."

అనంతరము జాన్ నావంకదిరిగి హిందీలో నిట్లనెను:—"మేము నిన్ను విశ్వసించి యిచటికిఁ దీసికొనివచ్చితిమని తలంచుచుంటివి కాఁబోలు! ఇపుడు నీరహస్యమంతయు బయలుపడఁగలదు."

ఇట్లని యతఁడు కరీమ్ కరీమని యొకమనుష్యునిఁ బిలిచెను. కరీము వచ్చెను—అతఁడొక వృద్ధమహమ్మదీయసేవకుఁడు. జానతనితో నిట్లనెను:—"ఇతఁడొక మోసములనారితేరిన పత్తేదారుఁడు, నిజము తనంత

డానంగీకరించువఱకితనిని గష్టపెట్టుము."

చూచితిని. స్థితిగతులత్యంతభయానకములైనవి. ఈవిపత్తునుండి బయల్పడు సాధనమేమి? ఒకయుపాయము తోఁచినది. కరీము నాభుజమును బట్టుకొన నవ్వి యిట్లంటిని. "నాయందవిశ్వాసముగలిగినను నిర్బంధింపుఁడు. నాకేమియు నాక్షేపణములేదు. పోసెట్టున కేమయిన వార్త నంపవలసియున్నఁ ద్వరితముగఁ బంపుఁడు. వారు రేపులండను నగరమున కేగుదురు."

నామాటలు విని యాయాంగ్లేయ సప్తకమున నొకఁ డిట్లనెను: "జాన్! ఇతనిని నిర్బంధింపనవసరములేదు. వృథాగ నిర్బంధమొనర్చి కాలవ్యయము సేయరాదు."

"కాదు. మహాశయ! మీరు తలంచలేదు. ఇతఁడొక పత్తేదారుఁడు కాని మఱియొకఁడు కాఁడు."

ఇట్లని యతఁడు నాగడ్డమును బట్టి బలముగ లాగెను. భాగ్యవశమున గడ్డము గట్టిగ నతుకుకొని యుండెను. అందువలననూడలేదు. నేను తిరుగ నవ్వితిని. జాన్ కొంచెము సిగ్గుపడెను; కాని యింకను నతనిసందేహము వీడలేదు.

అతఁడిట్లనెను:—"దుర్మార్గుఁడ! నీవెవఁడవో సత్యముచెప్పుము. లేకున్నఁ నొకగుండున నీతల నెగురవేయుదును."

"కావలయునన్నఁ దలఁదీయుఁడు; లేక ప్రాణముఁదీయుఁడు. పోసెట్టుసేవకుఁడఁగాని యన్యుఁడఁనుగాను."

నాయీమాటలువిని యందఱు నాలోచింపఁదొడఁగిరి. ఒకఁ డిట్లనెను :—"మాటలవలన నీతఁడు విశ్వసింపవలసినవానివలెఁ గాన్పించుచున్నాఁడు. సందేహింపనవసరమేమి?"

మఱియొకఁడిట్లనెను:—"నాయభిప్రాయముగూడ నదియే. ఇట్టివాఁడెప్పుడు పత్తేదారైయుండఁడు."

అటుపిమ్మట కప్తాన్ రిచర్డ్సన్ నన్నొంటరిగ నొకగదిలోనికిఁ గొంపోయెను. మిగిలిన యాంగ్లేయులును వచ్చిరి. రిచెర్డ్సన్ వారిని సంబోధించి యిట్లనెను:—"నేడు పోసెట్టుయొక్క విశ్వాసపాత్రుఁడయిన సేవకునిచే మన దళనియమానుసారము శపథముచేయించి దళమునఁ గలుపుకొనవలసియున్నది. మీలో నెవ్వరికైన నాపత్తిగలదా!"

అందఱు నేకస్వరమున నిట్లనిరి:—"లేదు లేదు లేదు."

తరువాత వారు నన్నొక కాష్ఠవేదిక సమీపమునకుఁ దీసికొనిపోయి నిలువఁబెట్టిరి. ఆవేదికపై యేసుక్రీస్తుయొక్కయు, మరియంయొక్కయుఁ బ్రతిమూర్తులుగలవు. వేదిక సమ్ముఖమున నొక 'క్రాసు' గలదు.

ప్రథమమున నాశిరస్సుపై నీళ్ళుజల్లిరి; తరువాత 'క్రాసు' ను నాశిరముపైనుంచి మోకరింపఁజేసి కూర్చుండఁబెట్టిరి. అటుపిమ్మట నొకమనుష్యుఁడు హిందీతో నిట్లనుమని చెప్పెను. "మహామహుఁడగు నీశ్వరునిసమ్ముఖమున నాయనచేఁ బంపఁబడిన యేకమాత్రసంతానము క్రీస్తు ప్రభువు సవిధమున శపథమొనర్చి చెప్పుచున్నాను. నేను నేటినుండి కప్తాన్ రిచర్డ్సన్ దళమునందొక విశ్వాసియగు సదస్యుఁడనయితిని. నాప్రధానోద్దేశ్యము లార్డు పేంబ్రోకు సంహారణము. సర్వవిధముల నాతని వినాశము. హృదయమునందొక బిందువు రక్తమున్నంతవరకు నేనెన్నఁడు వెనుకంజవేయను."

నేను వారితోఁగూడ నీశపథమును బలికితిని.

౧౪

యమునాభాయి

అటుతరువాత నందఱు మొదటిగదిలోనికివచ్చి కూర్చుండిరి. కూర్చుండుటకీసారి నాకొక కుర్చీ లభించినది. ఈసమయమున కరీమువచ్చి నావ్రేలికొక యుంగరముదొడిగి యిట్లనెను:— "నేడునీకుఁ బ్రభువైన రిచర్డుయొక్క పేరుగలయుంగరమీయఁబడినది. అపవ్యవహారమొనర్చి మంత్రపూతమయిన యీయుంగరమునపవిత్రత చేయకుందువుగాక!"

కరీము వాక్యధ్వనినివిని చకితుఁడనైతిని. ఈస్వరము మున్నెన్నఁడో వినినట్లున్నది. అతని ముఖమునుగాంచ నెన్నఁడుఁ జూచినట్లు తోఁచలేదు.

కప్తాను రిచర్డ్సన్ ఆజ్ఞానుసారము కరీము వెలుపలికి వెళ్ళెను. తరువాత నాలోచన మారంభమైనది.

సరిగ నదియే సమయమునఁ బ్రక్కగదినుండి యొకయార్తనాదము వినవచ్చినది. అదియొక నయసుమీఅనియువతిదని గ్రహించితిని. విని నేనిట్లంటిని. "ఆగదియం దేడ్చువారెవరు?"

కప్తాను రిచర్డ్సన్ యిట్లనెను:—"అదియొక వేట."

"మనుజుల వేటయా?"

"నవయవ్వనవతి వేట."

"ఎందుకొఱకు?"

"ఇంగ్లండునందలి మన ప్రభువుకొఱకు."

"అల్లా! ఈయువతిని నింగ్లండు గొనిపోయెదరా!"

"నిస్సంశయముగ."

"ఎచట వేటాడి తెచ్చితిరీయువతిని!"

"నీవింత యడుగవలసిన యవసరమేమి!"

ను నాపై మీకు విశ్వాసములేదు."

—ఎందుల కీవిషయమని."

చ! అట్టి యువతుల నేననేకముగ వేటాడి తేగలను."

"ఎందరిని తేఁగలవు?"

"నాలుగైదు-పదిపండ్రెండు—ఎన్ని కావలయునన్న నన్ని."

"నీ విట్టి సుందరులఁ దేగలవా?"

"నాదృష్టియందుఁ బెక్కురు గలరు."

"పదిపండ్రెండు విషయ మట్లుంచి యేఁగి యొక సుందరిని దెమ్ము! పదివేల రూప్యముల నీనాము నిచ్చెదము."

"మీ రెట్టిసుందరిని దెచ్చితిరో చూడనిండొకసారి."

"నీవు మా దళమున సదస్యుఁడవు గావున నీకుఁ జూప మాకభ్యంతర మేమి యుండును?"

"కొంచెము చూపుఁడు. మీరు తెచ్చిన సుందరి సౌందర్య మెట్టిదో."

"తరువాత చూతము. ముందు కార్యమునుగూర్చి యాలోచింపుఁడు."

"మంచిది. అట్లే కావింపుఁడు."

ఈసమయమున నాంగ్లేయులలో నొకఁడు వెలుపలికి వెళ్ళెను. తిరుగ నాహృదయవిదారక రోదనము వినిపింపఁ దొడఁగెను. ఈజీవనమునం దెన్నఁడు గరుణాభరమై మర్మభేదనముఁగావించు నిట్టి రోదనము వినియుండలేదు. రోదన మాలించినకొలఁది హృదయము వ్యథితము గాఁదొడఁగినది. ఎట్టికులాంగనారత్న మీదుర్మార్గుల బారిబడినదో తెలిసికొనుటకై చిత్తము వ్యాకులఁ పడఁజొచ్చెను. ఇంగ్లండుదేశమున గొప్పవారల సేవకులు తమయజమానుల కితర

దేశములనుండి సౌందర్యవతులగు రమణుల వంచి చుందురని నే నిదివఱకు వినియున్నాను. కొంత మిట్టి ఘటన మొకటి పూనానగరమున విశేష ఖ్యాతమైనది. పూనానగరమున గొప్ప వర్తకుఁడగు తనూజయత్యంత సౌందర్యవతి. ఒకదిన మాకస్మికముగ యామెను నిర్బంధించి తీసికొనిపోయిరి. చాలదినములు విచారింపఁ దుద కొక యోడయందు నిర్బంధితమై యున్నదని తెలియవచ్చినది. జాతినుండి పతితుఁడ నగుదునను భయమున సదాశివరావు తన కన్య నుద్ధరించి గృహమున నుంచుకొన సాహసింపఁ జాలకపోయెను. ఆయభాగినియగు కులరమణి స్థితిగతులు తుద కేవిధముగఁ బరిణమించి యుండునో సాజముగ నెఱుఁగదగిన విషయము. నే నీవృత్తాంత మెఱిఁగియుండుటచే నీకరుణాభరమయిన యార్తనాదము నాచి ము నుద్విగ్న మొనర్చినది. నే నవకాశముకొఱకుఁ జూడసాగితిని.

కప్తాను రిచర్డ్సన్ యిట్లనెను—"రేపు పెంబ్రోకు ఇండియాను విడువఁగలదు. నీ వెఱుఁగుదువా?"

" నే నెఱుఁగుదును."

"నీవును బోవసంసిద్ధుఁడవేనా"

"సంసిద్ధుఁడను"

"ఇపుడు కార్యక్రమమును దెలుపుచున్నాను వినుము—ఇచటనుండి బయలుదేరిన తరువాత 'ఏడెను' నందుమా యోడ లంగరు వేయును. అచట మనదళము గలదు. వారిలో నిరువురు వేషములు మార్చుకొని మీయోడయం దాశ్రయమును బొందెదరు. నీహస్తమున నున్న యుంగరమును జూపినతోడనే నీవును నీదళములోని వాఁడవని వారు గ్రహించెదరు. నీవు వారివలన నెట్టితోడ్పాటుఁ గోరినను యథాసాధ్యమునకుఁ గావింపఁగలరు. పోసెట్టునొద్ద విషమున్నది. దానివలన క్లీవు

కునో ... చంపవలసియున్నది. శత్రుసంఖ్యయెం ... మము. ఓడపైననే యీకార్యము నిర్వహింప నుత్తమము. జ్ఞాపకముంచుకొనుము. క్లియొపాత్రా, ... రీతముగ నీలోకమునుండి సాగనంపవలయును. ఒకవేళ ... ర్యము, ఓడపైఁ బూర్తిగాకున్న లండనునందైన నవశ్యముపూర్తి చేయవలసి యున్నది. మనదళమున కచటచాల బలమున్నది. వారందఱు శీఘ్రముగ నినుగలియఁగలరు.”

“జార్జి రిచర్డను నొకానొక ధనవంతుని పుత్రుఁడు లార్డుపేంబ్రోకు పైహత్యాపరాధమును మోపియున్నాఁడు. ఆయన మనదళమునకుఁ బ్రధానపోషకుఁడు. నేనాయనపేరనొకజాబు వ్రాసియిచ్చెదను. నీకాయన పరిచయ మందువలనలభించును. మీరువెళ్ళిన యనంతరము ఎనిదినములకు మేమును భారతవర్షము నుండి బయలుదేరెదము. మీరుచేరిన యనంతరము పదిపంద్రెండు దినములకు మేమును లండను జేరెదము. నీవుపేంబ్రోకు వెంటనంటియుండును. వారినిసంహరించుటకు నీకుదొరకు నవకాశ మితరులకుఁ గలుగదు. ఇందువలన శత్రు వినాశభారము నీపైఁబెట్టుచున్నాము. మనదళమువారిపైన నేకవిధకార్య భారమున్నది. కొందరు శత్రురహస్య శోధనమున, మఱికొందఱు శత్రువినాశనమున నున్నారు. కొందఱు గుప్తముగ వారిని సంహరింపఁ బ్రయత్నించుచున్నారు. నీపయిని విషద్వారమున వారిని సంహరించు భారముంచితిమి. ఈపనిపూర్తియైన తోడనే ప్రతిజ్ఞానుసారము నీకుఁ బదివేల రూప్యము లీయఁబడును.

నేనిట్లంటిని:—“మీయాజ్ఞ శిరోధార్యము. కాఁగలిగినంత వఱకు శత్రునాశముఁ గావించెదను. పేంబ్రోకుపై మోపఁబడిన హత్యాపరాధమెట్టిది?”

“అదియొక హత్యాపరాధమే”

“హత్య—సత్యమా యసత్యమా?”

“సత్యము—మనవారుదానిని సత్యమని స్థిరపరతురు”

“పేంబ్రోకునకు విరుద్ధముగనా ?”

“అవును”

“అతఁడెవరిని హత్యయొనర్చెను?”

“జార్జిరిచర్డు తండ్రిని”

“హత్యాపరాధము స్థిరపడునా తుదకోడిపోవునా ?”

“ఒకవిధముగ స్థిరపడుచునే యున్నది.”

“అట్లయిననతనికురిశిక్షయేసంభవమగును. ఇఁక విషమెందులకు?”

“శత్రువును నలువైపుల నాక్రమింపవలెను. ఎట్లయినను శత్రునిపాతమే మనకు ముఖ్యము.”

ఈసమయమునఁ దిరుగ నారోదన ధ్వని వినవచ్చినది. కొందఱాంగ్లేయులువెంటనే గదివిడిచివెళ్ళిరి. ఆయేడ్పునది యెవరో తెలిసికొనవలయునని నాహృదయము వ్యాకులపడసాగెను.

నేనంటిని. “పదుఁడు మీరాడితెచ్చినవేటను కొంచెముచూతము.”

“మంచిమాట—ఈవిధమయిన సుందరుల నెందఱిఁదేఁగలవో చూడుము. ఒక్కొకయువతికి రెండువేల నీయ నీకునిర్ణయము.”

“ప్రయత్నించెదను. నాదృష్టియందిపు డొకయందగత్తెయున్నది. తొలుత మీరెట్టి యువతిని సంపాదించితిరో చూడనిండు.”

“ఎందులకు?”

“మీకెట్టి యంద మామోదమగునో తెలిసికొనుటకు.”

“మంచిది—నావెంటరమ్ము.”

నేను కప్తాన్ రిచర్డుసన్‌తో గదిలోనుండి వెలుపలికి వచ్చితిని. ప్రక్కగదివిడిచి మఱియొకగదియొద్దకువెళ్ళి యిరువురము నిలిచితిమి. కప్తాను ద్వారమును దెఱచెను. గది యంధకారబంధురము. గదియందు

వ్వరైన నున్నదియు లేనిదియుఁ దెలియుటలేదు.

గదిఁ బ్రవేశించి రిచర్డుసన్ ద్వారమును మూసివైచెను. నేను నత నితోనుంటిని. అతఁడు నిప్పుపుల్లనుగీచి లాంతరు వెలిఁగించెను. చాల సేపటివఱకేమియుఁ గాన్పింపలేదు. లాంతరు దీసికొని యొకమూలకు వెళ్ళెను. అచట నాసమయమున నేవిషాదమూర్తిని గాంచియుంటినో, ఆరూపము జీవితమునందెన్నఁడు మరువఁజాలను. చూచితిని—ఒక పరమసుందరి—నవయవ్వన—హిందూరమణి మూలఁ గూర్చుండి వెక్కి వెక్కి యేడ్చుచుండెను. హిందీతో నామెతో నిట్లంటిని. "నీపేరేమి? తెలుపుము. నేను నీహితాకాంక్షిని."

నామాటలనువిని యాయవ్వనవతి మఱింత యేడువఁదొడఁగెను.

కప్తానిట్లనెను:—"పేరడుగ నవసరమేమి?"

"మఱేమియులేదు- విశ్వాసమునుగలిగించి కార్యమున కుపయుక్తమగు నట్లొనర్చుటకొఱకు."

నేను తిరుగ యువతితో నిట్లంటిని. "నీపేరుఁ దెలుపుము. నిను విడిపింపవచ్చితిని."

ఇప్పుడు క్షీణస్వరమునఁ బ్రత్యుత్తరము వచ్చినది. "యమునాబాయి."

"నీతండ్రిపేరేమి"

"రామరాఘవదాసు."

"నివాసమెచట?"

"జయపురము."

ఈసమయమున కప్తానుసంభాషణము నాతంకపఱచి యిట్లనెను:—"ఇన్నిప్రశ్న లనవసరము. పద. వెలుపలికిపద."

"మీకు సందేహము గలుగుచున్నదా?"

"ఔను. సందేహమే కలుగుచున్నది."

"అట్లయిన మీ యుంగరముఁ దీసికొనుఁడు. నేను మీ దళమున నుండ నసర్థుఁడను."

"కోపమున కిందేమియులేదు. వ్యర్థవిషయముల కాలవ్యయ ముచితముకాదు."

"మీరు తలంచుటలేదు—సహజముగ నెవ్వరు నిమ్ననిపాతమున కంగీకరింపరు. ఇందులకు వలవేయునవసరము గలుగును. నాప్రశ్నలామెను వలఁబడఁజేయుటకేగాని మఱియొకందుకుగాదు."

"ఎట్టిజాలము? కొంచెము వివరముగఁ దెలుపుము."

"తరువాతఁ జెప్పెదను. ఈసమయమున నింక నొకటి రెండుమాటల నడుగనిండు."

"మంచిది. మంచిది. అడుగుము."

నేను దిరుగ యమున నిట్లడిగితిని. "మీజాతియేమి?"

"క్షత్రియులము"

"ఇచటికెట్లువచ్చితివి?"

"నాదుర్భాగ్యవశమున." అని తిరుగ యమున యేడువఁదొడఁగెను. ఇట్టి సౌందర్యరాశియందెట్టి యపవిత్రతయునుండుట యసంభవము. ఏపాపపూర్ణహృదయుఁడీ ప్రతివ్రతాతిలకమును బాపపంకిలమునఁ బడఁద్రోయ యత్నించునో వానికి విధాతయొసంగు శిక్షనూహింపఁజాలము. ఈదుర్మార్గు లీబాలికను వంచించితెచ్చి నిర్బంధించిరని గ్రహించితిని. ఇపు డీమెనువిడుపించుటకు మార్గమేమి? నేను విదేశమునకేగుచుంటిని. ఈమధ్యనీమె విముక్తికేదేని నుపాయమూరయకున్న నో నిష్పాపపవిత్రహృదయ మీపశుతాడనమున ధర్మచ్యుతమైపోవును. ఇట్టి నిస్సహాయావస్థ యందీబాలికకు సాహాయ్యమొసర్పకున్న నీశ్వరనికటమున దండనీయుఁడనగుదును. కాని యుపాయమేమి!

యమునయిపుడు ధైర్యధారిణియై యిట్లనెను:—"మీరు నన్ను

సంరక్షించెదరా ?"

ఆదికథయేమియో యాద్యంతము వచింపుము, నేనవశ్యము నీరక్షణమునకుయత్నింతును."

"ఆదికథయిది—నాతండ్రియేదోయొకపనిపైఁగలకత్తానగరమునకు వచ్చియున్నాఁడు. నేనాయనతోఁ గూడవచ్చితిని. ఇంకనుమఱెందఱో మావెంటనున్నారు. నిన్నటిదినము వెంటమఱికొందఱితోఁగలసిగంగాస్నానముకేగితిని గంగాతీరముననొకయోడయున్నది. ఓడపైనిల్చియిరువురాంగ్లేయులునావంకఁజూచుచుండిరి. అంతట నేను మఱియొక తీరమునకుఁ బోతిని. స్నానానంతరము పల్లకియందుఁగూర్చుండిబసకువచ్చుచుండగా నాయిరువురాంగ్లేయులను దిరుగ మార్గమునఁగాంచితిని. వారేదో యొకపనిపైఁ బోవుచుండిరని యనుకొంటిని. ఆదుర్మార్గులాసమయమున నను వెంబడించుచున్నారని నేనపుడు తలఁచలేదు. నిన్నసాయంకాలము ఖడ్గపాణులగు కొందరుసైనికుల వెంటనిడుకొని కాళీమాతనుదర్శింపఁ బోవుచుంటిని. తండ్రిగృహమునలేకుండుటచేనాయనసమ్మతినిబడయలేదు. కాళికాలయసమీపమునఁ దిరుగ నాయిరువురాంగ్లేయులనుగాంచితిని. భయపడితిని. తొందరగఁబల్లకి నాసీనురాలనై గృహమునకు వెడలితిని. నామనుష్యులకుఁగూడఁ బ్రబోధమిచ్చితిని. రాత్రిసుమారు తొమ్మిది గంటల సమయమున నాపల్లకి కిల్లాకు సమీపమునఁ జేరినది. సరిగనాసమయమున నిరువది ముప్పదిమంది మనుష్యులు మమ్మాక్రమించిరి. మావారలకును వారలకును యుద్ధము జరిగినది. తుపాకులు కత్తులు గూడ నాసమయమున నుపయోగింపఁబడినవి. ఇంతబోయలు పల్లకి నెత్తుకొని మరియొక వంకకుఁ బాఱిపోవుచుండిరి. నన్నుసంరక్షించుటకే వారట్లుపోవుచున్నారని తలంచితిని. బోయలుగూడ వారిదళము వారని తరువాతఁ దెలిసికొంటిని. కొంతదూరము దీసికొనిపోయి యొక చోటఁబల్లకిదింపి "దొరగారు! దొరగారు" అనిపిలువసాగిరి. అంతటనేను

పల్లకినుండి దిగిపారిపోవనెంచితిని. దుష్టులు నన్ను వెంటనే పట్టుకొనిరి. నేనేడువసాగితిని. వారునానోటగుడ్డలు గ్రుక్కి భుజముపై బెట్టుకొనియెచటికో కొంపోయిరి. గతరాత్రము నన్నిచటికి గొనివచ్చిరి. ఇట్లొనర్చుటలో వీరియభిప్రాయము నేనూహింపఁజాలకున్నాను. దయయుంచి మీరునాతండ్రితోనీవిషయము విన్నవించెదరేని జీవనమున్నంతకాలము మీయెడఁ గృతజ్ఞురాలనై యుందును. నేనుక్షత్రియాంగనను. ధర్మమునకుఁ బ్రాణమునైన బలియొసంగుట మాపట్ల స్వాభావికవిషయము.

యమునకథవిని నామనసతివ్యథితమైనది. నేడేయీమెకొఱకేదయి నమార్గమరయ వలయునని నిశ్చయించుకొంటిని.

రిచర్డుసన్ ఇట్లనెను—"ఇఁకను నేను నిలువఁజాలను. నడువుము."

"కొంచముసేపు నిలువుఁడు. ఒకటిరెండుమాటల నడిగెదను."

తిరిగి యమున నిట్లడిగితిని—"మీతండ్రి యెందుకొఱకిచటికివచ్చియున్నాఁడు ?

"రాజసంబంధీయమైన యొకానొక వ్యవహారమున దొరతనమువారియొద్దకు వచ్చియుండెను."

"ఆయనబసయెచట?"

"రాజప్రతినిధి ప్రాసాదమునకు దక్షిణపార్శ్వమున నొకరెండంతస్తుల మేడయందు."

"మంచిది. నీవేమియు వకుము—నినురక్షింపఁబ్రయత్నింతును."

ఇట్లని మేము వెలుపలికి వచ్చితిమి. యమున యచటనేయున్నది.

౧౫

యమునవిముక్తి—నాకారాగృహవాసము.

ఆయంధకార బంధురమైన గదినుండి వెలుపలికివచ్చి కప్తానుకరీమ్ కరీమ్, అని పిలువసాగెను. కరీమువచ్చి యెదుట నిలిచెను. కరీ మీదళమున విశ్వస్తసేవకుఁడు. అడుగఁగా నతఁడీమధ్యవచ్చి యీదళమునఁ జేరినట్లు కప్తానువలనఁ దెలిసినది. ముదుసలియగుటచే నిష్కపటియను భావమున నతనిని వారందఱు విశ్వసించెదరు. కప్తానుతో నిట్లంటిని—

"వచ్చినవారికందఱికి మీదళమునఁ బ్రవేశమిచ్చెదరేల?"

"ఈ దేశమున మాదళమతి స్వల్పము. కావున నిచటనీదేశీయుల నలువురైదుగురఁ గలుపుకొనకున్నఁ గార్యము సాగదు."

"విపక్షదళమునందలి పత్తేదారులుగూడ నీయవకాశము నుపయోగించుకొనఁగలరేమో?"

"కానిండు. మాదళమున వందలకొలఁది మనుష్యులున్నారు. అందఱిలో నొకఁడు ప్రవేశించి మాకేమి నష్టము గావింపఁగలఁడు?"

"అనుకొనుఁడు. నేను రాజపక్షమువాఁడనే యగునెడల మీకు నష్టమేగాని లాభము కలుగఁజాలదుకదా!"

"అనుకొనుచున్నాను—మీరు శత్రుపక్షమువారగునెడల నాకేమినష్టము! మీపై నేకార్యభారముంచితిమో దాని నొకదానిని మాత్రమే మీరెఱిఁగియున్నారు. ఒకకార్యము విఫలమైనంతమాత్రమున మేమెప్పుడు నిరుత్సాహులము కాము. శత్రువును సంహరించుటకు నలువైపుల వలలను బన్నితిమి. ఏదియో యొకవిధమున నభీష్టము సిద్ధింపఁ జేసికొందుము. మీరు శత్రుపక్షమువారైనను మాకేయనిష్టము సంభవముకాదని యిప్పుడైనను మీరుతలంతురా?"

నేను నవ్వుచునంటిని—"నేనుశత్రుదళమువాఁడనుమాత్రముకాదు. మీరు నిశ్చింతతో నుండుడు."

"నేనుచెప్పెడిమాటల యభిప్రాయమేమనఁగా నైనప్పటికి మాకేమియునష్టమువాటిల్లదనియే."

"విడువుఁడు. వ్యర్థప్రసంగములతోఁ బనిలేదు. నేనిఁకవెళ్ళెదను."

"వెళ్ళెదరా, పదుఁడు. మార్గముఁ జూపెదను."

"ఒకమాటయున్నది-విదేశమునఁనున్న మనదళవాయికొక జాబును వ్రాసి నాకొసంగుట మంచిదికాదా?"

"ఆయనకుఁదంతిద్వారమున మీరాకను దెలిపెదను. అచటచేరిన యనంతరము నాపేరుగల యుంగరము జూపినచో వారు మిము గుర్తించెదరు."

"అవును బాగుగా నున్నది. లేడీ పోసెట్టునకేమయిన వ్రాసి యిచ్చెదరా?"

"జ్ఞాపకమొనర్చితివి. వ్రాసియిచ్చెదను."

ఇట్లని కప్తాను జాబువ్రాయుటకు మఱియొకగదిలోనికేగెను. నేను వరండాయందు నిలిచియుంటిని. మరల నాబాలిక రోదనము వినిపించినది. ఆదుఃఖభరమైన యార్తనాదము నామనసున విషాదప్రవాహమై పారఁజొచ్చినది. సరళయగు యమునదశ స్మరణమునకువచ్చినపుడెల్ల హృదయము వ్యథితమైపోవుచున్నది. ఈమెను రక్షించుట కేమిచేయవలయునని యాలోచించితిని. ఇంతట కరీమచటికి వచ్చెను. కరీమొకమహమ్మదీయ సేవకుఁడు. అతనిగడ్డము, మీసములు, శరీరమునందలి ముడుతలు, నాకువెనుకటి మహమ్మదీయ ఫకీరును స్మరణకుఁదెచ్చినవి.

కరీము నను సంబోధించి హిందీయం దిట్లనెను—

"నిను జూడఁగా నతిచతురునివలెఁ గన్పట్టుచుంటివి."

"నీవు పొరపడితివి. నావంటినిష్కపట స్వభావుని నీపృథ్వియందెచటనుగాంచఁజాలవు."

"అయితే, కప్తాను రిచర్డ్సనువలె నను గూడ వెఱ్ఱివానినిజేయఁ బ్రయత్నించుచుంటివా?"

"నీవు పిచ్చివానివలె మాట్లాడుచున్నావు. నేను మీాదళమునం దొకఁడనని నీవెఱుఁగవుకాఁబోలు!"

"నేనెఱుఁగుదును."

"మంచిది సత్యముచెప్పుము. నీవేమి యెఱుఁగుదువో?"

"నీవు డిటెక్టివుకమిషనరు కృష్ణాజీరఘుపంతువు."

"కరీము నోటివెంట నాపేరువిని యాశ్చర్యమగ్నుఁడనైతిని. అతఁడు ఎన్నెల్లెఱుఁగును! తరువాత నాఛద్మవేషమును గప్పిపుచ్చ నేనిట్లంటిని:—"తెలిసినది. నీవు పూర్తిగ నున్మత్తుఁడవు."

"నిస్సంశయముగ నే నున్మత్తుఁడనే."

"నీవు వ్యర్థసందేహమునకుఁ బాలగుచుంటివి."

"నేను మఱియొకవిధమునఁ దలంప నీవు వ్యర్థప్రయత్నము సేయుచుంటివి."

"నిజము తెలుపుము నీవెవ్వఁడవో"

"తొలుత నీవెవ్వఁడవో నిజముఁ దెలుపుము."

"నేను మీాదళమునందొకఁడను."

"అసత్యము."

ఇట్లని కరీమునవ్వెను. అతని ఖేదయుతావలోకనముగాంచి నేను భయపడితిని—ఆకస్మికముగ రహస్యభంగమగునేమోయనియే. అతఁడు సుచతురుఁడు. ప్రథమమున నాతని సాధారణసేవకునిగాఁ దలంచితిని. ఇపుడు జూడ నతఁడొక భయానకమానవుని చందమునఁ గన్పట్టుచున్నాఁడు. ఇతని కనుల దుమ్ముగొట్టుట సహజముగాదు. ఇంతటనొక జాబుదీసికొని కప్తానచటికి వచ్చెను. అతఁడు కరీమును నాప్రక్కఁ గాంచి నవ్వుచు నిట్లనియె;—"కరీమ్! ఇతఁడెట్టివాఁడుగఁ దలంచితివి?"

"మిక్కిలి చతురుఁడు—కార్యమొనర్పఁగలఁడు."

ఇట్లని కరీమచట నిలువక వెడలిపోయెను. రిచర్డ్సను జాబునిచ్చుచు నాతో నిట్లనెను:—"ఈజాబు లేడిపోసెట్టున కీయవలయును."

"తప్పక యిచ్చెదను."

"ఇంకొకమాట. నీకుఁ జెప్పమరచితిని. లండనునగరమున హెన్రీస్ట్రీటు, అనుపేరుగల వీథియొకటిగలదు. ఆవీథియందు నలుబదియవ నంబరు గృహమున "మిస్ మేరియట్" అనునొక బాలిక తనతల్లితో వసించుచుండును. ఆమెకడకేగి యొకవారముదినములకు మేము లండను వచ్చెదమని చెప్పుము. నేను బాగుగ నుంటిననియు, మాప్రయత్నము లిట సఫలములగుచుండెననియుఁ గూడఁ దెల్పుము. ఆమె కింతవఱకు జాబువ్రాయలేదు. కారణము శత్రువులు నలువైపుల మమ్ములఁ గనిపెట్టుచున్నారు. ఇఁక నేమిజరుగునో తెలియదు. నాపరమమిత్రునివలె నీకార్యము నొనర్పుము. లండనుచేరినతోడనే నీకు బహుమానమొసంగెద."

"బహుమానముమాట యటుంచుఁడు. మీకుఁదృప్తిగలిగించుటయ నాప్రధానకర్తవ్యము.

ఇట్లని నేనచటినుండి వెలుపలికివచ్చితిని. మార్గమువఱకు నాతోఁ గప్తానువచ్చెను.

ఆగృహమును విడిచి నేను చాలదూరము వచ్చితిని. మార్గమునం దాసమయంబున రాకపోకలు లేవు. ఒక విద్యుద్దీపసమీపమున నిలిచి రిచర్డ్సను నాకొసఁగిన జాబును విప్పితిని. అందేమియు నధికముగ వ్రాయఁబడియుండలేదు. వ్రాసినదింతియు:—

"ప్రియమైనపోసెట్!

మీరు బయలుదేరిన వారముదినములకు మాయోడబయలుదేరును. నేడు లండనునగరము తంతిద్వారమున మీరాకను మనదళవాయికి

దెలుపుచున్నాను. నీవచటికిఁ జేరినతోడనే నిన్నాయన కలిసికొనఁ గలఁడు. ఆయన యాదేశముల ననుసరింపుము. నీపై నేకార్యభార ముంచితినో దానినీవు నిర్వహించితివేని నేను నీకమ్ముడువడినట్లు నేను భావించెదను.

రిచర్డ్సన్."

జాబుతిరుగ జేబునందుంచుకొంటిని. ఇపుడు యమునాబాయి కొఱకేమి చేయవలయునని యాలోచించితిని. ఆమెకొఱకేదయిన నొకయుపాయ మారయకున్న నీపవిత్రపుష్ప మాదుర్మార్గులబారిఁబడి పదదళితమైపోఁగలదు. నేనచటనుండి వెనుకకుఁ దిరిగితిని. మరల నాగృహాసమ్ముఖమునకు వచ్చితిని. ద్వారముబంధింపఁబడియున్నది. ఎవ్వరు నచటలేరు. మందమందముగ ద్వారమును దట్టితిని. లోపల నేమియు నలుకుడులేదు. తీవ్రముగ మరలఁదట్టితిని. ఒకమనుష్యుఁడు తలుపుఁదెఱచి యిట్లడిగెను:—"నీవెవఁడవు? నీకేమికావలెను!"

తలుపుతెరచినది కరీముకాదు. మఱియొకఁడు. అతఁడుగూడ నింతకుఁబూర్వ మీగృహమున నన్నుజూచియుండెను. కాని మొదట నతఁడు గుర్తింపఁజాలఁడయ్యెను.

నేనిట్లంటిని:—"నీవు నన్నింతకుఁబూర్వ మిటఁజూచియుండ లేదా! నేనును గస్తానుదళములలోని వాఁడనే."

"అవును. అవును. చూచియున్నాను. మీరిపుడేగదా వెళ్ళితిరి. తిరుగ వెంటనేవచ్చితిరేల!"

"ఒకమాట దొరసడుగ మరచితిని. అందులకై రావలసివచ్చినది."

"దొరనిద్రించుచున్నాఁడు. ఇపుడాయనతో మాటాడవీలులేదు."

"మంచిది. దొరతోవీలులేకున్నఁ బోనిమ్ము. నిర్బంధితయగు నాబాలికతో నొకమాటనిపుడు మాటాడనీయఁగలవా!"

"ఆమెతో మీకేమిపని?"

"నాయంతనాకేమియుఁ బనిలేదు:—దొరకొఱకుఁ జెప్పుచున్నాను. రేపుమేము లండను వెళ్ళెదము. ఏదొరకొఱకీ బాలికను నిర్బంధమొనర్చియున్నారో, ఆదొరయందీమె కనురక్తిగలిగించు భారము నాపైనున్నది. ఇంతకుఁ బూర్వమామెకుఁ గొంతబోధించితిని. కానియామె సమ్మతింపలేదు. లక్షణములు జూడసమ్మతించు నట్లుతోఁచుచున్నది. రేపేనేను లండను వెళ్ళవలసి యున్నది. నేడీమెను సమ్మతింపఁ జేసిన కొంతధనము నావశమగును. ఇపుడామెతో మాటాడనవకాశముగల్పించినచో నీవుఁగూడ నందుభాగస్వామివయ్యెదవు."

"ఇరువురను గలిపెదను—కాని దొరయేమైననను నేమో"

"నేనువారి విశ్వాసిని. దొరయేమియు ననఁడు"

"అయినను దొరనొకసారి యడుగుట మంచిదికాదా?"

"అవసరములేదు. అయినను దొరనిద్రించుచున్నాఁడు"

"మంచిది. బహుమానము లభించిన నాకేమియొసఁగెదరు?"

"నాకులభించు దానియందర్ధభాగము"

"ఈయనిచో?"

"బాసనొనర్చెదను."

"బాసలపైనా కవిశ్వాసము. ఇపుడుచేత నేమైనఁబడునా?"

"కొలఁదిగ"

ఇట్లని జేబునుండి నైదురూప్యములఁ దీసియతని కొసఁగితిని. నన్నతఁడులోనికిఁ దీసికొని పోయెను. యమునబంధింపఁ బడియున్నగది కెదురుగ మేమునిల్చితిమి. అతఁడాగది తలుపుఁ దెరచెను, గదియంతయు నంధకారము గ్రమ్ముకొని యున్నది. అతఁడు రెండవగది నుండి నిప్పుపెట్టెను దెచ్చియిచ్చెను. నేనుగదిలోనికేగి యతనిని తలుపుమూసికొని నిలిచియుండఁ గోరితిని. అతఁడట్లొనర్చెను. గదిలోనికేగి అగ్గిపుల్లను గీచితిని. ననుగాంచి యమునలేచి నిలిచెను. భయభీతహరిణి

వలె నామె వ్యాకుల నయనములతో వీక్షింపసాగెను. నేనిట్లంటిని;—
"యమునా! జడియకుము. నిన్ను రక్షించు నుపాయమరయ వచ్చితి"

యమున యేడువసాగెను. నేను తిరుగ నిట్లంటిని;— "ఏడువవలదు. అందువలన నా పరిశ్రమ మంతయు వ్యర్థమగును. నిద్రితశత్రువర్గము మేల్కొందురేని నీతోను నను గూడ బంధించెదరు"

ఆమె యిట్లనెను—"నీ వెవరవు? నా విషయమున నీ స్వార్థ మెట్టిది?"

"స్వార్థమత్యల్పము—నీ రక్షణమున పుణ్యమటుండఁ బాపము రాదు కదా!"

"నీవు నా హితైషి వనుటకుఁ బ్రమాణ మేమి?"

"ధర్మము—ధర్మసాక్షి నిట్లు చెప్పుచున్నాను."

"మంచిది. నీ వెట్లు నన్ను రక్షించెదవు?"

"అదియే యాలోచించుచున్నాను. నేనిపు డడుగు ప్రశ్నలకుఁ బ్రత్యుత్తరమిమ్ము."

"ఇచ్చెదను"

"ఇపుడు నాతో వెలుపలికి రాఁగలవా?"

"తిరుగఁ బట్టుబడకుండ నుండఁ గలిగినచో"

"నా వేషమును ధరించుకొని తిన్నఁగ వెలుపలికి వెళ్ళుము. ఎవరు నిన్నాతంకపరుపఁ జాలరు"

"ఇపుడే పోవలయునా!"

"ఔను. ఇపుడే"

"కానిమ్ము"

తరువాత నా వేషమునంతయుఁ దీసి యామెకు ధరించుకొన నిచ్చితిని. అంతమున నా కృత్రిమపు గడ్డముఁ గూడ నామెకుఁ దగిలించితిని. ఆమె గాజుల సందెలఁ దీసి వైచితిని.

యమునను వెంటఁబెట్టుకొని ద్వారముకడకు వచ్చితిని. మందమంద

ముగ నామె చెవి యందిట్లంటిని—"సరిగ నీవు మార్గమునకుఁ బోయి నిలువుము. నీ వెనువెంట నేనును వచ్చెదను."

"ఈ యింటనుండి బయల్పడి నేనెట్లు పోదును? ప్రధానద్వార మేవం నున్నదియో?"

"గృహమునుండి వెలుపలికి వెళ్ళఁగనే ప్రధానద్వారము గనుపించును. అది తెఱువఁబడియే యున్నది. నెమ్మదిగ వెడలిపోయి నాలుగు వీధుల కూడలియందు నిలిచియుండుము"

"సరియే. ఇందు కృతకార్య నగుదునో లేదో యీశ్వరునకే తెలియవలెను"

అనంతరము వెలుపల నున్న మనిషిని బిలిచి యిట్లంటిని—"ద్వారము తెరువుము. అంతయుఁ జక్కబడినది. ఆమె సమ్మతించినది. నేనొకసారి కప్తానుతో మాటాడవలయును. నీవు ద్వారముకడఁ గూర్చుండి యుండుము."

నేనిట్లు చెప్ప నతఁడు ద్వారముఁ దెరచెను. ఛద్మవేషమున యమున వెలుపలికిఁ బోయెను. ద్వారము మూయఁబడినది. నేనా గదియందు బంధింపఁబడితిని. ఇట్లు పదునైదు నిముసముల కాలము గడిచినది. అతఁడచటనే కూర్చుండి యుండెను. వెలుపల నేమియు గందరగోళము వినఁబడలేదు. యమున నిరాతంకముగ బయటికేగినదని తలంచితిని. ఇఁక నే నేయుపాయమున బయల్పడుదును! ఇదియే యిపు డాలోచన.

ఒకసారి తలుపు నెమ్మదిగఁ దట్టితిని. అతఁడిట్లనెను:— "చాలు. అతిచతురతఁ జూపకుము. పోవఁ జూచుచుంటివా' నీ యముఁడిచట నున్నాఁడు."

నాలో నేను నవ్వుకొంటిని.

కొంతసేపటికి కప్తాను గదినుండి పత్తు! పత్తు! అను పిలుపులు వినవచ్చినవి. గుమ్మముకడ నున్న యాతఁడిట్లు జవాబు చెప్పెను. "చిత్త,

మయ్యా!"

"ఏమి చేయుచుంటివి? ఇట్లురమ్ము."

అతఁడు తలుపుగొళ్ళెమును బిగించి త్వరితముగ నచటికిఁబోయెను

నేను నిర్బంధమునన్నాను. రేపువిదేశ ప్రయాణము. ఇపుడుపాయమేమి?

౧౬

తిరుగ నిర్బంధమున.

[యమునాకథనము]

నేను కాలరూపమైనయాద్వారమును వీడి మార్గమునకు వచ్చినిల్చితిని. రాత్రిచాల గడచినది. దూరమున నొక విద్యుద్దీపము ప్రకాశించుచున్నది. అచటఁ గొంతసేపు నిలిచితిని. వాయుసంచాలనమున నాయర్ధమృతశరీరమునందుఁ బ్రాణము ప్రవేశించినది. చిత్తమునఁగొలదిశాంతము చేరినది. ఇంతవఱకు ననుగూర్చిన చింతయేకలదు; కానియిపుడునను విముక్తనుగావించిన మహాత్ముని గూర్చియారంభమైనది. చాలసేపయినది. ఆయనయింకనురాలేదు.

మఱికొంతకాలము గడచినది. ఆయన జాడలేదు. ఇపుడుపాయమేమి! శత్రువులనుండి విముక్తిఁగాంచితిని. ఎవరివలన నాకీసహాయము లభించినదో యాయనశత్రుహస్తగతుఁడయ్యెను. ఈచింతతో నాచిత్తము డోలాందోళితమైనది. ఏమిచేయుదును! తిరిగియచటికేపోదునా? ఇతరుని నాకొరకు నిర్బంధితునిజేసి నాప్రాణమును దక్కించుకొని పలాయనమగు టత్యంత నిందితకార్యము.

తిరుగఁబోవుటకు చిత్తమంగీకరించుటలేదు. ప్రధానద్వారమట్లే తెరవఁబడియున్నది—అటనెవ్వరులేరు. మందమందముగ మరల నాభీషణ

కారాగారమునఁ జొచ్చితిని. ఆసమయమున పత్తు! పత్తు! అనునెవరో యెవరినో పిలుచుట వింటిని. ద్వారమును మూసియటఁగూర్చున్న యాతఁడుప్రత్యుత్తరమిచ్చెను. నేనాసమయమున వరాండాలోనుంటిని. పత్తులేచి మఱియొకగదిలోనికేగెను. ఈయవసరమున నేనాగదిసమీపించితిని. తలుపు గొళ్లెముతో బిగింపఁబడియున్నది. తెరచితిని. లోపలనేమియు యలుకుడు వినఁబడదు. నెమ్మదిగ నిట్లంటిని. "ఎవరులోపల!"

ప్రత్యుత్తరమిట్లువచ్చెను:—"నీవెవరవు?"

నేనుస్వరమును గుర్తించితిని—ఆయనయే. నెమ్మదిగ నిట్లంటిని.—

"నేనుయమునను. మీరుత్వరితముగ నిటనుండి వెడలిరండు."

ఇట్లని ఆయన పరిచ్ఛదముల నాయన కొసంగితిని. నాదుస్తులను నేను ధరించుకొంటిని. మేము వెలుపలికి వచ్చితిమి. ఆయన గొళ్ళెమును బిగించెను. నాతోనాయన యిట్లనెను—"నీవు త్వరితముగ వెలుపలికిఁబొమ్ము. లేకున్న దిరిగి బట్టు పడుదువు. నేను శీఘ్రముగ వచ్చుచున్నాను."

ఇష్టములేకున్నను నేనాయనను విడిచి యీవలకు వచ్చితిని. ఆసమయమున నింకొకగదియందు పత్తుతో దొరమాటలాడునది నాకుతిన్నగ వినఁబడలేదు. వినిపించినదిదియ. "గదియందు నిర్బంధితయైయున్న యాస్త్రీపై నీదృష్టియుంచితివా?"

"ఉంచితిని."

"ఆయలుకుడేమి?"

"మరేమియుఁగాదు—ఎలుకలయలుకుడు."

"దీపము వెలిగింపుము—నేనిపుడువచ్చిచూచెదను."

ఇంతకంటె నధికముగ నాకు వినరాలేదు. తరువాత మార్గమునకు వచ్చితిని. ఈయర్ధరాత్రమున నేనెందుబోదును. ఇచటనేనిలచియున్న విపత్తు కలుగకమానదు. వారిపుడు గదియందు నేను లేననితె

లిసికొంటిరేని నలువైపుల మనుష్యుల నంపెదరు. అపుడు తిరుగ నేను పట్టుబడుదును. ఇఁక నచట నధికకాలము నిలువఁజాలకపోతిని. తొందరగ ముందునకు సాగితిని. నాకు విముక్తి గలిగించిన యామహాశయుని విషయముఁగూర్చి యాలోచించుట కవకాశములేదు.

కొంచము దూరమేగి యటనుండి పరువిడసాగితిని. మార్గమునందెవ్వరులేరు. మరల బట్టుపడుదునను భయము నన్నింకను వీడలేదు. ఒక కూడలిఁ బ్రవేశించితిని. అటనొక పోలీసుజవాను నిలిచియుండి నన్నిట్లుప్రశ్నించెను.—“ఎవరాపోవునది!”

“గొప్పయాపత్తునఁ బడియున్నదాన. రక్షింపుము.”

“నిలువునిలువు. భయపడకు.”

నేను నిలిచితిని. పోలీసుజవాను నాప్రక్కకు వచ్చి లాంతరుతో నా మొగము జూచెను. అతఁడు నను జూచి చకితుఁడయ్యెను. ఎందుకట్లయ్యెనో తెలియదు. తిరుగ నతఁడిట్లనెను—“గొప్పయింటిస్త్రీవలె కాన్పించుచున్నావు.”

“అవును. నాభాగ్యదోషమున నీయవస్థప్రాప్తించినది.”

,,నీవెచటనుందువు?”

,,జయపూరునందు.”

,,ఇచటికెట్లువచ్చితివి!”

,,నాతండ్రి జయపూరుమహారాజుగారి రాజ్యసంబంధమున నొక కార్యమున నిచటికివచ్చియున్నాఁడు. నేనుగూడ నాయనతో వచ్చితిని. కొందఱాంగ్లేయులు సమీపగృహమున ననునిర్బంధించిరి. అచటనుండి ఎట్లో తప్పించుకొని యిచటికి వచ్చితిని. నన్నే సురక్షితస్థానమేని చేర్పవలయునని ప్రార్థించెదను.”

,,కొంచెముసేపిట నిలువుము. సార్జంటువచ్చినతోడనే స్టేషనుకంపెదను. అచటనేమియు భయముండదు.”

ఆతనివాక్యములు నాకుఁ గొలఁదిగ ధైర్యమునుగలిగించెను. సంభాషణమువలన నతఁడు పెద్దమనుష్యుఁడని గ్రహించితిని. అంతలో నెవరో వచ్చుచున్నట్లు అలుకుడువినిపించినది. మనస్సున మరల విషమసందేహముపస్థితమైనది—శత్రువులేమోయని. స్వల్పసమయముననే సందేహము విశ్వాసముగఁ బరిణమించినది.

పోలీసువానియొద్ద కొకమనుష్యుఁడు వచ్చుచుండెను. గుర్తించితిని. అతఁడు కరీమ్:

అతఁడువచ్చి పోలీసువానిని దనయొద్దకుఁ బిలిచెను. మంత్రముగ్ధయగు సర్పముభాతి పోలీసుజవా నతనికడకేగి సలామొనర్చి నిలిచెను. ఈసమయమున నెట్లయిన పారిపోవనాలోచించితిని. కాని యెచటికిఁబోదును! కావునఁ బారిపోవుటయందు రక్షణము లేదు. వారిరువురి కేదియో సంభాషణము జరుగుచున్నది. తిరుగ కరీము నాయొద్దకువచ్చి యిట్లనెను:—,,నీవేల తప్పించుకొనివచ్చితివి! నీపైనే యత్యాచారము జరిగినది! నేను హితైషినని నీవిప్పటికిఁ దలంపలేదుగాఁబోలు!”

అతని మాటలు వినఁగనే నాతలతిరిగిపోయినది. ఎచటికిఁబోదు నెవనుసంరక్షింతును? పోలీసువానితో నిట్లంటిని. ,,నీవునన్ను సంరక్షింపఁగలవా లేదా?”

,,నీపై నెవ్వరు దౌర్జన్యము చేయకున్నను యువతివైయుండి యిట్లిల్లు వదలిరాఁగతమేమి?”

“శివశివ! ఇచటనుతంత్రమే! ఇచటనుకూడ కౌశలమే! నేనిట్లంటిని- ,,నేనితనినెఱుఁగను. ఇతనితో నాకేమియు సంబంధములేదు. ననునిర్బంధించినవారి మనుష్యుఁడీతఁడు. తిరుగనన్ను గొంపోవచ్చియున్నాఁడు.”

,,నీమస్తిష్కము కొంచెము చెడినట్లు వింటిని. ఆకారణమున నీవీవిధముగఁ బ్రలాపించుచున్నావు.”

“ఎప్పుడునుగాదు. నీవు మోసగింపఁబడితివి. నామస్తిష్కము సరిగ

నున్నది. నేనున్మత్తనుగాను. వీరందఱుం జెడుతలంపున నను నిర్బంధించియున్నారు. నీవు రక్షకభటుఁడవు—అసహాయనైన యబలను రక్షింపుము."

ఇంతలో నొక యాంగ్లేయుఁడటకు వచ్చెను. నాకిఁక రక్షణములేదని తలంచితిని. పాఱిపోఁ బ్రయత్నించితిని. రక్షకభటుఁడు నాచేతినిబట్టుకొని నిలిపివైచెను. విడిపించుకొనఁ బ్రయత్నించితిని; కాని కృతకార్యనుగానైతి.

ఆంగ్లేయుఁడువచ్చి యిట్లనెను:—"కరీమ్! పట్టుకొనుము."

పోలీసువానియొద్దనుండి కరీము నన్నులాగెను. నేనేడువసాగితిని.

కరీమిట్లనెను:—"ఏడువకుము. ధైర్యముగ నావెంటరమ్ము. నీకేమి యుభయములేదు."

ఈసమయమున నాంగ్లేయుఁడు నాప్రక్కకువచ్చెను. నేనతనిచూడఁగనే గుర్తించితిని. ఇతఁడే ప్రథమమున నోడపైనుండి ననుగాంచినది. ఆంగ్లేయుని చూచినతోడనే రక్షకభటుఁడు తనపొరపాటును దెలిసికొనెను. అతఁడిట్లనెను:—"నేనీమె నెచటికిఁ బోనీయను—ఈమె మీకెవ్వరికి నెట్టిసంబంధముకలదిగాదు."

ఆంగ్లేయుఁ డిట్లనెను:—"మాకెవ్వరికి నెట్టిసంబంధములేదని నీవెట్లెఱింగితివి?"

"మీవేషభాషలఁజూచి నాకట్లుతలంపు గలిగినది."

"నేను చెప్పుచున్నాను—ఈబాలిక మాసేవకుఁడగు యీకరీము పుత్రిక. ఈమె మస్తిష్కము చెడినది. అందున నీమె యిట్లుప్రలాపించుచున్నది."

నేనిట్లంటిని—"ఇదియంతయు నసత్యము—నేను వీరెవ్వరికి నేమియుఁగాను. మేము హిందువులము—మహమ్మదీయులముకాము. నీవు నన్ను స్టేషనునకుఁ దీసికొనిపొమ్ము. అచట నంతయుఁ దెలియగలదు."

ఇదివిని పోలీసుజవాను కరీముచేతినుండి బలపూర్వకముగ నను విడిపించి యిట్లనెను—"మీమాటను విశ్వసింపను. మీరందఱు నొకదశమును జెందినవారివలెనున్నారు."

ఈసమయము ననిట జరుగు గంద్రగోళము నాలించి యొకసార్జంటచటికివచ్చెను. నేనరచుచు నతనితో నిట్లంటిని—"ధర్మమునకు జయము—ననురక్షింపుము."

ఆంగ్లేయుఁడు తనహస్తమున నాముఖమును బట్టుకొనెను. సార్జంటు పోలీసుజవాను లిరువురుంగలసి యడ్డగనిలిచిరి. ఇంత మఱియిరువు రాంగ్లేయులు వచ్చిరి. వారు సార్జంటుజవానుల నిరువురదబాయించి యానలకు నెట్టిరి. కరీము, అంతట నను బుజమునఁబెట్టుకొని పోసాగెను. నలువురాంగ్లేయులు సార్జంటును, పోలీసువానిని కదలకుండ నిల్పివైచిరి. నేను నిరాశఁజెందితిని—విముక్తికిఁక సాధనములేదని యీశ్వరుని ధ్యానింపఁదొడఁగితిని.

కొంతదూరమేగి కరీము నను బుజమునుండి దింపెను. వెంటనే తుపాకిశబ్దము వినిపించినది. ఆకార్య మాంగ్లేయులచేనయ్యెనని యెంచితిని. సార్జంటుపోలీసుజవానులిద్దఱు భయపడి పారిపోవ వారు తుపాకిని పేల్చియుందురు. కరీము నాతో నిట్లనెను:—"యమునా! నీకేమియు భయములేదు. కృష్ణజీరఘుపంతువలె నేనును నీహితైషిని."

"నీవు నాహితైషివైన నన్నిట్లేలపట్టుకొనెదవు!"

"నినుపట్టుకొనుటలో మనయిరువురికి క్షేమమున్నది."

„ఇది యసత్యము. నీపై నాకు విశ్వాసములేదు. నీవు శత్రుదళములోని వాఁడవని నాకనులఁ గాంచుచుంటిని. ఇఁక నాహితైషివని నేనెట్లు విశ్వసింతును!"

„ఒకప్పుడు ఆంగ్లేయులు మనసంభాషణము వినవచ్చును. నీప్రశ్నలకిట సమాధానమీయఁజాల. నేనీశ్వరసాక్షిగ. నినునొక కన్యగాభావిం

తును. నీధర్మరక్షణమునకు విశేషదృష్టి నుంచెదను, అందున నాప్రాణముఁగూడ నవసరమైన నర్పింతును.”

సరళతాపూర్ణములగు వాక్యములెవరికి రుచింపవు? కరీము వాక్యములు నాహృదయమును స్పృశించెను. నేను విశ్వసింపకుండుటకుఁ గూడ నెట్టితరుణములేదు. నాప్రస్తుతావస్థ యందెంత స్వల్పసానుభూతి యైనను హృదయము నాకృష్టమొనర్చును.

ఏమిచేయుదును!—తప్పక కరీము వెంట నడిచితిని. తిరుగ నాగృహము చెంతకువచ్చితిమి. మరల నాగదియందు నిర్బంధింపఁబడవలయు నను విషమభయము నామనోవీధి సంచరింపదొడంగెను. ఉపాయమేమి!—ఈనిస్సహాయస్థితియం దీశ్వరుఁడే శరణ్యము.

గృహమునఁ బ్రవేశింపక కరీము ద్వారమువద్దనే నిలిచెను. నేను నతనితో నిలిచియుంటిని. కరీమిట్లనెను:—“యమున! నీవు భయపడుచుంటివి కాఁబోలు!”

“నీమాటలపై విశ్వాసము గలుగకపోవుటచే భయపడుచునే యున్నాను.”

“నీకెట్లు విశ్వాసముగలుగును?”

“ఈసమయమున నాకెట్లు విశ్వాసముగలుగునో తోఁచుటలేదు.”

“నీకార్యములవలన నేను నీశత్రువునో మిత్రుఁడనో తెలియుట లేదా!”

“ఇందఱిశత్రువులమధ్య నొకమిత్రుఁడుండుట యసంభవము.”

“ఒక్కొకసమయమున నసంభవములుగూడ సంభవములగును.”

“ఒకమాటయడిగెదను—ననునీవు రక్షించుటకు కతమేమి?”

“కతమేమియులేదు. నేను వీరిదళమువాఁడనుగాను—వీరిదళరహస్యముల గ్రహించుటకు ఛద్మవేషమున నిందుఁ బ్రవేశించితిని. వారియాజ్ఞానుసారముగా వింపకున్న నాకార్యసిద్ధి కాఁజాలదు. ఇందున నేను

నాయిష్టమునకు వ్యతిరేకముగఁ గూడఁ జేయుచున్నాను.”

“మంచిది. నేను విశ్వసించితిని కాని నీవు నాహితైషివేయైనయెడల నన్నేలపట్టి తెచ్చితివని యడుగుచున్నాను.”

“వినుము. వారియాజ్ఞ ననుసరింపనియెడల నాపై సందేహమును జెందెదరు. అందువలన నిన్ను రక్షింపఁజాలను; నాకార్యము నెరవేరదు.”

“నేను దీనిని విశ్వసించెదను. ఈపాపులనుండి నన్ను విడిపించుటెట్లు?”

“విడిపింపఁగల సామర్థ్యముండుటవలననే పట్టి బంధించుచున్నాను.”

“నన్నిట్లు నిర్బంధించుటకు వారి యుద్దేశ్యమేమి?”

“ఏమియులేదు—నీవావిషయమున నిర్భయవై యుండుము.”

“ఇంతకుఁ బూర్వము నేనెవరిరక్షణను పొందితినో యాతని నామమేమి!”

“కృష్ణజీరఘుపంత్. అతఁడొక యసాధారణ వ్యక్తి.”

“అతఁడే జాతివాఁడు?”

“మహారాష్ట్ర బ్రాహ్మణుఁడు.”

“అతఁడు నన్నేలవిడిపించెను?”

“అతనికర్తవ్యమది. నావలెనతఁడు నీశుభాకాంక్షి.”

“నను విడిపించుటలో నతఁడొనర్చిన ప్రయత్నముఁ బట్టి నానిజమైన హితైషిగ భావించితిని.”

“ఒకమాట—ఒకప్పుడు నీవువిదేశమేగ వలసివచ్చిన నీజాతినష్టమగునను భయము గలదా?”

“నాకు విదేశమనఁగా నేమియో తెలియదు. అచటికి వీరునన్ను గొంపోయెదరా?”

“ఇచటి కొకమాసప్రయాణమున సముద్రమధ్యమందున్నది. అది

యాంగ్లేయరాజ్యము."

"అచటి కోడయందు పోయెదరా?"

"అవును"

"అయినన వశ్యము నాజాతి నశించిపోవును."

"ఒకప్పుడు నిన్ను బలాత్కారముగఁ దీసికొని పోయిన మరల నీతండ్రినిన్నాదరించునా?"

"నీవడిగెడు విషయములు నాకు దుర్బోధములు. ఓడపై నన్నచటికిఁ దీసికొని పోవు వీరియుద్దేశమేమి?"

"వీరిచట నింకను వారము దినములుందురు. నేనీమధ్య నిన్ను రక్షింపఁ జాలనిచో విదేశమునకేగవలసి వచ్చును; కాని యచటనీప యినెట్టి యత్యాచారము జరుగనీయను."

"ఇచట నన్నురక్షింపఁ జాలవా?"

"ఇచట రక్షించుట సహజమైనను, అట్లొనర్చిన వారికి నాయందవిశ్వాసము జనించును. వారుపూర్తిగ నిన్నునావశ మొనర్చిరి. నీవు నావలన వారిహస్తగత వగుటచే పూర్ణముగవారు నను విశ్వసించియున్నారు. నాడు కిల్లామైదానమునుండి నిన్నెత్తికొని వచ్చినదినేనే! ఎట్లయినను నినువారి వశమొనర్ప వలెనని కోరుచున్నాను"

"నీకెట్లుచితమో యట్లొనర్పుము. నీవుతలంచెడు కార్యమున నేను తప్పక జాతిచ్యుతనయ్యెదను."

కరీము కొలఁదికాలము మౌనమువహించి యాలోచించియిట్లనెను; "ఎట్లువీలుగ నుండునో యట్లొనర్చెదను. ఇవుడాంగ్లేయులు వచ్చెదరు నిన్నిఁక నాగదియందు బంధించెదను. మఱియొకమాట. బ్రాహ్మణ పాచకుని వలన భోజన సౌకర్యము లొనగూర్చెదను. నిశ్చింతతో భోజనమొనర్పుము." తదనంతరము కరీముతోఁగూడ నేను గదిని బ్రవేశించితిని. ఆభీషణాంధకార మయమయిన గదియందుఁ దిరుగబందీనై

తిని. నానాప్రకారములగు చింతలు నన్నావరించినవి. చాలసేపేడ్చితిని. ఇపుడు నాహృదయమునందేకమాత్రభగవత్కృపా విశ్వాసము తప్ప వేఱేమియు లేదు.

౧౭

సందేహము—కుసుమకీటము.

(లార్డుపేంబ్రోకు కథనము.)

క్లైవుపాత్రాణకొంచ మారోగ్యముగనున్నదని నేటిప్రాతఃకాలమున డాక్టరు చార్లెసువలన వినియుంటిని. ఈశ్వరునకు ధన్యవాదములర్పించితిని. నేడేలండను నగరమునకు, బ్రస్థాన మొనర్పవలసియున్నది. ఈసమయమున నేనొక సాధారణ హత్యాపరాధినైయున్నాను. నామానమర్యాదలిపుడు నశించినవి. రాజ సమ్మానము గతించినది. ఒకసాధారణ మానవుని ధ్వంసమొనర్చుటకు శత్రువులెట్టి ప్రయత్నము చేయుచున్నారు!—ఎట్టివలలను విసరుచున్నారు?

శత్రుసంఖ్య దినదినాభివృద్ధియగుచున్నది—మంత్రి సభయందెందరో సదస్యులు నాకు శత్రువులైపోయిరి. వారివాక్యములను విశ్వసించి మహారాజుఁగూడ నాకు వ్యతిరేకముగ నుండెను. హత్యాపరాధమున నొకపక్షవిచారణము నందు హత్యస్థిరపరుపబడినది. నేను రిచర్డుతండ్రిని జంపినట్లు కనులగాంచిన సాక్షులవలన ప్రమాణితమైనదఁట. హేమిల్టనుతో నాకు స్నేహముండ లేదనిగాని, ఆసమయమున నితఁడు నాతో స్కాట్లండు వచ్చియుండలేదనిగాని నేనెన్నడు స్వీకారమొనర్పఁజాలను. అందువలన హంతకుఁడనని యవశ్యము ప్రమాణితముకాకపోదు. ఇఁక నారక్షణమున కుపాయమేమి? విధాతృనాజ్ఞయనుల్లంఘనీయము.

మేరియాలూయిసాఘటనమున కొలఁది సత్యము లేకపోలేదు. మేరి యాకు నేనొనర్చిన ప్రతిననుబట్టి మాయిరువురి మధ్యజరిగిన విషయము గుప్తముగా నుంచవలసియున్నది. ఇపుడా విషయమును బహిర్గతమొనర్చిన నొకసాధ్వి మానమర్యాదలు మంటఁగలియును. నాతుచ్ఛజీవన రక్షణమున కొక యసహాయయగు నబలను సంఘమునందవమాన మొనర్చుట కేవలము కాపురుష లక్షణమగును. ఇందువలన నాద్వారమున లూయిసా సంబంధమయిన వృత్తాంతము ప్రకాశితమగుటయసంభవము. లూయిసావలన నారక్షణమునకేమియు నవకాశము లేదు.

విపక్షులట్టహాసమున హత్యాపరాధము స్థిరపరుప యత్నించెదరు. వారందులకు వలయు నస్త్రశస్త్రముల సమకూర్చుకొని రంగమునఁ బ్రవేశించిరి. ఎందఱో ధనవంతులు వారికిఁ దోడ్పడుచున్నారు. రిచర్డు విలియము లిరువురులండను నగరమున పేరొందిన ధనవంతులు. ఇరువురు నాకుఁ బరమ శత్రువులు. దీనికంతకు వారే మూలకారకులు. క్లివుపాట్రాను మోహించియున్న విలియమునన్ను హత మొనర్చక విడువఁడు. బాల్యమునుండియు క్లివుపాట్రా యందతఁడు బద్ధానురాగుఁడని వినుచున్నాను. అట్లుకాకున్న వివాహప్రస్తారమున కవకాశమేల కల్గును? అట్టిస్థితి యందతనియెడ క్లివుపాట్రాయసమ్మతిని బ్రకటించుట మంచిదని నేను దలంపను.

విలియమ్ చూచుటకు సుందరుఁడై యుండకపోడు. ధనమర్యాద లతనికి కొదువలేదు. క్లివు పాట్రాకతఁడు బాల్యబంధువు. ఆమెయు నతనిని దక్కువగఁ బ్రేమించుటలేదు. కాని యెందువలన నామెయతనితో వివాహమున కసమ్మతిని వెలిబుచ్చినదో గ్రహింపఁజాలను. ప్రారంభమున నామె విలియముతో వివాహము తనకసమ్మతమని ప్రకటించియుండిన నింతటిసాహసమున కతఁడొడఁబడియుండఁడు. అధికముగఁ బ్రేమించి తుద కసమ్మతమునే ఫలముగఁ బడయఁగలిగిన నేమానవుఁ

డైనను నీవిధముగఁ బరిణమించుటలో నేనేమియు నాశ్చర్యపడను.

ఒకవేళ క్లివుపాట్రాయే యతనిని మోసగించి యున్నయెడల నట్టియామెను వివాహమాడుటలో నేనుచితమైన కార్యమొనర్చినట్లు భావింపను. ప్రేమించి వంచించుట మిక్కిలియధర్మము. ఏమానవుడైన వంచించుటయే పాపమైనయెడలఁ దనహృదయమును దానువంచించుకొనుట మహాపాపము. పాపముల కేనయినదండన మేర్పడియున్నచో విధాతయవశ్య మీపాపమునకు సముచితదండ విధాన మొనర్పకుండఁడు.

విలియముపై క్లివుపాట్రా హృదయమునం దేమాత్రమయిన ప్రేమమున్న యెడల నతనినిద్యజించి, అందునాకుఁ బ్రశ్రయమొసంగుట మహాన్యాయ కార్యము. ఆమెవిలియమునం దభిలాషితయై యున్నచో నన్నేల వివాహమాడవలయును? అవశ్యము నాధనమానములఁ గాంచియామె యట్లొనర్చి యుండవచ్చును. స్త్రీలదృష్టి ప్రథమమున ధనమానయశములపైఁ బ్రసరించును. అనంతరము రూపప్రణయములు. ఆహా! స్త్రీహృదయ మెంతసంకుచితము— ఎంతచంచలము!

జ్వాలామయమైన ప్రతిహింస ప్రపంచమున మిక్కిలి ప్రబలముగ నున్నది. ఈప్రవృత్తి మనుష్యమాత్రుని తనవశమొనర్చుకొనుచున్నది. ఈప్రతిహింసాప్రవృత్తికి వశుఁడై విలియంనాకు శత్రువగుటలో వింతయేమియు లేదు. ఇప్పటికి నాకు బోధపడినది. క్లివుపాట్రాయొక్కయసీమాసౌందర్యము మఱియునామె యొక్క మధురస్మృతి, విలియముహృదయమును గలఁచివైచెను. క్లివుపాట్రాయభావమున నతనికి ప్రపంచమంతయు శూన్యము. అతనిసౌఖ్యపరచుటకై ప్రపంచమున నెన్నిపదార్థములు గలవో వానికన్నిటికిని క్లివుపాట్రాయే మూలాధారము. ఈకారణమున విలియము నను జంపఁబ్రయత్నించుటయం దాశ్చర్యమేమియు లేదు. అతఁడునాశత్రువైజనించి యుండలేదు. కాని నేనతనికి శత్రువుగ జనించియుంటిని.

మానవమాత్రుఁడు సుఖము నాశించుచున్నాఁడు. క్లివుపాత్రాపాణిగ్రహణ మొనర్చి నేనును సౌఖ్యవంతుఁడనుగా నభిలషించుచున్నాఁడను. హా! ఆయాశ వ్యర్థమైనది. నేను నా సౌఖ్యము కొఱకొకనికి సౌఖ్యము గలిగించుచున్నాను. ఇందువలన నాకును సుఖము గలుగలేదు. క్లివుపాత్రా సౌఖ్యవంతురాలై యున్నదా? ఎన్నఁడు లేదు. ఒకానొక సరళహృదయ మామె కొఱకెల్లప్పుడు సుఖమనుభవించుచుండెనని యామెకుఁ దెలియును.

క్లివుపాత్రాను వివాహమాడి నేనొక గొప్ప పొరపాటొనర్చితిని. దీనిని నాచే నామెయే చేయించియున్నది. ఆకతమున నీయుపద్రవ ముపస్థితమైనది. తప్పనితోఁచినపుడు దానిని సవరించుకొనుట యావశ్యకము కాని యీతప్పును సవరించుకొనుటెట్లు?

ఒకయుపాయమున నీపాపమునకుఁ బ్రాయశ్చిత్తము కాఁగలదు. శత్రువులిప్పుడు నన్ను వెన్నంటియున్న రీతినిజూడ నను వధించునంతవఱకు వారెంతమాత్రము సుఖమును బొందనట్లు తలంచుచున్నాను. ఈ సమయమున వారికి విరుద్ధముగ నేనేమియుఁ జేయకున్న శీఘ్రముగ నాజీవనయవనికపతనము కాఁగలదు-ఇదియొక యుపాయము. ఈయుపాయము నవలంబింపవలయునా?

రెండవయుపాయము, క్లివుపాత్రా నను వివాహమాడి మిక్కిలియన్యాయ మొనర్చియున్నది. ఇపుడామె నన్ను బరిత్యాగ మొనర్చిన నందువలన నుభయులకు మంగళప్రదము. ఇందువలన విలియముఁగూడ నానాప్రకారములగు పాపకార్యములనుండి విరతి నొందుట కవకాశము కలుగును.

ఇట్లాలోచించుచు నేను క్లివుపాత్రా గదిఁ బ్రవేశించితిని. నేఁడామె యారోగ్యము కొలఁదిగ మంచిస్థితికి వచ్చినట్లు గన్పట్టినది. ననుగాంచినతోడనే మందహాసమున క్లివుపాత్రాయిట్లనెను— నేనీదినమునఁ

గొలఁదిగ నారోగ్యవంతురాలనై యుండుటనుగాంచి మీకానందము గలుగుచున్నదా?

“తప్పక కలుగుచున్నది,”

“మనము లండనునగరమున కేగవలసినది నేఁడేనా!”

“అవును.”

“మనతో నెవ్వరైన డాక్టరులుందురా”

“డాక్టరు చార్లెసు మనతో నుండును.”

“మఱియెవరుందురు?”

“లేడీపోసెట్టుకూడ మనతోఁ రాఁగలదు.”

“అట్లయిన నాకుఁజాల సౌఖ్యము గలుగును. లండను నగరమున మనకుఁజాలమంది శత్రువులైనట్లు వింటిరా?”

“లేదు. వినలేదు; కాని నేనుమాత్ర మసంభవమని మాత్రము తలంపను.”

“మంత్రిప్రభయం దెందరో సభాసదులుగూడ మనయెడ విరుద్ధాచరణ మొనర్చుచున్నారా?”

“రాజసమ్ముఖమున మనకుఁగల సన్మానము వారి కనులకు శూలమైనది.”

“రాజుగారు మీకేమయిన జాబు వ్రాసియుండిరా?”

“జాబుమాట యటుండ, వారు నాపేర నొక యాజ్ఞాపత్ర మంపియున్నారు.”

“ఈచెడుసమయమున రాజుగారుఁగూడ మనయెడ నసంతుష్టులగుట కడుంగడు చింతనీయము.”

“స్థితిగతులనుబట్టి నాకిఁక రక్షణమున్నట్లు తోఁచుటలేదు.”

“ఎందుచేత? మీరు నిర్దోషులు, ఈశ్వరుఁ డవశ్యము మిమ్ము రక్షించును.”

"నిర్దోషినైనంత మాత్రమున లాభమేమి?—శాసనము మిక్కిలి చెడ్డది. సత్యము ప్రమాణితమొనర్పఁ గోఱకును, ఈదినముల నసత్యముయొక్క శరణముఁగైకొనక తప్పుటలేదు; కాని నేనట్లెన్నఁడుఁ జేయఁజాలను."

"అసత్యము యొక్క శరణమేల గైకొనవలయును?"

"అనుకొనుము. నేనురిచర్డు తండ్రిని హత్యయొనర్పలేదని స్థిరపఱచుటకు హేమిల్టనుతోఁ గూడస్కాట్లండు వెడలియుండ లేదని యనవలసి యున్నది."

"ఆయనతో మీరు వెళ్ళి యుండవచ్చును. అంతమాత్రమున నాహత్యకు మీరు కారకులని యెట్లు స్థిరపడును?"

"దీనినంగీకరించిన యెడల హత్యప్రమాణితము కాఁగలదు. ఏలయన నేనాదినమున నాయనతోఁ గూడనుంటిని. ఈవిషయమును గైకొని విపక్షులు హత్యను ప్రమాణితము చేసెదరు."

"ఇప్పుడుపాయమేమి?"

"ఈసమయమం దేయుపాయములేదు. ఈశ్వరేచ్ఛయెట్లుండునో యట్లుజరుగును."

నాయీవాక్యములు విని క్లివుపాట్రా దీర్ఘనిశ్వాసమును విడిచి మంచముపైఁ బరుండెను. ఆవేగకారణమున నేను మనస్సునందలి యన్ని విషయములను జెప్పివైచితిని. అట్లొనర్చుట మంచిది కాదు. క్లివుపాట్రా యిప్పుడనారోగ్య. ఇందువలన నామెదుఃఖితయైనది. ఆమె వ్యాధికూడ మరల నుద్రేకింపవచ్చును. అందువలన మాటలధోరణిని మార్చియిట్లంటిని—"క్లివుపాట్రా! నీవుభయపడకుము. రక్షణమున కుపాయము లేకపోలేదు. దాని యవలంబనమున మనకంతమున శుభముచేకూరును?"

వికారగ్రస్తయగు రోగివలె క్లివుపాట్రా తిరిగి లేచికూర్చుండెను.

నేనుభయస్థుఁడనై యామెను బట్టుకొంటిని. ఉన్మాదిని చందమున నిట్లామె ప్రలాపింపఁ దొడంగెను. "ప్రియతమమైన పేంబ్రోక్! మనమెట్లు సంరక్షింపఁ బడుదుమో వినుటకు నాచిత్తమతివ్యాకుల పడుచున్నది."

"నీవుధైర్యము వహింపుము. తప్పక తెలిపెదను"

"ఏమినీవు నన్ను ప్రేమించుటలేదా? ఈదుఃఖసమయమున నను సహచారిణిగఁ జేసికొనఁ జాలవా?"

"కాదు. కాదు—అట్లెన్నటికిఁగాదు. నిన్నుప్రేమించుట లేదని నేనెన్నఁడు ననఁజాలను; కాని యింతప్రేమించుచున్నను నిన్నునాహృదయమున నుంచుకొనఁ జాలనందులకు విచారపడుచున్నాను"

"ఏలయుంచుకొనఁ జాలరో స్పష్టముగఁ దెలుపుఁడు. తెలుపకున్నచో మీరునాయెడ నవిశ్వాసులగైయున్నట్లు భావించెదను. నేను మీకుయోగ్యను గానని తలంచెదను."

"క్లివుపాట్రా! ఆందోళనపడకుము. సర్వముఁదెలిపెదను. ఇదిసమయముకాదు. కొలఁదిదినములు గడువనిమ్ము. సముద్రవాయుసేవముననీయారోగ్యము కుదుటఁబడునని యాశించుచున్నాను. నిరాతంకముగ నపుడంతయు నీసమక్షమునఁ జెప్పివైచెదను."

"సరియే. మీయిచ్ఛకు విరుద్ధముగఁ బట్టు పట్టుట యుచితము కాదు."

"మంచిది. నీవిపుడానందమున విశ్రాంతిననుభవింపుము."

"ఒకమాట తెలుపుఁడు. నేఁడుమీయుదాసీనమునకు గతమేమి?"

"నానాప్రకారములగు చింతలచే నామనస్సు చెడియున్నది"

"నేను మీసౌఖ్యము కొఱకుఁ బ్రాణమునైనను త్యజించుటకు సిద్ధపడియుంటినని తెలియదుగాఁబోలు! లండనునగరమున కేగినతోడనే విలియమ్ పాదములఁబట్టుకొని మిమ్ములఁగష్టపెట్టవలదని ప్రార్థించెద."

ఎంతవఱకు నీవునన్ను బరిత్యాగమొనర్పకుందువో యంతవఱకతఁడు నీప్రార్థనము నంగీకరింపఁ జాలనని యనినచో."

„మీసౌఖ్యముకొఱకు నేనదియుఁగావింతు."

క్లివుపాట్రాయొక్క యంతిమవాక్యము నామనస్సున కతిదుఃఖము గలిగించినది. మాఱుమాటాడక నేనచటినుండి వెలుపలికివచ్చితిని. వెలుపల మేరీ నిల్చియున్నది. ఆమెయిట్లనెను:— „లార్డుఎలె నాగదియందుఁ గూర్చుండి మీకొఱకు నిరీక్షించుచున్నాఁడు."

„మంచిది. నేనచటికిఁ బోవుచున్నాను."

మేరీ క్లివుపాట్రాగదిలోని కేగెను. "నేను మఱియొకగదిలోని కేగితిని. ఎలెను అచ్చటలేడు. నాకొఱకాయన క్రిందికిబోయియుండ వచ్చునని తలంచి నిరీక్షించుచు నచటఁ గూర్చుండియుంటిని."

మనసునం దిట్లూహించితిని. క్లివుపాట్రా ననుబరిత్యజించునా? ఇంతయాతన, మఱియు నవిశ్వాసము గలిగియున్నను క్లివుపాట్రాముఖము నుండి యిట్టికఠినవాక్యమువినుట నేనాశింపలేదు.

ఏమి! నను క్లివుపాట్రా పరిత్యాగముగావించునా? ఇదంతయుఁ ఛలము నను వంచించుకొఱకు. ఆమె విలియమును ప్రేమించకున్న నిట్లెన్నఁడనఁజాలదు.

ఆమెకు విలియమునం దేమాత్రమయినప్రేమయున్నయెడల నేనామె పాణిగ్రహణ మొనర్చి మిక్కిలి యన్యాయముగావించితిని. ఈపాప ప్రాయచిత్తమునకు నేనామెను బరిత్యజించుటయే యుచితము. ఆమె ననువిడువఁగోరుటలేదు. అకతమున నాహృదయ మామెను విడువఁ గోరుటలేదు. సర్వేశ్వరా! నీమాయ విలక్షణము!

ఎట్లయినను గానిమ్ము ఆమె విలియమును మనసారఁగోరుచున్నది. కాకున్న నన్నేలవిడుచుటకు సిద్ధపడవలెను?

౧౮

విషము ప్రవేశించినది.

(లేడిక్లివుపాట్రా డైరీనుండి యుద్ధృతము)

కలకత్తా 29 మార్చి 1836.

నిన్నటికంటె నేడునాయారోగ్యముకొలఁది బాగుగనున్నది. నేటియుదయము పేంబ్రోకుముఖపరివర్తనముఁగాంచినేనాశ్చర్యపడితిని. ఆయనమనసునం దేదియో పెద్దబాధ ననుభవించుచున్నాఁడని తలంచితిని. అట్టి యుదాసీనమాయనకడ నేనెన్నఁడు గాంచలేదు. నేడాయన చక్కఁగ సంభాషణమొనర్చియుండలేదు. నాయెడనిట్టి యాచరణమెన్నఁడు నొనర్చియుండలేదు.

నాభాగ్యమున సుఖములేదని గ్రహించితిని. పేంబ్రోకు ననుబడసి సౌఖ్యవంతుఁడగుట విధాతకిష్టములేదుకాఁబోలు! తన్నెట్లుప్రేమించుచుంటినో పేంబ్రోకెఱుంగఁడు. అహోరాత్రములు మేరియా లూయిసా చింతనమునం దాయన నిమగ్నుఁడయియున్నాఁడు. ఒకవేళ మేరియా లూయిసానుగూర్చి యేదైన యశుభసమాచారమునువిని యట్లు చింతితుఁడైయున్నాఁడా?

పేంబ్రోకు తనహృదయము, ఇతరులకుఁ బ్రదానమేయొనర్చియున్న యెడల ననువంచించి వివాహమాడుటలో నుద్దేశ్యమేమి? ఆయనహృదయము నాయదికాదని గ్రహించుటకు వీలులేకుండ నతినిపుణముగఁ బ్రవర్తించుచున్నాఁడు. స్త్రీస్వభావము సరళము. వారిప్రేమ ప్రణయములు సరళతావిశ్వాసములపై నిర్భరములు.

పేంబ్రోకును ప్రేమించి నేనేమయిన నన్యాయముఁగావించితినా! ఎప్పుడులేదు. అది స్వాభావికమానవధర్మము. ప్రపంచమందలి యిత

రపదార్థములఁ గాంచనొల్లక నాహృదయము పేంబ్రోకువైపున కాకృష్టమైనది; కాని యాయన నాకెట్టి ప్రతిఫలమొసంగెను? ఆనాప్రేమ నుపేక్షించి ననువంచించి లూయిసాకొఱకున్మాదుఁడయ్యెను. ప్రేమ కిదియా ప్రతిఫలము!

నాప్రేమకుఁ బ్రతిదానము లభింపనిండు, లభింపకపోనిండు. నేనెవరిని ప్రేమించితినో యాయనదుఃఖమునుగాంచి నాచిత్తము దుఃఖితముకాకమానదు. పేంబ్రోకు సౌఖ్యమున కేనింకేమొనర్పఁగలను!

విలియము నామూలమున పేంబ్రోకునకు శత్రువయ్యెనని యందఱనుచున్నారు; కాని నేనుమాత్రము దీనిని త్వరితముగ విశ్వసింపఁజాలను. మానవచరిత్రగ్రహణ మసహజము. విలియము నను బ్రేమించుచున్నాఁడు; కాని నేను దానికి బదులొసంగఁజాలను. పేంబ్రోకును ప్రేమించితిని. ఆయన తనహృదయము మఱియొకరికర్పించెను. ఈజటిల రహస్యభేదన మెవరొనర్పఁగలరు?

విలియము పేంబ్రోకును శత్రువుగ భావించుచున్నాఁడు. ఏలయనః—మానవసమాజమునందుఁ బ్రతిదినము నిట్టి ఘటనములనేకము జరుగుచుండుటలో నాశ్చర్యమేమియు లేదు. నేను లండననగరమున కేగినయనంతరము విలియమును గలిసికొందును. అట్లొనర్చిన నతఁడు పేంబ్రోకుపై శత్రుత్వమును విడువఁజాలఁడా? విలియము హృదయము కఠినమైనదికాదని నేనెఱుంగుదును. ఏమియు నాలోచింపక నీహృదయమును గఠినముగావించుకొంటివని నే నతనికిఁ దెలిపెదను. తప్పక యతనిమనసునఁ బరివర్తనము గలుగునని యాశించుచున్నాను.

ఇటుపిమ్మట మేరియా లూయిసాతోఁ గలియవలసియున్నది. ఈమేరియా లూయిసాయే నాశాంతిమయహృదయమున విషప్రవాహమును బాఱించుచున్నది. మేరియా లూయిసా! భాగ్యవతివైనను నీవుకాలస్వరూపిణివి. ఎవనిని జీవనోద్దేశ్యమునకుఁ గేంద్రముగ నిర్మిం

చుకొని యాజీవన మీప్రపంచమున విచరణమొనర్ప నిచ్ఛించియుంటినో జీవనముయొక్కసుఖము, శాంతి, మఱియు సమస్తవాసనలు కేవల మెవని యవలోకనమునకుఁ బ్రతిఫలముగ నిచ్చియుంటినో వానిని నీవు బలాత్కారముగ లాగుకొనఁ బ్రయత్నించుచుంటివా? నీహృదయ మెంతనిష్ఠురము! నీపాదములపైఁ బడెదను. నాసర్వస్వము హరింపవలసినదని నిన్ను బ్రతిమాలుకొందును.

మేరియా లూయిసా దోషమేమి! దోషమంతయు పేంబ్రోకునదై యున్నది. పేంబ్రోకశ్లైలచేయవలయు? మంచిమాట. మేరియా లూయిసాయే యాయనను సౌఖ్యపెట్టునని తలంచిన నేనందులకేమియు నభ్యంతరము గల్పింపను.

ఒంటిగంటకు, ఓడ సిద్ధముగనుండునని వార్తవచ్చినది. డాక్టరు చార్లెసువచ్చి ప్రయాణసన్నాహముననుండుమని చెప్పిపోయెను. సిద్ధముగ నుంటినంటిని. ఇంత పేంబ్రోకువచ్చెను. ఆయనయుదాసీనమును గాంచి దుఃఖితనై నేనేమియు మాటాలాడఁజాలనైతి.

పేంబ్రోకు మధురస్వరమున నిట్లనెను:—"క్లివుపాత్ర! అంతయు సిద్ధమయినది. నీవు నెమ్మదిగఁ గ్రిందికిదిగుము. క్రిందనందఱు నీకొఱకు నిరీక్షించుచున్నారు.

నేను నెమ్మదిగ లేచినిలిచితిని. లేడీ పోసెట్టు నన్ను పట్టుకొని నడిపింపసాగెను. మఱియొకప్రక్క పేంబ్రోకు పట్టుకొనెను. నేను విడిపించుకొని యిట్లంటిని—"ఆవశ్యక మేమియులేదు. పోసెట్టు తోడ్పాటు మాత్రము చాలు."

పేంబ్రోకేమియు మాటాడక యావలికేగెను.

క్రిందికివచ్చితిని. అచట లార్డు ఎలెక్, మేరీ, మఱియు నితరులును నాకొఱకు నిరీక్షించుచుండిరి. ననుగాంచి యందఱు నభివాదము లొనర్చిరి. పిమ్మట బండిపైనెక్కి గంగాతీరమునకుఁ బోవసాగితిమి.

మార్గమున పెంబ్రోకేమియు మాటాడలేదు. ఏదియో యొక చింత యందాయన మునిఁగియుండెను. మేరియాలూయిసా విషయిక చింతయా?

౧౯

(కృష్ణజీ రఘుపంతు కథనము)

ఏసమయమున పత్తు పిలుపు విని యావలి కేగియుండెనో యాసమయమున యమున నేను బంధితుఁడనై యున్న ద్వారమును దెరచెను. ఆమె తిరిగి వచ్చుటను గాంచి మరల పట్టుబడునేమోయని భయపడితిని. ఇందువలన నేనామె నచట విశేషకాలము నిలువనీయలేదు యమున వెలుపలికి వెడలెను. నావస్త్రము లామె కడనుండి తిరుగఁ గైకొంటిని.

తరువాత పత్తుతో నాంగ్లేయుఁడు మాటలాడుటను వింటిని. నా రహస్యము బయల్పడునేమోయను భయమున మఱియొక యుపాయ మరసితిని. ఎచట పత్తుతో నాంగ్లేయుఁడు మాటలాడుచుండెనో యచటి కేగితిని.

ననుగాంచినతోడనే రిచర్డుసన్ ఇట్లనెను;—“నీవు తిరుగనేలవచ్చితివి?”

“శీఘ్రముగరండు. యువతి తప్పించుకొన్నది.”

“యువతి తప్పించుకొనినదా! యెట్లు?” అనుచు నాయాంగ్లేయుఁడు పత్తుతోగూడ గదివిడిచి బయటికివచ్చెను. వారికిముందుగ నేను బరువిడసాగితిని. మొదట యమున బంధింపఁబడిన గదికడ కేగితిని. గదిఁ బ్రవేశించి యా యాంగ్లేయుఁడు లాంతరు వెలిగించెను. చూడ నం దెవ్వరు లేరు.

దొర క్రుద్ధుఁడై నన్నిట్లు ప్రశ్నించెను:—“యువతి పారిపోయినదని నీకెట్లు తెలిసినది?”

నేనిచటనుండి పోవుచు మార్గమధ్యమున గొందఱునిలిచి మాటలాడుచుండుటఁ గాంచితిని. నాకు సందేహము గలిగినది. అంత వారి వెన్నంటితిని. తిన్నఁగ వారీగృహమునఁ బ్రవేశించిరి. ద్వారము తెరువఁబడియున్నది. నేనును బ్రవేశించితిని. చూడ నిందెవ్వరు లేరు. వారందఱిచటినుండి యెట్లు తప్పించుకొనిపోయిరో బోధపడకున్నది.”

దొర మఱియుఁ గ్రుద్ధుఁడై యిట్లనెను:—“ఇదంతయు నీచతురత.”

“కాదు. నాకీవిషయమేమియుఁ దెలియదు.”

“మంచిది. త్వరితముగఁ బోయి వారిని వెదకుదము.”

ఇట్లని దొర యాగదినుండి వెలుపలికి వచ్చెను. రెండవ గదియందున్న యాంగ్లేయులఁ గూడ బిలిచెను. అందఱు సశస్త్రధారులై యువతిని వెదకుటకై బయలుదేరిరి.

మార్గమున నేను కప్తానుతో నిట్లంటిని. “మీరిటువైపునకుఁ బొండు. నేనటువైపునకుఁ బోయెదను.

ఆంగ్లేయు లట్లొనర్చిరి. నేను రెండవవైపున కేగి లాంతరుస్తంభము చాటున నిల్చి యిట్లాలోచింప దొడంగితిని:—యమున తిరుగఁ బట్టుపడిన నామె దశయేమగును! నేనామెనెట్లు రక్షింపఁగలను!

సుమారొక యరగంట నచటనే నిలిచితిని. అనంతర మొకమనుష్యుఁడొక స్త్రీనితనబుజములపై నిడుకొనివచ్చుచుండుటను గాంచితిని. మిక్కిలిభయపడితిని. ఆమె యమునయా!

కొంతసేపటి కనుమానము వాస్తవమైనది. సత్యముగ యమున నెత్తుకొని కరీమువచ్చుచున్నాఁడు. కొలఁదిసేపు మాటలాడి వారులోని కేగిరి. నేనును మందమందముగ నాగృహమునఁ బ్రవేశించితిని.

కరీ మాకాలస్వరూపమైన గదియందు యమునను దిరుగ బంధించెను.

ఈకార్యమున యమున కరీమున కేమియు బాధగలిగింపలేదు. ఇదికాంచిన నేనాశ్చర్యపడితిని. ద్వారమును బంధించి కరీమువరాండాలోనికి వచ్చెను. అదిగాంచి నేనీకరీమెవఁడని యాలోచింప గడంగితిని. ఇతఁడు ఛద్మవేషియా! ఇతనికి నాపరిచయ మెట్లులభించినది?

ఇంతకరీముదృష్టి నాపైఁబడినది. ననుగాంచి యతఁడిట్లనెను:—

,,కృష్ణజీ! యేమిసమాచారము?"

అతనికలుపుగోలు తనమునకు నాయొడలు మండసాగినది; కాని యేమిఁచేయఁగలను. ప్రత్యుత్తరమీయక యతనికి సందియముగలిగించుటమంచిది గాదని యిట్లంటిని;—,,ఎవరినికృష్ణజీ యనిపిలుచుచుంటివి?"

,,నినుబిలుచుచున్నాను— నీవింతసాధారణుఁడవెప్పటినుండియైతివి"

,,నేనుకృష్ణజీనిగాని, విష్ణుజీనిగాని కాను. నీయున్మత్త ప్రలాపముల కిదిసమయముగాదు. నేనొకమాటనడిగెదఁ బ్రత్యుత్తరమిమ్ము."

,,యమున మాటయా!"

,,అవును. ఆమెనామమునీ వెట్లెఱిఁగితివి?"

"నీనామమెఱుఁగఁ గలిగిననాకు, ఆమెనామమెఱుఁగుట కష్టమా?"

"మంచిది-వ్యర్థప్రసంగమేల? తిరుగనీవామెనేల పట్టితెచ్చితివి?"

"నీభ్రమసంశోధ నార్థము."

,,నాదిభ్రమయా?"

,,నీవసమయమునఁ గార్యమారంభింపఁదలఁచితివి."

,,అసమయమెట్లు?—ఆమెధర్మమునష్టమైన నెవరుబాధ్యులు?"

,,నేనయ్యెదను. మఱియెవ్వరు కాఁగలరు!"

,,నీవామెహితైషివగుట కిందు నీస్వార్థమేమి?"

,,నీస్వార్థమేమి?"

,,నీపరిహాసము నాకు రుచించుటలేదు."

,,సత్యవిషయము నీకు రుచింపదు కాఁబోలు!"

,,సత్యము చెప్పుము. నీవెవఁడవు? అవశ్యము నీ వొక ఛద్మవేషివి.

,,కావచ్చును. అట్లే నీవుఁగూడ."

,,మంచిది. నేనంగీకరించెదను. నీవు మిత్రుఁడవో శత్రుఁడవో తెలిసికొనఁగోరుచున్నాను."

,,నేను మిత్రశత్రువుల నొకఁడనుగాను."

,,అట్లయిన నీవ్యవహారమున నేల ప్రవేశించితివి?"

,,అది నీకు వెనుకనుండి తెలియఁగలదు."

,,మంచిది. నీవు యమున నెట్లు సంరక్షింపఁగలవు!"

,,ఆవిషయమున నీవు నిశ్చింతతో నుండుము."

,,దొరలువచ్చు సమయమైనది. నేను పోయెదను."

,,పొమ్ము. రేపు లండను తప్పక వెళ్ళగలవా?"

,,వెళ్ళెదను."

,,సావధానుఁడవై యుండుము. శత్రువు లెన్నఁడు వెన్నంటి యుందురు."

,,శత్రువులని యెవరిననుచున్నావు!"

,,లేడీ పోసెట్టును."

,,నీ కన్నివిషయములుఁ దెలియునే!"

,,నాకన్నియుఁ దెలియును. మిక్కిలి సావధానమున నుండుము. వారందఱియొద్ద విషమున్నది. క్లైవుపాత్రాను వారు చంపకుండఁ గని పెట్టుటలో శ్రద్ధవహింపుము."

,,ఆవిషయమున నేనతిసావధానుఁడనై యున్నాను."

,,విశేషించి మాటలాడ నమయము లేదు. ఆంగ్లేయులు వచ్చునమయమైనది. పొమ్ము."

నే నేమియు మారుపలుకక యటనుండి బయలుదేరితిని. మార్గ

మున నిట్లాలోచించితిని. ఈమనుష్యుఁ డెవఁడు? లార్డు పేంబ్రోకు దళమువాఁడు కాడుగద!

ఆరాత్రియె లేడి. ఫాసెట్టుతోఁ గలిసితిని. కప్తాను రిచర్డ్సన్ జాబు నామె కొసంగితిని.

రేపు మాలండను నగరయాత్ర. లార్డు ఎలెను నన్ను గుర్తింపఁ జాలకపోయెను. నేను గూడ నాయన కేమియు, దెలుపలేదు.

ద్వితీయఖండము

౧

తిరిగి నిర్బంధము.

యమునాకథనము.

విధిచెయిదముల నెవ రతిక్రమింపఁగలరు? ఇట్లనుకొని రెండవసారి నిర్బంధింపఁబడినను నే నేడువలేదు. భాగ్యముయొక్క భవిష్యత్తు, ఎట్లుండవలయునో యట్లు జరిగితీరును. ఇందువలన రోదనమునకును పశ్చాత్తాపమునకు నవకాశమేమి? కాని భాగ్యముపై విశ్వాసముంచి మనస్సునెప్పుడుఁ బాపపంకిలమునఁ ద్రోయజాలను. వీరిట్లు నన్ను నిర్బంధించియున్నారు. నాధర్మము నష్ట మొనర్పఁదలంచిన చేయునదే మున్నది. నన్ను రక్షించెదనని వాగ్దాన మొనర్చినయతఁడు రక్షింపఁజాలకున్న నుపాయమేమి! చరిత్రము, ధర్మరక్షణము, రెండును నవినాభావ సంబంధముగలవి. చరిత్రము కళంకమైనచో ధర్మము నష్టమైనట్లే. సచ్చరిత్రులై యుండినఁగాని ధర్మమును రక్షించుకొనఁజాలరు. జీవనముకంటె ధర్మము మూల్యవంతమైనది. ధర్మరక్షణమునకై ప్రాణము నర్పించుట ప్రథమకర్తవ్యము. శత్రుగణమునాధర్మనాశన మొనర్చినచోఁ జరిత్రరక్షణముకొఱకుఁ బ్రాణము నర్పించెదను. కృష్ణజీ రఘుపంతునామము నేను వినియుంటిని. కృష్ణజీ యెవరు? కరీమెవరు? అతఁడు నన్నేలపట్టి తెచ్చెను? అందతని యభిప్రాయమేమి? అతఁడు నన్నురక్షింపఁ బ్రతిన నొనర్చెను. తిరుగ నతఁడే ననుపట్టి తెచ్చెను. కృష్ణజీరఘుపంతుగూడ నతనితో నేకీభవించుట కేమికారణము? ఆంగ్లేయులు నిన్ను విదేశమునకుఁ దీసికొని పోఁదలంచుచున్నారు. కరీము

కోరికయు నదియు. ఆంగ్లేయుల దేశమునకుఁ బోయినచోఁ దప్పక నాజాతి నష్టము కాఁగలదు. ఈసమయమున గదిద్వారమును దెరచి యెవరోవచ్చిరి. చూడ నిరువు రాంగ్లేయులును, చేతలాంతరు గైకొని కరీమును నిల్చియుండిరి. నేను భయపడితిని. గుండె కంపింపదొడఁగినది. నాయొద్దకువచ్చి కరీమిట్లనెను:—యమునా! భయపడకుము. వీరి యిచ్ఛ నెరవేరుకొఱకు నే నేగఠినవాక్యములఁ బలికినను వానిపైనీవు ధ్యానముంచవలదు."

నేను నిరుత్తరనైతిని. ఇరువురాంగ్లేయులువచ్చి నాసముఖమున నిలిచిరి. ఒకఁడిట్లనెను!—కరీమ్! అడుగుము. ఎవరిచటినుండి యీామెను దప్పించియున్నారు?"

ఇటుపిమ్మట కరీము నాతోనిట్లనెను:—నిజము చెప్పుము. నిన్నెవరిచటినుండి తప్పించిరి? చెప్పకున్న నీప్రాణముఁదీసెద." ఇట్లనుచు కరీము కోపమున నామెదుటకువచ్చెను.

నేనేమియుఁ బ్రత్యుత్తర మీయలేదు.

తిరుగ నను గద్దించుచు కరీ మిట్లనెను—„మాటలాడవేమి! చెప్పెదవా లేదా?"

నేనిట్లంటిని—„నేను స్వయముగఁ బోతిని. ఎవరు నన్ను విడిపింపలేదు."

„అసత్యము. ద్వారము బంధింపఁబడియున్నది. ఎవరుఁ దీయక యెట్లు పోఁగలవు?"

„ద్వారము బంధింపఁబడలేదు. మూసియున్నది."

ఇది విని యాంగ్లేయులతో కరీమిట్లనెను—„అయ్యా! పొరపాటున పత్తుతలుపు బిగించియుండక పోవచ్చును. ఈమె యిటనుండి పోవుటకితరులు తోడ్పడిరని తలంప వీలులేదు."

రెండవ యాంగ్లేయుఁడిట్లనెను—„అట్లుగూడఁ గావచ్చును."

తిరుగ కరీము నాతో నిట్లనెను—„నీవు పాఱిపోనేల ప్రయత్నించితివి? ఆంగ్లేయులు నీకు మిక్కిలి సౌఖ్యము లిచ్చి యుంచవలయునని తెచ్చియున్నారు."

నేను మాటాడక యూరకుంటిని.

ఒకదొర మఱియొక దొరతో నిట్లనెను—„రిచర్డు అదృష్టము ఫలించుచున్నది. అర్ధాంగీకారమునకు వచ్చినది."

మొదటి యాంగ్లేయుఁడు కరీముతో నిట్లనెను—„ఈమెనడుగుము. మాతో విదేశమునకు రాఁదలచుచున్నదేమో?"

కరీము నాతో నిట్లనెను—„ఒక మాటనడిగెదను. చక్కఁగ నాలోచించి చెప్పుము. విదేశమునందొక ధనవంతుఁడు నిను వివాహమాడ నభిలషించుచున్నాఁడు. ఆయనయొద్ద నీవు సకల సౌఖ్యముల ననుభవింపఁగలవు. సమ్మతమా?"

నేనిట్లంటిని—„లేదు. లేదు. అచటికిఁబోయిన నాజాతి నష్టమైపోవును."

నామాట విని యాంగ్లేయులు నవ్వసాగిరి. కరీము తిరుగ నిట్లనెను- "అచటికిఁ బోయినఁ దిరుగ నీవిచటికి రానవసరముండదు. అట్టిస్థితి యందు నీకిఁక జాతితోఁ బనియేమి?"

"నేను పోఁజాలను."

„ఆంగ్లేయులు నాభావము గ్రహింపఁజాలరైరి. కరీము వారికి బోధపఱచెను. మొదటిదొర రెండవదొరతో నిట్లనెను—„హెన్రీ! నీవు పొరపడుచున్నావు. విదేశమున కేగుట కీమె యెప్పుడు సమ్మతింపదు."

ఇది విని కరీమిట్లనెను. „మనము వెళ్ళుట కింకను వ్యవధియున్నది. కావున నే నీమధ్య నీమెను సమ్మతింపఁజేసెదను:"

„హెన్రీ యిట్లనెను:—„మంచిమాట" ఇట్లని వారందఱు వెలుపలికి వెళ్లిరి. కరీము ద్వారము బంధించెను.

ఈవిధముగ నొక వారముదినములు గడచినవి. ఒక బ్రాహ్మణ పాచకుని నాకొఱకునియుక్త మొనరించిరి. అతఁడు నాకు భోజనము సమకూర్చుచుండెను. తరువాత మఱియెవరు నను బెదిరింపవచ్చియుండ లేదు. భగవాన్! నాదశయేమగును! అని నేనుదివారాత్రము లాలోచిం పఁదొడఁగితిని. నేటి మూఁడవజామున కరీము నాగదిలోనికివచ్చెను. ఆత నిఁగాంచి నే నేడువసాగితిని.

అతఁడు నన్నోదార్చెను. పదంపడియతఁడిట్లనెను:—"రేపుమనము విదేశమున కేగవలసియున్నది. నీ రాక కేమయిన నాక్షేపణము గలదా!"

"నీవు నాహితైషివే యైయున్నచో నన్నిచట రక్షింపుము. అధిక ముగ బాధపెట్టనవర మేమి!"

"ఇందు నాకొక ప్రధానోద్దేశ్యమున్నది. నీవువచ్చిన నేనొకగొప్ప కార్యము నిర్వహింపఁగలను. ఇందువలన నీరాకనపేక్షించుచున్నాను"

"నేను విదేశమునకు వచ్చిన నీకార్యము సఫలమైనను నాసర్వనాశము మాత్రము సత్యము"

"ఎట్లు?"

"జాతిచ్యుతనయ్యెదను. తల్లిదండ్రుల ముఖముచూడఁ జాలను."

నీవుజాతిచ్యుతవు గాకుండనుపాయ మాలోచించెదను. ఒక హైందవపాచకుఁడు వెంటనుండును. నీధర్మలక్షణమునకు నాయావచ్ఛక్తిని ధారవోసెదను."

"నీవట్లుచేయఁగలవని విశ్వసింతును; కానియది హైందవశాస్త్ర విరుద్ధము. శాస్త్రవిరుద్ధకార్యము నెట్లొనర్తును?"

"హిందూశాస్త్రములయందు సముద్రయానము నిషేధింపఁబడి నను, ఆచారమున్నది కావున నంగీకార యోగ్యమని యొప్పుకొనిరి. నీ వందుల కేమియుఁ జింతింపఁ బనిలేదు. తిరుగవచ్చి నీ తలిదండ్రుల

గాంచెదవు. నీధర్మము నష్టముకాదు. రెండవది యాంగ్లేయులు నిను గొంపోవక విడువరు. ఇపుడు నినువిడిచిన నాపై వారికి సందియము గలుగును. నను వారిశత్రువుగ భావించెదరు."

"కృష్ణజీ నాపరమహితైషి. ఇం దాయన నిన్నేకీభవించునా?"

"నీవు చక్కఁగ జ్ఞాపక మొనర్చితివి. అతఁడును విదేశమున కేగి యున్నాఁడు. ఆయన నెవరు జాతిచ్యుతునిగాఁ జేయఁజాలరు."

"ఏమి? ఆయనకూడ విదేశమున కేగియుండెనా?"

"అవును. నేటి కాఱుదినములైనదాయన భరతఖండమును వీడి."

"ఆయన యచటి కెందుల కేగెను?"

"మేమిరువుర మొకేవ్రతమున వ్రతులమైయుంటిమి."

"మీ రేమహత్కార్యమున వ్రతులైయున్నారో తెలిసినఁ దెలిసి కొని యచటికి రానభ్యంతరపెట్టను."

"విదేశమున నొకపేరుఁబొందిన ధనవంతుఁడు—లార్డు పేంబ్రోకు నకు విరుద్ధముగ నొకభీషణతంత్రమును బన్నియున్నాఁడు. పేంబ్రోకు క్లివుపాట్రాయను నొకసుందర యువతిని బెండ్లియాడియుండెను. అల్బర్టు విలియమను నొక ధనాఢ్యుఁడగు యువకుఁడామెను మోహించియుం డెను. అతఁడామెకొఱ కున్మత్తుఁడయ్యెను. క్లివుపాట్రా పేంబ్రోకును వివాహమాడఁగనే విలియము క్రోధాంధుఁడై వారిరువురనుజంప నానావిధయత్నముల నారంభించెను. పలుసారులు ప్రయత్నించియుఁ గృతకార్యుఁడు కాఁజాలడయ్యెను. ఆభయమున పేంబ్రోకు సస్త్రీకుఁడై యిటకువచ్చియుండెను. శత్రుగణ మీయవకాశమును బురస్కరించు కొని లండనున్యాయస్థానమునం దామెపై కృత్రిమహత్యాభియోగము నారోపించియుండెను. అందు తననిర్దోషనిరూపణమునకై యాయన తిరుగ లండనునగరమున కేగుచున్నాఁడు. కృష్ణజీయు నాయనతో నేగి యుండెను. ఎవరు నిన్నిపుడు పట్టిబంధించియున్నారో వారందఱు

పేంబ్రోకునకుఁ బరమశత్రువులు. ఈయాంగ్లేయులందఱు పేంబ్రోకు క్లిపుపాట్రాల హత్యయొనర్ప నిటకువచ్చియుండిరి. ఇపుడు పేంబ్రోకు విదేశమున కేగుచున్నాఁడు. ఇందువలననే వీరును రేపు విదేశమునకుఁ బోవ సంసిద్ధులగుచున్నారు. నినువెంటఁగైకొని విదేశమున కేగినచో నేనీదళవాయినిగలిసికొను నవకాశమేర్పడును. నీవు నావశమందున్న నతఁడుగూడ నావశమగును. ఇపుడుచెప్పుము నీయభిప్రాయమేమియో.''

“నాయభిప్రాయమేమున్నది. ననువిడుచుటకు నీకిష్టములేనప్పుడు నీయభిప్రాయానుసారమొనర్పుము.”

“విదేశమున నేనుగాక నీకనేకమంది రక్షకులుదొరకెదరు.”

ఇట్లని కరీమిచ్చటినుండి వెడలిపోయెను. రెండవదినమున నన్నొక బండి నెక్కించి గంగాతీరమునకుఁ దీసికొనిపోయిరి. ఘట్టమున నిలిచి యున్న యొకయోడపై నను జేర్చిరి.

నాకొఱ కొక చిన్నగది సందదివఱ కేర్పాటుచేసి యుండిరి. నే నాగదిఁ బ్రవేశించితిని. వెలుపలద్వారమును బంధించిరి. నాహృదయము కంపింప దొడంగినది—ఏడువసాగితిని. హా! కరీమువాక్యముల నేనేలయంగీకరించితిని. అతఁడొక మంత్రగానివలెనున్నాఁడు. చాలసేపటివఱ కన్నీ రేడ్చుచుంటిని. ఒకగంట తరువాత నోడకదలినది. నేనాగది గవాక్షముఁ దెరచి జన్మభూమి నొకసారి దర్శించితిని. ఓడ మందమందముగఁ బోవుచున్నది. ఆకస్మికముగనాదృష్టిపథమునఁబ్రసరించినది. వృద్ధుఁడయిన నాతండ్రి తీరముననిల్చి యోడవైపునకుఁ జూచుచుండెను. ఆయనను జూచి నేనరువసాగితిని. కొంతసేపటికి స్మృతివిహీననై క్రిందఁబడితిని.

ఎంతసేపావిస్మృతినుంటినో తెలియదు. స్మృతికలుగునప్పటికి నా గదియందు ప్రక్కపైఁ బరుండియుంటిని. కరీము నాప్రక్కఁగూర్చుండి విసరుచుండెను. లేవఁ బ్రయత్నించితిని. తలదిరుగసాగినది. తిరుగఁ

బక్కపైఁ బడితిని. అపుడు కరీమిట్లనెను:—“లేవఁ బ్రయత్నించినఁ దిరుగఁ బడిపోయెదవు. ఎలయన నోడ మిక్కిలి వేగముగఁ బోవుచున్నది.”

నేనిట్లంటిని—“నేను తండ్రిని గంగాతీరమునఁ గాంచితిని. ఆయన గూడ నను గాంచియుండవచ్చును. ఆయన యోడవంకఁ జూచుచు నిల్చుటనుబట్టి నేనీయోడం బంధితనై యుంటినని యాయన మొదటఁ దెలిసికొని యుండవచ్చును. హా! వృద్ధుఁడయిన నాతండ్రి కెట్టి కష్టములు వాటిల్లినవి! నాకొఱకాయన యెంతయో యేడ్చియుండవచ్చును.”

“నీ వేడువవలదు. నేను వారికిఁ జక్కఁగ బోధించితిని. నాజీవమున్నంతవఱకు నీకెట్టి యపాయము సంభవింపనీయను.”

“నీవు నాతండ్రి నెచటఁ గలిసితివి?”

“నిన్ను బంధించిన నాటనుండియు నేను వారిని వెదకుచుంటిని. నిను వెదకుటయందు వారు వ్యస్తులై యుండుటచేఁ ద్వరితముగఁ గలియఁజాలకపోతిని. సౌభాగ్యవశమున నేటిసాయంతనము కలయిక కలిగినది. నేను వారికి సర్వమును బోధపఱచితిని.”

కరీము వాక్యములను విని నేనేమియు మాటలాడఁజాలనైతి. శరీరమంతయు నవసన్నమై తలదిరుగసాగినది. కారణము నాకుఁ దెలియదు. అడుగఁగ కరీమువలననిది యొకప్రకారమయిన సాముద్రీయ రోగవిశేషమని తెలియవచ్చినది. రాత్రి ౯ గంటలవేళ హైందవపాచకుఁడు భోజనము నాయత్తపఱచి తెచ్చెను; కానిభుజింపలేదు. కరీమువచ్చి భుజింపకుండుటకుఁగారణమడిగెను.

నేనిట్లంటిని—“నాసముఖమున నీగదియందుఁ బాక మొనర్చిన భుజించెదను. అట్లు కాదేని భుజింపజాలను.”

ఆవిధముగ నేర్పాటు కావింపఁబడెను. కొలఁదిగ భుజించితిని. రెండవదినమున నొకానొక రేవునందోడ నిలిచినది. ఓడనిలిచిన కారణ

మరయ కరీమును బిలిచితిని. కరీమాసమయమున నోడలేడు. ఇంతలో నొక యాంగ్లేయుఁడు నాగదిని బ్రవేశించెను. ఆదుర్మార్గుని నోటనుండి మద్యసంబంధమయిన దుర్వాసన రాసాగినది. వచ్చియురాని హిందీభాషయందతఁ డశ్లీలవాక్యముల నుచ్చరింపసాగెను.

ఆవాక్యములవిని క్రోధపరవశనై యొఱనున్న ఖడ్గమును దీసియిట్లంటిని. "పిశాచమా! నీవిచటినుండి దూరముగఁబొమ్ము. లేకున్న నీకత్తి నీతలఁదీయును!"

"అంతసాహసమే!"

ఇట్లనియతఁడు నాసమ్ముఖుఁడుగాఁ జొచ్చెను. ఆసమయమున నా గుప్తఖడ్గముతప్ప నాకుసహాయులెవ్వరు లేరు. ఖడ్గహస్తనై యాతని సమ్ముఖనైతిని. అదికాంచియాతఁడు కొంచము వెనుదగ్గి తిరుగనిట్లనెను "కత్తికి జడియ. ఇప్పుడేనీచతురతను గిలకింతును. కొంచెమాగుము."

ఇట్లని యాంగ్లేయుఁడు గదినుండి వెడలిపోయెను. ద్వారముమూయఁ బ్రయత్నింపఁ దిరుగనతఁడు ప్రత్యక్షుమయ్యెను. నేను క్రోధమునఁ గంపించుచుంటిని. ఈతనికీసారి సముచితదండన మొనర్పనిశ్చయించుకొంటిని. కత్తితోనతని గుండెను జీల్పఁగోరిక కలిగెను; కానిసాహసింపలేక పోతిని. కరీమును బిగ్గఱగఁబిలిచితిని. ప్రత్యుత్తరములేదు. దుష్టుఁడునాపై నాక్రమణమొనర్ప నగ్రేసరుఁడయ్యెను. ఈసారియాతని చేతియందు పొడుగుపాటికఱ్ఱకూడఁగలదు. ఆకర్రతోనతఁడు నాచేతిపై మోదెను. ఆదెబ్బకాగఁజాలక చేతనున్న కత్తిని విడిచితిని. నేను భయపడితిని. హృదయము చలింపఁదొడఁగెను.

అతఁడు కత్తియావలఁ బాఱవైచెను. తిరుగనావైపున దూకుచు గర్కశస్వరమున మొరటుమాటల నేమియో ప్రలాపింపసాగెను.

నేనిట్లంటిని:—"కత్తి బోయినఁ బోనిమ్ము. సహజముగ భగవంతుని వలన నీయఁబడిన యాయుధములగు నీనఖములతో నీపొట్టను జీల్చి

వైచెదను. మంచినిగోరుకొందువేనిత్వరితముగ నిటనుండి వెడలి పొమ్ము."

అప్పటికిని నాదుష్టుఁడు వెడలక నాశిరోజములఁ బట్టిలాగఁదొడఁగెను.

౨

ఓడ డైమాండు హార్బరును వదలెను.

(కరీము కథనము)

డైమండు హార్బరున నోడయాఁగఁగనే కప్తానుకడకేగి యాగినకారణ మరసితిని. ఆయనయిట్లనెను:—"పోర్టుకమీషనరు నాజ్ఞానుసారము, ఓడ యాపఁబడినది. కారణమేమియో తెలిసికొనుటకు నేనాయనకడ కేగుచున్నాను."

అది సంధ్యాసమయము. గంటలయిదు కావచ్చును. ఇరువుర వెంటనిడుకొని కప్తానుతీరమున కేగెను. నన్నోడనుండ నాజ్ఞాపించెను. సుమారరగంట కాలము గడచిన యనంతరము తీరమునుండి నన్నెవరో పిలుచుచున్నట్లు కాంచితిని. ఆయన వేషము గొప్పతనమును వెల్లడింపకపోయినను సామాన్యతను సూచించుటలేదు. తొలుత నామనసంజ్ఞలపై ధ్యానముంచక యతనిని జూడనట్లు మఱియొకప్రక్కకు నాముఖమును ద్రిప్పుకొంటిని.

కొంతసేపటికిఁ దిరిగిఁ జూడనతఁడచ్చే నిలిచి నను బిలుచుచుండెను. కాంచి నేనాశ్చర్యపడితిని. అతనియొద్ద కేగఁదలంచి యోడదిగితిని. నేనోడ దిగుటను గాంచి యతఁడొక చెట్టుచాటునకుఁ బోయినిల్చెను.

అతఁడు పశ్చిమదేశీయుఁడగు నొక ధనవంతునివలె నుండెను. విచారణమున నాయనుమానము వాస్తవమయినది. ననుగాంచి యాతఁడిట్లనెను:—“మహాశయ! కరీము తమ నామమేనా? అది మీవాస్తవమయిన నామము గాదనియుఁ గొన్నికారణములచే నట్లు పిలువవలెనని మీరు తలంచుచుండుటయుఁగూడ నేనెఱుఁగుదును. అందున మిమ్ముల నానామమునఁ బిలుచుచున్నాను.”

“అవును. నాపేరు కరీము. అదివాస్తవమో కృత్రిమమో తెలువ నిపుడు బాధ్యుఁడఁగాను. మీరిట్లు పరిచయ మొనర్చుకొనుటమంచిది గాదు. అది నావాస్తవనామమేమైనచో—”

“నావలన దోషమున్న మన్నింపుఁడు. మిత్రునివలె మిముఁగలియ వచ్చితిని. మీకును నల్లే తోడ్పడ నాశించుచున్నాను.”

“చెప్పఁదలంచినది చెప్పుఁడు. నేను యథాసాధ్యము తోడ్పడుటలో నుపేక్షింపను.”

“మీయోడకప్తాను పేరు రిచర్డుసన్ కాదా!

“అవును. కప్తాను పేరుతో మీకేమిపని!”

“నేను క్రమముగ నంతయుఁ దెలిపెదను. రిచర్డుసను లార్డు పేంబ్రోకునకుఁ బ్రతిద్వంద్వుఁడా!”

“కాదు. ప్రతిద్వంద్వుఁడుకాదు. శత్రుపక్షము వారియొద్ద పేంబ్రోకును, క్లైవుపౌత్రాను వశమొనర్చుకొనుటకును బాధ్యతను గైకొని యున్నాఁడు.”

“ఇదిగాక మఱి యేదైన కార్యభారమాయనపైఁ గలదా!”

“కలదు.”

“ఆయనపై నే యేకార్యభారము గలదో దాని ననుగ్రహపూర్వకముగఁ దెలుపుఁడు.”

“నానాదేశములనుండి సుందరమైన రమణుల వంచించి తెచ్చు

భారము.”

ఈవాక్యము వినినతోడనే యాతని నేత్రము లెఱ్ఱబారినవి. మాటిమాటికి శీతలశ్వాసము విడువసాగెను. తిరుగ నిట్లనెను:—“మహాశయ! సత్యముఁ దెలుపుఁడు. మీయోడయం దెవరైననొక హైందవరమణి బంధింపఁబడియున్నదా?”

కొంతసేపాతని వాక్యముల యెడ నుపేక్షఁ గనుపఱచితిని. కాని సహజముగ నన్నతఁడు విడుచునట్లు తోఁచలేదు. ఆవిషయగ్రహణమున కతఁడత్యంత కుతూహలముఁ జూపసాగెను. అంతమున నేను స్వీకార మొనర్చి యి ట్లంటిని—“ఔను. ఒక హైందవరమణి యిప్పోడయందు బంధింపఁబడియున్నది.”

“మీరామె నామమును దెల్పెదరా!”

“ఆమె నామము యమునాబాయి.”

పేరువిని యతఁడు పొందిన సంతసమును బట్టి తప్పక యమునకతఁడొక యాత్మీయుఁడని తలంచితిని. తిరుగ నతని నిట్లడిగితిని:-“యమున మీకేమి కావలయును?”

“ఈసమయమున నేనేవిధముగను నామెను సంరక్షింపఁ జాలని స్థితియందుండి యామె కాత్మీయుఁడనని చెప్పుకొనుట లజ్జాకరము.”

“మీరేవిధమున నామెకు సహాయ మొనర్ప నెంచుచున్నారు!”

“నేనిపు డామెను సంరక్షించుట మీకు సమ్మతమగునా?”

“నేనందులకు సమ్మతింపను.”

“ఈసత్కార్యమున మీసహాయము పొందఁగలనని మిక్కిలి యాశించియుంటిని.”

“యమున యీ యోడయందు బంధింపఁబడి యున్నంతవఱకు నాప్రాణమొసంగియైనను నామె యెడ నే యత్యాచారముఁ గాకుండఁ గాపాడెగను. అట్లయిన నిది యసత్కార్య మెట్లగును?”

"మీకు ఛద్మవేషమున శత్రుదళమునఁ బ్రవేశించియున్నారు. ఎన్నఁడైన మీరు పట్టుబడితిరేని యమున గతియేమి కావలయును! బాధ్యతాయుతమైన యీకార్యమును మీరింత చులకనగఁ బైని వేసికొనుట నాకాశ్చర్యకరముగ నున్నది."

"ఇందు నావిధానమన్యము. ఒకసారి రెండుపక్షులు హస్తమునఁ బడవలయును. యమున నచటనుంచి నేను రెండుకార్యములు సాధింపఁదలఁచియున్నాను. ఒకటి పేంబ్రోకును సంరక్షించుట, రెండవది యీ దుర్మార్గుల వ్యూహమును భేదించుట."

"ఇందు మీరొక పొరపాటుఁ గావించుచున్నారు. మీయూహ సిద్ధింపకున్న నొక నిర్బోధబాలిక సర్వనాశము కాఁగలదు."

"నేను దానినిగూడ గ్రహించియున్నాను. అందువలననే నావిషయముపై దృష్టియుంచకపోలేదు."

"అట్లొనర్చుటయుఁ బొరపాటే."

"కావచ్చును—సమయము లభించినపుడు దానిని సంస్కరింప యత్నింతును."

"మీవిషయమున నేను వినిన దానిబట్టి మీపయి నధికమగు నాశను గలిగియుంటిని; కాని మీతోఁ గలియఁగనే నాయాశ కేవలమ్మాశ యైనది."

"ఇందుకు నేను దుఃఖించుచున్నాను."

ఇట్లని యామనుష్యుఁడటనుండి వెడలిపోయెను. ఓడవైపునకు బయలుదేరితిని. ఒకానొక సరళబాలికను గైకొని నరపిశాచములతో యుద్ధమారంభించుట మంచిదికాదని తోఁచి దుఃఖము కలిగినది. ఎప్పుడేమి జరుగునో యెవరెఱుంగుదురు? నేనొకఁడను, శత్రుసంఖ్యయధికము. నాపై సందేహమే సమయమున వీరికిఁ గలుగునో, యప్పుడే దళమునుండి నను వెడలఁగొట్టెదరు. యమునదశ యప్పు డేమగును? ఇట్లాలో

చించుచు నాహృదయ మతివ్యాకులము జెందసాగెను. నే నామనుష్యునితో యీధవ్యవహార మొనర్చుట మంచిదై యుండలేదు. అతనితోడ్పాటువలన యమునను విడిపించుటకు నాకవకాశము గలిగియుండెడిది. నేను తిరుగ నావృక్షసమీపమున కేగితిని. అతఁడచట లేఁడు. వెదకుచుఁ గొంచెము ముందరి కేగితిని. అచ్చటఁగూడ నతఁడు గన్పడఁడయ్యె. తుద కోడలోనికిఁ దిరుగవచ్చితిని. కప్తానింకను నోడలోనికి రాలేదు.

నేను ప్రథమమున యమున గదివైపున కేగితిని. దూరమునుండఁగనే యమున కేకలు వినవచ్చుచున్నవి. ద్వారముఁ దెఱచుకొని యమునగదిఁ బ్రవేశించితిని. దుర్మార్గుఁడగు నాంగ్లేయుఁడొకఁడు యమున కేశములను బట్టి యామెను గొట్టనుద్యుక్తుఁడై యుండుటను గాంచితిని. ఈపాపినామము 'హుంబులర్' ఇతఁడు రిచర్డునకు దక్షిణహస్తము. నను గాంచినతోడనే యాతనివదనము వాడినది. చల్లఁగా నతఁడటనుండి వెలుపలఁబడియెను. యమున నాపాదములుబట్టి యేడ్వదొడంగెను. యమున యాత్మీయుని వాక్యము లాసమయమున స్మరణకువచ్చినవి. భ్రమపడియుంటినని తలంచితిని. యమున యేడ్చుచు నిట్లనెను:—"ధర్మమునకు జయము. నన్నువిడువుము ఈ పాపులవశము నుండి నీవొంటరిగ నన్ను సంరక్షింపఁజాలవు."

"అవును. యమునా! నేను పొరపడితిని. నేఁడే నిను విముక్తురాలిని గావించెద నిపుడేడువవలదు. మనరహస్య మితరులు గ్రహించెదరు."

ఈవిధముగ నొకటి రెండువాక్యములు యమునకు బోధించి వెలుపలికివచ్చి యాలోచింపఁదొడఁగితిని. యమున నెట్లు సంరక్షింతును!"

సాయంకాలము కప్తానునొక యపరిచిత మనుష్యుని వెంట నిడుకొని యోడఁ బ్రవేశించెను. వెంటనే నను బిలిచి యిట్లనెను. "కరీమ్! ఇతఁడ యోధ్యానవాబుల వంశీయుఁడు. పదిహేమో యొక యత్యవసర వ్యవ

హారమున నీతఁడు శీఘ్రముగ లండనునగరము చేరవలసియున్నది. పోర్టుకమీషనరు యొక్క విశేషానురోధమువలన నీయోడపై నితనిని బ్రయాణము చేయుట కనుమతించితిని. ప్రయాణ మాకస్మికమగుటచేఁ దన నవుకరుల నెవ్వరిని వెంటఁగొనివచ్చి యుండలేదు; కావున నితని సేవకై నిన్ను నియమించుచున్నాను."

ఇట్లని కప్తానతనిని జక్కఁగా నలంకరింపఁబడిన యొకగదిలోనికిఁ దీసికొని పోయెను. ఆగది యందతనికి బసనేర్పరచిరి. ఆయనపేరు 'ప్రిన్సుషేర్ ఖాన్ బహదూర్?' ఆప్రిన్సుచంచలదృష్టులఁగాంచినతోడ నే నాకొక సందియముత్పన్నమయినది. ఈయవలోకనముల నెచటనో కాంచియుంటినను భావము నామనమున మాటిమాటి కుదయింపసాగినది. వేషభాషలు విశేషధనవంతునివలెను, మానవంతునివలెను దోఁపించుచుండెను.

నాకొకపని వృద్ధియైనది. మనస్సున మిక్కిలివిరక్తి కలిగినది. సేవకుఁడుగనుండ నంగీకరించినపుడు యజమానియాజ్ఞలననుసరింపక తప్పదుగదా! కొలఁదిసేపటికి ప్రిన్సునన్ను బిలిచి నాపరిచయాదులఁ గైకొనెను. ఓడయందెందఱాంగ్లేయు లున్నారు, ఎందఱుహిందువులున్నారు, ఎందఱు స్త్రీలున్నారు, ఇత్యాదినానాప్రకారప్రశ్నములడుగఁ జొచ్చెను. యమునవిషయ మాయనకుఁ జెప్పలేదు. ఎప్పటికినితఁడు మోసగాడు కాడని యెవరనఁగలరు!

యముననెట్లుద్ధరింతును! నేఁడీప్రశ్నను గూర్చిన చింతయందు నామనస్సువ్యస్తమైనది. యమునయీనాఁడు లోపలద్వారము బిగించుకొని యుండెను. నాపిలుపువినితలుపుఁ దెరచెను. నేనుదిరుగ ధైర్యమునొసంగి ప్రిన్సునకుభోజన మాయత్తపఱుప నేగితిని. యథాసాధ్యము భోజనమాయత్తపఱచి ప్రిన్సుగదికడ కేగితిని.

చూడనాగదియందాయనలేడు. కప్తానునఁగలిసియ నేగియుండ

వచ్చునని తలంచితిని. కప్తానుగదివైపునకుఁ బోతిని. అట కప్తానొంటరిగఁగూర్చుండి వ్రాసికొనుచుండెను. ప్రిన్సచటనులేడు. తిరుగయమునగదివైపునకు వచ్చితిని. మధ్యప్రిన్సటువైపున నుండి వచ్చుటఁగాంచితిని. నాకు సందియముగలిగినది. నేనేమియుమాటలాడక భోజనపదార్థములు బల్లపై నుంచితిని.

ప్రిన్సుషేరుఖాన్ నవ్వుచు నిట్లనెను:—'నాయారోగ్యము నేఁడేమియు బాగుగనుండి యుండలేదు; కావుననేను భుజింపఁజాలను. నీకు వ్యర్థకష్టమీయ వలసివచ్చినది."

మారుమాటాడక యాహారపదార్థములఁ గైకొనివచ్చితిని. నలుగడల గాఢాంధకారము వ్యాపించియున్నది. ఒకగదిప్రక్క నిలిచి ప్రిన్సు స్థితిగతులను పరిశీలింపసాగితిని. అరగంట యనంతరమాయన నెమ్మదిగబయలు వెడలియమున గదివైపునకుఁ బోవసాగెను. నేనురహస్యముగ వెన్నంటితిని.

యమునగది యొద్దకువచ్చి తలుపుఁదట్ట సాగెను. యమునలోపల నుండి యిట్లనెను:—'ఎవరు! కరీమ్!'

ఆయనయిట్లనెను:—"అవును. తలుపు తెరువుము."

ద్వారము తెరువఁబడఁగనే ప్రిన్సామె హస్తమున నేదియోయుంచి తిరుగవచ్చెను. ఆయన తనగదిలోని కేగువఱకుఁ జూచినేనుయమున గదికడ కేగితిని. పిలిచినతోడనే యమునయిట్లనెను:—'ఎవరు? కరీమ్!'

నేనిట్లంటిని—'ఊఁ!'

ద్వారము తెరువఁబడెను. లోని కేగి యామెకిట్లంటిని:—"యమునా! యిపుడెవ్వరు నీకడకువచ్చియున్నవారు?"

"ఎవరో నేనుగుర్తించి యుండలేదు. తొలుతనీవని తలంచితిని. కాకున్న నెన్నఁడు ద్వారము దెరచియుండను."

"ఎట్లయినఁగావిమ్ము. ఆయన నీచేతికొసఁగిన దెద్దియో చూపెదవా?

యమున యిపుడు నిరుత్తరయయ్యె. తిరుగ నే నిట్లంటిని:—"నీవు నన్ను విశ్వసించుటలేదా?"

యమున యీసారియుఁ బ్రత్యుత్తర మీయలేదు. నేను క్రుద్ధుఁడనై యిట్లంటి:—"నీకొఱ కేనెన్నిపాట్లు పడుచున్నను నీవు నాయందు విశ్వాస ముంచుటలేదు."

యమున యిట్లనెను—"నీకడ నేమియు రహస్యముగ నుంచు తలంపులేదు. అతఁడు నాకొకపత్ర మొసంగియున్నాఁడు. పరిచయుఁడే గాదు. నాకుఁ బరమహితైషియునై యుండె. ఎట్లయినను రక్షింప నతని తలంపు. నీవాయనకుఁ దోడ్పడిన నాకు నేడే విముక్తికలుగును."

ఇట్లని యమున యాపత్రము నాకొసంగెను. పత్రమం దిట్లున్నది—

"యమునా! ఎట్లయిననేమి, నేనీయోడఁ బ్రవేశించితిని: వేషము మార్చుకొని యుండుటచే నీవు నను గుర్తింపఁజాలవు. కరీము నీహితైషియని యెవరనగలరు? నేటిసాయంకాలము నీయుద్ధారమును గూర్చి కరీముతో మాటలాడియుంటిని—ఎంతయో వినయముఁ జూచితిని; కాని కరీము సమ్మతింపఁడాయె. అందువలన నే నింతవఱకు రానవసరము గలిగినది. ఇచట నిన్ను సంరక్షింపఁ జాలకున్న నేనును విదేశమునకు రావలసియున్నది. కరీము నాకు సహాయప్రదాన మొనరించినచో నేను నీకు విముక్తి కలుగఁగలదు; కాని విధాతయిచ్ఛ యట్లున్నట్లు కనవట్టదు. మంచిది- నారాక నీకుఁ గొంతసంతసము గలుగఁజేయునని తలంచుచున్నాను. ప్రతాపసింహ."

పత్రముఁ జదివినతోడనే యావ్యక్తిని దెలిసికొంటిని. మనసునఁ గొలఁదిగ నానందముకలిగినది. నేనటనుండి వేగముగఁ బ్రతాపునిగది కడ కేగితిని. ఈసమయమున నోడ చలింపసాగినది. చలించుకారణ మారయ నేను నిల్చితిని. ఇంతట నోడ యచటనుండి బయలుదేరెను. యమునను విడిపించునాశ యాకస్మికముగ దూరమైనది.

3

అగాధసముద్రమున దుమికితిని.

(లేడీక్లివుపాట్రాడైరీనుండి యుద్ధృతము.)

సముద్రము 6-

మర్మయాతనము మిక్కిలి విషమయాతన. స్త్రీలు నెవరు సహింపఁగలరు! పేంబ్రోకిన్ని దినములనుండియు సంభాషణముఁ జేయుటలేదు. నేటియుదయ మాయనవచ్చి యిట్లనెను—"సముద్రయానము నీశరీరమున కేమయినఁ బ్రయోజన మొనకూర్చినదా?"

ఇన్నిదినముల యనంతరమిట్టి యర్థహీనము—స్నేహాభావశూన్యమునగు వాక్యము నాయాతనను మఱింత వృద్ధిఁగావించెను. నాకనులనుండి రెండశ్రుబిందువులు రాలినవి. పేంబ్రోకు వానిని గాంచలేదు. నేనాయనకుఁ బ్రత్యుత్తర మేమియు నొసఁగలేదు.

పేంబ్రోకు తిరుగ నిట్లనెను—"క్లివుపాట్రా! నీకట్టి కష్టమయినఁ గలుగుచున్నచోఁ దెలిపినదానికిఁ బ్రతీకార మొనర్చెదను."

"భాగ్యమున లిఖించియున్నదాని నెవరు మార్పగలరు? నినుబొంది సుఖింప నాభాగ్యమున వ్రాసియుండలేదు."

"విధాతయిచ్ఛయే యట్లున్నయెడల నిందువలన నీవును నేనును సౌఖ్యవంతులముగ నుండకుండుట కేమియుఁ గారణములేదు. శీఘ్రముగ దీనికిఁ బ్రతివిధానము కావచ్చును."

"శీఘ్రముగఁ బ్రతివిధానము కావచ్చునని నేను నెఱుఁగుదును; కాని దానిని మీవంటి పాషాణహృదయులు, నిష్ఠురులు, ప్రతారకులు, మాత్రము చేయఁగలరు. నావలనఁగాదు."

"ఇది నీపొరపాటు. నేను నిష్ఠురుఁడనుగాని, పాషాణహృదయుఁడ
ాని, ప్రతారకుఁడనుగాని కాను. మనమిరువురము నొకరినొకరము
ుకొనుటలోఁ గావించిన పొరపాటును సంశోధన మొనర్చు
ుచిదికాదా యనియే నేఁ జెప్పినదానికిఁ దాత్పర్యము. ఇం
ుత్రసుఖము చేకూరును."

ాంచుటలో మిగిల్చినదేమియు లేదు. మీ యిచ్ఛగను
ుసర్పవలయునని యున్నది. మంచిది. ఈశ్వరుఁడు నాకు

ిపుపాత్ర! ఏసుఖాశచే నిన్ను గైకొని గృహస్థుఁడనైతినో యా
యాశయందుఁ గాలసర్పమణఁగి యున్నదని నేనెరుఁగను. నీయిచ్ఛకు
విరుద్ధముగ నేనేమియుఁ జేయఁదలంచుటలేదు."

ఇట్లని పేంబ్రోకుగదినుండి వెలుపలికి వెళ్ళెను. నాసర్వస్వము హరింపబడెనని తలంచితి.

సంధ్యాసమయమున నోడపై నిలిచి సూర్యాస్తమయ శోభను దిలకించుచుంటిని. సమ్ముఖమున ననంతసముద్రము వ్యాపించియున్నది. చిన్నిచిన్ని తరంగములు లేచుచు తిరిగిజలరాశియందే యణఁగిపోవుచున్నవి. అట్లే నా జీవనసముద్రము యొక్క సమస్తాశలు నొక్కటొకటిగ నిర్మూలమయి పోవుచున్నవి. జగత్తునంధకార సముద్రమున ముంచి సూర్యుఁడస్తాచలగామియయ్యెను. దారుణమైన మనఃకష్టమున హృదయము దుఃఖింపఁ గడఁగినది. కొలఁది దూరమున నిలిచి పేంబ్రోకు నావైపుఁ జూచుచుండెను; కాని దృష్టులతో మాత్రముకాదు.

నేనాయన మనసునకుఁ గష్టముఁ గలిగించితినా! ఎన్నఁడులేదు. నేనాయన సుఖమునకు కంటకము, చక్షువులకు శూలమునైతిని. ఆయన మనసునకుఁ గష్టము గలిగించుట నాకుచితముకాదు. అయితే లూయిసాయాయనకు సౌఖ్యముఁ గలిగించునెడల నేనందుల కసమ్మతము వెలిబుచ్చుట కేమియుఁ గారణములేదు. హేతువేమియో తెలుపక మనసేల యంగీకరించుటలేదు! నేనొకసారి పేంబ్రోకువైపునకు దృష్టి సారించితిని. ఆయన యట్లేనిలిచి చూచుచుండెను. ఆయన పాదములపైఁబడి క్షమింపుమని యేల కోరరాదని తలంచితిని. తెలియకుండ నేనేమైన నపరాధముఁ గావించియున్నచో దానిని క్షమింపుమని కోరుట యుచితముకాదా? కొంతసేపటికి యూహాలు మారినవి. నేనెవరిని క్షమింపఁగోరినది? ఎవరు క్షమింపఁగలరో వారిని క్షమింపఁగోరవచ్చును, కాని యెవరు క్షమించుటకు బదులు దండించుట కానందించెదరో వారిని క్షమింపఁగోరుట వ్యర్థప్రయాసము.

పేంబ్రోకులూయిసాను కోరుచున్నాఁడు. నను పరిత్యజించిన నాయనకు సౌఖ్యముకలుగును. అయినపుడు, ఆయనను ప్రేమభిక్ష యాచించుట కేవలము హేయమగును.

క్రమక్రమముగ నంధకారము ముదురఁజొచ్చెను. ఇపుడు పేంబ్రోకుఁ గనుపించుటలేదు. నాహృదయమునఁగూడ దుఃఖరూపాంధకారము గ్రమ్మినది. నే నేడ్చుచు నేడ్చుచు గదిలోనికి వచ్చితిని.

నాగదియందుఁ గూర్చుండి పోసెట్టు నాకొఱకు నిరీక్షించుచుండెను. ననుగాంచి లేచినిలిచెను. నే నామెతో నేమియు మాటాడక ప్రక్కపైఁ బరుంటిని. పోసెట్టిట్లడిగెను:—"నీమనసునం దేదియో కష్టము గలిగియున్నట్లు నాకుఁ దోఁచుచున్నది."

నే నేమియుఁ బ్రత్యుత్తర మీయలేదు.

తిరుగ నామె యిట్లనెను:—"మీ కీకష్టమునకుఁ గారణము పేంబ్రోకని నేను చక్కఁగ నెఱుంగుదును. కాని యందుకొఱకింతదుఃఖితవగుట యుచితముకాదు. కొంచెము ధైర్యధారణ మొనర్పుము. ఒకవార్తఁ దెలుపవచ్చితిని; దానిని వినఁదలంచితివా?"

నే నిట్లంటిని:—"ఏమి వార్త?"

"ఈసమయమున నీ వావార్త వినకుండుట యుత్తమము."

"ఏల?"

"అందువలన మానసిక కష్టము మఱింతవృద్ధి గాఁగలదు."

"ఆవార్త పేంబ్రోకునకు సంబంధించినదియా?"

"ఔను"

నేను లేచికూర్చుండి యిట్లంటిని:—"త్వరితముగఁ దెలుపుము. నాకేమియుఁ గష్టము గలుగదు. నేను నాహృదయమును గఠోర మొనర్చుకొనియుంటిని."

"ఈవార్తను మీకుఁ దెలుపుటలో నాయుద్దేశ్యమిదియ—మీ వంటి నిష్కపటియు, నిష్కళంకయు, నగు రమణీరత్నమును పేంబ్రోకెట్లువంచించెనో యెఱుఁగునట్లొనర్చుటయ."

"లేడీహోసెట్! నీవు చెప్పఁదలఁచిన దంతయు సంతసమునఁ జెప్పి వేయుము. నేనందువలన నెంతమాత్రము దుఃఖితనుగాను."

"నేను లార్డుపేంబ్రోకునకు విరుద్ధముగ నేమిచెప్పుటయు నుచితము గాకున్నను నీమంగళార్థము దానిని జెప్పకమానను."

"ఆలస్య మేలయొనర్చెదవు? త్వరితముగఁ దెల్పుము."

"నీవు ధైర్యధారణ మొనర్పుము. అధీరవైన నే నేమియుఁ దెలుపఁజాల."

"లేదు లేదు. నే నధీరనగుటలేదు. నాప్రాణ మెంతమాత్రము విచలితమగుటలేదు. నీకు నాయాన. చెప్పఁదలంచినది శీఘ్రముగఁ దెల్పుము"

"తొలుత నీవీవిషయ మెవ్వరితోడను వచింపనని శపథమొనర్పుము. ఏలయన:—నేను లార్డుపేంబ్రోకుయొక్క గుప్తవిషయమును బ్రకాశిత మొనర్పవలసియున్నది. ఆయన తెలిసికొనెనేని నాయందననురక్తుఁడు గావచ్చును."

"ఎవరితోడను జెప్పను."

"మంచిది; వినుము. మేరియా లూయిసపేర పేంబ్రోకొక జాబు వ్రాసియున్నాఁడు."

"అందేమి వ్రాయఁబడియున్నది?"

"మీకుఁజూపనా జాబును దొంగిలి తెచ్చితిని."

"నీవొనర్చిన కార్యమెట్టిదైననునన్నా పత్రమునొకసారిపఠింపనిమ్ము."

లేడీహోసెట్ నాకాపత్రమొసంగెను. కంపమున నాపత్ర మామె హస్తమునుండి గైకొంటిని. ఆసమయమున నాహృదయమునం దెట్టి విషజ్వాల ప్రజ్వలితమగుచుండెనో దానివర్ణన మీలేఖిని ద్వారమునఁ గాజాలదు. ప్రపంచ మంధకారమయమై మహాశ్మశానమువలెఁ దోచినది. వెలుతురునకేగి పత్రమును జదువఁదొడఁగితిని.

"ఏడెన్. 5 ఏప్రియల్ 1835

ప్రియమేరియా!

నేను శీఘ్రముగ లండను జేరెదను. అచటికిఁ జేరిన యొకటిరెండు దినముల యనంతరము నిను గలిసికొని సర్వముఁ దెలిపెదను. నాసర్వ నాశన మొనర్ప శత్రువులు నలుదిక్కుల నాక్రమించియున్నారని బహుశః నీవు వినియుందువు. రక్షణమునకేయుపాయముఁ గానవచ్చుటలేదు, నారక్షణమునుగూర్చియే నే నాలోచించునెడల నీకనిష్టముతప్పదు; కాని యీజీవమునందెన్నఁడును ట్లొనర్పఁజాలను. నాజీవనమును త్యజించుటవలన నీకేమయిన నుపకారము కాఁగలదేని సంతసమున నేనందులకుఁ బ్రస్తుతుఁడనై యున్నాను. చింత కేవలము క్లీవు పొట్టానుగూర్చియ. ఆమె నను బరిత్యాగమొనర్ప నున్మత్తయైయున్నది. ఆమె యెడ నాస్నేహము మమకారములు క్రమముగఁ దగ్గిపోవుచున్నవి. ఈ సమయమున నామెనుగూర్చి యోజింపక నినుగూర్చియే యాలోచించుచున్నాను. ఈప్రపంచమున నింతవఱకు నా సంబంధ మనుకొనునది

నిన్నే యని తెలుపుచున్నాను. కాకున్న నెన్నఁడో ప్రపంచమునుండి సంతసమున సెలవుఁ గైకొనియుందును.

మంచిది. ఈవిషయము నటుంచుము. శీఘ్రముగ నిను గలియ దలంచుచున్నాను. సర్వ మాసమయమునఁ దెలుపఁగలను.

నీయేకాంత హితైషి, పేంబ్రోకు."

పత్రమును చదువఁగనే గుండె పాషాణ సమానముగఁ గఠినమైపోయినది. వేలకొలఁది వజ్రపాతములఁగూడనిఁక నది చూర్ణము కాఁజాలదు. అనంతర మాపత్రము పోసెట్టునకొసంగి యిట్లంటిని:—"దీనిని యథాస్థానమందుంచుము. ముందెన్నఁడు నిట్టిపత్రము నాకు జూపకుందువుగాక! సావధానవై యుండుము."

"నే నేమయిన దోషము గావించుచుంటినేని మన్నింపుము. మీక్షేమమునకు నేనీపని జేయవలసివచ్చినది. ఈకార్యము మీ కసమ్మతమయినయెడల నిఁక ముందిట్టికార్య మెన్నఁ డాచరింపఁబోను."

"కొలఁదిగ రుష్టయై పోసెట్టావలికి వెడలిపోయెను. ఇం దీమె దోష మే మున్నది? నామైత్రిఁగోరి యీమె యిట్లు చేసియున్నది. మాదంపతులిరువురిమధ్య వైమనస్యముఁ గలిగింపఁ గృత్రిమపత్రమేదయిన సృష్టించి చూపినచో నీమెను దోషి యనవచ్చును. సత్యవిషయమును నాకనులకుఁ గన్పట్టఁజేసినచో నీమె దోషి యెట్లగును?"

వెలుపలికివచ్చి పోసెట్టును బిలిచితిని. ఆమెను క్షమింపఁ గోరుచు నిట్లంటిని:—"ఇందు నీదోష మేమియులేదు. నాభాగ్య మిట్లయినది. వ్యర్థముగ నీమనసునకుఁ గష్టముఁ గలిగించితిని. గాన మన్నింపుమని కోరుచున్నాను."

"నీను తొలుతఁ జెప్పియున్నాను. ఇట్టి స్థితియందున్న యేస్త్రీ గతియైనను సరిగ నుండఁజాలవని నే నెఱుఁగక పోలేదు."

"ఇపుడు నీవు నానిజమయిన హితైషిణివని తెలిసికొంటిని. ఈకొండ యింతవఱకే తెంచునని యెన్నఁడు దలంచియుండలేదు. నీవు నను సావధాన నొనర్చి మిక్కిలి యుపకారము గావించియుంటివి."

"నీకట్టి తలంపు గలుగుట నా కానందదాయకము."

"ఈ యసహాయస్థితియందు నీవు నాసోదరిభాతి నాదర మొనర్చెదవని యాశించుచున్నాను."

"నిశ్చయముగ నే నెట్లొనర్చెదను? ఎట్లయినను మిము రక్షించెదను."

"నే నిపుడే పథావలంబన మొనర్పవలసియున్నది? నీవు నాకు సదుపదేశప్రదానముఁ గావింపగోరుచున్నాను."

"ఇంతవఱకు మీకు దెలుపని యింకొక వార్తకూడఁ గలదు. దానిని మీరు వినఁదలంచినఁ దెలిపెదను. అనంతర మెట్లుచితమో యట్లు గావింపవచ్చును."

"ఎట్టి దావార్త? వినిపింపుము."

"లండనునందలి యపరాధపరిశోధకులకు మేరియాలూయిసా వ్రాసిన జాబొకటి చిక్కినది. అది కలకత్తాయందున్న పేంబ్రోకుపేర వచ్చుచుండెను. ఆజాబువలన నొక విధముగ హత్యాపరాధము స్థిరపడుచున్నది. స్టేటుసెక్రటరీ లండనునుండి యీవార్త పేంబ్రోకున కంపియున్నాఁడు. మీకుఁజూప దానినిగూడ రహస్యముగఁ గొని వచ్చితిని."

ఇట్లని లేడీ పోసెట్టు నాకొక పత్ర మొసంగెను. పత్రపఠనమున స్తంభితనైతిని. పేంబ్రోకు హత్యాకారుఁడా!

ఏమియు మాటలాడక పత్రము తిరుగ పోసెట్టున కొసంగితి. ఆమె వెడలిపోయెను. మంచముపైఁ బరుండి యేడువఁ దొడంగితిని.

సముద్రము 7—4—1835.

ఆత్మఘాత మొనర్చుకొనవలయునని నిశ్చయించుకొంటిని. ఇందు దోషమేమి? జీవనమును గష్టములనుండి సంరక్షించుకొనుట మానవ ధర్మము. బంధనమునుండి విముక్తిపొందుట మానవకర్తవ్యము. ఇపుడీబంధనమునుండి విడివిడివడుట కుపాయమేమి? ఆత్మహత్య.

సాయంకాలమువఱకు నిద్రించితిని. పోస్టెట్టువచ్చి మేల్కొల్పెను. మేరియాలూయిసాకు పేంబ్రోకు తిరుగ నొకపత్రము వ్రాసెను. నేను దానినిగూడ వింటిని. ఇపుడింక మార్గమేమి? మరణించుటయే యుత్తమము. పోస్టెట్టు నభిప్రాయముంగూడనదియే. పరమబంధువయిన పోస్టెట్టు నుపదేశము ననుసరించెదను. ఆత్మహత్య నొనర్చుకొందును. ఇట్లాలోచించుచుం బక్కపై వ్రాలితిని. ఆసమయమున నామనసిట్టిదని చెప్పుటకు వీలులేని స్థితినిజెందెను. ఆనిద్రితావస్థయందు వెలుపలికివచ్చితినని తలంచితిని. సమ్ముఖమున మహాభయానకమయిన సముద్రము వ్యాపించియున్నది. ఇంక నాలస్యమెందులకు? నలుదిక్కులం బరికింప నెవ్వరుంగానరాలేదు. మంచిది. ఇదియుత్తమసమయము. తిరుగ నింక నెన్నండుంజూడ వకాశముగలుగని పేంబ్రోకు నీజన్మమునంగడసారిచూడ వలయునను నాశకలిగినది. మందమందముగ పేంబ్రోకు గదియొద్ద కేగితిని. ద్వారముకడ కేగునప్పటికి లోపల నెవ్వరో హాసమొనర్చుచున్నట్లు వినవచ్చినది. వెలుపలనిలిచితిని. తలుపుసందులనుండిచూడ లోపలనొక పరమసుందరియగు బాలిక కూర్చుండియుండెను. ఆమెనుజూచి నేనాశ్చర్యపడితిని. ఎవరీమె?

ఇంతలో పేంబ్రోకిట్లనుచుండెను—"మేరియా! మేరియా! నీవింత సౌందర్యవతి వెపుడైతివి!" అపుడు నేనాబాలిక మేరియాలూయిసా యని తలంచితిని. ఈజన్మమునకు మేరియ పేంబ్రోకుల నిరువుర నొకసారి కనులారం గాంచితిని. అటుపిమ్మట నోడపైభాగమునకువచ్చి విశాలమయిన యగాధసముద్రమున దుమికితిని.

౪

సందేహము మానవవంశగతరోగమా!

(లార్డు ఎలెన్ డైరీనుండి యుద్ధృతము.)

28—3—1835.

నేడు, ఆర్కేడియా యోడయందు మేములండను బయలుదేరితిమి. నాకార్యభారము సర్ ఫ్రాన్సిస్ వెడ్డర్ బరన్ వశమొనర్చి పేంబ్రోకుపై రాంబడిన హత్యాపరాధమున సాహాయ్య మొనర్చుట కాయనతోంగూడ బయలుదేరితిని.

పేంబ్రోకు క్లియోపాత్రా లిరువురు నుదాసులుం జింతితులుగ నున్నట్లుకన్పట్టుచున్నారు. బహుశః వారిపై రాంబడిన హత్యాపరాధమే యీయుదాసీనతకుం గారణమై యుండవచ్చును.

కృష్ణజీరఘుపంతును వెంటందీసికొని పోవలయునని తలంచితిని; కాని యతండెటనుండెనో, యేమిచేయుచుండెనో గూడం దెలియరాదు.

లేడీపోస్టెట్ మఱియు నామెరసిక భృత్యుండు మావెంటనున్నారు. అతనిని జూచినపుడెల్ల నాయొడలు మండుచుండును.

లేడీపోస్టెట్టుపై కృష్ణజీకి విశ్వాసము జనించినది. కాని నేనింతవఱ కామెయొక్క యేకార్యమునను సందేహితుండను గాలేదు. అయినను నేనామెపై విశేష దృష్టినుంచి యున్నాను.

పేంబ్రోకు దంపతుల మధ్య నేడేమియు సంభాషణము జరుగలేదు.

30-మార్చి—ఇపుడులార్డు లేడీలిరువురిమధ్య మునుపటివలె సంభాషణములేదు. వారి కలయిక గూడతగ్గినది. పేంబ్రోకు పూర్తిగ నుదాసీనుండై యున్నాడు. ఇంతియగాక యిటీవలనాతోంగూడ నధికముగ వారు సంభాషణమొనర్చుట లేదు. కారణమేమియుం దోంచుటలేదు.

ఏదియో యొకవిధమగు మనోమాలిన్య మాయిరువురియందుఁ జేరి యుండవచ్చును. వారిపారస్పరికసద్భావము, మఱియుఁ బ్రేమముగాంచినయెడల నేవిధమయిన వైమనస్యము గలుగునని తలంచుటకు వీలు లేదు. సంభవతః వారుచింతాన్వితులగుటకుఁ గారణము వారిపైరాఁబడిన హత్యాపరాధమున కతిరిక్తముగ నేమియుఁ గన్పట్టదు. నేఁడు లేడీ పోసెట్ కార్యకలాపమును గాంచినతోడనే యామెపైసందేహము కలిగినది. ఆమెకును ఆమెభృత్యునకును, ఆలోచనములతో దినమంతయు గడచిపోయినది. ఓడపై భాగమునను, లోపలిభాగమునను, అవసరము లభించినపుడెల్ల రహస్యాలాపము లారంభములగుచున్నవి. కృష్ణజీ యభాన మీసమయమున స్మరణకు వచ్చుచున్నది.

5 ఏప్రియల్—నేడు మేము ఏడెన్ జేరితిమి. కలకత్తా టపామాకిట నందినది. కృష్ణజీరఘుపంతును గూర్చి యేమియు జాడలేదు.

ఇంగ్లండునందలి స్టేటుసెక్రటరీ యొద్దనుండి యొకపత్రము వచ్చినది. పత్రమతిభయంకరము. శత్రుగణమస్త్రశస్త్రములఁ గైకొని మైదానమునఁ బ్రవేశించిరి. హత్యాపరాధము ప్రమాణితమునర్చుటకై వారికడ కనులారఁగాంచిన సాక్ష్యములు, ప్రమాణములు తక్కువగలేవు. మేరియాలూయిసాచేవ్రాయఁబడిన యొకపత్రము గూడ వారుసంగ్రహించిరి. లార్డుపేంబ్రోకు హత్యాకారుఁడని యాపత్రము స్థిరపఱచును. పత్రములండనునుండి కలకత్తానగరమునకు వచ్చుచుండెను. లండనునందలి పత్త్రేదారులు దానిని గైకొని న్యాయస్థానమున కర్పించియున్నారు. దానినిపట్టి హత్యాపరాధము వాస్తవమాయని తలంపు గలుగుచున్నది.

నేడిరువురాంగ్లేయులు మాయోడఁ బ్రవేశించిరి. ఇతరప్రయాణికులీయోడపై ప్రయాణముఁ జేయ వలనుపడనప్పటికిని పేంబ్రోకు యొక్క విశేషానురోధమున వారిరువురు నోడపయికి రాఁగలిగిరి.

ఏదియో కారణమున వారెక్కఁదలంచినయోడ తప్పిపోయినదఁట. వేషభాషలనుబట్టి క్రైస్తవధర్మయాజకులవలెఁ గన్పట్టుచున్నారు.

సముద్రము 6 ఏప్రియల్—నేడు లేడీక్లిఫ్హ్రాటా మిక్కిలి చింతితురాలైయున్నది. పేంబ్రోకు స్థితిగూడ నట్లేయున్నది. దీని యంతర్భాగమున నేదియో యొకజటిల రహస్యమవశ్య మిమిడియున్నది.

నేను కూర్చుండి యిదియంతయు నాలోచించు సమయమున మేరీ వచ్చి నాతో నిట్లనెను;—"ఎలెన్! పేంబ్రోకు, ఉదాసమునుగాంచ నాకు మిక్కిలి చింత వొడముచున్నది. కారణమేమో నీకుఁ దెలియునా?"

"లార్డులేడీలమధ్య నేదియో యొక వైమనస్యము గలిగియుండవచ్చునని తలంచుచున్నాను."

"నాయూహయు నదియ. పేంబ్రోకు మీకేమియుఁ దెలుపలేదా?"

"లేదాయన నాకేమియుఁ దెలుపలేదు."

"అభియోగవిషయ మాలోచించితిరా?"

"లేను."

"స్టేటు సెక్రటరీ నీకంపిన పత్రము నీవాయనకుఁ జూపితివా?"

"లేదు. ఆయనకుఁ జూపవలసిన యవసరములేదు."

"మంచి మాట."

"మేరియాలూయిసాను నీవెఱుఁగుదువా?"

"నేనామె నెఱుఁగను. పేంబ్రోకువలన నామె పేరనేకపర్యాయములు వింటిని."

"కేవల మామెనామమును మాత్రమును వింటివా?"

"ఆమె గుణవర్ణనముఁగూడ నాలించితిని."

"వివాహమునకుఁ బూర్వమాపరమా?"

"వివాహమునకుఁ బూర్వము."

"అట్లయిన పేంబ్రోకు వివాహ మొనర్చుకొని యన్యాయము గావించియున్నాఁడు."

"ఎందువలన?"

"ఒక రమణిని గుప్తముగఁ బ్రేమించి గుప్తముగ వివాహమాడి మఱియొక స్త్రీని వివాహము గావించుకొనుట, చట్టవిరుద్ధము, మఱియు ధర్మవిగర్హితకార్యము."

"మేరియాలూయిసానువివాహమాడియుండెనని నేనువిశ్వసింపను."

"వెల్లడియగుచున్న విషయములనుబట్టి విశ్వసింపవలసి వచ్చుచున్నది."

"కావచ్చును. పురుషులపై విశ్వాసముంచుటపూర్తిగ నవివేకము."

"సోదరుని విడిచి నీకటాక్షముల నిపుడు నాపైఁ బ్రసరింపఁ జేయుచుంటివా?"

"నీవు స్వయముగ దోషివి కావున నీకట్టిసంశయము కలిగినది."

"సంశయము మీకు వంశగతరోగమ్ముగాదు గదా?"

ఇంత నోడపయిభాగమున గందరగోళము జరుగుచున్నట్లు వింటిని. మేము త్వరితముగ నచటి కేగితిమి.

అచటఁ జాలమంది చేరియుండిరి. అందఱు నరయుచున్నారు. క్లియోపాత్రా జలమున దూకెనని తెలిసికొంటిని. వేగముగ నోడదరి కేగిచూడ, క్లియోపాత్రా యగాధసముద్రమునఁ దేలియాడుచున్నది. పేంబ్రోకు, పోసెట్టుసేవకుఁడు నిరువురుఁ గలిసి యామెకడకు జలమున నీదుకొనుచుఁ బోవుచుండిరి.

నావికాగణ మాపత్సమయముల నుపయోగించు కృత్రిమపు బోటులపై వేగమున నటు బోవుచుండిరి. ఏమియు నాలోచింపక నేనుగూడ జలమున దుమికితిని.

౫

స్వర్ణప్రతిమా విసర్జనము.

(కృష్ణజీర ఘుమఘుంతు కథనము)

లేడీ పోసెట్టు కార్యకలాప మంతయు నతిశ్రద్ధతోఁ గాంచుచుంటిని. పాదరీవేషమున నోడపైఁ బ్రవేశించిన యిరువు రాంగ్లేయులను గూడ జాగ్రతగఁ గాంచుచుంటిని. పోసెట్టు వారితో నాకుఁ బరిచయ మొనరించెను.

వీ రిరువురు మార్లీ హార్వీయనువారు. మార్లీకంటె హార్వీ కొలఁదిగఁ జిన్నవాఁడైనను, ఇరువు రతి చతురులు. నాపై వా రిరువురకు విశ్వాసము లేదు. పరస్పరము వా రిరువురు మాటలాడుకొను సమయమున నన్నచటికి రానిచ్చుటలేదు. వా రిట్లు నాయెడఁ బ్రవర్తించు విషయమును పోసెట్టునకుఁ దెలిపితిని. నా కత్యంత విశ్వాసపాత్రుఁడయిన సేవకుఁ డితఁడని పోసెట్టు వారలకుఁ జెప్పెను. అందునను వారికి నాపై విశ్వాస మంకురింపలేదు. నిన్న సాయంసమయమున వారు క్రిందభాగమునఁ గూర్చుండి పోసెట్టుతో మాటలాడుచుండిరి. నే నతిరహస్యముగ దాగి వారి సంభాషణము వింటిని.

మార్లీ యిట్లనెను:—మత్స్యము జాలమునఁ జిక్కినది. జాలము లాగవలసిన సమయ మెప్పుడు?"

హార్వీ యిట్లనెను:—"త్వరితముగఁ జేయవలసిన యావశ్యకత లేదు. సమయావలోకమునఁ గార్య మారంభింపవలెను."

పోసెట్టిట్లనెను:—"అవకాశ మిపుడు హస్తగతమై యున్నది. ఇది మంచిసమయము కాదా!"

"ఎట్టి దాయవకాశము!"

"ఈసమయమున క్లిపుపాత్రా మానసిక స్థితి చెడియున్నది; కావున నిపుడు విషమిచ్చి యామెను జంపిన నెవ్వరి కెట్టి సందియము గలుగఁబోదు. ఆత్మహత్యఁ గావించుకొనెనని యెల్లరు విశ్వసింతురు."

"ఇతరు లట్లేల విశ్వసింతురు?"

"లేడీలార్డులమధ్య వైమనస్య మారంభమయినదని యెఱుఁగని వారెవరు? ఈవైమనస్యమునకు మూలకారణము మేరియాలూయిసా యని వెల్లడియైనది. ప్రయత్నపూర్వకముగ నే నీవిషయ ప్రచారముఁ గావించితిని. పేంబ్రోకు నీపరమశత్రువని క్లిపుపాత్రాకు బోధించితిని. ఆతనిప్రేమ యంతయుఁ గపటమని నిదర్శనములఁ జూపితిని. ఇఁపు డాత్మహత్యఁ గావించుకొనఁ బురికొల్పితినేని యామె తప్పక నాయభిప్రాయము ననుసరించి తీరును."

"ఆమె స్వయముగ నాత్మహత్య గావించుకొనుటయే సంభవమగు నెడల నీకుఁ జెప్పవలసిన దేమున్నది! ఆమె యట్లొనర్చునా? కాకున్న విషము నొసంగుట యుత్తమము. పోసెట్! నీయభిప్రాయ మేమి?"

"నాయభిప్రాయ మేమున్నది. మీ రెట్లు చేయదలంచిన నే నందుల కెల్లప్పుడు సిద్ధముగ నుందును."

"మంచిది. తొలుత నాత్మహత్యఁ గావించుకొన నుద్బోధింపుము. సమ్మతము గాకున్న విషమిచ్చి చంపుమార్గ మరయుము. ఈయోడ భూమధ్యసాగరమున కేగునప్పటి కేదియో యొకవిధముగ నీకార్యము పూర్ణము కావలయునని మాకోరిక. ఒకవేళ మన మకృతకార్యుల మయ్యెద మేని పాఱిపోవ నవకాశము లట మెండుగనుండును. భూమధ్యసాగరమునం దటనట మనయోడ లెన్నియో తిరుగాడుచుండును."

హార్వీ యిట్లనెను:—"మీయూహలు నా కేమియు రుచించుట లేదు."

"కారణము?"

"అట్లొనర్పవలసిన సమయ మింక నాసన్నము కాలేదు."

"కాదు. నీవు పొరపడుచున్నావు. ఇది యుత్తమ సమయము."

"పోసె ట్టిట్లనెను:—"నా యభిప్రాయము నదియె."

హార్వీయిట్లనెను—"మీయిచ్ఛానుసారము కార్య మారంభింపుఁడు. నేనందుల కేమియు నభ్యంతరము గల్పింపను. ఇందుమనము కృతకార్యులముగాకున్న పట్టుబడవలసివచ్చునను నదియే నాప్రతివాదమునకుఁ గారణము. అపుడు మనచతురత వెల్లడియయ్యెనని ప్రాణములకు నీళ్ళు విడువవలసివచ్చును."

"నీవు మిక్కిలి పిఱికివాఁడవని మొదటనుండియు నేనెఱుంగుదును. ఇందువలన నేనే నిను గొనివచ్చుటకు వెరచితిని."

మార్లీ! నీవజ్ఞానివి. ఏదయిన నొకకార్య మారంభించినపుడు ప్రథమమున నాసంబంధమయిన సర్వవిషయములను జక్కఁగ విమర్శింపవలసియున్నది. నేను కాపురుషుఁడనుగాను; కాని నీవుమాత్రము మూర్ఖుఁడవు నవ్వాచీనుఁడవునగు వానిగాఁ గాన్పించుచున్నావు."

"ప్రాణ మొసంగుటకుఁ గూడఁ బ్రతినఁనొనర్చి యిపుడు పాఱిపోఁ దలంచుట కేమికారణము? ఒకవేళ నీకార్యమునఁ బ్రాణమువీడినను హానియేమున్నది!"

"ప్రాణ మొసంగవలసిన తిరుణ మాసన్నమైనఁ బ్రథమమున నొసంగువాఁడను నేనే."

"మంచిది. అపుడు చూడవలసియున్నది."

పోసెట్టిట్లనెను—"కార్యమునఁ బ్రవేశించి వ్యర్థముగఁ దర్కవితర్కములొనర్చుట యుచితముకాదు. నాకు మాటలకంటె కార్యమిష్టము. కార్యమును సాధింపఁదలఁచిన నగ్రేసరులుకండు. లేకున్న మానమును వహింపుఁడు."

"మంచిది. వ్యర్థాలాపములువలదు. నీవాక్యము శిరోధార్యము.

నడువుఁడీక వెలుపలికి నడువుఁడు."

ఆనంతరము నేనచ్చటినుండి వెడలిపోతిని. ఇట్లు బద్ధపరికరులై యున్న వీర లీకార్యమెట్లయిన కొనసాగించెదరని తలంచితిని. ఇపుడు నేనధికసావధానుఁడను గావలయును.

సౌకోపరిభాగమున కేగి యాలోచించుచు నిలిచితిని. ఇంతట పోసెట్టునను బిలిచెను. త్వరితముగ నామెకడ కేగితిని. నన్నామెతనవెంటఁ గ్రిందికిఁ గొంపోయెను. అంధకారమయమయిన గదియందుఁ బ్రవేశించి ద్వారమునుమూసి యొకదివ్వెను వెలిగించెను. అనంతర మొక పెట్టెనుండి విషపుబుడ్లనుదీసి వెలుపలనుంచెను. ఈవినోదమును గాంచి స్తంభితుఁడనైతిని.

ఆమె యిట్లనెను:—"నేడొకకార్యమును జేయఁగలవా!"

"ఆకార్యమెట్టిది? ఆజ్ఞయిండు."

ఇటీవల క్లివుపాట్రా, సేంబోరికుల మధ్య వైమనస్య మారంభమ యినదని వినియుందువు. క్లివుపాట్రా దుఃఖితయై యాత్మహత్య నాం ఛించుచున్నది. ఈసమయమున నేయుపాయముననైన నామెను మనము చంపినచో నెవ్వరికి మనపై సందియము గలుగనేరదు. నీయభిప్రాయ మేమి?"

"మీరు చెప్పినదెల్లఁ జేయ సంసిద్ధుఁడను. విషమిచ్చిన నేదియో యొకయుపాయమున నామెచేఁ ద్రావించెదను."

"కాదుకాదు. నీవలన నాపనికాదు. క్లివుపాట్రాకు నాపై నత్యంత విశ్వాసము; కావున నాకార్యభారము నాపైనుంచుకొంటిని. అనంతరము నీవామెశవము నెత్తిసముద్రమునఁ బారవేయవలసి యున్నది. నీవొనర్పవలసిన పనియియ్యది. చేయఁగలవా?"

"తప్పక చేయఁగలను."

అట్లొనర్చిన నొక నూరురూప్యములు నీకీనాముల భింపఁ గలదు."

"నేనుదరిద్రుఁడ నని మీరెఱిఁగియున్నారు. ధనముహస్తగతమగు చుండ నాచరింపఁ జాలనికార్యమేమి కలదు?"

"మంచిది. ఏబదిరూప్యములనిపు డొసంగుచున్నాను. మిగిలినది. కార్యానంతరము."

ఇట్లని యామెసంచినుండి యేబదిరూప్యముల నోటునొకటిదీసి నా కొసంగెను. నవ్వుచు నానోటునుజేతఁ దీసికొని యొకసలాముఁ జేసితిని.

పోసెట్టిట్లనెను:—"నీవిపుడు పయిభాగమున కేగుము. నేనుకార్యమునఁ బ్రవేశింతును. పిలిచినపుడు వెంటనేరమ్ము."

నేనటనుండి వెలుపలికి వచ్చితిని. చిత్తమమితముగ నుద్విగ్నమయి నది. ఇపుడు కర్తవ్యవేమి? క్లివుపాట్రాను ప్రబోధింపవలయునా! లేక యెలెనుకకు సర్వమెఱుకపరుప వలయునా? ఎలెన్‌తో నీవిషయము విన్నవించిన నంతయుగ్రహించి యతఁడు సావధానుఁడు కాఁగలఁడు. నారహస్యము వెల్లడియగును. ఒకవేళపోసెట్, మార్లీ, హార్వేలనుబట్టి కొనిన మాత్రమున సువిస్తృత శత్రుదళమంతరించునా? కాకనేనుదిరుగ వారిదళమును నెన్నఁడుఁ బ్రవేశింప వీలులేకుండఁబోవును. అపుడీక జేయునదియేమి? ఇపుడేమియుఁ జేయకున్న నకారణముగ నొకసాధ్వీ లలామప్రాణము హరించెదరు. మంచిది. చూచెదను. ప్రత్యేకముగ క్లివుపాట్రాను సంరక్షింపఁ జాలకున్న నన్యులసహాయ మభ్యర్థింప వచ్చును.

ఇట్లుస్థిరపరచుకొని లేడీక్లివుపాట్రాగదియొద్ద కేగితిని. చూడక్లివు పాట్రాగది ద్వారము మూయఁబడియున్నది. తెరచిచూడనందామె నిద్రించుచున్నది. నెమ్మదిగ లోనఁబ్రవేశించితిని. ద్వారమునుపటివలె మూసితిని. క్లివుపాట్రానిద్రయందు సొమరచియున్నది. నేనామెమంచము క్రింద డాగితిని.

కొలఁదిసేపటికి పోసెట్ ఆగదిలోనికి వచ్చెను. ఆమెహస్తమున

నొక తేనీటి పాత్రమున్నది. అందువిషమున్నట్లూహించితిని. పాత్రను టేబిలుపైనుంచి యామెక్లీవు పోట్రాను మేల్కొల్పెను. లేచిక్లీవు పోట్రా యిట్లనెను:—"పోసెట్! ఏమిసమాచారము?"

"పేంబ్రోకు లూయిసాచింత యందున్నాఁడు. నీవెవరినిగూర్చి చింతించుచున్నావు?"

"నే నెవరినిగూర్చి చింతింతును? నాదుర్భాగ్యమునుగూర్చి."

"ఇటీవల ప్రతిదిన మొకజాబు పేంబ్రోకు లూయిసాకు వ్రాయుచున్నాఁడు. కారణ మేమియో తెలియదు."

"నే డాయన యేదయిన వ్రాసియుండెనా?"

"త్వరితముగ వచ్చుటచే దానిని తేఁజాలనైతిని, కాని చక్కఁగాఁ జదివియున్నాను."

"అందేమి వ్రాయఁబడియున్నది? తెలుపుము."

"అందిట్లు వ్రాయఁబడియున్నది:—ప్రియమేరియా! ప్రస్తుత స్థితిగతులనుబట్టి క్లీవుపోట్రాను పరిత్యజింపకతీరనట్లు తోఁచుచున్నది. జీవనమున్నంతవఱకు నిను విడువఁజాలనని నిశ్చయముగ నమ్ముము. క్లీవుపోట్రాయందలి యాశను నేనెన్నియోనాళులు వదలుకొంటిని; కాని నీపైనాశను త్యజింపఁజాలకున్నాను—నిన్ను శీఘ్రముగఁ గలియు నాతురతను జెందుచున్నాను. అభియోగమునుగూర్చి చింతింపవద్దు. క్లీవుపోట్రాతో సంబంధముఁ ద్రెంచుకొనినతోడనే యీకలహ మారిపోవును. నీయెడ నాకుఁగలప్రేమ యేమాత్రము తగ్గలేదు. నీవును నాయెడ నిట్లేయుందువని యాశించుచున్నాను.

నీ పేంబ్రోకు."

"ఇపుడు నీవు గ్రహించియుండవచ్చును. ఈ వ్యవహార మెంతవఱకు ముదిరినదో."

"అంతయు గ్రహించితిని. ఇపుడు మరణించుటయే యుత్తమము.

అవును. పతివలనఁ బరిత్యక్త నగుటకన్న బరమపదవి నలంకరించుట మేలుకాదా!"

"సత్యము చెప్పుట కాతంక మేముండును? నేను నీయవస్థనున్న యెడలఁ బ్రథమమున పేంబ్రోకును గుండ్లతోఁ జంపి యావల నాప్రాణమును బోఁగొట్టుకొందును."

"పేంబ్రోకును గుండ్ల కెఱ జేయవలయునా? ఆయనదోష మేమున్నది? సర్వము నాభాగ్యదోషము. ఇందువలన నెవ్వరిని దోషులుగ నొనర్పక యీదుఃఖమయ జీవనమును విసర్జించుట యుచితము."

"ఎవనివలన నీజీవనము దుఃఖమయమయినదో యతఁ డెటులు దోషికాకపోవును? బుద్ధిపూర్వకముగ నెవఁడట్టి మోసమును గావించియుండెనో యానరపిశాచ మెప్పుడుఁ బతియనిపించుకొనఁడు—అతనిని హత మొనర్చుటవలన నేమియుఁ బాపమంటదు."

"పోసెట్! ఆయననుగూర్చి నీవట్లనకుము. అనవలసియున్నన్ననుము."

"నీవు కేవల మజ్ఞానబాలికవు. ఛీ! యింకను పేంబ్రోకుపైఁగల మమత విడువఁజాలవా? శీఘ్రముగ నామమతను దూర మొనరింపుము. అట్లొనర్పఁజాలవేని నాత్మహత్య నొనర్చుకొనుము. కాని యీయంతస్సార శూన్యమయిన జీవనము నింకనుంచవలదు."

"అవును. ఆత్మఘాతినగుటయే యుత్తమము. నేను జీవించియుండ పేంబ్రోకెన్నఁడు సుఖమును బడయఁజాలడు. నే నాయన సౌఖ్యపుష్పమునకు కంటకమునై యుంటిని. ఇందువలన మరణించుటయే మంచిది. నీయభిప్రాయ మేమి?"

"ఇదియేసరి."

తరువాత క్లీవుపోట్రాపోసెట్టు భుజముపై దనశిరము నుంచుకొని రోదనముఁ గావింపఁదొడఁగెను. ఈదృశ్యమునుగాంచి నేను నశ్రు

వుల నాపుకొనఁజాలకపోతిని. హా! విధాతయొక్క సుఖమయ రాజ్యము నందిట్టి జీవసృష్టి యేలయయ్యెనో?

కొంతసేపాగి పోసెట్టిట్లనెను:—“ కొలఁదిగ తేనీళ్ళుఁ ద్రాగెదవా?”

“వలదు.”

“కొలఁదిగ తేనీళ్ళుఁ ద్రావినఁ జిత్తముత్సాహవంతమగును.”

“తాత్కాలికోత్సాహమున నేమికాఁగలదు?”

“కాకున్నను నా యనురోధమునఁ గొలఁదిగఁ ద్రాగుము.”

“తేనీరు సిద్ధముగనున్నదా?”

“సిద్ధముగనున్నది.”

“మంచిది. కొలఁదిసేపాగి తీసికొందును. పేంబ్రోకిపు డేమి చేయుచున్నాఁడు! మేరీ ఎలెను లెటనున్నారు? కొంచెముచూడుము.”

పోసెట్టు వెలుపలికి వెళ్లఁగనే క్లివుపాట్రాకు తేనీటిపాత్రియందు విషమున్నదని చెప్పఁదలంచితిని; కాని యట్లొనర్పఁజాలకపోతిని. అన్యోపాయ మరయఁజొచ్చితిని.

పోసెట్టు తిరుగవచ్చుటకుఁ గొంతయాలస్యమయినది. ఇంత క్లివుపాట్రా వెలుపలికి వెళ్ళినది. ఈసుయోగమున నేను మంచముక్రింద నుండి వెలుపలికివచ్చి తేనీటిపాత్రమును మంచముక్రింద వంచితిని. బీరువాయందున్న పాలను జలముఁగలిపి తేనీటిపాత్రనునింపి టేబిలుపై నుంచి తిరుగ మంచముక్రింద దాగితిని.

కొంతసేపటికి పోసెట్టు వచ్చెను. క్లివుపాట్రా యింకను రాలేదు. వచ్చుటతోడనే పోసెట్టు తేనీటిపాత్రను దిలకించెను. మరల నేమయినఁ గలుపునేమోయని భయపడితిని. అట్లొనర్పలేదు. క్లివుపాట్రా వచ్చిన తోడనే పోసెట్టిట్లనెను—“ మేరీఎలెను లోడపైభాగమునఁ గూర్చుండి యెద్దియో సంభాషణ మొనర్చుచున్నారు. పేంబ్రోకు తనగదియందు మేరియా చింతానిమగ్నుఁడై కూర్చుండియున్నాఁడు.”

ప్రత్యుత్తరముగ నొకదీర్ఘనిశ్వాసము వినిపించినది. ఆనిశ్వాస మవశ్యము మర్మభేదనమై యుండెను.

అటుపిమ్మట పోసెట్టు తేనీటిపాత్రము నెత్తి క్లివుపాట్రా హస్తమున నుంచెను. ఆమె తేనీటిని ద్రావెను. పోసెట్టిట్లనెను:—“ కొంచెము సేపు పండుకొనుము. నేనిపుడే వచ్చెదను.”

క్లివుపాట్రా యేమియుఁ బ్రత్యుత్తర మీయలేదు. పోసెట్టు అట నుండి వెడలిపోయెను. క్లివుపాట్రా మంచముపై బరుండెను. అది సంధ్యాసమయము. రాత్రి యేడుగంటలయినది. నేను సుమారర గంట కాలము నిరీక్షించితిని. క్లివుపాట్రా మేలుకొనియున్నటు లలుకుడేమియు వినిపించుటలేదు. ఇందువలన నాకు సంశయము గలిగినది. మంచముక్రిందనుండి వెలుపలికివచ్చి క్లివుపాట్రాప్రక్కను నిలిచితిని. నెమ్మదిగా పరీక్షించిచూడ శ్వాసలాడుచున్నవి. ఆమె నిద్రించుచున్నదని తలంచితిని. నేను గదినుండి త్విన్నఁగా నోడపైభాగమున కేగితిని. కొంతసేపటి కాయిరువురాంగ్లేయులు పోసెట్టుతోఁ గలిసి క్లివుపాట్రా గదియందుఁ బ్రవేశించుటను గాంచితిని.

వారాగదిలోని కేగిన యనంతరము నేను ద్వారముప్రక్క కేగినిలిచితిని. కొలఁదిగ ద్వారమును దెరచి వారు లోపలఁగావించెడు వినోదమును బరికించుచుంటిని.

మార్లీ యిట్లనెను:—“ఇంకను శ్వాసలాడుచున్నవి. మరణింపలేదు. ఇందువలన నీమె నిపుడేయెత్తుట మంచిదికాదు.”

హార్వీ యిట్లనెను:—“ నీవు పిరికిపందవు. విషపాన మొనర్చిన జీవ మెన్నఁడయిన మేలుకొనునా? నాయొద్దనింకను మఱియొక విషము గలదు.”

ఇట్లని యతఁడు క్లివుపాట్రా నాసికాసమీపమున నొకసీసాను మూఁతనుదీసియుంచెను. సంభవతః ఆసీసాయందు క్లోరోఫార ముండవచ్చును.

అనంతర మిరువురు క్లివుపాట్రా నెత్తుకొని యోడ పైభాగమునకు వెళ్ళిరి. ఆసమయమున నేను ప్రక్క కొదిగి నిలిచియుంటిని. పూర్ణచంద్రుఁ డాకాశమున వికసించుచు నల్దిక్కులఁ 'వెన్నెలఁ బరపుచుండెను.

నా పాత్కు లొనర్చెడి యీ కార్యమునుగాంచి భయపడితిని. అరచి యీదుష్ట కృత్యమును వెల్లడి యొనర్పఁదలంచితిని; కాని యింతలో వారు క్లివుపాట్రాను సముద్రమునఁ బడవైచిరి.

౬

వికలహృదయమైనన్ను ఁడుఁ గు ను టఁ బడను.

(లేడీక్లివుపాట్రా డైరీనుండి యుద్ధృతము)

సముద్రము 10—4—1835

నేనెప్పుడు సముద్రమునఁ బడితినో యప్పుడు నాకుస్మృతిగలిగినది. నలువైపుల నగాధసముద్రము వ్యాపించియున్నది. నే నాగంభీరజలరాశిని దేలి యాడుచుంటిని. స్వప్నమున నేఁగాంచినదెల్ల సత్యమాయెనని తలంచితిని. కొంతసేపటి కనేకమంది సముద్రమున దూకిరి. అందు పేంబ్రోకును ప్రప్రథమమునఁ గాంచితిని. తరువాత పోసట్టుసేవకుని జూచితిని.

నే నాజలరాశియందు వెల్లకిలఁబడి తేలియుంటిని. నేధరించిన వస్త్రములు నన్ను మునుఁగనిచ్చుటలేదు. ఎవరిహృదయమున దివారాత్రములు దుఃఖముయొక్క భీషణజంఝూమారుతము వీచుచుండునో వారు సముద్రమునందలి గంభీరజలమున మునిఁగి సుశాంతిలాభమును బొందుట సుఖకరము కాఁజాలదా! అదికూడ నాభాగ్యమున వ్రాసి

యుండలేదుకాఁబోలు! నాప్రక్కకే తెంచి పేంబ్రోకు నాహస్తమును గైకొనెను. విడిపించుకొన మిగులఁ బ్రయత్నించితిని; కాని కృతకార్యనుగానైతి. పేంబ్రోకు వదనమును వీక్షింప నాయన యేడ్చుచున్నట్లు తెలిసికొంటిని. నను బట్టి తనవైపునకు లాగఁదొడంగెను. కాని యట్లొనర్పఁజాలక పోయెను. ఆసమయమున నావస్త్రములునాసి మిక్కిలి భారమైనవి.

నాప్రతికూలభావమును గాంచి పేంబ్రో కిట్లనెను—"క్లివుపాట్రా! నాకొఱకుఁ గాకున్న నల్బర్టు కిలియముకొఱకైనను నీవు జీవింపఁ గోరవా?"

హా! విధాతా! యిచటనుగూడ వ్యంగ్యమా! నేనేమియు నుత్తర మొసఁగలేదు. అటుపిమ్మట పోసెట్టుసేవకుఁడు సంతరణ మొనర్చుచు నాకడకేతెంచి నను బట్టుకొనెను. అతఁడును పేంబ్రోకును గలిసి నన్ను బోటుపై నెక్కించిరి. తిరుగ మేరియాలుూయిసాను జూడవలయునుగాఁబోలునని తలంచితిని. నావంటి యభాగిని నుదుట మృత్యువుఁ గూడ నుండదుగాఁబోలు!

అటుపిమ్మట లార్డుఎలెనుగూడ బోటుపై నెక్కెను. బోటువేగముగా నోడదరికివచ్చెను. బోటుతోఁగూడ నన్నోడమీఁది కెక్కించిరి. మేరీ పోసెట్టు లిరువురు నన్నెత్తికొని లోనికిఁ దీసికొనిపోయిరి. పేంబ్రోకు ఎలెనులు వెంటనుండిరి. డాక్టరు చార్లెనువచ్చి యౌషధవ్యవస్థ నొనర్చెను. మందుఁద్రాగ నిరాకరించితిని. పోసెట్టనేకవిధములఁ జెప్పి సమ్మతింపఁజేసెను.

పలురకములగు మందులు కాపడములు మొదలగువాని వలననేను కొలఁదిగ స్వస్థతను జెందితిని. మేరీపేంబ్రోకు లిరువురచటనుండి తక్కినవారెల్లరు వెలుపలికివెళ్ళిరి. పేంబ్రోకునాహస్తముఁ గైకొనిమందస్వరమున నిట్లుప్రశ్నించెను:— "నీవేలసముద్రమున దుమికితివి? నాచ

రిత్రనీకు సందేహజనకమయినదా? లేక యేపిశాచబోధనము లయిన నిన్నీపనికిం బురికొల్పినవా?"

పెంబ్రోకు వాక్యములు వినినతోడనే సర్వము విప్పియేలమాట లాడుకొనంగూడదనునూహ పొడమినది. ఎయ్యదికనులారంగాంచితినో దానినిగూర్చి తిరుగనడుగవలసిన యవసరమేమున్నదని వెంటనే తలంచితిని. పెంబ్రోకు మేరియాకు వ్రాసిన పత్రము స్వయముగం గాంచితిని. అదియొకవేళ పోసెట్టునిర్మాణమని తలంచుటకై నను పెంబ్రోకు హస్తలేఖనమును గుర్తించియున్నాను. తనరహస్యములనుదాచి ప్రబోధమొనర్చుటకు పెంబ్రోకీవిధమునం దీయనిమాటలాడుచున్నాండు. ఇందువలన నిట్టిమనుష్యునితో హృదయమును విప్పిమాటలాడుట నవ్వుబాటుకాంగలదు.

నేనిట్లంటిని—"నేను నాయిచ్ఛననుసరించి సముద్రమున దుమికితిని. ఎవరునను బురికొలుపలేదు. జీవించిమీసుఖపథమున కంటకము నగుట మీకామోదమా? మేరియాలూయిసా నేను జీవించియుండ సౌఖ్యవంతురాలు కాంగలదా? ఎన్నఁడుంగాదు. నేనీవిషయ మూహించియే యాత్మహత్య కొఱకీభీషణ కార్యమాచరించితిని. ఇందభ్యంతరముగలిగించుట, లేకజీవించుట నాయైచ్ఛికము."

నావాక్యములు విని పెంబ్రోకు చాలసేపు మౌనమువహించెను. నాచేతిపై వేడియశ్రుబిందువులు రాలినవి. అవితప్పక పెంబ్రోకు చక్షువులనుండి జారియుండవచ్చును. ఇవి యనుతాపజనితములా? లేక స్త్రీలనాకర్షించుటకై పురుషులొనర్చు కౌశలమాత్రమా! హా! నాతోనింత ప్రతారణమా?

నేనేమియు మాటాడక హస్తములాగికొంటిని. పెంబ్రోకు తిరుగ నిట్లనెను:—"మేరియాలూయిసాకై నాయందింత యసమ్మతిని బ్రకటించుచున్నానని యనుచున్నావు. ఇదిసత్యమా! లేకవిలియముతో

నీకు వివాహము కాకపోవుట వలన నాయందసమ్మతిని బ్రకటించుచుంటివా? ఇందేవిషయము సత్యమో తెలిపినయెడల బ్రతీకారము గావింపవచ్చును. ఇందుకొఱకు మరణింపవలసిన పనియేమి?"

పెంబ్రోకునకు నాపైసందేహము గలిగియున్నదని తలంచితిని. ఈ సందేహమును బలపఱచుటయే మంచిది. పెంబ్రోకు హృదయమున నాయెడ నేకొంచెమయిన ప్రేమయున్నచో నవశ్యమాయనతనమనస్సున విషమయాతనమనుభవింపంగలండు. తనపట్టుదల నెరవేర్చుకొనుటకు మేరియా చింతనము పరిత్యాగమొనర్చుటయు సంభవము గావచ్చును. ఆలోచించి యిట్లంటిని:—"విలియము నాకొఱకున్మత్తుండైయుండెను. అతని ప్రేమనేమియు లక్ష్యమొనర్పక నాహృదయము నిన్నాకర్షించినది. నాపొరపాటు నపుడుగ్రహించియుండిన నేనిపు డిట్లుదుఃఖము ననుభవింప నవసరము లేకుండెడిది."

"నీపొరపాటు నీవెఱింగిన మాత్రమున నీకుంగలుగు లాభమేమి?"

"నిను వివాహమాడక విలియమునే వివాహమాడి యుందును."

"ఇందువలననే మనమిరువురము పొరపాటుం గావించితిమని నేననుచున్నాను. దానినిపుడైనను సంశోధన మొనర్చుకొనుట మంచిది."

"అవును. నీవీమాట నిదివఱకనినపుడు దీనిభావము నేనుగ్రహించియుండలేదు. ఉపాయమున్నయెడల నిపుడయినను సంశోధనమొనర్చుకొనుట మంచిదియని తలంచుచున్నాను."

"ఉపాయమున్నది. నీసమ్మతిని బడయకపోవునేమో యనుకారణమున వెల్లడించి యుండలేదు. కానిమ్ము. నీవాందోళనముం జెందకుము. లండను జేరినతోడనే దానిని గూర్చియాలోచింతము."

"ఒక్క మాటనడుగుచున్నాను. నినువిడిచి తిరుగ విలియమును వివాహమాడుటవలన దుఃఖితుండవయ్యెదవా?"

"కాను. ఎన్నఁడుం గాంజాలను."

"ఏల?"

"ఎప్పుడు నీయిచ్ఛానుసారము నను బరిత్యజించితివో యప్పుడు నా దుఃఖమునకుఁ గారణమేముండును? నీవయి నాయధికారము నితరులు బలాత్కారముగ గ్రహింపఁ బ్రయత్నించినచో నవశ్యము దుఃఖితుఁడ నయ్యెదను; కాని యట్లుజరుగుటలేదు. నాహృదయమునం దీమాత్రమైనను బలములేకున్నయెడల నేను పురుషుఁడ నగుట వ్యర్థము."

"నేనంతయు గ్రహించితిని. ఎట్లొనర్చిన నీకు దుఃఖముకలుగఁ జాలదో నేనిపు డట్లొనర్చెదను."

అనంతరము పేంబ్రోకు వెలుపలికి వెడలిపోయెను. ఆయన చక్షువుల నప్పుడును నశ్రువులు జారుచునేయున్నవి. ఈయశ్రుపతనమును తాప జనితమా? కాదు. అట్లుతోఁచుటలేదు.

ఇంతట మేరీవచ్చి నాప్రక్కను గూర్చుండెను. కొలఁదిసేపటికి డాక్టరుచార్లెసుపోసెట్టుతోవచ్చి తిరుగ నాకేదియో మందునొసంగెను.

నేనిట్లాలోచించితిని:—వీరలు బుద్ధిహీనులు. కాకున్న వ్యాధి మానసికమైయుండ నుదరమును మందులతో నింపినఁ బ్రయోజనమేమి?

చాలసేపటికి మేరీయిట్లనెను:—"క్లివుపాట్రా! మీదంపతుల మనోమాలిన్యమునకుఁ గారణమేమి? మేరిగాలూయిసాయే యిందులకుఁ గారణమా, లేక యన్యమా? నేను సర్వమును విప్పి చెప్పుము."

"మేరీ! నీవింకను బాలికవు. నీవీవిషయముల నెఱుఁగవలసిన యావశ్యకతలేదు. ఎఱిఁగియు నీవేమిప్రతీకారమొనర్పఁగలవు."

"ప్రతీకారమొనర్చుట, యొనర్పకపోవుట యన్యవిషయము; కాని తెలిసికొనవలయునని నామనముత్సుకతను జెందుచున్నది. మీరిరువురు నొకరిభావముల నొకరు గ్రహించుటలో పొరపడుచున్నారని నేను తలంచుచున్నాను. వ్యర్థముగ వ్యవహారమెంతవఱకుఁ దెచ్చుకొంటిరో మీరు తలంచుటలేదు. నీవు చెప్పినయెడల మీభ్రమను దూరము

గావించెదను."

"అది నీవలనఁ గాగలదా? మనస్సున నేదయిన యన్యభావము ప్రవేశించినయెడల దానిని బోనాడుట మిక్కిలికష్టము. నీకీవిషయములఁ దెలుపుట వ్యర్థము."

ఈసమయమునలార్డుఎలెన్ డాక్టరుచార్లెసుతోఁగూడనాగదిఁ బ్రవేశించెను."

౭

నేను చేయఁజాలనా?

కృష్ణజీరఘుపంతుకథనము.

ఆపాపాత్ములు క్లివుపాట్రాను సముద్రమునఁ బడవైచినతోడనే నేనరచుచు సముద్రమున దుమికితిని. నావెనుక పేంబ్రోకుగూడ దుమికెను. అతఁడు బహుశః నాయరపులను వినియుండవచ్చును.

అనంతర మొందఱో క్లివుపాట్రాను సంరక్షించుట కీదుకొనుచు వచ్చిరి. భగవత్కృపవలన క్లివుపాట్రా సంరక్షింపఁబడినది. ఓడవయికి వచ్చినతోడనే పోసెట్టు నన్నుక్రిందికిఁ దీసికొనిపోయి యిట్లనెను. "నీవేల ముందుగ క్లివుపాట్రాను సంరక్షించుటకు దుమికితివి?"

"మీరు గ్రహించలేదు. క్లివుపాట్రాను జలమునందుఁ బడవైచిన సమయమున పేంబ్రోకు నౌకోపరిభాగమున నుండియుండెను. బహుశః ఆయన యీకాండనంతయు స్వయముగఁ గాంచియుండవచ్చును. క్లివుపాట్రానుబడవైచి మార్లీహార్వీలు తిరిగివచ్చుచుండ పేంబ్రోకావైపునకుఁ బరుగిడుచుండెను. ఆకారణమున మనము శత్రువులమనిగాని, ఈకాండ మనవలన జరిగినదనికాని, యతఁడు తలంపకుండ నుండవల

యునని నేనట్లొనర్చితిని. ఇట్లాలోచించి యామె యాత్మహత్య నొన ర్చుకొన దుమికినదని వెల్లడికాఁగలందులకు నేనామెను రక్షింపఁబో యితిని. నేనిట్లొనర్పకపోయిన నొకప్పుడు మన యందనుమానము గలుగవచ్చును. అదియెంతయు మంచిదికాదు."

ంచిది. నీవుక్లిష్టపాత్రానేల సంరక్షించితివి? ఆవిషయమున
ాల సందియముకలుగుచున్నది."

గఁ కామె మరణింపదో యంతవఱకామెను జలమున
నవలయునని ప్రథమమున నేనెంచియుంటిని. అపుడు
యుగ నాకాజ్ఞయొసంగెను:—„శీఘ్రముగ నీమెనెత్తి
తీసికొనిపొమ్ము." నేను భయపడి యనుకొన్న కార్య
ప్పఁజాలనైతిని. నేనిందేమయిన దోషము గావించియున్న పదచ్యుతుఁడ నగుటకంగీకరించుచున్నాను. నేనిట్లు ప్రాణములనైన లక్ష్యము చేయక కార్యములొనర్చుచున్నను మీకు నాయందు విశ్వాసము గలుగుటలేదు. ఇందువలన మీతోఁగూడ నీకార్యము నిర్వహింప నేనసమర్థుఁడను. ఒకప్పుడీయవివేకులవలనఁ బ్రాణమునకు ముప్పు రావచ్చును."

„అసంతుష్టుఁడవు గాకుము. హార్వీకిమాత్రము నీపయిని సందియము గలిగినది. నేను సందేహించుటలేదు. నీవు బాగుగ సాహించియే యట్లొనర్చియుందువని తలంచితిని."

„కాదు. అపుడపుడు మీవారల వాక్యములు నాకుఁ గ్రోధమును గలిగించుచున్నవి. ప్రాణములనైనఁ బోఁగొట్టుకొన సంసిద్ధుఁడనై యుండియు మీ విశ్వాసమునకుఁ బాత్రుఁడఁ గాకపోవుచున్నాను."

„మంచిది. ఈమాటలు పోనిమ్ము. మిక్కిలి సావధానుఁడవై యుండుము. మనరహస్యము లితరు లెఱుఁగఁగూడదు.

„మీరు నిశ్చింతులై యుండుఁడు."

ఇటుపిమ్మట నేనును పోసెట్టునుఁగలిసి నౌకోపరిభాగమున కేగితిమి. సమయ మర్ధరాత్రము నతిక్రమించినది. ఓడ సముద్రమధ్యమున నిలిచియున్నదని గ్రహించితిని. రాత్రి మూఁడుగంటలవేళఁ గొలఁది దూరమున భీషణమైన ఫిరంగిశబ్దము వినవచ్చినది. నౌకోపరిభాగమునఁ గుర్చిపైఁ గూర్చుండి కునికిపాట్లఁ బడుచుంటిని. ఫిరంగిధ్వని వినఁగనే భయపడి యొకప్రక్కకేగిచూడ హార్వీ దుర్భిణీయంత్ర సహాయమున నేమియో గాంచుచుండెను. అదిగాంచి వెంటనే తిరిగి వచ్చితిని. నాగదియందుఁ బ్రవేశించితిని. దుర్భిణీయంత్ర మొకటి నాకడ నీప్రయాణమున నుండెను. మహాత్మాశివాజీ సూరత్ విజయయమున దీనిని బడసియుండెను. నాపూర్వు లొకరు శివాజీమహారాజున కత్యంత ప్రియపాత్రులగుటచే నాయన దీని నుపహారముగ నిచ్చియుండెను.

దాని గైకొని నౌకోపరిభాగమున కేతెంచి దుర్భిణీద్వారమునఁ బరిశీలించి చూడసాగితిని. కొలఁదిదూరమున నొకయోడ వచ్చుచున్నట్లు కాంచితిని. అందొక ప్రకాశవంతమయిన దీప మున్నది. అందుండి ఫిరంగిధ్వని తిరుగ వినిపించినది. ఈయోడ యెవరిదో తలంపఁజాలనైతిని. అందుండువారు జలదస్యులా, లేక శత్రువులా?

ఆలసింపక వెంటనే వెడలి పోసెట్టును నిద్ర మేల్కొల్పి యోడ రాకఁ దెల్పితిని. పోసెట్టలి త్వరితముగ నౌకోపరిభాగమునకు వచ్చి హార్వీతో నిట్లనియె:—„ఎవరి దా యోడ!"

„నీ కీవార్త నింతలో నెవరు తెల్పిరి!"

„ఎవరును దెలుపలేదు. నేనే యనుమానమున గ్రహించితిని."

„నీయనుమానము వాస్తవము. మన దళమునకు సంబంధించిన యోడ యొకటి వచ్చుచున్నది. అందు మనదళ మధికముగ నుండును."

„మన దళమునకుఁజెందిన యోడయే యైనచో నిటు వచ్చుట

కభిప్రాయ మేమి?"

"నేను జూచినప్పటినుండియు నది యటునిటుఁ బోవక యెదురుగ నిలిచియున్నది. ఆకారణమున యుద్ధమభిలషించుచున్నదని తలంపవచ్చును."

"యుద్ధమున కార్యసిద్ధి కాఁగలదా?"

"కాఁగలదు. ఈయోడను జయించినచో నవశ్యము కార్యసిద్ధి కాఁగలదు."

"జయింపఁ జాలకున్నచో!—"

"మన కేమియు హానిమాత్రము సంభవముకాదు."

పోసెట్టు హార్వీలవాక్యములు విని నేను శంకితుఁడనై త్వరితముగ నాగది కేగితిని. ఒక కాగితపుముక్కపై నిట్లు వ్రాసితిని. "ఎలెన్! సావధానుఁడవు కమ్ము. శత్రువుల యుద్ధనౌకసమరమునకై సమ్ముఖమున నిలిచియున్నది." దానిని గైకొని యెలెనుగదియొద్దకుఁ బోతిని. ఈసమయమున నావేసమును మార్చుకొని యుంటిని.

లార్డుఎలెను గదిద్వారము మూయఁబడియుండెను. గొళ్ళెము బిగించి యుండకపోవుటచేఁ ద్రోసుడులకు తలుపు కొంచెము జరిగినది. ఎలెనాసమయమున ఘోర నిద్రామగ్నుడై యుండెను. సమ్ముఖమున మహావిపత్తుపస్థితమై యున్నది; కాని యీవార్త యాయన కేమియుఁ దెలియదు. నేను నెమ్మదిగ లేపితిని. లేచినపుడే యాయన యిట్లనెను:—"నీ వెవఁడవు."

"మీ దాసుడను."

"ఏమి కోరుచున్నావు?"

నేను కాగితపుముక్క నాయన హస్తమున నిడి వెలుపలికి వచ్చితిని. తిరుగ నోడ పయిభాగమునకేగ హార్వీ యొక లాంతరును జేబూని వచ్చెడి యోడ కెదురుగ నిలిచి సైగలజేయుచుండెను. ఈసమ

యమున మరల ఫిరంగిధ్వని వినవచ్చినది. శబ్దమతి సమీపముననున్నట్లు వినిపించినది. వెనువెంట మరల ఫిరంగిధ్వని వినిపించినది. హార్వీ మార్లీపోసెట్టులు తమతమ గదులలోని కేమియుఁ దెలియనట్లు వెళ్ళియుండిరి.

వారు వెళ్ళినయనంతరము నేను దుర్భిణితో నోడను జూడ సాగితిని. శత్రువుల యోడసమీపమున కేతెంచుచున్నది. ఈయార్కేడియా యోడయందు యుద్ధసామగ్రులు సిద్ధముగ నున్నవి. ఎనుబది ఫిరంగులు, మూడువందలమంది సైనికులు, ఐదువందల మంది నావికులుఁ గలరు. ఓడకప్తాను పేరు సడర్లెండు. కప్తాను నొక వీరసైనికుఁడు. ఎన్నియో జలయుద్ధముల నితఁడు విజయముఁబొంది యశస్వియుఁ బౌరుషవంతుఁడ ననిపించుకొని యుండెను.

ఈసమయమున మరలఁ బిరంగిధ్వని వినవచ్చినది. ఇప్పుడిఁక నూరకుండుట యుచితము కాదని తలంచితిని. త్వరితముగ కప్తానుగది కేగితిని. నేను వెళ్ళునప్పటి కచ్చట ఎలెన్ గూడనుండియుండెను. వారిరువురు దుర్భిణీద్వారమున సముఖమున నున్న సమరపోతమును గాంచుచుండిరి.

కొంతసేపటికి కప్తానిట్లనెను:—"ప్రభూ! కొలఁదిదూరమున నొక రణపోతము నిల్చియున్నది. నూరుఫిరంగు లందుండ వచ్చునని నాతలంపు. సైనికులు తమతమ స్థానముల నాక్రమించియున్నారు. కొందఱు నిల్చి పరస్పర మాలోచించుచున్నారు. శీఘ్రముగ మనయోడఁ గొల్లగొట్టనలయునని వారు తలంచుచున్నట్లు భావింపవచ్చును. సంభవతః యోడ జలదస్యులదై యుండవచ్చును."

లార్డుఎలెనిట్లనెను;—"మీరెల్లప్పుడు నీమార్గమునఁ దిరుగుచుందురు. జలదస్యుల నౌకలనెన్నఁడయినఁ గాంచితిరా!"

"లేదు. ప్రభూ! ఇదియంతయు నాకుఁ గ్రొత్తదిగనున్నది."

తరువాత కప్తాను బిగులునూదెను. అబిగులు మొదటిధ్వని కొందరువినిరి. కొందఱువినలేదు. రెండవధ్వనిని వినినతోడనే సైనికులందరు నౌకోపరిభాగమునఁ జేరిరి. ఇంతనాయోడయు వచ్చెను. కారణమారయఁగోరి యందఱు నుత్సుకతఁ జూపుచుండిరి. అందఱుఁ జేరినతోడనే కప్తానిట్లనెను:—"జలదస్యుల యోడయొకటి మనయోడను గొల్లగొట్టఁ దలంచుచు సమ్ముఖమున నిల్చియున్నది. అందు సుమారొకనూరు పిరంగులున్నట్లున్నది. ఓడకూడ మనయోడకంటె దృఢమైనది. మనయోడయందు పిరంగులసంఖ్య యెనుబది. నావికసైనికబృందమంతయు నెనిమిదివందలు. ఈయోడయందు విదేశమునఁ బ్రసిద్ధవ్యక్తి లార్డుపేంబ్రోకు, ఆయనధర్మపత్నియు నున్నారని మీరెఱుంగుదురు. లార్డుదంపతుల రక్షణభారము మనహస్తగతమై యున్నది. మహారాజు విలియమ్ ప్రతినిధి లార్డుఎలెనుగూడ నిందుగలఁడు. శత్రుదళము మనలనాక్రమించిన యెడల మీరుప్రాణముల కాశింపక వీరులవలె వీరలరక్షించెదరా? ఈవిషయము తెలుపఁ గోరుచున్నాను."

ఉపస్థితిమండలి సమస్వరమున నిట్లనెను;—"జీవమున్నంతవఱకు వీరిరక్షణము నందెంత మాత్ర మేమరి యుండము."

కప్తాను తిరుగనిట్లనెను:—"మీరీవాక్యమును శపథపూర్వకముగ బలుకుచున్నారా?"

"నిశ్చయముగ"

తిరుగబిగులూదఁ [illegible] నావికులు సైనికులు తమతమ స్థానములఁగాంచిరి. కప్తానోడగతిని మార్పననుజ్ఞనిడెను. కొలఁదికాలమధ్యమున నోడదక్షిణమునుండి తూర్పునకుఁ బోవసాగెను.

మరలపిరంగి ధ్వనివినిపించినది. మాయోడ మఱియు వేగమునఁ బోవుచున్నది. నేనోడపయిభాగమున నిలువఁబడి యీవినోదమును దిలకించుచుంటిని. ఇంతట పోసెట్టువచ్చి నాభుజమునఁ జేయివైచెను.

నేనువెనుద్రిప్పి కాంచ నామె మఱియొక వైపునకు నన్నేగుమని సైగఁజేసెను. నేనువెళ్ళితిని. ఆమెనన్నోడక్రిందిభాగమునకు దీసికొనిపోయెను. అటనన్నిట్లడిగెను. "కప్తానునకు నీయోడసమాచారమును దొలుతనీవేల తెల్పితివి?"

"మీరు తిరుగ నాయవిశ్వాసవచనముల నారంభించుచున్నారు. నేను మొదటినుండియు నౌకోపరిభాగముననిలిచి మనదళము వారియోడకై నిరీక్షించుచున్నాను."

"శత్రువులయోడ వచ్చుచున్నదని కప్తానును, ఎలెనును, సావధానమొనర్చినది నీవేయని మార్లీ యనుచున్నాఁడు. ఇదిసత్యమా?"

"కాదు. ఎన్నడుకాదు. మార్లీ యనుమానమట్లుండ నాయన నను గనులారఁ గాంచియుండెనా?"

ఎట్లయినఁ గానిమ్ము. నేనావాక్యముల విశ్వసింపలేదు. నీవిపుడొకపనిఁ జేయఁగలవా?"

"నేను జేయఁజాలనిదేమి? సదవకాశ ముండవలయును. కార్యమెద్దియో తెల్పుము."

"ఈయోడలరెంటికి యుద్ధమారంభము కాఁగనే పేంబ్రోకు నెట్లయిన హత మొనర్పఁగలవా?"

"సదవకాశమొదవిన నవశ్య మొనర్చెదను. బహుమానమేమి?"

"పదివేల రూప్యములు."

"ప్రస్తుత మెంతచేతఁబడును?"

"కార్యము పూర్ణమయినతోడనే యొక్కసారిగ నంతయు లభించును."

"అయిదువందల రూప్యములయినఁ బ్రస్తుతము చేతఁబడవలయును."

"మంచిది యిచ్చెదను."

ఇట్లని పోసెట్టు, అయిదువందల రూప్యముల నోటొకటి నాకొసంగెను. అటుపిమ్మట మేమిరువురము నోడపయిభాగమున కేగితిమి. శత్రువుల ఫిరంగిగర్జన మారంభమై యొకగుండు వెంటనే మా నావ పైభాగమున బడెను.

౮

మోసము జరిగినది

మా యార్కేడియా యోడ తూర్పువైపునకు మిక్కిలి వేగముగ బోవుచున్నది. వేగముగఁ బోవు కారణము తెలియదు. శత్రువుల యోడ మా యోడ నంటియున్నది. ఎన్ని యోగుండ్లు మా యోడ నంటిపోవుచున్నవి. కొంతసేపటికి దిరుగ బిగులూదఁబడెను. ఈసారి మా యోడ దక్షిణదిక్కునకుఁ బోవసాగెను.

నేను వేగముగ పేంబ్రోకుగదియొద్ద కేగితిని. అచట నాయన లేదు. పిమ్మట క్లియొపాట్రా గదియొద్ద కేగితిని. అట నందఱుఁ గూర్చుండియుండిరి. పోసెట్టుఁగూడ నందున్నది. నేనచటి కేగినకొలఁది సమయమునకు కప్తానువచ్చి పేంబ్రోకుతో నిట్లనెను:—"తాము శీఘ్రముగఁ గ్రిందికేగుఁడు. శత్రువుల గుండ్లిచటను బడవచ్చును."

పేంబ్రోకిట్లనెను:—"మేమును నిదియే యాలోచించుచున్నాము. క్లియొపాట్రా నీసమయమునఁ గ్రిందికిఁ దీసికొనిపోవుట యుత్తమము. ఇపుడిక నేయుపాయమును లేదు."

పోసెట్టిట్లనెను:—"ఇపుడట్లొనర్చుటయే బాగుగనుండును."

డాక్టరుచార్లెస్, పోసెట్, పేంబ్రోక్, మఱియు సెలెన్, మొదలగువారు క్లియొపాట్రాను గ్రిందికిఁ దీసికొనిపోయిరి. హార్వీ మార్లీ

లిద్దరుఁ గొంతదూరమున నిలిచి యీవినోదమును దిలకించుచుండిరి. వారినిగాంచి కప్తాను సురక్షితస్థానమున కేగఁగోరెను. ఇదివిని హార్వీ యిట్లనెను:—"కప్తాన్! ఈ క్షణభంగురమైన జీవనమునకు భయపడుట వ్యర్థము. చావవలసియే యున్న యెడల నిచటనే నిల్చి చచ్చెదము."

ఇదివిని నదర్లాండేమియు మాటాడలేదు. అతఁడచటినుండి మఱియొకచోటున కేగెను. అతఁడేగిన యనంతరము మార్లీ యతనివైపునకుఁ జూచి నవ్వసాగెను. ఒకప్రక్కను నిల్చి నేనీవినోదమును గాంచుచుంటిని. క్లియొపాట్రా పేంబ్రోకులిరువురుఁ గ్రిందికిఁజనుట నాకు మంచిదిగఁ దోచుటలేదు. అతనికి నిలిచియుండ మనసొప్పలేదు. నేను వేగముగఁ గ్రిందఁబ్రవేశించితిని. ఒకగదియందు క్లియొపాట్రా పేంబ్రోకు మేరియును, మఱియొకగదియందు, ఎలెనుచార్లెసులు నుండియుండిరి. పోసెట్టు నపుడచట నేఁగాంచలేదు. వెంటనే యోడపయిభాగమున కువచ్చితిని. అటనొకచో హార్వీ మార్లీ పోసెట్టులేదియో యాలోచించుచు నిలిచియుండుటఁగాంచితిని. నేను రహస్యముగ వారిసంభాషణ మాలింపదొడఁగితిని.

పోసెట్టిట్లనెను:—"ఈ యోడయందు రిచర్డున్నాఁడా?"

"ఉన్నాఁడు. పేంబ్రోకు లండనువచ్చుచున్న సమాచార మాయన తెలిసికొనెను. రోము నందున్నపుడే మాకీసమాచార మాయన పంపెను."

"రిచర్డీ యోడ నాక్రమింపనుద్దేశ్యమేమి?"

"నేను సరిగఁ జెప్పఁజాల. బహుశః శత్రువుల నిటఁబరిమార్పఁదలంపైయుండవచ్చును."

"మీపై నీసమయమున నేకార్యభారముంచియున్నారు?"

"ఏసమయమందైనను, అవకాశము లభించినచో శత్రువును హతమొనర్చుకార్యము మాపైనున్నది."

"నేను నాసేవకునిగూడ నీకార్యమున నియుక్తమొనర్చితిని."

"ఏకార్యమున?"

"యుద్ధమారంభముకాఁగనే పేంబ్రోకును హతమొనర్చుకార్యమున."

"ఈవిషయమున నేనేమియుఁ దెలుపఁజాలను. నాకతనిపై విశ్వాసములేదు. అతని యాచారము మత్యంతసందేహభాజనముగనున్నది. ఇంతియగాక, ఒకవేళ యుద్ధమున మనదళమోడినచో మనలనుగూడఁ బట్టి బంధించుట సంభవముకానచ్చును. ఈయోడయందు మనమపరిచితులము. సందేహముగలిగిన యెడల మనకిట రక్షణములేదు."

"కాదు. నేనతనికిఁ జక్కఁగ బోధించితిని. యుద్ధమున మనకు జయమాసన్నమగుచున్నదని తోఁచినపుడు పేంబ్రోకును హత్యయొనర్చునుగాని యన్యథామాత్రమొనర్పఁడు."

"మంచిది. అట్లే; కాని నాకతనిపై విశ్వాసము గలుగుటలేదు."

"నీవు పొరపడుచున్నావు. ఈమనుష్యుఁడు కప్తానురిచర్డ్సనుయొక్క విశ్వాసపాత్రుఁడగు సేవకుఁడు. ఆకారణమున నతఁడితనిని నాకుఁ దోడ్పడనర్చియున్నాఁడు. కాకున్న నెన్నఁడు నావెంట నితఁనిని బంపఁజాలఁడు. ఇంతవఱకు నాకు తనియందెన్నఁడు నవిశ్వాసము కలుగలేదు."

"సరియే. విశ్వాసియో, అవిశ్వాసియో యతఁడొనర్చుకార్యముల వలనఁ దెలియవలసియున్నది."

"ఈయోడ దక్షిణపువైపునకుఁ బోవుచున్నది కారణమేమియో!"

"కారణమేమియులేదు. సవర్లెండు చతురతతోఁ దప్పించుకొనఁ జూచుచున్నాఁడు."

ఇటుపిమ్మట వారివాక్యముల వినఁజాలకపోతిని. ఇంత నొకగుండు మాయోడపైఁబడినది. ఆయాఘాతమున నొకస్తంభము కూలినది. వెంటనే నేను క్రిందికేగితిని. మార్లీ హార్వీ పోస్టెట్టులుగూడఁ గ్రింది

కేతెంచిరి. పేంబ్రోకు, ఎలెనులిరువురు మిక్కిలివ్యగ్రతనటునిటుఁ దిరుగుచుండిరి. పేంబ్రోకు, ఎలెనుతో నిట్లనెను:—"ఎలెన్! ఇపుడుపాయమేమి? యుద్ధమున మనకపజయము సంప్రాప్తమైన క్లివుపాట్రానెట్లు సంరక్షింపవలయును?"

"మీరింత భయపడెదరేల! మనల నిపుడెదుర్కొన్నది జలదస్యుదళము. యుద్ధమున మనసమ్ముఖమున వారు నిలువఁజాలరు."

"నీవుగ్రహించుటలో పొరపాటొనర్చుచున్నావు. ఇది జలదస్యుదళముగాదు; విలియముదళము. క్లివుపాట్రాను బలాత్కారముగ లాగికొనిపోవుటయే వీరి ముఖ్యోద్దేశ్యము."

"నేనుమాత్రము జలదస్యుదళమేయనియు, విలియముదళముకాదనియు విశ్వసించుచున్నాను."

ఈసమయమున మిక్కిలి వేగముగ బిగ్గఁలూడఁ బడెను. కొలఁది సేపటికి కోడ నిలుపఁబడినది. వెంటనే మాయోడయందలి ఫిరంగులు గర్జింపఁ దొడగినవి. డాక్టరు చార్లెసును క్లివుపాట్రా కడనుండి పేంబ్రోకు ఎలెనులు పైభాగమున కేగిరి.

వారు వెళ్లినతోడనే మార్లీహార్వీలు క్లివుపాట్రాగదిలోని కేగి డాక్టరుచార్లెసుతో నామె యారోగ్యమునుగూర్చి ప్రశ్నించెను. చార్లెసు, ఇట్లు ప్రత్యుత్తర మిచ్చెను:—"మీకు ధన్యవాదములు. ఆమె యారోగ్యము కొలఁదిగఁ జక్కబడినది. మాతో వచ్చుచున్న కారణమున మీకు విపత్తునఁ బడవలసివచ్చుచున్నది."

మార్లీ యిట్లనెను:—జరుగవలసినదాని నెవరు తప్పింపఁగలరు! ఈ విపత్సమయమున మీకే కొంచెమునుయినసేవఁ జేయఁగలిగితిమేని మారాక సార్థకమగునని తలంచుచున్నాము."

ఈసమయమున పయినుండి గంద్రగోళము వినవచ్చుచున్నది. చార్లెసు మార్లీతో నిట్లనెను:—"కొలఁదికాలము మీరు రోగికడఁ

నుండుడు. పయినజరుగు గంద్రగోళముఁ దిలకించి వచ్చెదను."

మార్లీహార్వీలు మౌనమున స్వీకరించి క్లియపాత్రాగదియందలి కుర్చీలపైఁ గూర్చుండిరి. డాక్టరుచార్లెను వెళ్లిన యనంతరము నే నోడపయిభాగమునకు వెళ్లితిని. డాక్టరుచార్లెను పెంబ్రోకు లిరువురు నిలిచి దుర్భిణియంత్రద్వారమున శత్రువులయోడ గతివిధులను గాంచు చుండిరి. ఫిరంగులనుండి వెడలువు ధూమరాశి నలుదిక్కులఁ గ్రమ్మినది.

ఇది గాంచి నేను తిరుగఁ గ్రింది కేగితిని. ఆసమయమున మార్లీ హార్వీలు క్లియపాత్రా గదియందు లేరు. వారినటఁ గాంచకపోవుటచే నాకు సందేహము గలిగినది. వారెచట నుండిరని పోసెట్టు నడిగితిని. ఆమె యిట్లు ప్రత్యుత్తర మొసంగెను:—"మాటలాడకుము. వారు పనియందున్నారు. నీవు సిద్ధముగ నుండుము. నీవును మాతో రావ లసియున్నది."

విస్మితుండనై నే నిట్లడిగితిని:—"నే నెచటికి రావలయును?"

"మే మెచటికిఁబోయిన నచటికి."

"పెంబ్రోకును చంపుభారము నాపై నుంచితిరిగదా!"

"ఆకార్య మిపుడు స్థగిత మొనర్పుము. నీ విపుడు ద్దాని నొన ర్పఁజాలవు."

"మీయాజ్ఞానుసార మాచరించెద."

ఇంతట పోసెట్టు క్లియపాత్రాగదిలోని కేగెను. మార్లీహార్వీలు తిరిగి వచ్చుచుండిరి. నన్నచటఁగాంచి వారు కొంచెము రుష్టులైరని తలంచితిని. హార్వీ నను బిల్చి కఠినస్వరమున నిట్లనెను:—"మే మంత యుఁ గాంచుచున్నాము. నీవు పెంబ్రోకుదళమున పత్తేదారుఁడవు. అంగీకరింపవేని నీప్రాణము నీగుండులోఁ దీసివైచెదను."

ఇట్లని సత్యముగ నతఁడు పిస్తోలును బయటికిఁ దీసెను. ఇది గాంచి

నేను నవ్వుచుఁ గొంచెము వెనుకకుఁ దగ్గి యిట్లంటిని:—"శివశివా! ఈశ్వరుఁడెఱుఁగును. నే నెవరియుప్పు దినుచున్నానో వారి కెన్నఁడు హానిఁ దలంపను.

"తిరుగ నసత్యమా? మరణ మాసన్న మయినపుడును సత్యమును బలుకవుగా!"

"ధర్మమునకు జయము. నే నెన్నఁ డసత్య మాడను. కప్తాను రిచర్డ్సనుయొక్క విశ్వాసపాత్రుఁడనగు సేవకుడను. నాసోదరుఁడు కరీమువారియొద్ద సేవకుఁడై యున్నాఁడు. మే మిరువుర మాయన విశ్వాసమున కధికపాత్రులము. హిందూదేశమునఁ బ్రప్రథమమున నాయనకు మేమే పరిచయుల మయితిమి."

"నీవు రిచర్డ్సను మనుష్యుఁడ వైనయెడల క్లియపాత్రానేల మునుఁ గకుండఁ గాపాడితివి? శత్రువులయోడను గూర్చి కప్తానునకేల తోఁచు తఁ దెల్పితివి! మేము నీచర్యల గ్రహించుటలేదని తలంచుచుంటివి కాఁ బోలు! నీచర్యలనంతను గాంచుచునే యుంటిమి."

"మంచిమాట. మీకంతయుఁ దెలిసినపుడు నను విడిచివేయుట యుత్తమము. నేనిపుడు కప్తాను రిచర్డ్సనును గలిసెదను. క్లియపాత్రా ను సముద్రమునఁ బడవైచి మీరొక గొప్పతప్పును గావించియున్నారు. క్లోరోఫారముసీసాను వాసనజూపకయే యాపని జేసియున్నచో నిప్ప టికి మనమందఱ మీలోకమును విడిచియుండెడివారము. క్లియపాత్రా ను సంరక్షింప నేగకయున్న మీకు నాపై సందేహమేలకలుగును? కాని వాస్తవమున నేనామె సంరక్షణమున కేగియుండలేదు. ఆమెను నీటముంప నేగితిని. అంతటి నమయమున నాకార్యమునకు విఘ్నము గలిగినది. ఎలెనుతో నేనెన్నడు నేమియుఁ దెలుపలేదు. వ్యర్థముగ నన్ను సందేహించుచున్నారు. మీకు నేనుండుట యిష్టములేకున్నచో లేడీ పోసెట్టువలన నాకీయవలసినజీతము నిప్పింపుఁడు వెడలిపోయెదను."

"పేంబ్రోకును హత్యఁ గావింతువని నీవు పోసెట్టుకడ నైదువందల రూప్యముల గ్రహింపలేదా?"

"అందేమి చెడుగున్నది? మీరే కార్యమున నింత వ్యస్తులైయున్నారో నేనాకార్యమును బూర్ణ మొనరించిన నైదువందల రూప్యముల బహుమానమొక గొప్పయా!"

"నీవాకార్యము చేయవలదు. నీవు నీమంచి నాశించితివేని, ఆయైదువందల నిపుడిచ్చివేయుము."

"కప్తాను రిచర్డ్సను దయవలన నేనారూప్యములఁ బడసితిని. కార్యమునుగూర్చియే చింతించుచున్నాను గాని రూప్యములకొఱకుఁగాదు. ఇదిగో కైకొనుఁ డైదువందలును."

ఇట్లని నేను నోటును వారిముందరఁ బాఱవైచితిని. అతఁడు పిస్తోలును నావంకఁ జూపుచు నోటును దీసికొనెను. ఇంత నచటికి పోసెట్టు వచ్చెను. ఏక్ప్పమొగమున నామె కిట్లంటిని—"మీవారు నాపై సందేహమును గలిగియున్నారు. నాకార్యములు నీకసమ్మతములయిన యెడల నాజ్ఞయిండు. నేనిపుడే నాయజమానియగు కప్తానురిచర్డ్సనుతోఁ గలియఁగలను."

కించిత్క్రుద్ధయై పోసెట్టిట్లనెను—"ఏమి యట్లో సర్వవలయును! ఎవరు నినుగూర్చి సంశయించినది."

"నను జంపుటకై హార్వీయిపుడు పిస్తోలును దీసియున్నాఁడు. మీరు నాకొసంగిన యైదువందల రూప్యములనోటును గైకొనెను. నేను పేంబ్రోకు దళము వాఁడనని వారి విశ్వాసము."

ఇదివిని హార్వీపై కుపితయై పోసెట్టిట్లనెను—"నీవారంభమునుండియు నాసేవకునిపై సందేహపడుచున్నావు. శత్రుదళ సంబంధీయుని నావెంటఁ బంపునంతటి బుద్ధిహీనుఁడు కప్తాను రిచర్డ్సను మాత్రము కాడని తలంపుము. నేనెన్నఁ డితనినిగూర్చి సందేహింపలేదు. నీవా

రూప్యములనేల కైకొంటివి? వెంటనే యతని కొసంగుము."

పోసెట్టువాక్యములవిని హార్వీ సంకుచితుఁడై యామెను క్షమింపఁ గోరుచు నిట్లనెను—"నేను వ్యర్థముగ నితనిపై సందేహపడితిని. నీవేమియు ననుకొనకుము. ఇతఁడు విశ్వాసపాత్రుఁ డగుటకేసందియము లేదు."

ఇట్లని యతఁడు నాకుఁ బదిరూప్యముల నొసంగుచు "నేను నిను బరీక్షించితిని. నీవందుత్తీర్ణుఁడవైతివి. కావున నీకీరూప్యముల నీనాము నిచ్చితిని."

నేనిట్లంటిని—"మీరు నను విశ్వసించుట పరమసౌభాగ్యము. రూపాయలు నాకావశ్యకములేదు."

"నేను సంతసమున నొసంగు బహుమానమును స్వీకరించుట కేమియు నాతంక ముండబోదు."

పోసెట్టిట్లనెను—"అయిదువందలఁ దీసికొని పదిరూపాయల నొసంగుట మంచిదికాదు. విశ్వసించినచో నంతయు నొసంగుఁడు."

ఇట్లని నిస్సందేహముగ నతఁ డైదువందల రూప్యముల నోటును నాకొసగెను. నేను నవ్వుచు దానిని దీసికొంటిని. వీరిని చక్కఁగ మోసమొనర్చితినని మనస్సున సంతసించితిని. పోసెట్టు క్లిపుపాట్రి యొద్దకు వెడలిపోయెను. అనంతరము మార్క్లి నాతో నిట్లనెను—"నేడు నున మీయోడను విడిచిపోయెదము. నీవు మమ్మనుసరింప నేమయిన నాక్షేపణముకలదా!"

"అవశ్యము మిమ్మనుసరించెదను."

"పోవుటకుఁ బూర్వమొక కార్యము గావింపవలసియున్నది."

"ఆకార్యమేమి?"

"తిరుగఁ దెల్పెదను. ఈబహుమాన మెందులకు లభించినదో యింతలో మరచితివా!"

ఇట్లని యతడన్యత్ర వెడలిపోయెను. నేడు వీరేదియో యొకకార్యము తప్పక యొనర్చెదరు. నేనిప్పటినుండియుఁ బ్రస్తుతుఁడను గావలసియున్నది. అధికముగ గంద్రగోళ మారంభమయిన నేడే వీరినిబట్టి బంధించెదను. ఇఁక నధికప్రశ్రయ మొసంగుట మంచిదికాదు. ఇట్లనుకొనుచు నౌకోపరిభాగమున కేగితిని.

౬

బోటు వేగమునఁ బోవుచున్నది.

రెండుయోడలమధ్య యుద్ధ మతితీవ్రముగ సాగినది. క్షతగాత్రులయిన సైనికులెందఱో కప్తాన్‌గదియందుఁ బడియుండిరి. డాక్టరుచార్లెసువారికి చికిత్సఁ జేయుచుండెను. ఎలెన్, పేంబ్రోకు, మేరీలచటనిలిచి చూచుచుండిరి. మేరీసాహసము నాకాశ్చర్యమును గలిగించినది.

ఓడయందన్నిటికంటె పొడవయిన తెరచాపకంబమొకటి పిరంగిగుండుతాకి విరిగిపోయినది. ఆకంబము విఱుగుటచే నావికులనేకులు చనిపోయిరి. కొంతకాలానంతరము కప్తాను తనగదికేగి యటనున్నవారితో నేమియోయాలోచించుచుండెను. ఆసమయమున నందఱివదనముల యందుదాసముగనుపట్టుచుండెను.

ఎలెన్ మేరీని బిలిచి క్లివుపాత్రాకడకేగుమని చెప్పెను. కాని మేరీ యెలెనును విడిచియుండఁదలంచుటలేదు. ఆమె యిట్లనెను:—"పిరంగుల సముఖమున నీవు నిలిచియుండఁ గ్రిందికేగి నేను రక్షణముఁ గావించుకొనవలయునా? అట్లెన్నఁడును గాఁజాలదు. క్లివుపాత్రాకడ నాయిరువురు పాదిరీలు పోసెట్టుతోనున్నారు. సురక్షితస్థానమున నుండుటచే నామెనుగూర్చి చింతింపవలసిన యావశ్యకతలేదు."

ఎలెనిట్లనెను:—"నీవుబాలికవు. పిరంగిసముఖముననుండియు నారక్షణము నేకోనర్చుకొనఁగలను; కాని నీవట్లొనర్చుకొనఁజాలవు. పేంబ్రోకుఁగూడ నిను గ్రిందికిఁ బోఁగోరుచున్నాఁడు."

"ఎలెన్! నీవిట్టిభీరుఁడవెప్పుడైతివి? గుండ్లకు నీవు భయపడిన భయపడుము. ఇతరులనేల భయపెట్టెదవు?

ఈవాక్యము పూర్తిగాకపూర్వమొక యగ్నిగోళము మేరీపాదముల నంటిపోయి దూరమునఁబడెను. వెంటనే మూర్ఛితయై మేరీ పడిపోయెను. పేంబ్రోకు సదర్లెండుమున్నగువారు వేగమునవచ్చి యామెను గూర్చుండబెట్టిరి. ఎలెన్ నీళ్ళను, మంచుగడ్డను దెమ్మని నాకాజ్ఞయిడెను. నేను వేగముగఁబోయి యాపదార్థములఁ గైకొని తిరిగివచ్చితిని. డాక్టరు పరీక్షించి గాయము సామాన్యమయినదని తెలిపెను. మందులఁ ద్రాగించుచుండిరి. ఈవార్త క్లివుపాత్రాకెవ్వరుఁ దెలుపలేదు.

మధ్యాహ్నసమయమున రెండుగంటలు యుద్ధమాపఁబడెను. ఓడలు రెంటియందు శ్వేతపతాకము లెగురఁదొడఁగినవి. ఆర్కేడియా యోడకుఁ గలిగిన నష్టమునుగాంచి మఱికొంతకాల మిట్లు యుద్ధము నడిచెనేని యపజయ మనివార్యమని యందఱుఁ దలంచిరి.

అటనుండి క్లివుపాత్రా గదివైపునకుఁబోతిని. వెలుపల పేంబ్రోకు పోసెట్టు నిట్లనుచుండెను:—"క్లివుపాత్రా యెట్లున్నది?"

"ఇప్పుడు బాగుగనున్నది. ఆమె యెల్లప్పుడు మిమ్మునుగూర్చియు యుద్ధమునుగూర్చియుఁ బ్రశ్నించుచున్నది."

"మంచిది. జలదస్యుల యోడ యొకటి మనయోడ నాక్రమించినదనియు నందువలన మన కేమియు హాని సంభవింపదు. కావున విశేషభయమున కవకాశ ముండదనియు నీ వామెకు దెలుపుము."

"చిత్తము. నే నీసమాచారముఁ దెలిపెదను. మీరు క్లివుపాత్రావిషయమున నిశ్చింతులై యుండుఁడు."

పేంబ్రోకు వెడలిపోయెను. ఎలెను మేరీనిగూర్చి వ్యస్తుఁడై యుండెను. సుమారు మూఁడుగంటలకు మరల బిగులూదఁబడినది. వెంటనే ఫిరంగిగర్జన మారంభమైనది. ఉభయదళములఁ దిరుగ సమర మారంభమయినది.

సంధ్యాసమయమున పేంబ్రోకు నడరెండ్లున కిట్లనియెను:—దుర్భిణీయంత్రసహాయమున నల్బర్టు విలియముగూడ నాయోడయం దున్నట్లు కాంచుచున్నాను.''

"కాదు. మీరు సరిగ గుర్తింపలేదు. నే నాయనను జక్కఁగ నెఱుఁగుదును. అట్టి మనుష్యు నింతవఱకు నే నాయోడయందుఁ గాంచియుండలేదు."

నేను సరిగఁ జూచితిని. ఇది జలదస్యుల యోడకాదు. తప్పక యల్బర్టు విలియమున కీయోడ సంబంధించియుండును. జలదస్యులే యైన నిర్భయముగ నిట్లు సమర మొనర్పఁజాలరు."

పేంబ్రోకు క్రిందికి వెళ్ళెను. సంధ్యాసమయమున నొక చిన్నిబోటు దూరమున నగపడినది. దుర్భిణిసహాయమునఁజూడ నందయిదారుగురు తాంగ్లేయులు నిలిచియుండిరి. ఆబోటు మాయోడవెనుకకు వచ్చుచున్నది.

సంధ్యాంధకారమునఁ జక్కఁగ వారిని జూడఁజాలకపోతిని. నే నోడయందొక కోణమున నిల్చితిని. అచట మార్లీ లాంతరును దీసికొని వారికి సైగలు జేయుచుండెను. నా కంతయు నగమ్యగోచర మైనది. వేగముగ బోటు మాయోడసమీపమున కేతెంచినది. నెమ్మదిగ మార్లీవెనుకకువెళ్ళి భుజమునఁ జేయిడితిని. మార్లీ ననుగాంచి నవ్వుచు నిట్లనెను:—"సిద్ధముగ నుండుము. సమయ మాసన్నమయినది. ఇటుఁ గాంచుము. మనదళము వా రేతెంచియున్నారు."

నే నిట్లంటిని:—"సర్వముఁ గాంచితిని. నే నేమిచేయవలయునో

తెలుపుఁడు.''

"నీవు వేగముగఁబోయి పోస్టెట్టున కీవార్త దెలిపి హార్వీ నిచటికి ద్వరితముగఁ బంపుము. జాగ్రత, ఎవరికిఁ దెలియగూడ దీ రహస్యము.''

నే నేమియు మారుమాటాడక త్వరితముగఁ గ్రిందికి బోయితిని. పోస్టెట్టును దూరముగఁ బిలిచి యంతయు విశదపఱచితిని.

పోస్టెట్టిట్లనెను:—"నీవు హార్వీని దీసికొనిపొమ్ము. నేను శీఘ్రముగ వచ్చెదను."

హార్వీ నాతో వచ్చుసమయమున పేంబ్రోకు మెట్లప్రక్క మము నిలిపి హార్వీతో నిట్లనెను:—"మీరు క్లిపుపాట్రా గదియందుంటిరా? ఇపుడామె యెట్లున్నది?''

హార్వీ యిట్లనెను:—"లేడీక్లిపుపాట్రా యిపుడు నిద్రించుచున్నది. మీ కేమియుఁ జింతవలదు. నేనొకసారి పయిభాగమున జరుగువినోదమును దిలకింపనేగుచున్నాను.''

పేంబ్రోకు మారుపలుకలేదు. హార్వీయు నేనును మార్లీయొద్దకు వచ్చితిమి. అప్పటి కయిదుగురు బలవంతులగు నావికులు మాయోడపై కెక్కియుండిరి. పెద్దపెద్ద కంబళ్ళను గప్పుకొని వారందఱు నోడయందొకమూల డాగిరి.

మార్లీ యిట్లనెను:—"హార్వీ! రిచర్డుఆజ్ఞనుసారము పేంబ్రోకును హత్యయొనర్పవలయును. కాకున్న క్లిపుపాట్రాను జీవముతోఁ దీసికొనిపోవలయును."

"పేంబ్రోకును హత్యయొనర్చుటెప్పు డసహజము. హత్యయొనర్చి మనము తప్పించుకొనఁజాలము. పట్టువడితిమేని ప్రాణములఁ ద్యజింపక తీరదు. క్లిపుపాట్రాను దీసికొనిపోవుటయే యుక్తియుక్తము."

"మంచిది. అట్లేయొనర్పుఁడు. ఇపుడిఁక సమయము లేదు. ఆయోడ

యందాగ్నేయచూర్ణము (తుపాకిమందు) పూర్తికావచ్చినది. సమరమొకగంటకాలముజరుగుటకు వలయునాగ్నేయ చూర్ణమందున్నది. ఈమధ్య మనపని నెరవేరవలయును."

"మంచిది. మీరు నావెంటరండు—క్లివుపాత్రా నిద్రించుచున్నది. ఇపు డామెను దీసికొనిపోవుట సువిధాజనకము.

మార్లీహార్వీ నేనునుగలిసి క్రిందికేగితిమి. క్లివుపాత్రా నిద్రించుచున్నది. మార్లి క్లోరోఫారము సీసాను క్లివుపాత్రా నాశికాగ్రమున నుంచెను. అనంతర మామెనెత్తుకొని బయలుదేరిరి. ఈరహస్యప్రకాశమునర్చి వీరల కుచితఫలమును బొందింపజేయుటకిది యుపయుక్తసమయమని తలంచితిని—అందువలన నాపనిపూర్తికాదు. కావున వీరికిఁ దోడ్పడుట యుచితము. పోసెట్టును వెంటఁదీసికొని హార్వీ మఱియొకమెట్లవరసపై క్లివుపాత్రాను నౌకోపరిభాగమునకుఁ గొనిపోయెను. నేనును మార్లీయునుఁగలిసి సమ్ముఖముననున్న మెట్లపైఁ బైకేగుచుండ పేంబ్రోకు తిరుగనిట్లు ప్రశ్నించెను. "పోసెట్టు క్లివుపాత్రాకడనున్నదా!"

మార్లీ యిట్లనెను:—"ప్రభూ! తాము చింతింపకుఁడు: మేము ప్రభ్వీసేవయందు నిమగ్నులమైయున్నాము."

అచటికిఁజేరిచూడ క్లివుపాత్రా ఆబోటున దింపఁబడియున్నది. తరువాత పోసెట్టు మార్లీ లిర్వురు నందుఁబ్రవేశించిరి. తుదకు నేనును జేరితిని. బోటు బాణవేగమునఁ బోవుచున్నది. ఈసమయమున నార్కేడియాయోడయందు ఫిరంగులతిభయకరముగ గర్జించుచున్నవి.

౧౦

మానవచరిత్రగ్రహణమసహజము

(లార్డుఎలెన్ కథనము)

మేరీ గోళాఘాతమున మూర్ఛితయై పడియుండెను. ఆఘాతము సామాన్యము; కాని భీషణజ్వరము భయకారణ మగుచున్నది. నేఁడంతయు సమరము జరుగుచునే యున్నది. దస్యులే యైనచో కొల్లగొట్టుటకింత యాడంబర మెప్పుడును జేయజాలరు. అల్బర్టు విలియము నీయోడయందుఁ గాంచితినని పేంబ్రోకు చెప్పుచున్నాఁడు. అవశ్య మీయోడయందు శత్రుబల ముండియుండవచ్చునని నాకును సందేహము గల్గుచున్నది.

సంధ్యాసమయమున క్లివుపాత్రా యొకవిధముగ నారోగ్యయై యున్నదని పేంబ్రోకువలన వింటిని. పోసెట్టు మఱి యాయిరువురు పాదిరీలు, ఆమె సేవయం దెల్లపుడు నిమగ్నులై యున్నారు. ఈపాదిరీ వేషధారులగు నాంగ్లేయు లిరువురు నెవరు? వారిని గాంచినతోడనే నాకు సంశయము జనించుచున్నది. విశేషదృష్టి నుంచియుఁగూడ నింతవఱకు వా రెవరయినదియుఁ దెలిసికొనఁజాలనైతి. పోసెట్టు సేవకుని నిదివఱకు సంశయించుచుండెడివాఁడను; కాని నేఁటి యంతిమరాత్రమున నతఁడేల నన్ను మేల్కొల్పవలయును? శత్రువ్యూహ మతఁడు చక్కఁగ నెఱిఁగినవాఁడని తలంపవచ్చును.

కొంతసేపటికి పేంబ్రోకు డాక్టరుచార్లెసుతోఁగూడ వచ్చెను. చార్లెసు తిరుగ మేరీకి మందు నొసంగెను. పేంబ్రోకుముఖము మిక్కిలి యుదాసముగ నున్నది. మేరీ ప్రక్కను గూర్చుండి యామెశిరము హస్తమున నిమురుచుండెను. నే నాయనతో నిట్లంటిని:—"మీరు

క్లివుపాట్రాకడ కేగుఁడు. నేను మేరీని జూచుచుందును. ముక్కుమొగ మెఱుఁగనివారలపై నామెను విడుచుట మంచిది కాదు."

పేంబ్రోకిట్లనెను:—"నాగాక కామె మిక్కిలి యసమ్మతిని వెలిబుచ్చుచున్నది. ఇందువలన నా కామెకడ కేగుటకు సాహసము గలుగుటలేదు. మార్లీ పోసెట్టుల నెల్లపుడు నామెస్థితినిగూర్చి ప్రశ్నించుచున్నాను."

ఈసమయమున కప్తాను సదరెండు క్రిందికి వచ్చెను. రాత్రి తొమ్మిదిగంట లైనది. కప్తాను నాతో నిట్లనెను:—"శత్రునౌక సమరమును ముగించి పడమటివైపునకుఁ బారిపోవుచున్నది. నేను దానిని వెంబడింపలేదు. మనయోడయం దాగ్నేయచూర్ణము సర్వము సమాప్తము. గుండ్లు నిండుకొనినవి."

పేంబ్రోకిట్లనెను;—"సత్యముగ వెన్నిచ్చెనా?"

"నేను సత్యము పలుకుచున్నాను. శత్రువులు వెనుజూపిరి."

"వారింత త్వరితముగఁ బాఱిపోవుటకుఁగల కారణ మేమి?"

"బహుశః వారిమందు—గుండ్లు సమాప్తమై యుండవచ్చును."

"పిమ్మట పేంబ్రోకు సదర్లెండు లిర్వురుఁ బైకేగిరి. డాక్టరుచార్లెను క్లివుపాట్రానుజూడ గ్రింది కేగెను.

కొలఁదిసేపటి కుద్విగ్నుఁడై చార్లెను తిరుగవచ్చి నాతో నిట్లనెను:—"ప్రభూ! క్లివుపాట్రా, పోసెట్టు మఱియెవ్వరుఁగూడ నచట లేరు. తా మొకసారి శీఘ్రముగ నటురండు."

భయవిస్మయముల నాహృదయ మవసన్నమై పోయినది. మేరీ నిద్రించుచున్నది. నే నామెనొంటరిగ విడిచి క్లివుపాట్రా గదికేగితిని. అట నెవ్వరులేరు. క్రిందిగదు లన్నియు వెదకితిని—ఎవ్వరు గన్పట్టరు. కారణ మేమి? వీరు క్లివుపాట్రాను దీసికొని పారిపోయియుందురా! చార్లెనును వెళ్ళి పేంబ్రోకు సందర్లెండులను బిలువఁగోరితిని.

శీఘ్రముగ మువ్వురుఁ గ్రిందికివచ్చిరి. ఈవార్త విని వారధికవ్యాకులులైరి. చార్లెనును మేరీయొద్దకుఁ బంపి క్రిందను, పైనవంతయు వెదకితిమి. ఎచ్చటనెవ్వరుఁ గన్పట్టరు. ఓడయందొక కోణమున త్రాడు బంధింపఁ బడియుండుటను గాంచితిమి. దీనినెవరో నావికుఁడు బంధించియుండ వచ్చునని కప్తాను తలంచెను. నావికులనందఱిని బిలిచియడుగ నెవ్వరును దామొనర్చి నట్లంగీకరింప లేదు.

నాకుసందేహము గలిగినది—ఈమార్గముననే వారు క్లివుపాట్రానుదీసికొనిపోయి యుండవచ్చును. పోసెట్టుసేవకుఁడు గూడ నిపుడదృశ్యుఁడు. ఎన్నిదినములనుండియో నాకుఁ గలసందేహము నేఁడుసత్యమయినదా!

పేంబ్రోకిట్లనెను:—"క్లివుపాట్రా తన యిచ్ఛానుసార మల్బర్టునొద్ద కేగియుండవచ్చును." అల్బర్టునుగూడ నేనాయోడయందుఁగాంచితినని యాయన యనుచున్నాఁడు. శత్రువులయోడను వెంటనంటుమని నేనుకప్తానుతో నంటిని. కాని పేంబ్రోకు శుష్కవదనుఁడై యట్లొప్ప సమ్మతింపలేదు.

పోసెట్టే క్లివుపాట్రాను దీసికొనిపోయెనని మేమందఱముఁ జక్కఁగ గ్రహించితిమి. మార్లీ, హార్వీ, పోసెట్, ఆమెసేవకుఁడు—వీరందఱిపైనను నాకు మొదటినుండియు సందేహమే. నేఁడాసందేహము సత్యమయినది. ఈఘటనమున పేంబ్రోకు కొంచెమైనను విచలితుఁడుగాలేదు. కాని నాకుదుఃఖమాగలేదు. సదర్లెండు మిక్కిలి చింతితుఁడయ్యెను; చార్లెనువ్యాకులుఁడై కూర్చుండెను.

పేంబ్రోకునను సంబోధించి యిట్లనెను:—"మీరు మేరీయొద్ద కేగుఁడు, ఆమెయొంటరిగ నున్నది. నాకొఱకు మీరుచింతింపవలదు. నేనిపుడు పరమసంతసమున నురిననుభవించుటకుఁగూడ సిద్ధముగ నున్నాను. హత్యానిరూపణమునకై శత్రువులిఁక విశేషయోజన మొనర్పఁ

బనిలేదు. నేనుస్వయముగ నపరాధమును స్వీకరింతును."

నేను పేంబ్రోకు వాక్యములను విని చకితుఁడనైతిని. ఇదియేమిసర్వము సత్యమా? మానవచరిత్రము సహజముగఁ దెలిసికొనఁ జాలము. పరమధార్మికుఁడు, న్యాయవంతుఁడునని నేనెవనిఁ దలంచుచుంటినో యాయన నేడుస్వయముగ హత్యాపరాధ స్వీకారమొనర్చుచున్నాఁడు. నేనీకనటనుండఁ జాలక మేరీ యొద్దకు వెళ్ళితిని.

౧౧

వి లి య ము శ త్రు వా; లే క మి త్ర మా?

(కృష్ణజీరఘుపంతు కధనము.)

కొంతసేపటి కాబోటు శత్రునౌకాసమ్ముఖమున కేగినిలిచినది. యుద్ధమాకస్మికముగ ముగింపఁబడినది. బోటునిల్చినతోడనే నావికులుపైనుండి మెట్లనమర్చిరి. వారిసహాయమున మేమోడపై కెక్కితిమి. క్లివుపాత్రాస్మృతి విహీనయై యుండుటచే పోసెట్టు నేనునుగలిసి యామెను సావధానమున నోడపై కెక్కించితిమి.

క్లివుపాత్రా యోడయందుఁ బ్రవేశించినతోడనే నావికులానందసూచకధ్వానములఁ గావించిరి. ప్రప్రథమున బలిష్టకాయుఁడగు నొక భీమణశ్వేతమూర్తి పోసెట్టుకరస్పర్శనముఁ గావించెను. ఓడయందలి వారందఱాతని నధికసమ్మాన సమాదరములఁ జూచుచుండుట గ్రహించితిని. పోసెట్టాయనకు నాపరిచయముఁ గావించెను. ప్రత్యుత్తరమున నాయన యిట్లనెను:—"ఇతనికి మంచిపురస్కృతిఁ గావించెదము."

క్లివుపాత్రా నొకసుందరమయిన గదియందుంచిరి. పోసెట్టును, నన్నును నామెసేవకై నియుక్తమొనరించిరి. అపుడిట్లాలోచించితిని,

ఈసమయమున శత్రుగృహముఁ బ్రవేశించియున్నాను. మిక్కిలి సావధానుఁడనై యుండుట యుచితము. వీరికి నాపై నేకొంచెమైన నవిశ్వాసముగలిగిన నాప్రాణముఁ దీయుటనిక్కము.

నాయొద్ద ప్రాణ రక్షణమునకుఁ గేవలమొక పిస్తోలుమాత్రము కలదు. అన్యమేమియు లేదు. వీరితోనిచటికి వచ్చుట బుద్ధిమంతుని లక్షణముగాదని మధ్యమధ్యఁ దోఁచుచున్నది. క్లివుపాత్రానిటకు దేనిచ్చుట నాకుమంచిదికాదు. ఇచటనున్న వారందఱేక భావమున క్లివుపాత్రాపైనేదయిన నత్యాచారము గావింపఁదలంచిన నేకాకినగు నేనేవిధమున నాతంకపఱుపఁ గలను? ఇంకొకపక్షమున నేనీదళమునఁ బ్రవేశింపకుండ పేంబ్రోకు నెట్లుకాపాడుదును? వీరిదళమర్మముల గ్రహింపకుండ హత్యాపరాధ విచారణమున నాయనకెట్లు తోడ్పడఁగలను?

పగలు తొమ్మిదిగంటలకు క్లివుపాత్రాకు క్రమముగ స్మృతికలుగఁ జొచ్చెను. సమ్ముఖమున పోసెట్టునుగాంచి యామెయిట్లనెను—"సమర సమాచారమేమి?"

పోసెట్టు నవ్వుచు నిట్లనెను—"ప్రభ్వీ! నీవు నిద్రింపుము. యుద్ధమాగినది. పేంబ్రోకు హతుఁడయ్యెను."

క్లివుపాత్రా చకితయై పక్కపై లేచికూర్చుండి నల్దిక్కులఁ జూడసాగెను. తిరుగ పోసెట్టు నిట్లడిగెను. "నాతోఁ బరిహాసమా! సత్యముఁ దెలుపుము. పేంబ్రోకు సురక్షితుఁడేనా?"

"నోటికివచ్చినట్లెల్ల ప్రేలకుము. ఇచట నీవు నాసమానవు కావు. ఇది రిచర్డునోడ. నీయధికార మిచట నేమియుసాగదు. దాసివలె నీవిటఁ గడుపవలయును."

క్లివుపాత్రా తిరుగఁ బండుకొనెను. నేను పోసెట్టును వెలుపలికిఁ బిలిచి యిట్లంటిని—"ఇపుడు క్లివుపాత్రా నిట్లనఁ గాడిగాదు. ఇందువలన నీమె నిరాశురాలై మరణింపవచ్చును."

«మరణింపనిమ్ము. ఎవరిని జంపుటకొఱ కింత యాడంబరముం గావించుచుంటిమో యామె తనంతం దాఁజచ్చిన మన మొక పాపమంటకుండ రక్షింపఁబడుదుము."

నేనామెతో నింకేమియు ననఁజాలనైతి. పోసెట్టెద్దియో యొకకార్యమున కన్యత్ర వెడలిపోయెను. నేను క్లీవుపాట్రా సమీపమునఁ గూర్చుంటిని. చాలసేపటివఱ కామె కదలకుండఁ బడియుండెను. నేను భయపడితిని. ప్రక్కకేగి నాడిని బరీక్షించి యామె మూర్ఛితఁగా గ్రహించితిని. గదిసమ్ముఖమునఁ గల జలయంత్రమునుండి జలమును దెచ్చి యామె ముఖమునఁ జిలుక నారంభించితిని. కాని యేవిధమునఁగూడ నామె విస్మృతిరాహిత్యమును జెందలేదు. పోసెట్టువచ్చెను. ఆయనతో నీవిషయమును దెలిపితిని. విని యేమియు నాతురతను జూపక యటనుండి వెడలిపోయెను. పోవుచు నన్నట నుండుమని యాజ్ఞాపించెను. నేను క్లీవుపాట్రా సమీపమునఁ గూర్చుండియుంటిని.

ఆదినమంతయు క్లీవుపాట్రా మూర్ఛితయై యుండెను. సంధ్యాసమయమున పోసెట్టు, ఆయాంగ్లేయునితో నటకు వచ్చెను. ఆయాంగ్లేయుఁడు క్లీవుపాట్రా నాడినిగాంచి పోసెట్టుతో నిట్లనెను—«నాడియతిక్షీణగతినున్నది. అయిన నుపద్రవమేమియు లేదు. ఉపచారము బాగుగ జరుగవలసియున్నది. ఈమెజీవనము నాప్రతీకారమునకెంత సువిధాజనకమో యది మరణమువలనఁ గలుగఁ జాలదు.

«మంచిది. నేనీమె సేవయందు నిమగ్ననై యుందును. కృపయుంచి యీయోడయందలి డాక్టరు నొకసారి పంపుఁడు."

«నేనాయన నిపుడే పంపుచున్నాను."

ఇట్లని యాయన వెడలిపోయెను. ఆయనవదనము, సంభాషణము మొదలగువానినిబట్టి యీవ్యక్తి యీయోడయజమాని యని తలంచితిని. ఈయన రిచర్డ్సు కాదుగదా!

డాక్టరువచ్చి నాడిఁ బరీక్షించెను. అనంతర మిట్లనెను—«ఇది మూర్ఛారోగము. అత్యంత సాంఘాతికము." పోసెట్టు ఆజ్ఞానుసారము డాక్టరు వెంటఁజని యౌషధమును దెచ్చి యామెకుఁ ద్రాగనిచ్చితిని. పోసెట్టు నను శీఘ్రముగ భోజనమొనర్చి రమ్మనికోరెను. నేనిట్లంటిని—«ఇటనున్న వారందఱు నాకపరిచితులు. వంటనెటచేసికొనవలయునో తోఁచుటలేదు."

«ఇందులకు నీవు విచారింపఁ బనిలేదు. క్రిందికేగిన నీకు సమస్తము లభ్యమగును. ఈయోడయందు హిందువు లధికముగ నున్నారు."

తుదకు నేనాగదినుండి వెలుపలికి వచ్చితిని. నౌకోపరిభాగమునకేగి యొకపరియోడనంతను జక్కఁగఁ గాంచితిని. ఇది యార్కేడియా యోడకంటె కొంచెము గొప్పది. యుద్ధమువలనఁ గొలఁది స్థానములు శిథిలములైనవి. వానిని పనివాండ్రు బాగుజేయుచున్నారు. ఈయోడ యందు జనమధికముగ నున్నారు. కాని యాంగ్లేయుల సంఖ్యామాత్ర మల్పము. ఒకగదియందుఁ గూర్చుండి మైదాఱుగు రాంగ్లేయులేమియో యాలోచించుచుండిరి. సంభాషణమాలింప నేనాగదిగుమ్మము కడకేగి నిలిచితిని. ఒకఁ డిట్లనెను—«మనమాయోడకంటె ముందుగ లండను చేరఁగలమని తలంచెదను."

రెండవవ్యక్తి యిట్లనెను—«సందేహమేమి? శత్రుసంఖ్య యెంత తగ్గిన నంతమంచిదిగదా! క్లీవుపాట్రాను హతమొనర్చుటయే యుక్తము. పాపమేల మిగులనీయవలయును!"

మఱియొకఁ డిట్లనెను—«నేను న్యాయస్థానమున నున్నపుడట్టి కార్యము నేనామోదింపను. ఈమెను చంపుటయే తటస్థించినచో హత్యాపరాధ మెదురుదిరుగుటచే మనమందఁ జిక్కుకొనవలసి వచ్చును."

«ఇది యసంభవముకాదు. అట్లు కావచ్చును."

ఈసమయమున నొక యాంగ్లేయుఁడు వెలుపలికి వచ్చెను. నను ద్వారసమ్ముఖమునఁ గాంచి యిట్లనెను—"ఎవరు?"

నేనిట్లంటిని—"నేను పోసెట్టుసేవకుఁడను. వంటనెటఁ జేసికొన వలయునని మిమ్మడుగవచ్చితిని."

"అట్లా! తెలిసినది. రమ్ము చూపెదను."

ఇట్లని యతఁడు నను గ్రిందికిఁదీసికొనిపోయెను. అచటఁ జాలమంది హిందుస్థానీసేవకులు వంటవాండ్రు నుండిరి. వారు నాకు భోజనసౌకర్యములనొనర్చిరి. ననువెంటఁగొనిపోయిన యాంగ్లేయుఁడు వారలకు అపరిచితవ్యక్తినగు నాకవసరమైన సదుపాయముల నొనగూర్పుఁడని చెప్పెను.

వెంటనే వంటఁజేసికొని భుజించి తిరిగి పైకేగుచుండఁగా మెట్ల యొద్ద దీర్ఘకాయుఁడు సుందరుఁడునగు నొకయాంగ్లేయుఁడు ననుఁబిలిచి యిట్లనెను:—"నీవు లేడిపోసెట్టుతో వచ్చియుంటివా?"

"చిత్తము."

"పోసెట్టుతోవచ్చితివా? క్లివుపాట్రానుగూడ వెంటఁగొనివచ్చితివి కాబోలును."

"అవును."

"నీవామెసేవయందు నియుక్తుఁడవై యుంటివా?"

"అవును. ఆమె సేవయందేయుంటిని."

ఇట్లని యాయాంగ్లేయుఁడు తనజేబునుండి యొకపత్రమునుదీసి నాకొసఁగుచు నిట్లనెను:—"మీ రీపత్రము నేకాంతమునఁ జదివి కొనుఁడు."

నేనా యాంగ్లేయుని వాక్యమునువిని చకితుఁడనైతిని. నన్నిటులు గౌరవించి యుత్తరమొసంగనేమి కారణము!

తరువాత క్లివుపాట్రాగదకేగితిని. పోసెట్టు నన్నచటవిడిచి మఱి

యొకవైపునకుఁబోయెను. పోవుచు నీరాత్రియంతయు నేనచటికి రాఁజాలననియు, టేబిలుక్రిందనున్న యీయౌషధము క్లివుపాట్రాకు మధ్యమధ్య నొసంగుచుండుమనియుఁ జెప్పెను.

అదిరాత్రి తొమ్మిదిగంటలసమయము. ఈస్థితియందు క్లివుపాట్రాకు మందు త్రాగింపవలయునా? వలదాయని యాలోచించుచుఁ గూర్చుంటిని. ఇంతలో నాపత్రము స్మరణమునకువచ్చినది. శీఘ్రతాపూర్వకముగ నాపత్రముఁ దీసి చదువదొడఁగితిని. అందిట్లున్నది.

"ప్రియకృష్ణజీ!

శత్రుమధ్యముననుండియు నీవింతవఱకే కార్యమును నిర్వహింపవైతివి. నేను యమునకొఱకును, నీవు క్లివుపాట్రాకొఱకును వ్యస్తులమై యుంటిమి. ఫలిత మిట్లయినది. ఆనిరీహానిస్పృహాజీవములు మనకై నాధారపడి కష్టమును భోగించుచున్నవి. నీవలె నేను నింతవఱకేకార్యము నిర్వహింపఁజాలనైతిని. మన మిరువుర మపమార్గగాముల మైతిమి. ఇందువలన ముఖ్యముగ నొకవిషయమును దెలుపుచున్నాను. నీవు లండను చేరినతోడనే నీకార్యక్షేత్రమును మార్పవలయును. నే నట్లొనర్ప స్థిరపఱచుకొంటిని. నాకంటె శీఘ్రముగ నీ వచటికిఁ జేరఁగలవు. కావున ప్రథమమున నీకార్యక్షేత్రమును మార్చిన యెడల నాకుఁ జాల నవకాశము గలుగునని తెలుపుచున్నాను. పోసెట్టుతో నీవిపు డెట్లు మెలంగుచుంటివో యట్లే మెలంగుచు నింకొకకార్యమునఁ బ్రవేశింతువుగాక! అట్లుండియే కార్యవిధానమును మార్చితివేని నొకబాణమున రెండుపక్షుల నవలీలహస్తగత మొనర్చుకొనఁగలవు.

వృద్ధఫకీరు."

పత్రమును బఠించి కరీముచే వ్రాయఁబడినదని తలంచితిని. ఏయాంగ్లేయునిచే నాకీ పత్రమందినదో యాయనకు కరీము పరిచయ మెట్ల

యునది? అర్ధరాత్రిమున గదిద్వారమును తట్టుచున్నట్లు శబ్దమును వింటిని. బహుశః పోసెట్టు వచ్చియుండునని తలంచితిని. ద్వారము తెరచితిని. పోసెట్టుమాత్రముకాదు. నాకుపత్ర మొసఁగిన యాయాంగ్లేయుఁడు సమ్ముఖమున నిలిచియుండెను. అతఁ డిట్లనెను;—"మీరు ధర్మవేషముననున్న రాజకర్మచారులని నాకుఁ దెలియును. మీ రే కార్యమున నిమగ్నులైయుంటిరో నేను నందే నిమగ్నుఁడనై యుంటి. మన యిరువుర యుద్దేశ్య మొకటియైనపు డిరువురము పరస్పర విశ్వాసులమగుట యుచితము గాకపోదు."

నే నిట్లంటిని:—"మీరు వచించువాక్యములనుబట్టి మిమ్ము విశ్వసింపకుండుటకుఁ గారణము గన్పట్టదు; కాని నేను కృష్ణజీ రఘుపంతును గానని మీ రెఱుంగుఁడు. లేడీపోసెట్టు సేవకుఁడనుమాత్రమని తలంపుఁడు. మీరు భ్రమించితిరి."

ఆవ్యక్తి నవ్వుచు నిట్లనెను:—"నాకడ మధ్యరాష్ట్రముల డిటెక్టివు కమీషనరు కృష్ణజీ రఘుపంతుయొక్క ప్రతిమూర్తి యొకటి గలదు. దానితో మీయాకృతి పూర్ణముగఁ గలియుచున్నది. రిచర్డునోడయందుంచుటచే నన్ను వారిదళమువానిగ మీరు భ్రమపడుచున్నారు. పేంబ్రోకు దంపతుల హితముఁగోరు పరమమిత్రుఁడను."

"మీపరిచయ మిచ్చుటలో మీ కేమి యాతంకము!"

"లేదు. ఆతంకమేమియు లేదు. నాపేరు అల్బర్టువిలియమ్."

పేరువినినతోడనే పే[illegible]ప్రతిద్వంద్వుఁడని తలంచితిని. ఈయన నీరోడయందు పేంబ్రోకు గాంచియుండెను. ఇంతవఱకు, అల్బర్టు విలియము పేంబ్రోకునకుఁ బరమశత్రువని తలంచుచుంటిని; కానినేడీయన ముఖమున పేంబ్రోకునకు శత్రువునుగాను, పరమమిత్రుఁడనని యనుటను వినుచున్నాను. దీనియర్థమేమియో నాకుఁదోచుట లేదు. ఇందవశ్యమేదియో ప్రహేళిక యుండవచ్చును.

అనంతరము, అల్బర్టును సంబోధించి యిట్లంటిని:—అయితే మిత్రభావన మీరిటకు వచ్చితిరా!"

"అవును. మిత్రభావముననే వచ్చియుంటిని. మీరు సందియమందక నాకార్యములకుఁ దోడ్పడుఁడు. వెనుకంజ వేయరని తలంతును."

"సత్కార్యముల కెల్లపుడు నేనుసహాయపడుచునే యుందును. మీరు పేంబ్రోకునకు మిత్రులు. ఆయనను శత్రువుల బారినుండి రక్షించుటలో మీసాహాయ్యము నాకులభించెనేని మీకుఁబూర్తిగఁ దోడ్పడుదునని నిశ్చయముగ నమ్ముఁడు."

ఇపుడల్బర్టు క్లిపుపాట్రా ప్రక్కకేగెను. నెమ్మదిగ నామెశిరమును స్పర్శించి యిట్లనెను:—"మూర్ఛతో జ్వర మంటియున్నది. ఔషధ మెన్నిసారులొసఁగిరి?"

"నేనొకసారియు మందీయలేదు. వీరిమందులపై నాకు విశ్వాసము లేదు."

అల్బర్టుతన జేబునుండి యొకపొట్లమును దీసెను. అందలిచూర్ణ మొకపాత్రమున జలముతోఁ గలిపిత్రాగించెను. అల్బర్టచటనే యొక కుర్చీపైఁగూర్చుండి నన్నొకకుర్చీపైఁ గూర్చుండఁగోరెను. నేనిట్లంటిని:—"నేనీసమయమునఁ గుర్చీపైఁగూర్చుండఁ జాలను. శత్రువులచే నిండియున్న యీస్థానమున మీరు నాకేవిధమయిన సమ్మానముఁ గావింపవలదు. అట్లొర్చిన నేనాపదలఁ జగుల్కొన వలసివచ్చును. పోసెట్టుయొక్కసామాన్యసేవకుని వలె మీరీసమయమున ననుజూడఁగోరుచున్నాను."

"మీరట్లనవచ్చును; కాని మిమ్ముగుర్తించియు నట్టివ్యవహారమెట్లొనర్తును? ఇతరులసమక్షమున నట్లేమెలఁగ యత్నించెద."

చేయునదియేమియు లేక ద్వారమునుబంధించి కుర్చీపైఁగూర్చుంటిని. అల్బర్టనేకవిషయములఁ జెప్పసాగెను. రాత్రి రెండుగంటలకుఁ దిరుగ

క్లివుపొట్రాకుమందుఁ ద్రావించితిమి. అల్బర్టునటవిడిచి యోడను జక్కఁగాఁ బరిశీలింప వెలుపలి కేగితిని.

౧౨

పరిశ్రమ సఫలమైనది.

ఓడ యతివేగమునఁ బోవుచున్నది. నిద్రించెడువారుగాక మిగిలిన నావికులందఱుఁ దమతమకార్యముల నిమగ్నులైయుండిరి. నేనాంగ్లేయుల గదికడ కేగితిని. మొదటిగదియందొక యాంగ్లేయుఁడు నిద్రించుచుండెను; ఇతఁడు రిచర్డ్సు. రెండవగదియం దిరువురాంగ్లేయులు నిద్రించుటం గాంచితిని. మూఁడవగదియందు పోసెట్టు నిద్రించుచున్నది. మందమందముగ రిచర్డ్సుగదియందుఁ బ్రవేశించితిని. ద్వారము లోనబంధించితిని. దీపప్రకాశము గదినంతట నావరించియుండెను. జేబునుండి క్లోరోఫారము సీసానుదీసి యతనినాశికకడ నుంచితిని. క్రమముగ నతని శ్వాసమునిలిచినది. అంతమున నతఁడు స్మృతివిహీనుఁడయ్యెను. అనంతర మాగదిని బరిశీలింపసాగితిని. టేబిలుపయినమితముగ కాగితములుపడియున్నవి. ఒక్కొకటి తీసిచూచితిని. అందధికాంశము కప్తాను రిచర్డ్సను కడనుండి రాఁబడిన పత్రములు. అవి యన్నియు పేంబ్రోకు సంబంధమైనవి. ననుగూర్చి వ్రాయఁబడిన పోసెట్టు పత్రమొకటి గన్పట్టినది. తరువాత రిచర్డ్సు డైరీని జూచితిని. నేనెఱుఁగవలసిన విషయములం దనేకములున్నవి. నానోటు బుక్కునందవి యథాశక్తి లిఖించితిని. స్కాట్లండునందు రిచర్డ్సు తండ్రియగు హేమిల్టనును పేంబ్రోకేరాత్రి హత్య యొనర్చినట్లు ప్రమాణితముగాఁబడియున్నదో యాదినము డైరీయందు వ్రాయఁబడిన విష

యముఁ జూచితిని. అందిట్లున్నది:—

“నేటికిఁ గొలఁది దినముల క్రిందటఁ దండ్రిగారు స్కాట్లండు భ్రమణ మొనర్చుటకై పోయియుండిరి. నేడు వారి పత్రము నాకందినది. నీవు నిజముగఁ బిత్రూణమును దీర్చి కొనఁదలంచుచుంటివేని దురాత్ముఁడగు పేంబ్రోకు వంశము నష్టము గావించుట కీ దినము నుండియే యత్నమారంభింపుము. పేంబ్రోకు నేఁడు నాకొక గొప్ప యవమానమును గావించియున్నాఁడు. కేవల మవమానమే కాదది. మేరియాలూయిసాయను నొక దుశ్శీలయగు సంగనను నేడు నాకు వివాహము గావించియున్నాఁడు. వివాహము నియమానుసారము జరిగినది. లూయిసా సంతానమునకుఁ జట్టము ననుసరించి నాసంపత్తి యందర్హతగలుగును. నేనెఱుఁగకుండ మోసపుచ్చి పేంబ్రోకు లూయిసా నిపు డేచటనో దాచియున్నాఁడు. లూయిసా కొఱకు వెదకుచున్నాను. జాడ లభించిన యెడల వెంటనే నేనామెను హత్య యొనర్చెదను. నీవు పేంబ్రోకు వంశమును నష్టపరుపనంత వఱకు నీతో నెన్నఁడుఁ గలియఁజాలనని నిశ్చయముగ నమ్ముము.”

మఱియొకచోట నిట్లు లిఖియింపఁబడియున్నది. “నేడు పేంబ్రోకు దంపతులను హత్య యొనర్ప సమరును బంపియుంటిని. నేఁ డతఁడు కృతకార్యుఁడగు టత్యంత విచారకరము. అయినను శీఘ్రముగ నీకార్యము నిర్వహించెదనని యతఁ డాశను గల్పించియున్నాఁడు.”

మఱియొక స్థలమున నిట్లు వ్రాయఁబడియున్నది:—“కప్తాను రిచర్డ్సను నీదళమునకు దళవాయిగ నియమించితిని. రేపతఁడు కొందఱు సాహాయ్యకులఁ దోడ్కొని హిందూదేశమున కేగును. లండను నగరమందలి “జ్యాకోచాయిన్” క్లబ్బు సదస్యు లిరువదియైదుగు రీదళమునఁ జేరియున్నారు. వారందఱు శపథ మొనర్చి పేంబ్రోకు సంహార వ్రతమున బద్ధకంకణులైయున్నారు. నేను తండ్రిగారి కడనుండి

తిరుగ నొక జాబు చేరినది. స్కాట్లండు నుండి యీ జాబాయన వ్రాసియుండెను. ఆయన యనుచుండెను:—“నీవు సాధారణముగ పేంబ్రోకు నన్ను హత్య యొనర్చెనని ప్రచారము గావింపుము. ఈవిధమున నొక హత్యాభియోగ మాయనపై మోపి యభియుక్తునిగ నొనర్పుము. వెనుక నితరుల వలన సాక్ష్యముల సంగ్రహించి యపరాధ ప్రమాణితముఁ గావింపుము. వ్యయమెంతయైనఁ బాటింపకుము. సర్వనాశమయిననది యొక నష్టముగ భావింపకుము. పేంబ్రోకు నీప్రపంచమునుండి నీవెంతవఱకు దూరము గావింపఁజాలవో నేనంతవఱకు నిష్కంటకుఁడను గాఁజాలను. ఇంతియగాదు; లూయిసాను గూడఁ జంపఁజాలను. లూయిసా మరణింపనంతవఱకు నీవు నాసంపత్తికేకమాత్రోత్తరాధికారివి కాఁజాలవు.”

ఇంకొకచోట నిట్లున్నది:—“నేడొక శత్రువును జంపి కొలఁదిగ శాంతమును జెందియున్నాను. ఈసారి కొంత సంపత్తి నాహస్తగతము కాఁగలదు. నా మేనమామ కుమారుఁడగు హెన్రీ యాసంపత్తికుత్తరాధికారి. అతని కన్నదమ్ములుగాని, యక్కసెల్లెండ్రు గానిలేరు. అతని యనుపస్థితమున నాసంపత్తి నాకుఁ జెందఁగలదు. సమరిందు: నాకు మిక్కిలి సహాయ మొనర్చెను. ఎవరి కే విధముగఁ దిలమాత్రమైన సందేహ మొదవకుండ నే నీ కార్యమతి చతురత నిర్వహించితిని. సవరువలన నొకమాసముదినముల నాడు హెన్రీకి విష మిప్పించితిని. నిన్ననే హెన్రీ మృతిఁజెందెను. డాక్టరులు హృదయరోగము కారణమనిస్థిరపఱచిరి.”

టేబిలు మీఁద కాగితము లెట్లున్న వాని నట్లే యుంచితిని. పెట్టెను వెదుక దొడఁగితిని. అందును ననేక పత్రములు గలవు. హేమిల్టను జాబుల కట్టయొకటి గూడఁ గలదు. అన్ని రిచర్డ్సు పేర నున్నవి. ఏదినమున హేమిల్టను హత్య ప్రమాణితమైనదో యటు

పిమ్మట నతఁడు వ్రాసిన జాబు లనేకము నాకు లభించినవి. వీని నన్నిటిని గైకొని పోఁదలంచితిని. కాని పట్టుబడుదునను భయమున నట్లొనర్పలేదు. అందొక పత్రమును మాత్రము దీసికొని పెట్టెను మూసివైచితిని. ఈసమయమున ప్రక్క గదియందు స్త్రీ రోదనము వినిపించినది. ఈగదికిఁ బశ్చిమమున నాగదిలోని కొక చిన్నద్వారమున్నది. దానిని దెరువఁ బ్రయత్నించితిని. కాని తాళముండుటచే లాభింపక పోయెను. రిచర్డ్సు పక్క క్రిందను, పెట్టెయందును నెచటను బీగములు గనుపింపలేదు. అంతమున కతని జేబు నందొక బీగము గన్పట్టినది. దానితో నాతాళముఁ దెరచితిని. ఆచిన్న గది యంధకారబంధురమై యుండెను. టేబిలుపై నున్న దీపమును గైకొని యాగదిఁ బ్రవేశించితిని. సముఖమున నీమె యెవరు! మానవియా! లేక దేవీప్రతిమయా!

౧౩

ఓడ లండను చేరినది

సముఖమున నొక యసామాన్య సౌందర్యవతియగు బాలికను వెలుతురునఁ గాంచితిని. అవశ్య మిదియంతయు నరపిశాచమగు రిచర్డ్సు యొక్క రాక్షస కృత్యము. ఇందువలననే సరళ బాలికయమున బంధింపఁబడినది. నెమ్మదిగ నామె నాంగ్లేయభాష నిట్లు ప్రశ్నించితిని. “నీవెవరవు? ఇచట నిన్నేల బంధించియుంచిరి?”

ఆమె వచ్చియు రాని యాంగ్లేయభాషయందు నాకిట్లు ప్రత్యుత్తర మొసఁగెను:—“నే నొక యిటాలియను స్త్రీని. నాపతి “వెనిస్” నందు సైన్యాధిపతి. నేటి కిరువదియైదు దినములనాడు మేము కోర్సికాకు వెళ్ళుచుంటిమి. మార్గమున మాయోడ కొల్లగొట్టఁబడినది.

వెంటనే పట్టి నన్నీ యోడయందు వీరు బంధించిరి. ఇచటికి వచ్చిన దాదిగ నీపిశాచములవలన ననేక విధముల దుర్గతికిఁ బాలగుచున్నాను. తాము మానవ హితైషులు, సౌహార్దవ్యక్తులు, నైనచో నన్నీ దుఃఖమునుండి యుద్ధరింప వేఁడుచున్నాను."

ఆబాలికావాక్యములను విని స్తంభితుఁడనైతిని. మధురవచనముల నామె నోదార్చితిని. ఆమె నావాక్యము లాలింపక రోదన మొనర్ప సాగెను. నే నామెతోఁ దిరుగ నిట్లంటిని. "నీవధీరవైనచోనే రక్షింపఁ జాలను. మన యిరువుర కలయిక నెవ్వరు నెఱుఁగఁ గూడదు. నే నీయోడయం దొక యాంగ్లేయుని సేవకుఁడను. నారాక నెవరితోడనైన వచించితివేని నీకు దుర్గతి, నాకుఁ బ్రాణాపాయము సంభవముగా వచ్చును. ఫలము నీయుద్ధరణమునకుఁ బ్రతిబంధకమగును. నా యీ యుపదేశమును గ్రహించిన నీకు క్షేమము గలుగును."

"చెప్పుఁడు. ప్రాణ మున్నంతవఱకా యుపదేశ మవశ్యము బాలన మొనర్చెదను."

"నాయుపదేశ మీయదియ. నీవెవరితోడను నీమాటను వచింపఁ గూడదు. ఎట్టి యాశను గల్పించినను నీవిషయమును బయలు పరుపకుము. నే నీశ్వరునిపై శపథముంచి చెప్పుచున్నాను. లండను చేరుటతోడనే నీకు విముక్తి గలిగింపఁ బ్రయత్నింతును. నే నిప్పుడు పోవుచున్నాను. మరల నొక పరిగలియ యత్నింతును."

ఇట్లని నేనాగదినుండి వెలుపలికివచ్చితిని. ద్వారము నెప్పటివలె బంధించి రిచర్డుజేబునందుఁ దిరుగ బీగమునుంచితిని. నేఁడు నేను గ్రహించిన యావశ్యక విషయములవలన నాచిరపరిశ్రమాకౌశలము సార్థకమయ్యెనని తలంచితిని. కరీము నామార్గము నధిక్షేపించుచున్నాఁడు; కాని నేననుసరించిన మార్గముత్తమమయినది కాకపోదు.

ఉబిలుమీఁద నెచటనున్న వాని నచటనుంచితిని. పెట్టెకడ ననేక

విధములగు గాజుబుడ్లను గాంచితిని. అందొక దానియందు క్లోరోఫారముకలదు. మనస్సునందొక యాలోచనముత్పన్నమైనది. ఆబుడ్డియొక్క మూఁతను దెరచి యుంచితిని. మూఁతఁ దీసినతోడనే గదియంతయు నాగంధమున నావరింపఁబడెను. ప్రథమమున రిచర్డునాశికయొద్ద నుంచిన క్లోరోఫారము చల్లఁబడిన గుడ్డను దీసివైచితిని. వెలుపలికివచ్చి ద్వారము మొదటివలె మూసితిని.

అటనుండి క్లివుపాట్రాగది కేగితిని. విలియ మింకను క్లిపాట్రాయొద్ద గూర్చుండి విసరుచుండెను. ననుగాంచి యెందేగితిరని ప్రశ్నించెను. నేనిట్లంటిని—"ఎచటికిఁ బోలేదు. ఓడవైశాల్యమును, జనవిస్తీర్ణముఁ గనఁ బోయి యుంటిని."

విలియమేమియు మాటాడలేదు. రాత్రి మూఁడుగంటలవేళ నాయన క్లివుపాట్రానువిడిచి తనగది కేగెను.

మఱుచటిదినము రిచర్డాలస్యముగ నిద్ర లేచెను. ఆరోజు పోసెట్టుతో నతఁడు ప్రథమమున మాటలాడునపుడు నేనట నుంటిని. రిచర్డు పోసెట్టున కిట్లనెను—"గతరాత్రి యొకగొప్ప విపత్తునఁ బడితిని. నేటియుదయము మీరందఱుఁ బక్కపై నాశవమును గాంచెడు దుర్గతిసంభవముగాకుండ మాత్రము పోయినది."

పోసెట్టిట్లనెను—"ఏల?"

"క్లోరోఫారముసీసా మూఁత యెట్లో పొగపాటున విడివడినది. గది ద్వారము మూయఁబడియుండుటచే నాగంధమంతయు గదియందే యుండెను. నిశ్వాసముతో నాగంధము మెదడును దాకుటచే రాత్రియంతయు స్మృతిఁదప్పి పడియుంటిని. గదిలోని తలుపు బిగించియుండకపోవుట యుత్తమమైనది. గాలికిఁ గొంచెము తలుపు తెరువఁబడినది. ఇందున నాగంధము వెలుపలికిఁ బోయినది. పిమ్మట నాకు స్మృతికలిగినది. ఇప్పటికిని తలతిరుగుచునే యున్నది."

"అట్లయిన నొకగొప్ప భయానకఘటనమునకు సూత్రపాతమయినది; కాని మీజీవనమున కేమియు నాపద ఘటిల్లనందుల కీశ్వరునకు ధన్యవాదములనర్పించెద."

ఈవిధమున సప్తాహములు రెండుగతించినవి. విశేషఘటనము లింతకన్న మఱియెవ్వియు లేవు. నాటనుండియురిచర్డు నిత్యముఁ దనగది తలుపులోన బిగించుకొని నిద్రించుకారణము నాకుఁ దెలియలేదు. ఆయిటాలియను బాలికపై నెట్టియత్యాచారము జరుగలేదు.

క్రమముగ క్లిపుపాట్రా యారోగ్యమును బొందసాగెను. అల్బర్టును ప్రథమమునఁ గాంచినపుడామె యధికముగ దుఃఖించెను. అల్బర్టుతోనామె మాటిమాటి కిట్లనుచుండును:—"అల్బర్టు! నాప్రాణము పోయిన పోనిమ్ము; కాని పేంబ్రోకును మాత్రముతప్పక రక్షింపుము."

నేనుమీకు శత్రువుఁడఁగా ననియల్బర్టనేక విధములనామెకు బోధించెను. మిత్రభావమున మీకుపకారము గావించుటకొఱకీదశమునఁ బ్రవేశించితినని తెలిపెను. క్లిపుపాట్రా యాయన వాక్యముల విశ్వసించెనని తలంచితిని.

అల్బర్టర్ధరాత్రమున నిత్యము క్లిపుపాట్రాకడకు వచ్చియామెకు సేవాశుశ్రూషల నొనర్చి ధైర్యము నొసంగి పోవుచుండును. ఈరాకపోకల నీయోడయందెవ్వరుఁ జూచియుండరు.

మాయోడ లండను ప్రవేశించినది. సంధ్యాసమయమునదేమ్సునదీతీరము నందోడనిలిచినది. అప్పటి కేరిచర్డు మనుష్యులచటఁగాచియుండిరి. వారందఱనేక [illegible] మాటలాడుకొని తుదకు క్లిపుపాట్రా యిటాలియన్ బాలికల నెట్లుతీసికొని పోవలయునని యాలోచింపసాగిరి.

రాత్రిసమయమున ముఖములుగప్పి బండ్లపై వైచికొని పోవలయునని తుదకు స్థిరపఱచిరి. అల్బర్టు విలియముగూడ నట్లే యంగీకరించెను. దైవయోగమున నిటాలియనుబాలికనుదీసికొని పోవుభారము నాపైనను నల్బర్టుపైనను బడెను.

తృతీయ ఖండము

౧

క్లిపుపాట్రా విముక్తి

(కృష్ణజీరఘుపంతు కథనము)

రాత్రిపదునొకండు గంటలకు స్త్రీలను తీరమునకుఁ గొంపోవనాజ్ఞయైనది. లేడీక్లిపు పాట్రాకుఁ బ్రథమమున నేనును, అల్బర్టును సావధానమిచ్చి యుంటిమి. ఆమెయేమియుమాఱు వలుకలేదు. ఇటాలియను బాలిక ఎమిలీతో నీవిషయము దెలుపవలను పడలేదు. కాని యింతవరకామెకుఁ గూడ నపుడపుడు ధైర్యమొసంగుచునే యుంటిని. ఎట్లయిననేమి మేమునిర్విఘ్నముగఁ దీరముఁ బ్రవేశించితిమి. రిచర్డాబాలికముఖమున బట్టనుజుట్టి తీరమునకుఁ దీసికొనివచ్చెను. రిచర్డుబండ్లు సిద్ధమై ఘట్టమున నిల్చియున్నవి. క్లిపుపాట్రా, అల్బర్టు నేనుగలిసి యొకబండి యెక్కితిమి. రిచర్డు మొదలగు వారందరు నితరశకటములపై నాసీనులైరి. నిర్బంధిత స్త్రీలిరువురిబండ్లను బండ్లమధ్యనుండునట్లమర్చిరి.

బండిం గూర్చుండి యిట్లాలోచింప నొడంగితిని. క్లిపుపాట్రానింకను కష్టములనుభవింపఁ జేయనవసరమేమి? సాధ్యమయినపుడుఁగూడ నీమెనిర్బంధమునుండి తొలఁగింపనిచోఁ గలుగులాభ మింకేమున్నది? ఎందుకొఱకు నేనింత స్వార్థత్యాగము నొసర్చితినో యాకార్యము నెరవేరినది. ఈఛద్మవేషమిట్లుండఁగనే క్లిపుపాట్రాను విడిపింపవలయును గదా? విశేషించి యిపుడల్బర్టు నాకుసాహాయ్యకుఁడై యున్నాఁడు. అల్బర్టుతో నీవిషయమును గూర్చి యాలోచించితిని. తొలుతనల్బర్టు, అసన

స్మృతిని బ్రకటించుచు నిట్లనెను:—"మనకర్తవ్యమింకను బూర్ణము కాలేదు. ఎన్నియో విషయములఁ దెలిసికొనవలసి యున్నది. వానిని దెలిసికొనక పేంబ్రోకునకు మనమెట్లు తోడ్పడెదము? ఈలండనునగరము శత్రువుల కుట్రకంతకును కేంద్రస్థానము. నేనువీరినిపుడు వదలిన ననేకకార్యములకు విఘ్నము సంభవమగును."

"మీరేప్రమాణముల సంగ్రహింప నీదళమునఁ బ్రవేశించియుంటిరో వానిని నేనింతకుఁ బూర్వము సంగ్రహించి యుంచితిని. ఈవిషయమున మీరు నిశ్చింతనుండుఁడు. ఇదిగాక, ఛద్మవేషమున వీరిరహస్యముల నెప్పటికపుడు గ్రహించుచుందును."

"ఇదియెట్లు? మీరు క్లివుపొట్రానుదీసికొని యెట్లో తప్పించుకొని పోయినచో నందఱు మీపై సందేహమును జెందెదరు."

"తొలుత నాపై సందేహముగలుగకుండ నుపాయ మరయవలసి యున్నది."

"ఏయుపాయ మరసెదరు?"

క్లివుపొట్రాను దీసికొనిపోవుటకు మీరు సమ్మతించిన . యుపాయమును దెలిపెదను."

నాయీవాక్యమువిని యల్బర్టు కొలఁది మౌనమును దాల్చెను. నేనిట్లంటిని—"మనము పోవలసిన స్థానము సమీపించుచున్నటులున్నది. ఇఁక నాలసించుట మంచిదికాదు. క్లివుపొట్రాను సంరక్షింపఁ దలంచిన వెంటనే చెప్పుఁడు. ఇంకను క్లివుపొట్రా నీదళమున నుంచ నవసరము నాకుఁ గాన్పించుటలేదు. మనమిరువుర మీదళమున నుండఁ బనిలేదు. ఒకరుండినఁ జాలును. క్లివుపొట్రాను దప్పించి మనయిరువుర యందొకర మీదళమున నుండుట యుచితమని తోఁచుటలేదా?"

"అట్లయిన మీరీదళమును విడిచి నన్నుండనిండు."

"అందులకేమియు నాకాక్షేపణములేదు. లండను నగరము నాక

పరిచితస్థానము. నేనిచటి మార్గములనైన నెఱుఁగను. క్లివుపొట్రాను దీసికొని నేనెచటికిఁ బోవుదును?"

"అందులకు మీరేమియుఁ జింతింపకుఁడు. పేంబ్రోకు ప్రాసాద వీథిని వ్రాసియిచ్చెదను. బండివానితోఁ జెప్పినవాఁడు మిమ్మచటికిఁ గొంపోవును. నేను వీరితోనుందును. మీరెపుడేవిషయ మెఱుఁగవలయుననిన నపుడావిషయముఁ దెలుపుచుందును."

"క్లివుపొట్రాను సంరక్షించుట మీకర్తవ్యము కాదా యనినేనంతిమ ప్రశ్నమడుగుచున్నాను."

"మీకథనాను సారము కార్యమారంభించిన యెడల నీసమయమున నొకరు రక్షింపఁ బనుదురు. ఈదళమునుండి నేనుబహుశః పేంబ్రోకుదంపతులనే సంరక్షింపఁ గలను."

"మంచిది! అదినాకుసమ్మతము. మీరును క్లివుపొట్రాయు త్వరితముగ వేషముల మార్చుకొనుఁడు."

"మీరేయుపాయ మవలంబన మొనర్పఁ దలఁచిరో దానినినాకు స్పష్టముగఁ దెలుపుఁడు."

"సర్వముఁ దెలుపనిది సమయముకాదు. నేనేమి చెప్పెదనో దాని ననుగ్రహించి యనుసరింపుఁడు. ఇదియనాకోరిక."

నేను శిరోవేష్టమును దీసి యాయనకొసంగితిని. అల్బర్టు తానుధరించి తనవేషమంతయుఁ దీసినాకొసంగెను. లేడీక్లివు పొట్రావానిని ధరించి పురుషవేషమును బూర్తిగావించుకొనెను. కృత్రిమశ్మశ్రువుల నలంకరించుకొని యామె, అల్బర్టుటోపీని శిరమున నుంచుకొనెను. అల్బర్టునకు క్లివుపొట్రా వేషమిచ్చితిమి. శిరమున స్త్రీలు ధరించుటోపీనుంచుకొని మీసములను రూమాలునఁ గాన్పింపకుండఁ గప్పుకొనెను. సహజముగనితరు లెవరు గ్రహింపవీలులేకుండ వేషముల మార్చితిమి.

పిమ్మట నొకచేతిరూమాలు క్లోరోఫారము నందుముంచి అల్బర్టు

చేతికిచ్చి యిట్లంటిని:—"ఎవరయినవచ్చి యీబండినెక్కఁదలఁచిన యీ రుమాలును వెంటనే మీనాసికపై నుంచుకొనుఁడు. ఇందున్నక్లోరోఫారమర్ధగంటకాల మొకమనుష్యుని స్మృతిరహితునిగఁ జేయును."

"అట్లొనర్చినయెడల వీరికి నాపై సందియ మేర్పడదా?"

"ఏర్పడదు. వారు నిన్ను గారణమడిగినచోఁ బ్రథమమున నానోట గుడ్డలఁ గ్రుక్కి నాకాలుసేతుల బంధించి యనంతరము క్లోరోఫారము వలన నాస్మృతిని బోనాడి క్లివుపాట్రా వేషమలంకరించెననియుఁ దరువాతిస్థితి నాకేమియుఁ దెలియదనియుఁ జెప్పుము. ఇట్లు నమ్మిక ముగలుగునటులు సెప్పి వారిని మోసపుచ్చవచ్చును. మఱియొక మాట, మీరీదళముననే యుండుఁడు. అవసరము గలిగినపుడు నాకుఁ దోడ్పడుచుండుఁడు. నేను ఛద్మవేషమున నెల్లప్పుడు మిమ్మనుసరించుచుందును. వీరిగృహము నాకుఁ దెలియదు. కావున మీరు తొలుత నన్నెచటఁ గలియుదురో యాస్థానము లిఖించియిండు."

అల్బర్టు తనజేబునుండి నోటుబుక్కునుదీసి రెండు విలాసములు వ్రాసి యాకాగితములుఁజింపి నాకొసంగెను. ఇంకొక కాగితముముక్క నాయనయొద్దనుండి నేను గైకొని యందిట్లు వ్రాసితిని—

"మహాశయ!

క్లివుపాట్రాను నిలుపుటకు నాశక్తి చాలుటలేదు. ఆమె మాటిమాటికి బండినుండి దుముకయత్నించుచు నరచుచున్నది. మీరిరువుర బలశాలురగు మనుష్యులఁ బంపుఁడు. రక్షకభటులదృష్టి మనపైఁ బడునేమోయని చాల భయపడుచున్నాను.

మీయనుగతుఁడు,

అల్బర్టు."

ఇటుపిమ్మట నాకావశ్యకములయిన వానినన్నిటిని నడుమున బంధించుకొంటిని. పిమ్మట నరచుచు బండివానిని బండినిలుపఁ గోరితిని.

మాబండి యాగినతోడనే ముందువెనుకల బండ్లన్నియు నాగినవి. నేను రిచర్డుబండికడకేగి యాయన కాకాగితపుముక్క నిచ్చితిని. అన్యులెవరయిన వచ్చుటను గాంచితివేని బండినుండి దిగి దూరముగ నిలిచియుండుమని ప్రథమమున క్లివుపాట్రాకుఁ జెప్పియుంటిని..

ఆవచ్చినవారెవరైన నిన్నేదేని ప్రశ్నించినచో వారికిఁ గృత్రిమస్వరమున సంక్షేపముగఁ బ్రత్యుత్తర మీయవలయుననికూడ నామెకుఁ దెలిపియుంటిని.

రిచర్డాకాకితపుముక్కను జూచుకొని మఱియొక బండియొద్దకేగి జాన్ జాన్! అని పిలువఁ దొడఁగెను. జానును మఱియొక యాంగ్లేయుఁడును బండిదిగి వచ్చిరి. రిచర్డు వారితో నిట్లనెను—"మీరితనితోఁ గూడఁ బొండు. లేడీక్లివుపాట్రాయున్న బండిని మీరు కాపాడుఁడు. ఆమె పారిపోకుండఁ జూడుఁడు. ఆమె మీకేవిధముగను లొంగనియెడల క్లోరోఫారమును వాసనఁజూపి స్మృతిని బోఁగొట్టుఁడు."

రిచర్డు ఆజ్ఞనుబొంది వారు నాతో వచ్చిరి. తొలుత నేఁజెప్పిన విధమున మేము బండికడకేగునప్పటికి క్లివుపాట్రా బండిదిగి యీవలకు వచ్చెను. జాన్ ఇట్లనెను:—"అల్బర్టు! నీవుమిక్కిలి కాపురుషుఁడవు. ఒకసాధారణస్త్రీని నిలుపఁజాలకపోతివా?"

అల్బర్టురూపమునున్న క్లివుపాట్రా కొలఁదిగ స్వరమునుమార్చి యిట్లనెను:— "స్థితిగతులు బాగుండకపోవుటచే నేనామె స్మృతిని బోఁగొట్టితిని."

"మంచిది. ఇంతవఱకు బుద్ధిమంతునివలెఁ జేసితివి."

అటుపిమ్మట వారిరువురు బండినెక్కిరి. నేనుశుద్ధమయిన యాంగ్లేయమందిట్లంటి:—"మీరిక సావధానులైయుండుఁడు. మేము వేఱొక బండికిఁబోయెదము."

జాన్ ఇట్లనెను:—"నీవసాధ్యునివలెనున్నావు. కొలఁదిగ నాంగ్లేయ

భామనుగూడ సేర్చుకొంటివే! మంచిది. నీవలన మాకుఁ జాలపని కావలసియున్నది."

ఇట్లని యతఁడు బండివానిని బండినడుపఁగోరెను. బండిముందున కుఁబోయెను. మేము వెనుకఁబడితిమి. బండ్లన్నియు నేగినపిమ్మట మే మొకసందునఁ బ్రవేశించితిమి.

మేమాసందున బ్రవేశింపఁగనే యొకరక్షకభటుఁడే తెంచి మేమెవ్వరమెటనుండివచ్చుచుంటి మను నిత్యాదినిరర్థకప్రశ్నముల నడుఁగ జొచ్చెను. నాప్రత్యుత్తరమునకు సంతుష్టిఁజెందక మమ్ముఁ బోలీసు స్టేషనునకు రాఁగోరెను. అట్టివానితో విశేషసంభాషణ మొనర్చుట యనుచితమని తలంచి వానివెంటనడువసాగితిమి. క్లీవుపాట్రాయింతవఱకుఁ బురుషవేషమునను౦డుటచే నామెవిషయమున నాకుఁ జింతకలిగినది.

స్టేషనచటి కతిసమీపము. శీఘ్రముగ మేమందుఁబ్రవేశించితిమి. ఇనస్పెక్టరు చాలపెద్దమనుష్యుఁడు. మర్యాదగ ననేకవిషయముల నడిగెను. ఇట్టిమనుష్యునిసహాయమున నేను విదేశమునఁగూడఁ గొంత పనిచేయఁగలనని తలంచితిని. తుదకాద్యంత మాయనకుఁ దెలిపితిని. ఇనస్పెక్టరు పేంబ్రోకుపేరువినినతోడనే మమ్ముల నధికగౌరవ మొనర్చి పేంబ్రోకుగృహమునకు మమ్ముఁ జేర్చుటకై యాయనబండికై వార్త నంపెను.

బండివచ్చినతోడనే యాయన స్వయముగ [illegible] బయలుదేరెను. పోలీసు స్టేషనునుండి టెలిఫోనుద్వారమున మారాక నదివఱకే పోలీసు కమీషనరుకుఁ దెలిపితిమి. మేము పేంబ్రోకు గృహముఁ జేరువఱకచట పోలీసుకమీషనరు మొదలగు గౌరవనీయులనేకులు మాకొఱకు నిరీక్షించుచుండిరి. వారత్యాదర సమ్మానముల క్లీవు పాట్రిను లోనికిఁ దీసికొనిపోయిరి.

పోలీసు కమీషనరు చాలదినములనుండి నా పేరు వినుచుండెను.

నేడు మాయిరువురకుఁ జక్కఁగఁ బరిచయమయినది. లండను నగరమునం దనేక సంప్రదాయముల పేంబ్రోకున కనేకమంది శత్రువులున్నారని నేనదివఱకు వినియుండుటచే నితరులముందు పేంబ్రోకు సంబంధమయిన ప్రశ్నములకు నేనేమియు కమీషనరుకుఁ బ్రత్యుత్తర మొసంగఁ జాలకపోతిని. రేపు మిముఁగలిసి యేకాంతమున నివేదించెదనని చెప్పి యాయనకడ సెలవుఁ గైకొంటిని.

మేమచటికిఁ జేరినది రాత్రి పదిగంటల సమయము. ఇనస్పెక్టరాజ్ఞ వలనఁ గొందఱు రక్షకభటులు పహరాకొఱ కచట నియుక్తులైరి. నేను కొలఁదిగ ఫలాహార మొనరించితిని; కాని క్లీవు పాట్రామాత్ర మాదిన మేమియు నాహారము స్వీకరింపలేదు.

౨

ఈ స్త్రీ యెవరు? మేరియా కాదుగదా!

మరుచటిదినము ప్రాతఃకాలమున పోలీసు కమీషనరు కడకేగి సర్వముఁ దెలిపితిని. తిరుగవచ్చునపు డాయన కడనుండి యొక యాజ్ఞాపత్రమును బడసితిని. అందిట్లున్నది:—«పత్రవాహకుఁడు భారతదేశపు దొరతనమునకుఁ జెందిన యపరాధపరిశోధకోద్యోగి; ఒకానొక విశేషకార్యావసరమున నిటకీయన వచ్చియున్నాఁడు. ఎపుడెట్టి సహాయమభిలషించిన నపుడట్టి సహాయ మాయనకు సత్వరముగ నొసర్పు లండను నగరమునందలి రక్షకభట విభాగకర్మచారుల కర్తవ్యమని తెలుపుచున్నాను."

తొమ్మిదిగంటల కాహారాదికములఁ దీర్చుకొని టర్కీదేశీయుని వేషమును ధరించితిని. వెంటనొక లండను డైరెక్టరీని గైకొని బయలు

జేరితిని. ఆకసము మేఘావృతమై యున్నది. నాలుగుగంటలవఱకు నగరమున వివిధస్థానములఁ దిరిగితిని. ఏపార్కునందల్బర్టునను గలియు దునని చెప్పియుండెనో యాపార్కునకుఁగూడ వెళ్ళితిని. ఇంకను జాల ప్రొద్దుగలదు. తుదకింటికిఁ దిరిగివచ్చితిని. ఆపార్కునకు పేంబ్రోకుఁ ప్రాసాదమర మైలుదూరమున నున్నది.

పేంబ్రోకు ప్రాసాదసముఖమున రిచర్డు దళమునందలి జానును జూచితిని. అతఁడు ప్రాసాదద్వారమున నిలిచి యొకనితో మాట లాడుచు మధ్యమధ్య ప్రాసాదమును వీక్షించుచుండెను. అతనిని గాంచి నేను లోనఁబ్రవేశింపక మార్గమున నొక ప్రక్క నిలిచితిని.

కొంతసేపటి కతఁడు మఱియొకనిని నెమ్మదిగఁ బిలిచెను. వెంటనే పేంబ్రోకు సదనమున నుండు నాంగ్లేయ సేవకుఁ డొకఁడు వెలుపలికి వచ్చెను. జా నతనితో వేగముగ నావైపునకు రాఁదొడఁగెను. నేను కొంచెము వెనుకకుఁ దగ్గితిని. ఏమియో మాటాడుకొనుచు వారొక ప్రక్కకుఁ బోయిరి. పేంబ్రోకు సదనమునం గూడ శత్రువులా! ఎంత భయానక వ్యాపారము!

నేను వారల వెంబడించితిని. ఏపార్కునందల్బర్టునను గలియఁ దలంచెనో వారా పార్కునఁ బ్రవేశించిరి. సంధ్యాసమయమగుటచే దూరమున నున్న వారు చక్కఁగ గనుపించుటలేదు. నే నాసమయ మున పార్కునఁ బ్రవేశించితిని. వారటు నిటుఁ దిరుగుచు నేమియో యాలోచించుచుండిరి.

కొలఁది కాలమునకే పూర్తిగ ంధకారమావరించినది. అపుడు వారొక యరుగుపైఁ గూర్చుండిరి. అది నిర్జనస్థానము. ప్రక్క నొక వట వృక్షమున్నది. నే నవకాశమును బొంది సావధానమున నాయ రుగు ప్రక్కఁజేరితిని. ఆసమయమున పేంబ్రోకు సేవకుఁ డిట్లనుచుం డెను:—"నీ వాడెడు మాటలవలన నత డతి చతురుఁడని తలంచు

చున్నాను. అట్టివాని హస్తగతమైన పత్రము తిరిగి లభించుటకడుం గడుఁగష్టము."

"కష్టమయినను సహజముగ నీవు నిర్వహింపఁగలవు. ఏలయన:— నీవు మామనుష్యుఁడవని యతఁడెఱుఁగఁడు."

"ఇంతవర కెవ్వరెఱుఁగరు. కాని శీఘ్రముగ వెల్లడికాకపోదు."

"మంచిది. అతి నిపుణతతో నీ వీ కార్యమును నిర్వహింపుము."

ఇట్లని యతఁడిం కొక విషయము నారంభించెను. చాలసేపు వ్యర్థ విషయముల కాలక్షేపమొనర్చి యటనుండి వారు లేచిరి. నేను గూడ వారిని వెంబడించి వెలుపలికి వచ్చుచుంటిని.

ఈసమయమున మార్గపార్శ్వమున నొక లాంతరు స్తంభముక్రింద నల్బర్టు నిలిచియుండుటఁ గాంచితిని. నేను నెమ్మదిగ నాయనకడ కేగి వీపుపైఁ జేయి వైచితిని. ప్రథమమున నల్బర్టు నను గుర్తించలేదు. నేను మృదుస్వరమున నాయనకిట్లంటిని:—"చాలసేపటినుండి మీరాక కెదురు చూచుచున్నాను. మిమ్మెవరయినఁ గాంచిరా!"

"రిచర్డు దళమునందలి "జాన్" అను దుష్టుఁడొక డిపుడిటనుండి పోవుటం గాంచితిని."

"అతఁడు మిమ్ములను జూచియుండలేదా?"

"బహుశః చూచియుండఁడు. నే నతనినిగాంచి ప్రక్క కేగితిని."

ఈసమయమున నెచటనో రెండుమూఁడు పిస్తోలు శబ్దములు విని పించినవి. వెంటనే యొకస్త్రీ యరచుచు మావైపునకుఁ బరువిడి వచ్చుచుండెను.

మావైపునకు వచ్చుచున్నదొక లేఁ బ్రాయపుటందకత్తె, వచ్చి యామె యల్బర్టు పాదములఁబడి యిట్లనఁదొడఁగెను:—మహాశయ! రక్షింపుఁడు. దుర్మార్గులు ననుబంధించి బలాత్కారముగఁ గొంపోఁ దలంచుచున్నారు."

ఆనవీననుగాంచి మేమేమియు సందియపడలేదు. మేమిరువుర మామెను లేవదీసితిమి. పిమ్మట నామెను సమాచారమేమని ప్రశ్నించితిని. ఆమె యిట్లనెను. "నేను సంధ్యాసమయమున నొంటరిగ నీపార్కున విహరింపవచ్చితిని. ఇటనుండి తిరిగిపోవుచుండుసమయమున మార్గమునం దిరువురు పోకిరీలు నాపైఁ గలియఁబడి నానోట గుడ్డలఁగ్రుక్కి యొకసందులోనికిఁ దీసికొనిపోవఁ బ్రయత్నించిరి. కొందఱు మనుష్యులపు డచటికి వచ్చుటనుగాంచి వారు ననువిడిచి పారిపోయిరి. ఆవచ్చినవారు నావైపునకుఁ జూడకయే వెడలిపోయిరి. అనంతరమాపిశాచములు తిరుగ నాపైఁ బడవచ్చుచుండిరి. ఉపాయరహితనైనే నీపార్కువైపునకుఁ బరువిడి రాసాగితిని. ఇంత మీరిచట నిలిచియుండుటను గాంచి శరణమునుగోరి మీకడకు వచ్చితిని. తాము కృపయుంచి యీదుర్మార్గుల బారినుండి నను రక్షింప వేఁడుచున్నాను."

ఇట్లని యాస్త్రీ భయవిహ్వాలయగు హరిణివలె నటునిటుఁ గిలకింపసాగెను. అల్బర్టు ననులక్షించి యిట్లనెను:—"ఇట్టి పైశాచికకాండ రిచర్డు మనుష్యులవలన జరిగియుండునని తలంపవచ్చును. అందులకు నిదర్శనముగ వారిపు డిట్లేగియున్నారు."

"నేనట్లే సందేహించుచున్నాను. ఏమయినను గానిండు. ఇపుడీస్త్రీని సురక్షితస్థానమునకుఁ జేర్పక యీయవస్థను విడుచుట యుచితముగాదు."

"కాదు. ఎప్పుడునుచితముగాదు. ఈమెను మీతోఁ పేంబ్రోకుగృహమునకుఁ దీసికొనిపొండు. అనంతరమామె కోరినచోటికిఁ బంపవచ్చును."

పేంబ్రోకుపేరు వినినతోడనే యాస్త్రీయులికిపడి యల్బర్టు ముఖమువంకఁ జూడసాగెను. పేంబ్రోకు నామెచక్కఁగ నెఱుఁగునని నే ననుమానించి యామెతో నిట్లంటిని:—"నీవులార్డు పేంబ్రోకు నెఱుఁగుదువా?"

"ఆయననుగూర్చి నన్నేమియుఁ బ్రశ్నింప వలదని మిమ్ము వినయపూర్వకముగఁ బ్రార్థించుచున్నాను. ఒకవేళ మీరడిగినను నేనందులకుఁ బ్రత్యుత్తర మీయఁజాలను."

ఆవాక్యములు వినినతోడనే నాసందియ మినుమడించినది. అంతట నామెనుగూర్చి యైనఁ దెలిసికొన నభిలషించి యిట్లంటిని:—"పేంబ్రోకునుగూర్చి నీవేమియు మాకుఁ దెలుపనక్కరలేదు. నీవెవరవో తెలుపుటకు నీకాతంకముండదని తలంచెదను. నీవాసస్థల మీనగరమేనా?"

"కాదు. నేనింకొక స్థలమునుండి యిచటికి వచ్చియుంటిని."

"ఇటనెటనుంటివి?"

"ఈపార్కునకుఁ బూర్వభాగమున నొకసందునందు."

"ఇటనీకెవ్వరైనఁ బరిచయులున్నారా?"

"ఈనగరమున నాకు విశేషపరిచయు లెవ్వరు లేరు. బాల్యమునుండియు ననుబెంచిన యొకవృద్ధుని యాశ్రయమున నున్నాను."

"నీపేరేమి?"

"మీపాదములకు నమస్కరించెదను. కృపయుంచి యిఁకనేమిఁ బ్రశ్నింప వలదు. మీరు నాగృహమునకెట్లయినఁ జేర్చితిరేని సదామీ యెడఁ గృతజ్ఞురాలనై యుండెదను."

ఈసమయమున అల్బర్టామెను సంబోధించియిట్లనెను:—ఈరాత్రి నీగృహమున కేగుటకంటెఁ జేరువుననున్న పేంబ్రోకు గృహముననుండుటమంచిది. ఆస్థానమున నీవునిరాపదనుందువు. నిన్నిపుడు వెంటనంటిన దుర్మార్గులు మరలనవకాశమునకై వేచియుండవచ్చును."

నేనిట్లంటిని:—"ఇట్టిస్థితియందు నీయరక్షిత గృహముకంటె పేంబ్రోకుగృహమున నీవునిర్భయముగ నుండవచ్చును."

స్త్రీయిట్లనెను:—"మీకెట్లుచితమని తోఁచిననట్లొనర్పుఁడు. పేంబ్రోకుగృహము నిరాపదగనుండునని మీరుతలంచిన నన్నచటికే

పంపుఁడు; కానియిఁకనన్నేమియుఁ బ్రశ్నింపకుఁడు."

నేనిట్లంటిని—"నీకాతంకముగల విషయములఁ బ్రశ్నించి నిన్ను గష్టపెట్టము."

పిమ్మట మేము బయలుదేరితిమి. స్త్రీని మావెంట నిడుకొనక వెనుక రాఁగోరితిమి. కొలఁది దూరమేగి యల్బర్టుతో నిట్లంటిని— "నేటిఘటన మనుమానజనకముగ నున్నది. పేంబ్రోకు సంబంధము యిన రహస్యమేదియో యిందిమిడి యుండెనని తలంతును."

నాకును నట్లే తోఁచుచున్నది. ప్రశ్నింపవలదని యామె కోరుచున్నవుడిందలి మర్మమెట్లు వెల్లడియగును?"

"మంచిది. ఈమెపై దృష్టినుంచి గతివిధులఁ బరిశీలించెదను. సాధ్యమయినంతవఱకీరహస్యభేదన మొనర్చుటకు యత్నించెదను. మీరే యిన నావశ్యకవిషయములఁ దెలిపెదరా?"

"మీకిప్పుడొకటి రెండుమాటలు మాత్రము తెలిపెదను. మిమ్ము ర్వులు గుర్తించియున్నారు. పోస్టెట్టు సేవకునిగఁ బ్రవేశించి శత్రు గుట్టుమట్టులనెల్లనామూలాగ్రముగ గ్రహించినవ్యక్తి భారత భుత్వమువారివిశ్వాసపాత్రుఁడయిన యపరాధపరిశోధకుఁడగు కృష్ణజీ రఘుపంతనివారు చక్కఁగ గ్రహించియున్నారు. ఈలండనునగరమున విఖ్యాతుఁడయిన యొకపత్తేదారుని వారు తమపక్షముననియుక్త మొనరించిరి. అతఁడు మీపై విశేషదృష్టిని డిరుగుచున్నాఁడు. అతఁడొకవేళ మిమ్ము హతముఁ గావించుటకుఁగూడ వెనుదీయఁడు. లార్డు పేంబ్రోకుపై రాఁబడిన హత్యాపరాధమున నొకస్త్రీకిఁ గూడ సంబంధము గలదఁట. ఆమెను జంపుటకనేక ప్రయత్నములు జరుగుచున్నవి. అపుడుగాని యపరాధనిరూపణము వారికి సులభముగాదని తలంచుచున్నారు. ఆస్త్రీ యెవరు? ఎచటనున్నది! పేరేమి! ఈప్రశ్నములకు నాకింతవఱకుఁ బ్రత్యుత్తరము రాలేదు. పేంబ్రోకు నీవిషయమందు

గుఱు మంచిదికాదా!"

"బహుశః ఇందుల కాయన ప్రత్యుత్తర మొసఁగఁడు. అట్లొనర్పవీలులేకుండ నాయన యొకశపథము నొనర్చియున్నాఁడు. ఎట్టి విద్వేషాగ్ని యాయన హృదయమును జ్వాలింపఁజేయుచున్నదో నేనెఱుఁగను. పేంబ్రోకు సంబంధమయిన సర్వవిషయములు నాకు ప్రహేళికలవలెఁ దోఁచుచున్నవి. వ్యవహారమాద్యంత మొకమహాభ్రమయందు నిపలితమైనట్లున్నది."

"పోనిండు. రేపునేనులారెన్సుప్రార్థనాలయమున మిమ్ములఁ గలిసికొందును. మీరట నుపస్థితులై యుండుఁడు. మఱియు నీస్త్రీ సంబంధీయవ్యవహారమున నణగియున్న రహస్యమును భేదింప ప్రయత్నింపుఁడు."

ఇట్లని యల్బర్టు వెడలిపోయెను. నే నీస్త్రీసహితముగ పేంబ్రోకు ప్రాసాదమువైపు బయలుదేరితిని. ఆస్త్రీ మొదటివలెనె కొలఁదిదూరమునఁ నావెనుక రాఁదొడఁగెను. నే నామెపై దృష్టినుంచి ముందు నడుచుచుంటిని.

కొంతసేపటికి పేంబ్రోకు ప్రాసాదసమ్ముఖమున కేతెంచితిమి. ఆస్త్రీ తొందరగ నాకడకువచ్చి భుజమునఁ జేయివైచెను. నే నులికిపడి యిట్లంటిని:—ఏమిసమాచారము!"

"నాపైఁబడినవారిరువురిప్పుడీసందునఁ బోవుటను గాంచితిని."

"మంచిది. నీ వందుల కేమియుఁ జింతింపకుము: నీవీసమ్ముఖమందలి యట్టాలికను బ్రవేశింపుము. నాకొఱకు నిరీక్షింపకుము. నేను కొలఁదికాలమున వచ్చెదను."

ఆస్త్రీ పేంబ్రోకుప్రాసాదమునఁ బ్రవేశించెను. నేను మార్గము ప్రక్క నిలిచి కొలఁదిగ వేషమును మార్చితిని. తురుష్కదేశీయవేషమునకుబదులు నావికునివేషమును ధరించితిని. కృతిమచుబుకమునుదీసి

జేబున నుంచుకొంటిని. అనంతరము త్రాగి మత్తెక్కినవానిచందమునఁ దూలుచు మార్గమునుబట్టి పోవసాగితిని. పోయిపోయి మరల వెనుకకుఁదిరిగి ప్రాసాదసమ్ముఖమునకు వచ్చితిని. ఈసారి నాకెవరు నచటఁ గాన్పింపలేదు. మరలఁ గొంతదూరమేగితిని. ఈసారి రిచర్డ్ దళమునందలి జాక్ పేంబ్రోకుసేవకునితోఁ గలిసి యొక సందుముందు నిలిచి మాటలాడుచుండుటను గాంచితిని. నేను వారివైపుఁ జూడక ప్రక్కనుండి పోయితిని.

ఇంతలో వారాప్రక్కనున్న యొక మద్యవిక్రయశాలఁ బ్రవేశించిరి. నేనవకాశముఁ జూచుకొని తూలుచుఁ దూలుచు నందుఁ బ్రవేశించితిని. జానుతన స్నేహితునితోఁ గూర్చుండియున్న బల్లకెదురు బల్లపై నేనును గూర్చుంటిని. వారికేసందేహము వొడమకుండ విక్రేతనుబిలిచి మంచిమద్య మొకబుడ్డి నిమ్మనికోరితిని. జానొకసారి మాత్రము నావంకఁ జూచి తిరుగ వారిరువురు మాటలాడుకొనఁ దొడగిరి. ఇంతట మద్యపుబుడ్డి నాయెదుటికివచ్చెను. నేను మూఁతఁదీసి నోటఁబోసికొనుచున్నట్లభినయించుచు మద్యమంతయుఁ గ్రిందికి వంచితిని. మరల జాను నావైపుఁజూచి తనమిత్రునితో నిట్లనెను—"బిడ్డఁజారి తేరిన త్రాగుబోతు. పాపము బుడ్డికిబుడ్డి క్రిందికి వంచియున్నాఁడు."

"పోనిమ్ము వానివిషయ మిపు డాలోచింపవలసిన యవసరము లేదు. ఇఁక నేమయిననున్న నొకటిరెండు పనికి సంబంధించిన మాటలు సంక్షేపముగఁ దెలుపుము. నేను పోవలసిన సమయమయినది."

"చేయవలసినదంతయు నీకిదివఱకే తెలిపితిని. ఇంకేమియు మిగిలి యుండలేదు."

"మంచిది. ఆస్త్రీ మేరియాలూయిసాయని నీవు చక్కఁగ గుర్తించితివా?"

"అవును. ఇందేమియు సందేహములేదు. నేనామె నెన్నియోసారులు

కాంచియున్నాను. ఈస్త్రీయే మేరియాలూయిసా. ఈమెను హత్యయొనర్చుటకే రిచర్డిపుడు మనుష్యులని యుక్తమొనర్చియున్నాఁడు."

"నేనే యీామెను సమాప్త మొనరించుభారమును దీసికొందును."?

"ఆమె పేంబ్రోకు ప్రాసాదమునఁ బ్రవేశించుట నీవు చక్కఁగ జూచితివా?"

"అవును. నేనుచక్కఁగఁ జూచితిని. ఆమెమాప్రాసాదమునఁ బ్రవేశించినది. కృష్ణజీ రఘుపంతు శరణమును గోరి వచ్చియుండును."

"నేను నీతోవచించినట్లొనర్పుము. ఆలస్యమయిన విఘ్నములు కలుగవచ్చును. చేతఁబడిన పక్షి తప్పించుకొని తిరుగనందక యెగిరి పోవచ్చును."

రెండవవ్యక్తి లేచి నిలిచెను. నేనటనుండి బయలుదేరి శీఘ్రముగ గృహమునఁ బ్రవేశించితిని. ఆశ్చర్యకర విషయము! ఆస్త్రీగృహమున లేదు.

3

కారాగృహమున లార్డు పేంబ్రోకు!

(లార్డు ఎలెను కథనము)

నేడు మేము లండను జేరుదుము. మేరీయారోగ్యముగ నున్నది. అయిదు గంటలకు మాయోడ తీరమును జేరినది. మాకభ్యర్థన మొనరించుటకై కేబినిటునందలి సభ్యులు కొందరు, పరిచితబంధువు లొకకొందరు, ప్లాటుఫారమునను వస్థితులైయుండిరి. పేంబ్రోకు నిన్నటినుండియు వదనము చిన్నబుచ్చుకొని విచారస్వాంతుఁడై యుండెను.

ఓడదిగినతోడనే కృష్ణజీరఘుపంతును గాంచి యత్యంతాశ్చర్యమునకు

లోకైతిని. ఆయనసంక్షేపముగ సర్వముఁదెలిపెను. క్లిపుపాట్రా శత్రువుల హస్తమునుండి విడివడి సురక్షితయై యున్నదనివిని మిక్కిలి ప్రసన్నుఁడనైతిని. నేనీవార్తను పేంబ్రోకున కెఱిఁగించితిని. కాని యాయనధ్యానమున వినలేదు. దొరతనమువారి యాజ్ఞానుసారము పోలీసుకమీషనరు బండిసహితముగ వచ్చియుండెను. పేంబ్రోకులండను ప్రవేశించినతోడనే సామాన్యనిందితుని వలెఁగారాగారమునకుఁ గొంపోవలయుననియు ఆయన కెట్టి గౌరవముఁ జూపవలదనియు న్యాయస్థానమునుండి యీదేశము వచ్చినటులు పోలీసుకమీషనరు వలనవింటిని.

పేంబ్రోకున కీవిషయమెఱిఁగింపఁబడినది. ఆయనయిట్లనెను:— "రాజాజ్ఞయవశ్య పాలనీయము. అట్లేయొనర్పుఁడు" అనంతరము పేంబ్రోకును నిందితులఁ గొంపోవుబండి నెక్కించి పోలీసుకమీషనరు నగరమువైపునకు వెడలిపోయెను. వెనుక మేమును బయలుదేరితిమి. ఒకసారి క్లిపుపాట్రాను గలిసిపొమ్మనినేనును మేరీయు గోరినను పేంబ్రోకు సమ్మతించలేదు. కృష్ణజీరఘుపంతు పోవుసమయమున క్లిపుపాట్రాను కారాగారమునకుఁ దీసికొనిపోయి పేంబ్రోకుతో మాటలాడవలసియున్నదనియు నందులకై పోలీసుకమీషనరుకడనుండి నన్నను జ్ఞాపత్రమును బొందుమనియుఁ జెప్పెను.

ఆయున్నరగంటలసమయమున మేము లండననగరమునందలి యొకపెద్ద కారాగారసమ్ముఖమునకువచ్చి నిలిచితిమి. పేంబ్రోకును వెంటనిడుకొని కమీషనరు కారాగారమునకుఁ బ్రవేశించెను. పోవుచు పేంబ్రో కేమియు మాతో మాటాడలేదు. మేరీ యాసమయమున నేడువఁదొడఁగెను. ఒక్కసారియైన పేంబ్రో కామెవైపునకుఁ జూడకపోవుట దుఃఖకరవిషయము.

లేడీ క్లిపుపాట్రాకొఱకు నిరీక్షించుచు రాత్రి యొంటిగంటవఱకు నచట నుంటిమి. అంతవఱకెవ్వరు రాలేదు. ఇఁక వెళ్ళిపోవలయునని

తలంచితిమి. ఇంత నొకపోలీసు ఉద్యోగిసహితముగ కృష్ణజీ క్లిపుపాట్రాను దీసికొనిఁ యిటఁ బ్రవేశించెను. పేంబ్రోకున కీవార్త నంపితిమి. ప్రత్యుత్తరమీసమయమున నెవ్వరితోడను మాటాడఁజాలనని వచ్చినది. తరువాత కృష్ణజీ స్వయముగ నాయనను గలియనేగెను. ఆయనతో పేంబ్రో కిట్లనెను:—"క్లిపుపాట్రాను జూచుటవలన నా కిపుడు కలిగెడులాభ మేమియులేదు. ఆల్బర్టు విలియముకడ కామెను బొమ్మనిచెప్పుఁడు. నా యనుపస్థితమునందామె కెట్టికష్టముఁ గలుగఁగూడదు." కృష్ణజీ తిరుగవచ్చి నా కీసమాచారముఁ దెలిపెను. నిరుపాయులమై మేము తిరుగ వచ్చితిమి. క్లిపుపాట్రాహృదయమున నీసమయమున నెట్టిభీషణజంఝూమారుత మెగసియున్నదో యెవ రెఱుంగుదురు?

౪

గ్రహించితిని — ఈమె యమునయే

(కరీముకథనము)

ఇరువదియాఱవ తేదినాడు మేము లండను జేరితిమి. ప్రతాపసింహునికొఱ కన్యత్ర బస నేర్పాటుచేసితిని. యమున మాతో నున్నది. సంధ్యాసమయమున గృహముఁ బ్రవేశించితిమి. రాత్రి తొమ్మిది గంటలకు రిచర్డు తనదళము వారితో నను గలిసి మాటాడవచ్చెను. ఆదిన మచట వారి గుప్తసమావేశ మొకటి జరిగినది. షాత్యాపరాధ మెట్లు నిరూపింపవలయునో యందు స్థిరపఱచుకొనిరి. సభావిసర్జనానంతరము కప్తాన్‌రిచర్డుసన్ రిచర్డు నేకాంతమునకుఁ గొంపోయి యేమియో మాటలాడెను. తరువాత నాయొద్దకు వచ్చి యమునను

జూపవలసినదని కోరెను. నే నాసమయము మంచిదికాదని తలఁచి యిట్లంటిని:—యమున కొన్నిదినములుగ ననారోగ్య. ఇపు డామె కడ కేగుట యుచితముకాదు. ఎట్టి యత్యాచారము జరిగినను నామె యాత్మహత్య నొనర్చుకొన సిద్ధముగ నున్నది కావున నిపు డామె కేవిధమునఁగూడ విరక్తి గలుగకుండఁ గాపాడవలయును.”

నాయీ వాక్యములువిని రిచర్డుసను భ్రుకుటిభంగ మొనర్చి యిట్లనెను:—“అటులా? గ్రహించితిని. ఇపుడు నీవామె శుభచింతకుఁడవు గాఁబోలు!”

ఇట్లని రిచర్డును వెంటఁబెట్టుకొని వెడలిపోయెను. కొంత సేపటికి వా రిరువురు యమునగదివైపునకుఁబోవుటఁగాంచితిని. ఇంతశీఘ్రముగ యమున పత్రమూనుట మంచిదికాదని తలంచితిని. చేయునది యేమియులేక నేనుగూడ వారివెంట నడచితిని. యమున బాధింపబడి యున్నగది తాళపుచెవి నాకడ నున్నది. నేను వేగముగవెళ్ళి రిచర్డుసన్ చేతికి బీగము నొసఁగితిని. ద్వార ముద్ఘాటింపఁబడినది. గది యంధకార బంధురము. దీపము వెలిగించితిని. యమున గాఢనిద్రా పరవశ. నే నపుడుకూడ నాపాపాత్ముల నామెప్రక్క కేగ నిరోధించితిని. తిరుగ రిచర్డుసను భ్రూవిక్షేప మొనర్చుటను గంటిని; కాని యీసారి రిచర్డుసన్ నామాట వినెను. అతఁడు దూరమున నుండియే యమునను గాంచి వెలుపలికి పోయెను. అందఱునేగిన యనంతరము ద్వారమును బంధించితిని. రిచర్డుసన్ యీసారి బీగమును నాకడనుండి కైకొనెను. నిశ్చయముగ యమున నిఁక నీపాపాత్ము లిట నుండనీయరని నా కనుమానము గలిగినది.

రాత్రి పదిగంటలయనంతరముకొలఁదిగ భోజన మొనర్చి ప్రతాపసింహునికడ కేగితిని. ఆయన కీవిషయ మంతయుఁ జెప్పితిని. నామాటలువిని ప్రతాపుఁడు మిక్కిలి యుద్విగ్నుఁ డయ్యెను. నే నిట్లంటిని

“మీరు వ్యస్తతఁ జెందవలదు. నాశరీరమున రక్త మొక బిందు వున్నంతవఱకు యమున నెవ్వరు నత్యాచారము గావింపఁజాలరు. రిచర్డుసన్ నాపై సందేహమునుజెంది నాసేవను దిరస్కరించినను నాకు సమ్మతమే; కాని యీకర్తవ్యకార్యమునుండి నే నెన్నఁడు విముఖుఁడఁ గాఁజాలను.

“శత్రువులు సావకాశము గలిగినపు డామె నత్యాచార మొనర్ప యత్నించెదరు. ఆసమయమును మీరెట్లుగ్రహింతురు? కావున నెంత శీఘ్రముగ యమున యీపాపాత్ములబారినుండి విముక్తిఁగనిన నంత మంచిది.”

“యమునను నిర్బంధమున నుంచుటలో నాకు రెండుద్దేశములున్నవి. మొదటిది, యమునకు నాయందు గాఢవిశ్వాసమున్నదని రిచర్డుసన్ గ్రహించి యామెపోషణ భారమంతయు నాపై నుంచి నను నమ్మియుండుటచే నీయవకాశమును బురస్కరించుకొని పేంబ్రోకుపై రాఁబడిన హత్యాపరాధ సంబంధ రహస్యములఁ దెలిసికొని యానిరపరాధునకు సహాయ మొనర్చుట. రెండవది, దేశవిదేశముల సౌందర్యవతులగు బాలికలను సంగ్రహించుట యీదేశమునందలి ధనవంతులకొక విధమున దినచర్యయైనది. దొరతనమువారికనుల దుమ్ముగొట్టి యీవ్యాపారమనేకమంది సాగించుచున్నారు. నేనేదినమున నపరాధశోధకవిభాగమునఁ బ్రవేశించితినో యాదినమునుండియు దీనిని మొదలంట నశింపఁజేయఁ బ్రయత్నించుచున్నాను. యమునాద్వారమున నీసర్వవిషయములను బహిర్గతము గావింపవలయునని నాకభిలాషము గలదు. ఈయుద్దేశసిద్ధికి యమునపై నత్యాచారము జరుపుచున్నను నేను సహించెదనని నీవు తలంపకుము. ఎట్లయినను యమునారక్షణము నావిముక్తధర్మము.”

“పదుఁడు. మీయాజ్ఞానుసారముజేయ సిద్ధముగనున్నాను.”

తరువాత ప్రతాపసింహుని కొక వృద్ధాంగ్లేయవేషమును ధరింపఁ జేసి వెంటఁదీసికొని బయలుదేరితిని. నేను తిరుగ గృహముకడకు వచ్చునప్పటికి రాత్రిపదునొకండు గంటలైనవి. ప్రతాపసింహుని మార్గమున నొకయేకాంతస్థానమునను౦చి నేను లోనఁ బ్రవేశించితిని.

లోనికేగి కాంచ కప్తాను రిచర్డుసన్ మఱికొందఱాంగ్లేయులతో నొకగదియం దేమియో యాలోచించుచుండెను. అందిరువురు బారిస్టరులున్నటులు చూచి గ్రహించితిని. వారిరువురు లండనునగరమున పేరువడసిన న్యాయశాస్త్రజ్ఞులు. ఏదియో యొకవ్యవహారసందర్భమునఁ గూర్చి మాటలాడుటకు వారు పిలువనంపఁబడిరని వింటిని.

ప్రథమమున వారియాలోచనలపై నాదృష్టిని బ్రసరింపనీయక తిన్నఁగ యమునగది వైపునకుఁ బోయితిని. ఆగదిద్వారమున కాసమయమునను తాళముబిగింపఁబడియే యున్నది. నేనునెమ్మదిగఁ దలుపుఁదట్టితిని. లోపలనుండి యమున మధురస్వరమున నిట్లనెను:—ఎవరు! కరీమ్!"

"ఊఁ! నీవింటివో లేదో తెలిసికొనుటకు వచ్చితిని. నేడెవరయిన నీపయి నత్యాచార మొనర్పవచ్చినచో నెంతమాత్రము భయపడకుము. నేను ప్రతాపసింహుఁడును గలిసి నేడు నిన్నుద్ధరింపఁ బ్రయత్నించెదము."

"నేను ద్వారమును దెరువక వెలుపలినుండి మాటలాడుచుంటి వేమి?"

"రిచర్డుసన్ నీగదిబీగమును నాయొద్దనుండి తీసికొని యున్నాఁడు"

"ఇపుడుపాయమేమి! ఆపిశాచ మెపు డేదుష్కార్యమాచరింపఁ బ్రయత్నించునో యెవరు చెప్పఁగలరు? ఎట్లయినఁ గానిమ్ము. భాగ్యముననున్నది జరిగితీరును. నీవనుగ్రహముంచి ప్రతాపునొకసారి నాతో మాటలాడఁ జేసెదవా?"

"ప్రతాపుఁడిపు డీగృహమునకు వెలుపలనున్నాఁడు. మేమిరువురము నీసంరక్షణమునకు సిద్ధముగ నున్నాము. నీవుభయపడకుము."

నేనటనుండి వారియాలోచనము లాలించుటకై యాంగ్లేయులు గూర్చుండిన గదివైపునకుఁ బోయితిని.

రాత్రి రెండుగంటలకు వారియాంతరంగిక సభాకార్యము సమాప్తమయినది. వారియాలోచనము సంక్షేపముగ నోటుబుక్కునందు వ్రాసికొంటిని. తరువాత క్రిందికివెళ్ళి ప్రతాపుని వెదకితిని; కానియాశ్చర్యకరవిషయము! ప్రతాపుఁడెచటను గనుపించుట లేదు. ఆయనను నిలిచియుండుమని చెప్పినచోట మఱియెవ్వరు లేరు. నలుదిక్కుల వెదకితిని. ఎవ్వరుఁగన్పట్టరు. చేయునదియేమియు లేక తిరుగనింటికి బయలుదేరితిని. ఇంతనేదియో యస్పష్టశబ్దమొకటి వినవచ్చినది. నాదక్షిణభాగమున నాశబ్దమైనట్లు తలంచితిని. శబ్దమును విని నిలిచితిని. ఇరువురు మనుష్యులు వృక్షచ్ఛాయనుండి నావైపునకు వచ్చుచుండిరి. జేబునుండి పిస్తోలు నతిత్వరితముగఁ దీసి వారిసమ్ముఖుఁడనైతిని. వెనుకనుండి యెవఁడో నాగొంతునకొక వస్త్రము నురివైచి గట్టిగలాగఁ జొచ్చెను. కనురెప్పపాటున నేనువిస్మృతుఁడనై క్రిందఁగూలితిని.

తిరుగ స్మృతిగలుగునప్పటికి కాలుచేతులు పాశముల బంధింపఁబడియున్నవి. ఎంతయత్నించినను దొలఁగించుకొనఁజాలనైతి. ఆసమయమున నెవరో కొందరొక స్త్రీని భుజమున వైచుకొని నెమ్మదిగ నొకవైపునకుఁ బోవుచుండిరి. అందొకనిని గుర్తించితిని. అతఁడుజాన్. వ్యవహారగ్రహణమున కేమియు శేషించియుండ లేదు. గ్రహించితిని. ఈమె యమునయే!

౫

లూయిసాశత్రువులచే బంధింపఁబడినది

(కృష్ణజీ రఘుపంతు కథనము)

పేంబ్రోకును రక్షించుట కీసమయమున రెండుపాయములుగలవు. మొదటిది, మేరియాలూయిసావలన న్యాయస్థానమున సాక్ష్యమిప్పించుట; జార్జిహేమిల్టనును జీవితావస్థయందు న్యాయస్థానసమ్ముఖమున నిలుపుట. హేమిల్టను నీసమయమునఁ గనుఁగొనుట సహజముగాదు. మేరియాయిటకు వచ్చియున్నది. శత్రువులఁ జిక్కియున్నను ఆమె నుద్ధరింప వచ్చును. ఆమె ననుసంధింపఁ బ్రయత్నించెదను.

పేంబ్రోకుసంబంధియ మేమియుఁ దెలుపుటకు మేరియా సమ్మతించుటలేదు; కాని ఎట్లయిన నామెవలన సర్వము గ్రహించుట యవసరము. ఈసమయమున నామెను వెదకఁబ్రయత్నించుటయే నాప్రథమ కర్తవ్యము. నేను నాకనుల మేరియా యీగృహమునఁ బ్రవేశించుటఁ గాంచితిని; కాని యిచటినుండి యామె తనంతఁదాను బోయియుండునా? లేక శత్రువులు నిర్బంధించి తీసికొనిపోయియుందురా? నేనేమియుఁ దెలియఁజాలకున్నాను. ఎట్లయినఁ గానిండు. మేరియానిపు డన్వేషించి తీరవలయును.

ఇట్లు సిద్ధాంత మొనర్చుకొని గృహమునువీడితిని. రక్షకభటులకు సావధానులైయుండుఁడని హెచ్చరిక నిచ్చితిని. నావేష మిప్పుడు నావికునివలె లేదు. సాధారణుఁడైన యొక గౌరవనీయునివలె నున్నది రిచర్డ్సుగృహమునుగూర్చిన వివరములను, ఎలెనిదివఱకు నాకు వ్రాసి యిచ్చియుండెను. అది గైకొని నేను రిచర్డ్సుగృహ మన్వేషించుచుఁ బోసాగితిని. ఆగృహమునఁదప్పక మేరియాజాడఁ దెలిసికొనఁగలనని నమ్మకముగలదు.

వెలుపలికి వచ్చునప్పటికి ప్రక్కనున్న ప్రార్థనాలయమున నప్పుడే కొట్టఁబడినవి పండ్రెండుగంటలు. రక్షకభటులవలన గంతవ్యప్రదేశమును దెలిసికొంటిని. సుమా రొకగంటవఱకు కటనటదిరిగి యనంతరము రిచర్డ్సు గృహపార్శ్వముఁ జేరితిని. జేబునుండి గృహవివరములుగల కాగితమును దీసిచూడ రిచర్డ్సు గృహ మయ్యదియ. ద్వారమునకుఁ దాళము తగిలింపఁబడి యున్నది. ద్వారోపరిభాగమున నొకకాగితపుట్ట కట్టఁబడి యందిట్లు వ్రాయఁబడియున్నది:—"గృహమద్దెకొసఁగఁబడును.

సందర్భము గ్రహింపఁజాలనైతి. వివరముల నొసఁగుటలో ఎలెను పొరపడియుండునా? ప్రక్కనేదో యలుకుడువినవచ్చినది. తోడనే వెనుకకుఁదిరిగి ప్రక్కసందుఁ బ్రవేశించితిని. కొంతసేపటి కిరువురు వ్యక్తులాద్వారమును దెరచిరి. వారివెంట నింక నెవ్వరు లేరు, మాటలనుబట్టి యందొకఁడు జానని తలంచితిని. రెండవవ్యక్తి నా కపరిచితుఁడు. వారిరువురు లోనఁ బ్రవేశించి తలుపు మూసికొనఁగనే యాకాగితపుట్ట వంచించుటకై కట్టిరని తలంచితిని.

నేను నెమ్మదిగ ద్వారముకడ కేగితిని. శబ్దముగాకుండఁ దలుపును ద్రోసిచూచితిని. సౌభాగ్యవిషయము! తలుపుమూసియుంచిరిగాని బంధించియుండలేదు. సావధానమున లోనఁ బ్రవేశించితిని. ఎచట నెట్టి యలుకుడు వినఁబడదు. ముందుసాగితిని. క్రిందిగదులన్నియు నంధకారావృతములు. ఉపరిభాగమున నలుకు డగుచున్నది. జేబునుండి గుప్తదీపమునుదీసి మెట్లనువెదకి కనుఁగొని వానినిబట్టి పయికేగితిని. ఒకగదియం దిరువురి సంభాషణము వినవచ్చుచున్నది. ప్రక్కనిలిచితిని. లోపల జానిట్లనుచుండెను—"ఇఁక భయమెందులకు! ఇపు డొంటిగంట కావచ్చుచున్నది. ప్రధానసాక్షి మనవశమైనను రిచర్డ్సు జయ మనివార్యము కాదనువారెవరు?"

"ఊఁ! అదినరియే. ఆవంచకుఁడగు, అపరాధపరిశోధకుని యమూలయమున కంపనంతవఱకు మనవిశ్వాసము లస్థిరములు."

"ఇఁక నతని జిక్కించుకొనఁ బ్రయత్నించెదము."

"ఇందునఁగూడ నేను నీకుఁ దోడ్పడెదను. ప్రథమమున నీతని నీనగరమునుండి తొలఁగింపవలసియున్నది. ఇచటనున్నచో నెప్పుడో యేదియో యొక ముప్పెవరెఱుఁగకుండఁ దెచ్చుచుండఁగలఁడు. శత్రువులనేకమంది మనలను వెన్నంటి దినరాత్రములఁ దిరుగుచున్నారు."

అతనిని రేపే తుదముట్టింపవలెను. రేపటివఱకు నీవిట నుండవలసియున్నది."

"నేఁడే నేను కేరీనగరమున కేగవలయును. అచటికివెళ్ళి హేమిల్టనును గలిసి మాటలాడకుండ నేకార్యముఁ జేయవీలుగలుగదు."

వారి సంభాషణమువలన మేరియాలూయిసా యీగృహముననున్నదని తలంచితిని. రేపే యామె నిటనుండి వీరు తప్పింపవచ్చును; కావున నేఁడే యామె నుద్ధరించుట మంచిది. కానిచో భవిష్యత్తున నామె యుద్ధార మసహజము.

ఇట్లాలోచించుచుండఁగా నెవరో నను స్పృశించిరి. నేను వెనుకకుఁ దిరిగిచూడ నతఁడు మందస్వరమున నిట్లనెను—"కృష్ణజీ! గుర్తించితివా?"

ఆస్వర మపూర్వపరిచితము కాదు. అయినను సాహసించి యాతనికి నాపరిచయమీయఁజాలక నెమ్మదిగ నిట్లంటిని—"నీవు పొరపడుచున్నావు. నేను కృష్ణజీనిగాదు. రిచర్డు ననుచరుఁడను."

"అసత్యమాడు నభ్యాసము మీకమితము."

"ఆవ్యంగ్యోక్తి నాహృదయమును దాకెను. నేనతని నిట్లడిగితిని. "మీరెవరు?"

అతఁడు నాచెవి నిట్లనెను—"కరీమ్."

కరీమిట్లనెను:—"తామిచటనుండ నవసరమేమియు లేదు. లూయిసానుద్ధరించు భారము నాపైవైచికొని యున్నాను. లూయిసాను బట్టి వీరిచటబంధించుట కనులారఁ గాంచితిని. యమునను గూడవీరిచటికిఁ దెచ్చియున్నారు. ఆమెను విడిపింపనేను వీరినివెంబడించి యున్నాను. ఎట్లయినఁగానిమ్ము. ఒక్కగుండున పిట్టలురెండు పడవలయును. లూయిసాను శత్రువులనుండి విడిపింపకున్న పేంబ్రోకురక్షణమతి కఠినము. బహుశః నీవులూయిసా నెఱిఁగి యుండవు. ఆమెనిచటికివీరుకొని వచ్చినపుడు కంఠధ్వనిని మాత్రము వినియున్నాను. నేను వీరికిపుడు "స్కాచ్" దేశీయుఁడగు నొకపత్తేదారునిగఁ బరిచయమైయున్నాను. సహజముగ వీరునావాక్యముల విశ్వసింపలేదు. అనేకవిధపరీక్షలు జేసి, తుదకునన్ని దళమునఁ జేర్చుకొనిరి. ఒకటిరెండు రహస్యములఁ గూడనమ్మకమునకు వెల్లడించి నేను వారివిశ్వాసపాత్రుఁడనైతిని. ఈవిశ్వాసమున నిర్భరుఁడనై యమునను, లూయిసాను విడిపింప నాశించుచున్నాను. తమకార్యములనేకము విఫలమగుటఁ గాంచి శత్రువులునున్మత్తులగుచున్నారు. వారెపుడేమి యొనర్చునది స్థిరములేదు. ఇందువలన మీరందఱిపుడు సావధానులై యుండవలయును."

"నేను యథాసాధ్యము సావధానుఁడనై యున్నాను. ఆవిషయమున మీరు నిశ్చింతులు కండు. ఇపుడు ముఖ్యముగ నాలోచింపవలసినది యెల్లుండి యభియోగ విచారణ దినము. ఈమధ్యలూయిసాను విడిపింపకున్న మనమొనర్చిన కార్యమంతయు నష్టమయిపోవును."

"ఎల్లుండికి పూర్వమే నేనామెను విడిపించెదను."

ఈసమయమున నొకయాంగ్లేయుఁడు వెలుపలికి వచ్చెను. నేనొకస్తంభపార్శ్వమున నొరగితిని. నాసముఖము నుండి యతఁడు వెడలిపోయెను. పోవుచు కరీమునకతఁ డిట్లనెను:—"హెన్రీ! నేఁడొకమంచి

పెట్టవలఁబడినది. ఉత్సాహముగ నుండుము."

కరీముస్కాచ్ భాషామిశ్రితమైన యశుద్ధాంగ్లేయ భాషనిట్లుప్రత్యుత్తర మొసంగెను:—"ఇందులకు మీరేమియు విచారింపవలదు. నేనెల్లప్పుడు నుత్సాహముఁగనే యుందును."

ఆవ్యక్తి మఱియేమియు మాటవలుకక యటనుండి వెడలిపోయెను. అనంతరము నన్ను గృహమునుండి కరీము వెలుపలికిఁ బంపెను.

నేనుమార్గమునకు వచ్చినిలిచితిని. ప్రక్కనున్న ప్రార్థనాలయమున రెండుగంటలు వినిపించినవి. నేనటనుండి యింటికిరాక లార్డుఎలెనును గలియనేగితిని. కొంతసేపటి కెలెను గృహముకడ కేతెంచితిని. అస్త్రశస్త్రధారులై రక్షకభటు లాసమయమున నట పహరానిచ్చుచుండిరి అందొకని వలన నారాకను లోనికంపితిని. ప్రథమమున నావార్త నపుడు కొని పోవుట కతఁడుసమ్మతింపఁలేదు; కాని నారాకయొక్క యుద్దేశమును దెలుపఁగా నతఁడంగీక రించెను.

కొంతసేపటికి ఎలెనుస్వయముగ వచ్చి నన్నభ్యర్థన మొనర్చి లోనికిఁ దీసికొనిపోయెను. గృహాభ్యంతరమున మఱియైదుగు రాంగ్లేయులు గూర్చుండి యుండిరి. అందొకనిని గుర్తించితిని. ఆయనహైకోర్టునందలి స్టాండింగు కౌన్సిలరు. ఎలెనాయనతో నాకుఁ బరిచయముగావించి యిట్లనెను:—"కృష్ణజీ! ఎల్లుండి యభియోగవిచారణమగును. నేడు మేమందరము మనపక్షమునకు జయసంపాదనమున వ్యస్తులమైయుంటిమి. మీకొఱకిపుడే మనుష్యులను బంపియున్నాను. సౌభాగ్యవశమున మీరిటకువచ్చి యున్నారు. తామిపుడు స్కాట్లండునందలి హార్బరునగరమునకు శీఘ్రమేగవలసి యున్నది. అచట మేరియాలూయిసాకు పరిచితుఁడయిన యొక పాదిరి గలఁడు. అతనిని రేపిటకుఁదీసికొనిరావలసి యున్నది. నేనతనికిదివఱకే యిచటికి రావలసినదిగా జాబువ్రాసి యుంటిని; కాని యింతవఱకు రాలేదు."

"ఏస్త్రీనాకడ కేడ్చుచుఁ బరుగిడి వచ్చినదో యామెవాస్తవము... మేరియాయని తమకిదివఱకే తెలుపుకొనియుంటిని; కాని దుఃఖకర విషయము! నాడామెశత్రువుల వాతఁబడియున్నది. నాయభిప్రాయమున నామె సాక్ష్యమీయభియోగమున నెంతయవసరమో యంతయవసరమితర సాక్ష్యముల కుండదు. ఆమెను విడిపించు ప్రయత్నము శీఘ్రముగఁ జేయుఁడు.:'

"ఏమంటివి! ఆస్త్రీ మేరియాలూయిసయా! ఆమెయు నేడు శత్రుహస్తగతయైనదా!"

ఈసమయమున రక్షకభటుఁ డొకవృద్ధుని వెంటనిడుకొని యాగృహమునఁ బ్రవేశించెను. ఎలెనాయనను గాంచి వ్యస్తతాసహితముగ నిట్లనెను:—"మేము చాలసేపటినుండి మీకొఱకు నిరీక్షించుచున్నాము. ఇపుడొక విఖ్యాతాపరాధశోధకుని మీకై పంపఁదలంచుచున్నాను."

ఇటుపిమ్మట మేమందఱముఁ గూర్చుంటిమి. ఈవ్యక్తియే మా పాదిరీయని వెనుకఁ దెలిసినది. ఆరాత్రిచాల గడచిన యనంతరము రేపు మేరియాను రక్షకభటవర్గ సహాయమున బలవంతముగ విడిపింపవలయునని సిద్ధపఱచుకొంటిమి.

౬

పెంబ్రోకు నమ్మత్తుఁడయ్యెనా?

మరుచటిదినము ప్రాతఃకాలమున పెంబ్రోకును గలియుటకై కారాగారమున కేగితిని. ఇంతనఱకాయన నిద్రనుండి లేవలేదని వింటిని. సుమారొకగంట తరువాత నొకఁడు వచ్చి నను లోనికిఁ గొంపోయెను.

పేంబ్రోకు, ఉదాసచిత్తమున నాకభ్యర్థన మొనర్చెను. పిమ్మట నిట్లనెను—“నన్ను రక్షించుటకై మీరేమియు నాడంబర మొనర్పవలదు. నాకొఱకు బారిష్టరులనుగూడ నియుక్త మొనరింపవలదని ఎలెనుతోఁ దెలుపుఁడు. మఱియొకమాట—మేరియాలూయిసా నీయపరాధము నందు సాక్షిస్వరూపిణిగఁదే నామెను శ్రమపెట్టకుఁడు. నాయీకోర్కెని మీరంగీకరింపఁ జాలరా?”

“మీయీకోరిక నంగీకరించిన మీరక్షణము కఠినమైపోవును.”

“నారక్షణమునకు మీరు విశేషాయోజన మొనర్పవలసిన యావశ్యకములేదు. సర్వమును దిలకించు నీశ్వరుఁడే నాప్రధానవిచారకుఁడు. నేను వాస్తవముగ దోషినైనచో నవశ్యమాయన నన్ను దండించును. దోషినిగాకున్న యెడల మనుష్యులెన్నఁడు ననుదండింపఁ జాలరు. మీరు గ్రహించుటలేదు—ఇపుడు జరుగఁబోవునది నావిచారణముగాదు. సత్యవిచారణము జగత్తున సత్యముజయించునో లేక యసత్యముజయించునో చూడఁదగును.”

బహుశః మీయనురోధానుసారము కార్యమొనర్పఁ జాలను. ఏలయన—మేరియా యింతకుఁబూర్వ మీనగరమునకువచ్చి యున్నది. ఇంతియగాక విచారణము నడపుటకు లండనునగరమున విఖ్యాతులయిన యిరువురు బారిష్టరులు నియుక్తమైయున్నారు.”

మేరియా లూయిసాపేరు వినినతోడనే యున్మత్తుని చందమునఁ గొంతసేపు నావైపునకుఁ జూడసాగెను. వెనుక నిట్లనెను—“ఏమి! మేరియా యిటకువచ్చియున్నదా?”

“ఔఁ! వచ్చియున్నది; కాని యిపుడు శత్రుహస్త గతమైనది.”

“ఏమి! శత్రువులచేఁ జిక్కియున్నదా! పదుఁడు. పదుఁడు. ఆమె నిప్పుడే విడిపింపవలయును.”

ఇట్లని పేంబ్రోకునాహస్తములఁ గైకొని వెలుపలికిఁ దీసికొనివచ్చెను.”

ఇదియేమి! పేంబ్రోకునున్మత్తుఁడయ్యెనా! మేరియానుయన కింతయాతురతయేల? హృదయసంబంధ ముఁ యాతురతఁ గాంచఁజాలము. లేడీ క్లిఫుఫోర్డా సందేహ తోఁచుచున్నది. మేరియాకూడ పేంబ్రోకు పేరువిని యఁ తనేజూపెను. ఇందవశ్యమేదియో గుప్తరహస్యముండితీరు.

ఏమయినఁ గానిమ్ము. నేనధికముగ బోధించి లోపలి పోయి కూర్చుండబెట్టితిని. ఇంతకారాగార ద్వారపాలకుఁ దెచ్చి పేంబ్రోకునకొసంగెను. ఆయన స్వయముగ దానిని నాకొసంగెను. అందిట్లున్నది “ప్రిన్సెప్ హార్బర్ట్” నేను పేంబ్రోకున కిట్లంటిని—“ప్రిన్సెప్ హార్బర్టను నొకమనుష్యుఁడు మిమ్ముఁజూడవచ్చి యున్నాఁడు. ఆయనను లోనికి రాననుజ్ఞఁ నిచ్చెదరా?”

లార్డు ఇట్లనెను—“హార్బర్టు! హార్బర్టెవరు; నేనాయన నెఱుఁగను.”

“మీరాయన నెఱుఁగకున్నను కోరినపుడొకసారి రానిచ్చుట యుచితము. బహుశః ఏదియో యవసరకార్యమున వచ్చియుండును.”

ఇటుపిమ్మట పేంబ్రోకు ననువారించుచు నిట్లనెను. “లేదు. అపరిచితులఁ గలియ నవసరమేమి? అతఁడొకవేళ ననురక్షింపవచ్చి యుండవచ్చును; కాని యట్టిసాహాయ్య మెవరివలనను బడయ నభిలషింపఁజాలను. ఈవిషయమున నేను ఎలెనునైనను గలియఁ దలంచుట లేదు.”

“ఆయన సాహాయ్యమొనర్చుటకే వచ్చియున్న దానిని గైకొనుట, లేక తిరస్కరించుట మనయిష్టము. అయిన నొకసారి రానిచ్చుట ప్రయోజనీయము.

పేంబ్రోకు అనుమతిపై నేనాయనను లోనికిఁ దీసికొనిరమ్మని ద్వారపాలకునకుఁ దెలిపితిని. వెంటనే యొకవృద్ధుఁడు కాలచేలాచ్ఛాదితుఁడై

వేశించెను. అతనిని గాంచినతోడనే, నాశోకవిధమయిన లిగినది. అవశ్యమతఁడు ఛద్మవేషియని తలంచితిని. ఆవ్య మనస్సున విరక్తుఁడయ్యెననియూహించితిని. పేంబ్రోకున మనర్చి యావ్యక్తి సముఖముననున్న కుర్చీపై నాసీనుఁ పేంబ్రోకు మౌనమునఁ గూర్చుండియుండుటచే నేనిట్లం హాశయు లిటకు దయచేసిన కారణమెఱుఁగఁ గోరుచు

వ్యక్తి మధురస్వరమున నిట్లనెను:—"పేంబ్రోకుతోఁ గలియుట ప్రధానోద్దేశ్యము. ప్రథమమున స్కాట్లండునందీయనతోఁ బరిచయమయినది. అవశ్య మావిషయ మీయనస్మరణమునుండి యుండును. మేరియా లూయిసాను నేను బాగుగ నెఱుఁగుదును. ఆమె సమాచారమును నిటకుఁ గొనివచ్చినాఁడ."

వాక్యము సమాప్తముకాక పూర్వము పేంబ్రోకులికిపడిలేచి నిలిచి యతనిహస్తముఁబట్టుకొని యిట్లనెను:—"మీరు మేరియా నెఱిఁగియుందురేని మీరామెకుఁ దప్పక మిత్రులైయుందురు. అట్టిస్థితియందు మీరును నాకు బందుగులే. మేరియానుగూర్చి మీరేసమాచారమును దెచ్చితిరి! మీరామెవిషయమేమి యెఱుఁగుదురు? శీఘ్రముగఁ దెలుపుఁడు. నేనందుకు మిక్కిలి వ్యాకులుఁడనై యున్నాను."

లార్డువాక్యములను వినుటతోడనే యామనుష్యుఁడు నావైపుఁ జూడదొడఁగెను. నాకడ మేరియాకు సంబంధించిన గుప్తవిషయములను బ్రకాశ మొనర్చుట కిష్టపడని యాతనిభావమునుగాంచి పేంబ్రోకిట్లనియె:—"ఈయన నా కత్యంత విశ్వాసమిత్రుఁడు. అవిశ్వాసమునకుఁ గారణములేదు. మీరు నిశ్చింతులై సర్వమును విప్పి చెప్పుఁడు."

అతఁ డిట్లనెను:—"మహాశయ! క్షమింపుఁడు. నాకట్టి యాజ్ఞ

లేదు. ఈయన మీకు విశేష పరిచితుఁడు గావచ్చును; కాని మేరియాయొక్క విశేషానురోధము మాత్రము, ఏకాంతమునఁ జెప్పవలయుననియై యున్నది."

పేంబ్రో కిట్లనెను:—"లూయిసా చెప్పినదానిని మీ రనుసరించుట యుచితము. నేనును నామెవాక్యములఁ ద్రోసివేయఁజాలను."

పేంబ్రోకు తిరుగ నాతో నిట్లనెను:—"కృష్ణజీ! దయచేసి మీ రిపుడేగి సాయంకాల మొకపరి దర్శన మిచ్చెదరా?"

మారుమాటాడక లేచి నిలిచితిని. కాని యావ్యక్తి కృష్ణజీనామమును వినినతోడనే చకితనేత్రముల నావైపుఁగాంచి యిట్లనెను:—"మహాశయునినామము కృష్ణజీరఘుపంతా?"

నేను నిరుపాయుఁడనై యిట్లంటిని:—"అవును. నా పేరు కృష్ణజీ రఘుపంతు."

తిరుగ నతఁ డేమియు మాటలాడలేదు. నే నటనుండి లేచివచ్చితిని. వెలుపలికి వచ్చినతరువాత హృదయమున సంశయ మేర్పడినది. ఇతఁడు నాపే రెట్లు తెలిసికొనెను? బహుశః ఇతఁడు శత్రుదళమువాఁడు. అట్టివానితోఁబాటు పేంబ్రోకు నొంటరిగ వదలుట యుచితముగాదు. మేరియా పేరతనివలనవిని పేంబ్రోకు తన పరమబంధువని తలంచుచున్నాఁడు. ఇపుడు నే నటకుఁ దిరుగఁబోయిన పేంబ్రోకు కసమ్మతిని వెలిబుచ్చును. చేయునది యేమియులేక జెయిలరుకడ కేగి విషయమాయనకు వినిపించితిని. స్వయముగ నన్నతఁ డొకగదిలోనికిఁ దీసికొనిపోయి కూర్చుండఁబెట్టెను. ఆగది పేంబ్రోకుగది కంటియున్నది—అతఁడు స్వయముగ నావ్యక్తిని గాంచివచ్చెను. నే నాగది కేగినతోడనే యీవాక్యమును వింటిని:—మీ రొకజాబువ్రాసి రిజిష్టరును దెప్పింపుఁడు. లేకున్న నాకువ్రాసియిచ్చిన నేఁ దెచ్చెదను. మేరియావ్రాసిన యీజాబు మీకడ నుంచుకొనక తిరుగ నాకిందు.

లేకున్న, దాని నెవరయినఁ గాంచవచ్చును.''

"అవును మంచిమాట వచించితిరి. ఈపత్ర మీసమయమున నాకడ నుండుట సుచితము. మీరు దీనిని దీసికొని పొండు. నేను ప్యారిసునందలి పాదిరీకొక జాబు వ్రాసియిచ్చెదను. ఆయన యాజా బును గాంచినతోడనే యవశ్య మొకటి రెండుదినములలో మీకా రిజిష్టరు నొసంగగలఁడు."

ఇట్లని పేంబ్రోకొక పత్రము వ్రాసి యతని కొసంగెను. అతఁ డభివాదన మొనర్చి వెలుపలికి వచ్చెను. నేనింక నటనుండక మఱి యొకరహస్యమైన గదికేగి వేషమును మార్చుకొంటిని. నే నిపుడొక నావికునివలె నైతిని. అతఁడు మార్గమునఁ బ్రవేశించునప్పటికి నేను మార్గమున నిల్చియుంటిని. అతఁడు సందుగొందులఁ దిరుగుచు పం డ్రెండుగంటలప్రాంతమున పేంబ్రోకు ప్రాసాదసమ్ముఖమున కేతెం చెను. అతఁడునిల్చినస్థల పార్శ్వమున నొకదుకాణ మున్నది. పేంబ్రోకు సేవకుఁ డొకఁ డందుండి వెలుపలికి వచ్చెను. అపుడు వారి సంభాష ణము విన నవకాశము చిక్కినదికాదు. వారిరువు రనంతరము దుకా ణమునఁ బ్రవేశించిరి. నేను కొంతదూరమున నిలిచి వారి జాడ నర యుచుంటిని.

అరగంటకాలమునకా భృత్యుఁ డొకస్త్రీసహితముగ వెలుపలికి వచ్చెను. ముఖమువస్త్రాచ్ఛాదిత మగుటచే నాస్త్రీని గుర్తింపఁజాల నైతి. ఆమెమఱియెవ్వరుగాదు. పూర్వోక్తవ్యక్తియే. వేషమునుమార్చి స్త్రీయయ్యెనని తలంచితిని. ఎట్లయిన నేగానిండు. తిరుగవారిని వెంబడిం చితిని. వారు తిన్నగ పేంబ్రోకు ప్రాసాదమునందలి పశ్చిమద్వారము నలోనఁ బ్రవేశించిరి. సశస్త్రులైన రక్షకభటులు నలువురాద్వారము కడ పహారా నిచ్చుచుండిరి.

పదునైదునిముసముల యనంతరము నేను మామూలు వేషమున

రక్షకభటుల కడకు వచ్చితిని. అడుగ నాఛద్మవేషిణియగుస్త్రీ తన భార్యయని భృత్యుఁడు చెప్పినట్లు వారునాకుఁ దెలిపిరి. సస్త్రీకుఁడై నేటిప్రాతః కాలమున నతఁడేదియో కార్యమున కేగుచుంటినని తెలిపి యిపుడు తిరిగివచ్చెనని వారు తెలిపిరి.

దినమంతయు నతనిపై దృష్టియుంచితిని. సంధ్యాసమయమున నొకచతురుఁడగు పత్తేదారుని వారిపై దృష్టియుంచ నియమించినేను పేంబ్రోకును గలియనేగితిని. ఆయనను గలిసియిట్లంటిని. నేడు ప్రాతః కాలమున మిముఁగలియ వచ్చినయతఁడు శత్రుదళములోనివాఁడు. సత్యమునకతఁడు మేరియామిత్రుఁడుకాఁడు. మీరతనిని విశ్వసించుట మంచిదైయుండ లేదు."

నామాటలువిని క్రోధితుఁడై పేంబ్రోకిట్లనెను:—"అతఁడు శత్రుఁ పక్షపువాఁడు కాఁడు. అట్టివానిని మేరియా విశ్వసించి నాకడకెన్నఁడు నంపదు. పోనిండు వ్యర్థవిషయముల కాలవ్యయము చేయకుఁడు. నేనీ విషయమున మీకంటె నధికముగ నెఱుంగుదును."

పేంబ్రోకు వాక్యములను విని యాయన మెదడుచెడినదని తలంచి తిని. విశేషించి మాటాడుట వ్యర్థశ్రమయని తిరుగవచ్చితిని. వచ్చునపు డాయన నాచేతికొకజాబునిచ్చి యిట్లనెను:—"దయచేసి క్లిఫుపాత్రా కీజాబొసంగుఁడు."

నేనిట్లడిగితిని:—"ప్రత్యుత్తరము కావలయునా?"

"ప్రత్యుత్తరము గోర నాకిపుడధికారములేదు.

ఇట్లని తనముఖము హస్తములతోఁ గప్పుకొని పేంబ్రోకు బాల కునివలె నేడువఁ జొచ్చెను. హృదయవిదారకమయిన యాదృశ్యమును గాంచఁజాలక నేను వెలుపలికి వచ్చితిని.

౭

"ఈ యిల్లు అద్దెకొసంగఁబడును"

(కరీము కథనము)

కృష్ణజీ వెళ్ళినతోడనే తిరుగ నే నాగృహమునఁ బ్రవేశించితిని. యమునజాడను నే నింతవఱకుఁ దెలిసికొనియుండలేదు. ఎల్లుండి పేంబ్రోకు పై రాఁబడిన యపరాధము విచారింపఁబడును. మేరియా నాదినమున న్యాయస్థానమున నిలుపకుండ పేంబ్రోకును రక్షించుట కఠినము. యమున నీపాపాత్ము లెటనుంచి యుండిరో! ఈగృహమంతయు వెదకితిని; కాని యామెజాడ లభింపలేదు. మేరియా బంధింపఁబడియున్నగది మొదటివలె యున్నది; అందు మేరియా తప్పక యుండునని తలంచితిని. ద్వారము బంధింపఁబడియున్నది. నాయొద్ద ననేకవిధములగు బీగములు కలవు. ఉపయోగమునకు రాలేదు. ఆశ్చర్యము! ఈవిచిత్రమయిన తాళమునకు నాకడఁగల బీగ మొకటియు సరిపోలేదు. ఎట్లయిన నీతాళమును దీయవలసియున్నది.

తిరుగ నాంగ్లేయులు కూర్చుండిన గదివంక కేగితిని. ఇపుడును వారట్లుకూర్చుండి మాటలాడుచునే యున్నారు. తలుపుసందులనుండి చూడ నందీసారి యల్బర్టుకూడ నున్నాఁడు. అల్బర్టువలన నీకార్యము కాఁగలదని తలంచితిని. ద్వారముప్రక్క నిలిచి యాయన రాకకు నిరీక్షింపసాగితిని. వారి యాలోచనమునందలి యొకటిరెండువాక్యములు నాచెవిని బడినవి. వినినతోడనే హృదయము కంపింపఁదొడగినది. చక్కఁగ వినుటకు నే నొకప్రక్కను రహస్యముగ నిలిచియుంటిని. ఒకవ్యక్తి యిట్లనెను:—(అతని కంఠస్వరమునుబట్టి రిచర్డని తలంచితిని) "మనదళమునందలివా రందఱు మూర్ఖులు. శత్రుదళమందలి యనేకులు మనదళమునఁ బ్రవేశించి రహస్యములఁ దెలిసికొనియున్నారు. నీ వీమధ్య నొకనికిఁ బ్రశ్రయ మిచ్చియున్నావు. ప్రాఁచిదేశపు పత్తేదారుఁడనని చెప్పి మనదళమునఁ బ్రవేశించిన యావ్యక్తి యెవఁడో నీవు తెలిసికొంటివా? అతనిని నిలిపివేయుము—చంపుట మఱియు నుత్తమము. మేరియా నింకను జీవమున నుంప నవసరమేమి? ఆమె జీవించియున్నంతవఱ కేదియో జగడము రాకమానదు. ఎల్లుండి విచారణదినము. మేరియా పేంబ్రోకునకుఁ బ్రధానసాక్షురాలు. ఎంతత్వరితముగ నీమెను సమాప్తము గావించిన మన కంతలాభమున్నది. నాతండ్రి వివాహామును గాంచినసాక్షిని మార్లీయిప్పటికి సమాప్తము చేసియుండును. అందులకు మనము చింతింప నవసరము లేదు. వీ రిరువురుఁగాక పేంబ్రోకున కింక నెవ్వరు సాక్షులు లేరు. నీవు నాయాజ్ఞ నిపుడే పాలించెదవని నమ్ముచున్నాను."

రెండవవాఁ డిట్లనెను—"ప్రథమమునుండియు నేను మీయభిప్రాయమును సమర్థించుచున్నాను; కాని రిచర్డుసను నావాక్యములపయి ధ్యాసముంచకుండుట కడుంగడు దుఃఖకరము. శత్రువుల నిర్బంధించియుంచుట నాయభిప్రాయము కాదు. ఎపుడెవరు హస్తగతులయ్యెదరో యపుడు వారిని సమాప్తము గావింపవలయును. ప్రథమమున మనమీ నిర్ణయమునకు వచ్చియున్నచో శత్రునష్టమున కింతకాల మనవసరము. ఎట్లయినఁ గానిండు; మేరియా నింక నొకక్షణమైన నుంచ నవసరము లేదు. ఆమెను తోఁటయందలి గృహమునకుఁ దీసికొనిపోయి నేడే సంహరింపవలయును. శత్రుపక్షీయుఁడైన స్ప్రాఁచ్ పత్తేదారునుగూడ నేడే హతము గావింపవలయును."

ఆసమయమున మఱియొకఁ డిట్లనెను—"మీరతనిని శత్రుపక్షీయుఁడనుచున్నారు. మన మెన్నియో శత్రురహస్యముల నతనివలన గ్రహించితిమి. అతఁ డట్లేల యొనర్చును? రెండవది యతఁడు మనవై

పున నొకసాక్షి. పేంబ్రోకు మీతండ్రిని జంపుచుండఁ గనులఁగాంచి నట్లతఁడు సాక్ష్యమీయ సిద్ధముగనున్నాఁడు. అతఁడచ్చట నివసించు వాఁడగుటచే నాసాక్ష్య మధిక ప్రమాణితము కాఁగలఁదు."

రిచర్డిట్లనెను:—"అతనిని నిలిపివేయవలయును. అతఁడు మనవైపున సాక్ష్యమొసంగినచో ననంతరము పురస్కారమొనర్చెదము. హాయిలరును నాకడఁబోయిన పత్రమును దెచ్చుటకుఁ బంపవలయును. అతఁడీకార్యమును నిర్వహించెదనని దృఢముగఁ జెప్పుచున్నాఁడు."

"కార్యభారమెవరిపై నెట్లుంచవలయునో యాలోచించి యట్లుంచుఁడు."

"మంచిది. అట్లేచేసెదను. మేరియాను హత్యజేయు భారమెవరు గైకొందురో తెలుపుఁడు? పనిపూర్తియైన మీఁదటఁబదివేల రూప్యముల పురస్కారము లభించును. ఎవరీకార్యమొనర్చెదరోవారు చేయినెత్తుఁడు."

ఈసమయమున నాకపరిచితుఁడొకఁడు చేయెత్తెను.

వెంటనే రిచర్డిట్లనెను:—"నీవీకార్యమున కుపయుక్తుఁడవు. కావున నే నీకార్యభారమును నీవశపరచు చున్నాను. నేఁడీకార్యము పూర్తి కావలయును. సగమిపుడు గైకొనుము. మిగిలినది సంపూర్ణమయిన మీఁదటనొసంగెద. హాయిలర్! నీపయినుంచిన కార్యము పూర్తిచేసిన తోడనే 5000 రూప్యముల యీనాము నీకులభింపఁ గలదు. హాయిలరిట్లనెను:—"నేను నేటిసాయంకాలము నుండియుఁ గార్యమున బ్రవేశించి యున్నాను. రేపటికి కార్యము నెరవేరునని యాశించుచున్నాను."

"మీలోనొకరు వెళ్ళి రిచర్డుసనును బిలుచుకొనిరండు."

"పంద్రెండవ నంబరు గృహమున కేగుటకు, మాలో నెవరికి నాజ్ఞ లేదు."

"ఎవరిట్టి యాజ్ఞనిడిరి?"

"రిచర్డుసన్."

"మంచిది. నేనొక పత్రమును వ్రాసియిచ్చెదను. దానిని గొంపోయి ప్రత్యుత్తరముఁ గయికొని రండు. ఆయన యీకార్యముల కనుమోదమిచ్చి యిందుసంతకమొనర్చెనేని మిమ్మాకార్యముల నియుక్తులఁ జేసెద."

ఇట్లనిరిచర్డు పత్రమును వ్రాయఁదొడఁగెను. కొంతసేపటికి హాయిలరునుబిలిచి పత్రిమతని కొసంగుచు నిట్లనెను;—"శీఘ్రముగ నిందులకుఁ బ్రత్యుత్తరముఁ దేఁగలవని యాశించుచున్నాను. నీరాకనునిరీక్షించుచు మేమిటనుందుము. ఆయన యేదేని నత్యవసరకార్యమున నున్నఁబ్రత్యుత్తరము మాత్రము గొనిరమ్ము. లేకున్న వెంట నాయనను స్వయముగఁ దీసికొనిరమ్ము."

ఇటుపిమ్మట నతఁడు పత్రమును గొనివెడలి పోయెను. నేనును నెమ్మదిగ నీవలకువచ్చితిని. ఆ హాయిలరుకడ బీగముల గుత్తి యున్నది. దాని నెట్లయినఁ గయికొనవలయును. ఇంతియకాదు. పంద్రెండవ నంబరుగృహమున జరుగుకాండను దిలకింపవలయును.

హాయిలరు వెలుపలికి వెళ్ళఁగనే నేనును వెలుపలికివచ్చితిని. ఒక భృత్యుని నటఁగూర్చుండుమని చెప్పితిని. అతఁడొకవేళ ద్వారమును బంధించి నిద్రించునేమోయని ద్వారమును నెప్పటియట్లు తెరచియుంచుమని గట్టిగఁ దెలిపితిని.

శీఘ్రముగహాయిలరును వెంబడించితిని. పంద్రెండవనంబరుగృహమీగృహమునకుమైలుదూరముననున్నది. పోవుటకొక గంటకాలముపట్టును. మార్గమర్ధమతిక్రమింపఁగనే మేమొకనిర్జనపు మైదానమునఁ బ్రవేశించితిమి. ఇదిమంచిసమయమని యెంచితిని. ఆలసింపక హాయిలరు ప్రక్కకేగితిని. నాపదధ్వనిని విని హాయిలరు చకితుఁడై నిలిచెను.

నేనును నిలిచితిని. ఘోరాంధకార మావరించి యున్నది. ఆకాశము మేఘచ్ఛన్నము. ప్రక్క మనుష్యుఁడుఁగూడఁ గన్పట్టుటలేదు. అంధకారమున నన్నతఁడు గుర్తింపఁ జాలఁడయ్యెను. తిరుగ నడువసాగెను. వెంటనే నేనతని భుజముపైఁ జేయివైచి పడద్రోచి నోటగుడ్డఁ గ్రుక్కి కాలుసేతుల బంధించితిని. అతఁడేమి యొనర్చుటకు నవకాశ మీయలేదు.

అనంతరమతని జేబునుండి బీగములగుత్తిని జాబును గైకొంటిని. జేబుననున్న పిస్తోలునుగూడ లాగుకొంటిని; చేతియుంగరమును దీసితిని. ఈయుంగరముపై రిచర్డు నామమున్నదని చెప్పనక్కరలేదు. ఈదేశమునందలి గొప్పవారు తప్ప నీయుంగరముల నన్యులధరింపనీయరు. అటుపిమ్మట నరచుటకు వీలులేకుండ నోటిపై రుమాలు నొకదానిని బిగించితిని.

ఇపుడు రిచర్డుయొక్క పండ్రెండవ నంబరు గృహమువైపున కేగితిని. ఆగృహమును గనుగొనుట కధికకాలముపట్టలేదు. ఇంతకుఁబూర్వ మొకసారి యీగృహమునకు వచ్చియుంటిని. లోనికిఁబోకుండ ద్వారపాలకుఁ డడ్డువడియెను. నేనిట్లంటిని:—"ప్రభువైన రిచర్డునొద్దనుండి యొకయావశ్యకపత్రముఁ గొనివచ్చితిని. నన్నులోనికిఁ బోనిమ్ము."

అతఁ డిట్లనెను:—"నాకట్టియాజ్ఞలేదు. పరిచయస్వరూపమయిన యుంగరముఁ గాంచకుండ నేనెవ్వరిని లోనికిఁబోనీయను. నీదగ్గఱనున్న పత్ర మావశ్యకమయినదయినచో నేను లోనికిఁ గొంపోయి ప్రత్యుత్తరముఁ దెచ్చెదను."

"ఈపత్రము చాల యవశ్యకమయిన దగుటచే నేనాయనకు స్వయముగ నీయవలసియున్నది. నా కొసంగినయాజ్ఞ యట్టిది. చిహ్నస్వరూపమయిన యీయుంగరము నీస్వామికిఁజూపి నను గొనిపోవుట కనుజ్ఞఁ గైకొనుము."

అంగుళినుండి యా యంగుళీయకమునుదీసి వాని కొసఁగితిని. దానిని గైకొని యతఁడు లోని కేగెను. పదినిముసములకుఁ దిరుగ వచ్చి నను లోనికిఁ గొనిపోయెను. నాలుగైదంధకారమయములైన గదులు దాటించి విశాలమైన యొకగదిలోనికి నను దీసికొనిపోయెను. శీతనివారణమున కందగ్నికుండము జ్వాలించుచున్నది. గదిప్రక్క నొకమెట్లవరుస గలదు. అది పయికిఁబోక క్రిందికున్నది. దానినుండి తిరుగ నన్నొక క్రిందిగదికిఁ దీసికొనిపోయెను. అచటినుండి మఱి యొకగదికిఁ గొంపోయెను. సుమా రిరువదిమంది మనుష్యులతో రిచర్డ్సనా గదియందుఁ గూర్చుండి యనేకవిధకార్యముల నిమగ్నుఁడై యుండెను. రిచర్డ్సను ననుదిలకించి యిట్లనెను:—"బహుశః నిన్నెచట నోకాంచినట్లున్నది."

నేనశుద్ధాంగ్లేయ భాషయందిట్లు ప్రత్యుత్తర మిచ్చితిని:—"కొలది దినములుగ ప్రభు రిచర్డ్డు సేవయందు నియుక్తుఁడనై యున్నాను. నాయందాయన పరిపూర్ణ విశ్వాసముంచి యీయుంగరమును బ్రదాన మొనర్చియుండెను. మీరు నన్నటఁ గాంచియుందురు, నే నీదళమునఁ బ్రవేశించి ప్రభువునకనేక కార్యములఁ దోడ్పడియుంటిని. ఇందువలన నేనుధన్యుఁడనని భావించుచున్నాను. ఎల్లుండి విచారణము జరుగును. నేనందుఁ గనులారఁగాంచిన యొకసాక్షిని. నాయనురోధమునఁ బ్రభువీ దినముననే మేరియాను జంప నాజ్ఞయొసంగెను. మీయాజ్ఞనుగూడ నాయనగోరుచున్నాఁడు. ఆలసింపక వెంటనే ప్రత్యుత్తరమిండు"

"మేరియాబంధింపఁ బడినదా?"

"ఆమె వెనుక ననేకమందిని విడిచిరి. ఇంతవఱకామె యిటునటుఁ దిరిగి తప్పించుకొను చున్నది. తుదకు పేంబ్రోకు గృహమునఁ బట్టువడినది."

రిచర్డ్సను జాబుఁజదివి యందు సంతకము చేసెను. ఈమధ్య వారి

కార్యకలాపమును గాంచఁదొడఁగితిని. కృత్రిమపునోట్లను దయారు చేయుచున్నారని గ్రహించితిని. పత్రమును దిరుగఁ దీసికొని బయలు దేరితిని. రిచర్డ్సనిట్లనెను:—నేనిపుడచటికి వచ్చెదను.

"వలదు. నేను మీరచటికిరాఁ బ్రభునాజ్ఞలేదు. అందులకుఁ గారణమున్నది. వెనుకదానిని మీకు విన్నవింతును."

రిచర్డ్సను మారుమాటాడలేదు. నేను వెలుపలికివచ్చి వేగముగ నడువసాగితిని. మార్గమున హాయిలరెప్పటి యట్ల పడియుండెను. చిత్తమునఁ గొంఁది శాంతికలిగినది. కొంతసేపటికి రిచర్డ్సుగృహముఁ జేరితిని. తట్టఁగనే భృత్యుఁడుతలుపుఁ దెరచెను. నెమ్మదిగ రిచర్డ్సుకడకేగ వారందఱట్లే కూర్చుండియుండిరి. మేరియాగదియొద్దకువెళ్ళి ద్వారమునుదెరచి దీపమును వెలిఁగించితిని. యమునయందులేదు. మేరియాను వెలుపలికిరమ్మని చేసైగల నొనర్చితిని. ఆమెకదలక మెదలక కూర్చుండియుండెను. నేనిట్లంటిని—"నీవు భయపడకుము. నేను నీమిత్రుఁడను—పెంబ్రోకు మనుష్యుఁడను—నీకుముక్తిఁ గల్పింపవచ్చితిని. వ్యర్థముగ సమయమును బోనాడక నావెంటరమ్ము. ఆలస్యమయిన నీరక్షణమనివార్యము."

ఆమె మారువలుకక గృహమునువీడెను. నేను ద్వారసముఖమున నిలిచితిని. ఈసమయమున నెవఁడో మేరియాహస్తమును గైకొని యిట్లనెను:—"ఇఁక నీయాటలుసాగవు. పదలోనికిఁ బద."

నేనుచూడగా నతఁడు హాయిలరు. ఇపుడేమి చేయవలయును? వెంటనే యాఁకొన్నవ్యాఘ్రమువలె నతనిపైఁ బడితిని. నాప్రబలాక్రమణము నతఁడు సహింపఁజాలఁ డయ్యెను. ఒకయస్పష్ట చీత్కారముఁ గావించి భూమిపైఁ పడెను. వలఁబడిన పక్షివలె మేరియా యాయమానుషిక కాండనుగాంచి కంపింప దొడంగెను. నేనామెను వెనుదట్టి యిట్లంటిని—"తొందరగఁబొమ్ము. సమ్ముఖమునఁ గూడలిని

రక్షకభటులుందురు. అచట నాకొఱకునిలిచి నిరీక్షించుచుండుము. ఇపుడే నినుగలియఁగలను."

నామాటలువిని యామె మరల నేసంకటమునఁ బడెదనోయని భయపడసాగెను. వేగముగ నామె యటనుండి పరువిడెను. అంతవఱకు హాయిలరుగొంతును దబాయించి పట్టుకొనియుంటిని. తిరుగ నతనినోట గుడ్డలఁగ్రుక్కి చేతులఁగాళ్ళను ద్రిప్పికట్టితిని. అతఁడు శక్తికొలఁది విడిపించుకొనఁ బ్రయత్నించెను; కాని సాధ్యముకాలేదు. తరువాత నతనిని భుజముననిడుకొని కూడలికిఁ బోవసాగితిని.

కూడలినెల్లప్పుడు రక్షకభటులుందురు. రిచర్డ్సు గృహసమీపమున "బలింగ్ బ్రల్ యీటన్ స్ట్రీటులు" కలియుచున్నవి. ఈస్థానము దుష్టులనిలయమగుటచే రక్షకభటాధికారులెల్లప్పుడు నటఁగని పెట్టుకొని యుందురు. అట నాకొఱకు నిరీక్షించుచుండుమని మేరియాకుఁ జెప్పితిని. అడుగడుగునకు హాయిలరునను బాధపెట్టుచున్నను వేగమునఁ బోవసాగితిని. అతఁడు విడిపించుకొను ప్రయత్నమింకను మానలేదు. దింపి తిరుగ నతనిని కదలకుండ బంధించితిని. ఇపుడతని శక్తికూడఁ దగ్గినది. మరల భుజముననిడుకొని కూడలివైపునకుఁ బోవసాగితిని.

కొంతసేపటికిఁ గూడలిఁ బ్రవేశించితిని. అట నాసమయమున నిరువురు రక్షకభటులు నిలిచియుండిరి. మార్గమునిశ్శబ్దము. ఆశ్చర్యకరమైన విషయము! మేరియాయటఁ గన్పట్టదు. ఇట్లెవరయిన స్త్రీవచ్చినదా యని రక్షకభటులనడిగితిని. ప్రత్యుత్తరము రాలేదని వింటిని. నామనస్సు మిక్కిలి విచలితమైనది. తిరుగ మేరియా శత్రుహస్తగతయయ్యెనా!

తరువాత నేనుహాయిలరును వారికి వశపఱచి స్టేషనునకు వెళ్ళితిని. అచటివారందరు నాకుఁబరిచయులు. సర్వముఁ దెలిపిసహాయము గోరితిని. మఱియునిట్లంటిని:—"కప్తాను రిచర్డ్సనును నవశ్యము నిర్బంధింప వలసియున్నది. అతఁడిపుడు రిచర్డ్సనకు కుడిభుజము. రిచర్డ్సనకుఁ

ప్రతినిధియై పాపకార్యముల నెన్నింటినో చేయుచున్నాఁడు. అతనిని బంధింపక రిచర్డును బంధింపఁజాలము. ఇపుడు నిర్బంధించుటకు రెండు ప్రబలకార్యములు గలవు. మొదటిది మేరియాను జంపుటకై స్వాక్షరయుక్తమయిన యాజ్ఞాపత్రము. రెండవది కృత్రిమపునోట్లను చేయుట. వారిదళము వారందరుఁ గృత్రిమమునోట్ల నిర్మించుటయందు వ్యస్తులై యున్నారు. ఇపుడు వారి నందఱిని బట్టిబంధించిన వారికి విరుద్ధముగ విశేషప్రమాణముల యావశ్యకత గలుగకుండఁ బోవును."

నాయీవాక్యములు విని, ఇనస్పెక్టర్ డ్రయిడన్ పదిమంది సార్జెంట్లను వెంటఁగొని స్టేషనునుండి బయలుదేరెను. కూడలికివచ్చి హాయిలరును వారివశమొనర్చితిని. అటనదివఱకున్న రక్షకభటుల వలనవానిని పోలీసుస్టేషనున కంపిరి. మేమందఱము రిచర్డుసను గృహము వైపు బోవసాగితిమి.

మేమాగృహసమ్ముఖమున కేగిచూడ ద్వారముబంధింపఁ బడియున్నది. ద్వారముపై నొకకాగితపు టట్టకట్టఁబడి యుండెను. అందిట్లున్నది:—"ఈయిల్లు అద్దెకీయబడును." ఇదిగాంచి నేను చకితుఁడనైతిని. చతురుడఁగు రిచర్డుసను నాయిచ్చను గ్రహించి పారిపోయియుండును. "నేను రిచర్డుసను బుద్ధివలన జయింపఁబడితిని గదా" యని మనస్సున లజ్జించితిని."

తిరుగ ఇనస్పెక్టరును వెంటనిడుకొని రిచర్డు గృహమున కేగితిని ఆశ్చర్యము! ఆగృహముగూడ ద్వారము బంధింపఁబడియుండెను. గృహద్వారమున నిట్లు వ్రాయఁబడియున్నది:—"ఈగృహ మద్దెకొసఁగఁబడును."

చేయునదిలేక విఫలమనోరథులమై మా మా గృహములకుఁదిరుగ వచ్చితిమి.

౮

సందేహము సత్యమగునా యేమి!

(క్లివు పాట్రూడైరీనుండి యుద్ధృతము.)

ఏదినమున కారాగారమునందు లార్డు పేంబ్రోకుతోఁ గేవలమొకసారి కలియ నపేక్షితనైతినో యాదినమున జీవనముపైఁగల యపేక్షయువ్వెత్తుగ నదృశ్యమయ్యెను. శత్రువులు పేంబ్రోకుపై నిట్లత్యాచారమొనర్పక నాప్రాణమును గైకొని శాంతపడఁదలంచినచోఁ బ్రసన్నతాపూర్వకముగ నేనీతుచ్ఛజీవనమును విసర్జించుట కేమియు సంశయింపను. కృష్ణజీరఘుపంతు శత్రువులనుండి నను విడపింపకున్న యెడల వారు బహుశః పేంబ్రోకును గష్టపెట్టకుండెడివారు. కృష్ణజీ నను శత్రువులనుండి విడిపించుట మంచిదికాదు.

నేటి సంధ్యాసమయమున నల్బర్టును గలియనేతెంచెను. పేంబ్రోకు సంరక్షణమున కొనర్చిన ప్రయత్నముల నన్నిటిని దెలిపెను. అల్బర్టు శత్రుదళమునుండి వారి యాలోచనముల మాదళమునకుఁ దెలుపుచున్నాఁడు. నిన్న సాయంకాలము తానును కృష్ణజీయు నొక రమణిని గలిసికొంటిమని చెప్పియున్నాఁడు. ఆరమణి పేంబ్రోకునకుఁ బరిచితురాలు. ప్రస్తుతమామె యీనగరమున నున్నది. శత్రువు లామె వెన్నంటి తిరుగుచున్నారు. నాకుసందియ మొదవుచున్నది. ఒకవేళ నారమణి లూయిసా కాదుగద!

నిన్న సంధ్యాసమయమున నొక ఘటనము జరిగినది. దానినిగూర్చి నేనెవ్వరితోడ నింతవఱకుఁ జర్చింపలేదు. చర్చింప నవసరమేమి! శత్రువులు నాజీవితము గైకొనఁదలంచిన వారికి నేనెట్టి యభ్యంతరముఁ గల్పింపను. గృహోపరిభాగమునుండి నిన్న సాయంకాలము నేను చూ

చుచుండఁగ నుద్యానద్వారమున నిరువురపరిచితులు లోనఁ బ్రవేశించిరి. ఇది నేనెవ్వరితోడను వచింపక భాగ్యముపై విశ్వాసముంచి యూరకుంటిని.

రాత్రి పదిగంటలవేళ నెవరో వెలుపలనుండి నాగదిద్వారమును దట్టనారంభించిరి. ద్వారమును దెరచితిని. ఒకవృద్ధపాదిరి నాగదిని బ్రవేశించెను. వయస్సు మొదలగువానినిబట్టి సజ్జనుఁడని తలంచితిని. నిన్నసాయంతనము మాతోఁటయందుఁ బ్రవేశించిన యిరువురియం దితఁడొకఁడని యూహించితిని. అదిగాక, యితరులు మాగృహమును బ్రవేశించుట మిక్కిలి కష్టము. ఎట్లయినఁ గానిండు, ధర్మవేషియగు నాధర్మయాజకునిగాంచి నేనిట్లంటిని—"మహాశయ! తామొందుల కింత శ్రమపడి యిటకు దయచేసితిరి? తెలిపినచో యథాసాధ్యము పూర్ణమొనరింప యత్నించెదను."

ప్రథమమున నావాక్యముల కేమియుఁ బ్రత్యుత్తరమొసఁగక సమీపమునను న్న యొకకుర్చీపై నతఁడు కూర్చుండి రొప్పఁదొడఁగెను. బహుశః అధికక్లాంతుఁడయిన కారణమున నట్లుండెనని తలంచితిని. కొండొకడవు విశ్రమించి యతఁ డిట్లనెను—"ఒకవిశేషకార్యమునఁ జాలదూరమునుండి వచ్చితిని. నామాటలవిశ్వసించి నాకథనానుసారము కార్యముఁ గావించెదవని యాశించుచున్నాను."

అతని హావభావసంభాషణములఁ గాంచి మధ్యమధ్య నిశ్చయముగ నితఁడు ధర్మయాజకుఁడని తలంచితిని. మాతోఁటయందు రహస్యముగఁ బ్రవేశించినవారితో నితనికి సంబంధముండదని యనుకొంటిని. నేనిట్లంటిని—"చూడ మీరు పెద్దమనుష్యులవ[illegible]ట్టుచున్నారు. ఇందుచేత మీమాటనువినుట నాకర్తవ్యము. కాకున్న ని[illegible]వరయిన నితరుఁ డిందుఁ బ్రవేశించియున్న నీపాటికి రక్షకభటవశ [illegible]చ్చియుందును. మీరు చెప్పునది శీఘ్రముగఁ జెప్పుడు."

నేనిపుడిందుఁ బ్రవేశించినవిధము మీచిత్తమున కవశ్యము సంశయముఁ గలిగించితీరును. ఇట్లొనర్పకున్న మీకలయిక నాకసంభవము. ఏమయిననుసరియే, నేనిపుడు చెప్పఁదలంచినది చెప్పుచున్నాను వినుఁడు. స్కాట్లండునందలి కేరీనగరమున నేనొక ధర్మయాజకుఁడను. లార్డుపేంబ్రోకుతో నాకమిత పరిచయము గలదు. ఆయనపై రిచర్డ్సు హత్యాభియోగమును మోపియున్నాఁడని విని మిముఁ గలియవచ్చితిని. మేరియాలూయిసాయను నొకస్త్రీ యీఘటనమునకు మూలమని వార్తాపత్రికలఁ జదివితిని. మేరియాలూయిసాతో నాకుఁ బరిచయము గలదు. ఆమె యిపుడిచటనున్నది......"

వాక్యము పూర్తిగాకపూర్వ మీసమయమున తోఁటనైపున నుండి యార్తనాదము వినవచ్చినది. కారణముఁ దెలిసికొనుటకు నేను వరండాలోనికిఁబోయి నిల్చితిని. తరువాత నెట్టిశబ్దము వినిపింపలేదు. ఆయార్తనాద మొకయబలదని తలంచితిని.

ఆయార్తనాద మెవరిదో స్థిరపడలేదు. సం[illegible]మయమున నిరువు రపరిచితు లుద్యానద్వారములోనఁ బ్రవేశించి[illegible]ను సమీపమున [illegible]క యపరిచితుఁడు కూర్చుండి యుండెను. [illegible]యంతయు శత్రుతంత్రమువలెఁ గన్పట్టుచున్నది. కానిండు, నాతుచ్ఛ[illegible]మును గొని శత్రువులు శాంతులు గాఁదలంచిన న్యాకాక్షేపణమేల యుండవలయును? నేను స్వయముగ వారికీకార్యమునఁ దోడ్పడుదును.

ఇట్లాలోచించుకొనుచుఁ దిరుగ గృహమునఁ బ్రవేశించితిని. ఆవృద్ధధర్మయాజకుఁడు కుర్చీపైఁ గూర్చుండి కునికిపాటులఁ బడుచుండెను. అతఁడు చాలక్లాంతుఁడు, పరిశ్రాంతుఁడునై యున్నాఁడని తలంచితిని. నేనాతని కుర్చీకిఁబ్రక్కనున్న మఱియొక కుర్చీపైఁ గూర్చుంటిని. పదిపదునైదు నిముసముల యనంతర మతఁడు మేల్కాంచి నావైపునకుఁ జూచుచు నిట్లనెను:—"శరీర మతిక్లాంత

మైనది. మీరు వెలుపలి కేగినపిమ్మటఁ గొలఁదిగ బడలికఁ దీర్చికొంటిని. అనుగ్రహించి క్షమింపుఁడు. వృద్ధత్వమున నిట్టిలోటుపాటులనేకములు సంభవమగును. మంచిది. వీనితో నిపుడావశ్యకము లేదు. ఏశబ్దమును విని మీరు వెలుపలి కేగితిరో యాశబ్ద మెట్లుకలిగినదో తెలిసికొంటిరా ?"

"లేదు. తెలియలేదు. బహుశః ఒకస్త్రీ యార్తనాదము గావచ్చును. రహస్యము గ్రహింపఁజాలనైతి."

"క్రిందికేగి మీరు విచారించుట యుచితము. ప్రస్తుతము మీ వెనుక ననేకమంది శత్రువులు తిరుగుచున్నారు. ఎప్పుడెట్టిదుర్ఘటనము సంభవించునో తెలియఁజాలము."

"మఱి యెవరియార్తనాదమై యుండును ? విచారింపవలసిన పనిలేదు. మీ రేకార్యమునకై రహస్యముగ నిటఁ బ్రవేశించి యుంటిరో [illegible]కార్యము స్పష్టపఱుపుఁడు. నేను మీకుఁ జాలకృతజ్ఞురా[illegible] యుందును. అది ఫేంబ్రోకుపై రాఁబడిన యభియోగసంబంధ[illegible]కుఁ చాల ఋణపడియుందుము."

"[illegible]గ సంబంధమున నేను మీకుఁ దోడ్పడవచ్చితిని. [illegible] యీ యభియోగమునకు హేతువు. శత్రువులా[illegible]జిక్కించుకొన స్కాట్లండుగూడ వచ్చియున్నారు. వారు [illegible]ర్థనాలయమున దోపిడీకాండ్రవలె రాత్రిసమయమునఁ బ్రవేశించి [illegible]చటి రిజిస్టరు పుస్తకమును దొంగిలించుకొనిపో[illegible]లూయిసాను బలాత్కారముగ నిర్బంధింపఁ బ్రయత్నింప నామె యెట్లో తప్పించుకొని యిటుకుఁ బాఱివచ్చియున్నది. ఆమె యటనుండి వచ్చుసమయమున తన యుద్దేశ్యము లనేకములు నాకుఁ దెలిపియున్నది. ఆమె సహాయ మతిదీనముగ యాచించుటచే నట్లొనర్చుటకుఁ బ్రతిజ్ఞఁగావించితిని."

ఇట్లని నన్నతఁడు త్రాగుటకు జలమును గోరెను. నేను శీఘ్రముగ శీతలజలమును దెచ్చి యిచ్చితిని. త్రాగి కొంతస్థిరతఁజెంది తిరుగ నిట్లు జెప్పఁ బ్రారంభించెను:— "మేరియా నేటి కేడు దినముల నాఁడు హార్బరునగరమును విడిచి యిటకు వచ్చియున్నది. అటుపిమ్మట రెండు దినములకు నేనామె వెనుక బయలుదేరితిని. లండను నందామె యెటనుండునని చెప్పియున్నదో యటనామె లేదు. నాకు భయము గలుగుచున్నది. ఏలయన:—"

నేనీమధ్య నాతని వాక్యముల కడ్డుపడి యిట్లంటిని:— "ఫేంబ్రోకును మీరు కలిసియుంటిరా ?"

"నాకాయనతోఁ బరిచయమున్నది. కేరీనగరమున నేనాయన సహాయమున ధర్మయాజకుఁడనైతిని. ఆయన యనురోధమున మేరియాకు ధర్మపితనైతిని. మేరియా వివాహముఁగూడ నేనాయన యిచ్ఛానుసార మొనర్చితిని."

"మేరియా వివాహసమయమున మీ రుపస్థితులై [illegible] మీకవశ్య మామెనెవరు వివాహమాడిరో తెలిసియుండవచ్చును."

"ఊఁ! నాకుఁ దెలియును, కాని దానిని నేను వచింపను."

"ఈవిషయ మెవరితోడను వచింపనని మీరు ప్రతిజ్ఞనొనర్చియున్న[illegible], [illegible] స్వామినామమును దెలుపుటకుఁగూడ నిరాకరించెదరని నాకుఁ దెలియును. కాని పేంబ్రోకువలన నీకాండ జరిగియుండునని నావిశ్వాసము."

"ఈవిషయము నేనిపుడేమియుఁ జెప్పజాలను. హత్యాభియోగమున మాత్ర మాయన పూర్తిగ నిర్దోషియని చెప్పెదను. ఏలయన:— హేమిల్ట నింతవఱకు జీవితుఁడైయున్నాఁడు. కనులార నేనాయనను గాంచితిని."

"ఏమి ? జార్జి హేమిల్టను సజీవియా !"

"ఔను. ఇంతవఱకాయన సజీవియే."

"అయినచో పేంబ్రోకీహత్యాభియోగమున నిర్దోషియా?"

"అవును. ఆయన పూర్ణముగ నిర్దోషియే."

"నాకుఁ బ్రథమమునుండియు హత్యాభియోగమున పేంబ్రోకునకు సంబంధ ముండదనియే విశ్వాసము. కారణమేదియో తెలియదు; కాని నాకీవిషయ మెన్నఁడాయన చెప్పియుండలేదు. ఎప్పుడైన నీవిషయమెత్తినచో నన్యవిషయములఁ దెచ్చి దీనియందుపేక్ష కనపఱచు చుండెడివాఁడు. ఆకారణమున నీహత్యాభియోగమున నేమయిన సంబంధ మున్నదేమోయని భ్రమపడితిని. నేటి మీవాక్యము లాసందేహమును దూరమొనర్చినవి. మీపై నింతవఱకే వ్యర్థసందేహమును గలిగియుంటినో యదియు దూరమైనది.

ఈ సమయమున నావ్యక్తి తిరుగ జలమును గోరెను. నేను జలమును దెచ్చి యాతని కొసఁగితిని. సంభాషణము, వయస్సు, ముఖాకృతి[illegible]చి శత్రుపక్షీయుఁడగు ఛద్మవేషియని నేను తలంపలేదు. సందేహమునకు బదులుగ నీసమయమున నచలవిశ్వాసమున నధికారము నహించెను.

ఇటుపిమ్మట నతఁడిట్లనెను:—"లేడీ పేంబ్రోక్! ఇంకను మఱెన్నియో విషయముల మీకుఁ దెలిపెదను. అవియన్నియు నీపతిరక్షణమున కుపయోగపడును. నేఁడు నేచాల యాయాసపడియున్నాను. ఇఁకఁ గూర్చుండజాలను. విశ్రమింపఁ దావొసంగుము. మఱియొకచోటున కేగినఁ దప్పక శత్రువులవాతఁ బడుదును. మేరియానా, నన్ను హస్తగత మొనర్చుకొన మావెనుక శత్రువు లనేకమందిని విడిచియున్నారు. నేనతిరహస్యముగ నిందుఁ బ్రవేశించితిని."

"నేనంతయు గ్రహించితిని. మీరిఁక నేమియుఁజెప్పనవసరములేదు. మీపై తిలమాత్రసంశయములేదు. నేనిచటనే మీకు

విశ్రమింప స్థానమిచ్చెదను, బహుశః—"

"నాకిచట స్థానమొసంగెదరు; కాని యీయది నిరాపదగనుండునా?"

"ఇచటి కెవ్వరును రాఁజాలరు."

"సరియే. మీతోడ హిందూదేశమునుండివచ్చిన యాపత్తేదారుఁడిచట?"

"ఆయన నాతో నీగృహముననే యుండును. మీకేమయిన నాయనతోఁ బని గలదా?"

"చాల పని గలదు. కాని యీసమయమునఁ గాదు. మీసేవకులకుఁగాని, ఆపత్తేదారునకుఁగాని నేనీరాత్రి యిటనుందునని తెలియఁగూడదు."

"వారీ సంగతి నెఱుఁగఁజాలరు."

"అట్లని ప్రతిజ్ఞ నొనర్పుము."

అప్పుడు నాకు సందియమొదవి యిట్లంటిని:—"సాధారణవిషయమునఁ బ్రతిన నొనర్చుట యుచితమని నేను తలంపను. నావాక్యదానమును మీరు విశ్వసింపరా?"

"ఈవిషయ మెవరికిఁ దెలియనీయనని మీ రంగీకరించినపుడు నేను విశ్వసించుట యుచితముకాకపోదు. పేంబ్రోకును రక్షించుట కేకమాత్ర సమర్థుఁడను నేను గాక మఱియెవ్వరు లేరని యెఱుంగుము. ఇందువలన నాజీవనము మీకడ బహుమూల్యముగదా! నాకొఱకుఁ గాకున్న నీపతికొఱకట్లు గావింపుము."

"నేజీవించియుండఁగ నీవిషయ మెవరితోడను వచింపనని నూరుసారులు నొక్కి వక్కాణింపఁగలను."

"ఈవిషయ మాహైందవపత్తేదారుఁ డెఱుఁగకుండవలయును."

"మంచిది. ఆయనకును వచింపను."

నేను గృహపార్శ్వమున నరండాయం దాతనికి విశ్రమింప స్థానమొసఁగితిని. ఆవృద్ధధర్మరాజకుఁడు పక్కఁబరుండిన తోడనే నిద్రించెను. నేనా ద్వారమును మూసి నాగదిలోనికి వచ్చితిని. విశేష శ్రమవలనఁ జిత్తమతిచింతితమైనది. మేరియాను పేంబ్రోకు వివాహమాడియుండెననుట కేమియు సందేహము లేదు. ఇన్ని దినములవఱకు సందేహించుచున్నది నేడు సత్యమయినది. మేరియాను పేంబ్రోకు వివాహమాడియున్న నాకేమియుఁ గష్టము లేదు. కాని యొకానొక సమయమున పేంబ్రోకువలన నేగభీరస్నేహమును ప్రీతిని బొందియుంటినో వానిని సర్వముఁ బోఁగొట్టుకొంటిని గదా యని మాత్రము తలపునకు వచ్చి నాహృదయమును విదీర్ణమును జెందించుచున్నది.

౬

ఈ ధర్మరాజకుఁడు, హంతకుఁడా?

రాత్రి పదిగంటలసమయమున కృష్ణాజీ రఘునాథు నను గలియ నేతెంచెను. ఆయన యిట్లనెను:—మీతో నిపుడెవరయిన నొక స్త్రీ మాటాడవచ్చినదా?"

"లేదు. ఎవరు రాలేదు."

"పేంబ్రోకుతో మేరియాలూయిసాయను స్త్రీకి పరిచయముండుట మీ రెఱుఁగుదురా?"

"కొలఁదిగఁ దెలియును. మేరియాలూయిసాయను పేరుగల బాలికయెడ పేంబ్రోకున కత్యంతప్రేమము గలదు. రిచర్డుతండ్రికిని, పేంబ్రోకునకును నీబాలికనుగూర్చియే వివాద ముద్భవించినది."

అదియుండ నెఱుఁగుదురు; కాని యామెను పేంబ్రోకు గుప్తముగ

వివాహ మాడుట సత్యమాయని మిమ్ముల నడుగుచున్నాను."

ఇంతవఱకు నావిషయమున సరియైన సమాచారము నాకు రాలేదు. పేంబ్రోకు నీవిషయ మెన్నియోసారులు ప్రశ్నించితిని: కాని యాయన యెన్నఁడుఁ బ్రత్యుత్తర మిచ్చియుండలేదు. ఇంతియగాక యెప్పుడు నావిషయమునుగూర్చి యడుగఁగూడదని నిషేధించియుండెను. అందువలన నాకు సందేహ మేర్పడినమాట వాస్తవము. అయినను హేమిల్టను పేంబ్రోకువలన హతుఁడయ్యెనని మాత్రము నే నెన్నఁడు విశ్వసింపఁజాలను."

నాసందియము నిదియ. నాకొకస్త్రీతో నిపుడు కలయిక సంభవించినది. ఆమెను బంధించుటకు రిచర్డుదళము నేఁబడించినది; కాని వారి నెట్లో తప్పించుకొని నాయాశ్రమమున కామె వచ్చినది. సంభాషణమున నామె పేంబ్రోకును జక్కఁగ నెఱుఁగునని గ్రహించితిని. పేరామె తెలుపుట కిష్టపడలేదు. ఏదియో కార్యవశమున స్కాట్లండునుండి లండనునగరమునకు వచ్చియుంటినని మాత్రము తెలిపినది. రిచర్డుదూతలామె నింతవఱకు విడువలేదు. నావెంటఁ గొలఁదిదూర మామె వచ్చునప్పటికి వా రామెపైఁ దిరుగఁ గలియఁబడఁ జూచిరి. అంతట నేనామె నిటకుఁబంపి నాకొఱకు నిరీక్షించుచుండుమని యామెను నిర్బంధింపఁ బ్రయత్నించువారివెంట నీగృహసముఖముననున్న మద్యవిక్రయశాలఁ బ్రవేశించితిని. ఛద్మవేషమున నుండుటచే వారు నను గుర్తింపఁజాలరైరి. వారి సంభాషణమున నాస్త్రీనామము మేరియాలూయిసాయని గ్రహించితిని. బంధించుటకై వా రామెవెంట నంటియున్నారని తెలిసికొంటిని. ఎట్లయిన నామెను బంధింపక రిచర్డున కభియోగమునందు జయము గలుగదని వారు తలంచిరి. వెంటనే నిచటికి వచ్చితిని. ఆశ్చర్యము! ఆమె యిచట లేదు."

"నేటిసంధ్యాసమయమున నపరిచితులగు నిరువురు మా

యుద్యానమునఁ బ్రవేశించిరి. నాసేవకులవలన వారివిషయమెఱుంగఁ దలంచితిని; కానియనంతరము మరచితిని. మీరిచటికి రాకపూర్వమీ క్రింది భాగమున నొకయార్తనాదము వినవచ్చినది; కానిదానిని గూర్చి యేమియుఁ దెలిసికొనఁ జాలనైతి. ఇపుడు గ్రహించుచున్నాను. వారు మేరియా నిచటినుండి పట్టితీసికొని పోయియుందురు."

"పహారావాండ్రు తమకార్యమును కఠినముగ నిర్వహించుచున్నను శత్రువులు లోనఁ బ్రవేశించుట యాశ్చర్యము! ఇంతియగాక, లండను నగరపు యపరాధపరిశోధకు లొకముగ్గురు గోప్యముగ నిచటపహారా నిచ్చుచున్నారు. మేరియానీగృహమునఁ బ్రవేశపెట్టుటకొకపత్తేదారుని వశమొనర్చితిని. అతనివలన నామెయిందుఁ బ్రవేశించినది; కానిశత్రువులిం దెట్లు చొరబడిరి? ఇదియంతయు మీసేవకతంత్రమని యిపుడు గ్రహించుచుంటిని. మీసేవకుల యందును శత్రువులుండుటను నేడు నాకనులారఁ గాంచియున్నాను."

"సేవకులయందు శత్రువులా?"

"నేనుసత్యము చెప్పుచున్నాను. మీసేవకుల యందెందఱో శత్రువుల మనుష్యులున్నారు."

"నేనీవిషయమున నేమిచేయఁగలను? మీకుచితమని తోఁచినట్లొనర్పుఁడు. కానిండు? మేరియా యిపుడెచటనుండును? ఆమె శత్రుహస్తగతమైన పెంబ్రోకునకిఁక రక్షణము లేదు.

"ఎట్లయినను మేరియాను శత్రువులనుండి విడిపించెదననుటలో నేమియుసందేహము లేదు. ఇందులకు నేటిరాత్రియే యుపాయ మరయుదును. ఆదినము మీకడనుంచిన పత్రములనన్నిటిని జక్కఁగ సంరక్షించుచుంటిరా? వానిని బోనాడుకొంటిమేని మనకార్యమంతయు నష్టమగు ననుట మరువకుఁడు."

"మీరావిషయమున నిశ్చింతనుండుఁడు. నా ప్రాణమునకంటె

వానినిఁ బ్రియముగ భావించి యతిగోపనీయ స్థానముననుంచితిని."

ఇటుపిమ్మట కృష్ణజీరఘుపంతు నను సావధానముగ నుండఁగోరి వెడలిపోయెను. నేను నాగదియందుఁ బ్రవేశించి ఘోర చింతాసముద్రమున మునుకలు వేయుచుంటిని. ఆలోచించితిని. ఇపుడు నాజీవనమున కవసరమేమి? పెంబ్రోకు మేరియాతో సుఖముగ నుండఁగలఁడు. అపుడు నాస్థితి యెట్లుండును? ఎవని నాహృదయస్థ దైవముగ భావించి పూజించియుంటినో వాని నీజీవితమున నితరుల క్రీడాసామగ్రియగుటఁ గాంచి నేనెట్లు సహింతును?

కొంతసేపటికి భోజనమునకుఁ బిలుపువచ్చెను. నేను నాగదికి భోజనపదార్థమును దే నాజ్ఞనిచ్చితిని. భోజనపదార్థమునుంచి సేవకుఁడు వెడలిపోయెను. నాచిత్త మతివ్యాకులముఁ జెందినది. ఇందువలన నేమియు భుజింపక దాని నట్లే ధర్మయాజకునికొఱకుంచితిని. అరగంట యనంతరమావృద్ధుఁ డేతెంచెను. అతఁడు భుజించుచు నన్నును భుజింపుమని పట్టుఁబట్టెను; కాని నేను భుజింపలేదు.

మరుచటి దినముదయ మతనితో సభియోగసందర్భమున ననేక విషయముల మాటాడితిని. ఆదినమునఁగూడ నతఁడు తన రాకగోప్యముగ నుంచఁగోరెను. నేనుమాత్రము కేవల మొక కృష్ణజీకిఁ దెలిపెదనంటిని. అందులకు నతఁడు సమ్మతింపలేదు; కాని యతని సంభాషణమువలన మాకుఁ బరమమిత్రుఁడని తలంచితిని.

పగలు పండ్రెండు గంటలకు లార్డుఎలెను కడనుండి యీ సమాచారము వచ్చెను —

"స్కాట్లండునందలి కేరీనగరమునుండి డాక్టరు విలియమ్ మీ కడకు రాఁగలఁడు. అతఁడు మనకుఁ బ్రధానసాక్షి. మీరతనిని రహస్యముగ నుంచుఁడు. నేను మీకడకు వచ్చుటకుఁ బూర్వ మతని రాక నితరు లెఱుఁగకుండ నుండవలయును. శత్రుపక్షీయు లనేకమంది

యతని వెంటాడియున్నారు."

నేనాపత్రమునుగాంచి యాధర్మయాజకునికడ కతిత్వరితముగ నేగితిని. అతని నిట్లడిగితిని:—"మీరు లార్డుఎలెను నెఱుఁగుదురా?"

"ఊఁ! నేను చక్కఁగ నెఱుఁగుదును."

"మీవిషయమాయన నేడొక పత్రమున దెలిపి యున్నాఁడు. తాను వచ్చువఱకు మిమ్ము రహస్యముగ నుంచఁ గోరుచున్నాఁడు."

"అవును. నాకుఁ జెప్పవలసినదంతయు నాయన మొదటనే తెలిపి యుండెను. నేడాయన వచ్చెదనని వ్రాసి యుండెనా?"

"లేదు. ఆవిషయము నాకాయన యేమియు వ్రాయలేదు. మొన్నటి దినమున నాయనను గలియువచ్చినప్పుడు మరల రెండు దినముల యనంతరము వచ్చెదనని చెప్పియుండెను. దానినిబట్టి యాయన బహుశః రేపు రావచ్చునని తలంచెదను."

"అట్లయిన నంతవఱకు నే నిచట నుండవలయును గాఁబోలు!"

"ఇట్లగుట మీ కేమియుఁ గష్టము గలుగదుగదా!"

ఆ రాత్రి యొంటిగంటసమయమున మనుష్యుల యలుకుడు వినవచ్చినది. చాలసేపటివఱకు శ్రద్ధతో మేల్కొని యుంటిని; కాని తరువాత నేమియు నలుకుడు వినరాలేదు. తిరుగ నిద్రించితిని. కొంతసేపటి కెవరిదో హస్తము నాగొంతును దాకినది. నేను మేల్కొంటిని. ఆధర్మయాజకుఁడొక చేత లాంతరును, మఱియొకచేత మెఱయుచున్న యొక ఖడ్గమును గైకొని నాగొంతు దబాయించి యుండుటను గాంచితిని. నేనరువ యత్నించితిని; కాని యరువఁ జాలనైతి. ఇంతలో స్మృతిహీననైతి.

౧౦

శయ్యారక్తమయమైనది.

(కృష్ణజీ రఘుపంతు కథనము.)

సంధ్యాసమయమున పేంబ్రోకు ప్రాసాదమునకుఁ దిరుగవచ్చితిని. ఆఛద్మ వేషిణియగు స్త్రీపై దృష్టినుంచియున్న పూర్వోక్తయపరాధ పరిశోధకునితోఁ గలియవలసియున్నది. ఇపు డతఁడుఁగూడ సేవకుల గదియందే కూర్చుండి యుండెను. నేను పయికిఁ బోలేదు. క్రింది భాగమునుండి జరుగుదానిని గాంచవలయునని తలంచితిని. రాత్రి 9 గంటల సమయమున నాగదినుండి యిరువురు సేవకులు తోటవైపున కేగిరి. రహస్యముగ నేనును వారివెంబడించితిని. వెనుకఁ గొలఁది దూరమునుండుటచే నాయంధకారమున వారునను గుర్తింపఁ జాలనైరి. పయిభాగమున క్లిపుహౌస్ట్రా శయనాగార గవాక్షమునుండి యాకస్మికముగఁ బ్రకాశముగన్పట్టినది. వెంటనే యొకఁడుగవాక్ష పార్శ్వమున కేతెంచినిలిచెను. చేతనొకలాంతరును ద్రిప్పుచుండెను. క్రమముగఁ గొనియక్షరము లాలాంతరునుండి చక్కఁగఁగనుపింప సాగినవి; కాని యెవరికొఱకవి నిర్దిష్టములో వారువానిని బాగుగ గ్రహించియుండరు. సేవకులిరువురు వేగముగ నాకిటికీక్రిందికి వచ్చినిలిచిరి. ఇదియంతయుఁ గాంచినేను మిక్కిలిభయపడితిని. ఆవెలుతురుతో సంజ్ఞలు గావించుచున్నది స్త్రీయో పురుషుఁడో తెలియుటలేదు. శత్రువులంతగఫురమునఁ గూడఁ బ్రవేశించుటఁ గాంచి నేనస్థిరుఁడనైతిని.

నెమ్మదిగఁ బ్రాసాదమునఁ బ్రవేశించితిని. ఏర్పరచినవిధమున పహారావాండ్రు నిలిచియుండిరి. కట్టుదిట్టము లిట్లున్నను శత్రువు లంతఃపుర

ప్రవేశము చేసిరి. ఎట్టిభీషణ ప్రతిహింస! వ్యర్థముగ సమయమును వ్యయపరుపక పయి కేగితిని. క్లిపుపాట్రాగదికడ కేగునప్పటి కస్పష్టమయిన మూలుగు వినవచ్చుచున్నది. వేగముగ నాగదిముఖమున కేగి ద్వారమును దట్టితిని; కాని ద్వారము లోన బంధింపఁబడి యున్నది. క్లిపుపాట్రాను నాలుగైదుసారులు పిలిచితిని. పత్యుత్తరము రాదు. సర్వముబోధపడినది. బలముకొలఁది తలుపును ద్రోయఁ గొంతసేపటికి విడివడినది. గదియంతయు నంధకారము. తూర్పుభాగమందలి గవాక్షము తెరువఁబడియున్నది. తిరుగ క్లిపుపాట్రా నుచ్చైస్స్వరమునఁ బిలిచితిని. పత్యుత్తర మిపుడును రాలేదు. నేనుభయపడితిని. క్లిపుపాట్రా శయ్యపైఁ జేయివైచి చూచితిని. చల్లనిపదార్థమేదియో చేతికిఁదగిలినది. శయ్యకొకభాగమునఁ జేయివైచి తిరుగఁ జూచితిని. క్లిపుపాట్రా మృతకళేబర మున్నది. కాళ్లు గదిపితిని. కదలమెదల లేదు. తిరుగఁ జల్లనిపదార్థమేదియో చేతికంటెను. తొందరగ వెలుపలికివచ్చి సేవకులఁ బిలిచెడు గంటను మ్రోగించితిని. తోడనే మువ్వురు సేవకులువచ్చిరి. అందొకనిచే లాంతరుఁ దెప్పించితిని. వెలుతురున మేము గదిఁబ్రవేశించితిమి. అచటఁ గాంచిన భయానకదృశ్యము నను గంపితుని జేసినది. క్లిపుపాట్రాశయ్య రక్తమయమై యున్నది.

౧౧

ఇనస్పెక్టరు డ్రైడెను భూమిపయిఁ బడిపోయెను.

(కరీముకథనము)

మరుచటిదినము ప్రాతఃకాలమున ఇనస్పెక్టర్ డ్రయిడన్ మఱి కొంతమంది సార్జంట్లు నేను గలిసి రిచర్డ్సుగృహముకడకు వచ్చితిమి.

ఆగృహముఁ బరిశీలింపవలయునని మాతలంపు. గృహద్వారము మూయఁబడి యున్నది. తాళము పగులఁగొట్టి ప్రత్యేకముగ నేను లోని కేగితిని. లోని కేగినతోడనే యంతకుముం దెవరో పయి కేగినట్లు తోఁచినది. కారణ మేమనఁ బదములయలుకుడు వినవచ్చుచున్నది. నేను ముందరి కేగక వెనుకకువచ్చి డ్రయిడనును ముందున కేగుటకు సైగఁ జేసితిని. మువ్వుర సార్జెంటులను వెలుపల పహారాయందు నియుక్త మొనరించి మేము లోనఁ బ్రవేశించితిమి. క్రింది గదుల నన్నిటిని వెదకితిమి. ఎవ్వరును గనుపింపలేదు. పయికేఁ బోతిమి; అచటనున్న గదులయందు నెవ్వరుఁ గన్పింపలేదు. గదులయందు సామానులు యథాప్రకార మున్నవి. అన్నియు వెదకి తుదకొకగదికడకు వచ్చితిమి. ఆశ్చర్యము! ఈగదిద్వారము లోన బంధింపఁబడియున్నది. బలముగఁ దలుపును ద్రోసితిని. విడివడలేదు. ఇటు పిమ్మట నుచ్చైస్స్వరమున నిట్లంటిని:—"ఈగదియందున్నవారు త్వరితముగ వెలుపలికిరండు. అట్లుగాకున్న వెలుపలనుండి మేము గుండ్లను విడువవలసివచ్చును." తరువాత నేమియు నలుకుడు రాలేదు. నేను పిస్తోలునుదీసి తలుపుక్రిందిభాగమును లక్షించి యొకగుండును విడిచితిని. భీషణశబ్దమున గృహ మంతయుఁ గంపించినది. తలుపునందలి కొలఁదిభాగము శిథిలమైనది. తిరుగ నే నున్నతస్వరమున నిట్లంటిని:—"లోన నెవరు; త్వరితముగ వెలుపలికిరండు; రాకున్న గుండ్ల కెరయయ్యెదరు." ఇందులకును బ్రత్యుత్తరములేదు. తిరుగఁ బూర్వమువలెఁ దలుపు మఱియొకవైపున గుండ్లను విడిచితిని. గుండ్ల భీషణాఘాతమునఁ దలుపు రెండుచక్కలయినది. ఈసమయమున నత్యంత మృదుమధురస్వరమున నెవరో యిట్లుత్తర మిచ్చిరి:—"మహాశయ! నే నొక యబలను. నాప్రాణముఁదీసిన మీ కేమి లాభము?"

రమణీకంఠస్వరమును విని నేను చకితుఁడ నైతిని. ఈరమణి యెవరు! యమునవలె మఱియెవరయినఁ గులబాల దురాత్ముఁడగు రిచర్డ్సువలన బాధింపఁబడి యుండదుగదా! నేను వెలుపలనుండి ప్రత్యుత్తర మొసఁగితిని:—

"మీరెవ్వరు! శత్రువులుకాము, మిత్రులుకాము. నిశ్శంకముగ వెలుపలికి రండు."

ప్రత్యుత్తర మిట్లు వచ్చెను:—"క్షమింపుఁడు. నాపరిచయము మీకొనర్ప యోగ్యమయినదికాదు. అబలయని తలంచి నాపై దయ యుంచితిరేని నన్నీదశయందు విడిచి వెడలఁగోరుచున్నాను. ఈశ్వరుఁడు మీకు మంచిని గలిగించునుగాక!"

"బహుశః నీవింతవఱకు మేము పోలీసు, ఉద్యోగులమని తలంచి యుండవు. ఈగృహము హత్యాకారులకు నిలయమైనది. ఇచట నిన్నటిదినమున నొక ఘోర హత్యకు సూత్రపాత మారంభమయినను దైవానుగ్రహమున నాభీభత్సకాండసంఘటితము కాఁజాలదయ్యెను. మేమట్టి మనుష్యులఁబట్టి బంధింపవచ్చితిమి. నీవుఁగూడ వారివలనఁ గష్టములఁ బొందువారిలో నొకతెవైనచో నిర్భయముగ మాసమ్ముఖమునకు రమ్ము. మావలన నీ కేమాత్ర మనిష్టసంభవముకాదు."

"వారు నన్నేమియు దౌర్జన్య మొనర్చియుండలేదని నిశ్శంకచిత్తమునఁ దెలుపుచున్నాను. నేను వారికి విరుద్ధముగఁ దెలిపెడి దేమియు లేదు. కావున మీరిట వ్యర్థముగ సమయము వ్యయపరుపక వెడలి పొండు."

"నీమాటలవలన నీవీదళసంబంధు రాలవని తెలిసికొంటిమి. అట్టి స్థితియందు నిను దెలిసికొనక మేముపోఁజాలము. ఇచ్ఛాపూర్వకముగ వెలుపలికి రాఁజాలవేని నీయిచ్ఛావిరుద్ధముగ మేముగదిఁ బ్రవేశింపవలసివచ్చును.

"నాపరిచయము మీకేమి లాభమో నేనూహింపఁ జాలకుంటి"

"హానిలాభములఁ గూర్చినీకేల? వ్యర్థప్రసంగమిఁక గట్టిపెట్టుము. ద్వారమును దెరువుము. లేనియెడల ద్వారమును బగులఁగొట్టి లోనఁ బ్రవేశింతు మని తుదిసారి తెలుపుచున్నాను."

"కేవలము నాపరిచయమునకే మీరిట్లుగావించు చుంటిరేని. పరిచయానంతరము మీరీగృహమును వీడిపోఁగోరుచున్నాను. నేను యార్కునగరవాసియగు జార్జి రిచర్డ్సుపత్నిని. నాపేరుపులవియా"

ఇనస్పెక్టరు డ్రయిడెను మందస్వరమున నాతో నిట్లనెను:—"ఈమె రిచర్డ్సుపత్ని; కావున నీమెవారిని గూర్చి సర్వమెఱిఁగియుండును. ఈమెనువిడుచుటకు వీలులేదు. మీరీకార్యమొనర్పఁ జాలరేని నీమె నవశ్యము బంధించెదను."

"ఇట్లొనర్చుట మంచిదికాదు. ఆయన స్త్రీనిగూడఁబట్టి బంధించుటకు వలయు ప్రమాణములేమియు రిచర్డ్సునకు విరుద్ధముగ మనకింత వఱకు లభింపలేదు. కలవరపెట్టి యామెవలన మనము గ్రహింపనవకాశమున్నంతవఱకు గ్రహించి యామెను విడుచుట మంచిది."

నన్నాగఁగోరి డ్రయిడ నామెతో నిట్లనెను:—"మీరు ద్వారమును దెరచుకొని మాసమ్ముఖమునకు రండు. మేము మిమ్ములఁ గొన్నివిషయముల నడుగవలసియున్నది."

ద్వారము విడివడినది. పరమసుందరియు, నల్పవయస్కయు, నగు నొక తరుణి మాసమ్ముఖమునకు వచ్చినిలిచెను. సరళమైన, శుభ్రమైన యానిష్పాపమూర్తినిగాంచి రిచర్డ్సుయొక్క దుష్క్రియాశక్తిని దుర్నీతిపరాయణతను నే నొక నిముషము మరచిపోతిని. నేను గౌరవపూర్వకముగ నామె కభివాదన మొనర్చి యిట్లంటిని:—"దళబలసహితముగ నిన్నటిదిన మిటనున్న రిచర్డ్సు నేడెటకుఁబోయెను?"

"ఈప్రశ్నకు నావలనఁ బ్రత్యుత్తరముఁ బడయవలయునని మీ

రెన్నఁడు నాశింపకుందురుగాక! పత్ని పతికి విరుద్ధముగ నేమివచించినను నీతికి విరుద్ధమని మీరెఱుఁగరుగనుకనా?"

నే నిట్లంటిని:— "అవశ్యమట్లు ప్రశ్నించుట మా కుచితము కాదు—."

సరిగ నీసమయమున నావెనుకఁ దుపాకియొక్క భీషణశబ్దము వినిపించినది. వెనుదిప్పి కాంచ, ఇనస్పెక్టరు డ్రయిడను భూమిపైఁ బడియుండెను.

౧౨

ఇతఁడెవఁడు?

(కృష్ణజీరఘుపంతు కథనము.)

నేనుచాలసేపు క్లిపుపాట్రాను మృతప్రాయశరీరమును దిలకించితిని. కొలఁదిగ శ్వాసలాడుచున్నటులు గ్రహించితిని. ఆశ్చర్యమున నాడినిబట్టి పరిశీలింప నధీరమై నాడి సూక్ష్మభావమున నడచుచున్నది. ఇంకను మరణింపలేదని తలంచితిని. క్రిందనున్న డాక్టరుచార్లెసును త్వరితముగఁ దీసికొనిరమ్మని మనుష్యుని బంపితిని. కొంతసేపటికిఁ చార్లెసు వచ్చెను. అతడు పరీక్షించి యిట్లనెను:— "ప్రాణమున్నది. అధికరక్తస్రావమున శరీరము దుర్బలమై యీస్థితిగలిగినది. భుజసమీపమున లోతయిన యొకకత్తి దెబ్బగలదు. అందువలన రక్తనాళముతెగి రక్త మధికముగ స్రవించినది." అపుడును గాయమునుండి కొలఁదిగరక్తము స్రవించుచునే యున్నది. ప్రథమమున మేమందరము మిక్కిలి సావధానమున క్లిపుపాట్రాను మఱియొకచోటునకు మార్చితిమి. ఆమెపయినున్న రక్తాక్తవస్త్రములఁ దీసివైచి యుపయుక్తమయిన యౌషధమున

రక్తస్రావము నాపితిమి. శరీరమునఁ దిరుగ స్వాభావికోష్ణము ప్రవేశించినది. కొలఁదిగఁ జైతన్యలక్షణములు గన్పట్టఁదొడఁగినవి. ఈసమయమున మిగిలిన వారి నటనుండఁగోరి నేను గదివెలుపలికి వచ్చితిని.✓

ప్రథమమున క్లిపుపాట్రాగదికేగి శత్రుపక్షీయుఁడగు వ్యక్తి ప్రవేశమెట్లు కలిగెనని పరీక్షించితిని. మఱి యేవైపున నేవియు చిహ్నములు గన్పట్టుటలేదు. కాని పూర్వదిశనున్న గవాక్షము తెరువఁబడియుండుటను గాంచి నామనస్సున విషమసందేహ ముత్పన్నమైనది. వెలుతురున గవాక్షమున కావలిభాగమును గాంచ గోడయందుఁ బెద్దపెద్ద యినుపముక్కలు దిగగొట్టఁబడి యున్నవి. ఇది గాంచి నాసహాయుఁడగు పత్తేదారును బిలుచుకొని క్రిందికేగితిని. గోడకుఁ గొట్టఁబడియున్న యినుపముక్కలనుదీసి చూడ వాని ముఖము లతిసూక్ష్మములై సులభముగ గోడలోనికిఁ బ్రవేశింప ననువైయున్నది. ఒకదానిని గోడకు దిగగొట్ట శబ్ద మధికముగ వినుపింపలేదు. అయిన శబ్ద మింతగులకు వినిపింపఁజాలదు. క్రిందనుండి పయివఱకు రెండడుగుల కొకటి చొప్పున నీముక్కలు గోడకు బిగింపఁబడి యున్నవి. ఈమార్గముననే శత్రువులు లోనఁ బ్రవేశించిరని గ్రహించితిని.

క్లిపుపాట్రాకడ డాక్టరుచార్లెసు, ఇతరు లొక యిరువురు డాక్టరులుఁ గూర్చుండియుండిరి. కొలఁదిగ శరీర మారోగ్య మగుటను గాంచి యందఱి కాశ పొడమినది. కొంతసేపటికి లార్డుఎలెను మేరీతో నటకు వచ్చెను. మేరీశరీర మతి దుర్బలమై యుండుటచే నామెను క్లిపుపాట్రాకడ నుంచక యెలెనుగృహమున నుంచితిమి. ఎలెను ననుగాంచి క్షుబ్ధునివలెనై యిట్లనెను:— "మీవంటి యతివిలక్షణమైన యపరాధపరిశోధకుని నిరీక్షణమున నిట్టి శోచనీయ ఘటనము సంప్రాప్తమగుట మిక్కిలి దుఃఖకర విషయము."

అట్టి తిరస్కారమున నే నత్యంత లజ్జితుఁడనై దుఃఖపడితినని

చెప్పనక్కఱలేదు. నే నిట్లంటిని:—మానవబుద్ధి విచక్షణతలు సర్వసామాన్యములు, సమావిశిష్టములునై యుండును. సమాతీతములగు నిట్టి కార్యముల నిలుపుటకు నాకడ శక్తిలేదు. వర్తమానఘటనమునఁ మానవప్రయత్నేచ్ఛలు రెండును వ్యర్థ మయినవి. ప్రతిదినము ప్రాతఃకాలమునుండియు శత్రువుల ననుసరణము గావించుచుంటిని. ఒకఁడు స్త్రీవేషమున నిన్న సాయంకాల మీగృహమునఁ బ్రవేశించియుండెను. అతని ననుసరించి నే నిటకు వచ్చితిని. ఇచటికి వచ్చినతోడనే క్లైవుపాత్రా గదిలోనికి శత్రువు ప్రవేశించుచుండుటఁ గంటిని. యథాశక్తిని శీఘ్ర మిటఁ బ్రవేశించితిని. ఈమధ్య నీకాండయంతయు జరిగిపోయినది. నే నేమాత్రమయిన నాలస్య మొనరించియుందునేని క్లైవుపాత్రాజీవనమే యంతమై యుండునని యిపుడు తెలియుచున్నది."

ప్రత్యుత్తరము విని యొలెను కొంచెము లజ్జితుఁడయి యిట్లనెను:—"కాదు. కాదు. మీరన్యముగఁ దలంపకుఁడు. మానవకర్తవ్యమెంత వఱకో యంతవఱకు మీ రొనర్చియున్నారు. ఎయ్యవి కావలసియగుచున్నవో యవి యెవరికి వశము కాఁజాలవు. ఏవిషయమందైన మీపయి దోషము నారోపించినచో నేను సంపూర్ణముగ నన్యాయము గావించినవాఁడ నయ్యెదను. కావున నన్ను క్షమింపఁగోరుచున్నాను."

ఇటుపిమ్మట నొలెను క్లైవుపాత్రాను జూడఁగెనెను. నేను వెలుపలనిల్చి యాయన రాక నిరీక్షించుచుంటిని. ఈసమయమున మొట్టమొదటఁ గ్రిందినుండి పయికి వెలుతురును జూపి శత్రుపక్షవ్యక్తికి సాహాయ్య మొనర్చిన సేవకు లిరువురి యందొకఁడు పయికివచ్చెను. నేనతనిని గుర్తించితిని. ఇతని పేరు జాక్. ఇతని వెంటనే స్త్రీవేషమున నొకఁడు లోనఁ బ్రవేశించెను. తిన్నఁగనితఁడు క్లైవుపాత్రా గదికేగెను. నను గాంచి సంకుచితుఁడైనట్లు గ్రహించితిని. గదిఁ బ్రవేశించుటకుఁ బూర్వము వెనుదిప్పి నావంకఁ జూడఁదొడంగెను. అతనిపై దృష్టినుంచ

నటులు నేనుమఱియొక వైపుఁ జూడసాగితిని.

అతఁడు పదిపదునైదు నిముసములాగదియందుండెను. అతఁడిటకు వచ్చుటకుఁ గారణము తెలిసికొనఁగోరి తలుపుసందునుండి చూడ గదియందతఁడు శయ్యపై నున్నదుప్పటిని, శయ్యనుదీసి మఱియొకచోట నుంచుచుండెను. రక్తసిక్తమయిన శయ్యనటనుండి తప్పించుటయే యతని యుద్దేశ్యమని చూచినతోడనే గ్రహించితిని. ప్రథమమునుండియు శత్రుపక్షము వాఁడనినేను తలంచియుండని యెడల నిపుడీతనిపై నెట్టిసందియమును బొందియుండను.

నేనచటినుండి వరాండాలోనికి వచ్చితిని. సుమారొక యరగంటకతఁడొక బట్టల మూటను గైకొని నాసమ్ముఖమునకు వచ్చియిట్లనెను:-"రక్తసిక్తమైయున్న యీవస్త్రముల నిటనుంచుట నిష్ప్రయోజనమని తలంచి వీనిని గ్రిందికిఁ గొనిపోవు చుంటిని.

"ఈవస్త్రముల నింతత్వరితముగ స్థానాంతరితముఁ గావించుట నేను మంచిదిగఁ దలంపను. ఏలయన:—"పోలీసుఉద్యోగులువచ్చి వీనిని జూడఁ గోరవచ్చును: కావున నీవస్త్రముల నిటనుంచుము. క్రిందికిఁ గొంపోవలసిన యావశ్యకత యేమియు లేదు."

"మా సేవక ప్రథముఁడు ప్రభ్విగదిశుభ్ర మొనర్చి రక్తాక్తవస్త్రముల గ్రిందికిఁ గొనిరమ్మనియుఁ బోలీసు, ఉద్యోగులొక వేళఁగోరినచో వానినపుడు పయికిఁ గొంపోవచ్చుననియు నాజ్ఞనిడియున్నాఁడు.

నేనతని కార్యమున కధికముగఁ బ్రతివాదముఁ గావించినయెడల సందియపడవచ్చునని తలంచి యభ్యంతరము గలిగింపక యూరకుంటిని. వానిని దీసికొని యతఁడు క్రిందికిఁ బోయెను.

ఇతఁ డింత శీఘ్రముగ గదిఁ బ్రవేశించి వస్త్రముల నేల కొంపోవలయును? సందేహ మధికమయ్యెను. ఇందేదియో గుప్తరహస్యముండియుండును. ఆకస్మికముగ నొకనూతన సందేహము జనించినది. రిచర్డు

నోడనుండి నేసంగ్రహ మొనర్చిన పత్రముల క్లివుపాట్రా కడనుంచితిని. ఒకవేళ నీయవసరమున నతఁడు వానిని గొంపోయియుండునా?

కొంతసేపటికి ఎలెను నాకడకువచ్చి యిట్లనెను:—"క్లివుపాట్రా కొలఁదిగ నిపుడు స్మృతిని గలిగియున్నది. ఆమె శీఘ్రముగ నారోగ్యమును జెందునని నేనాశించుచున్నాను. గాయమంత యుపద్రవమైనది కాదు."

"విని ప్రసన్నుఁడ నగుచున్నాను—భగవంతునిగూర్చి యామె యచిరకాలమున నారోగ్యవతి కాఁగోరుచు నేకాంత ప్రార్థన మొనర్చెదను. నాకుఁగలుగు నొక సందేహమునుగూర్చి మీరామెవలనఁ బ్రత్యుత్తరమును బడయుదురా?"

"ఏమది!"

"జార్జిరిచర్డునోడనుండి నేను సంగ్రహించి తెచ్చిన పత్రములు సురక్షితముగ నుండుటకై క్లివుపాట్రా కడనుంచితిని. ఈసుయోగమున వాని నెవరయిన హరించియుందురా యని సందేహము గలుగుచున్నది."

ఎలెను మిక్కిలి యాశ్చర్యమున క్లివుపాట్రాకడ కేగి కొంతతడవునకుఁ దిరుగవచ్చి యిట్లనెను. ఆమెగదియందలి ధనపుపెట్టెలో నాపత్రములను దాచి బీగమును టేబిలునందుంచి యున్నదట.

ఆసమయమున మే మిరువుర మాపెట్టెను దీసి చూచితిమి. అందుగాని, టేబిలు బీరువా ము[illegible]లకు వానియందుఁగాని యెంత వెదకినను పత్రములు కనుపట్టలేదు. హా! పెంబ్రోకు నిర్దోషమును స్థిరపఱచు పత్రములుగూడ నపహరింపఁబడినవి.

అపుడు క్రిందికివచ్చి యాలసింపక సహజవేషమున సేవకగృహమునఁ బ్రవేశించి యిట్లంటిని:—"ఇపుడు నీవు తెచ్చిన వస్త్రములెచటనుంచితివి? నడువుము. వాని నొకసారి కాంచవలసియున్నది."

ఇటుపిమ్మట నన్నతఁడు తమలోఁ బ్రధానసేవకుని కడకుఁ దీసికొనిపోయెను. అచట నావస్త్రముల బాగుగఁ బరిశీలించితిని; కాని నాకందేమియుఁ గాన్పింపలేదు. ఆసమయమున నాసేవకుని నిర్బంధించితిని. నాసహకారు లాతని హస్తములకు జోడుఁదగిలించిరి. అన్యోపాయమేమియు లేక యతని ననేక విధముల బాధించితిమి; కాని యతఁడేమియు నంగీకరింపలేదు. అతనికి పత్రముల విషయము కొద్దిగనో గొప్పగనో తెలిసియుండునని నాకు దృఢవిశ్వాసము కలిగినది. ఎల్లుండి పెంబ్రోకు అభియోగము విచారింపఁబడును. మాపక్షమున నాపత్రములు గాక మఱియొక బలమైన ప్రమాణమేమియు లేదు. అట్టి పత్రములు హరింపఁబడినపుడెట్లు మాపక్షమును సమర్థించుకొందుము?

చాలసే పాలోచించి యీ యుపాయమును స్థిరపఱచుకొంటిని. ఇతఁడు బీదవాఁడు. ధనలాలసత్వమితనిని శత్రుపక్షమునఁ జేర్చియుండును. కావున నితని నెట్లయిన ధనమున వశమొనర్చుకొననగునని యెంచితిని. పిమ్మట చేతిసంకెలలను దీయించి యేకాంతస్థలమునకుఁ గొంపోయి యిట్లంటిని:—"నీవవశ్యమాపత్రములను గూర్చి యెఱిఁగియుందువు."

"లేదు మహాశయ! నేను ప్రభువైన యేసుపై నాననిడి చెప్పుచున్నాను. ఆవిషయము నాకేమియుఁ దెలియదు."

"నీగతి విధులలక్షించుట లేదని నీవు తలంచుచున్నావు. ఏరాత్రియందు నీవు మద్యవిక్రయశాలయందుఁ గూర్చుండి రిచర్డు మనుష్యునితో మేరియాను బట్టుకొన నాలోచించుచుంటివో యాదినమునుండియు నిన్ను శత్రుపక్షమువానిగ భావించుచున్నాను. ఇంతియకాదు. నీవొకనిని స్త్రీవేషమున నీగృహమునఁ బ్రవేశపెట్టుటయు నతఁడు క్లివుపాట్రా గదిఁ బ్రవేశించుటయు నటుపిమ్మట నీవు మఱియొకనితో గవాక్షము క్రిందివైపున కేగుటయుఁ జూచియుంటిని. అయినను నా

ముందు సాహసమున నీవా పత్రముల జాడ నెఱుఁగనట్లు నటించుచున్నావు."

నామాటలవిని యాతఁడు భయపడినట్లు గ్రహించితిని. ఎన్నియో సారులు నాకుఁ బ్రత్యుత్తరముల నొసఁగిన యితఁ డీసారి నిరుత్తరుఁ డయ్యెను. ఔషధము పనిచేసినదని తలంచితిని. ఇప్పుడునేను గూఢ స్వరమున నిట్లంటిని:—"నీవు నాప్రశ్నలకుఁ బ్రత్యుత్తరమిచ్చినను నీయకున్నను, నీపాపమునకుఁ బ్రాయశ్చిత్త మనుభవింపక తీరదు. నీ కురితప్పదు; లేకున్న ద్వీపాంతరమైనను లభించి తీరును. అయినను నినురక్షింప నొక యుపాయమున్నది. నీకుఁ దెలిసిన శత్రుపక్షరహస్యములను వచించినచోఁ దప్పక నినురక్షింతును. బహుమానము యథేష్టముగఁ బొందఁగలవు. దానివలన నీవు శాశ్వతముగఁ గూర్చుండి యనుభవింపఁగలవు."

ఈసమయమున గదిలోనిదీప మాకస్మికముగ నారిపోయెను. ఆవ్యక్తి భయమున నాపాదములఁబడి కంపితదేహుఁడై రుద్ధస్వరమున నిట్లనెను:—"మహాశయ! క్షమింపుఁడు. గదిమూల నేదియో నిలిచియున్నది. అవశ్యమదియొక భూతము కావచ్చును.

ఇతఁడు భూతములనిన భయపడువాఁడని నేనిపుడు తెలిసికొంటిని. ఇతనినుండి రహస్యములఁ గ్రహించుట కిది మంచియదనని భావించి యాభూతములను లక్ష్య మొనర్చి యిట్లంటిని:—"మృతమార్లీ యొక్క యాత్మా! వెడలిపొమ్ము. ఈవ్యక్తిసర్వముఁ దెలుపును."

ఇటుపిమ్మట నేనతనిని సంబోధించి యిట్లంటిని:—"చూడుము. నేను భారతీయుల యందొక గొప్పమాంత్రికుఁడను. భూతపిశాచముల సిద్ధము సేయుశక్తి నాకుఁగలదు. అవి సర్వముఁ గాంచి నాకుఁ దెలుపుచుండును. నీవిషయములనన్నిటి నీమృతమార్లీ యొక్క యాత్మయే నాకుఁ దెలిపియున్నది. ఆపత్రముల నీవే కొనివచ్చితివని యీయాత్మ

వలన నే నెఱిఁగితిని. ఆపత్రములను నాకుఁ దిరుగ నొసంగి సర్వముఁ దెలుపనిచో నిన్నాభూతముబట్టి తుదకు నీప్రాణమును గూడ హరింపఁ గలదు."

నాయీమాటలను విని యతఁడు కంపించుచు నాపాదములఁ బట్టుకొనెను. నాకేమియుఁ బ్రత్యుత్తర మీయలేదు. తిరుగనేనాకల్పిత భూతమును లక్ష్యమొనర్చి యిట్లంటిని:—"మృతమార్లీ యొక్క యాత్మా!"

వెంటనే యెవరోయాగదిమూలనుండి ప్రత్యుత్తర మిచ్చిరి. "ఊఁ!". ప్రత్యుత్తరము విని చకితుఁడనైతిని. ఈయుత్తర మెవరొసఁగిరి? (భూతముమాత్రము కాదు) ఇపుడా భూతమును వెదకుటకు సమయము కాదు. ఏలయన వెంటనే యాభృత్యుఁడు కంపితదేహుఁడై యిట్లు ప్రత్యుత్తర మిచ్చెను. "మహాశయ! నేనుధర్మసాక్షిగ సర్వము స్పష్టముగఁ దెలిపెదను. మీరు భూతమునింక వెడలిపొమ్మని చెప్పుఁడు.

నేనిట్లంటిని:—"మృతమార్లీ యొక్క యాత్మా! వెడలిపొమ్ము"

ఆత్మయిట్లుపలికెను:—"ఊఁ!"

మొదటిసారి భూతప్రత్యుత్తరమును విని నేను భ్రమపడితిని; కాని యీసారిప్రత్యుత్తరమునువిని మిక్కిలివిస్మితుఁడనైతిని. "ఇతఁడెవఁడు?"

౧౩

మేరియా లూయిసా విముక్తి

ఎట్లయినయేమి; ఆసేవకుఁడిట్లనెను:—"మహాశయ! మీరునను రక్షించెదనని వాగ్దానమొసంగిన నాకుఁదెలిసిన దానినెల్ల స్పష్టముగ వివరింతును."

"నీవునిర్భయుఁడవై సర్వముఁ దెలుపుము. నిన్ను దొరతనమువారి సాక్షిగఁ దీసికొనునట్లు చేసి రాజాజ్ఞవలన నీకేమియు బాధగలుగకుండఁగాపాడెదను."

"నేను లార్డు పేంబ్రోకు పరివారమునఁ బురాతనమునుండి యున్న విశ్వాససేవకుఁడను. లార్డునకు నాయందుఁ జాలవిశ్వాసము. విశ్వసించియే లేడీక్లిఫుహాట్రాకుఁ బ్రధానసేవకునిగ నియమించెను. నావేతనమును ద్విగుణ మొనర్చెను. నేనులార్డునకత్యంత విశ్వాసపాత్రుఁడ నగుటవలన జార్జిరిచర్డు పక్షమువారి దృష్టినాపైఁ బ్రసరించినది. వారిపక్షమునకు ననుద్రిప్పుకొనినచోఁ జాలప్రయోజన ముండునని తలంచిరి. ఇందువలన వారు నన్ను దమలోఁ గలుపుకొనుట కెన్నియో కౌశలముల నొనర్చిరి; కాని నేనేవిధమునను వారికిలొంగలేదు. ఇటుపిమ్మట ధనాశను గల్పించిరి; నావలన వారికేమాత్రము లాభము గలిగినను జీవితకాలమంతయు నాపరివారమునకుఁ బోషణవ్యయమును భరించెదమనిరి. ఇందునను గూడ నేను సమ్మతింపలేదు. తరువాత ధనద్వారమున నాభార్యను,నాభార్యద్వారమున నన్నును వశపఱచుకొనిరి;చాలధనమిదివఱకిచ్చియున్నారు. ఏలనామనస్సు వారి పక్షమునకుఁ దిరిగిపోయినదో చెప్పఁజాలను. అప్పటినుండియు లోలోన పేంబ్రోకును హత్యగావింపవలెనను ప్రయత్నమున నిమగ్నుఁడ నై యుంటిని."

ఇట్లని యతఁడూరకుండెను. అతడట్లూరకుండుటనుగాంచి నేనిట్లంటిని— "నీవు నిర్విఘ్నముగ సర్వముఁ దెలుపుము. భయపడవలసిన పనిలేదు. పాపమొనర్చి స్వీకారమొనర్చుటకంటెఁ బ్రాయశ్చిత్తమింకేమున్నది? నీవునీయన్నదాతకు విరుద్ధముగ నిలిచి యాయన నిష్ప్రాణుఁడని యెఱింగియుఁ జంపఁ బ్రయత్నించితివి. ఈస్వీకారోక్తితోఁగూడ హృదయానుతాపమును బొందితివేని నిస్సందేహముగ నీవైహికపారలౌకిక దండనములనుండి విముక్తుఁడవయ్యెదవు. నీవెఱింగినదంతయు స్పష్టముగ వచింపుము. ఈసత్యవిషయములను నీప్రభుపక్షమున సాక్ష్యమొసంగితివేనిభగవానుఁడునీపాపముల నిచటనే క్షమింపఁగలఁడు"

సరిగ నిదేసమయమున నాగదికొక మూలనుండి యెవరోయిట్లనిరి "జాన్ సర్వము స్పష్టముగ వచించి యనుతాపము బొందుము. నీపాపమున కది ప్రాయశ్చిత్తముకాఁగలదు."

స్వరము పరిచితమయినదిగఁదోఁచినది. ఆలోచించితిని—ఇదిమరణించియైన భూతముకాదు. జీవించియున్న భూతము.

జాన్ తిరుగనిట్లుచెప్పఁదొడఁగెను—"ప్రథమమున లార్డుహిందూ దేశమునకేగుటకుఁ బూర్వము రిచర్డాయనను జంపుటకొక ఫ్రాంసు దేశీయుని నియమించెను. రాత్రిద్వారమును దెరచి నేనతనికి గృహమున బ్రవేశమిచ్చితిని. ఇటుపిమ్మట విషమిచ్చి లార్డుదంపతులఁజంపవలయునని నిశ్చయించుకొంటిమి. నేను తేనీటి పాత్రమున విషముఁగలిపిలార్డునకిచ్చితిని. ఆకస్మికముగ నాయొక్కహస్తముకంపించి పాత్రజారిభూమిపైఁబడెను. ప్రక్కనున్న మార్జాలమా తేనీటిని ద్రావి యొకయరగంటయైన గడువకమున్నే యిహలోకమును వదలిపోయెను. డాక్టరులా తేనీటిని బరీక్షించిరి. అందువిషచూర్ణము బయల్పడినది. ఈయభియోగము కొందఱి నంటవాండ్రపైఁగావింపఁబడినది. వారందఱు రక్షకభటులవశమొనర్పఁబడిరి. నేనుమాత్రము తప్పించుకొంటిని. ఇటుపిమ్మట లార్డు దంపతులు హిందూదేశమునకు వెళ్ళిరి."

"త్వరితముగఁ దెలుపుము. పత్రములవిషయ మెంతవఱకెఱుఁగుదువు?"

"నేటికి రెండుదినములనుండి యొకఁడతివృద్ధ వేషముధరించిక్లిఫుహాట్రాకడ నున్నాఁడు. పేంబ్రోకుతోఁ దనకత్యంత మైత్రికలదని చెప్పియుండుటచే నామె విశ్వసించి తనప్రక్కగదియం దాతనిని రహస్యముగ నుండుట కేర్పాటుజేయించెను. తన్నట్లు రహస్యముగ నుంచఁ

గోరుచు నతఁడనేక యసత్యములఁ దెలిపియున్నాఁడు. ఆవ్యక్తి రిచర్డు యొక్క పోయినపత్రములను సంగ్రహించుటకు వచ్చియుండెను. క్లివుపోట్రాను హత్యగావించువారికి విశేషధనమును బహుమానమిచ్చెదనని రిచర్డు తెలిపియున్నాఁడు. క్లివుపోట్రా నిద్రించిన యనంతరమామె ధనపుపెట్టెనుండి యతఁ డాపత్రములను దీసెను. అంతట క్లివుపోట్రాను జంపవలయునని యామెపైఁ గత్తివిసరెను; కాని తాము శీఘ్రముగ నటఁ బ్రవేశించియుండుటచేఁ బూర్ణముగఁ దనమనోరథమీడేర్చుకొనఁజాలక యతఁడు పారిపోయెను. తొందరయం దాపత్రములుజారి క్లివుపోట్రాపక్కపయిఁ బడినవి. క్రిందకివచ్చి ననుబత్రములఁ దేఁగోరెను. నేనాపత్రములఁ దీసికొనిపోవలయునను తలంపునవచ్చి యవిశ్వాసము గలుగకుండఁ బక్కతోపాటుచుట్టి తీసికొనిపోతిని. పత్రిముల నేనతని కొసంగితిని. అతఁడాపత్రములఁ గైకొని పారిపోయెను; కాని నేనాతనిఁబట్టి యిచ్చెదను. నేటి రాత్రి తనయింటియందుండుమని చెప్పియుండెను. నన్నచటి కతఁడు నేఁడు రాఁగోరియున్నాఁడు."

పత్రములు హస్తాంతరము లయ్యెనని విని నేను మిక్కిలి చింతితుఁడనైతిని. అయినను జాన్ నేఁడే యావ్యక్తినిపట్టి బంధించుట కవకాశము గలదని యనుచుండుటచే నిరాశాహృదయమునఁ గొలఁది యాశాప్రకాశము గలుగసాగినది. నేనతనితో నంటిని——"నాతోఁగూడ నీవచటికి వచ్చుట కభ్యంతరమేమి?"

"ఇపుడే పోయినచో నొకవేళ యతఁ డుండకపోవచ్చును. ఏలయన——మేము పరస్పరముఁ గలిసెడి సమయము రాత్రి రెండుగంటల యనంతరము."

"అయినచో నిపుడు రాఁజాలవా?"

"వచ్చెదను. మీతో నిపుడు వచ్చెదను; కాని ప్రయోజనమేమో."

"సత్యమును వచించుచుంటివా? లేక నీవింకను వంచించుచునే

యుంటివా!"

"ఈశ్వరసాక్షిగ మిమ్ము నేను వంచించుటలేదు. వంచించి నేనేమి చేయుదును? మీకడ రహస్య మేమియుండును? సత్యము వచించిన నేమి చెఱుగు సంభవమగును? ఈపాపకృత్యమునకు సత్యముగ నాహృదయ మనుతాపమును జెందుచున్నది."

"మంచిది. నీవు నాకడఁ గపటముగఁ బ్రవర్తించినంతవఱకు నా మంత్రసిద్ధభూతములు నిన్నేమియుఁ గష్టపెట్టవు. ఇపుడు నాప్రశ్నలకు సరియైన ప్రత్యుత్తరముల నిమ్ము. మేరియాలూయిసా యెచటనున్నది తెలుపుము?"

"ఏవ్యక్తి క్లివుపోట్రాను హత్యయొనర్ప వచ్చెనో యతని గృహమున నున్నది."

"ఆమెనేల నిర్బంధించిరి?"

"పేంబ్రోకుపక్షమున నామె ప్రధాన సాక్షిణి."

"మంచిది. మేరియా పేంబ్రోకుల సంబంధమెట్టిది?"

"మేరియాను పేంబ్రోకు ప్రేమపూరిత స్నేహభావమునఁ జూచుచుండునని మాత్రము నాకుఁ దెలియును."

"మేరియా వివాహితయా? యవివాహితయా?"

"ఆమె వివాహిత. ఒకపుత్రుఁడును, గలఁడామెకు."

"మేరియాపతి యెవరు?"

"నాకుఁ దెలియదు."

"ఆమె భరణపోషణము లెట్లుజరుగుచున్నవి?"

"పేంబ్రోకువలన నామె కర్థసహాయమున్నట్లు వింటిని."

"హేమిల్టను మృతినిగూర్చి నీవేమెఱుఁగుదువు?"

"హార్బరునగరమునకు లార్డు వెళ్ళినపుడు నేనును నాయనతోఁ బోయియుంటిని. హేమిల్టనుగూడ నాయనతో నటకువచ్చియుండెను. ఒక

దినము మేరియానుగూర్చి వారిరువురకు వివాదముగలిగినది. మేరియా యపుడట నుపస్థిత. నాటిసాయంతనము వారు ముప్వురటనుండి వెలుపలికివెళ్ళిరి. రాత్రి పదిగంటలకుఁ బ్రత్యేకము పేంబ్రోకుమాత్రము తిరిగి వచ్చెను. నాటినుండి హేమిల్టనునుగూర్చి నాకేమియుఁ దెలియదు. ఇన్నిదినముల యనంతరము మేరియాను నిన్నగాంచితిని."

నేనిట్లంటిని:—"పేంబ్రోకు తిరిగి యింటికి వచ్చినపుడు క్రుద్ధుఁడై యుండెనా లేక శాంతుఁడైయుండెనా?"

"మిక్కిలి యన్యమనస్కుఁడై యాయన తిరుగ నింటికివచ్చెను. ఆయన నాతో నిట్లనెను:—"హేమిల్టను సమాచారమేమియుఁ దెలియలేదు. ఎచటికిఁబోవునో కూడ తెలియరాలేదు." ఆరాత్రియే మేము లండనునగరమునకుఁ బ్రయాణమైతిమి."

"ఇటుపిమ్మట మేరియా సమాచారమేమయిన దెలిసినదా?"

"తరువాత చాలదినములవరకు మేరియా సమాచారము నాకేమియు లభించలేదు. పేంబ్రోకు హిందూదేశమున కేగుటకుఁ గొలది దినములకుఁ బూర్వమామె పేంబ్రోకువలన మాసికభృతిని బడయుచున్నదని తెలిసికొంటిని."

"నీవు సర్వము సత్యము వచించుచుంటివా?"

"అవును. నేనిపుడు చెప్పినది సత్యము. ఇందేమియు నసత్యము లేదు. నేను మిక్కిలి చెడ్డకార్య మొనర్చితినని యిపుడు బాగుగఁ దెలిసికొంటిని. పరమధార్మికుఁడగు నాస్వామికి విరుద్ధముగ శత్రుపక్షమునఁ జేరి మహాపాపమునర్చుటయెంతయన్యాయము, ధర్మవిరుద్ధమునగు కార్యమో నే నిపుడెఱిఁగితిని. మంత్రబలమున నంతయుఁ దెలిసికొనశక్తిగల మీకడ నే నెట్లసత్యము వచింతును? ఇపుడు పాపప్రాయశ్చిత్త మొనర్చుకొన సిద్ధముగ నున్నాను."

"న్యాయస్థానమునందు నీకుఁ దెలిసినదంతయుస్పష్టపఱచిఁ మాకు

దోడ్పడుటకంటె నీ పాపమునకు వేఱుప్రాయశ్చిత్తములేదు."

"నేనట్లు చేయ సిద్ధముగ నున్నాను; కాని మీరు మాత్రము మీమంత్రసిద్ధభూతములవలన నాపరివారమున కెట్టి యుపద్రవమును వాటిల్లకుండఁ గాపాడవలసియున్నది."

"ఆవిషయమున నీవు నిశ్చింతుఁడవు కమ్ము. అట్లెన్నఁ డొనర్పను."

ఈసమయమున గదియందుఁ బదముల యలుకుడు వినవచ్చినది. ఒకఁడుగదినుండివెలుపలికిఁ బోయెను. అంధకారమున నతనిని గుర్తింప వీలుకలుగలేదు. జానుకూడ నతనిని గాంచెను. అంత మే మిరువుర మాగదివిడిచి వెలుపలికి వచ్చితిమి. వెలుపల జానిట్లనెను:—"నేను బాల్యమునుండియు భూతములకు భయపడుచుందును. ఈభయనివారణమున కనేక ప్రయత్నములఁ గావించియు విఫలుఁడనైతిని. హిందూదేశమున నెన్ని భూతములు కలవో యందటు మాంత్రికులు కలరని వినియుంటిని. వారు భూతములను వశమొనర్చుకొనుటలో మిక్కిలి చతురులు."

"నేను వారి యందొకఁడను. నీ వపరాధుల జాడలను, వారి యూహలను నాకుఁ దెలిపినయెడల భవిష్యత్తున నిన్నెన్నఁడు నేభూతమేమియుఁ జేయకుండ నొక మంత్రోపదేశము సేయుదును."

"మీరా విషయమున నిస్సంశయులరై యుండుఁడు."

ఇటుపిమ్మట జాను నొక పత్తేదారుని వశమొనర్చి క్లైవుపోట్రాను జూడఁ బయికేగితిని. మెట్లపై ఎలెను నన్ను గలిసెను. ఆయన యిట్లనెను:—"చూచుచున్నాను—భూతముల సిద్ధ'మొనర్చుటలో మీరు దక్షులే!"

"అవును. భూతద్వారమున నపుడపుడు చాలకార్యము లగుచుండును. భూతపాత్రమును ధరించి యభినయించినది మీరా?"

"మీరెట్లూహించితిరి?"

„ఇది మీ కార్యమే యని తలంచుచున్నాను.”

„నేను మిమ్ము వెదకుచు నటకు వచ్చునప్పటికి మీ రతనికి భూతభయకల్పనము సేయుచున్నారు. సందర్భానుసారము నేనే భూతపాత్రము వహింపవలసి వచ్చినది. ఈవిధముగ మీ కేమయినఁ బ్రయోజనము గలిగెనా?”

„కలిగినది; ఇందులకు మీకు వందలకొలది ధన్యవాదములు.”

ఇటుపిమ్మట మే మిరువురము క్లివు పొట్రాను జూడ నేగితిమి. డాక్టరు చార్లెసు నిరీక్షణమున నామె కొలఁదిగ నారోగ్యమును బొందెను. చార్లెసు ని ట్లడిగితిని :—

„పేంబ్రోకు జాబును క్లివు పొట్రా కిపు డీయవచ్చునా?”

ఆయన యి ట్లనెను:—„క్లివు పొట్రా యారోగ్య మింకను మంచిస్థితికి రాలేదు. ఆమెకు స్మృతికలిగి కొలఁదికాలమైనది. ఈసమయమునఁగూడ నాడి యతిక్షీణముగను హృదయ మతిదుర్బలముగ నున్నది. ఆలేఖయం దుత్తేజనముఁ గలిగించు విషయ మేమియు లేకున్నచో రేపటియుదయ మామె కీయవచ్చును.”

„అట్టిపత్రముఁ బఠింప నా కేమియు నధికారము లేదు.”

„అవస్థావిశేషమున డాక్టరుల కది క్షమత యగును.”

„అయినప్పటికిఁ బత్రప్రేరకుని యాజ్ఞ వినా లేదు.”

„మంచిది. పేంబ్రోకు అనుమతిఁ గైకొనుఁడు. ఏలయన సాధారణ మనఃకష్టమున నొకప్పుడు ప్రాణమును బోవును. ఇందువలనఁ బత్రిముఁ జదువక క్లివు పొట్రా కీయఁ జాలను. పేంబ్రోకు క్లివు పొట్రాలమధ్య నేమనోమాలిన్య మిపు డున్నదో దానిని బట్టి పత్రమునం దుత్తేజనావిషయము లుండుట యసంభవము కాదు.”

చేయునది యేమియు లేక నిరుత్తరుఁడనై యెలెనుతోఁ గూడఁ గ్రిందికి వచ్చితిని. మే మిరువుర మాహారాదికములఁ గావించి జానును

వెంటఁ బెట్టుకొని ప్రక్కనున్న పోలీసుస్టేషనునకు వెళ్ళితిమి. అట నుండి యవసరానుసారము కొందఱు సార్జంటులను, ఒక యినస్పెక్టరును దీసికొని జానుతోఁగూడ హత్యాకారుని బట్టుకొన బయలుదేరితిమి. ఆసమయమున సుమా రొకగంట యై యుండును.

ఇనస్పెక్టరుమేరియట్టు లండనునగరమున నొక విఖ్యాతుఁడైన పత్తేదారుఁడు. మావెంట బలవంతులగు సార్జంటు లెనమండ్రు గలరు. మార్గమున మఱినలువుర వెంట నిడుకొంటిమి.

జాను చెప్పినదానినిబట్టి హంతకుని నామము హుయిలరు. అతఁడు రిచర్డున కత్యంతవిశ్వాసపాత్ర సేవకుఁడు. హుయిలరు గృహము చేరుటకు మాకు సుమారరగంటకాలము పట్టెను. గృహము రెండంతస్థులు గలిగి వెలుతురులేని యొక సందున నున్నది. గృహపార్శ్వమున కేతెంచి యా యంధకారమున దాగితిమి. జాక్ గృహమునఁ బ్రవేశించుసమయమున నే నతనిచెవియం దిట్లంటిని:—“పాపప్రాయశ్చిత్తమునకై వచ్చితివి. వంచించితివేని ప్రాణమును గోల్పోదువు. ఈవిషయమును స్మరింపుము.”

నా యీమాటలు విని జాక్ ఆకాశమువైపున కంగుళి నిర్దేశించుచు మెల్లమెల్లన గృహమునఁ బ్రవేశించెను. తలుపు బిగింపఁబడి యుండలేదు. ఈసమయమున పార్శ్వస్థ ప్రార్థనాలయమున „టక్ టక్” అని గంటలు రెండు మ్రోగినవి.

సుమా రిరువదియైదు నిముసముల యనంతరము జాక్ ద్వారసమీపమునకు వచ్చి యీలవైచెను. మే మందఱము వేగమున లోనఁ బ్రవేశించితిమి. ఇరువుర సార్జంటులను ప్రధానద్వారముకడ పహారా నిచ్చుచుండఁగోరి పయి కేగఁదొడఁగితిమి. పయిన నెవరో మాటలాడుచున్నట్లు వినిపించినది. ఈసమయమున నొకఁడు పయినుండి క్రిందికి వచ్చెను. జాను నాచెవి నిట్లు చెప్పెను:—„సావధానము.

మన మిపుడు బయల్పడిన నంతయు వ్యర్థమగును.”

“నెమ్మది. నేను దీనికుపాయ మూరయుదును.”

అనంతరము నేనందఱిని మెట్లకొకప్రక్క నంధకారమున రహస్యముగ నిలిపితిని. క్షణమున ఎలెనుమేరీయట్టు లిరువురుఁ దమరుమాళ్ళ జించి త్రాడుఁజేసిరి. ఇంతనాతఁడు నాసముఖమునకు వచ్చెను. ఆలశ్యమెంతమాత్రమును గాకుండ నాత్రాడు నాతనిమెడకురి వేసితిని. ఇట్లొనర్చుటలో నే నతిచాకచక్యముగఁ బ్రవర్తించితినని వేరుగఁ జెప్పనక్కఱలేదు. వెంటనే యతఁడు మెట్లపైఁ బడెను. అతనిఁ బట్టుకొని క్రిందికి మోచికొని పోతిమి. జేబుననున్న క్రొవ్వువత్తిని దీసి వెలిగించిచూడ నతఁడు స్మృతి రహితుఁడై యుండెను.

జా నతనిని చూచినతోడనే గుర్తించి యిట్లనెను:—“మేరియాలూయిసా బంధింపఁ బడియున్న గదితాళపుచెవి యీతని జేబునం దున్నది. తీసికొనుఁడు.”

జానుకథనాను సారమాతని జేబునుండి బీగమును దీసితిని. అందు రిచర్డుచే హాయిలరుకు వ్రాయఁబడిన హత్యాసంబంధ పత్రమొకటి కూడఁగలదు. ఈనూతన ప్రమాణపత్రము హస్తగతమైన తోడనే నేనెంతటి యానందమును జెందితినో చెప్పఁజాల. ఈపత్రమున జార్జి రిచర్డుసంతకము స్పష్టముగ నున్నది.

ఇటుపిమ్మట నతనిహస్తములకు సంకెలలఁ దగిలించి వెలుపల పహా రానిచ్చుచున్న సార్జంటుల వశమొనర్చితిని. స్మృతికలిగిన యనంతర మితఁడెట్టి గంద్రగోళ మొనర్పకుండఁ జూచుచుండఁ గోరితిని.

తిరుగ లోనఁ బ్రవేశించితిని. నిశ్శబ్దముగఁ బయి కేగసాగితిమి. జాన్ ప్రథమమున హాయిలరుండు గదిఁబ్రవేశించెను. మేము వెలుపల నిలిచియుంటిమి. జానును గాంచినతోడనే హాయిలరిట్లనెను:—“ఏమి జాన్? తిరుగ నేటికి వచ్చితివి?”

“మీతో నొకమాటఁ జెప్పమరచితిని. శత్రువుల పత్తేదారులు నలువైపులఁ దిరుగుచున్నారు. ఆపత్రముల సురక్షితస్థానమున నుంచితివా?”

“ఊఁ! నీవావిషయమున నిశ్చింతనుండుము. వానిని నాయినుపపెట్టెయందుంచితిని. బీగము నాకడనున్నది. ఇఁక నెవరికి శక్తిగలదాపత్రముల సంగ్రహింప? కాని నేటిపక్షి చేయి జాఱిపోవుటఁ జిత్తమతిఖిన్నమైనది.”

గదియందింకొక యాంగ్లేయుడునుండెను. అతని సమ్ముఖమున టేబిలుపై నొక పిస్తోలుఁగత్తియుఁగలదు. మేము వెలుపల నిలిచియుంటిమి గదిఁబ్రవేశింపనిదియదనని భావించితిమి. వెంటనే నేనును మేరియట్టును ఎలెనును, ఆగదియందుఁ బ్రవేశించితిమి. హాయిలరు సమ్ముఖమున కేగి నేనతని శిరమును బిస్తోలునకు గురియొనర్చి యిట్లంటిని—“మహారాజాజ్ఞ ననుసరించి నిన్ను నిర్బంధించితిని.”

నా వెనుక సార్జంట్లు నిలిచియుండిరి. వారు వెంటనే హాయిలరును బంధించిరి. హాయిలరుతోనున్న వానికిని చేతులకు సంకెలలఁదగిలించిరి. అతఁడాతంకపరుప యత్నించెను. ఇరువురు సార్జంటులతనిని గట్టిగఁ బట్టుకొనిరి. హాయిలరు రోషకషాయితలోచనముల జానునుజూచుచు నిట్లనెను—“వంచకుఁడ! నీవిందులకుఁ దగిన ఫలమును శీఘ్రము యనుభవించెదవు.”

మేరియట్టిట్లనెను—“అతఁడింకేమి ఫలమును బొందును? పాపమునకుఁ బ్రాయశ్చిత్తము నీకే కావలసియున్నది.”

హాయిలరును బంధించి మేమతని జేబునుండి బీగమును దీసితిమి. గదియందొకమూల పూర్వోక్తమయిన యినుపపెట్టెకలదు. దానిని దెరచి పత్రములఁ దీసితిమి. అవిగాక యితరపత్రములం దేమియు లేవు. పిమ్మట గృహమంతయు వెదకితిమి. ఆవశ్యకవస్తువులేమియు లభింపలేదు.

హాయిలరును, అతనితోనున్నవానిని దీసికొని మేముక్రిందికివచ్చితిమి. ఆముఖ్వురు దోషులను సార్జంటుల వశముచేసి యొకనిని మూఁడు బండ్లను దేఁ బంపితిమి. తరువాత జానును వెంటఁ గొనిపోయి మేరియట్టు మేరియాలూయీసాను విడిపించుకొని వచ్చెను. బండ్లింతఁ జేరినవి. ఎలెనుతో నాలోచించి యాముఖ్వురు దోషులను రెండు బండ్లపైనెక్కించి మేరియట్టు సార్జంట్లతోఁ గూడ పోలీసుస్టేషనున కంపితిమి. నేనును ఎలెనునుగలిసి మేరియా లూయీసాను వెంటఁబెట్టుకొని యా రాత్రియే కారాగారముననున్న పేంబ్రోకును గలియనేగితిమి.

౪

రోజ్ బేలా వృత్తాంతము.

రాత్రి మూఁడుగంటల ముప్పది నిముసములకు మేము కారాగారద్వారమునఁ బ్రవేశించితిమి. ప్రప్రథమమునఁ గారాగారాధ్యక్షుని గలిసితిని. అతనితో నిట్లంటిని:—"లార్డు ఎలెనుతోఁగూడ మఱియిరువురము లార్డు పేంబ్రోకు నిపుడు కలియఁదలంచుచుంటిమి. రేపే యాయనపై రాఁబడిన యభియోగము [illegible] జరుగును. నేఁడా సమయమునఁ గొన్నివిషయములు మాటాడవలసియున్నది."

కారాగారాధ్యక్షుఁడు నామాటలు వినినతోడనే వెలుపలికివచ్చి లార్డు ఎలెనున కభివాదన మొనర్చియాదరమున మమ్ములోనికిఁ గొనిపోయెను.

ప్రథమమునఁ గారాగారాధ్యక్షుఁ డేగి పేంబ్రోకునకు మానసమాచారముఁ దెలిపెను. పేంబ్రోకింతవఱకు శయనించలేదనియుఁ గూర్చుండి జాబులు వ్రాసికొనుచుండెననియు నాయనవలన వింటిమి. లార్డు ఎలెను

లోనికేగెను. మేరియాతో నేను వెలుపల నుంటిని. ఎలెను కొంతసేపటికి వచ్చి మములోనికిఁ గొనిపోయెను.

మేరియా పేంబ్రోకును గాంచినతోడనే యాయన పాదములఁ బట్టుకొని రోధించుచు నిట్లనెను:—"నా ప్రియమైన పేంబ్రోకు ప్రభువా! నీవీ సామాన్యమయిన యకించన ప్రాణికొఱకు నీయమూల్యప్రాణమేల నీయఁగోరుచున్నావు! మానమర్యాదలఁ గైకొని నేనేమి సేయుదు? నీప్రాణమున కంటె నవి నాకధిక ప్రియములా! ఇపుడు నేను కాతరమున నిన్ననురోధించుచున్నాను—న్యాయస్థానమున సర్వమును బహిర్గత మొనర్చి యీ ఘోర కళంకమునుండి నీ వుద్ధరింపఁబడుము."

పేంబ్రోకు ఇట్లనెను:—"మేరియా! లేమ్మా. శాంతవు కమ్మా. నిరాశ్రయమైన యొక యభాగినిపైఁ గళంకము మోపి కాపురుషునివలె నీతుచ్ఛజీవనము నెన్నఁడు సంరక్షించుకొనఁజాలను. నేను స్నేహచక్షువులతో నీయపరాధ మత్యంత స్వల్పముగఁ గాంచుచున్నను జగత్సముఖమున నది ఘృణనీయము కాక మానదు. వెంటనే పాపచారిణివని నినుపరిహసించెదరు. నే నీప్రాణమున నట్టి వాక్యముల వినఁగలనా? జార్జిహేమిల్టనును సర్వసాధారణముగ నెవ్వఁడు దోషియనఁజాలరు; అనెదరు నిన్నును నన్నును; అర్థసహాయ మొనర్చుచున్నాను; అతిశైశవమునుండియు లాలనపాలనము లొనర్చితిని; నేటివఱకు నిన్ను స్నేహ దృష్టిఁ గాంచుచుంటిని; హేమిల్టను హత్యాకారుఁడనని లోకులునను స్థిరపరచుచుండుట నిపుడు జూచుచున్నాను! అందఱి విశ్వాసము నిదియ. ప్రకృతమందఱి సానుభూతియు రిచర్డుపై నున్నది. న్యాయదాతయు, దయాళువునైన విధాతరాజ్యమున నిట్టి వైషమ్యము, ఇట్టి నిరర్థక నిర్యాతనమేలయుండవలెను? సాధారణులేమయిననను కొననిమ్ము; నేను నాదోషమును దొలఁగించుకొనుట

కెట్టి యత్నమును సలుపఁగూడదని స్థిరపఱచుకొంటిని. న్యాయస్థాన మున నాకు నిరర్థకదండనము విధింపఁబడినను శిరమువంచి దోషమును స్వీకారమొనర్చెదను. ఇవియన్నియు సహించెదను; కాని నీవంటి యబలయగు స్త్రీమానమర్యాదల నెన్నఁడు నష్టపరుపఁజాలను. ఎపుడు నీవు సముఖమునకు రాఁగలవో యపుడు జరిగినదంతయు స్పష్టముగ లార్డువలెక్, కృష్ణజీరఘుపంతులకుఁ జెప్పనిశ్చయించుకొంటిని. మహాను భావులగు నీయిరువురుమిత్రులు నను నరహత్యాపాతకుఁడని తలంప కుండుటయే నాకోరిక."

"ఎలెన్! స్త్రీల మర్యాద యెట్టి సూక్ష్మ తంతుబద్ధమైయుం డునో నీవెఱుఁగక పోవచ్చును. కొలఁదిగ లాగినను గూడ నసి తెగక మానదు. ఏవిషయ ద్వారమున మేరియా మర్యాద నక్షుణ్ణ మొనర్ప బ్రయాసపడెదమో దాని ద్వారమున నొకస్త్రీయొక్క సాంసారికాశా సర్వస్వము, సుఖశాంతులు, శాశ్వతముగ నష్టము కాఁగలవు."

పేంబ్రోకుయొక్క దృఢప్రతిజ్ఞను గాంచి నేనిట్లంటిని:—"మం చిది. మీరు కోరనంతవఱకు మేము దాని నెన్నఁడుఁ బ్రకాశము చేయము. ఈసమయమున స్థితిగతుల నన్నిటిని మాకుఁ దెలుపుఁడు. సత్యఘటన మెఱుంగుటవలనఁ గార్యసిద్ధికి మాకొకింత తోడ్పాటు లభించును. ఏవిధముగనైనఁ గానిండు; నేనిపుడు జార్జిహేమిల్టను జీవించి యున్నట్లు స్థిరపరుప సిద్ధముగనున్నాను. అట్టి పత్రమొకటి సంగ్ర హించియుంటిని. ఏయల్బర్టును నీవీయనిష్టకుఁ గారకుఁడని తలంచు చుంటివో యతఁడు వాస్తవముగ నీకత్యంత శుభార్థియగు మిత్రుఁడని తెలిపినందువలన నిపుడు ప్రయోజనములేదు. ఆయన బహుళయత్న మున శత్రువులయాంతరిక రహస్యముల ననేకముల నెఱిఁగితిని. ఆయన నీరక్షణమునకై శత్రువులఁ జేరియుండెను. శత్రువుల గుట్టు మట్టులను బ్రత్యహము నాకుఁ దెలుపుచున్నాఁడు. ఆయన సాహాయ్యముననే

నాపత్రమును బడసితిని. ఏదయిన నన్యోపాయ మవలంబన మొనర్పఁ గలిగితిమేని మీరు కోరినట్లీవిషయము ప్రకాశము కాకుండుట సంభవ మగును."

మేరియా యాసమయమున విహ్వలతనిట్లనెను:—"పేంబ్రోక్! నాపై మీకేకొంచెమేని స్నేహముండెనేని దానినిస్మరించి సర్వమువీరికి స్పష్టపఱపుము."

ఇటుపిమ్మట మేము కుర్చీలపైఁ గూర్చుంటిమి. మేరియా పేంబ్రోకు భుజము నానుకొని నిలిచియుండెను. పేంబ్రోకు, ఉదాసభావ మున మేరియా పూర్వకథను జెప్పఁదొడఁగెను.

"నేటికి ముప్పదివర్షముల నాఁడు నాతండ్రియైనలార్డుహేస్ట్రీ ప్రప్ర థమమున లండను నగరముఁ బ్రవేశించియుండెను. అపుడు నావయ స్సయిదువత్సరములు. తొలుత మేమానగరమునకు వెలుపలఁ బల్లె యందుంటిమి. ఏలయన:—నగరమునందలి యాచారవిచారములు మాతల్లికి రుచించెడివి కావు. ఆమె యొకదినమైనను నగరమునుండ నిష్టపడకుండెడిది. ఏగ్రామమున మేముంటిమో యాగ్రామమునందలి యొక పాదిరీతో మాతండ్రికి స్నేహము గలిగినది. ఆయన నామము విలియము కెనింగ్. ఇరువురకు మైత్రత యధికము కాఁజొచ్చినది. ఆయన గొప్పపండితుఁడనియు, ధార్మికపురుషుఁడనియు నాతండ్రి విని యుండెను; కాని యర్థాభావమున నపుడపుడాయన యధికకష్టములకు బాత్రుఁడగుచుండెను. నాతండ్రి కాయన అనేకవిధములఁ దోడ్పడుచుం డెడివాఁడు. ఇష్టములేకున్నను, అన్యోపాయములేక యాపాదిరి దానిని స్వీకరింపవలసివచ్చుచుండెను. ఇందువలన నాజన్మమాయన నాతండ్రి యెడఁ గృతజ్ఞుఁడయ్యెను. కెనింగున కొకకుమార్తెతప్పమఱియెవ్వరు లేరు. ఆయన స్త్రీమృత్యువాతఁబడుటచేఁ దిరుగవివాహమొనర్చుకొని యుం డలేదు. ఆకన్నె నామము రోజ్‌బేలా. ఆమె కిరువదియవయేటఁ దండ్రి

వివాహప్రయత్న మొనర్చెను; కాని కన్యసమ్మతి నందఁజాలక పోయెను. నాతండ్రియు నామెకనేక విధముల బోధించెను. అందున నామె సమ్మతింపలేదు. ఆమె కడనిఁక నెవ్వ రాప్రస్తావమెత్త సాహసింపరైరి. మృతిసమయమున కెనింగు రోజాను బిలిచి నాతండ్రివశ మొనర్చుచు నామెవివాహితగా నభిలషించినచో సత్పాత్రుఁడయిన వరునకిచ్చి వివాహ మొనర్పఁగోరెను.

"కెనింగు మరణానంతరము రోజ్‌బేలా మాగృహమున నివసింపఁ దొడఁగెను. నాతల్లి యామెను సోదరివలె మిక్కిలి స్నేహభావమున నాదరించుచుండెడిది. అనంతరమయిదువర్షములామె మాయింట నుండెను. అటుపిమ్మట నాతండ్రియొక్క విశేషయత్నమున లార్డుసదర్లెండుపరివారమున నామె యుపదేశికురాలుగనియుక్తయైనది. అపుడు నాతల్లి కాలధర్మమునొందినది. ఆశోకమున తండ్రి మిక్కిలి యుదాసుఁడయ్యెను. మేరీవయసపుడు రెండువత్సరములు.

"ఎట్లయినఁ గానిండు లండనునందలి లార్డువేకన్సుఫీల్డుపరివారముతో మాకత్యంత సంబంధముగలదు. వేకన్సు ఫీల్డుసతి నన్నును మేరీని తనసంతానమువలెఁ జూచుచుండెడిది. పితృదేవుఁడు మమ్ముల నామెగృహమునకంపి గ్రామమునందలి మాగృహమునఁ దానుండెను. అచటనున్నచో మాతల్లినిగూర్చిన విచారము మరపునకు వచ్చునని యాయనతలంచెను.

"ఇచట లార్డు సదర్లెండు మరణించినతోడనే రోజా తిరుగ నిరాశ్రయయయ్యెను. విధి లేక యామె తిరుగ నాతండ్రి యాశ్రయమున కేగియుండవలసివచ్చెను.

"మాయుద్యానమునఁ బితృదేవునితోపాటు రోజ్‌బేలాయుండఁ దొడఁగెను: ఈసమయమున తండ్రి నగరమునకు వచ్చుటయు మానివైచెను. మధ్యమధ్య నేనును నాసోదరియు నటకు వెళ్లి యాయనను

గాంచి వచ్చుచుండెడి వారము. రోజ్‌బేలా మమ్ముల సంతానమువలెఁ జూచుచు మధ్యమధ్య నగరమునకు వచ్చి మాక్షేమ మరయుచుండెడిది.

"ఈవిధముగఁ గొలఁది దినములు గడచినవి. తండ్రి రోజ్‌బేలాతోఁ గలిసి యాతోఁటయందే యుండెను. క్రమముగ నీవిషయము రాజగు తృతీయజార్జి కర్ణములఁ జొచ్చెను. రాజు నాతండ్రి కొక జాబు వ్రాయుచు, అందు రోజ్‌బేలాను వివాహ మొనర్చుకొమ్మని యనురోధించెను.

"జనులలో ననేక విధములయిన వదంతులు వ్యాపించుచుండుటను గాంచి తండ్రి రోజ్‌బేలా నాతోఁటయందు విడిచి స్కాట్లండు నందలి మాజమీందారీలోనికిఁ బోయి వసింపఁదొడంగెను. అమె కడనుండుటను విడిచినను, ఆమె వయినున్న కార్యభారమును మాత్రము తొలఁగింపలేదు; మాతండ్రి దూరమున నున్న కారణమున రోజ్‌బేలాయే మాభారమంతయు వహించుచుండెడిది. మేమును ఆమెను దల్లివలె భావించి యధికభక్తి శ్రద్ధల నర్పించెడివారము.

"ఇట్లు గడచిన కొలఁది వత్సరములు తండ్రి స్కాట్లండునందు రోగపీడితుఁ డయ్యెను. వార్త చేరుటతోడనే రోజ్‌బేలా మమ్ముల వెంట నిడుకొని యచటికి వెళ్ళెను. సుమా రొక వత్సరమువఱకుఁ దండ్రి రోగమువలనఁ బీడింపఁబడుచుండెను. ఆసమయమున రోజ్‌బేలా నిద్రాహారములు విడిచి తండ్రి కుపచారము చేసి యుండెను.

"తండ్రి మరణించుటకుఁ బూర్వ మొక దినమున నను జేరువకుఁ బిలిచి యిట్లనెను:—"పెంబ్రోక్! నాయంతిమ సమయ మాసన్నమయినది. ఇఁక నధికదినము లీ ప్రపంచమున నుండఁజాలను. రేపు సంధ్యాసమయమున లండను నందలి యొటర్నీ మరిసన్ ఇచటికి రాఁగలఁడు. నే మరణశాసనము వ్రాయసంకల్పించుకొంటిని. నీవుండవల

యును సుమా ’’

“ఇది విని నే నేడువఁ దొడఁగితిని. యథాసమయమున మెటర్నీ వచ్చి తండ్రితోఁ జాలసేపేమియో మాటలాడెను. తరువాత మరిసన్ వెలుపలికి వచ్చి రోజ్‌బేలాతో నిట్లనెను:—“పెంబ్రోకు తండ్రి తన సంతాన మిరువురి సంరక్షణభారము నీపై నుంచఁదలంచుచున్నాఁడు. ఇందువలన నీకేమియు నాపత్తి లేదు గద?’’

“రోజ్‌బేలా యిందుల కేమియుఁ బ్రత్యుత్తరమీయలేదు. ఇంతట డాక్టరేతెంచి తండ్రి స్థితిగతు లీదినమున నేమియు బాగుగనుండ లేదని చెప్పెను.’’

“మేరిసన్ ఆహారాదికములఁ గావించుకొని యచటి ప్రసిద్ధుఁడగు బారిష్టర్ గన్గరును, సర్జను మేజర్‌టులరును వెంటఁబెట్టుకొనివచ్చెను.

“ఇటు పిమ్మట మరణశాసనము వ్రాయఁబడినది. నేను సంపత్తి కంతకు నుత్తరాధికారుఁడనైతిని. మేరీ వివాహకాలమున నయిదు లక్షల రూప్యములు కట్నమును మాత్రము పొందఁగలదు. రోజ్‌బేలా జీవన పర్యంత మేడువందల రూప్యములు ప్రతిమాసముఁ బొందును. ఇవిగాక యింక నెన్నియో దరిద్రకుటుంబముల భరణ పోషణములు మరణశాసనమునం దుల్లేఖింపఁబడినవి. మఱియొక విషయమందు విశేషరూపమున నిట్లు వ్రాయఁబడియున్నది—మేరియా లూయిసా యను పేరుగల బాలిక జీవించియున్న యెడల వివాహమగు వఱకు భరణపోషణములు జరుపవలయును; వివాహసమయమున రెండు లక్షలరూప్యములు కట్నమీయవలయును.

“నాటిసంధ్యాసమయమునఁ దండ్రి ప్రత్యేకము తనగదిలోనికి నన్ను బిలిచి ద్వారమును మూయింపఁ జేసెను. అందింకెవరును లేరు. తండ్రి యిట్లనెను—“పెంబ్రోక్! నేనీప్రపంచమున నిఁక కొన్నిక్షణములు మాత్ర ముండును. ఈమరణకాలమున నీవు నాసవిధమునఁ గొన్నిటిని

స్వీకార మొనర్పుము.’’

“ఆజ్ఞయిండు. మీరెయ్యది స్వీకార మొనర్పఁ గోరిన నయ్యది స్వీకరింతును.’’

“మరణశాసనమున లిఖింపఁబడియున్న మేరియా లూయిసాను బాలికను నీసోదరివలెఁ దలంపుము.’’

“మీయాజ్ఞానుసార మాబాలికను మేరీవలెఁ జూచెదను.’’

“రోజ్‌బేలాను నీతల్లివలెఁ దలంపుము. ఆమెకెట్టి కష్టముఁ గలుగనీకుము.’’

“ఆమెను నాతల్లివలెనే చూచుచుంటిని. మీయనుపస్థితమునను నామెయెడ మాతృభావ ముంచెదను. నేను జీవించియుండ మేరియా లూయిసా కేవిధమయిన కష్టముఁ గలుగకుండఁ గాపాడెదనని మీ యెదుటఁ బ్రతిజ్ఞ నొనర్చుచున్నాను.’’

“నావాక్యములవిని పితృదేవుఁడు ప్రసన్నుఁ డయ్యెను.’’

“ఇట్టుపిమ్మట నాయన యిట్లనెను—“సమ్ముఖముననున్న బీరువ యందొక వెండిపెట్టె కలదు. దానినిటకుఁ గొనిరమ్ము.’’

“నేను దానిని దీసితిని. ఆయన తలగడక్రిందనుండి యొకబీగమును దీసి నాహస్తములకర్పించి యిట్లనెను—“మేరియా లూయిసా యువతి యయిన తోడనే యీబీగముతోఁ గూడ నీపెట్టె నామెకొసంగుము. అందుఁగల దానినిజూచుటకు నీకుఁ బూర్ణాధికారముగలదు.’’

“ఇట్లని యాయన యూరకుండెను. చూచుచుండఁగనే ముఖలక్షణములు మారఁ జొచ్చినవి. విశ్వాసము శ్వాసముగఁ బరిణమించినది. తండ్రి యారాత్రి రోజ్‌బేలాయంకమున మాసోదర సోదరీ సమ్ముఖమున నైహికలీలసంహరణ మొనర్చుకొనెను.’’

“పితృదేవుని మరణానంతర మైదువర్షములు గడచెను. నాఁడు మామాతృస్వరూపిణి రోజ్ బేలా మరణశయ్యఁబడియుండెను. మా

తండ్రి మరణించిన నాటనుండియు నామె నెల్లప్పుడు నుదాసచిత్తమున నుండుచుండెను. ఆమె హృదయము నందేదియో యొక మర్మయాతనము సహించుచున్నట్లు భావించితిని. అయినను మాసముఖమున నామె యెల్లపుడు ప్రసన్నముగ నుండ యత్నించెడిది; కాని ప్రయత్నించియు నావికలతను మాకడ రహస్యము గావింపఁజాలకపోయెను. ఒక నెలనుండి యామె రోగపీడితయై యున్నది. డాక్టరు లామె జీవితాశను ద్యజించిరి.

"మేరియా లూయిసా తన తల్లి పదతలమునఁ గూర్చుండి సదా రోదించుచుండెడిది. సంధ్యాసమయమున రోజ్ బేలా మేరియా హస్తము నాహస్తమునను౦చి యిట్లనెను:—"వత్సా! పేంబ్రోక్! నేటికైదు వత్సరములనాడు మీతండ్రి మిమ్ము నావశముచేసి పోయెను. నేడు నాప్రియమైన మేరియా నీహస్తమున కర్పించి నేనును బోయెదను. నేటినుండి పితృమాతృవిహీనయైన యీబాలికకు నీ వేకమాత్ర రక్షకుఁడవు. నీ వీ బాలికను మేరీవలె స్నేహదృష్టిని జూచుచుందువని యాశించెదను."

"నేనిట్లంటిని:—"తల్లీ! జననిమరణానంతరము నీయపార్థిక స్నేహమున మేమామె శోకమును మరచితిమి. నీవును మమ్మువిడిపోవుచున్నావు. వాస్తవమున మేమిపుడు మాతృహీనులమగుచుంటిమి. నేను మేరియాను ప్రాణముకంటె నధికముగఁ బ్రేమించుచుంటినని నీవు తెలిసికొని యుండలేదా? ఈవిషయమున నీవు చెప్పవలసినదేమియులేదు."

"ఆరాత్రి పరమ స్నేహస్వరూపిణియగు రోజ్ బేలా పార్థివజ్వాలా యంత్రణమునుండి విముక్తిని బొంది యమరలోకమునకు వెడలిపోయెను. వర్షసప్తకప్రాయమున మేరియా మాతృహీనయైనది."

౧౫

మేరియా లూయిసా పూర్వకథ

"తిరుగ వర్షములు తొమ్మిది గతించినవి. నే నారామమునం దొకదినము గొప్పవారి నిమంత్రితుల నొనర్చితిని. జార్జి హేమిల్ట నను యార్కు నగరవాసియగు మహాధనికుఁడు నాకు మిత్రుఁడు. అతఁడును నీనిమంత్రణమందుండెను. కొలఁది దినములకు మేరియా లూయిసా కూడ పాఠశాల వదలి గృహమున కేతెంచెను. ఈసమయమున హేమిల్టనుతో నామెకుఁ బరిచయమయినది. ఆపరిచయ మిట్టి విషమయఫలము నొసంగునని నే నపుడు తలంచి యుండలేదు."

"మేరియాతో హేమిల్టనుకు విశేష పరిచయమైన యనంతరము వారియందుఁ బ్రేమభావము సంచారితమగుచుండుట గాంచి నేను మిక్కిలి సావధానుఁడనైతిని. లూయిసాను తిరుగఁ బాఠశాల కంపితిని. హేమిల్టను తన గృహమునకు వెడలిపోయెను. కొలఁది కాలానంతరము లూయిసా రోగపీడితయయ్యెను. ఆమె నారామమునకుఁ గొనివచ్చి నేనును మేరియు నుపచార మొనర్పఁ దొడఁగితిమి. హేమిల్ట నీసమాచారమును విని మేరియాను జూడ నేతెంచెను. అతఁడును మేరియాకు సేవఁజేయుచుండెను. మేరియా కొఱకతఁడట్లు వ్యగ్రుఁడగుటను గాంచి యట్లొనర్చుటకు నేనేమియు నిరోధింపఁజాలనైతి. సుమారు మూఁడుమాసములకు మేరియా యారోగ్యవతి యయ్యెను. ఈఘటనమున మేరియా హేమిల్టనును మిగులఁ బ్రేమింపఁదొడఁగెను. హేమిల్టనున కింకను వివాహము కాలేదు. సంపదకుఁ గొదువలేదు. మానమర్యాదలు యథేష్టములు. మేరియా నతని కొసంగి వివాహము గావించు టనుచితమని నే నప్పుడెంత మాత్ర మూహింపలేదు.

"ఇట్లు గడచిన వొకటి రెండు మూఁడేడులు. స్థితిగతులు క్రమముగ భయానకములైనవి. అపుడు నానిర్బుద్ధితను ధిక్కరించుకొనుచు మేరియాను హార్బరు నగరమునకుఁ బంపితిని. అచట నాకుఁ గొంత భూమియు నొకయుద్యానమును గలదు. అటు పిమ్మట హేమిల్టనుకు మృగయావినోదమున నుత్సుకతఁ గొల్పియటకుఁ దీసికొని పోతిని. అతనిని హార్బరు నగరపు పురోహితునికడకుఁ దీసికొనిపోయి మేరియాను వివాహమాడుమని చెప్పితిని; కాని యతఁడు సమ్మతింపలేదు రెండుమూఁడుదినము లుపదేశపూర్వకముగఁ జెప్పితిని; కాని యందునను సమ్మతిని బొందఁజాలనైతి.

"ఇటు పిమ్మట నొక దినము సంధ్యాసమయమున టోనదీతీరమునకు హేమిల్టను మేరియాలను వెంట నిడుకొని విహారింపనేగితిని. ఆనగరమున నాకు విశేషపరిచితుఁడయిన యొక ఫాదిరీని మఱి యిరువురఁ బేరుగల బారిష్టరులతోఁ గూడ రాత్రి తొమ్మిది గంటల సమయమున నానదీతీరమున నుండునట్లు ప్రథమమునఁ గట్టుబాటు చేసియుంటిని. నాటి సంధ్యాసమయమునుండియు హేమిల్టనున కనేక విధములగు బోధనములఁ గావించితిని; కాని యతఁడు పాషాణమువలెఁ గఠినుఁడుగాఁ జొచ్చెను. ఏవిధముగను నాతో నతఁ డేకీభవింపఁడాయెను.

"ఒక సరళ స్వభావయగు బాలికను సర్వనాశ మొనర్చిన యనంతర మామెను వివాహమాడ నసమ్మతిని బ్రకటించుట యెట్టి నీచతయు, దురాచారతయుఁగాఁగలదో దానిని మీరు చక్కఁగ గ్రహింపఁగలరు. అతని దురాచరణమంతమునకు నాశరీరమును క్రోధమున జ్వలింపఁజేసెను. ఇఁక నుపదేశములఁ బ్రయోజనముండదని తలంచితిని. ప్రాణము దీసెదనని భయపెట్టుట కంటె నన్యోపాయమేమియు లేదని స్థిరపఱచుకొంటిని. నేను జేబునుండి పిస్తోలును దీసి చూపుచు

నతనితో నిట్లంటిని:—“పాపాత్మా! నాసోదరిని పాపసముద్రమున ముంచి యామె కవమానమును ఘటిల్లఁజేసి పెద్దమనుష్యునివలెఁ దిరుగ సాహసించుచుంటివా? ఎవతెనైన నొక యన్యస్త్రీ నిట్లు సర్వనాశమొనర్చి సౌఖ్యముగ నుండ నెంచఁగలవా! దురాత్మా! నేను జీవించియుండ నీవట్లొనర్పఁజాలవు! రమ్ము! ద్వంద్వ యుద్ధమునకు నిన్నాహ్వానించుచున్నాను. కత్తిని దీయుము.”

“హేమిల్ట నిట్లనెను:—నాకడనస్త్రము లెవ్వియు లేవు. నేను నీతో ద్వంద్వయుద్ధ మొనర్పఁజాలను.”

“పాపిష్ఠుఁడా! అట్లనినను నేఁడు నిను విడువను. ఇది గైకొనుము నాకడ నింకొక పిస్తోలున్నది.”

“ఇట్లని జేబునుండి యొక పిస్తోలును దీసి యిచ్చితిని. అది గుండ్లచే నిండి యుండెనని చెప్పనక్కఱలేదు. హేమిల్టను పిస్తోలు గైకొని కదలక మెదలక నిలిచి యుండెను. ఈసమయమునఁ గొలఁదిదూరమునందంధకారమున మువ్వురు మనుష్యులు గనుపించిరి. వారు నాచేఁ బూర్వము నిర్ధారితమైన వ్యక్తులని తలంచితిని. ఎవరైనఁ గానిమ్ము. నేను వారిని సంబోధించుచు నిట్లంటిని:—“మహాశయులార! నరాధముఁడును, గాపురుషుఁడును, పాపిష్ఠుఁడు నగు మనుష్యుని నీప్రపంచమునుండి యెట్లు దూరము గావింపవలయునో దయయుంచి మీరు చూడుఁడు. ఈపాపాత్ముఁడు నాపవిత్రకులమును కళంకము గావించియు నందులకుఁ దగిన ప్రాయశ్చిత్తమున కంగీకరింపలేదు. పిమ్మట ద్వంద్వయుద్ధమున కాహ్వానింపనందులకును సమ్మతింపలేదు. ఇట్టి దుర్మార్గుని మీరెన్నఁడైనఁ గాంచితిరా?

“ఈసమయమున వారు సమీపించి యిట్లనిరి:—“స్పష్టముగఁ దెలుపుఁడు—వ్యవహారమేమి?”

“నేను సంక్షేపముగ సర్వముఁ దెలిపితిని. నామటలు వినుట

తోడనే భీషణక్రోధాన్వితులై తమతమ జేబులనుండి పిస్తోళ్ళను దీసి హేమిల్టనువైపు లక్ష్యము చేసి యిట్లనిరి:—"అట్టి నరాధముని ప్రాణముఁదీయుట యెంతమాత్రమును బాపము కాఁజాలదు. మీ రేల యాలస్య మొనర్చుచున్నారు! మీ రితనిఁ జంపఁజాలకున్నచోఁ దెలుపుఁడు. మేమొక గుండున నితనిని యమున కతిథిగఁ బంపెదము."

"మేమిట్లు దృఢముగ నుండుటం గాంచి హేమిల్టను మిగుల భయపడి యిట్లనెను:—"మంచిది. నేను మేరియాను వివాహమాడెదను; కాని యీ వివాహమునకై యే ప్రార్థనాలయమునకుఁ బోకుండ నిచటనే గావించుకొందును."

"పాదిరి యిట్లనెను:—"ఏమియు నాక్షేపణములేదు. ఇచటనే వివాహముఁ గావింపవచ్చును. ప్రార్థనాలయమునకు నరుగఁబనిలేదు. నేను పౌరోహిత్యమును నెరపెదను."

"హేమిల్ట నిందుల కేమియు నభ్యంతరము సూచింపలేదు. ఇటు పిమ్మట నా నిస్తబ్ధరాత్రమునం దా నదీతీరమున నా పాదిరి పౌరోహిత్యమున నా బారిష్టరుల సమ్ముఖమున హేమిల్టన్ మేరియాను వివాహమాడెను.

"నాపరమమిత్రుఁడగు నా ధర్మయాజకుఁ డాచార్యుఁడై కార్యము నిర్వహించెను. వివాహకార్యము సంపూర్ణమయినతోడనే జేబునుండి నేనొక క్రొవ్వువత్తినిదీసి వెలిగించితిని. ఈసమయమున నొక బారిష్టరు హేమిల్టనుతో నిట్లనెను—"నీయనుకూలముకొఱకుఁ బ్రార్థనాలయమునకుఁ బోకుండ నిచటనే వివాహకార్యము పూర్తిగావింపబడినది. వివాహము నియమానుసారము పుస్తకమున లిఖింపఁబడలేదు. ఇపుడు దీనిని కాగితముపై నెక్కించుట యవసరము."

"హేమిల్టను తొలుత సమ్మతించలేదు. అనంతర మందఱి యనురోధమున నంగీకరించెను. పాదిరి యంతవఱకుఁ దన వస్త్రముల మఱుగున

దాచియుంచిన వివాహ లిఖిత పుస్తకమును దీసెను."

"తరువాత నా పుస్తకమునందు నిమ్నలిఖిత ప్రకారము వ్రాయఁబడి సంతకములు గావింపఁబడెను."

"యార్కు నగరవాసినగు జార్జి హేమిల్టనను నేను లార్డు హేస్టింగ్సు కన్యయగు మేరియా లూయిసాను నిమ్నలిఖిత వ్యక్తిగణ సముఖమునఁ బత్నీరూపమున గ్రహణమొనర్చితిని. చట్టము ననుసరించి యీమె సంతానము నా సంపత్తి కుత్తరాధికారము వహించును."

సాక్షులు.		హస్తాక్షరములు.
పాదిరీ యెడ్మండు మిల్ డి. డి.		జార్జి హేమిల్టను
హెన్రీ పోలక్	బార్-ఎట్-లా.	మేరియా లూయిసా
డేవిడ్ కావెల్		

22 జనవరి 1834."

"వివాహకార్యము పుస్తకమున నియమానుసారము స్వాక్షరితమైన యనంతరము జార్జి హేమిల్టన్ జరిగినదానిని గ్రహించి క్రోధోద్దీప్తుఁడై నాతో నిట్లనెను—"పెంబ్రోక్! నేడు నీవు ననుగావించిన మోసమునకు దగిన ప్రతిఫలము శీఘ్రముగను భవించెదవు."

"ఇట్లని యతఁ డంధకారమున నదృశ్యుఁడై పోయెను. హేమిల్టను మేరియాను జంపుటకై వివిధములగు నాయోజనములఁ గావించుచున్నాఁడని కొలఁది దినానంతరము వింటిని. నేనంతట మేరియా నట నుండి తప్పించి పూర్వకథిత ధర్మయాజక గృహమున రహస్యముగ నుంచితిని. లండను వచ్చినతరువాతను, ఆమెకుఁ బ్రతిమాసము వ్యయమునకై ధనమును బంపుచుంటిని. హేమిల్టనుకు రిచర్డు అను పేరుగల పుత్రుఁ డొకఁ డున్నాఁడని లండను వచ్చిన యనంతరము వింటిని. నియమానుసారము రిచర్డుతల్లిని హేమిల్టను వివాహ మొనర్చుకొని యుండకుండుటచే హేమిల్టను తన సంపత్తికంతకు నుత్తరాధికారిగ రిచరును

నియమించి. మరణశాసనము వ్రాసియుండెను. ఆరిచర్డుకూడ మేరియాను జంపుటకు యథాసాధ్యము యత్నింపసాగెను. ఏలయన— మేరియా కాసమయమున నొకపుత్రుఁడు గలిగియుండెను. చట్టమునను సరించి యాపుత్రుఁడే హేమిల్టను సంపత్తికంతకు నుత్తరాధికారియగును. మేరియాను ససంతానముగఁ జంపనిచో రిచర్డున కేమియు హేమిల్టను సంపత్తి యంటఁబోదు. అందువలన నేనామెను వారెఱుఁగుటకు వీలులేని యొకసురక్షితస్థానమున నుంచితిని.

“ఇటుపిమ్మట నేను భరతఖండమునకు వెడలియుంటిని. హేమిల్టను మనుష్యులన్యోపాయముఁ గానక నాపై హత్యాభియోగమును మోపిరి. హేమిల్టనును నేను చంపితినని యనుచున్నారు. అందులకుఁ దగినట్లాయన యిపుడదృశ్యుఁడు. ఈసమయమున నరహంతకునివలెఁ జూడఁబడుచున్నాను. మేరియాతో హేమిల్టనునకు గుప్తప్రణయము న్నదని న్యాయస్థానమునం దెన్నఁడుఁ బ్రకాశ్యమొనర్పఁ జాలను. ఆ రాత్రి హేమిల్టను, నేను మేరియాతోఁ గలిసి నదీతీరమున కేగి నట్లంగీకరింతును. అయినపు డీయభియోగమున నాకు విముక్తి యెట్లు సంభవించును?”

ఈసమయమున మేరియా గోదించుచు పేంబ్రోకుతో నిట్లనెను—

“వలదు. అట్లొనర్పవలదు. నాపాపమునకుఁ బ్రాయశ్చిత్తముగ నీయమూల్యజీవనము నీయవలదు—జీవించి నేదానిని గాంచఁజాలను. నీవంగీకరింపవేని న్యాయస్థానమున నిలిచి సర్వము నేను నివేదింతును.”

“కాదు. నీవట్లొనర్చుట యుచితముకాదు. నితాంతము బాలికవు. కావున నీవేమియుఁ దెలియఁజాలకుంటివి. అట్లొనర్చిన నేనధికా సంతుష్టుఁడ నయ్యెదను.”

“లార్డు ఎలెనిట్లనెను:—“విషయమంతయు విప్పి చెప్పుటచే నేడు నాభ్రమ దూరమైనది. మీరీ విషయముల నన్నిటిని స్వీకారమొనర్ప

వలసినపనిలేదు. నేను స్వయముగ రాజుగారి కడకేగి యన్నిటిని విన్నవింతును.”

“వలదువలదు. మీరట్లెన్నఁడు నొనర్పవలదు. నేను రాజుగారి నీసమయమున కృపాభిక్ష యాచింపఁదలంచుటలేదు. కేబినెట్టునందు నాకు శత్రువు లనేకులున్నారు. ఈ యభియోగమునఁ జిక్కువడి వంచించుట కొఱకిట్టి విషయములఁ గల్పించుచున్నానని వారు రాజుగారితోఁ జెప్పవచ్చును. మీరే యన్యోపాయమునవైన నేరమారోపించుట సత్యము గావింపఁగలిగిన నట్లొనర్పుఁడు. అంతియకాని, నాకొఱకు మీరు రాజుగారితో నేమియుఁ జెప్పవలదు.”

నేను (కృష్ణజీరఘుపంత్) ఇట్లంటిని:—“నిరపరాధుఁ డెన్నఁడు శిక్షింపఁబడఁడు. మేము ప్రాణముల నొసఁగియైన మిమ్ము రక్షించెదము. ఈయభియోగము కల్పితమని మేమిపుడు నిర్ధారణ మొనర్పఁజాలకపోయినను బ్రస్తుత మభియోగమును నిలిపింపఁజేసి యనంతరము శత్రుతంత్రమంతయు న్యాయస్థానమున బయలుపెట్టెదము. మీరు చింతాక్రాంతులు కావలదు.”

తుదకు మేమా రాత్రి పేంబ్రోకు కడనుండి గృహమునకు వచ్చితిమి. మేరియా మాతోనున్నది.

౧౬

యమునానిభాగ్యము తుదకిట్లయ్యెనా!

(కరీముకథనము.)

రిచర్డుపత్నిక్షతగాత్రుఁడై పడియున్న యినస్పెక్టరున కుపచారము చేయఁదొడఁగెను. గాయముల కన్నిఁటికిఁ గట్లుకట్టెను. కొలఁదిగ

బ్రాందిని దెచ్చి జలమునఁగలిపి త్రాగించెను. ఈమె సేవవలన క్షతగాత్రుఁడయిన యాతఁడు కొలఁదిగ స్వస్థుడయ్యెను. అనంతరము రిచర్డుసతి కిట్లంటిని:—"మీపతియొక్క నిష్ఠురాచరణమును గనులార నిపుడుగాంచియు మీ రాయనకార్యముల ననుమోదించెదరా?"

"హృదయపూర్వకముగనే నెవరిఁ బ్రేమింతునో వారి యవగుణములఁ గాంచుటలో మహాంధురాలను. ఆయన యేకార్యమొనర్చిన నది వాస్తవముగ నన్యాయకార్యము గానిండు నాకనుల కది సాధువుగఁ గన్పట్టును. నేఁడు నాకట్టెదుట జరిగిన కార్యమవశ్యము నాహృదయమును విదీర్ణమొనర్చినది. అయినను, ఆయనపై నేవిధమయిన దోషారోపణ మొనర్చుటకు నాహృదయము ప్రస్తుతము కాఁజాలదు. ఈప్రేమ ప్రహేళికకు నేనెంతయు నర్థము గ్రహింపఁజాలకున్నాను— నేనెంతయు మీమాంస యొనర్పలేకున్నాను."

ఆవాక్యాంతర్గతమైన తత్వజ్ఞానము నన్నవశుని జేసినది. ఆమె యేకమాత్రసరళస్వభావము నను ముగ్ధు నొనరించినది. రిచర్డుపైఁగూడ నభిమాన ముదయించి యతనిని క్షమింపవలయునను నిచ్ఛ పొడమినది; కాని పేంబ్రోకువంటి నిరపరాధియగు వ్యక్తిని హత్యయొనర్చుట కతఁడు పన్నిన తంత్రమంతయు స్మరణకువచ్చి దయకుమారుగ నిరసనము గలిగినది.

రిచర్డుసతిని నిలిపియుంచ నంతవఱకు సహజముగ కార్యము నిర్వహింపఁబడదని తలంచి పిస్తోలుఁ గైకొని గదిద్వారము కడకేగి నిలిచితిని. ఆసుందరి నాయాచరణమునుగాంచి దుఃఖితయైనది. నాతో నేమియు మాటలాడక తన సేవాకార్యమున నిమగ్నయై యుండెను. ఆమెసేవవలన నినస్పెక్టరు కొలఁదిగ స్వస్థుఁడై యుండెను. క్షతస్థానముల రక్తస్రావము నిలిచినది. అతఁడు లేచి కూర్చుండెను. తుపాకిమ్రోఁత వినినతోడనే యైదుగురు సార్జంట్లు పయికివచ్చిరి.

తుపాకిఁ బేల్చినది రిచర్డేయని నేను విశ్వసించితిని. మఱియు నిపుడతఁడిచటనే యెందో దాగియుండునని తలంచితిని. రిచర్డుసతిని సంబోధించి యిట్లంటిని:—"మేరీయట్లా లిక నీసమయమునఁగూడ విడువలేదు. పాపాత్ముఁడగు రిచర్డిపుడిందు దాగియున్నాఁడని నావిశ్వాసము. నేనాతని నిర్బంధించువఱకు మిమ్ములను నిర్బంధింపక వీలులేదు."

"మీరేమి చేయదలఁచిన నది చేయఁగలరు; కాని నాసముఖమున మాత్రము నాప్రియమైన రిచర్డును దూషింపకుఁడు. నానిర్బంధము మీకు సంతుష్టికరమగునేని నట్లొనర్పవచ్చును. అంతమున నాప్రత్యుపకృతికిది ప్రతిఫలము గాఁబోలు!"

విశేషలజ్జితుఁడనై యిట్లంటిని:—"క్షమియింపుము. మీవ్యవహారమును గాంచి మిమ్మొక దేవిగ భావించి మనస్సున సహస్రప్రణామములఁ జేయుచున్నాను. ఎవని మీహృదయమునం దారాధ్యదైవముగ భావించి యుంటిరో యావ్యక్తిచరిత్రముతోఁగూడ మీదేవోపమచరితమెన్నఁడు సాటి కానేరదు. మీరు మహాభ్రమయందుఁ బడితిరి. భ్రమయని తలంచియు నతనిని బ్రేమించుట గర్హితకార్యము కాదా! ఆవ్యక్తి యేపాపకార్యములఁ గావించి యుండెనో వాని కొఱకతఁడు విధాత సమ్ముఖమున దండనార్హుఁడు. కర్తవ్యానురోధమున నేనతనిని నిర్బంధింపయత్నించుచున్నాను. మీసముఖమున నట్టి కార్యమొనర్చినచో మీహృదయము బాధఁ జెందునని నేనెఱుంగుదును; కాని కర్తవ్య మనుసరణేయముగదా!"

ఆసుందరిమర్మహాసమున నిట్లనెను:—"హృదయముపై నెవరికి నధికారములేదు. నేనెయ్యది యాయనకు దానమొసంగితినో మరల దాని నేవిధముగను దీసికొనఁజాలను. అదిమంచిది కానిండు, చెడ్డదికానిండు; శాశ్వతముగ నాహృదయమాయన హస్తగతమొనర్చితిని. నేనిపుడాయన దాసిని. నాసముఖమున నాయనపై నెట్టి దురాచారణము జరిగి

నను హృదయము బాధపడక మానదు; కావున నేను గదిలోనికిఁ బోవుచున్నాను. మీరు వెలుపలగొళ్ళెమును బిగించుకొనుఁడు."

ఇట్లని యాతరుణి మందహాసమొనర్చుచు ద్వారసమ్ముఖమునకు వచ్చి నిలిచెను. నేనామెను లోనికిఁ బోనిచ్చితిని. వెలుపలఁ దలుపు గొళ్ళెము తగిలింపఁబడినది. గదిద్వారముకడఁ గొందఱిని గాపుంచి యితరములగు గదులఁ బరిశీలింపఁ దొడఁగితిని.

అరగంటకాలమువఱకు వెదకి తుదకేమియుఁ గానక యలసిపోతిమి; మేము భ్రమించితిమి; కాని తుపాకిఁ గాల్చినవాఁడిపుడిందు లేడు. ఆశ్చర్యము! అతఁ డెట్లుపోయియుండును! అందఱము విఫలమనోరథులమై పూర్వోక్తస్థానమునకు వచ్చితిమి. రిచర్డ్సుపత్నిని విడిచినయెడల రిచర్డ్సు మనకిఁక స్వాధీనముకాడని తలంచితిమి. ఇందువలన నామెను దీసికొనిపోయి గృహమునునుంచుట యుచితమని భావించితిమి. ఇచ్ఛ యెటులున్నను నేనంగీకరింపక తప్పకపోయెను.

నేనపుడా గదిద్వారముకడకేగి యాబందినిని సంబోధించి యిట్లంటిని—"రిచర్డ్సు దొరకలేదు. బహుశః యతఁడిటనుండి తప్పించుకొని పోయి యుండవచ్చును. మీరొంటరిగ నీనిర్జనగృహమున నుండుట మంచిదికాదు; నేను మీకొక హితైషినిగాని యన్యుఁడనుగాను; నా గృహమునునుండ మీకేమయిన నాపత్తికలదా?"

విస్మయకరమయిన విషయము—గదినుండి ప్రత్యుత్తర మేమియు వచ్చుటలేదు! త్వరితముగఁ దాళమునుదీసి చూడ నందెవ్వరునులేరు. గదినంతయు బాగుగ వెదకితిమి. సూర్యాబిలముగాని, మఱి యే మార్గముగాని వెలుపలికిఁబోవఁ గన్పట్టదు. వీరుమాయావులా! నేనొక వినోదకరమైన స్వప్నమును గాంచుచున్నాను.

చేయునదిలేక గృహమును విడిచి ద్వారమునకుఁ దాళమువైచితిమి. నలుపుర సార్జంట్ల నిరీక్షణమున గృహమును విడిచి క్షతగాత్రుఁడయిన

యినస్పెక్టరును దీసికొని పోలీసుస్టేషనునకుఁ బోతిని.

జరిగిన విషయముఁ దలంచిన దుఃఖము గలుగుచున్నది. రేపు పేంబ్రోకుపై రాఁబడిన యభియోగవిచారణ జరుగును. ఇంతవఱకు రిచర్డ్సు తంత్రమేమియుఁ గనుఁగొనఁజాలనైతి. స్టేషనునుండి యింటికి వచ్చితిని. యముననుగూర్చి మనస్సు వ్యాకులపడుచున్నది. ఆమెజాడ యింతవఱ కేమియుఁ దెలియదు.

సమ్ముఖమున టేబిలుపై నెన్నియో వార్తాపత్రికలు పడియున్నవి. ఏమియుఁదోఁచక యందొక దానిని దీసి చదువసాగితిని. ఆకస్మికముగ నొక శీర్షిక నాదృష్టి నాకర్షించినది. అందిట్లున్నది:—

"భయానకహత్యాకాండ."

నేటికిఁ గొలదిదినములనాడు థేమ్సునదియం దొకశవము ప్రవాహమునఁ బడిపోవుచుండెను. కౌతూహలవశమున జాలరులు కొందఱు దానిని వెలుపలికిఁ దీసిరి. తరువాత నది సుందరస్త్రీశవమై యుండెను. పరిచ్ఛదమునుబట్టి యామె యొక హైందవరమణియని తలంపఁబడినది. ఆమెయొడలి నిప్పుడు నెన్నియో యాభరణములున్నవి. అవి మన దేశీయములుకావు. ఆలోచింప హత్యయొనర్చినవాఁ డాభరణహరణమునకుఁ జేసియుండలేదని స్పష్టపడుచున్నది. ఏదియో విధమయిన ప్రతీకారమునకై హత్యఁగావింపఁబడి యుండవచ్చును. ఈనగరమున 40 వ నెంబరు దాతవ్యచికిత్సాలయమున నొక గదియం దీశవమింకను సంరక్షింపఁబడి యున్నది. ఈబాలిక కాత్మీయజన మెవరయిన నిటనున్న యెడల వారా చికిత్సాలయమునకేగి శవమును గుర్తింపవచ్చును."

ఈసమాచారముఁ జదువ నాశరీరము రోమాంచితమైనది; హృదయము స్తంభితమయినది. వేగముగ వస్త్రములు ధరించుకొని యా చికిత్సాలయముం జేరితిని. కర్మచారుల కడకేగి నాయుద్దేశ్యమును

తెలిపితిని. వారు నన్నొక ప్రధానకర్మచారుని కడకుఁ దీసికొనిపోయిరి. అతఁ డిట్లనెను:—"మీరీశవము నేల చూడ నభిలషించుచున్నారు? మీ రామె కాత్మీయులా?"

"నేనా శవమును జూడకుండ మీ కేమియుఁ దెలుపఁజాలను. నాకు విశేషపరిచితయగు నొక హైందవబాలిక కొలఁదికాలముక్రిందట నిచటికిఁ దేఁబడినది. ఎంతవెదకినను నాకామెజాడ పొడకట్టదయ్యె: ఆశవ మామెదై యుండునేమోయని నేనొకసారి చూడఁ దలంచుచున్నాను."

నామాటలు వినినతోడనే మిగుల వ్యగ్రతతో నతఁడు కాగితముఁ గలమును దీసికొని నావాఙ్మూలమును వ్రాసికొనఁ దొడఁగెను. అతఁ డిట్లు ప్రశ్నించెను:—"మీయా పరిచిత బాలికానామ మేమి!"

"యమునాబాయి."

"మీకామె పరిచయ మెట్లు కలిగినది?"

"అది చాల పెద్దకథ. ఇపుడు వచించుటకు నాకు సమయములేదు. ప్రథమమున శవమునుజూపి యనంతరము వాఙ్మూలమును దీసికొనుట మంచిదికాదా?"

"మీరు చెప్పినది సత్యముకావచ్చును. ఏబాలికనుగూర్చి మీరు చెప్పుచున్నారో యాశవ మొకవేళ నాబాలిక గాకున్నను, ఈవిషయము డైరీలో వ్రాసియున్నయెడల నొకానొకప్పుడు మీకుపయోగపడవచ్చును."

నేనేమియు మాటాడక యతనిప్రశ్నములకుఁ బ్రత్యుత్తర మీయ సాగితిని.

"నేనొక కార్యవశమున హిందూదేశమునకుఁ బోయియుంటిని. అచట నొకసంయోగమున యమునాబాయితో విశేషపరిచయము గలిగినది. ఆబాలిక హిందూదేశమున నొకధనవంతునికన్య. లండనునగర

వాసియగు జార్జిరిచర్డను పేరుగల ధనికుని మనుష్యు లామెరూపమునకు ముగ్ధులై యిచటికిఁ గొనివచ్చిరి. నేనతియత్నమున వెదకియు నామె జాడనుబడయఁ జాలనైతిని. నేఁడీవార్తాపత్రికయం దీలేఖనుగాంచి సందేహముగలిగి యిటకువచ్చియున్నాను."

"మీరనిన జార్జిరిచర్డు పేంబ్రోకు పైహత్యాపరాధమును మోపిన యతఁడా?"

"అవును. అతఁడే."

"మీరీవార్త నెట్లెఱిఁగితిరి?"

"కారణము లెన్నియోగలవు. అవసరమయినపుడు తెలిపెదను."

ఇంతట మేము శవమును జూడనేగితిమి. గది మిక్కిలి దుర్గంధపూరితమై యుండెను. శవము కుళ్ళియుండెనని తలంచితిని. అతికష్టమున గదిఁ బ్రవేశించితిమి. సముఖమున నొకభయానకదృశ్యమును గాంచితిని. ఒకయల్పవయస్కయగు సౌందర్యవతిశవము. ముఖముగుర్తింప వీలులేకుండఁ జెడినది. ఆకారము, వర్ణము, అలంకారములను బట్టి యమునయేయని తలంచితిని. చాలసేపాశవమును మేము చూచితిమి. ఇఁక నధికముగ గుర్తించుట కెంతమాత్రము నవకాశము చిక్కినది కాదు. డాక్టరి ట్లనెను—"శవమునుజూచి యమునయేయని తలంచుచున్నారా?"

"ముఖాకృతిఁ గనిపెట్టుట కవకాశము లేకుండఁ జెడినది. ఆకార ప్రకారాలంకార శరీరవర్ణములఁబట్టి యమునయేయని తలంచుచున్నాను."

"అట్లయిన న్యాయస్థానమున రిచర్డుద్వారా దొంగిలించి తేఁబడిన బాలిక యీమెయే యని సాక్ష్యమిచ్చెదరా?"

"అవశ్య మీ విషయము నన్నడిగిన నాకుఁ దెలిసిన దంతయుఁ దెలిపెదను."

"మీ నామధామములను వివరముగ నాకు వ్రాసియుండు."

వ్రాసియిచ్చి డాక్టరుకడ సెలవుఁగైకొంటిని. శత్రువులు సత్యముగ యమునను జంపి నది యందుఁ బారవైచి యుందురా? ఈశవమాయ భాగినియగు యమునయే యని నామనస్సున నొకవిధముగ విశ్వాసము కలిగినది. హా! యమునా! నీ భాగ్యము తుదకిట్లు వ్రాయఁబడి యుండెను గాఁబోలు!

౧౭

సందేహసమాప్తి

(కృష్ణజీ రఘుపంతుకథనము.)

లార్డు పేంబ్రోకు కడనుండి బయలుదేరి యెలెను మేరియాలతోఁ బేంబ్రోకు గృహమునఁ బ్రవేశించితిని. శేషరాత్రిమత్యల్పము. ఎలెను మేరియానును నన్నునట విడిచి యభియోగవిషయమున మాటాడుటకు బారిష్టర్లయొద్ద కేగెను. నేను మేరియా నొక యేకాంత స్థలమున నుంచి క్లియపాత్రాను జూడనేగితిని. అచట డాక్టరు చార్లెసు అల్బర్టు విలియమును గూర్చుండి యుండిరి. కాంచినతోడనే విలియము వెలుపలి కేతెంచి నన్నిట్లడిగెను:—"కృష్ణజీ! పేంబ్రోకు సమాచారమేమి? అభియోగమున నుత్తములగు బారిష్టరుల నియమిత మొనర్పనంగీకరించెనా?"

"అట్టి యాజ్ఞ నింకేమియు నొసంగలేదు; కాని మేరియాలూయిసా సంబంధము మాత్రము హృదయము విప్పిచెప్పి యున్నాఁడు. ప్రథమమున నాయన చరిత్రపై నాకుఁ గలిగిన సందేహ మటుపిమ్మట దూరమైనది. అభియోగమున నాయన పూర్ణముగ నిర్దోషి. అట్టి నిర్దోషవ్యక్తి న్యాయస్థానమున దండింపఁబడునేని, ఈశ్వరుని న్యాయరాజ్యమున ధర్మము నశించిపోయినట్లే."

"రిచర్డుడళమునఁ బ్రవేశింపక పూర్వమునుండియు నాయన నిర్దోషియే యని నే నభిప్రాయపడి యున్నాను. ఏమయినఁగాని మిమ్మా మీభ్రమకు దూరమైనదనివిని సంతోషించుచున్నాను. రేపభియోగము విచారింపఁబడును. మీ రేయేర్పాటులఁ గావించియుంటిరో తెలుపుఁడు."

"అధికముగ నేమియుఁ జేయలేదు. విచారణముకొలఁదిదినములాపఁ గోరెదము."

"న్యాయాధిపతియాపుట కంగీకరింపకున్నచో—"

"అపుడేమగునో యీశ్వరుఁడెఱుఁగును. మీ కెంతవఱకిందుఁ దోడ్పడెదరు?"

"సరిగ జెప్పఁ జాలను—నేనుకార్యత; మీ కెంతవఱకుఁ దోడ్పడఁ గలనో?"

"లేడీ క్లియపాత్రా యెట్లున్నది?"

"జ్వరముకొలఁదిగనున్నది. గాయము ప్రమాదజనకముగాదు. కొన్నిదినములింకనుబక్కపైనుండవలయునని చార్లెసు చెప్పుచున్నాఁడు. ఏవిధముగ నెవరు నెఱుఁగ నవకాశము లేకుండ నతి రహస్యముగనీ యుత్పాత ముప్పతిల్లినది. భగవదనుగ్రహమున నీయుపద్రవమునందామె సురక్షితయగుట కెంతయు సంతసించితిని."

"క్లియపాత్రా మిమ్ముగుర్తించినదా?"

"లేదు. ఆమెనన్ను గుర్తింపలేదు. నేనిపుడు వెడలిపోవుచున్నాను. రేపున్యాయస్థానమునఁ గలియుదును."

అల్బర్టునాకభివాదన మొనర్చి వెడలిపోయెను. నేను నెమ్మదిగ క్లియపాత్రా గదికేగితిని. ననుగాంచి, యామె యిట్లనెను—ఎవరు

పేంబ్రోక్!”

“కాను; నేను కృష్ణజీని.”

“కృష్ణజీ!—ఏకృష్ణజీ! ఓహో! ఇప్పుడు తెలిసినది. మీరేమయిన పేంబ్రోకు సమాచారముఁ గొనివచ్చితిరా?”

క్లివుపాట్రా ప్రలాపములవిని యామె వికారగ్రస్థయైయున్నదని తలంచితిని. డాక్టరు చార్లసపుడు గదిలోనికివచ్చెను. నేనాయనను నావలకుఁదీసికొనిపోయి యిట్లంటిని:—“క్రమముగ నారోగ్యము గలుగుచున్నట్లున్నది. కాని ప్రలాపములనుబట్టి వికారగ్రస్థయైనట్లు భావించుచున్నాను”

“లేదు. నేనట్టి లక్షణములఁగనిపెట్టలేదు.”

ఇట్లని యతఁడు క్లివుపాట్రా కడకేగి నాడిని బరిశీలించెను. అపుడామె ముఖమండలి విషమభావమును గాంచి స్థితిగతులు బాగుండలేదని తలంచెను. డాక్టరుచార్లెసు నాతో నేకీభవించెను. కొంతసేపటికి క్లివుపాట్రా యిట్లనెను:—“ఎవరచట? ఏమనుచున్నారు?”

చార్లెసిట్లనెను:—“కృష్ణజీ పేంబ్రోకు సమాచారమును దెచ్చియున్నాఁడు.”

“ఎటనున్నాఁడు? నాకడకొకసారి పంపుము.”

చార్లెసుతో నేనిట్లంటిని:—“పేంబ్రోకు జాబునీసమయమున నీమెకుఁ జదివివినిపించుటకు మీకేమయిన సంశయముకలదా?”

“కేవలముఁ గొంచెమధికముగ జ్వరమున్నది. మఱియే చెడు లక్షణములు గన్పట్టవు. పేంబ్రోకు పత్రిము నందెట్టి విరక్తిభావము గాని, యుపేక్షభావము గాని లేకున్నఁ జదివివినిపింపుఁడు. దానివలనఁ గొలఁదిగ సుఫలసంభవముగా వచ్చును.”

నేనుక్లివుపాట్రి సమీపమునకు వెళ్ళితిని. నన్నొకసారి యామె కాంచెను. ఉదాసయుతమైన యాయశ్రు పూర్ణవదనమును గాంచి నా హృదయవ్యథకుఁ బాలైతిని.

నేనిట్లంటిని:—“మీరు నన్నుగుర్తించుచుంటిరా?”

క్లివుపాట్రాయిట్లనెను:—“చక్కఁగ గుర్తించుచున్నాను. పేంబ్రోకు బాగుగ నుండెనా? ఆయననాకేమియుఁ జెప్పియుండలేదా?”

క్లివుపాట్రా యీసమయమున బాగుగనున్నట్లు తోఁచినది. ఇపుడా పత్రమామె కొసంగుట మంచిదని తలంచితిని. పత్రమును జేబునుండి తీసి యామెహస్తమున కర్పించి యిట్లంటిని:—“పేంబ్రోకు మీకీపత్రమునంపి యున్నాఁడు.”

క్లివుపాట్రా చాలసేపు పత్రమును వక్షముననుంచు కొనియిట్లనెను:—“చూడుఁడు. శరీరమత్యంత దుర్బలము. తామనుగ్రహపూర్వకముగ నీపత్రమును జదివి వినిపింపుడు.”

నేనాపత్రమును జదువఁ దొడఁగితిని—

“7 మెయి ఆదివారము.

సెంటుజయిలు.

నిన్నేవిధమయిన ప్రియసంబోధనముఁ గావించుటకు నాకధికారము లేదు. ఇందుకొఱకు నీవెన్నఁడు దుఃఖితవు కావని యూహించుచున్నాను. ఎట్లయినఁగానిమ్ము. ఈసమయమున నిట్టియాలోచనముల కెడములేదు.

మనయిరువురియందుఁ జాలదినములనుండి యొక సందేహసూచకమయిన యవిశ్వాసము ప్రవేశించియున్నది. ఇందు నేను పూర్ణముగ నిర్దోషిని. కేవలము నేను మిథ్యాసందేహమునకు గురియైతిని. నేనేల యిట్లనుచున్నాను! కారణమనంతరము తెలియఁగలదు. నీవు నిజమైన దోషిణివను విషయము చాలదినములనుండి నేనెఱిఁగియు నీకుఁ దెలిపియుండలేదు; కాన నేడు తెలుపుచున్నాను. ఏలయన—నిపుడు దెలుపకున్న నింకెపుడును దెలుపఁజాలను.”

ఇంతవఱకుఁ జదివి యిట్టిమరోచ్ఛ్వాసపూర్ణపత్రము క్లిపుపాట్రికు జదివి వినిపించుట మంచిదికాదని తోఁచినది. హితమొకప్పుడు విపరీత మగును. నేనాగిన తోడనే క్లిపుపాట్రికిట్లనెను:—

“ ఆగితిరేల ! నాకు గష్టము గలుగునని తలంచుచున్నారా ? మీరు భయపడక పత్రము సమాప్తము చేయుఁడు. ”

చేయునది యేమియులేక తిరుగఁ బత్రమును జదువఁదొడఁగితిని.

“ నాపై నీకుఁ గలిగిన సందేహమునకు మూలకారణము మేరియా లూయిసా యని నాకు దెలియును. నేను వివాహమాడిన కొలఁది దినములకుఁ బూర్వము నీయనుమతినిబడసి స్కాట్లండున కేగియుంటిని. అనంతర మనేకపర్యాయములు నన్ను కారణమడిగియుంటివి. కాని చెప్పియుండలేదు. ఎప్పుడయిన నొకదినమునఁ జెప్పఁదలంచితిని. నేఁడా దినము వచ్చినది.

ఏ మేరియాలూయిసా నీసందేహమునకుఁ బాత్రమయినదో యామె నాసవతితల్లి సంతానము. కావున నాసోదరి. నాతల్లి మరణించిన తోడనే నాతండ్రి సచ్చరిత్రయు, స్నేహశీలయునగు రోజ్‌బేలాయను రమణిని బెండ్లియాడెను. నేనపుడు బాలకుఁడనై యుండుటచే నాకుఁ గష్టము గలుగకుండుట కా వివాహము రహస్యముగ జరుపఁబడినది. తండ్రి మరణించిన యనంతరము కొలఁది వత్సరములకు రోజ్‌బేలా తన యంత్యకాలమున మేరియాను నాహస్తముల . కర్పించెను. మేరియా నాప్రేమకాకరమగుటకుఁగల కారణ మిపుడు గ్రహించి యుందువు; కావున నేను నిర్దోషిననుచున్నాను. నాపై నీకుఁగలిగినది కేవల మిథ్యాసందేహముకాదా ?

ఇఁక మిగిలినది స్కాట్లండు విషయము. యార్కునగరవాసియగు జార్జిహేమిల్టనను ధనవంతునితో నాకు గాఢమైత్రి గలదు. ఆవ్యక్తి యొకనిమంత్రణోపలక్ష్యమున నొకనాడు నాగృహమున కేతెంచెను.

అపుడు మేరియాతోఁ బరిచయ మారంభమయినది. ఆపరిచయ ఫలితము మేరియా హేమిల్టనుల వివాహరూపమునఁ బరిణమింపవలసి వచ్చినది; కాని యావివాహము హేమిల్టను ఇచ్ఛావిరుద్ధముగనైనది. ఏలయట్లు కావలసివచ్చినదో వెల్లడించుటకు సమయ మవసరము. కావున నిపుడు వెలువరింపఁ దలంచుటలేదు. నేను స్కాట్లండువెళ్ళి యావివాహకార్యమును నిర్వహింపవలసివచ్చినది. ఇందువలన నేనచటి నుండి వచ్చుటలోఁ గొంత యాలస్యమయినది.

హేమిల్టను ధనవంతుఁడు. అతనిసంపత్తి యధికము. మేరియాను వివాహమాడక పూర్వ మతఁడవివాహితుఁడు. చట్టము ననుసరించి మేరియా సంతాన మతనిసంపత్తి కుత్తరాధికారము వహించును. కొన్నివత్సరములకుఁ బూర్వము హేమిల్టను కేరీహారియట్టను పేరుగల యొకస్త్రీ పాణిగ్రహణ మొనర్చియుండెను. కాని శాసనము దానిని వివాహముగఁ బరిగణింపలేదు. ఇందువలన మేరియాను, ఆమె చిన్ని బాలుని జంపవలయునని హేమిల్టను, అతని పూర్వస్త్రీ జాతపుత్రుఁడగు రిచర్డు ప్రయత్నించుచుండిరి. మేరియాను వివాహమాడిన రాత్రి నుండియు హేమిల్టను, అదృశ్యుఁడయ్యెను. నేను బలపూర్వకముగ మేరియా నతనికి శాస్త్రసమ్మత వివాహ మొనర్చితిని. అందువలన నతఁడు నాయందనిష్టుఁడై ప్రతీకార మొనర్ప సంసిద్ధుఁడయ్యెను. నేనీ లోకమున నున్నంతవఱకు మేరియాను హత్యయొనర్చుట కఠినకార్య మని తలంచి నన్నుజంపుట కెందఱినో దుష్టుల నియుక్త మొనరించి యుఁ గృతకార్యుఁడుగాక నాపయి నీకృత్రిమాభియోగము నారోపింపఁజేసి యున్నాఁడు. నీమిత్రుఁడగు నొకని యుత్తేజనసాహాయ్యముల రిచర్డుత్సాహవంతుఁడై యున్నాఁడనికూడ నేనెఱుఁగకపోలేదు.

నిశ్చయము హేమిల్టను జీవితుఁడు. నాదోషము దూర మొనర్చుకొనుట కేవిషయములఁ దెలుపుచుంటినో వానిని విశ్వసించెదవని యెం

చెదను. నేను జెప్పవలసినదిఁక నేమియు లేదు. మానవజీవన మసంపూర్ణము; భ్రమప్రమాదయుక్తము, దోషనిలయమునని యిదివఱకుఁ జెప్పియుంటిని. మఱియు నిపుడు చెప్పుచుంటిని. నిను వివాహమాడుటలో నేనేమయిన దోషము గావించియుంటినేని, అది యజ్ఞానజనితము. కావున ననుమన్నింపుము. జరిగినలోపమును సంస్కరించుకొనవచ్చును. విలియమును సౌఖ్యపెట్టుట కింకను సమయమున్నది. ఈజగత్తునం దివుడుగూడ నీవు సౌఖ్యపడుటకుఁ బూర్ణావకాశమున్న యెడల దానిని దప్పక నెరవేర్పవలయుననియే యీశ్వరనికటమున నేనొనర్చెదు, ఏకమాత్రప్రార్థనము."

పేంబ్రోకు."

పత్రముసమాప్తపఱచి క్లిఫుపాట్రానుగాంచ నామె యశ్రుపూర్ణనయనములతో నీశ్వరుని బ్రార్థించుచున్నది. సుమారొక పదినిముసములట్లుండి పిమ్మట నాతో నిట్లనెను—"హా! నేను భ్రమించితిని. పేంబ్రోక్! నను రక్షింపుము."

ఇటుపిమ్మట నామె యేమియు మాటాడలేదు. కనులమూసికొనెను. మరుక్షణమున డాక్టరు చార్లెసు గదిఁ బ్రవేశించెను. రోగిణినిగాంచి యాయన యిట్లనెను—"మూర్ఛవచ్చినది."

౧౮

హత్యాభియుక్తుఁడగు లార్డు పేంబ్రోకు

(టైమ్సుపత్రమునుండి యుద్ధృతము)

9 మే 1835

సమగ్రాంగ్లేయ సమాజమున కధికశ్రద్ధాభాజనుఁడు, విద్యావంతుఁడు, దయాదాక్షిణ్యాది గుణాలంకృతుఁడునగు లార్డుపేంబ్రోకు నేడు సామాన్యాభియుక్తుని చందమున న్యాయస్థానమునం దుపస్థితుఁడయ్యెను. న్యాయస్థానమున నాసౌమ్యమూర్తిని గాంచువారెల్లరు నిట్టియపరాధమెన్నఁడొనర్చియుండఁడని యనకమానరు.

మావిశ్వాసము నదియ. న్యాయస్థానమంతయు లోకపరిపూర్ణము. వారన్ హేస్టింగ్సుపై రాఁబడిన యభియోగవిచారణమున నిట్లే జనాకీర్ణమైయుండెను. పిమ్మట మఱే యేయభియోగమున నింత జనమును గాంచియుండలేదు.

పేంబ్రోకు తన పక్షమున సమర్థించుటకే బారిస్టరును నియమించలేదు. ఆయన యిట్లనుచున్నాఁడు:—"నేను నిర్దోషిని. నన్నీశ్వరుఁడు రక్షించును."

ఏమయిన గానిండు, యభియోగము విచారాధీనమైనపిమ్మట నెట్టిమంతవ్యమును బ్రకటించుట వ్యర్థము; కాని యొకవిషయము జెప్పకుండ నుండఁజాలము. న్యాయాధిపతియగు లార్డుకోల్బర్కునుగూర్చి మేము చెప్పునది యేమియు లేదు; కాని జూరీలందఱుఁ బిర్యాదీచే నెన్నుకొనఁబడినవారు. జూరీల నెన్నుకొనుటకు పేంబ్రోకనమ్మతిని బ్రకటించుచున్నాఁడని వింటిమి; కావున జూరీలందఱుఁ బిర్యాదీ పక్షమువారని చెప్పనక్కఱలేదు. ఇట్లగుట నొక్కొక్కప్పుడు విషమఫల ముత్పన్నమగుచుండును. ఎట్లయిన జరుగనిండు; సంక్షిప్తాభియోగవివరణ మీక్రిందఁ బ్రకటించుచుంటిమి:—

పిర్యాది బారిష్టరైన విఖ్యాతుఁడగు, ఎడ్మండు పార్కర్ అభియోగము నవతారణ మొనర్చుచునిట్లు చెప్పెను:—"అభియుక్తుఁడు, ఇంగ్లండునందొకానొక సుప్రసిద్ధుఁడు; విద్యా ధనగౌరవాదుల శ్రేష్ఠుఁడు; రాజపరివారమున నీయనకు మానసమ్మానములు గలవు. పార్లమెంటు మహాసభయం దీయన వక్తృత బహుమూల్యముగను, హృదయగ్రాహ్యముగను దలంపఁబడుచుండును. ఈయన యుశ మమెరికా

యైరోపాఖండములయందంతటను వ్యాపించియున్నది—"

ఈసమయమున లార్డు పేంబ్రోకాయన నాతంకపఱచి యిట్లనెను:—"మహాశయ! న్యాయస్థానమున వ్యక్తిగత వ్యర్థప్రశంస నవకారణ మొనర్చి సమయమును నష్టపఱుప నవసరమేమి?"

"ప్రభూ! ఈవాక్యములు మీహృదయమున కాఘాతము గలిగించునని నేనుదలంచి యుండలేదు. మీవంటి సుప్రసిద్ధవ్యక్తి నభియుక్తశ్రేణిని గాంచి మిగులదుఃఖితుఁడ నగుచున్నాను; కాని కర్తవ్యపాలన మత్యంత కఠినకార్యము. మీరొక ప్రసిద్ధిఁ జెందిన వ్యక్తులైనప్పటికిని నేను మీయెడ విపత్త్యాచరణ మొనర్పవలసి వచ్చుచున్నది. ఏలయన మీరునరహత్యా రూపమహాపాపమున లిప్తులగుట సత్యమని నాకుఁ బూర్ణవిశ్వాసము గలిగియున్నది. నేడున్యాయస్థానసముఖమున మేమునిలుపఁ బోవుసాక్షులవలన నీహత్యాకాండ మెంత నృశంసతగ నొనర్పఁబడినదో స్పష్టప్రమాణితము కాఁగలదు. మానవహృదయ మొక ప్రక్క పాషాణ సదృశ కాఠిన్యమును బొందియున్నను మఱియొక ప్రక్క కుసుమ సదృశకోమలత్వమును గలిగియున్నది. అత్యంత నిష్ఠురుఁడైన హంతకుని చిత్తమపుడపుడు పాపాచరణమున విచలితమగుచుండును. అత్యంతపాపాత్ముని హృదయమున నొకానొక విశేషఘటనమున నాకస్మికపరిణామము జూడఁ బడుచుండును. నేనట్టిఘటనముల నెన్నిటినో యెఱుంగుదును. వానినన్నిటినిట వచించుట యనావశ్యకము. అభియుక్తుఁడు పరమధార్మికుఁడు, దయాళువునని సాధారణ ప్రసిద్ధియున్నది. ఆయనతన మిత్రుఁడగు జార్జిహేమిల్టనును లోభపెట్టి స్కాట్లండు తీసికొనిపోయెను. అచటనొక సాధారణ విషయమున నిరువురకు వివాదము గలిగినది. ఫలముగ పేంబ్రోకు దయార్ద్రహృదయము ప్రతిక్రియ నొనర్పవ్యాకులముఁ జెందెను. ఇటుపిమ్మట హేమిల్టనెట్టినిష్ఠురతతో హత్యగావింపఁ బడెనో వినినయెడల మనశరీరముల యందలి రక్తము ఘనీభవింపఁ గలదు. కాని యభియుక్తుని చిత్తమాసమయమునఁ దిలమాత్రము విచలితముగాక పోవుటయాశ్చర్యము. పాపముల నొనర్చుచు నేహృదయము కఠినమై పోవునో యాహృదయము కఠోరనిష్ఠురాచరణమున ననేకసమయములవిగళితమగుచుండును. అయినను పేంబ్రోకు హృదయము విగళితము కాలేదు. అభియుక్తుఁడు నాకు బూర్వపరిచితుఁడు గాకుండెనేని నేడాయనను పురాతనపాపియనియు, నరహంతకుఁడనియు, మీకుఁ బరిచయముఁ జేసియుందును. సామ్రాట్టుకానిమ్ము, సామాన్యుఁడు కానిమ్ము, నరహత్యా రూపమహాపాపమున కొకేవిధమయిన దండనమును చట్టమువిధించుచున్నది. ఆంగ్లేతిహాసమున నీఘటనమున లీనముకాదు. పేంబ్రోకు ఇగ్లండునందొక ప్రసిద్ధవ్యక్తియగుటచే జూరీలయందెందరో యాయనమిత్రులుండుట సంభవము కాకపోదు. మిత్రకాతరముఖమును గాంచి దయార్ద్రహృదయులగుటకిది స్థానము కాదనిస్మరణమున నుంచుకొన వారిని బ్రార్థించుచున్నాను. వారిటకు కఠోరకర్తవ్యపాలన మొనర్పవచ్చియున్నారు. అభియోగారంభమున వ్యర్థవాగ్జాలముతో న్యాయాధిపతి చిత్తము నాకర్షించుట నాయిచ్ఛకాదు. నేనేవిషయములఁ జెప్పియుంటినో వానిని నేడు ప్రమాణిత మొనర్చి న్యాయస్థానమునకును, జనసమాజమునకు జూపఁగలను."

ఇటుపిమ్మట వాదియగు రిచర్డిట్లు శపథమొనర్చెను:—"నాపేరు జార్జిరిచర్డు; తండ్రిపేరు జార్జిహేమిల్టను. నేడు న్యాయస్థానసముఖమున నభియుక్తుఁడగు పేంబ్రోకు నాపితృహంతకుఁడని ఘోషణమొనర్చుచున్నాను. సాక్ష్యద్వారమున ఘటనము సత్యమని ప్రమాణిత మొనర్చెదను."

తరువాత నభియుక్తుఁడగు పేంబ్రోకును విచారకుఁ డిట్లు ప్రశ్నించెను:— "పేంబ్రోక్! తామింగ్లండునం దతి పూజనీయులగుగను,

విజ్ఞానులరుగను, బరిగణింపఁబడుచున్నారు. ఇంగ్లండునందలి ధనికులు, దరిద్రులు, పండితులు, మూర్ఖులు, అందఱు మీకత్యంత శ్రద్ధాభక్తుల నర్పించెదరు. నేడభియుక్తశ్రేణిని మిముఁగాంచి శోకమున మ్లానవదనులై యున్నారు. కర్తవ్యానురోధమున నేడు మీయభియోగము నిరపేక్షాభావమున నేను విచారింపవలసి యున్నది. కావున మిమ్మీ ప్రశ్న నడుగుచున్నాను—"మీరీయభియోగమున దోషులా!"

పేంబ్రోకు గభీరావిచలితభావమున నిట్లు ప్రత్యుత్తర మిచ్చెను:- "హేమిల్టనును హత్యయొనర్చి నాహస్తమును గళంకిత మొనర్చుకొని యుండలేదు."

"మీరు స్వయముగఁ జేయక యితరులవలనఁ జేయించితిరా?"

"ఇతరునివలనను హత్యనుజేయించి యుండలేదు."

"మీరు స్పష్టశబ్దముల మీదోషమున స్వీకార మొనర్చెదరా?"

"అవును"

పిమ్మట ప్రథమసాక్షియగు స్మిత్తును బిలిచిరి.

అతఁడిట్లు చెప్పెను:—"మాసము లేడింటికిఁ బూర్వ మొకానొక నాటి రాత్రమున నేనును, నామిత్రుఁడగు మార్లీయుఁగలిసి లండను నుండి హార్బరునగరమునందలి టోనదిని జేపలఁబట్టుటకై పోతిమి. ఆరాత్రి పదిగంటలసమయమున మేము పేంబ్రోక్, హేమిల్టన్, మఱి యొక స్త్రీ ముువ్వురుఁగలిసి వివాదపడుచుండుటఁ జూచితిమి. కొంత సేపటికి పేంబ్రోకు హేమిల్టనును భూతలమునఁ బడఁద్రోచి వక్షమున నాసీనుఁడై యుండుటను గాంచితిమి. అటుపిమ్మట నాయనను హత్య యొనర్చి శవమును టోనదియందుఁ ద్రోయుటఁ బరికించితిమి. త్రోయు నప్పుడయిన నీటిశబ్దమును మేము స్పష్టముగ వింటిమి. ప్రథమమున పేంబ్రోకు మమ్ములనుజూచి యుండలేదు. మేము దూరమున నిలిచి యాయనకార్య కలాపముం గాంచితిమని యనంతరము తెలిసికొని

పిస్తోలును జేతఁగొని మావైపునకు వచ్చెను. ప్రాణభయమున మేమా స్థానమునువీడి పలాయనులమైతిమి. లండనునగరమునకువచ్చి మమ్ముఁ జంపుటకు దుష్టుల నియుక్త మొనరించెను. ఆయన సుప్రసిద్ధుఁడు— ఎందఱో మనుష్యులున్నారు—ఎంతయో ధనమున్నది. ప్రాణములు దక్కించుకొనుటకు మేము పారిస్సునగరమున కేగితిమి. ఆయనభారత దేశమునకు వెడలినపిమ్మటఁ దిరుగ మేమిటకు వచ్చి పోలీసుఉద్యోగుల యెదుట సాక్ష్యమిచ్చితిమి."

న్యాయాధిపతిసాక్షిని వివిధములగుకూట ప్రశ్నముల నడిగి ప్రత్యుత్తరముల వ్రాసికొనెను.

న్యాయాధిపతి పేంబ్రోకు నిట్లడిగెను —"సాక్షి నేమయిన నడిగెదరా?"

లార్డుఎలెను లేచి యిట్లనెను—"అనంతరమడుగఁదలంచి యుండు టనే మేమిప్పుడేమియు నడుగఁజాలము."

"స్వయముగ నభియుక్తుఁడు తన యభిప్రాయమేమియుఁ బ్రకాశ మొనర్పనపుడు మీరట్లన నెట్టియధికారమును లేదు."

"అభియుక్తుఁడు వివిధములగు మానసిక యంత్రణములఁగష్ట మనుభవించుచున్నాఁడు. ప్రత్యుత్తర మేమీయవలయునో యూహింపఁజాలకున్నాఁడు. ఈయభియోగమున నేను న్యాయవాదిగ నియుక్తమై యుంటినని న్యాయాధిపతులకుఁ దెలిసియుండకపోదు. కావున పేంబ్రోకుపక్షమున సమర్థించుటకును, ప్రశ్నించుటకును నాకుఁబూర్ణాధికారమున్నది."

టోనదీపరిసరగ్రామవాసులగు రస్, డెవీ యను నిరువురు కృషికులువచ్చి సాక్ష్యమిచ్చిరి. సుమారాఱుమాసములకుఁ బూర్వమొకనాటిరాత్రి 9 గంటలవేళ నిరువురు లార్డులు నొకస్త్రీయుఁ గలిసి విహరించుటను వారుగాంచిరి. కొంతసేపటికి వారిరువురియందు వాదవివాదము

లారంభమైనవి. పూర్వకథిత స్త్రీ వారి మధ్య నిలిచి జగడము నాపఁ బ్రయత్నించెను. లాభము లేకపోయినది. మరుక్షణమున నదియందొక భారపదార్థము విసరబడినట్లు శబ్దము వినవచ్చెను.

పిర్యాది బారిష్టరు ఎడ్మండుపార్కరు పేంబ్రోకువైపున కంగుళి నిర్దేశించి యాయిరువురి సాక్షుల నిట్లడిగెను:—“మీరా రాత్రి గాంచిన ధనికు లిరువురి యాకృతులలో నీయన యాకృతిగలదా?”

“నిశ్చయముగ నిట్టివాని నొకనిని మేముగాంచియుంటిమి.”

న్యాయాధిపతి వివిధములగు ప్రశ్నముల నడిగి సాక్షు లొసంగిన ప్రత్యుత్తరములను వ్రాసికొనెను.

మానవకంకాళ మెవనికి లభించినదో యామత్స్యవేంధకుని సాక్ష్యముఁదీసికొనఁబడినది.

ఇటుపిమ్మట రక్షకభటులచే నామానవకంకాళము న్యాయస్థానమునకుఁ దేబడెను. వెంట లండనునగరపు దాతవ్యచికిత్సాలయమునకుఁ బ్రధానుఁడైన డాక్టరు కేజీకన్నింగుహాము సాక్ష్యమీయవచ్చెను. ఆయన యిట్లనెను:—“సుమారు పండ్రెండేండ్లకుఁ బూర్వము జార్జిహేమిల్టనునకుఁ జికిత్సఁజేయ యార్కునగరమునకు నను గొంపోయియుండిరి. అయన శిరమున నొక భీషణమయిన యస్త్రాఘాతమునప్పుడుగాంచితిని. కొన్ని నెలలవరకాయాఘాతమునకు జికిత్సఁజేసి యాయనకు స్వస్థతఁ గలుగఁ జేసితిని.”

న్యాయాధిపతి యిట్లనెను:—“ఎందువలన నీయస్త్రాఘాతము గలిగెనని మీరప్పుడాయన నడిగితిరా!”

“అడిగియుంటిని. ఒకప్రతిద్వంద్వితో ద్వంద్వయుద్ధముచేయుచుండ నాగాయమయ్యెనని చెప్పియుండెను.”

“సంక్షిప్తముగ నాగాయమునుగూర్చి వర్ణింపుఁడు.”

“ఆగాయము శిరమధ్యమునుండి కపాలము వైపునకు బొడవుగ

నుండెను. గాయములో తరంగుళమున్నది. శిరమును ఛేదించుకొని శల్యముల కాగాయమంటినది.”

“మీసముఖమునఁగల నరకంకాళశిరమునఁగల యాఘాతచిహ్నమును బరీక్షించి దీనికిని పూర్వకథితాఘాతమునకును, భేదమున్నఁ దెలుపుఁడు.”

డాక్టరు కంకాళపరీక్షచేసి యిట్లనెను:—“భేదములేదు. ఇది జార్జి హేమిల్టను అస్థిపంజరమని నాయభిప్రాయము.”

ఇటుపిమ్మట సాక్షి ననేక విధప్రశ్నముల నడిగి ప్రత్యుత్తరముల న్యాయాధిపతి లిఖించెను. తిరుగ రేపు విచారణ మారంభ మగునని తెలిపి న్యాయాధిపతి నాటికి న్యాయస్థాన కార్యమును ముగించెను. పేంబ్రోకు ఖడ్గహస్తులయిన భటుల యావరణమున మరల కారాగారమున కంపఁబడెను.

9-మే 1835.

నేఁడు విచారణాలయ మంతయు ప్రజాసమూహమావరించెను. నగరమునందలి ప్రతిష్ఠితపురుషులందఱుఁ దార్కికరూపమున నుపస్థితులైరి. మహామాన్యులగు రాజుగారిపక్షమునఁ గొందఱు మంత్రులు శ్రోతృరూపమున విచ్చేసిరి. రాజపరివారము నందలి కొందఱు స్త్రీలు స్థానాభావమున దినమంతయు నిలిచి యుండవలసివచ్చినది. జనులందఱు నభియోగమున వ్యస్తులై యుంటఁజేసి యెవ్వరు వారివైపుఁ జూచి యుండలేదు.

పదునొకండు గంటలకు పేంబ్రోకు భటులచే నావరింపఁబడి న్యాయస్థానముం బ్రవేశించెను. ఈసమయమున న్యాయాధిపతియు విచ్చేసి తన యాసనమలంకరించెను.

పిర్యాది బారిష్టరు న్యాయాధిపతిని, జూరీలను సంబోధించి యిట్లనెను:—“ఎట్టి నృశంసతతో జార్జి హేమిల్టను నభియుక్తుఁడయిన పేం

ప్రోకువలన నిహతుఁడయ్యెనో మీరు చక్కఁగఁ దలంచియుండవచ్చును. మనుష్యు నీవిధమున నిర్మమత్వమునఁ జంపుటను గూర్చి యెన్నియో సారులు వినియుంటిమి; కాని విశ్వసించుటలేదు. వర్తమానఘటన మాయవిశ్వాసమును దూరమొనర్చుచున్నది. అభాగ్యుఁడగు హేమిల్టను నిష్ఠురహృదయుఁడుఁ గపటబంధువునగు పేంబ్రోకువలనఁ జంపఁబడెననుట కించిన్మాత్రము సందేహము లేదు. సాక్ష్యసామంజస్యమున నిది బాగుగఁ బ్రమాణితమైనది. ఇఁక నొకవిషయము జిజ్ఞాస్యము కావలసియున్నది. పేంబ్రోకేల యీహత్య యొనర్చెను? హత్యయొక్క పెట్టునఁ బ్రమాణితమగుచున్నపుడు దాని కారణములు చూపనిండు చూపకపోనిండది యంత యవసరవిషయముకాదు. అయినను నీవిషయమున మాకడ నెన్నియో యుదాహరణములున్నవి. అవసరమయినపుడు వానిని జూపెదము; కాని వెనుక మీకు సంశయోత్పాదనము గాకుండ హత్యాకారణముల నిపు డుల్లేఖించుట యుక్తి యుక్తమని భావించుచుంటిని.”

“ప్రపంచమునం దింతవఱకెన్నియో, హత్యలు నాత్మహత్యలు జరిగియున్నవి. విచారించినయెడల వానియందధికాంశమునకు మూలము స్త్రీలై యున్నారు. వర్తమానఘటనమునకు మూలమొకకుచరిత్రయగు స్త్రీయైయున్నది. ఆమెనామము మేరియా లూయిసా. ఆమెతండ్రినామము మే మెఱుఁగఁ జాలకపోతిమి. అట్టియసచ్చరిత తండ్రినామముఁ దెలిసికొన నవసరములేదు. పోనిండు, ఆవిషయములనెత్తి న్యాయస్థానమును గలుషితమొనర్పకుము. ఈమేరియా లూయిసాతో పేంబ్రోకునకుఁ బరిణయమైనది. కామాతురహృదయ మెల్లపుడుఁ బాపపంకిలము. మేరియా పేంబ్రోకు ఆదరణమునకుఁ దృప్తిఁజెందక గుప్తభావమున జార్జి హేమిల్టను నెడఁ బ్రణయాభిలాషిణియయ్యెను. పేంబ్రోకీవిషయ మెఱిఁగి హేమిల్టను కనేక లోభములఁ గల్పించి హార్బరునగరమునకుఁ

గొనిపోయెను. అనంతర మేమిజరిగినదో, యదిన్యాయస్థానమునఁ జెప్పఁబడియే యున్నది. సాక్షు లేస్త్రీనిగూర్చి చెప్పియుండిరో యామె మఱి యెవ్వతెయుఁగాదు. మేరీయాలూయిసాయే.”

“మేరియాలూయిసా నభియుక్తుఁ డీసమయమున వశమొనర్చుకొని యున్నాఁడు. ఆమె యిపుడెచట నున్నదో ప్రయత్నించియు మే మెఱుఁగఁజాలక పోతిమి. అందువలన నామె నీన్యాయస్థానమున నుపస్థిత నొనర్పవలయునను నిచ్ఛ నెరవేర్చుకొనఁ జాలకుంటిమి. అవసరమయినచో న్యాయపీఠమామెను అభియుక్తుని ద్వారమున రప్పింపగలదు. కాని మేమామెసాక్ష్యము మాపక్షమున నుండునని విశ్వసింపము. ఆమె యీసమయమున నభియుక్తుని పక్షమునఁ జెప్పునని మాపరిపూర్ణ విశ్వాసము.”

అంతమున నేను జెప్పునదిదియ. అభియుక్తుఁడింగ్లండునందొక ప్రతిభాశాలియగు వ్యక్తి. ఆయన వాస్తవముగ దోషియైనను, అనేకమందిసానుభూతిని బ్రకాశమొనర్పక యుండజాలరు. జూరీలయందు నట్టివారుండ వచ్చును. ధర్మపీఠపార్శ్వమునఁ గూర్చుండి నేడు కర్తవ్యపాలన మొనర్చుటకు వచ్చియుంటిమిగాని, బంధుత్వము నాదరించుటకుగాని, శత్రుత్వముఁ దీర్చుకొనుటకుఁగాని రాలేదని వారుస్మరింపవలయును. అభియోగ మత్యంత భయానకము గాకున్న నిట్లనవలసిన యవసరము కాకుండెడిది.”

పిర్యాదీపక్షసాక్ష్యము సమాప్తము. ఇటుపిమ్మట అభియుక్తపక్షపు బారిష్టరు పిలువబడెను. దుఃఖకరవిషయము! ప్రత్యుత్తరముగ పేంబ్రోకిట్లనెను—“నాపక్షమున నెవ్వరు బారిష్టరులు లేరు. కేవలము ధర్మము నాసహాయము.”

పిర్యాదిపక్షీయులీవాక్యములాలించి నవ్వఁదొడఁగిరి.

విచారకుఁ డభియుక్తునిట్లడిగెను—“తిరుగ నొకసారియడుగు

చున్నాను—మీరుదోషులా నిర్దోషులా?"

"నేను నిర్దోషిని."

అంతట 'క్లార్కు ఆఫ్ ది క్రౌన్' నిమ్నలిఖితాభియోగమును జదివెను:—

"పేంబ్రోకను నీవు యార్కువాసియగు జార్జిహేమిల్టనును హత్య గావించిన యభియోగమున నపరాధివైతివి. పిర్యాదిపక్ష సాక్ష్యము వలన నీవు నిజముగ దోషివని న్యాయస్థానము విశ్వసించినది. ఇందున నీపయి హత్యాభియోగము స్థిరపరుపబడినది. నీవేమార్గముననైన నేర దూరుఁడవు గాఁ బ్రయత్నింపవచ్చును."

హత్యాభియోగమును విని సకలజనులు స్తంభితులైరి. విచారకుఁడు న్యాయస్థాన కార్యములు ముగించి వెడలిపోయెను. పేంబ్రోకు కావలి వాండ్రచేఁ బట్టుఁబడి కారాగారమునకుఁ దీసికొని పోఁబడెను. పేంబ్రోకు మిత్రులు మలినముఖముల నిండ్లకుఁ జనిరి.

10 మే 1835.

పేంబ్రోకు తన పక్షమున నేమిచెప్పునోయని విన నాతురతతో నినక మొన్నటికంటె జనము నేడధికముగనుండిరి. ఇంగ్లండు నందలి ప్రసిద్ధ పురుషులు, మంత్రి, సభాసదులు, గొప్ప వార్తాపత్రికావిలేఖకులు, రాజ పరివారులు మొదలగు నందరు నుత్సుకహృదయమున నాయనవాఙ్మూలమునువిన నుపస్థితులైయుండిరి.

విచారకుఁడు తన యాసన మధిరోహించు నప్పటికిఁ బదునొకండు గంటలైనది. న్యాయస్థాన నియమానుసారము పేంబ్రోకుతో నందఱు లేచి యాయన కభివాద మొనర్చిరి. చిరప్రథానానుసారము వారికందఱికిఁ బ్రత్యభివాదన మాచరించెను; కాని పేంబ్రోకు వైపున కొకసారియైన నాయన కన్నెత్తి చూడలేదు. ఆహా! భాగ్యహీనున కిట్టిగతి సంభవ మగును గాఁబోలు!

న్యాయాధిపతి జూరీలు తమతమ యాసనముల నలంకరించిన యనంతరము పేంబ్రోకు లేచి న్యాయాధిపతిని సంబోధించి చెప్ప మొదలిడెను—"నాప్రభూ! మీరు చట్టముననుసరించి నాపై హత్యాభియోగమును మోపియున్నారు. ఇందువలన నిపుడు నేనేమిచెప్పుటయు నుచితము కాకపోదు. నాపక్షమున బారిష్టరులు లేకపోవుటకు చాల మంది యాశ్చర్యపడి యుందురు; కాని నిర్దోషుల కీశ్వరుఁడే సహాయ మగునని విశ్వసించుచున్నాను. కేవల మీవిశ్వాసమున నేనే వ్యవహార జీవుని నిందు నియుక్తమొనరించి యుండలేదు. నేనిపుడు లిఖిత వివరణమును, జ్ఞానముననను, ధర్మముననను సత్యమని భావించుచు నీమహాప్రతాపాన్విత న్యాయస్థానమున కర్పించు చున్నాను."

వివరణపత్రము న్యాయాధిపతి హస్తమున కర్పింపఁబడెను. 'క్లార్కు ఆఫ్ ది క్రౌన్' సకలజనసమ్ముఖమున నుచ్చస్వరమునఁజదివి న్యాయాధిపతికిని జూరీలకును వినిపించెను.

"రిచర్డు సాక్ష్యమునం దధికాంశ మసత్యమున్నను బూర్తిగ సత్యము కాదు.

"జార్జిహేమిల్టను నామిత్రుఁడు. నేనతని నొక ప్రయోజనమున నిమంత్రణ మొనర్చి హార్బరునగరమునకుఁ బిలుచుకొని పోయియుంటిని. అటనొక విశేషకారణమున నాతోనతనికి వివాదముకలిగినది. పిర్యాదీ పక్షమునందలి సాక్షు లేదినమురాత్రి నేను, హేమిల్టను, ఒక స్త్రీ ముగ్గురముఁగూడి సంభాషించుటను టోనదీతీరమునఁ గాంచితిమనిరో, ఆసమయమున మేముగాక మఱి ముగ్గురు సంభ్రాంత మిత్రులు నుండి యుండిరి. నాయిచ్ఛానుసారము హేమిల్టనొక విశేషకార్యముఁగావించి యుండెను. ఆకార్యమెన్నఁడు నాయన చేయనిచ్ఛించినది గాకపోవుట వలన నీఘటనము గలిగి యీయభియోగము నుత్పత్తి యొనర్చినదని చెప్పుట నిష్ప్రయోజనము. హేమిల్టను పక్షమున నేనత్యాచార మొనర్చి

తినని తలంపఁ బడినను రెండవ పక్షమున నొక సరళాత్మమానమర్యాదలను మాత్రము కాదు. కేవలము జీవనము సంరక్షించుటఁ గాంచినచో నాకర్తవ్యమును జేసితిరని యనకమానరు.

మాసముఖమునుండీ హేమిల్టను, ఉత్తేజితభావమున మమ్ములఁ జంపెదనని భయపెట్టిపోయెను. నాటినుండియు నాతఁ డదృశ్యుఁడు. నిమ్నలిఖితవ్యక్తుల ద్వారమున నా రాత్రి మాసముఖమునుండి హేమిల్ట నారోగ్యవంతుఁడుగ వెడలిపోయియుండెనని ప్రమాణితము కాఁగలదు. నేనామరుచటి దినము హార్బరు నగరమును విడిచివచ్చితిని.

మేరియా లూయిసా యను రమణితో నాకు జఘన్యసంబంధ మున్నట్లు పిర్యాదపక్షమునఁ జెప్పఁబడినది. అది కేవల మసత్యము.

సాక్షుల పేరులు.

1. పాదిరీ యెడ్మండుమిల్.
2. బారిస్టరు హెన్రీపౌలర్.
3. ,, డేవిడ్‌కావెల్.

(హస్తాక్షరములు)
పేంబ్రో

నేటికి న్యాయాలయము మూయఁబడినది. రేపు విచారణము తిరుగ జరుగును.

11 మే 1835.

యథాసమయమున న్యాయాధిపతి జూరీలువచ్చి తమతమ స్థానముల నలంకరించిరి. నేడును గతదినములవలె న్యాయస్థానము జనాకీర్ణము; కాని యభియుక్తుని పార్శ్వమున భారతదేశమునందలి సుప్రసిద్ధాపరాధ పరిశోధకోద్యోగియగు కృష్ణజీరఘుపంతు మాత్ర మగపడుట లేదు.

అంత న్యాయాధిపతి ఆజ్ఞానుసారము, అభియుక్తుని ప్రథమసాక్షి పాదిరీ యెడ్మండు మిల్ సాక్షులునిలుచు స్థానమున నుండి యిట్లు చెప్పెను:—"గతవర్షము జనవరి 11 వ తేదీనాటి రాత్రి టోనదీతీర

మున మేరియాలూయిసా, జార్జిహేమిల్టను, లార్డుపేంబ్రోకులతో బారిస్టరు హెన్రీపౌలర్, డేవిడ్‌కావెల్ నేను నుంటిమి. మాసముఖమున హేమిల్ట నొక విశేషాంగీకార పత్రముపై సంతకముచేసి యుండెను. అతఁ డైచ్ఛికముగ దానిని జేసియుండలేదనుట వాస్తవము. ఇందున పేంబ్రోకుపై నతఁడు బదులుదీర్చుకొందునని భయపెట్టి ప్రస్థానమొనర్చెను. పోవునపు డతఁ డారోగ్యవంతుఁడుగ నుండుటను మేము జూచితిమి. ఆసమయమున నతఁడు పేంబ్రోకువలన హతుఁడగుట మేము గాంచలేదు."

పిర్యాది బారిస్టరు ఉపర్యుక్తసాక్షిని విమర్శింప నీవిధముగఁ జెప్పెను:—"మేరియా పేంబ్రోకులమధ్య నెట్టి యసత్సంబంధములేదని నేను బాగుగ నెఱుఁగుదును; కాని కలసంబంధముఁ దెలుప నాకిష్టము లేదు. ఏలయన:—ఈయభియోగమున కది సంబంధములేదు. ఆయంగీకారపత్ర మేమియో తెలుపఁజాలను. హేమిల్టను మేరియాల సంబంధము వెల్లడింప నసమర్థుఁడను."

ఇట్టుపిమ్మట బారిస్టరు హెన్రీపౌలరును బిలిచిరి. ఆయనవచ్చి పాదిరిమిల్ చెప్పిన విషయముల సమర్థించెను. హేమిల్టన్ పేంబ్రోకు వలనఁ జంపఁబడలేదని ఆయన స్పష్టముగఁ బలికెను.

మూఁడవసాక్షి బారిస్టరు డేవిడ్ కేవెల్ వచ్చి పూర్వోక్తసాక్ష్యమును సమర్థించెను.

ఈసమయమున పిర్యాది బారిస్టరు చిఱునగవున న్యాయాధిపతిని లక్షించి యిట్లనెను:—"అభియుక్తుని ఉక్తియు, సాక్షుల సంభాషణము, నున్మత్తప్రలాపములుగ నున్నవి. ఇవి సత్యసాక్ష్యస్వరూపముగఁ దీసికొనవీలులేదు. న్యాయస్థాన మిప్పటికిజరిగినవిషయమును గ్రహించియుండునని నాపూర్ణవిశ్వాసము. ఏయే ప్రశ్నములకుఁ బ్రత్యుత్తర మిచ్చినచో నీయభియోగ మభియుక్తుని సాక్షులద్వారమునఁ బ్రమా

ణీతమగుట కవకాశము గలదో యాయాప్రశ్నములకుఁ బ్రత్యుత్తర మీయ వారు నిరాకరించియున్నారు. వారిందులకు బాధ్యులము గామనికూడఁ జెప్పియున్నారు. అట్టి యశ్లీలగర్భితము లయిన ప్రత్యుత్తరములవలన హత్యస్పష్టముగఁ బ్రమాణీకృత మగుచున్నది. ఇందువలన నేనేమియు నితరప్రశ్నముల నడుగలేదు."

నేడింతవఱకు జరిగిన యనంతరము న్యాయాలయము మూయఁబడినది. పేంబ్రోకు ప్రహరులచేఁ జుట్టఁబడి మలినముఖమున కారాగృహమునకు వెడలిపోయెను.

12 మే 1835.

నేడు న్యాయాధిపతియు, జూరీలు యథాసమయమున విచ్చేసి తమ యాసనముల గ్రహించిన యనంతరము కృష్ణజీరఘుపంతు, అనాహ్వానముగ సాక్ష్యస్థానమునకువచ్చి నిలిచెను. ప్రశస్తలలాటము, తేజఃపుంజమయిన దృష్టిగల యాసౌమ్యమూర్తిని గాంచినలోడనే ప్రత్యేకదర్శకుని మనమునను భావాంతరమైనది. విశేషించి పేంబ్రోకుమిత్రులు మిక్కిలి యాశాపూరితులైరి.

కృష్ణజీ యిట్లనెను:—"నేను బ్రిటిషు దొరతనమువారిచే భరతఖండమున లార్డుపేంబ్రోకును శత్రువులనుండి సంరక్షించుటకు నియుక్తమై యుంటినని న్యాయస్థాన మనశ్య మెఱిఁగియుండవచ్చును. యార్కువాసియగు జార్జిరిచర్డు పేంబ్రోకుపై మోపిన హత్యాభియోగము సర్వము కల్పితము. హిందూదేశమునం దేనాడు పేంబ్రోకు రక్షణమునకు నియుక్తమైతినో నేనానాటినుండియు ననేకఘటనముల నెమరొకొనుచుండుటవలన నీయభియోగవిషయమున నత్యంతమభిజ్ఞతాలాభముం బొందియుంటిని. నాడైరీయందవి విస్తారపూర్వకముగ లిఖంపఁబడియున్నవి. ఈపుస్తకము నాలిఖితసాక్ష్యరూపమున న్యాయస్థానమున నర్పించుచున్నాను."

పిర్యాది బారిస్టరభ్యంతరముఁ గల్పించుచు నిట్లనెను:—"ఉపస్థిత సాక్షి భారతదొరతనమువారి కర్మచారి. ఈన్యాయస్థానమున నాయన డైరీని సాక్ష్యస్వరూపముగ స్వీకరించుట కెంతమాత్రమును వీలులేదు"

కృష్ణజీ—"నేనీసమయమున నిటకు భారతదొరతనపు కర్మచారునిగ వచ్చియుండలేదు. జనవరి 22 తేదీనా డింగ్లండునందలి హైకోర్టు జడ్జీలరు నాజ్ఞానుసారము నేనీకార్యమున నియుక్తుఁడనై యున్నాను. నానియోగపత్రము న్యాయస్థానమున నర్పించుచున్నాను; కావున పిర్యాదియొక్క బారిస్టరు మహాశయుఁడు తిరుగ నా డైరీని సాక్ష్యస్వరూపముగ గ్రహణ మొనర్చుటయం దాపత్తిని గలిగింపకుండుఁగాక!"

న్యాయాధిపతి కృష్ణజీ డైరీ పుస్తకమును దాను స్వయముగఁ గైకొని హస్తాక్షరములనుంచి 'క్లార్కు ఆఫ్ ది క్రౌను' నకు దానిని ప్రదానమొనర్చెను. పిమ్మట దానిని జూరీలకుఁ జదివి వినిపింప నాజ్ఞయిడెను. *

ఆదినము డైరీచదువుటకు సుమారు రెండుగడియల రాత్రి యయినది. చేయునది లేక న్యాయాధిపతి తనకార్యముల ముగించెను.

కృష్ణజీరఘుపంతు డైరీని వినఁగనే ప్రత్యేకదర్శకుని మనమునను కొలఁదిగ భావాంతరమైనదని చెప్పనక్కఱలేదు. నేడు మంత్రిసభయందలి సదస్యులుఁగూడ పేంబ్రోకుపక్షమును సమర్థించుచు గృహముల కేగిరి. వీరింతకుఁబూర్వము పేంబ్రోకు పూర్ణముగ దోషియని తలంచియుండిరి.

* ఈడైరీనుండియే 'ఘటనాచక్రము' వ్రాయఁబడియున్నది. కావునఁ దిరుగ నిట నుల్లేఖించుట వ్యర్థము.

౧౮

హా! నీ భాగ్య మిట్లయ్యెనా?

13 మే 1835.

న్యాయాధిపతి, జూరీలు తమతమ యానసముల గ్రహణ మొనర్చిన పిమ్మట విచారణము తిరుగఁ బ్రారంభమైనది. పిర్యాది బారిస్టరుప్రథమమున లేచి యిట్లనెను:—"అభియుక్తునిపక్షమునఁ గృష్ణజీరఘుపంతు న్యాయస్థానమున నర్పించియున్న డైరీసాక్ష్యరూపమున నంగీకరింప వీలులేదు. ఇట్లనుటకు నాకడననేకోదాహరణములుగలవు; వానిని జూపెదను." ఇట్లని న్యాయాధిపతికిఁ గొన్ని యుదాహరణములఁ జూపెను.

రెండవపక్షమున కృష్ణజీరఘుపంతు, ఇంగ్లండునందలి యున్నత న్యాయస్థానద్వారమున నపరాధ పరిశోధకుల లిఖిత పుస్తకముల యాధారమునఁ బరిష్కరింపఁబడిన యభియోగముల నెన్నింటినో యుదాహరించెను. అధికకాలము వాదవివాదములు జరిగి తుదకు కృష్ణజీరఘుపంతుడైరీసాక్ష్యస్వరూపమునఁ గైకొనఁబడెను.

ఇటుపిమ్మటఁ గృష్ణజీరఘుపంతు న్యాయాధిపతిని సంబోధించి యిట్లనియె:—"నేను డైరీయందు లిఖించిన ఘటనములుగాక మఱియెన్నియో ప్రమాణములు నాకడ నున్నవి. వానివలన హేమిల్టను పేంబ్రోకువలన మరణింపఁబడలేదనియే గాక హార్బరునగరమున జీవితుఁడై యున్నాఁడని కూడ స్పష్టపడగలదు. ఇందుఁకు నిదర్శనముగ హేమిల్టనువ్రాసిన పత్ర మొకటి కలదు. ఈపత్రమాయన పుత్రుఁడగు రిచర్డునకు హార్బరునగరమునుండి పయిఘటనమునకు మూఁడుమాసముల యనంతరము వ్రాయఁబడినది."

ఇట్లని యాపత్రమును న్యాయస్థానమున నర్పించెను. న్యాయాధిపతి దానిని జదివెను.

పిర్యాది బారిస్టరాతంకమును గలిగించుచు నిట్లనెను:—"హేమిల్టను వ్రాసినది కాకపోవుటవలన నీపత్రము ప్రమాణితము కాఁజాలదు."

అభియుక్తుని పక్షమున పిర్యాది తండ్రి లిఖితములగు కాగితములనేకములు న్యాయస్థానమున నర్పింపఁబడినవి. అవి యన్నియు పిర్యాది యొక్క మహాజనుల కడనుండి తేఁబడినవి. హేమిల్టనీమహాజనుల యొద్ద నావశ్యకతానుసారము ధనమును గైకొనుచుండెడివాఁడు. ఉక్త మహాజనులవలన నీకాగితములు హేమిల్టనుచే వ్రాయఁబడినవని న్యాయస్థానమున స్థిరపరుపఁబడినది.

జూరీలు న్యాయాధిపతియుఁ గలసి యితరకాగితముల యందలి యక్షరములను గలిపిచూచిరి. ఇటుపిమ్మట న్యాయాధిపతి పిర్యాది బారిష్టరుతో నిట్లనియె:—"ఈవ్రాఁతలను బరిశీలింప నొక హస్తమున వ్రాయఁబడినవియే యని మాకు స్పష్టముగ బోధపడుచున్నది."

పిర్యాది బారిస్టరిట్లనియె:—"రెండు వ్రాఁతలొకరివిగావచ్చును. కానికృష్ణజీవలన నర్పింపఁబడిన పత్రము హేమిల్టను వ్రాసినదని స్థిరపరుపఁబడినను, ఈయభియోగ సంబంధ ఘటనానంతరము వ్రాయఁబడినదనుటకుఁ బ్రమాణమేమి? తేది కృత్రిమము కాఁగూడదా? అట్లు కృత్రిమమయిన నది సహజముగ గుర్తింప వీలులేదు.

న్యాయాధిపతి యిట్లనెను. "మీయాతంక మవశ్య మామోదింపఁబడును."

ఈసమయమున న్యాయాధిపతి యాజ్ఞనుబొంది కృష్ణజీ న్యాయస్థానమును విడిచెను. ఆకస్మికముగ నాయన న్యాయస్థాన పరిత్యాగమున కేమి కారణమో మాకుఁ దెలియలేదు.

ఇంత లార్డుపేంబ్రోకు లేచి న్యాయాధిపతిని, జూరీల నుద్దేశించి

యిట్లనెను:—“ఈన్యాయస్థానమున ధర్మమును సాక్షిగఁ జేసికొని నేనును నాపక్షమువారు నేమి చెప్పియుంటిమో యదిపూర్తిగసత్యము. ఇందొక వర్ణమయిన మిథ్యగాదు. నావలన హేమిల్టను చంపఁబడ లేదనుట స్థిరము. కేవల మీయభియోగము మూలరహితము. హేమిల్టను, అతని దళము ప్రతీకారమునకై నాపై నీయభియోగము మోపి యున్నారు. నావలనను నాసాక్షులవలనను జెప్పఁబడినదానిని న్యాయస్థానము విశ్వసించినయెడల నీయసత్యాభియోగమునుండి నాకు ముక్తి నొసఁగుఁడు. అట్లుగాకున్న నెట్టి దండనమునకు నే నుపయుక్తుఁడనో యట్టిదండనము విధింపుఁడు. మఱియు వ్యర్థవాక్యముల వలన సమయ నష్టమేలకావలయును!”

ఇట్లని లార్డుపేంబ్రోకు కూర్చుండెను. న్యాయాధిపతి యభియోగ మాద్యంతము జూరీలకు బోధించెను. వారభిప్రాయ మొసంగుటకొరకై యేకాంతమయిన గది కేగిరి.

జూరీ లర్థగంట కాలమాగదియందు వాదవివాదములు గావించి యనంతరము న్యాయాధిపతికడ కేగి యేమియో మాటలాడిరి.

ఇటుపిమ్మట న్యాయాధిపతిలేచి మఱియొక గది కేగెను. కొంత సేపటికి కాలచేలాలంకృతుఁడై వెలుపలికి వచ్చెను. ఆయనపరిచ్ఛదమును గాంచినతోడనే మేము మిక్కిలి చింతితుల మైతిమి. మఱుచటి క్షణము ‘ఫోర్మేన్’ వచ్చి యిట్లనెను:—“అభియుక్తుఁడు దోషి.”

న్యాయస్థానమున నెల్లరు వజ్రాహతుల చందమున స్తంభితులైరి. కొంతసేపటికి న్యాయాధిపతి తన తీర్పును వినిపించెను.

“పేంబ్రోక్! ఇంగ్లండునందంతటను బూజనీయ వ్యక్తివి; విద్యాబుద్ధి ధనధర్మములన్నిట నగ్రగణ్యుఁడవు; కావున నెట్టికుసమయమున జార్జిహేమిల్టనుతో మైత్రియయ్యెనో యెఱుఁగఁజాలకపోతివి. కుమతి వశుఁడవై మిత్రుని ప్రాణముఁ దీసితివి. ఈశ్వరరాజ్యమున నందఱికిని

సమానాధికారముగలదని న్యాయాలయద్వారమునఁ బ్రమాణితమైనది. దరిద్రుని ప్రాణమునకును, రాజప్రాణమునకును మూల్యమొక్కటియ. ఇంగ్లండు నందంతట శ్రేష్ఠవ్యక్తివైనను నిపుడు సామాన్యహత్యాపరాధివైతివి. కావున మరణదండనము విధించుచున్నాను.”

వెంటనే భటులు పేంబ్రోకు హస్తముల సంకెలలు తగిలించి కారాగారమునకుఁ దీసికొనిపోయిరి. హా! ఇంగ్లండునకు మకుటములేని చక్రవర్తీ! అంతమున నీకీదశ సంప్రాప్తమయ్యెనా!

౨౦

రక్తమున నెల్లనైపోయెను.

ఈసమయమున కృష్ణాజీ రఘుపంతు లండనుపోలీసు కమీషనరు వాలెసుతో నొక యపరిచిత హైందవయువకుని వెంటనిడుకొని న్యాయాలయముఁ బ్రవేశించెను. మిష్టరు వాలెస్ న్యాయాధిపతి హస్తమున నొక జాబుంచి యిట్లనెను:— “రాజాజ్ఞననుసరించి పేంబ్రోకు అభియోగము తీర్పుగాకుండ నిలుపవలయును. వెంటనే పిర్యాదియగు రిచర్డును బంధింపవలయును.

వాలెసు వాక్యములు వినినతోడనే వివరమెఱుఁగఁగోరి యందఱు వ్యగ్రులైరి. మఱుచటిక్షణము న్యాయాధిపతి పిర్యాదికి మహామాన్య మహారాజబహద్దూరుయొక్క యీయాజ్ఞను జదివి వినిపించెను.

“రాజప్రాసాదము
13 మే, 1835.

జార్జిరిచర్డను పేరఁ బరగునీవు రామరాఘవదాసు కన్యయగు యమునాబాయిని సతీత్వనష్టమొనర్ప బంధించుట, లేడీక్లిపుపాత్రాకు

విషమీయఁ బ్రయత్నించుట, రోమువాసినియగు మిసెస్. సివిలను నామెను దురుద్దేశమున నిర్బంధించుట, ప్రిస్తుతము ఇనస్పెక్టరు డ్రయిడనుపై సాంఘాతిక రూపమున గుండువిడుచుట, తుదకు నాపేరున కృత్రిమపు నోట్లను బ్రకటించుట మొదలగు నెన్నియో యపరాధముల మోపి నిర్బంధింపఁబడుచున్నావు.

(స్వాక్షరము)

విలియం, మఱియు మంత్రిసమాజము."

మరుచటిక్షణమున వాలెసు కృష్ణజీలు రిచర్డును పిర్యాదిస్థానము నుండి తొలఁగించి చేతులకు సంకెలలు దొడగి భటుల వశమొనర్చిరి.

ఈసమయమున వెలుపల నేదియో గంద్రగోళము వినవచ్చినది. మేమందఱము వ్యగ్రతతో నటకుఁ బోయితిమి. అమెరికాదేశీయుఁడగు విఖ్యాతరహస్యాపరాధ పరిశోధకోద్యోగియగు బార్ట్లె, లండనునందలి మహాధనవంతుల నొకఁడగు అల్బర్టు విలియము, మఱికొందఱు పోలీసు సార్జంట్లుఁ గలిసి యొక మనుష్యుని దీసికొనివచ్చి న్యాయస్థాన సముఖమున నిలిపిరి.

విలియము న్యాయాధిపతి సన్నిధికేగి యుచ్చైస్స్వరమున నిట్లనెను:- "అందఱుఁగలసి యీశ్వరునకు ధన్యవాదము లర్పింపుఁడు. ఆయన యాశీర్వాదమున నేడు నేను జార్జిహేమిల్టనును జగత్సముఖమున నిలుపఁ గలుగుచున్నాను."

విలియము వాక్యములు వినినతోడనే న్యాయస్థానమున సలజడి యారంభమైనది. దర్శకులయందు హేమిల్టను నెఱిఁగిన వారొక్కస్వరమున నిట్లనిరి:—"ఇతఁడే హేమిల్టన్."

న్యాయాధిపతి యాజ్ఞానుసారము సంభ్రాంతవ్యక్తులొక కొందఱు లేచి పిర్యాదపితను గుర్తించి స్థిరపఱచిరి.

పేంబ్రోకు విముక్తుఁడయ్యెను. న్యాయాధిపతి స్వయముగ నాతని

హస్తములనుండి సంకెలలఁ దప్పించి తన పార్శ్వమునఁ గూర్చుండఁ బెట్టుకొనెను. పేంబ్రోకు నిర్దోషము స్థిరపడుట, దోషి నిర్బంధింపఁబడుటచే దర్శకమాత్రుఁ డానందితుఁడయ్యెను. అయిదుగంటలయినది. తిరుగ న్యాయాధిపతి విచారకార్యమున నిమగ్నుఁడయ్యెను.

న్యాయాధిపతి యాజ్ఞానుసారము బార్ట నిట్లు సాక్ష్యమొసంగెను:—

"నేను అల్బర్టు విలియమువలన పేంబ్రోకును శత్రువులనుండి సంరక్షించుటకు నియుక్తుఁడ నైతిని. ప్రథమమున ఛద్మవేషమున నెల్లప్పుడు వెంటనుండి యాయన గతివిధులఁ గాంచుచుంటిని. వెనుక భారతవర్షమున కేగి కరీమునామమున మహమ్మదీయ సేవకుఁడనై శత్రువులఁ జొచ్చితిని. వారిదళమునఁ బ్రవేశించి యింతవఱకు వారియూహలను, వారొనర్చిన దుష్కార్యములను నెప్పటికప్పుడు నాడైరీయందు వ్రాసియున్నాను. ఏవిధమున కప్తాను రిచర్డుసను దళమున నేను బ్రవేశించినది, ఏవిధమున పేంబ్రోకు తన పరమశత్రువని నమ్మించి విలియము రిచర్డుదళమునఁ బ్రవేశించినది మేమిరువురము తుద కేవిశేషయత్నమున హేమిల్టనును బట్టి తెచ్చినది యిందువివరముగఁ గలదు. మేము హేమిల్టనును బ్రస్తుతమిట నిలుపఁజాలనిచో రిచర్డు పేంబ్రోకుపై మోపిన యభియోగమెట్టి విషమయ ఫలము నుద్గీర్ణ మొనర్చియుండెడిదో స్మరణమునకు వచ్చిన హృదయము కంపించుచున్నది. హేమిల్టను నేడభియోగపర్యవసానమును విని, అమెరికాదేశమునకుఁబోవ సంసిద్ధుఁడై యుండెను. నేటియుదయమువఱకాయన జాడయేమియుఁ బొడకట్టఁజాలక హతాశులమై యుంటిమి. తరువాత విలియము సహాయమున ఛద్మవేషధారియైయున్న హేమిల్టను నొకయేకాంతస్థానమునఁ బట్టుకొంటిని. ఇంగ్లండునందెన్ని దుర్మార్గుల సమూహములు గలవో వానియన్నిట నీసమూహ మతిభయంకరము. వీరికి సాధ్యముగాని కార్యము ప్రపంచ

మునలేదు. పరస్వాహరణము, కృత్రిమపునామములసృష్టి, సముద్రవాణి జ్యనౌకలఁ గొల్లగొట్టుట, దేశవిదేశములనుండి సౌందర్యవతుల హరించి తెచ్చి విక్రయమొనర్చుట, భీషణ—లోమహర్షణహత్యల గావించుట, అబలలగు బాలికల ప్రలోభితలఁజేసి సతీత్వాహరణ మొనర్చుట యాదిగాఁగల యెన్నివిధములయిన ధర్మవిగర్హిత పాపకార్యము లీదళమువలనఁ గావింపబడినవో వానిని స్థిరపఱచుట కనేకానేకాత్య ప్రమాణములు కృష్ణజీరఘుపంతు, అల్బర్టు విలియములకడను,నాకడనుగలవు. ఇట్టి పాపుల కుచితదండము సంప్రాప్తమగుట నాయాంతరికేచ్ఛయై యున్నది."

ఇట్లని బార్టరు తన డయిరీని న్యాయస్థానమున నర్పించెను. న్యాయాధిపతియందు సంతక మొనర్చి తీసికొనెను.

ఇంతట పేంబ్రోకు తనయాసనము డిగ్గి విలియమును హృదయముతో నాలింగన మొనర్చుకొనుచు నిట్లనెను—"సత్యమయిన బంధువును గుర్తింపని కారణమున నాకిట్టిదుర్దశయైనది. మీసముఖమున నేను మహాదోషిని. నాదోషము నెఱింగి నేను మిమ్ము మన్నింపఁగరముల జోడించి ప్రార్థించుచున్నాను."

విలియము ప్రత్యుత్తరమీయలేదు. ఆయన నయనముల నశ్రువులు జారుచుండెను.

ఈసమయమున వెలుపల స్వయముగ మహారాజు విలియము, మేరీ, మేరియాలూయిస, ... ననందలి యనేకమంది ప్రతిష్ఠితపురుషులు పేంబ్రోకు నభ్యర్థన మొనర్చి ...కొని పోవుటకు వచ్చియున్నారని సమాచారము వచ్చినది. తుదకు రిచర్డును భటుల వశమొనర్చి న్యాయాధిపతి న్యాయస్థానము నాటికి ముగియఁజేసెను. పేంబ్రోకు మిత్రులచే నావరితుఁడై ప్రసన్నతా పూర్వకముగ న్యాయస్థానమును వీడి వెలుపలికి వచ్చెను. హా! క్షణికహర్షమున కెంతగభీర ...

ము! హృదయవిదారకశోక పరితాపములు భవిష్యద్గర్భమున నిహితములైయున్నట్లు పుడెవ రెఱుగుదురు!

పేంబ్రోకు వెలుపలికేతెంచిన తోడనే యభాగినీ యాయన నాలింగనమొనర్చుకొనెను. లూయిసా, ఆ మునశిరమిడి యానందాశ్రువుల రాల్చుచుండెను. మహ బండిదిగి పేంబ్రోకును కౌఁగలించుకొనెను. ఈసం స్మికముగఁ దుపాకిమోత వినవచ్చినది. వెంటనే లూ శరీరమున పేంబ్రోకు పదములఁబడెను. పడుసమయమున నీ మెనోట వెలువడినది—హా "ప్రేమయిట్లు పరిణమించెనా?" నేత్రముల వెనుదిరిగి కాంచ హేమిల్టను భటులచే నావరితుఁడై యూనుగాల్చి యున్మత్తుని చందమున నవ్వుచుండెను. నలువైపులభటులరచుచు నతనిం జుట్టిరి. క్షణమున నొకతుపాకి ధ్వని మరల వినవచ్చినది. వెంటనే హేమిల్టను నశ్వరదేహము భూమిపైఁబడి కొట్టుకొనుచుండుటను గాంచితిమి. చిరాభాగినియుఁ బితృమాతృ హీనయునగు సగళబాలికా ప్రాణముఁగొని హేమిల్టను, ఆత్మహత్యగావించుకొనెనని యందఱు గ్రహించిరి.

ఉపసంహారము

దధికముగనున్నను పుస్తకకళేబర మిప్పటికేవృద్ధియగు ...ర మవతారణ మొనర్పఁబడినది. పాఠకపాఠికాగణ ...ంపఁగోరుచున్నారము.

...ర మెవరిచే వ్రాయఁబడిన డైరీనుండియు నుల్లేఖిత ... చెప్పనవసరములేదు. అనంతరము మేము వినినవిషయ ...వ్రాయుచున్నాము.

క్లిపుపాట్రా క్రమముగ నాదుర్వ్యాధినుండి యారోగ్యమును ...ందసాగెను. ఒకనాటి సంధ్యాసమయమున నామెడాక్టరు చా... సుతో నిట్లనెను:—"నేను స్వప్నమున పేంబ్రోకు న్యాయస్థానము నిర్దోషియైనట్లు కాంచితిని."

"స్వప్నముకాదు—అదిసత్యఘటనము. నేటికిఁ గొలఁదిదినము... నాఁడాయన వాస్తవముగ విముక్తుఁడయ్యెను. అల్బర్టుకృష్ణజీబార్టను సహాయమున శత్రుతంత్రమంతయు న్యాయస్థానమున వెల్లడియైనది రిచర్డుప్రభృతిపాపాత్ముల విచారణమిపుడు జరుగుచున్నది."

ఈసమయమున పేంబ్రోకు ప్రభువాగదిఁ బ్రవేశించెను. ఆయన జూచిక్లిపుపాట్రా లేవయత్నించెను; కాని లేవఁజాలకపోయెను. పేంబ్రోకు శీఘ్రముగవెళ్ళి యామెక్షీణదేహభారమును దనయుత్సంగమున నిడుకొనెను. నేటికనేకదినములనుండియున్న మర్మయాతనాస్రోతము విడివడినది. క్లిపుపాట్రా రోదింపఁదొడఁగెను. పేంబ్రోకు దుఃఖమాపుకొనఁజాలకపోయెను. క్లిపుపాట్రా యిట్లనెను:—"... ... తలు—నేను నరకకీటమును. దోషులక్షమించుట దేవత... ... ననుక్షమింపుఁడు."

వస్తుతః పేంబ్రోకు ఆమెను క్షమించియే యుం... ...

...మెల్లపుడుకాలముపై దో... ...పై నెన్నఁడు దోసమారోపింపలె...

క్లిపుపాట్రాపేంబ్రోకుల తుదిజీవన మత్యంతి ...మునై యుండెను. అభియోగానంతరము విలియంపేఁ ...తో నుండిరని చెప్పనక్కరలేదు. మేరీతో 'ఎలెనుకు ...విలియముమహారాజు కన్యాపక్షమున నీవివాహకార్య ...ముగ సంపన్నమొనర్చెను.

...లకుఁడొకఁడెల్లపుడు పేంబ్రోకు నొడియందుఁ గన్పడు ...ఈబాలుఁ డెవఁడు! అభాగినియగు మేరియా లూయిసాపుత్రు... రాజాజ్ఞలన తండ్రియొక్క సమస్తసంపద కాబాలుఁ డుత్తరాధికారి ...యయ్యెను.

న్యాయాధిపతి రిచర్డుకు యావజ్జీవ ద్వీపాంతరవాసము విధించెను. ...స్టానురిచర్డ్సనున కిరువది వత్సరములు సపరిశ్రమకారాగారవాసము ...రాజ్ఞాపించెను. ...యిలరు, పోసెట్టు మొదలగు నపరాధుల కుపయు... ...దండనములొసఁచెను.

జాన్ద్వారతన...వారి పక్షమున సాక్షియై తనదోషము నంగీక... ...చుటచే ... ...ను.

వివాహానంతరము లార్డుఎలెను, మేరీ, కృష్ణజీరఘుపంతులు పేంబ్రోకుద...పతుల య...మతినిబొంది భారతవర్షమునకుఁ దిరుగవచ్చిరి. ప్రతాప... ... ...యమునను విడిపించి తనవెంటఁగొని స్వదేశమున కేతెంచెను. యువ... ...యెడఁబ్రతాపునకు బ్రథమమున నుండియుఁ ... ...వర్ష... ...కువచ్చిన యనంతరము మేరీయొక్క ... ...రుష ... వివాహమయినది. కృష్ణజీరఘుపంతు, ... విశ్వసి యీవివాహకార్యమున నుపస్థితులైరి. ...ఖశోకములచే న్యాయని(గ్ర)స్థుఁడైయున్న యమునతండ్రి యారోగ్యమును

. కృష్ణజీరఘువ

ంబ్రోకువలన బుర

ఎష్యజ్జీవనమున మఱియే యుద్యో

మునది. లార్డుఎలెను, ఎప్పుడయిన వి

స మిత్రరూపమున కృష్ణజీతోనాలో

ణియు యథాసాధ్యమాయనకుఁ దోడ్పడు

స మా ప్త ము

END OF
TITLE